[illegible]

ఆత్మబలి

[నవల]

శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

[illegible]

(6వ పేజీ చూడుడు)

టుప్రీలు

కవిశాసనము

[illegible]

క. వీరేశలింగం

సంతాభిమానము

1893 డిసెంబరులో [illegible]

దొరగారి చమత్కారము

[illegible]

వే. ప్రభాకరశాస్త్రి

సౌరుల మనవి

[illegible]

వ. సూర్యనారాయణరావు

2

[illegible]

చిట్కా వైద్యం

[illegible]

—సంపాదకుడు.

[illegible]

చెంచు రామయ్య

మామూలు మనిషి

తనూ, తన సంసారమూ

[illegible]

శ్రీ భావరాజు కృష్ణరావు

[illegible]

[illegible]

[illegible]

స్వాభిమానం కాపాడుకున్నాను

[illegible]

[illegible]

'సువ్వారాణి'లో కథానాయకుడు, ప్రతినాయకుడు

(7-వ పేజీ చూడుడు)

నెరుపు వయసు

[౪౬]

[illegible]

[illegible]

ఆత్మ బలి

(6 వ పేజీ తరువాయి)

[illegible]

(సశేషము)

పామన్ గోపాల్‌గారి
ఆయుర్వేదిక్
నరసపరిల్లా
[illegible]

Dr. Gowtamarao
Keshoo & Son.
Thakurdwar BOMBAY 2.

మీ కేశములను
సంరక్షించుకొనుటకు
మూలాధారము

[illegible]

కామినియా నూనె (రిజిష్టర్డు)

[illegible]

అటోడిల్బహార్ (రిజిష్టర్డు)

[illegible]

బయో - టోన

మీ బిడ్డల ఆరోగ్యమునకు

[illegible]

ROY & COMPANY.,
Princess Street, Bombay.2.

గొడ్రాలుకూడ బిడ్డను కనును

రూ. 3 లకు ఒక బిడ్డ

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కల్గనిస్త్రీలు మా మందు వరుసగా పీడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతానసిద్ధి యిచ్చింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో యేడుమోతాదు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—7—0 వేరు.

ఆర్డరును యీ క్రింది అడ్రసుకు పంపుకోండి —

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

Printed & Published by S. Sambhu Prasad, at Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, G T Madras

ఆత్మబలి

[నవల]

శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

3

[illegible]

ఫ్రెంచిబావి

[illegible]

మేజర్ డి. బా.

క్షాత్రధర్మము

[illegible]

శ్రీ శాస్త్రిగారికి అవగాహన కాలేదు

[illegible]

(6-వ పేజీ చూడుడు)

హిందుస్థానీ సంగీతం అరికట్టవలసిన ప్లేగా?

శ్రీ రామవరపు వేణుగోపాలసుందరరావు

"హిం[illegible]

[illegible]

Tyranny of words [illegible]

[illegible]

మన వ్యక్తిత్వం చచ్చిపోదు

[illegible]

"అజ్ఞానం"

[illegible] "There is a world of difference, Mr. Naidu"

(9-వ పేజీ చూడుడు)

ఆక్రమిత బెల్జియంలో స్వాతంత్ర్య దినోత్సవం

చిట్కా వైద్యం

మలేరియాకు చికిత్స

[illegible]

[illegible]	63	[illegible]
[illegible]	61	,,
[illegible]	61	,,
[illegible]	60	,,
[illegible]	60	,,

[illegible]

*

కరక్కాయ

[illegible] Black Mysobalan Chebulic [illegible]

ఉపయోగములు

[illegible]

బి. లక్ష్మీపతి [illegible]

ఏప్రిలు

[illegible]

క. వీరేశలింగం.

పుక్కాడు

[illegible]

బట్లర్ తహసిల్దార్

[illegible]



[illegible]

కేశవర్ధిని

అందమైన కేశములనుపెంచి నాటిని గట్టిపర్చు కేశవర్ధిని కొనుడు.

కేశవర్ధిని	అణాలు	0-12-0
కేశవర్ధిని [illegible]	,,	0-12-0
కేశవర్ధిని క్రీం	రూ.	1- 0-0

[illegible]

సౌత్ యిండియా కెమికల్సు,

158, [illegible]

బాల్యం

[illegible]

[illegible] స్త్రీయ చరిత్ర

శ్రీ రుక్మిణీనాథ్

[illegible]

కథలు - గాథలు

శ్రీ దిగవల్లి వేంకట శివరావు

పరవస్తు రంగాచార్యులుగారా? కందుకూరి వీరేశలింగంగారా?

[illegible]

గోదావరి ఆనకట్ట కూలీలు

[illegible]

★ ఊళ్లో ముచ్చట్లు ★

(భావసంచారి)

[illegible]

అరికట్టబడిన పెళ్లివా?

(2 వ పేజీ తరువాయి)

[illegible]

'బాలలాభాలు శాస్త్రిగారే చెప్పారు'

[illegible]

మనదే పైచేయి అయిందే!

[illegible]

"విద్యావంతుడా, పామరుడా?"

[illegible]

శాస్త్రిగారికి అవమానం అవకపోయి ఉండాలి

[illegible]

ఆత్మబలి

(2 వ పేజీ తరువాయి)

[illegible]


KARNIK'S
AGUE
MIXTURE
Karnik Bros
GIRGAON
BOMBAY

జ్వరమునుంచి కాపాడుకోండి!

కార్నిక్

ఏగ్యూ మిక్సర్

మన్యజ్వరము, మలేరియా, చలిజ్వరము మొదలైనవాటిని పోగొట్టుటకు ప్రసిద్ధమైన ఔషధము. కేవలం 2, 3 డోసులు తీసుకొన్నంతమాత్రముననే జ్వరమువదలి, రోగికి విశ్రాంతికలుగుతుంది.

కార్నిక్ బ్రదర్సు, వి. పి. రోడ్, బొంబాయి. 4.

[illegible] మద్రాసు

ఉచితము

ఆర్టు ఫోటో ఆల్బం

[illegible]

AMERICAN CORPORATION, P. B. 232
(A. Pl. W. M.) LOHORE.

[illegible] స్త్రీ చరిత్ర

శ్రీ రుక్మిణీ నాథ్

పసితనం

[illegible]

"ఆవూ, అమ్మా!"—

[illegible]

★ ఊళ్లో ముచ్చట్లు ★

(భావసంచారి)

[illegible]

ఆత్మబలి

(2 వ పేజీ తరువాయి)

[illegible]

కుష్టు, బొల్లి నగిరా

[illegible]

మదరాసులో నూలు కంట్రోలు ప్రయత్నాలు

ప్రభుత్వ ప్రకటన

మదరాసు, ఏప్రిల్ 17:—

[illegible]

స్టాండర్డుగుడ్డ

[illegible] (ప్రభుత్వ ప్రకటన.)

రాష్ట్రంలో ఆరోగ్యం

ఏప్రిలు 10 వ తేదీతో అంతమైన [illegible] 1118 మంది [illegible] 693 [illegible]

[illegible]

శ్రీ కే. శివరావు వెంకటరామమూర్తి

[illegible], ఏప్రిల్ 18:—

[illegible]

(వి. వి.)

కాకినాడ

ఏప్రిల్, 16:—

[illegible] 39 (5) [illegible]

(స్వ. వి.)

అక్సిస్ నావ ముంపు

లండన్, ఏప్రిల్ 16:—

[illegible]

బెంగాలులో కొత్త మంత్రివర్గం

హక్కుగారికీ, గవర్నరుగారికీ ఉత్తర ప్రత్యుత్తరాలు

కలకత్తా, ఏప్రిల్ 17:—

"బెంగాలులో కొత్త మంత్రివర్గమును ఏర్పరచవలసినదిగా [illegible] 31-3-43 వ తేదీ [illegible]

[illegible]

[illegible]పార్టీ వారి తీర్మానం

[illegible]

ఆంధ్ర దేశములో ముచ్చటైన 4-వ వారము
ప్రదర్శింపబడుచున్నది

కృష్ణప్రేమ

బెజవాడ—శ్రీ రామా టాకీస్ | గుంటూరు—జూపిటర్ టాకీస్
తెనాలి—శ్రీ వెంకటేశ్వర టాకీస్ | రాజమండ్రి—గజలక్ష్మీ టాకీస్
ఉన్నమైన 3-వ వారం. ఏలూరు—పాండురంగ టాకీస్

★
కాకినాడ,
విశాఖపట్టణం,
తదితర ముఖ్య
కేంద్రములలో
విడుదలకు
వేచియున్నది!
★

వేమన్ ఫిలిమ్సు, స్టార్ కంబైన్సు వారి
జాయింట్ ప్రొడక్షన్
ఆంధ్ర దేశములో డిస్ట్రిబ్యూటర్లు ([illegible])

వేమన్ ఫిలిమ్సు సర్క్యూట్, (బెజవాడ అండ్ నెల్లూరు)

మైసూరు ప్రదేశాలలో —
కపూర్ చంద్ అండ్ కంపెనీ, చిక్ పేట, బెంగుళూరు సిటీ.

[illegible]

మదనకామేశ్వర లేహ్యం

[illegible] రు. 1-8-0, వి. పి. ఖ. 0-7-0 [illegible]
పి. కె. వి. అండు కంపెనీ,
[illegible]

ఉచితము!
[illegible]
New Gold Supply Co.,
Post Box No 232, (A. Pt. (W. M)
LAHORE.

గర్భనియమము
(సంతాన నిరోధమునకు)
[illegible]
80 మాత్రల సీసా రు 3.
[illegible], 36 [illegible]
బెజవాడ.

దగ్గు, పడిసెము,
గొంతునొప్పి మున్నగు
బాధలను నిర్మూలించి
రొమ్మును, ఊపిరితిత్తులను
కాపాడుటకు
జావా ఆయిల్ దివ్యౌషధము
లక్ష్మీ బ్రాండు
(రిజిష్టర్డ్)
జావా ఆయిల్
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును
అమరచంద్ [illegible], P. T. Madras.

రీటా
తలవెంట్రుకలను పెంచును
[illegible]

రీటా హెయిర్ టానిక్

== సిరాజగంజి (బెంగాల్) ==
[illegible]
Dr. B. K. BHADURY
SIRAJGANJ. (A. W.) BENGAL.

ఆత్మబలి

[నవల]

శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

7

[illegible]

[6 వ పేజీ చూడుడు]

చావుకు సిద్ధమైన వానిని రక్షించింది.

"మహాశక్తిదాత" యొక్క అద్భుతశక్తి

కాంగ్రెసుయొక్క సిఫార్సులు

"...[illegible] సిఫార్సు చేయుచున్నాము." —కాంగ్రెస్, ఢిల్లీ.

[illegible]

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 416, Cawnpore (U. P.)

Our Branches: H O. Shahjahanpore.
2. Khari Baoli Delhi
3. Dashaswamedh Road, Benares.

[illegible]

జాబులు ఇంగ్లీషులో వ్రాయుము.

కథలు, గాథలు

శ్రీ దిగవల్లి వెంకటశివరావు

రాయవేలూరి పితూరీ

1806 వ సంవత్సరం జూలై 10 వ తేదీన [illegible]

[illegible] (Life and letters of Sir Thomas Munro Gleig)

* * *

కార్న్‌రాజా దుర్గతి

[illegible]

[illegible] 25 వే. రూ.
[illegible] 18 వే. రూ.
[illegible] 19 వే. రూ.
[illegible] 8 వే. రూ.

[illegible] 25 [illegible]

[illegible] (Rise of Christian Power in India B. D. Basu)

* * *

మనుష్యులతో గండి పూడ్చటం

[illegible] 1807 [illegible]

[illegible]

* * *

దక్షిణాంధ్రులు

[illegible] 1812 [illegible]

[illegible] (పుట 61)

[illegible] (South Indian Sketches S. Tucker, Nisbet&Co, London 1842)

అహంభావంలేని అభినయం

శ్రీ టి. రాఘవ

[illegible]

అభినయం అంటే

[illegible] To lead [illegible]

నాటకం - కావ్యం

[illegible]

ఉయ్యాల

విరవకాయలు

[illegible]

వేటూరి ప్రభాకరశాస్త్రి

దోపిడి

[illegible]

మహాత్మాగాంధీ.

జైలులో

[illegible]

అరవింద ఘోష్.

తోటిరాజు

[illegible]

స్నేహం

[illegible]

[illegible]

శ్రీ [illegible]

[illegible]

★ ఊళ్లో ముచ్చట్లు ★

[illegible]

అహంభావంలేని అభినయం

(2 వ పేజీ తరువాయి)

[illegible]

ఆత్మబలి

(2 వ పేజీ తరువాయి)

[illegible]

గొడ్రాలుకూడ బిడ్డను కనును

రూ. 3 లకు ఒక బిడ్డ

[illegible]

ఒక "ప్రెగ్ఫాల్" సీసాలో [illegible]

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

[illegible]

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,

C. D. T. Post Box 34, DELHI.

దగ్గు, పడిసెము,
గొంతునొప్పి మున్నగు
బాధలను నిర్మూలించి
రొమ్మును, ఊపిరితిత్తులను
కాపాడుటకు
కావలె ఆయిల్ దివ్యౌషధము

[illegible], P. T. Madras

[illegible]

[illegible]

రీటా
తలవెంట్రుకలను పెంచును

[illegible]

ప్రకటన

[illegible]

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి
శాస్త్రి అండ్ సన్స్,
రాజమండ్రి (M. S. M. Ry)
తూర్పు గోదావరిజిల్లా.

[illegible]

Dr. B. K. BHADURY
SIRAJGANJ, (A. W.) BENGAL.

వామన్ గోపాల్‌గారి

[illegible]

Dr Gowtamarao
Kesheo & Son,
Thakurdwa BOMBAY 2.

[illegible]

ఆత్మబలి

[నవల]

శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

8

"ఎందుకూ? ఇంగ్లీషు చదివావు కొందు; గాని, ప్రాసిక్యూటింగు ఇనస్పెక్టరువి కావడగిన వాడివి కావు గోయ్" అన్నారొక రిద్దరు డి. యస్. పీలు వెంకటస్వామిని

"కాయగూరల మహిమ అలా వుండగా, మరి, యీపాగస్తె అంతా వ్యర్థంగా పోవలసిందేనా?"

ఇలా అనుకుని శౌర్యం తెచ్చుకున్నాడతను.

అలాంటిదీ యిలాంటిదీ కాదు మళ్లీ, అ-ధ్యా-త్మి-క-శౌ-ర్యం తెచ్చుకున్నాడు.

గోవిందమ్మ వచ్చినప్పట్నించీ మాంసం కూరలు తినడంవల్ల కమ్ముకున్న రాజసం పొరను కూడా చీల్చిపారేసుకున్నాడు.

దాంతో, అతని సాత్వికప్రతిభ, కారుమబ్బుల్లో మెరుపుతీగలాగ తళుక్కు తళుక్కుమంది.

వెంటనే "స్స" అంటూ సీత్కారం చేసి, "అబ్బా! కొసాకి వినా అడ్డదిడ్డంగా మాట్లాడతావేమిటి మన్మనుష్య?" అని విసుక్కుని, దానివల్ల ఆమె బెదిరిపోతుందేమో అని మళ్లీ అంతలో బుజ్జగింపు మొగం పెట్టుకుని "పసిదానవు నువ్వు కష్టసుఖాలూ, లాభనష్టాలూ నీకేం తెలుసునూ పాపం? నీసవితి కొక్కమాటు చెప్పాను. చెప్పనంటే సూచించాను, అంతే, బతికుండగా మరి మాంసం కూర వండితే దది కళ్లతో నయినా చూడలేదు ప్రాప్తంలేకపోయింది; గాని యెంతెంతవాళ్లని కనివుండవలసింది అదీ? పెట్టిపుట్టలేదు; గాని పెద్దకలెక్టర్లకి తల్లి కావలసింది కామా అదీ?" అనడిగా డతను చురుగ్గా చూస్తూ.

విని విని, చూసి చూసి, కనబడీ కనబడనట్టి చిరునవ్వు నవ్వుకుని వూరుకుం దామె.

కాని అపనిమొగాన, ఆలేలకళ్లల్లో, ఆ అమాయికపు చూపుల్లో వటబీజప్రాయంగా వుండిన వెటకారం గుర్తించలేకపోయా డతను.

కాగా, కొక్క క్షణం భోజనం సాగించి, మెరుపు కొట్టినట్టయి అంతలో వెనక్కి చేరబడి మళ్లీ అందుకున్నా డతను.

"ప్రపంచకానికి ప్రపంచకం యావత్తూ యిప్పుడు వోటుమీద తిరుగుతోంది. వోటంటే యెరుగుదువా వోటు? చక్రవర్తిగారి చేతిలో వుండే రాజదండం అన్నమాట గిగ దాని మహిమ యేమిటంటే? ఎవ డెక్కువ వోట్లు సంపాదించుకుంటాడో వాడు గవర్నరుగారి మంత్రి అయిపోతాడు. అయితే, అన్ని వోట్లు రావాలంటే సంచులకొద్దీ డబ్బైనా గుమ్మరించాలి, కల్లమాలిన తెలివేనా చూపించాలి. అంతేగాని, వొట్టి దగ్గిర బలపరాక్రమాలూ శౌర్యమూ గుడ్డిగవ్వకు సారవు. కాబట్టి మనం మన చిట్టితండ్రి అఖండ మేధావంతు డయ్యేటట్టు చూసుకోవాలి"

ఇలా చెప్పి తల పంకించుకుంటూ ఒక్కమాటా మెకేసి గంభీరంగా చూశా డతను.

బుర్రవంచుకుని మరొక్కమాటు భోజనం సాగించుకున్నాడు.

తరవాత "చూశావూ?" అంటూ మళ్లీ అందుకున్నాడు.

"మన దగ్గిర వున్న డబ్బు మన చిట్టితండ్రికి ఇంగ్లీషు చెప్పించడానికి సరిపోతుంది. పోగ, యిక అఖండ తెలివి వుండితీరాలి మరి. ఆలోచన చేసి, కష్టపడి, మనం యిప్పుడు సరయిన పునాది వేస్తే అప్పుడు అబ్బాయికి కావలసినంతా తెలివి వబ్బుతుంది. అదలా వుండనియ్యి. మంత్రి మంత్రి అంటే యేమిటో అనుకుంటున్నట్టున్నావు, మంత్రి అయినవాడికి ఒక్కొక్క నెలకి జీతం యెంతో తెలుసా, జీతం?"

లాలిస్తూ యిలా అడిగా డతను.

"తెల" దన్నట్టు తల వూపిం దామె.

"జనమ్మా మాంసం మొక్కడవే గాని, యిలాంటి పెక్కడు తెలుస్తాయి నీ"కన్నట్టు, వెంటనే "హుం" అంటూ వొకమాటు చిగురిస్తూ నవ్వి, తరవాత వుద్రేకపుడ్డ పట్టి కనుబొమ్మ లెగరవేసుకుంటూ, తల తాటించుకుంటూ, ఆగి ఆగి, వొత్తి వొత్తి "అయిదువేలా మూడువందల-ముప్ఫయి మూడు రూపాయల అయిదణాల - నాలుగు పైసలు, అంటే దమ్మిడీ లన్నమాట నెలకి" అని చెప్పాడు.

ఆమె మొగం విప్పారింది.

ఆమొత్తం కూడా వొకమాటు కూడబలుక్కుం దామె.

తళతళలాడుతూ రూపాయలకోగు కనబట్టూ, కళ్లు చెదిరిపోయినట్టూ తోచిం దామెకి.

"ముప్ఫయి కాసులు — అంటే అయిదు వందల రూపాయ లుంటే కాసులపేరు వస్తుం" దన్నాడొకమాటు ఆమె తండ్రి.

అప్పుడే ఆమెకి దానిమీద దృష్టిపడింది.

పెళ్లిలోనే కాసులపేరు పెట్టే మొగుడొస్తాడని కోరుకునేది పాపం.

కాని, వయసుపిల్లా రాలేదు, కాసులపేరు పెట్టేవాళ్లూ దొరకలే దామెకి.

తన వెంకటికి పాతికరూపాయలే నెల జీతం.

రెండు కాసుల కేనా చాల దది.

అసలు, సంసారానికే కటాకటి.

మంత్రికి వచ్చే జీతం పెడితే అతని పెళ్లాని కొక నెలకే పదకొండు కాసుల పేర్లు.

"బాబోయ్" అనుకుంటూ స్వగతంగా గుండెలు కొట్టుకుం దామె.

ఇదంతా గ్రహించేశాడు వెంకటస్వామి.

"పాచికపారిం"దని పొంగిపోయాడు.

మరింత ధైర్యంతో "విన్నావా?" అంటూ ఆమె దృష్టి ఆకర్షించుకుని "మన చిట్టితండ్రి అంతవాడయి, అంతజీతం తెచ్చాటప్పటికి"

ఇలా అని వొక్కమాటాగా డతను.

ఆగి, అటూ యిటూ చూసి, కంఠం సాపుకుని, ఆమె మొగంమీద మొగంపెట్టి "పాతికరూపాయల జీతగాణ్ణి, నేనే నెలకి ముప్ఫై యాభయ్యేనా కొట్టేస్తున్నానుగా, అయిదువేల పైచిల్లర జీతగాడు — యెంతో పనేలేనా — హుం" అని, మళ్లీ సరిగా కూచున్నా డతను.

కూచుని "యేమనుకున్నావో మరి?" అన్నట్టు చూసి, స్వరం మామూలు స్థాయికి తెచ్చుకుని "మన చిట్టితండ్రి అంతవాడయి, అంతజీతం తెచ్చాటప్పటికి యింటిపెత్తనం అంతా నీదీ. అనుభవంకూడా నీదీ. ఇవాళ, పోలీసుకానిస్టేబులు పెళ్లాని వయివున్నావు; గాని ఆనాడ, మంత్రిగారి తల్లివయి వుంటావు" అన్నాడు తెల్లింపుచూపులు చూస్తూ.

బ్రహ్మానందపడిపోయిం దామె.

"మీరు మంత్రిగారి తండ్రి అయిపోరూ?" అని అనబోయిందికూడానూ; కాని అంతలో వొకానొక మధురభావం స్ఫురించి, సిగ్గుపడి, మొగం వంచేసుకుంది.

అదన్నీ గుర్తించి "కనక, నామాట విను" అని మళ్లీ ప్రారంభించా డతను.

ఆమె సావధాన అయింది.

"శాస్త్రాలసంగతి అలా వుంచు. పెద్దల మాటకూడా అలా వుండనియ్యి.

నేను స్వానుభవం చెబుతున్నాను విను. మాంసం మానేశాక నా కెంతో తెలివి వచ్చిం" దన్నాడు మెల్లిగా అతను.

ఈమాటా యింపామె చెవిని బడేటప్పటికి కామె కళ్లు రుసరుసలాడాయి.

"దేవు డిచ్చాడు మీ కది" అనేసింది అవ్యవధానంగా.

"అవును. మాంసం మానేశాను కనక దయవచ్చి యిచ్చా" డని సగర్వంగా చూశా డతను.

"మరి ఆవిడికి బిడ్డ లెందు కిచ్చాడు కాకూ?" అని నిలవతీసిం దామె.

తెల్లబోయాడు పాపం వెంకటస్వామి.

అత నూహించుకోని ప్రశ్న యిది. ఆలోచించాడు; కాని దీనికి తగ్గ తస్నా దొరక్కపోవడమే కాదు, భావయంత్రమే కిక్కుమని ఆగిపోయింది.

అయితే, దానివేగం అతనికళ్లలో చురుకయింది.

అది భరించలేక ఆమె మొగం వంచుకుంది.

ఇదొక అవకాశం చేసుకుని మళ్లీ మొదలుపెట్టా డతను.

"బిడ్డలతల్లి వయిపోతున్నావు; గాని నీకింకా పసిరతనం పోలేదు. తన పథ్నాలుగో యేట వచ్చింది, యిరవై యెనిమి దేళ్లు నాతో కాపరం చేసింది, వొక్కనాడేనా నా కెదురు చెప్పిందా నీసవితి?"

"నేను చూశానా?"

అత నెంత గంభీరంగా అడిగాడో ఆమె అంత తాపీగా బదు లడిగింది.

అయినా, మళ్లీ వొకమాటు నిర్విణ్ణుడయి, మళ్లీ వొకమాటు చురుగ్గా చూసి, "యింతటికి మాట అందించడం నేర్చా" వంటూ మళ్లీ అందుకున్నా డతను.

"ముందు చూపబ్బింది కనకనా, నువ్వు వెంకటికి చూడగలగడానికి?"

ఆమె విని, చూసి, వూరుకుంది.

ఆమె మౌనంలో క్షమాప్రార్థన వూహించుకుని, శాంతించి "చిట్టితండ్రి నాలాగే పోలీసు కానిస్టేబు లయిపోతా డనుకో, లేకపోతే, కిళ్లీదుకాణం పెట్టుకుంటా డనుకో. అదీ కాకపోతే, బస్సుకండక్టరో, జట్కావాడో, రహదారీపడవ సరంగో అయిపోతా డనుకో" అనడిగా డతను.

ఆమె మనస్సు గుబగుబలాడిపోయింది.

అది గ్రహించి "చూడగలవా నువ్వు? నీమనస్సు ఖేదించదూ? ఇంతేనా చిట్టితండ్రికి మనం సంపాదించి యిచ్చే ఆస్తి? మంత్రి కాకపోతే మానె, పెద్దకలెక్టరేనా అయిపోయేటట్టు — అధమం, యొదటే డి. వై. యస్. పీ వుద్యోగమేనా ఆయేటట్టు చూడవద్దూ మనం?" అని గబగబా అడిగేశా డతను.

మిడుకూ మిడుకూ చూస్తూ గుటకలు మింగిం దామె.

"పెద్దబ్బాయేనా మంత్రి అయ్యేటట్టు పునాది వెయ్యకపోతే, నా తెలివంతా యేమి కానూ? నీ కెంత నేర్పుంటే యేమిలాభము?"

ఇది విని జవాబు చెప్పలేక మొగం వంచుకుం దామె.

"నీమీద నాకు కోపమా? నువ్వు సుఖిస్తే నే చూడలేనూ?" అనడిగా డతను మొగంమీద మొగం పెట్టి.

"మిమ్మల్ని సుఖపెట్టా లనే కాదూ నా తాపత్రయమూనూ?" అనడగబోయిం దామె

అతని కేసీ చూసింది.

కాని సిగ్గుపడిపోయి మొగం వంచేసుకుంది.

దీంతో, అతనికి "మన ప్రణాళిక సాగింది" అని గర్వం పొడచూపింది.

"ఇక గట్టిగా ఆజ్ఞ పెట్టవచ్చు" నని దిలాసా కూడా వచ్చింది.

దాని అడుగుల్లో అడుగులు వేసుకుంటూ వచ్చి, ఉద్యోగదర్పం అతని నావహించింది.

కంఠంలో కార్కశ్యం ప్రతి కలిసింది.

చూపులు పదు నెక్కాయి.

ఈ సన్నాహంతో పూర్తిగా స్త్రైణ మహాసాక్షీప రయిపోయి, దానికి చిహ్నంగా వెన్ను విరుచుకుని "కనక యీక్షణం మొదలు పురుడు వచ్చేదాకా నువ్వు మాంసం తినవద్దు, ముట్టవద్దు, చూడనేవద్దు. తరవాతేనా నాసెలవు పుచ్చుకోకుండా ఆ వూసెత్తవద్దు" అని విధించేశా డతను.

విధించేసి, గబగబా భోజనం చెయ్యసాగాడు.

డీంతో కొట్టినంత పనయిం దామెకి.

వయస్సుకే చిన్నది; కాని, అతను పోలీసు హెడ్డయితే ఆమె జమాదారు మనసురాలు, తేం తక్కువా?

పురుషుడికి ఆజ్ఞాపించే అధికారం వుంటే, స్త్రీకి తిరస్కరించే సత్తా వుంది, యేం లోటూ?

చూస్తూనే వుండగా ఆమె చూపులు నిశితభల్లా లయిపోయాయి.

రుసరుసలాడుతూ పక్కకి చూసింది.

"బాల్యాలటిల్లా డయిపోదూ? కన్నకొడుకుని పాడుచేసుకుంటావా తల్లీ" అని బుద్ధివంకయ్య అడుగుతూ కనపడిం దామె కళ్లకి.

ఈ తెలివితక్కువమాటలు విని తానెక్కడ మాంసం మానేస్తుందో అని ఆదుర్దాపడిపోతున్నట్టున్నూ తోచిం దామె.

దాంతో గోవిందమ్మకి శౌర్యం ముంచుకువచ్చింది.

రక్తం వుడుకెత్తి శరీరం ఆపాదమస్తకమూ వణికిపోయింది.

[illegible] వెంటనే [illegible] [6వ పేజీ చూడుడు]



గనేరియా

నేటి సుప్రసిద్ధ దివ్యౌషధము

ఇంగ్లీషు మరియు యితర నాటువైద్యములకు మీ చర్మవ్యాధి నివారణకాక పుచ్చుకొన్న యింజెక్షనులు నిష్ప్రయోజనమై యుండినయెడల మేము తయారించిన నేటి "గోనోకిల్లర్"ను వాడిచూడుడు. ఈ సుప్రసిద్ధమందు అన్నివిధముల చర్మబాధలను శీఘ్రకాలములలో తొలగించి మీకు సౌఖ్యమునిచ్చును. యిది, స్త్రీపురుషుల యొక్క, మూత్రబాధ్యములను చీముతో గూడిన వివిధ రకముల గనేరియా-మేహరోగము, తెలుపుపోవుట, వాపు, వీర్యముపోవుట, పొక్కులు యీ మొదలయినవి దీనివలన నివారణయగును. వేలకొలది జనులు మా మందును వాడి సౌఖ్యము పొందినారు. దీర్ఘ వ్యాధిగ్రస్తులు యానందించినారు. కాలము పోగొట్టక మీరు యీ మందును వకసారి వుపయోగించి యానందము పొందండి

50 మాత్రల బుడ్డి యొకటికి రూ. 8/- మాత్రమే వి. పి. పి. ప్రత్యేకము అణాలు 8

Sole Manufacturer:—DR. D. N. JASANI.
(Ppt. A. P.) Vithalbhai Patel Road, BOMBAY, N. 4
Madras Stockists:— APPAH & Co, CHINA BAZAR

ఉయ్యాల

అవివేకం

"జెర్రనా [లెఫ్టినెంట్. డి. జెర్రనా. పరాసుఉద్యోగి, చంద్రనగరం ఇంగ్లీషు వారికి చేజిక్కడానికి, నదిమీదుగా దారి చూపించాడు] ఈ ద్రోహకార్యము వల్ల 'నల్లమొగమువాడు' అని దుష్కీర్తి గాంచెను. ఈ ద్రోహకార్య మొనర్చినందుకుగాను యింగ్లీషువా రతనికి చాల ధనమును బహుమతి చేసిరి. దీనిలో కొంత సొమ్ము నితడు ఫ్రాన్సులోనున్న ముసలియగు తన తండ్రికి పంపెను. కాని, తనకొడుకు చేసిన లజ్జాకరమగు ద్రోహప్రవర్తననుగూర్చి విన్నవాడగుటచే ఆ తండ్రి ఆసొమ్మును పుచ్చుకొనక తిరుగగొట్టెను. ఇందువల్ల జెర్రనాకు చాలదుఃఖము, సిగ్గు కలిగెను. అతడు తలయెత్తుకొని, తిరుగలేకపోయినాడు. అందుచే అత డొకగదిలో కూర్చుని తాళము వేసుకొనెను. కొన్నిరోజులకు తలుపు తెరచి చూడగా, అతని శవము మెడకొక తువాలుతో తలుపుదగ్గరగ దూలమునుండి వ్రేలాడుచుండెను.

"బ్లాక్‌మన్"

వృత్తివిభజన

వృత్తిపోషణకొరకు వృత్తివిభజనం జరిగింది. వొక తాలూకాగుమాస్తాపని ఖాళీ అయితే అయిదువందల దరఖాస్తులు వచ్చిన మోస్తరుగా యితరవృత్తులు మాని మరి వొక వృత్తిలో ప్రవేశించడంవల్ల వృత్తులు నశించకుండా వుండేలాగు ఆయావృత్తులవారు స్థిరమైన వృత్తు లేర్పరచుకొని నాటి నభివృద్ధి చేస్తుండేటందుకూ వృత్తిజ్ఞానం పారంపర్యంగా వచ్చి వృత్తుల అభివృద్ధికి తోడ్పడడానికి వృత్తివిభజనం జరిగింది. ఈవిభజనను గూర్చి ధర్మశాస్త్రాలు ఋషిప్రోక్తాలేగాక రాజశాసనాలుగా యేర్పడ్డవి. మెకాలే శిక్షాస్మృతిని, స్టీఫెన్ సాక్ష్యచట్టమును, యితర ధర్మశాస్త్రజ్ఞులు యితరచట్టములనూ రచించి రాజశాసనం బడసినట్లు పూర్వం ధర్మశాస్త్రాలు ఋషిప్రోక్తంలై రాజానుమతిని బడసినవి. ఈశాసనము లములులో పెట్టబడ్డప్పుడు అప్పటికా యావృత్తులు చేసేవాండ్లను వాటియందుంచి కొన్నివృత్తులకు యెక్కువ జనం కావలసివుంటే వృత్తి యేర్పాటులేని యితరులను వారి తెలివితేటలనుబట్టి ఆయావృత్తులలో ప్రవేశపెట్టి వుంచిరి. పూర్వం యిట్టి యేర్పాటుచేయడమే గాకుండా ప్రతిగ్రామంలో అన్నిరకాలవృత్తులవారినీ ప్రవేశపెట్టి వారు గ్రామాలు విడువక స్థిరంగా నిలిచి గ్రామజీవితానికి తోడ్పడేలాగు యినాము లేర్పరచి చాకలి మంగలి కుమ్మరి వైద్యుడు పురోహితుడు పంతులు మొదలగు వృత్తులవారు ప్రతిగ్రామంలోనూ వుండి, గ్రామవాసుల కవసరమైనప్పుడు సహాయం చేస్తూవుండేలాగు ప్రపంచంలో కెల్లా అత్యుత్తమమైన గ్రామపరిపాలనాపద్ధతి స్థాపించబడ్డది. ఆంగ్లప్రభువులు ప్రతిగ్రామమందు పూర్వప్రభువులచే అద్భుతంగా మలచబడ్డ గ్రామపరిపాలనాప్రతిష్ఠాపనం విధ్వంసం జేశారు. మెయిన్ అను ఆంగ్లధర్మశాస్త్రకర్త ఆంగ్లప్రభువులను యీదుండగానికై యెంతో నిందించాడు.

వున్నవ లక్ష్మీనారాయణ.

మూలమంత్రం

చిన్న పేలిక ధరించి ధ్యానమున్నడై నేల కూర్చుండియున్న మహాత్ముని (గాంధీ) జూడగనే భారతీయులకు ప్రాచీన యోగిపుంగవుల ఔన్నత్యము జ్ఞప్తికి వచ్చును. ఆ పేలిక ధరించుటలో మహాత్ముని అభిప్రాయము వేరుగా గలదు. దేశములో గొప్పగొప్ప సనాథ్యులున్నను బహుసంఖ్యాకులు కడుపేదలు. తినుట కన్నము, కట్టుకొను వస్త్రము లేని వారు. మహాత్ముడు అట్టిపేదలలో జేరుటయే ఉచిత మనుకొనెను. అందరికన్న దరిద్రులై గ్రామాలలో నివసించు మాలమాదిగలకు దొరుకుచుండికన్న మిన్నయగు ఆహారముగాని, వారు కట్టుకొనుడ్డకన్న మేలగువస్త్రముగాని అతడు ధరింపడు. అత్యుత్కృతమైన భారతీయ ఉద్యమసారము ఈగాంధీమహా ఔన్నత్యము నందే ఇమిడియున్నది. మహాత్ముని శక్తికి ఇదే మూలమంత్రము.

హెచ్. ఎన్. బ్రెయిల్స్‌ఫర్డ్.

కలాలకట్ట

ద్వారకనాథుడు (ద్వారకనాథ్ మిత్తర్) కొక చిత్రమైన యభ్యాసము గలదు. అతడు న్యాయవాదిగా నున్నకాలమున కోర్టువారి యెదుట వాదము చేయునపు డొక పెనాకలముల రెండుచేతులతోను బట్టుకొని యది ముక్కలగునట్లు మెలిపెట్టుచుండును. అతడా కలముల నెంతవడిగా మెలిపెట్టుచుండునో యతని నోటినుండి మాట యంతవడి హెచ్చి వాదము ప్రబలుచుండును. కలము క్రమక్రమముగా నలిగి విరిగి చేతిలోనుండి పూర్తిగా జారి పడినప్పు డాయన యేమియుం దోచక వాదము సేయలేక నిలువబడునట. అందుచే గుమాస్తా యొకడు పెనాకలముల కట్ట యొకటి చేతిలో బట్టుకొని సిద్ధముగ నుండి యజమానుని చేతిలోని విరిగిపడిన తక్షణమే మఱియొక కలము నవ్యవధానముగా జేతిలో బెట్టుచుండును.

చిలకమర్తి లక్ష్మీనరసింహం.

గతవారపు సమస్య

క్రిందటివారం సమస్యకు కీలకమైన మొదటియెత్తు తెల్లగుర్రాన్ని మ 4 నుండి రా. శ. 5 కు వేయటం. కె గంగయ్య గారు, (బెజవాడ) ఎ. ఉదయవర్లుగారు (కొనుమోలు) దువ్వూరి సూర్యనారాయణ గారు, (వల్లూరు) దీనిని సరిగా కనుక్కున్నారు. దాని తరువాత నల్లబలం ఏ యెత్తు వేసినా, తిరిగి తెల్లబలంవేసే యెత్తుతో నల్లరాజుకు షా అయి, ఆట కడుతుంది. నల్లకు మ 3 నుంచి తెల్ల రా. శ 5 లో వున్న గుర్రాన్ని చంపితే నల్లమంత్రితో తెల్లరాజుకు షా అవుతుంది. కాని తెల్ల ఏనుగును మ 4 కు వేస్తే షా తప్పటమే కాకుండా శకటుతో నల్లరాజుకు తెరచి షా అవుతుంది. ఆటకట్టు. అట్లా కాకుండా నల్లగుర్రంతో తెల్ల ఏనుగునుచంపి తెల్లరాజుకు తెరచి షా చేయవచ్చు. అపుడు తెల్లగుర్రాన్ని రా. శ 5 నుంచి మ. 7 కు అడ్డంవేస్తే షా తప్పడమే కాకుండా నల్లరాజుకు షా అవుతుంది ఆటకడుతుంది. అటులగాక, నల్లగుర్రాన్ని గాను 1 నుండి రా 2 కు వేస్తే తెల్లగుర్రం ఏ ఆ వేసే షా ఆటకట్టు. ఇక నల్లగుర్రాన్ని రా. శ 1 కి గ × మ వేస్తే తెల్లఏనుగు మ శ. 4 నుండి 6 కు వేసే శకటులో తెరచిరాజు. నల్లమంత్రి తెల్లఏనుగును చంపితే ఏ × మ నేరాజు తెరచిరాజు ఈ విధంగానే నల్లబలం వేసే మిగిలినయెత్తు లన్ని విఫలమై ఆటకట్టుతుంది.

క్రిందటివారపు సమస్యాపరిష్కారంలో చివరి వాక్యమునందు. రా. శ 5 కు బదులు రా. గు 2 అని చదువుకొనవలెను.

కథలు - గాథలు

శ్రీ దిగవల్లి వేంకట శివరావు

శ్రీరంగపట్నం లూటీ

క్రీస్తుశకం 1799 వ సంవత్సరం మే నెల 4 వ తేదీన మైసూరుసామ్రాజ్య భానుడు అస్తమించాడు. మహావీరుడైన టిప్పూసుల్తాను తన గాయాలలోనుంచి రక్తంకారుతూవున్నా చివరదాకా పోరాడి వీరస్వర్గం అలంకరించాడు.

శ్రీరంగపట్నం చేతులోపడగానే మన ఆంగ్లేయ ప్రభువులు మామూలుప్రకారం తమ తెల్లసైనికులచేత లూటీచేయించడం ప్రారంభించారు. వర్ణమైనకోట - పట్నము యొక్క ధనకనకవస్తువాహనాల సమృద్ధిని బట్టి ఈ దోపిడి కొన్నాళ్లు సాగునని. శ్రీరంగపట్నం చాలా ధనవంతమైన ప్రదేశం అవడంవల్ల ఈ లూటీ చాలారోజులు సాగింది. ఈ సొమ్మును సేనాధిపతి మొదలు సైనికులవరకూ అందరూ పంచుకోవాలి కాబట్టి పెద్దవుద్యోగులు దీని ఎప్పటికప్పుడు లెక్క చూస్తూవుంటారు.

మే నెల 22 వ తేదీ నాటికి లూటీ చేసిన సొమ్ము 250504 కరుకువరహాలు లెక్క తేలింది. ఇంకా దోపిడిసాగుతూనే వున్నందువల్ల రోజురోజూ ఈ మొత్తం వృద్ధి అవుతూవుంది. అంతట 1799 వ సంవత్సరం జూను 26 వ తేదీన ఈదోపిడిసొమ్ములోనుంచి మొదటి "డివిడెండు" పంచిపెట్టారు. లూటీతాలూకు లెక్కతేలిన మొత్తం సొమ్ములోనుంచి సర్వసేనాని అయిన హారిసుగారికి ఎనిమిదవవంతు అనగా రమారమి పదకొండు లక్షలరూపాయిలు యిచ్చారు. ఆయన కింద వుండే రెండవసేనాధిపతి అయిన మేజర్ జనరల్ ఫ్లాయిడ్ గారికి ఒకలక్ష ఇరవైయైదు వేలరూపాయిలు యిచ్చారు. జనరల్ ఆఫీసర్సు ఆన్ ది స్టాఫ్ అనే సైనికోద్యోగులకు ఒక్కొకరికి ఒకలక్షరూపాయిలు యిచ్చారు.

తక్కిన సొమ్ములోనుంచి

కర్నలులకు	ఒక్కొకరికి	37000	రు
లెఫ్టినెంటుకర్నలులకు	,,	23000	,,
మేజరులకు	,,	13000	,,
కెప్టెనులకు సర్జనులకు	ఒక్కొకరికి	7600	రు
సబు ఆల్టర్నర్లకు, అసిస్టెంటు సర్జనులకు	,,	3810	,,
క్వార్టరు మాస్టర్లకు	,,	1300	,,
సార్జెంటు మేజర్లకు	,,	190	,,
సార్జెంటులకు	,,	136	,,
కార్పొరలులకు	,,	63	,,
కిమాండెంటులు బేదారులకు	,,	370	,,
జమేదారులకు	,,	126	,,
హవల్దారులకు	,,	63	,,
నాయిగన్లు, శిపాయిలు, గన్‌లాస్కర్లు పయోనీర్లు, మైసర్లు, నల్లడాక్టర్లు పకల్లీలు, ట్రంపెటీయర్లు, డ్రమ్మర్లు ఒక్కొకరికి		42	,,

చొప్పున పంచియిచ్చారు.

ఈదోపిడిసొమ్ములో మరికొన్ని ఎక్కువవాట్లు పంచుకున్నారని సర్వసేనానాయకుడైన హారిసుగారినీ, ఆరుగురు జనరల్ ఆఫీసర్లను సీమలో కుంపినీ అధికారులు మందలించారు.

ఈదోపిడిధనంలోనుంచి గవర్నరుజనరలైన వెల్లస్లీగారి నాటాగిన ఒకలక్ష నవరసులు అనగా రమారమి పదిలక్షల యాభై వేల రూపాయిలు యివ్వబోగా ఆసొమ్ము సైన్యానికే చెందవలసినదే నని ఆయన పుచ్చుకోనేదని 1801 లో కుంపినీ డైరెక్టర్లు టిప్పూసుల్తాను ఆభరణాలలోనుంచి ఆయనకు ఒక వజ్రాలపతకము చేయించియిచ్చి సాలుకు 5 వేల నవరసులు పింఛను యిచ్చారు.



ఆటలలో తేడాలు

శ్రీ బి. రామకృష్ణరావు

ఆంధ్రపత్రికలో చదరంగంశీర్షిక నొకదాన్ని ప్రారంభించారు. ఇది ప్రతి ఆదివారం పత్రికలోనూ ఉండే యేర్పాటేనని విని చాలా ఆనందించాను. మన తెలుగువారికి చదరంగంలో ఉన్న ఉత్సాహం అపారం. కాని సరియైన పరిచయం లేని కారణాన అంతర్జాతీయ ఆటమీద మోజు ప్రస్తుతం తక్కువ. తెలుగులో ప్రస్తుతం ఈ ఆటమీద గ్రంథాలు తక్కువగా ఉంటమే దీనికి కారణం.

కాని భాషల్లో ఇంగ్లీషు కెంత ప్రాముఖ్యం ఉందో, చదరంగం ఆటల్లో అంతర్జాతీయ ఆటకు అంతే ప్రాముఖ్యం ఉన్నది. కాబట్టి మనం అనాదిగా మన దేశంలో ఉన్న యీ ఆటను అభివృద్ధి పరచాలంటే, మన ఆంధ్రప్రతిభను దేశదేశాలకు వ్యాపింపచేయాలంటే అంతర్జాతీయ ఆటనే అవలంబించాలి. ఈమధ్య ఒకమిత్రుడికి అలిఖేన్ (ఈయన ప్రస్తుతం వరల్డుఛాంపియన్) ఆడిన ఆటలు, ఒకటి రెండు చూపించాను. అంతా అయినతర్వాత ఆయన పెదవి విరచి, "ఆ!," యేం బ్రహ్మాండ ముందండీ దీంట్లో? అలవాటు చేస్తే రెండు నెల్లల్లో నేనూ ఆడగల నామాత్రం" అన్నాడు. దీంట్లో కొంతే నిజముకూడా లేకపోలేదేమో ననిపించింది నాకు. నిజంగా మనఆంధ్రుల్లో ఇతరవాళ్లని తేలికచేసే మాట్లాడే స్వభావం యెంతుందో ప్రతిభకూడా అంతేవుంది. ఈ ఆట సరీగా వ్యాప్తిచెందితే మనవాళ్లంతా అలవాటు చేస్తే అలిఖేన్‌ను ఓడించగలవాళ్లే బయలుదేరుతారేమో, ఎవరికి తెలుసు.

తేడాలు

ఇక యీవ్యాసంలో మన ఇండియన్ ఆటను అంతర్జాతీయ ఆటకుగల ప్రధానసూత్రాల్లోని భేదాలు పరిశీలిద్దాం.

మొదట్లో బల్ల, దాన్ని అమర్చడంలో నే భేదముంది. మనవాళ్లు బల్ల యేరెండురంగులదైనా వాడతారు. ఎరుపు, ఆకుపచ్చ; ఎరుపు, పసుపు; పసుపు, నలుపు — అంతర్జాతీయ ఆటలో ఒకటేజంట - తెలుపు, నలుపు - బల్ల మనవాళ్లెలాగైనా అమరుస్తారు. అంటే కుడిచేతివైపు మూలగడి ప్రతిఆటకూ ఒకే రంగు ఉండాలనే నియమం లేదు. అంతర్జాతీయ ఆటలో ఎప్పుడూ బల్ల కుడిచేతివైపు మూలగడి తెల్లగడే ఉండితీరాలి. కాయలమర్చడంలోనూ భేదముంది. రాజు కెదురుగా రాజు; మంత్రి కెదురుగా మంత్రి "తెల్లమంత్రి తెల్లగడి, నల్లమంత్రి నల్లగడి" అదీ సూత్రం అంటే తెల్లరాజుకు మంత్రి ఎడమవైపున ఉంటుంది. నల్లరాజుకు కుడివైపున ఉంటుంది.

ఒక ప్రమాదం

దీనివల్ల మన నాటుఆట ఆడేవారు ఒక ప్రమాదానికి లోనగుతూండడం కద్దు. మన ఆటలో మంత్రి అసలుస్థానంలోనుంచి యేటవాలుగా నడిచి ప్రథమస్థానంలో ఉన్న రాజుకు "షా" చెప్పలేదు. కాని అంతర్జాతీయఆటలో ఆప్రకారం [illegible] 4 గళ్లకు వచ్చి "షా" చెప్పి, అవసరమైతే కావులేని జంతువులను మింగేస్తుంది.

మూడెత్తులు - ఒకయెత్తు

ఈఆటలో యింకొకవిశేష మేమంటే, మొదటియెత్తు ఎప్పుడూ తెల్లకాయదే. అందుచేత ఒకొకటయింతర్వాత సాధారణంగా బలాలు మార్చుకొంటారు. మన ఆటలో ప్రథమంగా ఒకరితర్వాత ఒకరు మూడేసి యెత్తులు వేసి ఆట ప్రారంభిస్తారు. అంతర్జాతీయఆట చెరియొక ఎత్తుతోనే ప్రారంభమవుతుంది.

జంతువులనడకల్లో రెండాటలకూ యేమీ భేదం లేదు. బంట్లనడకల్లోమాత్రం స్వల్పం తేడా ఉంది. అదీన్నీ ప్రారంభంలోనే. ఇండియన్ ఆటలో బంటు యెప్పుడూ ముందుకు ఒక్కగడే సాగుతుంది. కాని, ఆ ఆటలో ప్రథమస్థానంనుంచి రెండుగళ్లుకూడా ఒకేయెత్తుగా నడుపుకోవచ్చు. సాధారణంగా రాజబంటునుకాని మంత్రిబంటునుగానీ యీప్రకారంగానే నడిపి ఆట ప్రారంభిస్తారు. ఆట మధ్యలో ఏబంటునైనా ప్రథమస్థానాన్నుంచి రెండుగళ్లు ఒకేయెత్తుగా నడిపినప్పుడు ఒక చిత్రం జరగవచ్చు. తెల్లగుర్రం బంటును ప్రథమస్థానంలోనుంచి రెండుగళ్లు ఒకే యెత్తుగా జరిపామనుకోండి. అప్పుడు నల్లబంటొకటి తన ఏ 5 లో గానీ శ 5 లో కానీ వున్నట్లయితే, యీ రెండుగళ్లు ఒకే యెత్తుగా జరిగినబంటును చంపి తనబంటును గ 6 లో ఉంచుకోవచ్చు. అనగా, తెల్ల బంటు ఒకేగడి జరిగినట్లుగా భావించి తన బంటుతో చంపవచ్చును. దీనిని "నడిమి చంపు" అంటారు. ఈ "నడిమిచంపు"నకు బంటుకు బంటే కావాలికాని జంతువుకి వాక్కు లేదు.

3,4 గురు మంత్రులు

బంటు ఎనిమిదోగడిలోనికి వస్తే దాన్ని యేజంతువుగానైనా మార్చుకొనవచ్చును. మంత్రి అన్ని జంతువులలోకీ బలమైంది గనక, సాధారణంగా మంత్రి నే కొంటారు. మంత్రి ప్రతికిందా గాని యింకొక మంత్రిని ఉంచుకోవచ్చు. అంటే ఒక్కొక్కప్పుడు బల్లమీద 3,4 మంత్రులుకూడా ఉండవచ్చు నన్నమాట. ఇటువంటప్పుడు ఏనుగుకాయను బోర్లించిగాని, బంటుకాయను అడ్డంగా వాల్చికానీ మంత్రిగా భావించి ఆట సాగిస్తారు. 3 మంత్రులు ఒకే ఆటలో ఉండటం బహు అరుదుగా సంభవిస్తుంది. దీన్ని గురించి కొత్తగా యీఆట నేర్చుకోనేవారు గాబరా చెందనక్కరలేదు. ఒక్కొక్కప్పుడు — ఇదికూడా బహు అరుదే — మంత్రికి బదులు ఇంకొక జంతువు నుంచుకోవడం ప్రయోజనకారిగా ఉంటుంది.

పేచీ పెట్టడానికి అవకాశం

నడకల్లో ఉన్న భేదం రాజుకోటకట్టడం సందర్భంలో యింకొకటున్నది. మనరాజు గుర్రపుఎత్తువేసి కోటలో చేరుతుంది. ఆ ఆటలో ప్రథమస్థానంలోనుంచి రెండుగళ్లు పక్కకు జరుగుతుంది. ఇట్లా జరగడంవల్ల యేర్పడ్డ మధ్యగడిలోకి మూలనున్న ఏనుగు ప్రవేశిస్తుంది. ఇదంతా ఒకటే యెత్తు. ఈ యెత్తువేయటానికిపూర్వం రాజుగాని ఏనుగుగాని తమ ప్రథమస్థానాల్లోనుంచి కదలకూడదు. ఇంతకుపూర్వమే ఎన్ని "షా"లు చెప్పినా ఫరవాలేదు. రాజునడిచే రెండుగళ్లలోనూ దేన్నీకూడా శత్రుజంతువు చూస్తూండకూడదు. ఈ కోటకట్టడం రాజువైపునా, మంత్రివైపునాకూడ చేయవచ్చు. మంత్రివైపున కోటకట్టినప్పుడుకూడా రాజు జరిగేది రెండుగళ్లే. టూర్నమెంటుల్లో యీ సందర్భంలో గమనించవలసిన ఇంకోవిషయ మేమంటే - రాజుకాయను రెండుగళ్లు ముందుగా జరిపి తర్వాత ఏనుగును జరపాలి. ముందుగానే ఏనుగును జరిపితే, అంతటితోనే ఎత్తు ఆఖరైందని అవతల పార్టీ పేచీపెట్టడానికి అవకాశం ఉంటుంది.

ముఖ్య విశేషం

ఈ ఆటలోఉన్న యింకొక ముఖ్యవిశేష మేమంటే, అవతలబలంలో జంతువున్నా లేకపోయినా, ఒకబంటైనా మిగిలినా లేకపోయినా ఆట సాగించి రాజును బంధించవచ్చు.

సరిసమానం

ప్రథమదశలోనూ, అంత్యదశలోనూ కల యీ స్వల్ప తేడాలు తప్ప తక్కిన ఆటంతా ఒకటే కాని కొత్తగా యీ ఆట నేర్చుకోబోయేవారికి మాత్రం యీ అంతర్జాతీయ ఆట చాలా కష్టమైందనీ, అవతల మనిషికి ఒకబంటు మిగిలినా ఆట పోతుందనీ అభిప్రాయం ఉండటం సహజం. కాని యిది సరియైంది కాదు. ఇండియన్ ఆట ఎంతకష్టమో అంతర్జాతీయ ఆటకూడా అంతేకష్టం. ఇది ఆడేవారికి అదీ, అది ఆడేవారికి యిదీ కష్టంగా ఉన్నట్టు కన్పిస్తుంది. అలవాటైతే మరేమీ విశేషంకాదు.

సమస్య

నల్ల బలం



తెల్ల బలం

ఇక యెత్తువేయవలసినది తెల్ల బలం. రెండు యెత్తులలో నల్లరాజును కట్టించాలి.

ఎడమవైపు మూలాలనుండి వరుసగా ఏనుగ, గుర్రము, శకటు, మంత్రి, రాజు, శకటు, గుర్రము, ఏనుగు.

గర్భనియముక్

(సంతాన నిరోధకము)

అతిప్రాయమున సంతాన మక్కరలేదను వివాహితులకోర్కెను ఈ మాత్రలు నెరవేర్చును. వీటిని సేవించిన గర్భము రాదు. ఆరోగ్యము చెరుపక సక్రమస్రావము కలిగించును.

30 మాత్రల పెట్టి రు 3.

ఆతంకనిగ్రహఫార్మసీ, 26 బ్రాడ్వే, మద్రాస్
ఏజంట్లు:- శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బెజవాడ.



వామన్ గోపాల్‌గారి
అయోడైజ్డు
సరసపరిల్లా
రక్తమును పరిశుభ్రపరచు
దివ్యౌషధము
Dr. Gowtamarao
Kesheo & Son,
Thakurdwar, BOMBAY 2.

బాల్యస్వీయచరిత్ర

శ్రీ రుక్మిణీనాథ్

నేను ఈ ప్రకరణాన్ని చాలా బాధతో రాస్తున్నాను. నేను పడిన ఇబ్బందులు ఇక ఏ కుర్రవాడూ పడకూడదని నాకోరిక.

సాధారణంగా పదోసంవత్సరం ప్రారంభించింది మొదలు పదిహేనో సంవత్సరం దాటేదాకా చాలా మార్పుల్లో జీవితం. కుట్టించుకున్న చొక్కాలు, లాగులు నిమిషం నిమిషానికీ చాలవు. బుద్ధి తెల్లుస్తూన్న దశా, తెలీని దశానూ. తెలిసి ఉక్కిరి బిక్కిరిచేసేదశా. ఇన్నాళ్లూ మనం ఆడింది ఆట, పాడింది పాట. ఇప్పుడల్లా కాదు. ఎగిరెగిరి నల్లరాళ్లను తన్నుదాం అని అనిపిస్తుంది. ప్రతివాణ్నీ ఎక్కిరిద్దామని అనిపిస్తుంది. మొగుడూ పెళ్లాల ఆట ఆడదామనిపిస్తుంది. చెరువుల్లోకి దిగి కలవపూలు కోసుకొద్దామనిపిస్తుంది. ఎవ్వైనా చేద్దామనిపిస్తుంది. పెద్దవాళ్లు ఏవొక్కటీ చెయ్యనీరు. మనంచేసి ఎదురుదెబ్బలు తగిలించుకుంటాము యింత చిత్రమైన వయస్సు మానవ జీవితంలోనే లేదు.

పసితనంలోనే అమ్మనికోల్పోయిన నిర్భాగ్యుణ్ణి నేను. కనీసం అత్తైనా బతికివుంటే కాస్త అండ. ఈ ఉద్రేకపు వయస్సులో పరాయివాళ్ల యిళ్లల్లో వుండడం కాలేకాలే వెనంమీద పడుకొని నిద్రపోదామనుకోవడం. యింట్లోంచి పారిపోయి పడవెక్కి లాకులు దగ్గిర దిగాను. పడవ వెళ్లిపోయాక రెండు కస్తూరి తుమ్మకాయలు కోసి లాకుల్లో వేసి, కాసేపు అవి తేలతయ్యేమో అని చూచి, నెమ్మదిగా బళ్లదారి పట్టాను. వానలు కురవడం మొదలుపెట్టేయ్. నా సామిరంగా మాసోక్. కాలినిండా సోజ్జరువాడి బూటులాగు బురదే బురద.

చచ్చి చెడి చాయంగల విన్నపాలై, తాతయ్యగారి ఇంటి కెళ్లాను. అమ్మమ్మ లేదు. తాతయ్యా లేదు. సూరమ్మత్తయ్య మాత్రం కుక్కల్లో నాలిక టైబపెట్టి జడేసుకుంటూంది.

"దేవుడా, దా. ఇదేనా రావడం."

"ఆ, ఇప్పుడే వచ్చానత్తా."

ఇప్పుడే వచ్చా నన్నది నా జీవితంలో ఎన్నిసార్లో అన్నాను. అంత సొచ్ఛంగా మరెన్నడూ అనలే పోయాను.

"కాళ్లు కడుక్కో. అన్నయ్య గూడా వొచ్చాడా?"

"ఆయి నెవరు?"

సూరమ్మత్త జడ పూర్తిచేసి, బిళ్లగా చుట్టుకుంది. దువ్వెనతీసి తుడిచింది. "ఆరి దేవయ్యా, మీ నాన్న."

ఉలిక్కిపడ్డాను. సూరమ్మత్తె మొహం స్పష్టంగా కనుపడుతూంది. కనుబొమ్మల్లో బొట్టూ, మెళ్లోకంటెతో పురంగు చీర."

"రాలా."

"పద."

నూద్దగ్గిర కెళ్లి కాళ్లు కడుక్కున్నాను.

"అమ్మమ్మేదమ్మా?"

"అంతా బందరెళ్లారు."

"పెళ్లా?"

"నీ పెళ్లి. మీ వెంకటప్పకు చదువు. వెళ్లారు."

"పెద్దమామయ్య?"

"కరణం ఇంట్లో పేకాడుతున్నారో, లేక దానికొంపకు తగలడ్డారో!"

"అదెవత్తెమ్మా"

అత్తయ్య మాట్లాడలేదు. నేను వెంబడించాను. 'ఒక్కటడుస్తా పాడు పిల్లాడా ఆనీ, అంటూ ఆవిడ చెయ్యెత్తింది. బాబోయ్, ఇక్కడా దెబ్బలబాధే. కిక్కురుమనలేదు.

బుద్ధిమంతుడులాగా పెళ్లివసారాలో కూచున్నాను. మా అమ్మను ఇక్కణ్ణుంచే ఎత్తికెళ్లారు. ఆకాశం మా నాన్నకుమల్లే నల్లగా వుంది. గా, గీ అంటున్నాయి ఏమిటో పురుగులు. గుఖ్ మంటూ వుంది ఇల్లంతా. ఇంతలో అత్తయ్య వొచ్చింది.

"ఇదుగో, పాపయ్యమామగారింటి కెళ్లి—ఆయన్నే, నే నిమ్మన్నానని కరేపాకు తెస్తా"

"ఆ, మనింటో లేదూ"

"చెట్టెక్కాలి"

"నే ఎక్కుతా."

"అబ్బ! జెరుగూ, చెట్టెక్కిపడ్డావంటే అప్రతిష్ఠ."

వెళ్లాను. పాపయ్య లేడు. ఆయన భార్య తులిశెమ్మతో చెప్పాను. ఆవిడ నా మాటలూ అని లేదు పొమ్మంది. తిరిగివొచ్చి అత్తయ్యతో అన్నాను. దానిమొహం మండిరి, పాడుముండ అని తిట్టింది. మళ్లీ వెళ్లమంది. వెళ్లాను. అయనున్నాడు. చెప్పాను. ఇచ్చాడు. యిక్కడో కొత్త సుగుణం. యీ విడకు నియమంలో కోపం. నియమంలో ప్రేమ. ఎండా వానాలాగు. 'ఎండావానా కుక్కల నక్కల పెళ్లి' యింతలో మా పెద్దమామయ్య వొచ్చాడు, వస్తైందా అంటూ. అత్తయ్య ఆ అంది. ఏందో ఎప్పుడొచ్చావు అని చెవి మెలేశాడు. వెనవ మా మయ్య. చుట్టలు చుట్టుకుని గూట్లో పెట్టి, భోంచేసి, శాలువా కప్పుకుని, చుట్టలు తీసుకుని, పొలాని కెడుతున్నా అని, బయలుదేరాడు. మళ్లీ రావడం వుండా, రేపొద్దునేనా అంది అత్తయ్య. 'రాను' అంటూ ఆయన వెళ్లాడు. ఆ పొలం నాకు తెలుసు లెండి అంది వినేట్టు అత్తయ్య. చాల్చాలు నోరుముయ్ అంటూ మామయ్య పిల్లికళ్లా ఆయనా చుట్ట అంటించుకుంటూ వెళిపోయాడు. పల్లెటూళ్లో చాలామంది ఇంతే.

పొలం ఎందుకు అత్తా అంటూ ఆవిణ్ణికావిలించుకున్నాను. ఆవిడ అప్పుడు మా అమ్మల్లేనే కనిపించింది. ఆకలేయటల్లా? అంది. దా అన్నం తిందాం అంది. ఇద్దరం వంకాయ బజ్జీ మజ్జిగపులుసుతో భోంచేశాం. రెండు పక్కలు వేసింది. నాకు భయం అత్తయ్యా నేను నీదగ్గిర బజ్జుంటా అన్నాను. ఆవిడ నన్ను ముద్దెట్టుకుని, తన దగ్గిరే పడుకోబెట్టుకుంది. మామయ్య ఎప్పుడొస్తా డత్తా అన్నాను. "రాడు, రాత్రి వొస్తాడు" అంది. ఎక్కడికెళ్లా డన్నాను. ఇందాక దాని కొంప అన్నప్పటినుంచీ నాకు యావగానే వుంది. నేచెబుతా గానీ, చెప్పినట్టు వింటూ అంది. అల ఊపాను. కరణంగారింటివెనక వీధి రెండోయింట్లో కాపుమ్మలేమా దాన్నుంచుకున్నాడు అంది. ఉంచుకోడమంటే నాకు తెలీదు. అడిగాను. ఆవిడ చెప్పలేదు. మా అమ్మనుగురించీ, మానాన్ననుగురించీ చాలా సేపు ఎక్కిరించింది. మా నాన్నను నేనూ ఎక్కిరించాను. ఇక్కడ వొకముక్క చెప్పాలి. తలిదండ్రులను పిల్లలు ఎక్కిరించవలసిరావడం చాలా ఘోరం. మా నాన్న, మా అమ్మ అనే ప్రేమ పిల్లల్లో లేకుండా చేసుకోడంకన్న నరకంలేదు. అయితే, తల్లినీ తండ్రినీ ఎక్కిరించినవారినిమాత్రం తరువాత తమ పిల్లలు కండికొయిలాగా కొట్టడంమాత్రం యాథ. ఇది నిజం. కాసేపున్నాక దీపం ఆర్పింది. చీకటి, కొద్ది, నిద్ర రాదు. ఆవిడ నిద్రపోలేదు. కాసేపు యమ యాతన పడ్డాను. ఓరాత్రి మెలుకువ వచ్చింది. అత్తయ్య పక్కలో లేదు. సావిట్లో గుసగుసలు. అత్తా మామ వొచ్చాడా అన్నాను. ఆ అంది. అంతే. తరువాత నాకే తెలిసింది. పాపయ్యగారి యింటికి నన్ను పంపినవాడల్లా పాపయ్య ఇక్కడికొచ్చేవాడు. అత్తయ్యా పాపయ్యా వొకమంచంమీద కథల్లు చెప్పుకునేవారు. తరువాత్తరువాత అత్తయ్యా నేనూ వొకటి గనక, నేనే వెళ్లి పాపైని పిలుచుకొచ్చేవాణ్ణి. ఈముద్దూ, ఎన్నాళ్లో దక్కలేదు. అత్తయ్య కొప్పడకపోతేనేం, అయినదానికీ కానిదానికీ మా నాన్నను తిట్టిపోస్తూ, మా మామయ్య నన్ను తూర్పారబట్టాడు. ఏవాయి అయితేనేం?

నాయిడుపిల్లలు సాధారణంగా మొగుడూ పెళ్లాల ఆట ఆడటం చూచాను. మంచాలచాటున. లక్కచిట్టిలో అన్నం వొండడం. పొలాని కెళ్లడం, కూరలు తేవడం, చివరికి కొట్టుకుని యేడుస్తూ తిట్టుకోవడం. నేను చేసిన పాపకర్మం ఏమిటో నాతో మొగుడూ పెళ్లాల ఆట ఆట్టానికి ఎవ్వరూ దొరకలేదు. మా అత్తయ్యను అడిగాను, ఆడదామా అని. ఆవిడ నన్ను వెన్నుపాం చచ్చేట్టు కొట్టింది. ఛీ పాడునుండా, మామయ్యతో చెబుతా అని అన్నాను. ఆవిడ మళ్లీ బాదింది. యిక్కడ యీవిడ చంపేస్తుందని భయపడి, చచ్చి చెడిపున్నమై బందరు చేరుకున్నాను.

మా వాళ్లు బుట్టాయపేటలో కాపరం వున్నారు. మా అమ్మమ్మ నన్ను మా అమ్మలాగా పలకరించింది. తాతయ్య నన్ను చూచి దగ్గిరికి తీసుకున్నాడు. మా నాన్ననుగురించీ చెవిటత్తయ్యనుగురించీ అడిగారు. భోజనాలైనాక వెంకటప్పసంకటి ఏమంటే, నవ్వి, బళ్లోకివెళ్లా డన్నారు. తాతయ్య బాదమూకులు తెచ్చి విస్తిస్తల్లు కుట్టాడు. సాయంత్రం బజారెళ్లి చాగ్గామారలు తెచ్చాడు. అమ్మమ్మ అన్నం వొండింది. దీపాలు పెడతా రనగా వెంకటప్పడు వొచ్చాడు. నన్ను చూచి నవ్వాడు. దగ్గిరికి వొచ్చాడు. మా అక్కయ్య .. అంటూ నన్ను కావిలించుకున్నాడు. రాత్రి భోజనాలైనాక మేంఇద్దరం నులకమంచంమీద పడుకున్నాము. మా చిన్న మామయ్య

"pup అంటే ఏమిట్రా" అన్నాడు.

"తెలీదు"

"కుక్కపిల్ల pig పిగ్ అంటే?"

"అదీ తెలీదు"

"పందిపిల్ల. పోనీగాని దేవయ్యా సి. ఏ. టీ, కాట్ అంటే చెప్పకో"

"నాకు తెల్లమొహం వేశావు, తెలీలేదు"

"పిల్లి. ఆర్. ఏ. టి. రాట్ అంటే ఎలిక"

నాకు చిన్నతనం వేసింది. "గజేంద్ర మోక్షం అంటే ఏమిటిరా" అన్నాను.

"గజ్జీ"

"ఛీ, ఏనుగును విష్ణుమూర్తి తప్పించడం. రావుల్ల ప్పెను అంటే"

"తావులు చించి పుస్తకం కుట్టినా అని"

"కాదు"

"పో, కుంటిపంతుల మాటలు చెప్తావూ. నాకూ వొచ్చు అని. సుందర్రామయ్య బళ్లో నేనూ చదువా. ఆన పంతొమ్మిది వందల వకటవసంవత్సరంలో హాలువు కొంకాపరస్తుడు అ ఎప్పుడు రాస్తారో చెప్పూ అయితే"

ఇగిదో పుట్టలెక్కా, బద్దింపుల లెక్కా కాదు. అసలు స్వాధ్యాయం పే వీరభద్రమ్మం లేదు. మన కుంటిపంతులబళ్లో సరిగ్గా చదివి ఏడిస్తేనా ఏమన్నా, వాహనాలకొల్లోనూ, రఘువద్దిరా దాకున్న బాపతాయి. వీరభద్రమ్మం వెనకనే మనబతుకొయి.

"తెలీదు"

ప్రామిసరీనోటు రాశేప్పుడు రాయాలి. చివర 'దస్తూరీస్వహస్తం' అనీ రాయాలి"

తెల్లారి నేనూ చదువుకుంటూ నన్నాను అమ్మమ్మతో. అమ్మమ్మ చాటంత మొహం చేసుకుంది. అన్న పోనేపోయింది అమ్మమ్మన్నా బతికితే బాగుండును అనుకున్నాను.

మా వెంకటప్పడుమామయ్య కమాను పెట్టి గిరజాలు పెంచుతున్నాడు. ఎర్రట్ట మాక్మిలన్ వాచకం చదువుతున్నాడు. 'టింకుల్ టింకుల్ లిటిల్ స్టార్' హౌ ఐ వండర్ వాట్యు ఆర్ పాడేవాడు. వొడుగు చేస్తే జంజెం పులవకాయ వేసెడు నేర్చుకున్నాననీ, తాళం చెవికట్టి జుట్టున తిప్పుతాననీ అనేవాడు.

ఇంతలో నాకు వొడుగుచేస్తానంటూ మా నాన్న శెవిలాగా పొగైనాడు. నేనూ గిరజాలు పెంచుకుంటానని మా నాన్నను అడిగాను. గిరజాలు పెంచుకోవద్దనీ, డబ్బున్నవాళ్లు తప్ప మనం పెంచుకోగూడదనీ, పంపర పనసకాయ డిప్పే బాగుంటుందనీ చెప్పాడు. గునిశాను. తొడపాశం పెట్టాడు. వెంకటప్పడితో పాటు నాకూ వొపోచవేస్తానని మా తాతయ్య అన్నాక, వొరెండుచొక్కాలూ లాగూలూకుట్టించి, పాడుంపీల్చి చెయ్యమలుపుకున్నట్లు నాన్న వెళ్లిపోయాడు. మా అమ్మమ్మా తాతయ్యా ఎప్పుడూ పోట్లాడుకునే వాళ్లు. చావరాదూ అంటే నువ్వేచావరాదూ అంటూ. తాతయ్య పొద్దుం అమ్మమ్మకు సరిపడదు. రాత్లుపగిలేట్టు బట్టలుతికితే, నీకాయాసం వస్తుందని తాతయ్యకు సరిపడదు, కలియబడి కొట్టుకున్నట్లు అరిచేవాళ్లు—అమ్మమ్మ మంచినీళ్లకెళితే తాతయ్య పసిపిల్లాడులా అదీ ఏదీ అంటూ తిరిగేవాడు. దీపాలెట్టాక తాతయ్యరాకపోతే అమ్మమ్మ కళ్లంబడి నీళ్లు పెట్టుకుని వీధివాకిట్లోనుంచునేది. అమ్మమ్మకు యిష్టం అని తాతయ్య మజ్జిగపులుసూ, అరిటిపూచపచ్చడీ చేయించేవాడు. తాతయ్యకు ఇష్టం అని అమ్మమ్మ కొబ్బరి శెనగపప్పేసినకూరా, గారెలూ తనేతక్కువతిని తాతయ్యకు ఎక్కువవేశేది. ఎదురుకుండా వుంటే—బావురు పిల్లుల్లాగు కఖ్ కఖ్ మనేవాళ్లు. యింటికో తలతిక్క.

ఊళ్లో ముచ్చట్లు

"లోకులు పలుగాకులు" అని మా పరబ్రహ్మం తరుచు అంటూఉంటాడు. "లోకులు కాకులైతే మనంమాత్రం కోయిలలమా?" అని నేను ప్రశ్నిస్తూఉంటాను. కాని యీవిషయం గమనించకుండానే పరబ్రహ్మం పరదూషణా పరుషభాషణా చెయ్యడం సాగిస్తాడు. మొన్న శంకరవిలాస్ లో కూర్చుండి, పదిమంది పెద్దమనుష్యులూ ఫలహారాలు చేస్తూంటే, పరబ్రహ్మం ఊరికే ఉండలేక, తిన్నది జీర్ణంకాక, తాగినదంతా తలకెక్కి, ఆంధ్రులందరూ అప్రయోజకులనీ, ఆరంభశూరులనీ, అసమర్థులనీ, బృహన్నలలనీ, దద్దన్నలనీ, పెద్దన్నలనీ, తాతయ్యలనీ, అమ్మమ్మలనీ, అంతర్వేది తీర్థంలో బోడిమేన త్తలనీ, అనేక విధాలుగా దూషించడం సాగించాడు. అదంతా పక్కనున్న శంకరయ్యగారు చక్కగా విని, "అయ్యా! మీరుమాత్రం ఆంధ్రులు కారా అండీ!" అన్నాడు. ఆమాట అందుకొని "అందుకనే ఆయన ఆంధ్రత్వం అట్లా విమర్శించగలిగాడు" అని నేను అన్నాను.

ఇటువంటి తత్వ విచారణ చేసేటప్పుడు "తనయందు నిఖిలభూతములందు నొకభంగి సమహితత్వం" మా పెంచే స్వభావం ప్రహ్లాదునివంటి పరమభక్తునియందే కాకుండా, తన్ను మినహాగా అందరినీ లెక్కపెట్టే పరబ్రహ్మంవంటి పరమానంద శిష్యులయందు కూడా ప్రత్యక్షమౌతూ ఉంటుంది. పంచభూతాత్మకమైన ప్రపంచమంతా యీపంచ భూతాత్మకమైన శరీరతత్వంలోనే ఉంది. ఏభూతాన్ని చూచినా ఆత్మభూతంలాగునే కన్పిస్తుంది. ఆత్మవత్ సర్వభూతాని అనే మాటలో చాలా అర్థం ఉంది. మా పరబ్రహ్మం నామమాత్రంగా పరబ్రహ్మంగాని "అహం బ్రహ్మ" అని ఎప్పుడూ అనుకోడు. ఆయన భార్యకూడా అంతే. "అహం సరస్వతి" అని ఎప్పుడూ అనకోదు. అందుకనే ఆవిడకు వీణ వాయించడమూ రాదు, అతడు ఎందులోనూ ప్రవీణుడూకాదు.

ఆయన ఒక్కడే కాదు. వింతలూరులో అంతా యింతే. ఊళ్లోఉన్న దేవుడు దేవయ్య అన్నట్లుగా, తిరుపతికి వెళ్లి తిరుక్షౌరం చేసుకుంటానని మొక్కుకుంటారు. జపానువిమానాలు వస్తున్నాయేమో అని కలవరించికలవరించి వరించినట్లుగా, ఎప్పుడు చూచినా ఆకాశంవంక చూస్తూ ఉంటారు. మిత్రవిమానాలు ఎగిరిపోతున్నా, మబ్బులు చెదిరిపోతున్నా కి అదిరిబెదిరి కంగారుపడి కరణం గారు, పరబ్రహ్మంగారు పరుగెత్తుకొని వస్తారు. పరాయివిమానాలు వస్తే పారిపోకుండా రాజబాటలోకి రావడం; రాజుగారి విమానాలు వస్తే లక్ష్యంలేకుండా ఇంట్లో దూర్చోవడం; ఇంతకన్నా వింత తత్వం ఇంకొకటి లేదు.

లోకులు కాకులైతే తుపాకులకైనా భయపడాలి. అయినా, వీళ్లకు సరిగ్గా శిక్షణ అనేది లేదు. రక్షణశరణ్యాలు నిర్మించినా శిక్షణచేసే గురువరేణ్యులుకూడా ఉండాలి. "బాంబులుపడినా భయపడకండి" అని బోధిస్తే యోగ్యు లవుతారా? భయంలేదని బయటికి వస్తామంటారు—"అదిగో బూచి! ఇదిగో బూచి!" అన్నట్లుగా, "బాంబులంటే బాంబులా! అవి ప్రాణాలు తీసే అగ్నిబాణాలు చూస్తేనే తీస్తాయి! ప్రాణాలు" అని భయపెట్టి బడిపెట్టి పాఠాలు చెప్పితేనైనా బయటికి రాకుండా ఉంటారేమో! కాకిపుడ్డ చొక్కాలు తొడుక్కున్నవాళ్లంటేనే కొంతభయం ఉండాలి. "కాని, ఎక్కడ చూచినా కాకిచొక్కాలవాళ్లే అయితే, కాకి అంటేనే భయం పోతుంది" అని పరబ్రహ్మం అన్నాడు. "లోకులు కాకులంటే ఇప్పుడైనా అర్థమైందా? ఎక్కడచూచినా కాకీ, కాకీ; అన్నీ కాకులే" అన్నాడు. లోకులు కాకులంటే ఇంతలోతుగా అర్థం ఉందని ఇప్పుడు నాకు బోధపడింది.

—భావసంచారి

పశువైద్యం

కింక-ఎఱ్ఱదొమ్మ

కింక:-(నామాంతరములు) పెద్ద జాడ్యము, చీడపారు, నల్లముసురు, సరకు, గొట్టలమ్మ, మున్నగునవి;

పసువులీ జబ్బున కురికాకుండుటకు ప్రభుత్వ పసువైద్య వైద్యుల సహాయముతో "వ్యాధి కాపుదల టీకాలు" వేయించుట ఉత్తమము.

ప్రారంభదశలో

ఒకశేరు పలుచని నూకలజావలో 60 చుక్కలు 'కార్బాలిక్ యాసిడ్' కలిపి రోజుకు రెండు మోతాదు లియ్యవలెను. సలసలా కాచి చల్లార్చిన నీళ్లు రోజుకు రెండు మూడు పర్యాయములు పట్టవలెను.

పారుడు ప్రారంభమైనప్పుడు

ఒకసేరు పరిశుభ్రమైన నీటిలో 60 గ్రెయిన్లు లేక 30 గురి విందగింజల ఎత్తు, "పొటాసియమ్ పర్మాంగనేట్" కలిపి రోజుకు రెండు మోతాదు లియ్యవలెను. పలుచని నూకల జావ పెట్టుచుండవలెను.

పారుడు తగ్గనియెడల

నల్లతుమ్మచెక్క, వేపచెక్క, నలకచెక్క, మారేడుచెక్క, ఇవి అన్నియూ సమానభాగములుగ తీసికొని, బాగుగ దంచుకొట్టి, కుంచెడునీళ్లలో వేసి, మూతపెట్టి పావుగంటసేపు మరగబెట్టవలెను. ప్పును పిమ్మట, దిగుకపాయములో పెరుగూడు మోతాదులలో, ముద్దపారతికర్పూరం ఒకతులం, పసుపు 2 తులాలు, కలిపి మోతాదుకు అర్థశేరు లెక్కన గొట్టముతో పట్టించవలెను. రెండు మోతాదులకు మధ్యకాలము 3 గంట లుండవలెను.

అటుపైనిచ్చు మోతాదులలో, పసుపుమాత్రము ఒకతులము కలిపి, 4 గంటల కొకపర్యాయము, ఒక్క శేరు మోతాదు చొప్పున మూడు మోతాదు లియ్యవలెను. పారుడు తగ్గువరకు అటులనే చేయుచుండవలెను.

లేక:-అర్ధశేరు పుల్లటిమజ్జిగలో సుప్పెడు తెలవేపాకు మెత్తగానూరి కలిపి, 4 గంటలకొకతూరి చొప్పన పారుడు తగ్గువరకు ఇయ్యవలెను. నూకల జావలో కొంచెము ఉప్పు (2 తులాలు) కలిపిపెట్టుచునే యుండవలయును.

ఎఱ్ఱదొమ్మ

ఈ వ్యాధికి సరియైన చికిత్సలేదు. ఈ వ్యాధిచే చనిపోయిన పసువులయొక్క బాహ్యేంద్రియముల ద్వారము లన్నియూ క్రిమిసంహారక ద్రావకములలో ముంచిన దుక్కు, లేక గడ్డిచేనైననూ గుడ్డలచేనైననూ మూయవలెను. ఆ పసువుతో సంబంధించిన పరికరములు, పరిసరములు, క్రిమిసంహారక ద్రావకములతోడను, అగ్నివలననూ, శుద్ధి చేయవలెను. ఇట్టి జంతుకళేబర మెన్నడూ భేదించరాదు. కాల్చివేయుట శ్రేష్ఠము. లేదా, సున్నముతో 6, లేక 8 అడుగుల లోతు గోతిలో కళేబరమును కప్పి పూడ్చి వేయవలయును. ఆరోగ్యముగా వుండు పసువు లన్నింటికినీ, కాపుదల టీకాలు వేయించుట ముఖ్యావసరము.

(ఒక పశువైద్యుని అనుభవం)

ఆత్మబలి

(2 వ పేజీ తరువాయి)

వున్న కూరపళ్లేమూ, అన్నంపళ్లేమూ, పులుసుగిన్నీ పుచ్చుకుని పొయ్యిదగ్గిరికి వెళ్లిపోయిం దామె.

విజయగర్వంలో మునిగిపోయి, భోజనం అయిపోగా, చెయ్యి కడుక్కోడానికి పెరట్లోకి చక్కాపోయాడు అతను.

9

తన వాదసరణి తలుచుకుని తానే దంగయిపోయాడు వెంకటస్వామి.

"మహాగొప్పపాయింట్లు పడిపోయాడు కమా?" అని మురిసిన్నీ పోయాడు.

"ఇది పనిచేస్తుంది. ఇవాళ్ల మానకపోతే రేపట్నుంచయినా మాంసం విడిచిపెట్టేస్తుంది వెర్రిపిల్ల" అని స్థిరపరుచుకున్నాడుకూడాను.

కాని, యీవూహతో చాటప్పటి కతని హృదయం కలుక్కు మన్నట్టయింది.

"ఎందుచేత చెప్మా?" అనుకుంటూ అయి మూల మొగం పెట్టుకుని చూడగా, కంచం యెత్తేసి స్థలశుద్ధి చేస్తోం దామె.

గీంతో, గంభీరంగా వుండిన అతని మొగం వెల్లాడుతున్న ట్టయిపోయింది.

ఆ కంచం అలాగే వుండగా, చెయ్యి కడుక్కుని అత నింట్లోకి వచ్చేటప్పటికి సిద్ధపరిచివుంచిన తాంబూలం చేతి కిచ్చి, మధ్య మధ్య నొక్కటిరెండు చిలక లతని నోటికిన్నీ అందించి, అతని కంచం పక్కనే తన కంచం పెట్టుకుని భోజనం చేస్తుం దామె.

ప్రతీపూటా యిది మామూలు.

అప్పుడప్పుడు ఇద్దరూ యేకబంతినే భోజనం చెయ్యడం కూడా కద్దు.

"అంటూటిది పోయి యిప్పుడిదేమిటి?" అని కళవళపడ్డా డతను.

ఆవరా బాదరా కాళ్లు కడిగేసుకుని, యీకళవళపాటుతోటే మళ్లీ అత నక్కడికి వచ్చేటప్పటికి, అన్నంమీదా కూరమీదా పులుసుమీదా మూతలు పడేస్తోం దామె.

ఛీఛీఅనీ పడేసిస్తోంది.

అది చూసి "మంత్రం బెడిసికొట్టిం" దని గ్రహించుకున్నా డతను.

"వెర్రికెళ్ల కొరు-గోలయ్?" అనియెవరో తిరగవేసి కొట్టినట్టు కొగా గుండెలు తుప్పుమనిపోయాయి.

కళ్లు పొరలుకమ్మినట్టయి మాంపు మంద గించింది.

అది నిస్థితిలో వుండగా, దివ్వెన సెర బ్బోకి నక్కాపోయిం దామె.

మామగా లన కంచం కదుపుతోంది.

"నోటిదగ్గిర అన్నం పడినోట్టా వు కౌటా?" అని యెవరో సెంటిన ట్టాయి,

తూలుతూ గదిలోకి వెళ్లి, మంచానికి చేరబడిపోయా డతను.

"మాంసం అయితే అంత పట్టుదల అయితే యెలాగా?" అనుకోగా, ఆ మాటే అతని చెవుల్లో ప్రతిధ్వనించింది.

ఉలిక్కిపడి, తేరుకుని "రానీ" అనుకున్నాడు; గాని—వొకటి—రెండు—మూడు నిమిషాలు గడిచినా ఆమె రాలేదు.

తొంగిమూడగా, తలకాయ తలుపుకి చేర్చుకుని, కాళ్లు చాచుకుని, వుదాసీనంగా పెరట్లోకి చూస్తూ కూచుని వుందామె.

"అన్నమూ తరక, యింట్లోకి వచ్చి తాంబూలమూ యివ్వక—" అనుకుంటూ మొగం చిట్లించుకున్నా డతను; కాని, డ్యూటీ మీద వున్నప్పుడు లాగ పెంకితనం చేసిన రౌండరలో మద్దాయీలను యీడ్చించేసి, స్వయంగానూ యీడ్చేసివుండిన "ఆపోలీసు ఆఫీసర్ని" "స్వర్గం దిగు" అని టొకాయించి నిలేసింది బుద్ధి.

వాళ్లంతా చీమలూ జెర్రులూ పాకిన ట్టయిపోయింది.

వెనక్కి వెళ్లి, "యేమిటి దారి?" అని యోచించుకుంటూ మంచంమీద వాలాడు; గాని పడుకోలేకపోయాడు.

లేచి నుంచుని, కళ్లు మూసుకుని, గుమ్మం కేసి మొగం పెట్టి, దేవిలో పడకుండా యితరత్రా లన్నీ స్తంభింపచేసుకుని, అతికష్టం మీద మాట కూడా తెచ్చుకుని "తాంబూలం" అని మెల్లిగా కేకవేశా డతను.

"పెట్టెమీద వుం" దని జవాబుమాత్రం వచ్చింది.

చురచుర లాడుతూ పెట్టికేసి యీడ్చాడు. దగ్గిరికి వెళ్లాడు.

చేత్తోటి పుచ్చుకున్నాడు; కాని "దాని చేతులతో యివ్వందే తాంబూలం అంటే యేమిటి?" అని కోట పుంచుకోలేక మళ్లీ పెట్టిమీద పెట్టేశాడు.

ఎవరో కిలకిలా నవ్విన ట్టయింది.

"మాంసం కూర లేని అన్నం అంటే నీ పెళ్లాని కిలాగే వుంటుం దేమోయి?" అని అడిగినట్టూ అయింది.

చకితు డైనాడు.

దీనిమీద ఆ గుడి జ్ఞాపకం వచ్చింది.

అప్పుడే అది తిని వుండినా మళ్లీ దానిమీదికి దృష్టిపోయి నోరూరింది.

దృష్టిమార్చుకుందా మని పక్కకి చూశాడు.

తాంబూలం మళ్లీ కనబడింది.

అదీ నోరూరించింది.

కన్ను చికిలించుకుంటూ యిరోకి పక్కకి చూశాడు.

గూట్లో చుట్టలకట్ట కనపడింది.

ఆ కట్టలోనుంచి వొక చుట్ట పైకి లేచి నట్టయినట్టూ తోచింది.

అదెలాగా నోరూరించింది.

ఇటు తాంబూలం సేవించేసి అటు చుట్ట కాల్చే సమయం అతనికడ.

మన స్సరకలు వేసింది.

కాళ్లు ముందుకు సాగాయి; కాని "మన చుట్టపాటి జేనా కాదూ దాని భోజనం?" అనుకుని నిగ్రహించుకున్నాడు.

"వద్దన్నా నుటయ్యా?" అని మనస్సనగా "నా కెందుకు బాబూ యీగొడవలు?" అని బుద్ధి తటస్థంగా వుండిపోయింది.

దీంతో ఎటూ నిశ్చయించుకోలేక, కాళ్లు తేలిపోగా, కుర్చీలో కూలబడ్డాడు.

వెనక్కి చేరబడి, కళ్లు మూసుకుని, మొగం పైకెత్తుకుని, కాళ్లు చాపుకుని, చేతులు వేలాడేసుకుని, అభావదశకిన్నీ వెళ్లిపోయాడు; కాని అతని సాత్వికరక్తం తాగే పోతరించివుండిన నల్లిపోతు పుటుక్కున పొడిచింది.

అది యింజక్షనయి చురుకు పుట్టించింది.

వెంటనే సన్నాంలోకి వెళ్లి మళ్లీ తొంగి చూడగా యింకా అలాగే వుం దామె.

అసలే వేవిళ్లు.

దానికి సాయం పుర్కోపం.

వీటితో అభోజనం.

అన్నీ వండుకుని, సకలమూ యెదట వుంచుకునిన్నీ పస్తు.

ఆమె కళ్లు గుంటలు కట్టినట్టు కనబడి అతని కళ్లు చెదిరిపోయాయి.

ఆమె కడుపు నకనక లాడిపోతున్నట్టు కనబడి అతని కడుపు చెరువయిపోయింది.

ఆకలి పట్టలేక, కాళ్లావేళ్లా వుండకుండా చిట్టికండ్రి "కేరుకేరు" మని గోలపెట్టేస్తున్నట్టు తోచి ఆత్రతపడిపోయా డతను. ఇక నుంచోలేకపోయాడు.

దగ్గు, పడిసెము,
గొంతునొప్పి మున్నగు
బాధలను నిర్మూలించి
రొమ్మును, ఊపిరితిత్తులను
కాపాడుటకు
జావా ఆయిల్ దివ్యౌషధము
లక్ష్మీ బ్రాండు
(రిజిస్టర్డు)
జావా ఆయిల్
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును
అమరచంద్ శోభాచంద్, P. T. Madras

ప్రకటన
మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహిత వగయిరా గ్రంథములు మావద్దను - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరకును. కేట్లాగు ఉచితము. అడ్రసు:—
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి
శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి (M. S. M. Ry.)
తూర్పు గోదావరిజిల్లా.



బయో-టోన
మీబిడ్డల ఆరోగ్యమునకు
దివ్యమైన బయోకెమికల్ టానిక్. సహజసిద్ధమైన ఎముక పుష్టిని, ఆరోగ్యకరమైన దేహదార్ఢ్యమును చేకూర్చును. ఇది రుచిగానుండును. పిల్లలు దీనిని ఉల్లాసముతో సేవించెదరు. సీసా ఖరీదు రు I-8-0. తపాలాచార్జి అదనము. కోరినవారికి పూర్తివివరములు పంపబడును. ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లమున వ్రాయుడు.
ROY & COMPANY.,
Princess Street, Bombay,2

గర్భనోల్ (రిజిష్టర్డు)
గర్భాశయ సంబంధమైన జబ్బుల కన్నిటికి శ్రేష్ఠమైన ఔషధము. పేరొందిన డాక్టర్లకును, వ్యాధిగ్రస్తులకును తృప్తినిచ్చినది. ఒకసారి ఉపయోగించినచో దీనిగుణమును తెలుసుకొందురు. కెమిస్టు లందరివద్ద దొరకును.
విజయ ఫార్మసీ, తిరుచూరు.
VIJAYA PHARMACY, TRICHUR.



సంతానము తప్పక కలుగును
మందుఖరీదు రూ. 3 లు మాత్రమే
వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతాన బిక్ష పెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" సీసాలో యేడుమోతాదు లుండును.
వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.
ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

ఆత్మబలి

[నవల]

శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

10

పరుగెత్తినట్టు కాకుండా అతివడిగా వెళ్లి ఆమె దగ్గిర నిలిచిపోయాడు వెంకటస్వామి.

నాడ్డం యిష్టం లేనట్టు కాకుండా, అంతా లా మొగమూ నొక్కమాటు అడ్డంగా పూపుకుని, అతివిలాసంగా కళ్లు మూసుకుంది గోవిందమ్మ.

ఆమె కళ్లు మూసుకోగా, అతనికి, ప్రపంచం అంధకారబంధురం అయిపోయింది.

అతను దగ్గిర నుంచోగా, ఆమెకి, ముళ్లకంచె, మీదపడ్డట్టుంది.

"ఏమంటే యేం చేస్తుందో?" అని అతనికి కంగారు.

"ఏంచేస్తే యేమనాలో?" అని ఆమెకి ఆందోళన.

ఇద్దరూ నొక్కక్షణం వూరుకున్నారు.

కాని, అదే నొక కంటలా కనబడి, ఆగుకునే దిక్కులేక యేడ్చియేడ్చి చిట్టితండ్రి సొమ్మసిల్లిపోయినట్టున్నా కనబడి, యిక ఆగలేక "భోజనం అయిందా?" అనడిగా డతను, యొరగనట్టు.

ఆమె మాట్లాడలేదు.

"ఇలా చూడూ" అన్నాడు గద్గద కంఠంతో.

ఆమె చూడలేదు.

మొగమేనా యిటు తిప్పలేదు.

పైపెచ్చు, ధుమధుమలాడుతూ పమిటికొంగు మొగాన కప్పుకుంది.

దాంతో గుండె లాగిపోయినట్టయి, కళ్లు తిరిగి, కాళ్లు వొణికి, ఆమెని పొదువుకుంటున్నట్టు దగ్గిరగా కూచున్నా డతను.

గడపమీదికి వొరిగిం దామె.

ఆమె భుజంమీద చెయ్యివేశా డతను.

శరీరం ముడిచేసుకుం దామె.

ఆమె మొగంమీది పమిటికొంగు తీసేశా డతను.

అసలే పక్కవాటుగా వున్న మొగం వంచేసుకుం దామె.

పొదివిపట్టుకుని "చూడూ" అంటూ, ఆమెని వొళ్లోకి తీసుకున్నా డతను.

విడిపించుకోవాలని పెనుగులాడిం దామె.

పోనివ్వకూడ దని మరింత గట్టిగా పట్టుకున్నా డతను.

శారీరకంగా చెయ్యగలిగింది లేక, మానసికంగా పరికరం మార్చి "యేమిటిదీ?" అం దామె, యెర్రగా చూస్తూ.

"ఏముందీ?" అని జెల్లిస్తూ చూశా డతను.

"పట్టపగలా?......తలుపు లన్నీ తెరుచుకునా?...హ—వ్వ" అంటూ నోరు నొక్కుకుం దామె.

"మంచిమాట చెప్పినా తప్పే? పెద్దా పిన్నా తారతమ్యం చూడొద్దూ? వచ్చినంత కోపమూ చూపించడమేనా?" అంటూ ముక్కుమీద వేలేసుకున్నా డతను.

"కోపం యేమిటే?"

"భోజనం మానుకోడం యేమిటే?"

"మీరు వద్దన్నారుగా?"

ఇలా అడుగుతూ చురుకూ చురుకూ చూసిం దామె.

"నేనా?" అని తెల్లబోతూ ఐతను.

"అవును, మీరే" అం దామె నిష్ఠురంగా.

గతుక్కు మన్నా డతను.

ఉత్తరక్షణంలోనే తేరుకుని "యేమిటదీ?" అని జిజ్ఞాస చేసుకున్నాడు.

శబ్దశక్తి అప్పటికి బోధపడిం దతనికి.

వ్యక్తవ్యపేక్షయా మాత్రే హెచ్చుతక్కువ లుండవచ్చు గాని, సహజంగా, విధినిషేధాలలో యేదీ లొచ్చు కావనిన్నీ అప్పటికి అవగాహన అయిం దతనికి.

అతని జిజ్ఞాస చేసుకుంటున్న కొద్దీ ఆమె తీక్ష్ణంగా చూసింది.

ఆ చూపుల్లో కసి కనపడిం దతనికి.

దాంతో, ఆ చూపులు సూదులై అతని హృదయం సుచ్చేశాయి. కత్తు లయి చీల్చేశాయి. అగ్నిజ్వాల లయి కాల్చేశాయి.

అతని పౌరుషమూ పుర్వోగదర్పమూ నీరయిపోయాయి.

వెంటనే మేకపిల్ల నెత్తుకున్నట్టామె నెత్తుకుని, గదిలోకి తీసుకువెళ్లి దింపి, పొదివి పట్టుకునే వుండి "తప్పే బుద్ధి తక్కువయి అన్నాను. తెలిసిందా? ఇంత శౌర్యం కల దానవు, నువ్వు, ఆడా అలగా తింటే మాత్రం నీరక్తం యేమి మారుతుందీ? తెలగాల స్వాధీనశౌర్యం అంతా చూపుల్లో కనపరిచేశావు. నీకు పుట్టే కొడుకు సూరుడు కాక మరే మవుతాడూ? సెబాస్! మా చిట్టితండ్రి మంత్రే కాక క్షత్రియుడు, వృత్తిలో ప్రవేశిస్తే ఆ వృత్తిలో మొనగాడయితేనా, లదే పదివేలు. అవసర మయితే, తెలగాలెంత సాత్వికం చూపించగలరో అంతా చూపించింది నీసవితి. సమయం వస్తే తెలగాలెంత రాజసం చూపించగలరో అంతా చూపించావు నువ్వు. ఇలాగ సాటిలేని స్త్రీరత్నద్వయంతో పొదిగాడు భగవంతుడు నాజీవితం, నేను ధన్యుణ్ణి. నీ మెరుపు చూపుతో నా అజ్ఞానాంధకారం తొలగిపోయి సత్యం గోచరిస్తోం దిప్పుడు. బ్రాహ్మలికి బుద్ధిబలం యెక్కువే; కాని పిరికితనం దాన్ని నిరుపయోగం చేస్తోంది. మన స్మృతికర్తలు విద్యావ్యాసంగం నిషేధించి మన బ్రాహ్మణేతరుల్లో వైజ్ఞానికసంప్రదాయం లేకుండా చేశారు; గాని, లేకపోతే, శౌర్యం కంటే బుద్ధిబలమూ బుద్ధిబలం కంటే శౌర్యమూ యెక్కువవయి, దొరల్లాగ మనమూ శేముషీధురంధరులమూ పరభయంకరులమూ కూడా అయి వుందుము. ఇన్ని యుగాలకయినా మనకి గల విద్యానిషేధం తొలగిపోయింది; కనక, నీయిష్టం, సర్వీశ మాంసం విడచిపెట్టవద్దు; నేనూ మానను. ప్రతీనకూ నువ్వు మాంసమే వండు, డబ్బెంత ఖర్చయినా సందేహించకు. మనమున్న సర్వస్వమూ వెచ్చించి అయినా మన చిట్టితండ్రికి గొప్పగొప్ప చదువులు చెప్పించుకుందాం, దాంతో వృద్ధుల కోర్కెలూ నెరవేరతాయి" అంటూ ఆమె ముంగుర్లు సవరించాడు.

క్షణంలో కలిగిన యీమార్పు ఆమె బోధపరుచుకో లేకపోయింది.

నమ్మనూ లేకపోయింది.

అది గ్రహించి "ఏం, తెల్లబోయి చూస్తావేం? నేను నిజమే చెబుతున్నాను. లోకంలో మాంసాహారులే యెక్కువ. అయితే, నేననుకున్నట్టు వాళ్లంతా మట్టితలకాయలు కారు. బుద్ధిబలం యెక్కువ కయినందుకు, నచ్చు వేదాంతం చెప్పడం తప్ప, బ్రాహ్మలు పొడిచేస్తున్నదీ యేమీ లేదు. బ్రాహ్మల్లోనే కొందరిప్పుడు కొత్తగా మాంసభక్షణం ప్రారంభించినప్పుడు, ఎప్పుడూ తినే మనం మానుకోడం యెందుకూ? ఇదీ నేనన్నది" అన్నాడు వెంకటస్వామి.

అప్పటికీ ఆమె యిది గ్రహించలేకే పోయింది.

ఆమె చూపుల్లో మౌగ్ధ్యం లాస్యం చేసింది.

అది చూసి అతను "వెర్రిపిల్లా! ఇంకా నమ్మవూ?" అంటూ యెడమచేత పొదివి పట్టుకుని, కుడిచేత ఆమె గడ్డం నిమిరాడు.

దాంతో నిలువునా కరిగిపోయిం దామె.

ఆమె శరీరంలో ప్రతీ అణుమాత్రభాగంలోనూ మండుతూ వుండిన కోపం పోయి ఆస్థానంలో ప్రేమ పురకలువేసింది.

ప్రేమ చిలుకుతూ వున్న అతని చూపులూ, అమృతం చిందుతూ వున్న అతని చిరునవ్వూ చూసి, పరవశ అయి, అతని వక్షస్థలంమీద వాలిపోయిం దామె.

అది వెంకటస్వామి ప్రేమ నాదేశింప చేసింది.

వెంటనే గడ్డం పట్టుకుని మొగం పైకెత్తి, ముందు, ఆమె సీమంతం ముద్దు పెట్టుకున్నా డతను.

తరవాత, వరాసగా, నుదురు ముద్దుపెట్టుకున్నాడు. రెండు చెక్కిళ్లూ ముద్దుపెట్టుకున్నాడు. తనివితీరక, చివరికి, ఆమె రెండుపెదవులు గాట్టిగా ముద్దుపెట్టుకున్నాడు.

దీంతో ఆమెకూడా ఉద్రిక్త అయిపోయింది.

మెరుపుతీగే అయిపోయింది.

ఇదంతా అప్పు డామె కళ్లయెదట జరిగినట్టయింది.

"అప్పు డెలాగ, అంతగా కోప్పడ్డ నువ్వే అలా చేశావే? మరి యిప్పు డిలాగ, యింతగా కోప్పడుతున్న రాధిమాత్రం క్షణానికో క్షణానికో నువ్వు చేసిన పని చెయ్యదూ?" అని యెవరో ముదలకించినట్టూ అయింది.

వెంటనే తిమ్మన్నమీది కోపం ఆమెకి విలాసంగా మారిపోయింది.

WE MADE
this watch for
WORKING MEN!

కార్మికులకుగాను యీ గడియారం తయారుచేశాము

గడియారానికై యెక్కువ ఖర్చుపెట్టలేని స్థితిలోనుండి సరియైన టైమునుచూపించు గడియారం అవసరమైన కార్మికులు ఈ "దోస్తు" జేబుగడియారం కొనుక్కోవడం శ్రేయస్కరం. అది నిర్మాణంలోను, సామానులలోను లోటులేని సుప్రసిద్ధ మగు వెస్టెండు గడియారం. దీనిలో బిగించబడిన యంత్రం ఎక్కువ దృఢమైనది. ఎంత మొరటుగా వాడినాగాని సరియైన కాలం చూపునట్లు తయారుచేయబడినది. 'దోస్తు'ను కొనండి. మీకు [illegible] ప్రశస్తమైన గడియారాన్ని పొందగలరు.

ది "దోస్తు"
16''' సైజు దృఢమైనది, నమ్మకమైనది.
[illegible] నికెల్ సిల్వర్ కేసు రూ. 26/-
[illegible]

వెస్టెండు వాచ్ కంపెనీ, బొంబాయి - కలకత్తా.

WEST END WATCH CO.
BOMBAY CALCUTTA

నేటి బ్రిటిష్ కాల్బలం సైనికుడు



ఉత్తరాఫ్రికాలోని ప్రథమ బ్రిటిష్ సేనకు సర్వసైన్యాధిపతి ఆండర్సన్ →

కథలు - గాథలు ★ ★ శ్రీ దిగవల్లి వెంకటశివరావు

అనీబిసెంటుగారు మంచినీళ్లు తాగడం:

దివ్యజ్ఞానసమాజానికి అధ్యక్షురాలుగా వుండిన అనీబిసెంటుగారు కొన్నివిషయాలలో మనహిందువుల ఆచారాలను అవలంబించేది.

ఆవిడ రైలులో ప్రయాణంచేస్తూ, ఒక్కొక్కప్పుడు కాశీకంటోన్మెంటు స్టేషనుప్లాటుఫారంమీద కూచుని మంచినీళ్లు పుచ్చుకోవడాన్నిగురించి జాన్ లా అనే ఆయన 1908 లో వ్రాసిన పుస్తకంలో ఇలాగ వర్ణించారు

"ఆవిడ తనకాళ్లకు వున్న చెప్పులజోళ్లు తీసివేసి ఆ అపవిత్రవస్తువులకు దూరంగా కింద కూర్చుని, దగ్గరలో వున్న ఒకనూతిలోనుంచి తన పరిచారకుడిచేత నీళ్లు తోడించి ఒక లోటాలో పోయించుకొని ఆనీళ్లు గొంతుకులో పోసుకుని తాగేది. ఈ వింతను చూసి పాశ్చాత్య స్త్రీపురుషులు నిర్ఘాంతపోయేవారు. కొందరు ఆశ్చర్యపడేవారు. కొందరు నవ్వుకునేవారు. హిందువులు మాత్రం భక్తితో చూస్తూ ఆవిడను పూజించేవారు."

'జగన్నాథం దేవాలయంలోకి గవర్నరు జనరలునుకూడా రానివ్వలేదు'

జాన్ లా అనే ఆయన 1908 లో ఇలాగ వ్రాశాడు:—

పదేళ్లకిందటివరకూ ఇంగ్లీషుదొరలు తమ కాళ్ల చెప్పులు తీసివేస్తే వాళ్లను హిందువులు దేవాలయాలలోకి రానిచ్చేవారు గాని, ఇటీవల ఈ విషయంలో పట్టింపు ఎక్కువ అయి అలాగ రానివ్వడంలేదు.

దివ్యజ్ఞానసమాజపీఠాధిపతి అయిన అనీబిసెంటుగారిని కూడా అన్ని దేవాలయాలలోకి తరుచుగా రానివ్వడంలేదు. హిందూదేశానికి (1898-1905) గవర్నరుజనరలుగా వుండిన కర్జన్ ప్రభువునుకూడా పూరీజగన్నాథం దేవాలయంలోనికి రానివ్వలేదు. చెన్నపట్నం గవర్నరుగా వుండిన సర్ ఆర్థర్ లాలీగారు కాంచీపురం దేవాలయం వెలుపలనే చూచి రావలసివచ్చింది.

కర్జన్ ప్రభ్వీ మనోవ్యాధి.

1898 మొదలు 1905 వరకూ హిందూదేశానికి గవర్నరుజనరలుగా వుండి బంగాళారాష్ట్రవిభజన చేసి వందేమాతరం ఉద్యమానికి దారితీసిన కర్జన్ ప్రభువు చాలా తెలివైనవాడు, నిరంకుశుడు. ఆయనభార్య మాత్రం చాలా దయార్ద్రహృదయురాలు. ఆవిడ అనేకదానధర్మాలు చేస్తూ ప్రజల అనురాగానికి పాత్రురాలైంది. ఆవిడ జబ్బుచేసినప్పుడు అనేక దేవాలయాలలోనూ మసీదులలోనూకూడా ఆవిడకు ఆరోగ్యం కలగాలని ప్రార్థనలు జరిగాయి.

తనభర్త అనేకమంది రాజాధిరాజుల మనస్సులకు నొప్పికలిగిస్తూ అతివైభవంగా ఢిల్లీ దర్బారు జరుపుతూవున్నందుకు ఆవిడచాలా బాధపడుతూ అది జరుగుతూ వున్నంతకాలమూ ప్రతిరాత్రీ దుఃఖపడుతూ వుండేదట. తనభర్త ప్రజల అనురాగానికి పాత్రుడుగాలే డనికూడా ఆవిడకు మనోవ్యథగా వుండేదట. ఈ మనోవ్యాధివల్లనే ఆవిడ ఆరోగ్యం చెడి అకాలమరణం చెందినదనిన్ని ఢిల్లీలో కొందరు దేశీయులు తనకు చెప్పినట్లు జాన్ లా అనే ఆయన 1908 లో వ్రాశారు.

క్లైవుగెలిచిన సైన్యాలు

ఐరోపాఖండమంత పెద్దదేశం ఇంత సులభంగా ఇంగ్లీషువారిచేతికి ఎలా చిక్కిందని వారికే ఆశ్చర్యంగా వుంటూవుంటుంది. ప్లాసీయుద్ధభూమిమీద 1757 లో క్లైవును ఎదురుకున్న సురాజ్ ఉద్దౌలా సైనికశిబిరం ఎలాంటిదో కాస్త తెలుసుకుంటే ఇది సులభంగా అర్థమౌతుందని జాన్ లా అనే ఆంగ్లేయుడు 1908 లో వ్రాశాడు.

ఆకాలంలో దేశీయరాజులు, నవాబులూ యుద్ధానికి తర్లి వెళ్లేటప్పుడు వారి సేనలతో పాటు పరివార మంతా బయలుదేరేవారు. జనానాస్త్రీలు, భోగమువాళ్లు, దుకాణదార్లు, సంగీతపాటకులు, ఇంకా రకరకాలవాళ్లూ కలిసి, ఆశిబిరం కదులుతూవున్న ఒక మహాపట్నంలాగ వుండేది. రాత్రింబవళ్లు సంగీతకచ్చేరీలు జరుగుతూవుండేవి. సైనికులు సర్వసాధారణంగా వుపయోగించే ఆయుధాలు విల్లు అంబులే గాని తుపాకులు లేవు. ఉన్న కొద్దిఫిరంగులూ చాలా బరువుగా వుండి ఉపయోగించడమే కష్టముగా వుండే తాతలనాటివి. పాతసరుకు"

చదరంగము

మొదటి యెత్తులు

అంతర్జాతీయ ఆటలోను మన ఇండియన్ ఆటలోనూ గల ప్రథమ సూత్రాల్లోని తారతమ్యాలను క్రిందటివారం పత్రికలో చూచాం. ఇండియన్ ఆట ఆడగలిగినవారు యీ తారతమ్యాలను గుర్తుంచుకొని ఆట ప్రారంభించవచ్చు. కాని, జాతీయమగు ఆటలోనూ అంతర్జాతీయమగు ఆటలోనూ కూడా ఆట యెట్లా ప్రారంభించాలి? అనేది సమస్యగానే ఉంటుంది. మొదటియెత్తులవరుసలు కొన్ని తెలిసికొనకపోతే, ఆట వంటుపడుతుంది. కాయలు జరగవు. అవతలవాడి కాయలు తోసుకొని మీదకు వస్తాయి. ఇండియన్ ఆటలోని మొదటి యెత్తులకూ, ఆ ఆటలోని మొదటి ఎత్తులకూ చాలా భేదం ఉంది. కాని రెండు ఆటలోనూకూడా, మొదటి ఎత్తులలక్ష్యం ఒక్కటే. అది తనకాయలలో ప్రతిదానినీ త్వరితంగా పోరాటానికి సిద్ధపరచి స్వేచ్ఛగా కదలడానికి అనుకూలమైనవిధంగా అమర్చుకోవడం. ఈ బలముల విన్యాసంమీదనే ఆట చాలవరకు ఆధారపడివుంటుంది. మొదటియెత్తులు ఏదో ఒకరకం ఆటలోని శాస్త్రరీత్యా నడిపించకపోతే, ఆట త్వరలోనే దెబ్బతింటుంది. వీనిలో రాజు బంటు ప్రారంభపు ఎత్తును గురించి శ్రీ భట్లపెనుమర్తి రామకృష్ణారావుగారు రచించిన ఈక్రిందివ్యాసం పాఠకులకు కుతూహలం కల్గిస్తుంది.

ఈ అంతర్జాతీయమగు ఆటలో చాలా కొరలు మొదటి యెత్తులు—అంటే 200 దాకా—ఉన్నాయని తెలుస్తుంది. కాని సాధారణంగా ఆటల్లో యింతేని 20 రకాల్ని మించి ఉపయోగపడవు. ఇవి అలవాటు చేసికొంటే తక్కినవి వాటంతటవే వస్తాయి. ఈ 20 రకాల్లోనూ ముఖ్యంగా కొన్ని రాజుబంటుని జరిపి ప్రారంభించేవి. ఇంకొన్ని మంత్రిబంటుని జరిపి ప్రారంభించేవి. సర్వసాధారణంగా యే ఛాంపియన్ యీ మధ్య ఆడిన ఆటచూచినా మొదటి యెత్తు బ - మ4 అని ఉంటుంది. పూర్వకాలం బ - రా4 అమల్లో ఉండేదట. ముందుగా రాజుబంటుని ఆడటంవల్ల సంఘర్షణ త్వరగా వస్తుంది. మంత్రిబంటుతో నిదానం. పూర్వం రాజుబంటునే నడిపి ఆట ప్రారంభించేవారట. కాని యిటీవల కొన్ని సంవత్సరాలు మంత్రిబంటు ఫేషన్ అయింది. మళ్లీ ఇటీవల రాజుబంటుతో ప్రారంభించడానికే తిరుగుతూందట ఆట.

సంఘర్షణం త్వరగా రావడంచేత రాజుబంటాట తేలికగా కన్పిస్తుంది. ఓపిక తక్కువవాళ్లకు విసుగుకూడా ఉండదు.

1. బ - రా4   బ - రా4
2. గు. రాశ3

నల్లబంటుమీదకు పగ, మ4కుప్పోటీ— యీ ఎత్తునుగురించి వ్రాయనక్కరలేదు. నల్లకాయ ఆటగా డిప్పుడు రాజుబంటుకు కాపుచూడాలి. బ-రాశ3 అని బంటు కాపువేస్తే కొంప మునిగింది!

ఎందుకంటే

3. గు × బ   బ × గు
4. మ - రా ఏ5   బ - గు3
5. మ × బ +   గు - రా2
6. మ × ఏ.

ఆట గల్లంతులోకి దిగుతుంది.

కాబట్టి (2) లో బంటుకు మంత్రి గుర్రాన్ని శకటు ఆడి బంటు కాపువేయాలి. తెల్లశకటు నిప్పు డాడవచ్చు.

మ గుర్, మ శ4 అనుకూలమైన కళ్లుగా కన్పిస్తాయి. వీటిల్లో మొదటినడక రైలోపెజ్ (Ruy Lopez) లక్షణం. రెండవది యీ ఎత్తుకు నల్లకాయచేసే జవాబును పట్టి లక్షణం తేల్తుంది.

3......గు - రాశ3 (జోడు గుఱ్ఱాల ఆటలక్షణం)

3......శ - శ4 (గయకోపియానో)

ఈవారం జోడుగుఱ్ఱాల ఆటలోని కొన్ని మొదటి ఎత్తుల్ని పరిశీలిద్దాం. నల్లకాయ లాడేవారికి దీంట్లోని మెళుకువలు తెలియకపోతే తెల్లకాయపని మంచి జోరుగా ఉంటుంది దీంట్లో.

4. గు. రా—గు 5

ఈ ఎత్తుతో నల్లరా.శ. బంటుకు యింకొక కాపు వేసికోవాలి. కాపుకు అనుకూలమైన కాయ యేదీ లేనికారణాన బ - మ4 ఆడాలి.

అప్పుడు, 5. బ × బ. — గు × బ.

(మంత్రి కాపుకూడా ఉంది కనుక ప్రమాదమేమీ లేనట్టే కన్పిస్తుంది.)

కాని, చూడండి.

6. గు × బ (i)   రా × గు.
7. మ - శ3 +.

ఈ మహాతోపాటు బంటు నృంపిన గుర్రంమీదికి రెండుపగ లొచ్చాయి. గుర్రాన్ని రక్షించాలంటే రా. రా3 ఆడాలి. కాని గుర్రం శకటు తెరపిలో ఉండిపోయింది.

8. గు-శ3 —   గు-రా2

నల్లకాయ ఆటకాపుదలలో పడిపోయింది. తెల్లకాయలన్నీ ముందుకొచ్చేస్తాయి. తెల్లరాజు కోటకట్టుకుంటుంది. ఏనుగకు దోవ వీలవుతుంది. నల్లకాయ ఆటను రక్షించడం చాలా కష్టం.

అయితే, యిక యీ ఆట యెప్పుడూ యింతేనా? మరి నల్లకాయాట ఎక్కడ తప్పింది? నాలుగో ఎత్తులో గుర్రాన్ని రాగురకు రాకుండానే చెయ్యాలా? లేదు. గుర్రం ఆకడికొస్తే ప్రమాదంలేదు. తర్వాతే ఉంది జాగ్రత్తగా చూడవలసిన ఎత్తు. నల్లకాయ యిప్పుడు జాగ్రత్తగా ఆడితే, తెల్లకాయకు తోటూ ఎదురు తిరుగుతుం దసలు.

ఎట్లాగంటే—

5. బ × బ.—గు - ఏ4. (బంటుపోతే పోయింది.)
6. శ - గు3   బ - రా ఏ3
7. గు - రాశ3   బ - రా5
8. గు - రా5   శ - మ3
9. బ - మ4   0 - 0

ఇక ఆట మామూలుగా సాగించవచ్చు. ఈ ఆటలో నల్లకాయకు ఒక బంటు బలం తక్కువైనప్పటికి ఆ విలువ కాయల విన్యాసంలో కలిసివచ్చింది. నల్లకాయ ఆటే బలంగా ఉందని చెప్పాలి యీ పరిస్థితిలో. ఇందువల్లనే తెల్లకాయ 4 ఎత్తులో గు - రాగు5 ఆడడమే పొరపాటని కొందరి ఆటగాళ్ల అభిప్రాయం.

4 ఎత్తులో బ-మ4 ఆడటం నల్ల మంది ఆట యేర్పడుతుంది.

4 బ-మ4 — బ × బ
5. బ-రా5

తర్వాతి యెత్తులు ఆటగాని ఆలోచనకు వదలివేయడమైనది. కాని 5 — గు రాగు5 మాత్రం పనికిరానిది.

6. బ-రా ఏ3 — గు - ఏ3 (ఇదొక్కటే శరణ్యం).
7. శ × గు — బ × శ.

నల్లకాయ ఆటకు 2 జంటబంట్లు (Double Pawns) ఏర్పడుతున్నాయి. ఇది ఆటకు బలహీనము.

ఒకొక్కప్పుడు —అనగా తెల్లకాయ ఆటగాని ఆట నామరూపాలు [illegible] అనుకూలం ఉన్నప్పుడు —నల్లకాయ 5 ఎత్తులో

5 — , గు మగ5 ఆడవచ్చు.

అప్పుడు 4 గు × బ. పొరపాటవుతుంది.

— మ - గు 4.

5 గు × బ
[illegible]
శ × బ
[illegible]

[illegible]

అమ్మయ్య

నిన్న (1921 జూలై 6 న) ఎలిజబెత్ ఇనుప పనులవద్ద (పుదుచ్చేరిలో) ఒక చిత్రవిచిత్ర మగు సముద్రపు చేపను కొంతమంది కార్మికులు పట్టిరి. దానికి తాబేలు ఆకారముండెను; నాలుగుకాళ్లు ముట్టెమీద నుండెను; మూడుమూరల పొడవుండెను; చూచుటకు వింతగా నుండెను. ఈ మత్స్యమును జూచి ఆనందించుటకు పౌరులు గుంపులుగా బయలుదేరి వచ్చిరి. దీనిని గవర్నరు ప్రభువుగారివద్దకు దీసికొనివెళ్లవలయునని కొందరాలోచించుచుండగానే చేపలు పట్టువారు వచ్చి దానిని రు 20 లకు కొనిరి. వీరు భీతిజెంది, ఏమియు దోచక, దినులుతో పరుగెత్తుకొనివచ్చిరి. ఇట్లుండుటకు కారణము తరువాత బయల్పడినది. ఈచేప తమ సముద్రపుదైవమని వారెంచిరి. తమకు అపాయములు రానున్నవని తలంచిరి. వారు తక్షణమే ఈ దైవమును సముద్రములో విడిచిపెట్టిరి. అంతట వారు శాంతమున సుఖులైరి.

ఒకవిలేఖరి.

* * *

బూచి

రామచంద్రరావుగారు (కూ మా రి) గాదెపూడి సభయందు జెప్పిన యభిప్రాయములలో బొబ్బిలి విజయు యొక్క ప్రత్యక్షము ప్రతిఫలించుచున్నదట. ఇది పంచమోద్ధరణముకన్న హిందూజాతియొక్క స్వామ్య వినాశనమునకు కారణమగునట? రామచంద్రరావుగారు ప్రళయము పుట్టించుసంగతి యేమి జెప్పిరి? పురుషులకు 0-8-0, స్త్రీలకు 0-6-0 లుగ కూలి యుండవలెననియు, పనిగొరకముల ఆదాయములో నాల్గవవంతు వచ్చిన గాని పాలేరులకు [illegible] పంచయమునకు కృతార్థుడు కొలనిము సంఘమున దరిద్రుడు ధనవంతుడు అను భేదము లేదనియు స్వయముగా సాగు చేయుచేని వారికి భూమి యుండకూడ దనియు చెప్పిరి. ఇదే బొబ్బిలి విజయట! పెద్ద బూచి యిది!

అవటపల్లె నారాయణరావు.

ఎదురు దెబ్బ

నూతనశాఖ వేంకటాచార్యుడు. శతావధానాష్టావధానచాతుర్యమున దీయన జగజెట్టి. ఏకసంథాగ్రాహి. పదవాకం అనంతాచార్యులు గా రీయన ప్రాణమిత్రుడు. అనంతాచార్యులుగారి దగ్గఱ కొకప్పుడు దాక్షిణాత్యుడగు నొక యరవదేశపు విద్వాంసుండు వచ్చి స్వరచితములగు శ్లోకములను జదువుచు వినరించుచు ప్రశంసించుకొనుచుండగా వేంకటాచార్యులుగారు వినుచుండిరి. పది శ్లోకము లయినవి. ఆత్మశ్లాఘాప్రియుడై ప్రశంసాపరాయణుఁ డగు నాయరవ విద్వాంసుని చూచి "నయ్యా! యిశ్లోకములు సిన్నవాఁడు మా నాయనగారు నాకుఁ జెప్పిరి. ప్రాచీనకవికృతములయిన యీశ్లోకముల నవంతాచార్యులు గారు తెలుగుదారా యని యాత్మీయములుగా జదువ నారంభించితిరా?" యని యద్దుపలికిరట. కుపితుఁడై పెదవుల్వరవి యా యరవదేశపుబ్రాహ్మణుఁడు వేంకటాచార్యులుగారి నెఱుఁగక, "యేదీ నీవు చదువ్వు చేసినచదువుము. దనియెంచినవాడను నేనే యిక్కడ ఉండగా నాయొద్దనే యిల్లు పలికెదవేమయ్యా! ఎవ్వరవు నీవు? అని గద్దించెను. వెదిగోచను వచ్చినా వనివేంకటాచార్యులుగారు ఇన్నింటిని నేకసంథాగ్రహణమునఁ దప్పగించిరి. దల్లబోయి యాపండితుఁడు నేఁడుకొనెనట! మీమాహాత్మ్యము తెలుగనైతిని మన్నింపుఁడని.

వేటూరి ప్రభాకరశాస్త్రి

* * *

పాఠం పుస్తకాలు

బాలురమీద పెద్ద పుస్తకములు కుక్కుట యనవశ్యకను గాను విద్యార్థులకు పాఠ్యగ్రంథముల మీదనే నమ్మిక లేదని నా యభిప్రాయము. నా నుంపు పుస్తకములలో బాలేర దడిచించిన విషయములు కడు కొంచెమే నాకు నుపయుక్తమైనవి. కాని నాకు పుస్తకములలో గాక బడిలో నేర్చినవి అది కొంతవరకు ఉపయుక్తమై నాకు [illegible] గ్రహింపవలసినదియు అనాయాసముగా.

మహాత్మా గాంధీ.

శుద్ధవైదికచిత్రం

నియమనిష్ఠాపరుఁడైన నకజమీందారుగారు దేవీనవరాత్రపూజను సంకల్పించుకున్నారు. వారియెస్టేటుకు సంబంధించినవూళ్లోనే నక పండితుడు —సాహిత్యప్రవేశం స్వల్పంగాని, శ్రౌతస్మార్తాల్లో చాలాఘుట్టివాడు — వుంటే ఆయన్ని ఆహ్వానించి ఆయనవల్ల దాని అనుక్రమణిక యాగిస్తున్నా తెలుసుకోడంలో "మధుమాంసాదులున్నా, స్త్రీసంబంధమున్నా వదలిపెట్టవలసి వుంటుం"దని చెపుతూ "తుష్టికుదిసందర్భం లొత్తిగా లేకుండా వుండడం మహాభోగులయిన తమవంటివారికి కష్టసాధ్య మవుతుందేమో? ఆ పక్షంలో జనానాఅయితే దోషంగాని గాజదాసీ వేశదాసీ లయితే అంతదోషంలే"దని చెప్పడం జరిగింది. (యీ చెప్పడంలో యెంత పరిశీలించినా స్వార్థనిర్వహణమున్నా గోచరించదు) యేవో కొన్ని రోజులు పూజాప్రస్కారాలు జరిగినతరువాత సంపాదనాక్రంగా మేము ఆసంస్థానానికి అదే కొత్తగా వెళ్లడం తటస్థించింది. అప్పుడు ఆ ఛాందసుడు సప్రయత్నంగా మాదగ్గరికి వచ్చి "అయ్యా! నేను జమీందారుగారితో తెలిసో తెలియకో యిలా మనవిచేసివున్నాను ధర్మానివిషయంలోను, బహుశః యీప్రసక్తి తమతో వారు ముచ్చటించరుగాని ముచ్చటిస్తేనూ శాస్త్రమర్యాద కాపాడవలసిందని మిమ్మల్ని అభ్యర్థిస్తాను" అంటూ భయపడుతూ భయపడుతూ చెప్పడానికి మొదలుపెట్టేసరికి మాకు చాలా ఆశ్చర్యం కలిగింది. ఆ బ్రాహ్మను చేసినపని చెడుపనికనక ఆ మనకు అలా భయపడవలసివచ్చిందిగాని ఆజమీందారు ఆవిషయంలో మమ్మల్ని అడగా లేదు నుడిగాలేదు.

[illegible] వెంకటశాస్త్రి.

తీసివిడిచిన [illegible]
[illegible]
[illegible]
[illegible]

గురజాడ అప్పారావు

నవల]

ఆత్మబలి

[శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

11

ఎడమచేత్తో పటం పట్టుకుని లోపలికి వచ్చి, కుడిచేత్తో తలుపు గడియవేసి, రెండు చేతులా పైకెత్తిపట్టుకుని పటం చూస్తూ పెరట్లోకి బయలుదేరింది గోవిందమ్మ.

అక్కడయితే యెవరేనా వచ్చి చూస్తారని భయం వుండదు కనక సావకాశంగా చూసుకోవచ్చు ననీ, వెలుక్కి వెలుగూ వుంటుంది కనక హావభావాలు స్ఫుటంగా కనపడతా యనీ అనుకుం దామె.

కాని, వసారానుమ్మం దగ్గిర వంగి నడవడంలో, విసిరేసినట్టయి, తూలి పక్కకి పడిపోయిం ది.

పటం బద్దలైపోకుండా జాగ్రత్తపడగలిగిందే గాని, కుడికాలి చిటికెనవేలుకి తిరగటిరాయి తగిలి, నరాలు జివ్వుమని, ప్రాణం జిల్లాగ్గుబుకుపోయింది.

ఒక్క రక్తమే రాలేదు; గాని మహా శడ్డదెబ్బే తగిలింది.

పైగా, క్షణం తప్పింది గాని, అపడ్డం పడ్డం వొక్క అడుగు కుడివేపుకి పడివుంటే, కత్తిపీట తగిలి కుడిజబ్బ యెగిరిపోయి వుండును.

ఆవిసురు విసురు కుడికణత పెచ్చెగిరిపోయి వుండును.

అయినా వొక్క లఘువుతో లేచినిలుచుని, ఇస్సు మంటూ వేలొక్కమాటు నొక్కిపట్టుకుని, నిదానించి చూసి రక్తం రావడం లేదు నయమే అనుకుని, మెల్లిగా లేచి యెడమపాదంతో ఆవేలు నొక్కుకుని, కొంత కుంటుతూనే నాలుగడుగులు వేసి, అప్పటికి కాలు సాగినా వొక్కమాటు లాగి వళ్లీ మానుకుని, చివరికి, బయలుదేరినప్పటి వుబలాటంతోనే గబగబా వెళ్లి, కోళ్లగూటికి పటం చేరబెట్టి కూచుం దామె.

మనస్సు ఆకట్టిన పని కనకా, దృష్టి తదేకనిష్ఠమై వుంది కనకా తోచింది కాదు; గాని అదే మరో యింటిపని అయివుంటే యీదెబ్బ తగలడం అపశకునంగా భావించుకుని యెంతయినా యిదయిపోయి వుండు నామె.

కాని, అలాంటిది లేకపోగా, కూచునీ కూచోడంతోటే మురిసిపోతూ మళ్లీ పటం చూడసాగింది.

ఇవతల యింత పని జరిగినా, అవతల, అప్పటికీ రాధ పమిటికొంగు లాగుతూనే వున్నాడు కృష్ణుడు.

రాధ కోప్పడుతూనే వుంది

మళ్లీ ఆదృశ్యం కళ్లబడాటప్పటికి "కృష్ణు డెంత రసికుడూ?" అనుకుంది గోవిందమ్మ.

"రాధ యెంత జాణో?" అనికూడా అనుకుం దామె.

దీనిమీద "యిలా జరిగితేనా రాజా" అనుకుంది.

ఈతలంపు కలిగినప్పటికి యెందుకో తిమ్మన్నా, తరవాత గొల్లభామా జ్ఞాపకం వచ్చారు

ఒక ఫిలిం చూస్తూ వుంటే మరో ఫిలిం తాలూకు ప్రకటనముక్కలు మధ్య కనబడేటట్టు యీపటం చూస్తూ వుంటే వారి అనంతవిలాసాలున్నూ స్ఫురించాయి.

ఎదురెదురుగా కూచుని గొల్లభామా తిమ్మన్నా తాంబూలం సేవిస్తున్నట్టూ— గొల్లభామ తన పెదిమలతో వొక చిలక అతని నోటి కందించగా, అతనున్నూ అది పెదిమలతోటే అందుకున్నట్టే అందుకుని ఆమె అధరం కొరికినట్టూ—అందుకు కోపం నటిస్తూ గొల్లభామ లేచిపోబోతున్నట్టూ—వెంటనే "లేదులే లేదులే" అంటూ తిమ్మన్న ఆమె కాళ్లు పట్టుకుంటున్నట్టూ—

తన అంతర్దృష్టికిలా కనబడాటప్పటికి గోవిందమ్మ హృదయం ముగ్ధం కాబోయి ; గాని తటాలున క్షుభితం అయిపోయింది

"హాయ్" అని యెత్తుకున్నట్టే యెత్తుకుని ఆమె నాలుక, చివరికి "ఛీ" అనేసింది.

ప్రతీ రక్తనాళంలోనూ, ప్రతీ రక్తాణువులోనూ యీర్ష్య నిండిపోయి ఆమెని జలఒకలాడించేసింది.

దాంతో "నాఅల్లుడిచేత కాళ్లుపట్టించుకోడానికి దీని కెన్నివేల గుండెలున్నాయో?" అంటూ నిప్పులు కక్కసాగిం దామె.

12

ఆవుతుకు చల్లబడి, మళ్లీ పటంకేసి తిరిగేటప్పటికి "కోడలా" అని యెవరో పిలిచినట్టు కాగా, వులిక్కిపడింది గోవిందమ్మ.

ఇరుగుపొరుగువాళ్లెవళ్లేనా గోడలమీంగా చూస్తూ పిలుస్తున్నా రేమో అని ఒణికిపోతూ పటం విసిరి వెనక్కి జరిగి, నాలుగు వేపులా పరకాయించిం దామె; కాని యెవరూ కనపడలేదు.

ఇంతలో త్వరగా ప్రారంభించి గబగబా తలుపు గుంజినట్టున్నూ కాగా, తనయింటి తలుపో పక్కయింటి తలుపో సురిద్దాముని వెనక్కి తిరబడి ఆలకించింది; కాని మళ్లీ తలుపు చప్పుడు కాలేదు.

ఒక్కక్షణానికి గోవిందమ్మా అని మళ్లీ పిలుపు వచ్చింది.

"ఆ" అనబోయింది; గాని మాట రాలేదు తన కంఠం రుద్ధ మయిపోగా యెదటి కంఠం సురిద్దాముని చెవి అటు వొగ్గింది.

"వినపళ్లేదు టే పిల్లా?" అని మూడోమాటు కేక వచ్చాటప్పటికి "నారమ్మత్త" అని గుర్తించేసిం దామె.

పిల్లా అనడంలో ప్రేమ స్ఫురించగా ముగం యింత చేసుకుని, వుబ్బెత్తుగా లేచి రెండడుగులు వేసి, అంతలో పటం జ్ఞాపకం రాగా చకితె అయి నాలుక కరుచుకుంటూ ఆగిపోయి, గుమ్మంకేసి చూస్తూ "వస్తున్నా, వస్తున్నా" నంటూ కంగారుగా బదులు చెప్పి క్షణంలో పటం దాచేసి వెళ్లి తలుపు తీసింది.

"దయ వుందమ్మ నాకోడలికి. ఏం పనిలో వున్నావో, పలుకుతావో పలకవో అనుకున్నా" ననుకుంటూనే లోపల అడుగు పెట్టింది నారమ్మ.

మళ్లీ వులిక్కిపడింది గోవిందమ్మ.

"పటం సంగతి తెలిసే వచ్చిం దేమో" అని మొదట అనుమానపడిం దామె.

ముసలిదాని కళ్లల్లో చెల్లింపుచూపులున్నట్టనుకుని, తరవాత కొంచెం తెల్లబోయింది.

కాని, తన అనుమాన మేలా అనిపిస్తోం దని చివరికి స్థిమితపడింది.

ఈక్రమంలోనే అన్నీ జరిగేనాటప్పటికి చిరునవ్వు రాగా, అది "పలకడానికే దయ వుండాలా అత్తా?" అన్నమాటలో నువ్వు తి "యెంత దయ వుండబట్టి వచ్చానో నువ్వు?" అని యెదు రడుగుతూ నారమ్మని కౌగిలించుకుం దామె.

ముగం నిమురుతూ "పనిలో వున్నావా?" అనడిగింది, నారమ్మ.

[6వ పేజీ చూడుడు]


KARNIK'S
AGUE
MIXTURE
It is a most efficacious and powerful remedy for AGUE, Influenza, Intermittent and all sorts of Malarial or Jungle Fevers, &c.
Prepared by
Karnik Bros
GIRGAON,
BOMBAY.

జ్వరమునుంచి కాపాడుకోండి!
కార్నిక్
ఏగ్యూ మిక్సర్
మన్యజ్వరము, మలేరియా, వంతుజ్వరము మొదలైనవాటిని పోగొట్టుటకు ప్రసిద్ధమైన ఔషధము. కేవలం 2, 3 డోసులు తీసుకొన్నంతమాత్రముననే జ్వరమువదలి, రోగికి విశ్రాంతికలుగుతుంది.
కార్నిక్ బ్రదర్సు, వీ. పీ. రోడ్, బొంబాయి. 4.
అమర్ చెంద్, శోభాచెంద్ పి. టి. మద్రాసు



గనేరియా
నేటి సుప్రసిద్ధ దివ్యౌషధము
ఇంగ్లీషు మరియు యితర నాటువైద్యములకు మీ చర్మవ్యాధి నివారణకాక పుచ్చుకొన్న యింజక్షనులు నిష్ప్రయోజనమై యుండినయెడల మేము తయారించిన నేటి "గోనో కిల్లర్"ను వాడినారుడు. ఈసుప్రసిద్ధమందు అన్నివిధముల చర్మబాధలను శీఘ్రకాలములో తొలగించి మీకు సౌఖ్యమునిచ్చును. యిది, స్త్రీపురుషుల యొక్క, మూత్రబాధ్యములను చీముతో గూడిన వివిధ రకముల గనేరియా-మేహరోగము, తెలుపుపోవుట, వాపు వీర్యముపోవుట, పొక్కులు యీ మొదలయినవి దీనివలన నివారణయగును. వేలకొలది జనులు యీ మందును వాడి సౌఖ్యము పొందినారు. దీర్ఘ వ్యాధిగ్రస్తులు యానందించినారు. కాలము పోగొట్టక మీరు యీ మందును వకసారి వుపయోగించి యానందము పొందండి
60 మాత్రల బుడ్డి యొకటికి రూ. 8/- మాత్రమే వి. పి. పి. ప్రత్యేకము అణాలు 8
Sole Manufacturer:—DR. D. N. JASANI.
(Dpt. A. P.) Vithalbhai Patel Road, BOMBAY. N. 4
Madras Stockists:— APPAH & Co, CHINA BAZAR.

కథలు - గాథలు

★ ★

శ్రీ దిగవల్లి వెంకటశివరావు

వ్యాజ్యాలకోసం కల్పించిన ధర్మశాస్త్రాలు

ఇంగ్లీషువారు ఈదేశాన్ని పరిపాలించడం ప్రారంభించిన దినాలలో న్యాయస్థానాలలో న్యాయవిచారణ చేసేవారందరూ దొరలే. వాళ్లకు దేశభాషలు రావు. దేశాచారవ్యవహారాలు తెలియవు. 1830 వ సంవత్సరం వరకూ న్యాయస్థానాలలో అన్ని వ్యవహారాలూ పారశీభాషలోనే జరిగేవి. ఆకారణంచేత హిందూధర్మశాస్త్రాన్ని గురించి ధర్మసందేహాలు కలిగినప్పుడు స్మృతిగ్రంథములలో ఇలాగ వున్నదని చెప్పడానికి పండితులను నియమించేవారు. వాళ్లు చెప్పిన వ్యవస్థను న్యాయాధిపతులు ప్రమాణంగా అంగీకరించి ఆప్రకారం తీర్మానించేవారు.

ఆసందర్భంలో కొందరు పండితులు వ్యాజ్యాలలో తాము సహాయించదలచిన వాదకు అనుకూల్యంగా వుండేటట్లు కొన్ని అబద్ధపు న్యాయశాస్త్రకారికలనూ, ధర్మశాస్త్ర గ్రంథాలనూ కూడా సృష్టించినట్లు నిదర్శనా లున్నాయి. తరువాత కొందరు దొరలు సంస్కృతం నేర్చుకొని ధర్మశాస్త్రాలను ఇంగ్లీషులోనికి అనువదించారు. ఇంగ్లీషు రాజభాష అయింది. పండితుల అభిప్రాయాలను సుద్ధిగా అంగీకరించే పద్ధతి పోయింది.

మహామహోపాధ్యాయ కుబేర ప్రణీతమైన దత్తకచంద్రిక అనే సంస్కృతధర్మశాస్త్ర గ్రంథాన్ని సదర్లాండు అనే దొర ఇంగ్లీషులోకి అనువదించాడు. అందులో గ్రంథకర్త వ్రాసిన ఒక శ్లోకాన్ని చూసి స్మృతిచంద్రిక వ్రాసినవాడే దాన్నికూడా వ్రాసినట్లు భ్రమపడ్డాడు. ఇది మొట్టమొదట ఇంగ్లీషులోకి అనువదింపబడిన గ్రంథాలలో ఒకటి అవడంవల్ల ఈ గ్రంథానికి చాలా గౌరవం వచ్చింది. చాలామంది ఇంగ్లీషు న్యాయాధిపతులు దీనిని ప్రమాణంగా అంగీకరించారు. అయితే ఈగ్రంథాన్ని నిజంగా రచించినది కుబేరుడు కాదనిన్నీ కోల్ బ్రూక్ అనే ఇంగ్లీషు న్యాయాధిపతి దగ్గర సంస్కృతపండితుడుగా వుండిన రఘుమణి విద్యాభూషణుడే దానిని రచించాడనిన్నీ అప్పట్లో వంగరాష్ట్రంలో ఒక పెద్దజమీందారీకి విషయమై ఆజమీందారు దత్తకొడుకుకూ ఔరసుడికీ తరవాత పుట్టిన ఔరసుడికీ వచ్చిన వారసత్వపువ్యాజ్యంసందర్భంలో వంగరాష్ట్రంలో శూద్రులుగా పరిగణించబడే కాయస్థులలో ఔరసుడితోపాటు దత్తుడికి కూడా ఆస్తిలో సమానమైనవాటా వుంటుంది అనే వాదనకు అనుగుణ్యముగా ధర్మశాస్త్రాన్ని నిర్వచించడానికే ఈగ్రంథం సృష్టించబడిందనిన్నీ వంగదేశంలో చిరకాలంనుంచీ ఒక ప్రతీతివున్నది. దత్తకచంద్రికలో గ్రంథకర్తృకమైన ఈ కింది శ్లోకంలో రెండుపాదాల మొదటినివర్ణ అక్షరాలలోనూ "రఘుమణి" అనే తన పేరును యిమిడ్చినట్లుకూడా పెద్దలు చెపుతారు!

శ్లో॥ రఘ్వైయాచంద్రికాదత్త
పద్ధతే ర్దర్శికా లఘు,
మనోరమా సన్నివేశై
ర్ఘణం ధర్మతారణీ॥

సుప్రసిద్ధ సంస్కృత విద్వాంసుడును సంస్కర్తయున్నూ అయిన ఈశ్వరచంద్ర విద్యాసాగరులవారు వితంతువివాహమును గురించి 1855 లో వ్రాసిన గ్రంథములో దత్తకచంద్రిక సృష్టిపు అనే ప్రతీతినిగురించి స్పష్టంగా వ్రాశారు. 1858 లో బంగాళీ లిపిలో ప్రకటించబడిన దత్తకచంద్రికకు వ్యాఖ్యానాన్ని వ్రాస్తూ భారతచంద్ర శిరోమణిగారుకూడా ఈ సంగతిని వుదాహరించివున్నారు. దీనికి ఇంకా చాలా నిదర్శనా లున్నాయి.

* * *

చెన్నపట్నంలో 1682 నాటి ఇళ్లపన్ను సత్యాగ్రహం

చెన్నపట్నంలో స్ట్రేయన్ షామ్ మాస్టరు అనే అతడు ఇంగ్లీషు తూర్పు ఇండియా వర్తకకంపెనీవారికింద గవర్నరుగా వుండగా 1678-81 సంవత్సరాలమధ్య చెన్నపట్నంలో ఇళ్లపన్ను వెయ్యాలని అనుకున్నారు గాని చెన్నపట్నంప్రజల కిది అయిష్టంగా వుండడంచేతవల్ల అప్పటికి ఆప్రయత్నం మానుకున్నారు. 1682 లో అప్పటి కంపెనీవారి ముఖ్యాధికారి, చైల్డు (Child) అనే అతడు యీ పన్ను తప్పకుండా విధించాలని అన్నందువల్ల పరరాజ్యాలవారు చెన్నపట్నంమీదకి దాడి వెడలి వచ్చేయెడల కాపుదాలు చేసుకోడానికి ఊరిచుట్టూ గోడకట్టి ఫిరంగిదిబ్బలు నిర్మించేటందుకు, సైనికదళం వుంచేటందుకు కావలసిన సొమ్ములో కొంత ఇళ్లపన్ను చేసి వసూలు చెయ్యడానికి 'గిఫర్డు' అనే అధికారి నిశ్చయించాడు. అప్పుడు చెన్నపట్నంలో వివిధవృత్తులు చేసుకునే కులాల వారి పెద్దలను పిలిపించి అడుగగా వాళ్లు అన్ని ఖర్చులకింద సాలుకు 500 వరహాలు వసూలు చేసి యిస్తామన్నారు. ఇలాగ వాళ్లు వాగ్దానం చేసినసొమ్మును ప్రజలందరూ యిచ్చుకోవాలని కంపెనీవారు ప్రకటించి, అవసరమైతే బలవంతంగాకూడా ఆ సొమ్మును వసూలు చెయ్యడానికి నిశ్చయించారు. అందుకోసం ఇళ్ల విస్తీర్ణాన్ని బట్టి 3 మొదలు 9 ఫణాలవరకూ ఇళ్లపన్ను నిర్ధించి వసూలు చెయ్యడానికి ప్రయత్నించారు. అప్పుడు గ్రామస్థులందరూ సమ్మె కట్టి అంగళ్లు తెరవకుండా ఆటంకపరిచారు ఊళ్లోకి ధాన్యపుబళ్లుకూడా రాకుండా అటకాయించారు. ఈ కల్లోలాన్ని అణచడానికి దర్వాజాలు కాపలాకాయడానికి కంపెనీవారు సైనికదళాన్ని పిలవవలసి వచ్చింది. ఈసమ్మె మాని పన్ను చెల్లించనట్లైతే తమ యిళ్లను పడగొడతామనిన్నీ వారి అంగళ్లను దుకాణాలను లూఠీచేస్తామనిన్నీ, పదేసివరహాలచొప్పున జరిమానా విధిస్తామనిన్నీ చెన్నపట్నంలో వివిధ వృత్తులు చేసుకునే కులాలవారి పెద్దలను కంపెనీ అధికారులు బెదిరించారు. ఆఖరికి ఈకులపెద్దలు ఇలాగ తిరుగబాటు చేసినందుకు తమ పశ్చాత్తాపం తెల్పుతూ తమవల్ల అపరాధము వచ్చిందనిన్నీ క్షమించవలసిందనిన్నీ ఈపన్నులభారం భరించలేమనిన్నీ దానిని తొలగించవలసినదనిన్నీ ప్రార్థించారు. అప్పటికి పన్ను వసూలు ఆపినా తమ పట్టుదల నెగ్గించుకోవడానికి ఆఖరికి కొంతసొమ్ము అయినా వసూలు చేసితీరాలని చైల్డుగారు 1686 లో ఉత్తరువు చేశారు.

* * *

పుదుచేరిలో తెలుగుఫర్మానా

"1760 సంవత్సరం ఆగస్టు 21 వ తేదీన ఫ్రెంచిరాజధానియైన పుదుచేరిలో ఇలాగ నాటింపుచేస్తూ కాగితాలు పంచి పెట్టారు:

మహారాజశ్రీ మాన్సర్ కవుంట్, డేలాలీ సాహెబు అవరగళ్ సమస్తమైనవారికీ ఇందుమూలముగా తెలియపరిచేది యేమనగా:—మహానాటివారు అనగా (లింగధారణ చేసిన నేతిగాళ్లు, తెలికలవాళ్లు, కుట్రపుపనివాళ్లు, రెడ్లు, వ్యవసాయికులు, బలిజెలు, గొర్రెలకాపరులు, బుట్టలల్లేవాళ్లు, చెప్పులు కుట్టేవాళ్లు మొదలైన కులవృత్తుల వాళ్లు) ఫ్రెంచితూర్పు ఇండియా కంపెనీ వారికి చెల్లించిన (మోతర్పా అనే వృత్తి పన్ను) మొత్తంకంటె ఎక్కువ మొత్తాన్ని పూర్లో వసూలు చేసుకొన్నట్లు మాకు తెలియవచ్చింది. గనుక, ఇదివరకు చెల్లించిన అరువేల రూపాయిలకు యివ్వబడిన రసీదులను కచ్చేరిలో హాజరు పరచవలసినది."

ఈ ఫర్మానాను ఫ్రెంచిభాషలోను పోర్చుగీసు పారశీ మరాటీ తెలుగు అరవ భాషలలోనూ వ్రాయించి పెరుమాళ్లగుడి గోడమీద, మత్తిరాయిసత్రంలోనూ అంటింపించారు"

అక్కరలు తిక్కనకు ముందువా? తర్వాతివా?

శ్రీ దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి

టెంకణాదిత్యం అను తెనుగుదేశకవి తెనుగుకుమారసంభవపద్యములో అక్కరజాతిపద్యముల నిమిడ్చెనో, లేదో? పరిశీలించుట కీచర్చ చేకినవచ్చును.

అక్కరలు

"మురిసి ముగ్గడిశూపులు
మొగ్గి జిట్టిదం
దిరిగి తెల్లెనుగూపులం
డెల్లి చేలపైం
బొరలిపోయెడిరూపులం
బోయిక్రమ్మఱిక్
మ(న్మ)రలి మ్రగ్గకుఱూపులు
నద్యెన్నయ్యలిక్."

ఇది యొక చంపకమాలా వృత్తములో నిమిడియున్న ప్రత్యేకపద్యము. అక్కరలలో గణములకూర్పు మారినను, పరిమితి చెడకుండుటయే యంత్యాక్కర వృత్తముకొక, సార్థకమగును.

"ఏకోనాక్షర త్రిగణమంతరకుఱ— యతి" చెల్లు ననుట కీయంత్యాక్కరయతులు విశిష్టలక్ష్యములు కావచ్చు.

"మ్మరలి మ్రగ్గకుఱూపుల-
నద్యెన్నయ్యలిక్."

దీనిలో అఖండయతివిశేష మున్నది. గణములకూర్పు మారినది. కాని—గణపరిమితి చెడలేదు. చంద్రగణము నాల్గవదిగానుండుటకు బదులు రెండవదిగా మారినందువల్ల గణాధిక్యదోషము సమసిపోవుచున్నది. లేనిచో దీనిని అంత్యాక్కరయనుటకుకాని— తేటగీతి యనుటకుకాని వీలులేదు.

తన్మాలవృత్తము

"న మురిసి ముగ్గడిశూపులుఱ మురిసి
మ్రుగ్గడిశూపులు మొగ్గి జిట్టిదం
దిరిగడిఱూపులం దిరిగి
తెల్లెనుఱూపులం డెల్లి చేలపైం
బొరలెడిఱూపులం బొరలి
పోయెడిఱూపులం బోయిక్రమ్మఱిక్
మరలెడుఱూపులుఱ మరలి
మ్రగ్గకుఱూపులనద్యెన్నయ్యలిక్."

(కుమార. 11 ఆ. 698 ప. యుద్ధారంభఘట్టము).

ఇట్టిది కేరలను చంపకమాలావృత్తమని పైకి కనబడుచున్నను, లోలోపల విశిష్టాంతరాక్కరగర్భితవృత్తమున వీలిమ్పుచున్నది.

• ఇక "తిక్కనాదులు అక్కర లుపయోగింపలేదు. నన్నిచోడుడు నన్నయ్యకుఁ బూర్వుఁడో తిక్కన్నంతరువాఁడో యయినచో అక్కర లుపయోగించి యుండుట సహజము" కాదేమో? కుమారసంభవమున్న కు లోతుంచిచి, నన్నిచోడుని—అక్కరపద్యరచనాకాలము తిక్కనకనంతరకాలమువాడో, తిక్కనకు పూర్వకాలమువాడో? తీర్మానించుట ముఖ్యావసరము. చంపకములో అంత్యాక్కరయే కాదు - అల్పాక్కర-మధ్యాక్కర పద్యము లిముడకపోవు.

[illegible]

సమతాబుద్ధి

శైవులు యజ్ఞోపవీతాలు తీసివేశారు. వేదశాస్త్రాలు పనికిరా వన్నారు. వ్యాసుని సంహరించినందుకు గుర్తుగా వ్యాసతోడు లింగాయతులు వూరేగింపుచేస్తారు. బసవపురాణాది ప్రమాణగ్రంథాలను కొత్తగా రచించి వేదాల స్థానంలో వాటిని పెట్టారు మహమ్మదీయులనుసహితం హిందూమతంలో కలిపి వారితో సంబంధబాంధవ్యాలు చేశారు. యింకా అరవై నాలుగు వంశాల బ్రాహ్మణులు యజ్ఞోపవీతవిసర్జన చేసి జంగాలైనారు. బసవాచార్యులవారితో యేకీభవించక పండితారాధ్యులవారు కర్మమీది ప్రేమచే కొత్తశాఖను యేర్పరచి యజ్ఞోపవీతమూ లింగధారణా రెండూ కావలసిం దన్నారు. రామానుజులు వుభయవేదాంతప్రవర్తకులు. రెండు వేదాంతాలను ఒకరేవులో నీళ్లు తాగించారు. నొద్దరూచార్యులవారు సాతానులతో సంబంధాలు చేయవలెనని ప్రయత్నించారు. వేదాంతదేశికులు దీనిని నిరోధించారు. కొందరు వైష్ణవమతప్రచారకులు తమ సోదరులైన శూద్ర పంచమ వైష్ణవులకు యజ్ఞోపవీతమూ వేదపఠనమూ నిషేధములైతే పక్షపాతము కలది గనుక అవి తమకు అగ్రాహ్యాలని యజ్ఞోపవీతసన్యాసమూ వేదసన్యాసమూ గావించారు.

వున్నవ లక్ష్మీనారాయణ.

ఊతపదం

ఒకప్పుడు వక బ్రాహ్మణవృద్ధున్ని పిల్చి శ్రీ వోలవరపు జమీందారుగారు "అక్కడ కొంతం గట్ట, వుంటుంది చూచి యిలా తే" అన్నారు. ఆవృద్ధుడు ఆపనికి చాలాసేపు ఆలస్యం చేశాడు. అంతట్లో జమీందారుగారు "యేమి యెంతసేపటికిన్నీ వచ్చావుకావు" అన్నారు. దానిమీద ఆవృద్ధ బ్రాహ్మణుడు "అయ్యా 'గట్ట' కింద పడిందికాదు" అన్నాడు. జమీందారుగారు నవ్వుకున్నారు. అది యెరుగుదుని ఆవృద్ధున్ని "గట్ట" అని పిల్చేవారు.

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి.

కొత్త ప్రచురణలు

దేవుని జీవితం

[శ్రీ గోపీచంద్ - సూతాశ్రమము, తెనాలి. ధర రూపాయి.]

ప్రజాస్వామికవిప్లవం రావాలనీ, ఆవిప్లవం తేలిగ్గాబులబులాగ్గా సమకూరేది కాదనీ దాన్ని సాధించడానికిగాను మనం తయారుకావాలనీ, నమ్మిన రచయిత శ్రీ గోపీచంద్.

'దేవుని జీవితం' అన్న గ్రంథంలో చమత్కారాలూ, ఛణుకులూ తెరువాతి తెరువాత కబుర్లలో వ్యాసాల్లో సాధారణమానవుడు నేడు పడుతూన్న ఇబ్బందులూ బాధలూ, తనలో తాను బిక్కుబిక్కుమంటూన్నవాటికి విరుగుడ్లులూ చక్కగా రచించబడినవి.

తన లక్ష్యాన్ని తాను సాధించగలను అనే ధీమాతో ఈ రచయిత పెక్కురకాలయిన పుస్తకాలను ఆర్థికమార్గాలను, జీవితంలోని చిత్రాలను, మనస్తత్వంలోని చిక్కులను, వాటికి కారణం అయిన అర్థము యొక్క గిజాటును, అదిలేక పోడంతో వచ్చిన తబ్బిబ్బులు, ఇతికర్తవ్యతా మూఢ్యము మొదలయినవని చిలవలుపలువలుగా పెరిగిన అసమర్థతను తన్ని వారణకుగాను చెయ్యవలసిన విప్లవాన్ని యీ రచయిత ఒక ప్రణాళిక కలిగి, చక్కగా ప్రబోధిస్తున్నాడు.

చదివి, ఆదరించి, తరిచిచూడవలసిన గ్రంథము.

ఉపేక్ష

నేను ఒక మేజస్ట్రేటువిషయమై విని యున్నాను. అతడు సర్వజనప్రియుడు: అతడు ఉప్పుసత్యాగ్రహమును నవ్వులాటగా జూచెను. స్థానిక కాంగ్రెస్ నాయకులు వానియింటియెందర బహిరంగముగా ఉప్పు తయారుచేసిరి. అతడు ఇంటినుండి బయటికి వచ్చి, కొంత ఉప్పుకొని, చవిచూచి, దాని అరుచిపై పెద్దగా నవ్వెను. అచ్చట చేరినవారితో హాస్యముచేసి నవ్వించి లోనికేగెను. సమూహము చెదరిపోయెను. తిరిగి ఎవ్వరును ఉప్పుచేయ ప్రయత్నించలేదు.

హెచ్. ఎన్. బ్రెయిల్సు ఫర్డ్.

అసలు రహస్యం

ఇండియాను జయించుటకై పోరాడిన ప్రతి పోరాటములోను, మనము [ఇంగ్లీషు వారు] మన స్వసామర్థ్యము వల్లగాక, భారత ప్రజల స్వభావములోగల దౌర్బల్యము వల్లనే గెల్చినాము. మన వర్తకమును రక్షించుకొనుటకో, లేక యితరులెవరైనా మనపైపడినప్పుడు వారిని తరిమివేయుటకో మనము తంటాలు పడుచుండగ ఒకరాజ్యము తరువాత ఒక రాజ్యము (వద్దన్నకొద్దీ) మనపాలబడెను. మనకోసము - గారడీవాడు చేసినట్లుగ - సింహాసనములు ఖాళీయగుచుండెను. ఈ రాజ్యములన్నియు ఎంత గారడీగ - ఎంత సులభముగ - మనచేతిలో వచ్చి పడ్డవో తిరిగి అంత గారడీగానే మాయమై పోవచ్చునని మాత్రము మనము నిశ్చయముగ నమ్మవలెను. భారతప్రజలలో నిరువదియవవంతు జనముగనుక ఎప్పుడైతే మనయంత కుట్రబుద్ధిగలవారై, మనంత మొండితనముగలవారగుదురో అప్పుడు మనము లోగడ ఎంతత్వరగ పైకి వచ్చినామో తిరిగి యంతటిపరుగుతోనే వెనుకకు పారిపోదుము. మన మిక్కడ కాలుపెట్టినప్పుడెట్టి అనామకస్థితిలో నుంటిమో, తిరిగి యంతటి అనామక స్థితిలోనికే దవుడు తీయుదుము.

"కర్నాటికస్"

సలహా

అరవలలో మంచివార నేకమందియున్నను నాకు మొదటినుండి వారిభావయన్నను, వారన్నను బొత్తిగా కిట్టదు. ముఖ్యముమీద వారి పిసినారితనము, స్వార్థగుణము, టక్కరితనము, పిరికితనము, అశుభ్రత, కొన్ని వెలికి ఆచారములు నాకు యేవగింపు కలుగజేయుచుండినవి. గాంధిగారితో వీరిచర్యలను నేను సాంబమూర్తిగారును, కృష్ణారావుగారును వెళ్లి చెప్పుకొనగా, ఆయన దేశమును భాషలనుబట్టి విభజించుటవలన, పరిపాలనము దేశభాషలలోనే సులభముగ ప్రజలచేత జరిపించబడవచ్చుననియు, సనాతనసూత్రముల నవలంబించిన, యేగవర్నమెంటు అక్కరనేలేదనియు, ఉద్యోగములకు తంటాలుపడు యీ పెద్దలకు రాష్ట్రవిభజనమును గురించి ఉపదేశించుటకంటె, తెలుగువారము అరవము నేర్చుకొని అరవజిల్లాలలో వారికి ప్రత్యేకరాష్ట్రముండుట మంచిది గాని ఆందోళనము చేసినయెడల, వారు కోరినయెడల సహాయమును తెలుపుకుని యీయరవనాయకులను వారే ప్రోత్సాహిం చెప్పెదరనియు సలహా యిచ్చిరి.

వ. సూర్యనారాయణరావు.

సోవియట్ రష్యా

[రచించింది శ్రీ జవహర్ లాల్ నెహ్రూ, అనువదించింది, శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావు. ఖరీదు పన్నెండుఅణాలు. ప్రకాశకులు సంస్కృతిగ్రంథమండలి మద్రాసు]

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ రచన; విషయం ప్రపంచం ప్రపంచాన్నంతా దద్దరిల్లిజేసిన రష్యా. బాగుండకుండా ఎలావుంటుంది. తెలుగు ప్రజానీకంకూడా రష్యాను గురించి శ్రద్ధవహించి చదువుతూనేవున్నది. నవశక్తివారు ప్రకటించిన రష్యాసందిక, నిత్యనారాయణబెనర్జి వ్రాసిన నా రష్యా యాత్ర మొదలయినగ్రంథాలు ప్రజాదరణను పొందినవేను. యీనాడు రష్యానుగురించి యిటువంటి చిన్న చిన్న గ్రంథాలుకాదు మనకు కావలసింది ఉపోద్ఘాతప్రాయాలయినటువంటి చిన్న చిన్న పుస్తకాల అవసరాన్ని మనం దాటేపోయాము. రష్యాను గురించిన ఉద్గ్రంథాలు మనకు కావాలి. అట్టివాటికి యిట్టివారు ప్రయత్నించవలెను. ఉన్నపుస్తకములో విషయాలు ఫరవాలేదు. బాగానే ఉన్నవి. ప్రకాశకుల అశ్రద్ధవల్ల చిత్తవిత్తులుగా నున్న ముద్రారాక్షసములు లేకుంటే ఇంకా శోభించేది.

చదలవాడ గీతాలు

[ఆంధ్రాభ్యుదయరచయితల సంఘం, తెనాలి. ఖరీదు, మూడణాలు.]

"జాతీయోన్నత్యాన్ని, జాతీయవికాసాన్ని, జాతీయైక్యమును కోరుతున్న మనం నిత్యజీవితపోరాటాలతో క్రుంగిపోతున్న ప్రజాసామాన్యంలో మానసికవికాసం కలిగించి అభివృద్ధిపరచుటకు బాధ్యత వహించాలి" అనే లక్ష్యం ఉన్న చదలవాడ పిచ్చయ్యగారిరచన ఇది.

ఈ రచయిత "నిస్పృహను నిరుత్సాహాన్ని, జాతిమత వైరుధ్యాల్ని పురికొల్పే సారస్వతం అభివృద్ధి నిరోధకమని నిర్దాక్షిణ్యయుతంగా విమర్శించే" ఆంధ్రాభ్యుదయ రచయితలసంఘానికి చెందినవాడు.

ఈ గ్రంథంలో రకరకాలయిన పాటలు ఉన్నవి. అవి అన్నీ ప్రచారమాత్రంకోసం పుట్టినవి. ప్రయాగ కోదండరామశాస్త్రిగారు వ్రాసిన పరామర్శ అంతా చిలకపలుకులప్రాయము. గ్రంథంలో గ్రంథకర్తలక్ష్యము ఏమాత్రమున్నూ సాధింపబడలేదు గ్రంథకర్త తన ఆశయాలను కవితగా, గీతాలుగా నిర్మించుకోతగ్గట్టు రచనావిధానంలో చెయ్యి తిరిగినవాడు కాడు. ఈ గ్రంథం తన లక్ష్యాన్ని సాధించుకోలేనిది. ముందసలు గీతాలయి, కవిత అయినప్పుడుగదా, లక్ష్యం ఎంత సాధించిందీ తేల్చుకోవటకు; అట్టిది యీ గ్రంథంలో ఏమిన్నీ కన్పడదు.

'చతుర్వేదుల దక్షిణామూర్తి.'

దగ్గు, పడిసెము,
గొంతునొప్పి మున్నగు
బాధలను నిర్మూలించి
రొమ్మును, ఊపిరితిత్తులను
కాపాడుటకు
జావా ఆయిల్ దివ్యౌషధము
లక్ష్మీ బ్రాండు
(రిజిష్టర్డు)
జావా ఆయిల్
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును
అమర్ చంద్ శోభాచంద్, P. T. Madras

గర్భనియమక్
(సంతాన నిరోధమునకు)
లేతప్రాయమున సంతానమక్కరలేదని వివాహితులకోర్కెను ఈ మాత్రలు నెరవేర్చును. వీటిని సేవించిన గర్భము రాదు. ఆరోగ్యము చెరుపక సక్రమస్రావము కలిగించును.
30 మాత్రల డబ్బీ రు 3.
ఆతంకనిగ్రహఫార్మసీ, 26 బ్రాడ్వే, మద్రాస్
ఏజంట్లు:- శ్రీనివాస మెడికల్ స్టోర్సు,
బెజవాడ.

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు
మెహతా కంపెనీవారి
సుందరి ఎలిగ్జిర్
SUNDARI ELIXIR
ఋతుదోషములకు దివ్యౌషధము శ్రేష్ఠమైన ఆయుర్వేద, అల్లోపతియోగ దినుసులతో తయారుచేయబడినది. సుప్రసిద్ధ వైద్యులచే వాడబడుచున్నది.
[illegible]
K. S. Mehta & Co, Madras.
హైదరాబాదు ఏజంట్లు:
[illegible] మెడికల్ స్టోర్సు, సికింద్రాబాదు

వెటల్పు స్వీయచరిత్ర

శ్రీ రుక్మిణీ నాథ్

నేను బళ్లోకి చేరాను. బళ్లో చదవడం ఎంతహాయి! మన ఇష్టిమొస్తే వేషాలన్నీ బహిరంగంగా వెయ్యొచ్చు. యింట్లో సరిగ్గా ఏదీ అమరనప్పుడు బళ్లోచదువు మహా వీలు. వారా లిస్తారు. మనం చదువుతున్నదీ లేన్దీ చూడరు. చదువుకుంటున్నానూ అంటూ అడిగితే, పుస్తకాలుగూడా కొనిచ్చే పుణ్యాత్ములుగూడా వుంటారు. అమ్మా నాన్నా యిచ్చేవి పెట్టి మనం వాటికాలకు వెళ్లచ్చు. ఏంచేసినా ఎవరూ ఏమీ అనరు. పైగా మర్యాద. మనఇంట్లోగూడా మనం ఇంగ్లీషు వెలిగిస్తున్నామని మన్ని మామిడిపండ్లల్లే ఘనంగా చూస్తారు. నేనూ బళ్లోకి వెళ్లడం మొదలెట్టాను.

ఆశీర్వాదం, అబుల్, నాయుడూలాగా నేనుకూడా సరాసరి క్రాపింగ్ పెట్టుకున్నాను. వెంకటప్పడులాగా గిరజాలు పెట్టుకోలేదు. ఏవేవి అణిచిపెట్టారో అవి బంతుల్లాగ ఎగిరెగిరిలేస్తై.

మా వెంకటప్పడు గోగుకొమ్మల్లే సర్రున ఎదిగాడు. ఎప్పుడూ పుస్తకాలూ వాడూనూ. బాట్మెంటన్, ఫుట్బాల్ అవీ వాడికి తెలీవు. మన్దీ ఆ రాజ్యం.

నేను ఫుట్బాల్ టీంలో చేరాను. నేను ఫార్వర్డ్, సెంటర్, బాకు ఆడలేకపోయాను. గోలుదగ్గిర దర్జాగా నుంచునేవాణ్ణి. వాళ్లు కాళ్లు విరుచుకుని బంతి తన్నుతూ వుండేవాళ్లు.

మొటిమలు లేచినై. మొహం వికారంగా తయారు అయింది. చిదుపుకుంటూ వుండేవాణ్ణి. ఇక్కడో చిన్నతమాషా. మొటిమలు లేచేరోజుల్లో అవి చిదుపుదామనీ, గిల్లుదామనీనూ, మొటిమలు లేవడం అయిపోయాక, అయ్యో ఇహ లేవవే అని ఏడుపు. మీసాలు రానిరోజుల్లో ఎప్పుడొస్తై ఎప్పుడొస్తై అని యావ. మీసాలు వొచ్చాక—కత్తిరించాలనీ, గొరిగించాలనీ యావ. ఇంతే మానవజీవితం.

అబుల్, నాయుడు, శామగిరిరావు వీళ్లతో కలిసి నానా అల్లరిచేస్తూఉండేవాణ్ణి. తెలుగుక్లాసులో మనం చక్రవర్తులం. లెక్కల క్లాసులో కుక్కిన పేనులం. డ్రిల్లు క్లాసులో జంతువులం.

ఆశీర్వాదంగాడితో కలిసి బుర్రాం చెరువుకాడ సాయంత్రం కబుర్లు చెప్పుకోడం, బీడీలుతాగడం, ఆదివారాలప్పుడు ఫాదరు గుడికిపోయి ప్రజంట్లు వేయించుకోడం, మిగతాప్పుడు వాడిచెల్లెలు మేరీతో గిల్లికజ్జాలు ఆట్టం ఇవన్నీ నాకు ఇప్పటికీ గుర్తే.

నక్కలతోటదగ్గిర నిర్భయంగా నడవడం. కందకం దాకా షికార్లు కొడుతూం దామనుకోడం, బందరుకోట, చిలకలపూడీ, శివంగా, మాచారం, పుట్టలమ్మ చెరువూ యివన్నీ చూచి రావడం, మనకు ఆదర్శాలు. ఫుట్బాల్లో గొప్పవాణ్ణి కావాలనీ మీసాలుమెలేసి, సర్కస్లో చేరాలనీ, సివంగినీ సింహాన్నీ శరణాకోలుతో దంచాలనీ ఆరోజుల్లో నేను ఎప్పుడూ అనుకుంటూవుండేవాణ్ణి. సర్కస్ చూచాక, తీగమీద సైకిల్ తొక్కా లనిపించింది. అందుకోసం సైకిల్ ఎక్కడం నేర్చుకున్నాను. మహాప్రభో! శ్రీరామచంద్ర, కాళ్లు పెచ్చూడిపోయినై. వేళ్లు విరిగినై. మోకాటిచిప్పలు ఎగిరినై. మోచేతిదెబ్బలు తగిలినై. లాగులు చిరిగినై. ఐడోఫారం మనకెంత కర్చయ్యిందో! నా చదువు సంటపూలు పూసిందని వేరే చెప్పనక్కరలేదు. గడియారాలు బాగుచేసే సాయబ్బుతో స్నేహం.

పంపరపనసకాయలు వొచ్చినై. కండెలూ వొచ్చినై. వానలు కురుస్తానే ఉన్నై. శలవలిచ్చారు. మహర్నవమి పండగ చేశాం. శక్తి వేషాలూ అవీ వూరంతా తిరిగినై. ఇవి పెద్దపులివేషాలల్లే అల్లర్లు చెయ్యవు. దీపావళికి లడాయి జరిగింది. తోటాలు నేనూ కాల్చాను. ఓతోటా నా చేతిలో పేల్చింది. చెయ్యి మండింది. తెల్లారాక బజారు బజారంతా కాల్చేసిన తోటాలే. నా వొడుగు చేశారు. వెంకటప్పడివొడుగూ చేశారు. వొడుగురోజున దొంగజంజెం వేశాక, మంగలాడిముందర కూర్చోబెట్టారు. మా నాన్న పంచశిఖలూ వుండాలని పట్టుపట్టాడు.

పంచా లేదు శిఖలూ లేదు అని ఎదురుతిరిగాను. అదిగాదురా నాయినా అంటూ ప్రేమగా పలకరించాడు. ఎదురు తిరిగితేనేగాని మనవాళ్లకు ప్రేమ రాదు. నేను ససేమిరా అన్నాను. మన మతం మన దేముడూ అంటూ మా నాన్న బోధ ప్రారంభించాడు. బోగంమేళాం లేకపోతే దేవుణ్ణి మొహంచూస్తానికి ఎవరారుగదా. దేవుడూ గీవుడూజాంతేనై అని నేనూ ఎదురన్నాను. మంగలాణ్ణి 'నీకెందుకు క్రాపీరా' అన్నాడు మా నాన్న.

మంగలాడు క్రాపింగు వొడిసి పట్టుకున్నాడు. మంగలాడి చెంపా ఫెళ్ మంది. అంతా కుక్కిన పేనులాగా ఊరుకున్నారు. పంచశిఖలూ లేవు, గించశిఖలూ లేవు. చోద్యం చూడవచ్చిన వెధవముండలు నన్ను కోప్పడ్డారు.

మా వెంకటప్పడు బుద్ధిమంతుడల్లే చెప్పినట్టు విన్నాడు. మా నాన్న ఆ దెబ్బతో నాతో ప్రేమేయం తెంచేసుకున్నాడు. నన్నూ, మా అమ్మనూ చావగొట్టిన పాపం అంతా కట్టికుడిపానని సంతోషించాను. మా కుటుంబై మామయ్య నన్ను ఈ పని చేసినందుకు మెచ్చుకున్నాడు. కుటుంబైమామయ్య మెచ్చుకోడంతీరు చూస్తే అది ఎక్కిరించినట్లు కనబడ్డది.

నాకు వొడుగులో భిక్ష ఎనిమిది రూపాయలు వొచ్చింది. ఆభిక్ష, భటుకూ అవనీ మా నాన్నే తీసుకున్నాడు. జేబుగడియారం కొనిపెట్టుకుని నేను మా నాన్ననైతే అడిగానుగానీ, ఆయన నామాట వింటాడూ? ఎక్కడన్నా చేసుకున్న పెళ్లాం మాటా, కన్నబిడ్డమాటా వింటే ఇంకానేం? వెనకచెల్లెలుమాటవింటాడాయన. అంచేతే పంచశిఖలప్పుడు అల్లా అయ్యన్ను చిన్నబుచ్చాను. తూరుపుగా తిరిగి దణ్ణం పెట్టి మా నాన్న వెళిపోయాడు. పదహారోజులు పండగలయ్యాక మళ్లీ పేట చేరాం.

ఆశీర్వాదం నా స్నేహితుడని చెప్పాను. వడకజంజెం. పెళ్లిజంజెం తేడాలు వాడికి విడమర్చి చెప్పలేకపోయాను. మేరీ చేతి మంచినీళ్లు తాగాలో, అక్కర్లేదో! నేనా బ్రాహ్మణ్ణయితిని. యిదా మరి మేరీ. చాలాసేపు అవమానంచేసింది. సంఘ ఎలాగూ వారిపడం లేదుగదా అని మేరీ తెచ్చిన మంచినీళ్లు తాగాను. నాకు చీట్లపేక నేర్పింది ఈ మేరీమహాతల్లేను. తురుపుమోలాకు పద్దాలుగు ఓకులు. మూడురంగు ముశోలాకు వొక్కటే వుండకు.

క్రైస్తవవాళ్లు ఎలా ఉన్నా వాళ్లకొంపలు చూడముచ్చటగా వుంటవి. అరుపసందు చెట్లమంచలు. గాబుల్లో పసిపిల్లల్లాంటి చిన్నచిన్న మొక్కలు. యింటోపశాల్కుకిటికిలకు తెరలు. సాధిల్లో కుర్చీలూ అవీనూ. మనయిళ్లో, చెప్పకుంటే సిగ్గుచేటు. పడగ్గదులుగూడా సత్రంలో సావిడిలాగ అష్టదిష్టంగా అసుద్ధంగా వుంటవి. పిల్లలు ఏంచేసినా ఈ పెద్దవాళ్లు పట్టించుకోరు. హాయిగా వుంటుంది యిక్కడ. ఆశీర్వాదంగాడు మెళ్లో పలుపు ఎందుకురా అని ఎక్కిరిస్తే, నేను ఆత్తే ఆలోచించి, నిజమే పలుపు ఎందుకు అని తీసేశాను. తరువాత్తరువాత మళ్లీ ఆలోచించి, జంజెం పుస్తకాలపెట్టిలోకి మార్చాను. మనవాళ్లు చూశేప్పుడు వేసుకోడం. మన ఇష్టం వచ్చినచోట్ల తీసెయ్యడం.

తెలుగుబళ్లల్లో అల్లర్లు యింగిలీషుబళ్లో అల్లర్లూ వేరే వేరే. అక్కడ పంతులుపాడుంకాయ పగలగొట్టడమే గొప్ప. యిక్కడ మాస్టరుని రకరకాల యేడిపించవచ్చు. చెప్పేది వినకండా ప్రశ్నలు అడగచ్చు. వొదాంట్లోంచి యింకోదాంట్లోకిలాగామో, పంతులుకూ మనలాగానే అది రాదు. కుర్చీలో గుండుసూదులు గుచ్చచ్చు. తాకి ఈకకత్తిరించి మేష్టరుకు పోస్టులో పంపచ్చు. పట్టుపడకుండా మేష్టరు చొక్కామీద సిరాకొట్టచ్చు. ఆయన యెదటనే ఆయన్ని కాకిమీదా పిల్లిమీదా పెట్టి తిట్టిపోయచ్చు. ఎన్నైనా చెయ్యవచ్చు. అంతగా అయితే సాయంత్రంచాటుగా కంకర్రాయి ఆయన మీద విసరివెయ్యచ్చు.

కిళ్లీలకొట్టునాయుడితో నాకు స్నేహం కలిసింది. నాయుడుగూడా తోటాలుకాలుస్తాడు. మీసాలు మెలేస్తాడు. కబుర్లు చెప్తాడు. లడత్ ఇవ్వడం, పంజా పట్టడం, ఛడీ, బస్కీ, దండాలు, పిస్తాపప్పు, బాదంపప్పు, అక్రోట్లు తినడం, పాలు తాగడం, కష్టంచేసేప్పుడు అబీరు రాచుకోడం ఇవన్నీ చెప్పేవాడు. నాకు విన్నకొద్దీ వినబుద్ధిపుట్టేది. నాయుణ్ణి మేష్టారుగా వేసి చావరు. మన మాస్టర్లు కూడా యిలా పాఠాలు చెప్పగూడదూ. నాయుడు నాకు సోడాలు కిళ్లీలు, సిగిరెట్లు అప్పు పెట్టేవాడు. బళ్లోకి పోతున్నానని బయలుదేరి పుస్తకాలు నాయుడుకొట్లో దాచి, స్నేహితులతో తిరిగేవాణ్ణి. చెంపాయ్ చెరువు, పుట్టలమ్మ చెరువు, కందకం, నక్కలతోట, అవన్నీ తిరిగేవాళ్లం. నాయుడు లేనప్పుడు కొట్లోకూచ్చుని ఏలక్కాయలు తింటూ చుట్టలూ, పొడుం అమ్మేవాణ్ణి గూడాను. నాయుడికి నేనంటే శానానమ్మకం. ఎన్నిచేస్తేనేం, అసలు ఈఊరు ఎందుకు వచ్చానో, అదచదువుమాత్రం మరిచేపోయాను. నన్ను చిన్నప్పటినుంచీ సరిగ్గా చదివించలేదు మా నాన్న అని నేను ఆయన మీద చాలాకాలం కారాలూ మిరియాలూ నూరాను. దుమ్మెత్తిపోశాను. చాటులతో చెరిగాను. గానీ, యివాళ చూస్తే ఆతప్పు అంతా నాదేననిపిస్తుంది. మనకు చాతకాని వాటికన్నింటికీ ఎవరో కారకులు అంటూ కల్పించి తృప్తిపడతాము. ఇది అసమర్థుల ప్రత్యేకతత్వం! మనం చెట్టం బాగుపట్టం మన మీదుంది గాని, ఎవరిమీదాలేదు. కొడుకును కంటాను అత్తాఅంటే, వద్దుకోడలా అనే అత్తవుండదు. మన్ని రెక్కపుచ్చుకుని చదువుకోవద్దు అని ఎవరూ వెనక్కిలాగరు. మనం రకరకాల పిచ్చిచాష్టలు చేసి, చదువుసంధిలు లేక నోటమట్టికొట్టుకుని, ఎవరిమీదనోపడి అఘోరిస్తే ఏంలాభం? ఈతప్పు నాకు తెలిసేప్పటికి నా జీవితంలో సగం దాటిపోయింది. ఏంలాభం? కుక్కవంటిబుద్ధి కూర్చోనీకుండా భౌమికలు కోరికించింది. మా నాన్నను నేను ఆడిపోసుకోటం కన్న అన్యాయం ఏమీ లేదు. వెంకటప్పడు మామయ్య చదువుకోలేదూ? ఎక్కాలు కన్లించలేదూ, పుస్తకాలకు అట్టలు వేసుకోలేదూ, బట్టలుమాసిపోతే విడిచేసి, ఉతికినవి కట్టుకోలేదూ. నేను మాసింది అవతల పారేసి, వెనక యిలాగా పారేసిందే తీసిమళ్లీకట్టుకునేవాణ్ణి. అన్నింటాలా నేనే చెడి, ఎవర్నో అనడం దేనికి? కష్టపడి చదివిన వెంకటప్పడు బి.ఏ. ప్యాసుకాలేదా? ప్రయోజకుడుకాలేదా? వంట లేనమ్మకు వగపులు బహుమెండు అని ఊరికే అన్నారా?

సముద్రస్నానాలు వచ్చినై. మా ఊరునించి మా సూరమ్మత్తా యింకా ఎవరెవరోకూడా వచ్చారు. రాత్రి భోజనాలయినాక యింట్లో వుండకండా వొచ్చేశాను ఆశీర్వాదం ఇంటికి. యింట్లోవుంటే అల్లరికి వీలులేదని. తెల్లారిగట్ల పనసతొనలాంటి చందమామ అరుగులమీద వెలుగుతూంటే బళ్లు కట్టుకుని యింటిల్లిపాదీ కదిలి వెళ్లడంలో ఏంమజా. ఏంహాయి. మేం రాత్రి బయలుదేరి సుళ్లదగ్గిరికి చేరాం. సముద్రానికి పోయేదారిలో రెండుగుళ్లు వున్నవి. తెల్లారితే స్నానాలనగా ఆరాత్రి అక్కడ తిరునాళ్ల. చెక్కభజనలూ, నాటకం అవీనూ, జూదం, రంగులరాటం అవీనూ. మేం తెల్లార్లూ నాటకందగ్గిరా, జూదందగ్గిరా బోడెమ్మర్లనీ, పల్లెటూరి జైతుల్నీ నానా అల్లరిచేశాం. బోడిఅమ్మవార్లు తిడుతూంటే మాకు కోపం వచ్చేది కాదు. నవ్వు వొచ్చేది. మనం కావాలని అల్లరిచేసినప్పుడు అవతలివాళ్లు కోప్పడకపోతే మనకు చిత్రంగా వుంటుందిగానీ, కోప్పడితే వుండదు. వుడికిలించేప్పుడు అవతలవాడు తిట్టినకొద్దీ మనకు అల్లరిచేసే శక్తి పెరుగుతుంది. తిట్టక్కూ, మన ఆటకట్టిందే చాలామంది తెలిసికూడా అగలేక తిట్టారు! తీరానికి వచ్చిన జనాన్ని అడించడమంత తేలిక మరోటి లేదు! తెల్లారిగట్ట టింగ్, టింగ్ మంటూ ఎడ్లమెళ్లో గంటలు గమ్మత్తుగా చప్పుడు చేస్తూంటే వరుసగాపోయే బళ్లవెంబడిబడి మనమే మగాళ్లం అన్నట్లు వెకిలిగాఅరుస్తూ సముద్రానికి చేరుకున్నాము. చిత్రం. సముద్రందగ్గిర కొబ్బరితోట. సముద్రానికి దగ్గిరిగా నుయ్యి తీస్తే మంచినీళ్లుగూడా పడతైట. ప్రేమగాచూచే అమ్మకొడుతుంది. దెబ్బఎక్కడ తగిలిపోతుందో అని కొడుతూనే అమ్మ, ఏడ్చాక దగ్గిరికి తీసుకుని లాలించి తాయిలం పెడుతుంది. సముద్రం కపాయాల పక్కనే మంచినీళ్లు. కొండల్లో నేచక్కని చెట్లు. ఎంతచిత్రం భగవంతుడు. చల్లనిగాలి. తెల్లని ఆకాశం, ఎర్రనిసూర్యుడు.

సముద్రానికి ఇవతల వోపాయ. అది దాటడానికి నేరేడింగీలు. ఎకాఎం. వెర్లాం. సముద్రంలో మేం చూపించిన స్వేచ్ఛ ఏఎమ్మెన్ గూడా చూపించి ఉండడు.

మా వాళ్లూ కనబడ్డారు. పసుపుకుంకుమా సముద్రంమీద చల్లారు. స్నానాలు చేశారు. ముష్టివాళ్లకు బియ్యం, కాసులుయిచ్చారు. ముష్టివాళ్లకు వెయ్యవయ్యా అని మా సూరమ్మత్త నాకో వేడ యిచ్చింది నవ్వుతూ. 'మనమే ముష్టాళ్లం' అనే ఊహతో నేను ముష్టివాళ్లకు వెయ్యనేలేదు. డింగీలు దాటేప్పుడు ఓ ఆఘాయిత్యం జరిగింది. నీళ్లలోతా ఏమున్నా నా, యీ డింగీలు అన్నీ తీర్థానికివచ్చిన వాళ్లదగ్గిరనుంచి డబ్బు వొడుక్కోడానికి ఎత్తు అని నే ననుకున్నాను. పైగా ఎవరో పల్లెకారీ దాంట్లో నడుస్తున్నట్లు నాకు కనిపించింది. దారిమధ్యన అధాత్తుగా ఉరికాను. మునగానాం తేలానాం. ఉక్కిరిబిక్కిరై ఉద్ధుకుడుచుకున్నాను. సరంగు ఇంతలో ఉరికి నన్ను మళ్లీ తడిసిన పుస్తకంలాగా డింగీలోకి చేర్చాడు. శామగిరిరావు, ఆశీర్వాదంగాడూ తిట్టారు. నేను ఏదిచేసినా యిల్లాగే అవుతుంది. చిన్నప్పటినుంచీ క్రమంగా స్వేచ్ఛ ఎరగనివాళ్ళకు హఠాత్తుగా స్వేచ్ఛనిస్తే ఇంతకంటె మరేం అవుతుంది! పగంటలకు ఇళ్లకు చేరాం. తిరిగి యిళ్లకు చేరి అంతా నూతిదగ్గిర స్నానాలు చేస్తే - మేం బొంబాయికాలవలో చేశాం.

యింటికి వొచ్చేప్పుడు శామగిరిరావు పిలిచాడు.

"యిదుగో నీవాటా?"

"అంటే?"

"లాబంరా, నీ వాటా మూడు"

"అంటే—"

చెంపా ఫెళ్ మంది. నాకళ్లంబడి నీళ్లు తిరిగినై. అమ్మా నాన్నా అయితే ఎదురుతిరగడానికి వీలు. స్నేహితులు కొడితే, ఎదిరించడానికి యీల్లు వప్పుకోవు.

"తెలికోట్టు చెప్పు" అన్నాను.

"రాత్రి దొబ్బాంరా ఫదీ, నీ వంతు మూడు" అని యిచ్చాడు.

ఏడుస్తూ నవ్వుతూనే అది తీసుకున్నాను. యింటికి వచ్చాను. అనిక్క నిద్రపోయి నాయుడి అప్పుతీర్చుదాం అని అనుకున్నాను. సూరమ్మత్త పక్కలేదు. అంతా నిద్రపోతున్నాము. సూరమ్మత్త నన్ను లేపింది! సౌజ్ఞగా నన్ను దొడ్లోకి రమ్మని పిలిచింది. వెళ్ళాను.

"దేవుడూ, బజారెళ్లి వొస్తా?" అంది.

"ఊహూ"

"అబ్బ, వెళ్లిరావుటయ్యా?"

"ఎందుకేంటి?"

చెవుల్లో రహస్యంగా, రెవికలకుడ్డ తెచ్చిపెట్టమూ అంది. నా వొళ్లు ఝల్లుమంది చిత్రంగా నూపు వచ్చింది.

"వెడతాలే"

ముద్దెట్టుకుంది. నేనేం మారు పలక్కపోయినా నన్ను కావలించుకుంది. నే నా సమయంలో కీలుబొమ్మనయ్యాను. నందనవనమూనరకజ్వాలలూ రుచిచూచాను. శివ శివా! భగవంతుడు నన్నెందుకు పుట్టించాడోగానీ,పొద్దున ఆపాయలలో నీటిగండం అప్పుడే చచ్చిపోతే బాగుండేది!

సంతానము తప్పక కలుగును

మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరుసగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతానవిత్తు పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో యేడుమోతాదు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుడు:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

"లేదత్తా! ఒక్కడాన్నేగా? నాకేమంత పనుందీ?"అని బదులడిగింది గోవిందమ్మ.

ఆబాహుబంధంలో వుండే యిద్దరూ కవాచీబల్లదగ్గరికి వెళ్లారు.

అలా వుండే కూచుని, తరవాత విడిపోయారు.

మళ్లీ అంతలో "చాలా దినాలికి వచ్చావత్తా! ఎందుకో చెప్పవమ్మా" అంటూ నారమ్మ రెండుచేతులూ పట్టుకుంది గోవిందమ్మ.

"అబ్బే, యేం వుందీ?" అంటూ మొదట అలాగా యిలాగా చూసి, తరవాత "మా చెల్లెలి కొడుకు వచ్చాడు కామూ నిన్నా? ఇప్పుడే సాగనంపి వస్తూ, యిక్కడికి వచ్చాటప్పటికి నువ్వు జ్ఞాపకంవచ్చావు. మాసి పోదామని పిలిచా, 'నేమీ పని లేదమ్మా" అంటూ వొకమాటు వీధికేసి మాసి,తనచేతులు విడిపించుకుని కుడిచెయ్యి ఆమె బుజంమీద వేసింది నారమ్మ.

గోవిందమ్మకి తృప్తి కాలేదు; కాని "దయవుంది కనక" అని మాత్రం పలికి కళ్లల్లోకి చూసింది.

"కొడుకు కేమయినా పంపుకున్నాడా?"

"మొన్ననే వచ్చిందత్తా మనియార్డరు"

"ఉత్తరాలు వస్తున్నాయా?"

"ఆ"

"కులాసాగా వున్నాడుకదా?"

"నిక్షేపంలా వున్నాడంట. ఇప్పటిదాకా జీర్రున చీదలేదంట."

"బాగుందమ్మా బాగుంది"

ఇలా అని, వొకమాటు మళ్లీ వీధికేసి మాసి "యేమయితేం? ముత్తానికి నీకొడుకు తొందరపడ్డాడు నువ్వూ పరకాయించలేకపోయావు. ఇద్దరికీ చిన్నతనమే అయిపోయింది. చెప్పవద్దూ? నాకిష్టం లేదుసుమా భూమయ్య యుద్ధంలోకి వెళ్లడం" అంది నారమ్మ.

"చిన్నప్పణ్ణుంచీ సావాసం కనక గణపతిరాయడు బాబుగారి కొండల్రావుని మాసి "నేనూ వెడతా నమ్మా" అని పాడులాడాడు నాకొడుకు. ఆవుబలాటం చూసి "వెళ్లు నాయనా" అని వచ్చేసింది నానోట మాట. పొంగిపోయి పెళ్లికి వెడుతున్నట్టురికాడు నాయన"

ఇలా అన్నప్పుడు గోవిందమ్మ స్వరంలో శౌర్యరేఖలు స్ఫురించాయి.

"అబ్బరమా? పౌరుషం గల కులం కామూ మనదీ? కాని, చిన్నతనం. పైగా సప్తసముద్రాలూ దాటి దేశం, కాని దేశం వెళ్లడం. భయం లేకుండా—"

మాట నాన్చేసింది నారమ్మ.

ఇది విని "భయమా?"అని రెగిసిపడింది గోవిందమ్మ.

"హూ"మ్మంటూ తొడకొట్టి పరవళ్లు తొక్కుకుంటూ ప్రతివీరుడు యెదటికి వస్తే, జబ్బచరిచి యెదురుకుంటూ ఇవతలివీరుడు రంకెవేసిన ట్టుందా మాట.

"ఒంటిచేత్తో నలుగురు దొంగల్ని కూలగొట్టి, అయిదోవాడి దొంగపోటుకి నేలకొరిగిన పోలీసు హెడ్డు బిడ్డ, యుద్ధం, అంటే భయపడతాడా అత్తా నాకొడుకూ?"

నిలవతీసి అడుగుతున్నట్లు కళ్లు విప్పుకుంటూ, తాచుపాము పడగలాగ తల తాటించుకుంటూ, మెరుపుకొట్టినట్టు వూగిసలాడుతూ యిలా అడుగుతూ సాగతీసుకుంది గోవిందమ్మ.

"అవునమ్మ అవు"నంది నారమ్మ.

అని గోవిందమ్మకేసి చూస్తూనే, యేదో జ్ఞాపకం చేసుకుంటున్నట్టూ, యేదో వెతుక్కుంటున్నట్టూ మధ్యమధ్య అలాగా ఇలాగా చూసిందామె.

నారమ్మ చెప్పే దంతా మాటవరసకయి వున్నట్టూ, ఆమె మనసులో మరేదో మసులుతున్నట్టూ అనుమానించి "అదేమిటా?" అని ఆలోచన ప్రారంభించింది గోవిందమ్మ.

నారమ్మ అది గ్రహించింది.

గ్రహించి, ఆమె "అవునమ్మా అవును. నాతమ్ముడి కొడుక్కూడా భూమయ్యలాగ మహావుబలాటపడ్డాడంట; కాని "నీశరీరంలో కండలేదు, పనికిరావు పో" మన్నారంట అధికార్లు. దిగాలుపడిపోయి వెలదినాలు సరిగా అన్నం ముట్టలేదంట వాడు. యుద్ధంలోకి వెళ్లడం మాత్రం అందరికీ దొరుకుతుందా? అదృష్టం వుండొద్దూ?" అనడిగింది గోవిందమ్మకేసే చూస్తూ.

"అవునుగదా? అంతశౌర్యం కలవాళ్లని ఆపడం మంచిదా? కండవుంటే మాత్రం పిరికికండ అయితే?"

"నిజమే కాని—"

"చేబాడిత పుచ్చుకుని నలుగురు దొంగల మీద పడ్డాడు శంభులింగం, వూత్తే యెగిరిపోతాడు మళ్లీ, పురాణంలో కూచుంటే చారలపర్వతంలా కనపడతా రయ్యవార్లంగారు, పాలికాపు తిరగబడితే పనిమనిషి అడ్డుకోవలిసివచ్చింది"

"నిజమే కాని—"

"మనిషయి పుట్టాక పోరుండిపోవాలి; గాని చావుకిన్ని చావు లున్నాయా అత్తా?"

"నిజమే కాని—"

"కానయితే, నన్నూ కొడుకునీ కూడా "తొందరపడకం" డని నాలుగుమాట్లు మందలించాడు చెంచయ్యన్నయ్య. కాళ్లావేళ్లాపడి నాచిట్టితండ్రి "వెళ్లిపోతానమ్మా, దీవించి పంపవమ్మా" అన్నమాటే కాని, అన్నయ్యమాట వినపడలేదు నాకు"

"నిజమే కాని—"

"పోలీసువేషం వేసుకుని నా పెనిమిటి వెడుతూ వుంటే కనపడ్డంతసేపూ బొమ్మనయి చూసేదాన్ని నేను. మళ్లీ యిన్నాళ్లకి, అంతకంటే పెద్దపనికోసం, నాకొడుకు మిలిటరీవేషం వేసుకుంటే—"

"పొంగిపోయావు నువ్వు"

"నాకేం పొంగిపోకా? నాకండలో కండేగా నాకొడుకూ? శరీరంలో వొకచోటి కండకి గుణమూ, మరోచోటి కండకి మరోగుణమూ వుంటుందా? నా కొడుకు కరికాడు, నే నురికించాను. తెలగాకులంలో పుట్టి—"

"కాకేం?" అంది నారమ్మ, కులంమాట చెవినిబడేటప్పటి కుద్రిక్తురాలై; కాని వెంబనే మళ్లీ ఆలోచనలో పడింది.

"అన్నావుగదా?"అంటూ అంతకి ముందే అందుకుంది గోవిందమ్మ.

"ప్రయాణం అయినప్పుడు వీపు తట్టి శౌర్యం రెచ్చగొడుతూ నా పెనిమిటీ, శిరసు ముద్దాడి ధైర్యం కాబుకూ మాబాబూ నా కొడుకుని దీవించినట్టు తోచింది నాకు. ఆపళంగా—నువ్వేమన్నా సరే—పూరిబయటిదాకామాత్రమే సాగనంపి వచ్చేద్దామనుకున్నదాన్ని, కూడా రాజమహేంద్రం వెళ్లి రెయిలెక్కించేశా నత్తా"

నారమ్మ జబ్బలు పట్టుకుని వూపుతూ, మంచిపని చేసినప్పుడు కలిగే ఆత్మతృప్తి కళ్లల్లో కనబరుస్తూ, పుత్రోత్సాహోల్బణంతో అంతకంతకు స్వరం హెచ్చించుకుంటూ యిలా అంది గోవిందమ్మ.

"మంచిపనే చేశా"వంది నారమ్మ.

అంటూనే మళ్లీ, అలాగా యిలాగా మాసింది.

ఆ మాపులు వీధిలోకూడా పడ్డాయి.

బిందె బుజాన వేలాడవేసుకుని, వయ్యారంగా చెరువుకి వెడుతోం దొక యువతి.

వెంటనే "దారి దొరికిం" దన్నట్టు సోత్సాహ అయి, గోవిందమ్మ కేసి చూస్తూ వొక్కమాటు వీధికేసి కన్నుగీటి "విన్నావా?" అని సైగింది నారమ్మ మెల్లిగా.

చకిత అయి "యేమిటత్తా?" అనడుగుతూ అలా చూసింది గోవిందమ్మ; కాని అప్పటి కప్పుడే ఆ యువతి దృష్టిపథం దాటిపోగా, రేచుబెళ్లి, ద్వారబంధం కమ్ములు పట్టుకుని ముందుకి వంగి చూసి "తిరపతమ్మ కామూ?" అనడుగుతూ మళ్లీ వచ్చి కూచుందామె.

"అవు" నంది నారమ్మ.

"అయితే, యేమిటత్తా?" అని ప్రశ్నించింది గోవిందమ్మ, ఆత్రంగా.

చిరునవ్వు నవ్వి, తల పంకించి, గంభీరంగా చూస్తూ వూరుకుంది నారమ్మ.

అది వుద్వేగం కలిగించగా, మొగంమీద మొగంపెట్టి "చెప్పవూ?" అని మెల్లిగానే అనుకుంటూ, మరింత దగ్గరగా జరిగింది గోవిందమ్మ.

మళ్లీనొకమాటు వీధికేసి మాసి ఆ వుద్వేగం మరింత రెచ్చగొట్టింది నారమ్మ.

అది మాసి, నారమ్మ చెప్పకుండా రెమ్మగెయ్యాలి అని చూస్తోం దని అనుమానపడి "అంతా చెప్పాలి. లేకితే గాని వొప్పుకోను. చెప్పకపోతే నన్ను చంపుకతిన్నట్టే" అంటూ బుజాలు, పట్టుకొని ఆమెని గుంజేసింది గోవిందమ్మ.

దానిమీద తప్పనిసరి అయినట్టు "ఒకమ్మగొడవలు మన కెందుగ్గానీ—అయినా! నీకు మాత్రం చెప్పేస్తాను గానీ—బాబోయ్ ఇక్కడే?" అంటూ భయం నటించింది నారమ్మ.

దేవత ప్రత్యక్షమయి "వరం కోరుకో" మన్నట్టుయింది గోవిందమ్మకి.

వెంటనే లేచి వీధి తలుపు వేసేసి "పెరట్లోకి పోదాం రా" అంటూ రెక్క పట్టుకుని నారమ్మని లేవదీసిం దామె.

అంటారిస్

(3వ పేజీ తరువాయి)



చిత్రం: ౪

M. జాతి తారలు సాపేక్షంగా స్వల్పతాపక్రమం గలవి. కాబట్టి వాటి జ్యోజ్వల్యం స్వల్పమే. అట్టి సందర్భంలో ఒక M జాతితార మహోజ్జ్వలంగా నుంటే, దాని జ్యోజ్వల్యాన్ని ఘనపరిమాణంచేత సంపాదించిన దనుకొని దాని నొక బృహత్తారగా పరిగణించాలి.

మహోజ్జ్వలతారల వ్యాసము(diameter)లు అనేక విధాలుగా కనుగొన్నారు. నక్షత్ర వ్యాసాలకు అనుపాతంలో నున్న పొడవులను వ్యాసంగా తీసికొని నక్షత్రాలను ౩, ౪ చిత్రాలలో నిరూపించడమయింది. తారాలోకంలో బృహత్తమతార అంటారిస్. దాని వ్యాసం సుమారు 40 కోట్ల మైళ్లు; సూర్యగోళవ్యాసాని 400 రెట్లు. అంటారిస్ యొక్క వ్యాసము కుజుని కక్ష్యయొక్క వ్యాసంకన్న అధికమే! ఆర్ద్రి యొక్క వ్యాసం భూకక్ష్యయొక్క వ్యాసంకన్న ఎక్కువ. అనగా, మన సౌరమండలములో సూర్యునిస్థానే అంటారిస్ని ఉంచినట్లైతే బుధశుక్రభూమి కుజ గ్రహాలు నాలుగున్నూ అంటారిస్ గర్భంలో చేరవలసిందే. సూర్యునికి బదులుగా ఆర్ద్రి (Batelguese) ని తెచ్చి పెట్టినపక్షమందు బుధ శుక్రగోళాలు మూడింటిని ఆర్ద్రి కబళిస్తుంది.

ఈవ్యాసాల కాధారమైన గ్రంథాలు: 1. The stors in their cou rses.— Sir James Jeans. 2. Astronomy— W. M. Smorts. 3. Astronomy— Harold Jacoby. 3, ౪ చిత్రాలు రెండవ గ్రంథంలోనివి.

Allenburys

అలెన్బరీస్‌వారి పేరొందిన సరకులు దొరకటం చాలా కష్టం. కొన్ని యుద్ధకాలాలలో అసలు దొరకవు. ఇంతకాలం నమ్మకంగా పనిచేసిన, యీ సరకులు, సదుపాయం యేర్పడిన వెంటనే యథాప్రకారం బాగా సరఫరా యగునని భారతీయులు పూర్తిగా నమ్మవచ్చును.

Allenburys

FOODS · FEEDERS
RUSKS
HALIBORANGE
CASTOR OIL
BYNIN AMARA

Allen & Hanburys Ltd.
(Incorporated in England)
Clive Buildings,
CALCUTTA

సంతాన నిరోధం 'దంపతి-సఖ' శాశ్వతనిరోధానికి రు 4/4. తాత్కాలికం రు 1/8.

ఋతు స్రావం, సుఖప్రసవం—'చుంబకి-రేచని' యెంతకాలం నుంచైనా, ఏ కారణంవల్లనైనా నిలిచిపోయిన ఋతుస్రావాన్ని 24గంటలలో చేకూరుస్తుంది. రు.2/12, చికిత్సకూడా చేయబడును. వి. పి. అ. 12 అధికం.

సత్తువ 'మదన విలాస రస్యన్' కోల్పోయిన బలము, జ్ఞాపకశక్తిని, తిరిగి చేకూర్చి క్రొత్త రక్తాన్ని పట్టించును. రు. 2/8, వి. పి. అ. 12 అధికం.

Kaviraj. M. KAVYATIRTHA (A.P.) Jalpaiguri,
Branch:—70, Cornwallis St., Calcutta.

జమున
మూలకామలాం

పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జి, కార్బాంక్, దద్దీ, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, రక్తకడ్డలు, యివి అవి అననేల సమస్తచర్మవ్యాధులను పోగొట్టుటయందు దీనికిమించినది వేరొకటియులేదని హిందూదేశమందంతటను ఖ్యాతిగాంచినది. జమున అన్నిచోట్ల దొరకును.

పెద్ద డబ్బి 12 అ|| చిన్న డబ్బి 2½ అ||

పి కె కెమికల్ వర్క్సు, గుంతకల్.

నవల]

[శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

ఆత్మబలి

13

"చిన్నపిల్లల నోట నువ్వుగింజ నానదు. కష్టసుఖాలు మీకేం తెలుసూ? పాలకంటే యెక్కువగా పొంగిపోతూ వుంటుంది మీ రక్తం. ఉబలాటమే కాని నిదానంవుండదు మీకు. ఒక్కొక్కమాట కొంపలు కూలుస్తుంది. ఊరికి వూరంతా చిమ్మపెట్టేసే మాటలు కూడా దాచుకోలేరు నీవయసు పిల్లలు."

ఇలా అంటూ మెల్లిగా అడుగు వేసింది నారమ్మ.

మాట కూడా తాపీగానే ఆడిం దామె.

అయితే, నారమ్మ కళ్లెం బిగించినకొద్దీ గోవిందమ్మ కావేగం యెక్కువయింది.

"నాసంగతి యెరిగివుండీన్నీ అలా అంటావా అత్తా? ఏ రహస్యం అయినా నేను బయట పెట్టనం—"

గోవిందమ్మ మాట పూర్తి కాకుండానే అందుకుని, "యెరగనమ్మా యెరగను. అంచేతనే కామా తిరుపతమ్మ మాట నీదగ్గిర తెచ్చానూ? గంటమ్మ, నాంచారమ్మ, ఆండాళమ్మ, తిరుమలమ్మ, గోపమ్మ, రామసుబ్బమ్మ, చెల్లమ్మ, తాయారమ్మ—ఇలాగ యెంతోమంది నీవయసువాళ్లే నన్నెప్పుడూ కనిపెట్టుకుని వుంటారుగదా, వాళ్లదగ్గిర తెచ్చానూ మరి? వద్దమ్మా వద్దు" అంటూ మూతి బిడాయించుకుంది నారమ్మ.

ఈమాటలో అటూ యిటూ కూడా అర్థం స్ఫురించగా, నడుస్తూ నడుస్తూ వున్న నారమ్మని గభీమని ఆపేసి "నాకు మాత్రం చెప్పాలి. లేకపోతే— ఏమనుకున్నావో మరి?" అంటూ గోవిందమ్మ బుంగమూతి పెట్టుకుంది

నారమ్మ చిరునవ్వు నవ్వుకుంది.

ఇద్దరూ రాచవుసిరి చెట్టుకిందికి చేరుకున్నారు.

నారమ్మ నక్కడ నుంచోబెట్టి, గబగబా వెళ్లి, కవాచీమంచం తెచ్చి వాల్చింది గోవిందమ్మ.

ముందు నారమ్మ కిందగా కూచోగా, ఆమె వొళ్లో కూచున్నంత యిరుగ్గా కూచుని "మరి చెప్పు" అంటూ ఆత్రంగా చూసింది గోవిందమ్మ.

జ్ఞాపకం చేసుకుంటున్నట్టు, ముందు, పక్కకి చూసింది నారమ్మ.

తరవాత తిరపతమ్మ అసాధ్యురా లని స్ఫురించేటట్టు అలాగే చూస్తూ తల పంకించుకుంది.

చివరకి, సాహసించి చెప్పేస్తున్నట్టు చురుగ్గా చూస్తూ చెయ్యి చాపింది.

మాట్లాడకుండా ఆచేతిలో చెయ్యివేసింది గోవిందమ్మ.

'నీకు చెప్పడం అంటే కర్రపెట్టెలో వున్న వస్తువు యినప్పెట్టెలో పెట్టినట్టే, నాకు తెలుసు. అయినా, మనసులోనే—"

అర్ధోక్తిలోనే ముక్కుమీద వేలేసుకుంది గోవిందమ్మ.

"మనలో మనం చెప్పుకోవచ్చు; గాని దాని బతు కెందుకు పాడు చెయ్యాలీ?"

"కాదుటమ్మా?"

"ఒక్కపిల్లని కన్నా చిన్నదే కామా పాపం? రమారమీ ముప్ఫయ్యేళ్లు—"

"అంతే అంతే"

"ఇంతకీ వయస్సు, కయ్యస్సూరుకోనిస్తుందా? అనుభవిస్తూ అనుభవిస్తూ వుండగా బోర్లదోశాడు భగవంతుడు. తట్టుకోలేకపోయింది"

గోవిందమ్మ కాత్రం యెక్కువయింది; కాని మాట తిరగలేదు. చూపులు సుళ్లుతిరిగిపోయాయి.

అది గ్రహించి, నారమ్మ, గోవిందమ్మ మొగంమీద మొగంపెట్టి కంచెం నొక్కుకుని "మా అంజమ్మప్ప కొడుకు నెరగవూ?" అనడిగింది.

"ఎరక్కేం?" అంది గోవిందమ్మ

"ఎవరు?"

"తిమ్మన్న కొడుకా?"

"వాడికోసం అటమటించిపోతోంది తిరపతమ్మ"

ఇంతమాత్రమే చెప్పి "యింకులోవిశేషం యేమీ లేదన్నట్టుదాసీనంగా చూస్తూ వూరుకుంది నారమ్మ; కాని ఆమె చూపులు గోవిందమ్మ మొగం అంతా అలుముకున్నాయి.

"ఆ" అంటూ నిర్విణ్ణ అయిపోయింది గోవిందమ్మ

నెమలికూతని మించివుండా పలుకుబడి.

వైపరీత్యం తటస్థించినప్పుడు కలిగే విభ్రమాశ్చర్యాలూ, ప్రియమైన వస్తువు చెయ్యిజారిపోయినప్పుడు కలిగే ఆర్తీ ఆందోళనా సమంగా స్ఫురించా యాకేకలో.

ఇది విని స్తిమితపడి తలపంకించుకుంది నారమ్మ.

అప్పటికి మాట తిరగ్గా "ఏమిటే? ఏమిటమ్మ అత్తా! చెప్పవూ?" అనడుగుతూ చంటిపిల్లలాగ నారమ్మని కుదిపేసింది గోవిందమ్మ.

దీనికి సమాధానం రాకుండానే "తిమ్మన్న ఒప్పుకున్నాడా?" అనికూడా అడిగేసిం దామె.

ఇది చూసి మరీ స్తిమితపడింది నారమ్మ.

గోవిందమ్మ హృదయపేటికలో పదిలపరిచి వుంచుకున్న వస్తువును నేర్పుగా లాగేసినట్టు మెరిసిపోయాయి ఆమె చూపులు.

ఇదేమీ గుర్తించుకోలేక, అస, లనుమానించనే అనుమానించక "చెప్పవూ? చూశావా? ఏమమ్మా అత్తా! చెప్పవూ?" అంటూ మళ్లీ తొందరలు విడిపించింది గోవిందమ్మ.

దానిమీద "యెలా వొప్పుకుంటాడే నాగా?" అని యెదురడిగింది నారమ్మ.

గోవిందమ్మ యెంత ఆత్రంగా అడిగిందో అంత కంత తాపీగానూ అడిగింది నారమ్మ

దాంతో, వివరాల మాట యేమయినా, కావలసినసంగతి తెలిసిపోయినందుకు స్తిమితపడి "అమ్మయ్య" అనుకున్నట్టు వూపిరి తీసుకుని తేలికపడింది గోవిందమ్మ.

ఇదికూడా గమనించి "కావలసిందే పెంకిలంజకి" అని తల తాటించుకుంటూ దురుసుగా పలికి, మళ్లీ అందుకుంది నారమ్మ.

"మా తిమ్మన్న పరాయి ఆడదాన్ని కోసం తప్పే అనుకో. చాలామాట్లు నేను కూకలూ వేశా ననుకో—"

ఇలా అని వొక్కమాటాగింది నారమ్మ.

గోవిందమ్మ పులుకూ పులుకూ చూసింది.

"కూకలెయ్యడం యెందుకూ?" అని అసంతృప్తి కనబరుస్తున్నట్టున్నా యా చూపులు.

"అయినా, వాడిదగ్గిర వొక సుగుణం వుంచే కోడలా!......విన్నావా?"

"వింటున్నా" నంది గోవిందమ్మ.

"మంచయినా చెడ్డయినా చాటున చెప్పుకోవాలి. ఏమంటావ్?"

"అవు" నంది గోవిందమ్మ, తొరగా చెప్పమన్నట్టు చూస్తూ.

"ఇక ఆసుకుణం యేమి టంటావా? ఎవ రిఖాదేనా తన కళ్లు పడితే—కన్నులేకపోతే కలియుగమే లే దనుకో. కంటికోసమే అందచందాలు పెట్టా డనుకో భగవంతుడు".

ఇలా అని, నారమ్మ "అవునా కాదా?" అన్నట్టు చూడగా "కళ్లకోసం అందచందాలూ, నాలుక కోసం రుచులూ, చెవుల కోసం ప్రియమైన మాటలూ పాటలూ, ముక్కు కోసం పరిమళాలూనూ, కాకేం?" అని ముదలకించింది గోవిందమ్మ.

"అలాగే ఆడదాని కోసం మొగాడు. మరి మొగాడికోసం?"

"ఆడది"

"అదిగదీ మాట. అలా కాక వొక్క [illegible]"

"కోరికలు తీర్చుకోలేక, లోపల్లోపల కుమిలి చచ్చేవాళ్లకి ముక్తేమిటత్తా ముక్తి?"

"నాతల్లి నాతల్లి" అంటూ గోవిందమ్మ కణతలమీద ముందు మెటికలు విరిచింది నారమ్మ.

తరవాత "అంతా తెలుసునమ్మా నీకు. కనక, అందమైన ఆడదాన్ని చూస్తే మొగాడి కళ్లేనా యేమిటి మిసమిస లాడడం? సొగసైన మొగాణ్ణి చూస్తే ఆడదాని కళ్లు మాత్రం కలకల్లాడవూ?" అనడిగింది నారమ్మ.

పైకి సిగ్గుపడి, లోపలమాత్రం సంతోషపడి "కలకల్లాడకేం?" అంది గోవిందమ్మ.

"అవునుగదా? ఇక ఆసుకుణం యేమి [illegible] యెరగనట్టు.

"మిసమిసలాడా యా, మరి దానికేసి చూడడు, చూడడుగాక చూడడు"

ఇలా అని చేతు లూపుకుంటూ మూతి బిడాయించుకుంది నారమ్మ.

మనసులో "అవు నెరుగుదు" ననుకుని, పైకి మాత్రం "ఊహూ" అంది గోవిందమ్మ

"మిసమిసలాడినా తొందరపడ డమ్మా వాడు. అవతలి మనిషి మరో అడుగు ముందుకి వెయ్యాలి"

ఇలా అని, తిమ్మన్నమీద మాతృవాత్సల్యం అంతా గుమ్మరించేసింది నారమ్మ.

"మరి తిరపతమ్మ అటమటించిపోతోం దన్నావు?" అని ప్రశ్నించింది గోవిందమ్మ జంకుతూ జంకుతూ.

"నిజమే బరులు చూపులు చూసి వూరుకోక ముందుకే అడుగువేసిం దంట అది"

ఇతవకూ సాదరంగానే చెప్పి, తర[illegible]

సహకారం వుండితీరాలి

[illegible] బాహులు జేరి [illegible]మైన సామాజిక రాజకీయపు మార్పులు గాబోయేసమయంలో బ్రిటిష్‌ప్రభుత్వం మన దేశానికి వచ్చింది. మనదేశంలో రావలసిన మార్పుల్లో కొన్నింటిని తీసుకొచ్చింది. అందువల్లనే బ్రిటిష్‌ప్రభుత్వం మనదేశంలో నిలవటానికి నీడ దొరికింది. అంతేకాని, క్లైవు శౌర్యంవల్లకాని, మీర్జాఫర్ చేసిన మోసంవల్లకాని, వారన్ హేస్టింగ్సు చేసిన తంత్రంవల్లకాని, డల్‌హౌసీకున్న విశ్వాసంవల్లకాని యిది జరగలేదు. ఇదే సరైన కారణాలైతే, ఆసేతుహిమాచలం వ్యాపించియున్న ఇంత పెద్దదేశం, కొన్నివేల మైళ్ల దూరంనుంచి వచ్చిన కొలదిమంది ఇంగ్లీషు వర్తకులకు ఎలా స్వాధీనమైంది? సామాజిక ఆసరాలేకుండా, యింతకాలం యెంత బలవత్తరమైన ప్రభుత్వమైనా యెలా నిలుస్తుంది? ఇండియాలో పాతుకుపోయి బ్రిటిష్‌ప్రభుత్వం ఇంతకాలం నిల్చిందంటే, ప్రజాబాహుళ్యంలోని ఒక పెద్దశాఖయూ, బ్రిటిష్‌ప్రభుత్వానికి సహకారం వుండితీరాలి.

—యం. యన్. రాయ్.

* * *

ఆస్తి

వ్యక్తులకు మమకారము కలహేచ్ఛ వుండుటవలన ఆస్తిభావము కల్గును. నరునికి మానవత్వమేర్పడుటకు చాలపూర్వమే నరుల పూర్వికము మర్కట మాస్తిదారుగా నుండెను. మృగములు ఆస్తిహక్కులకై పోరును. శునకమున కెముకయు, ఆసుపులికి గుహయు, దుప్పికి తన మందయు ఇవి స్పష్టముగ ఆస్తియే.

—హెచ్. జి. వెల్సు.

పెద్దమనుష్యులు వద్దు!

ఎలిజబెత్తురాణి వర్తకపుపట్టానిచ్చినది ఎవ్వరికి? ఒకానొక 'ద్రిమ్మరీడుల సంఘము' నకు (Society of Adventurers). ఇదియే "యీస్టిండియా కంపెనీ" యయ్యెను. ఈకంపెనీ డైరెక్టరులందరు సమావేశమై "పెద్దమనుష్యులను అనగ సంపన్నగృహస్థులను (Gentlemen) ఎవరిని మనకంపెనీలో చేర్చుకొనరాదు" అను తీర్మానము చేసుకొనిరి. "మా రకపు మనుష్యులతోనే మమ్ములను వ్యాపారము చేసుకోనివ్వండి" అని ప్రార్థించిరి! "ఏలననగ సంపన్నగృహస్థులు గనక యీకంపెనీలో చేరినారంటే, యిందులో చేరియున్న ద్రిమ్మరీడులందరు తమ పెట్టుబడిడబ్బును తీసికొని లేచిపోదురు" అని వీరనిరి.

మేజర్ బి. డి. బాసు.

* * *

అపక్వభావాలు

ఆయన [గోఖలేగారు] యేదియైనను వ్రాయదలచినపుడు ఇటు అటు తిరుగుచు యోచించు అలవాటు ఆయనకు కలదు. ఆయన ఒకచిన్న ఉత్తరము వ్రాయవలసి వచ్చెను. అదిత్వరలో పూర్తిచేయునని నేను తలచితిని. అట్లు కాలేదు. నేను దానిని గురించి పరిహాసము చేయగా ఆయన నా కొక చిన్ననీతి బోధచేసెను. "నా శిక్షితపద్ధతులను నీవెరుగవు. ఎంత స్వల్పమైనపనినైనను త్వరపడి నేను చేయను. దానిని గూర్చి ఆలోచించెదను. ప్రధానభావమును విచారించెదను. విషయమునకు తగిన భాషనుగూర్చి పిమ్మట మననము చేసెదను. అంతట వ్రాయమొదలిడెదను. అందరును నావలే చేసిన యెడల యెంత హెచ్చుకాలము పొదుపుగా మిగులును? ఇప్పుడు మన జాతిని ముంచివేయ నుంకించెడి అపక్వమైన అభిప్రాయములను మంచుబండలనుండి ఆ జాతి కాపాడబడును."

—మహాత్మాగాంధీ.

సమయస్ఫూర్తి

రాయలు కళింగదేశవిజిగీషామిషఁ దండెత్తిపోవుచు బెజవాడలో విడిసి హరివాసరోపవాసవ్రతమును కృష్ణాతీరమున నున్న శ్రీకాకుళపుణ్యక్షేత్రమునం గావించుటకై పెద్దనాది విద్వత్కవులతో నరిగెను. అప్పుడే అక్కడ వెలసియున్న యాంధ్రనాయకస్వామి కృష్ణరాయలస్వప్నమున నాముక్తమాల్యద రచింప నాదేశించిన ట్లాముక్తమాల్యదయందు చెప్పబడియున్నది అక్కడ నేకాదశినాఁడు పండితమండలితోఁ బుణ్యకథాగోష్ఠి సలుపుచుఁ గృష్ణరాయలు దాశరథులు లెక్కువవారా? పాండవు లెక్కువవారా? యని ప్రశ్నించెనట. పెద్దనాదులు తెనుఁగు దోచినరీతిని బలుదెఱుఁగుల జెప్పిరట. దాశరథులు ఈశ్వరాంశమున జన్మించినవారగావున వారి కమానుషశక్తులును లోకోత్తర సౌభాగ్యతయును గల్గుట వింతకాదు. పాండవులయెడ నీశ్వరాంశములేదు. అట్లయియు శక్తులయందును యోగ్యతయందును దాశరథులతో సాటివచ్చిరి. కావునఁ బాండవులే యెక్కువవారగుదురని తన యాశయమును రాయలు కుదుర వెల్లడించెనట! అది విని రాయల ప్రక్కను జామరము విసరుచున్న చాకలి యొకఁడు కేలుమోడ్చి "దేవరజన్మాంతరమున నున్నను బాండవులమీఁది యభిమానమును మానరే" దనెనట! రాయ లత్యానందము నొంది యాచాకలివాని నేది కావలయునో కోరుకొమ్మనెనట! వాఁడు దేవరకోట యేలవలెనని కోరికకలదనెనట! అప్పుడే యక్కడివానికి దేవరకోటసీమ నేలుకొమ్మని యనుజ్ఞనొసఁగెనట; నేఁడా దేవరకోటసీమను గమ్మజమీందారులు పాలించుచున్నారు. కాని నేఁటివఱకును నాసంస్థానమునఁ జాకలిచేఁ బల్లకి మోయింపకుండుటయు సీలుమొహర్లు వాని యొద్దనే యుంచుటయు నాచారముగా వచ్చుచుండె నందురు.

—వేటూరి ప్రభాకరశాస్త్రి.

* * *

పాపం

నన్ను ఇండియాకు చక్రవర్తిగా చేస్తే నేను ప్రొఫెసరులను డైరెక్టరులనుగా వుండనీయను. డైరెక్టరులను ఆక్టరులగా నిషేధిస్తాను.

—చంద్రమోహన్.

కొత్త ప్రచురణలు

ఆంధ్ర సర్వస్వము*

శ్రీ డాక్టర్ నేలటూరి వెంకటరమణయ్య

[రీడర్ ఇన్ ఇండియన్ హిస్టరీ, మెడ్రాస్ యూనివర్సిటీ]

శ్రీ మాగంటి బాపినీడుగారి సంపాదకత్వమున శ్రీ గిడుగు సీతాపతిగారు, ఉన్నవ లక్ష్మీనారాయణగారు, పింగళి లక్ష్మీకాంతముగారు, ఘట్టపల్లి శ్రీనివాసాచార్యులుగారు మొదలైనవారి తోడ్పాటున, శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి ముఖబంధముతో నీ గ్రంథము వెలువడినది.

సర్వాంకషము

ఆంగ్లాదిభాషలలో ఎన్‌సైక్లోపీడియా యను మహాసర్వస్వగ్రంథము పలుమార్లు ముద్రింపబడియుండుటచేతను, మనదేశభాషలలో నిట్టి సర్వస్వములకు ఆవశ్యకత యుండుటచేతను, కన్నడాదిభాషలలో కొన్ని వచ్చియే యుండుటచేతను, ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము చాల గొప్ప ప్రయత్నమును చిరకాలసాధ్యము నగుటంబట్టియు, ఇంకను నిర్మాణమందే యున్నందునను తెనుఁగున నీ చిన్ని సర్వస్వమునకు తావు కలదనియు, 'ఎందుకీ గ్రంథము' అను ప్రశ్నకు స్థలమే లేదనియు సంపాదకులు సెలవిచ్చినారు. కొలఁదిపాటి ఆశయములతో ఈచిన్న గ్రంథమును ప్రకటింపనుద్దేశించి వీరు ఈ గ్రంథమును తయారుచేసినారు. 'ఇందు ఆంధ్రులను గుఱించి అన్ని విషయములును గలవు' అని వ్రాసి ఇది సర్వాంకషమైన పుస్తకమను నభిప్రాయమును వెలిబుచ్చిరి.

ఇయ్యది డబిల్‌క్రౌన్ 1 × 8 సైజులో 600 పుటల గ్రంథము.

ఎన్‌సైక్లోపీడియా యనునది విషయములకు (శబ్దములకు కాదు) అకారాది నిఘంటువు. అట్లే పెక్కులు ప్రకటింపఁబడినవి. ఈ సర్వస్వము అకారాది కాదు. పోనిండు. పర్వాలేదు. ఏదో యొకవరసలో విషయము లున్న చాలును.

ఎన్నో చేర్చాలి

ఆంధ్రసర్వస్వమున ఆంధ్రులచరిత్రమే గాక, ఆంధ్రులవిద్యాదివిషయములు సమగ్రముగా వర్ణింపఁబడవలయును. వేద, తర్క, వ్యాకరణ, పూర్వమీమాంసా, మంత్రశాస్త్రాదులను గుఱించియు, వేదాంత, గణిత, జ్యోతిష, వైద్య, నీతి, శ్రౌతకల్ప, స్మార్తకల్ప, ధర్మశాస్త్ర, యోగ, సాంఖ్య, సంగీత, నాట్య, నృత్య, శిల్ప, వ్యాయామ, ఛందోఽలంకార రాగమార్గ శాస్త్రాదివిషయములును, పాశ్చాత్యసంపర్కముచే వచ్చిన నూతనశాస్త్రములైన జియాలజీ, ఆన్త్రొపాలజీ, ఎత్నాలజీ, ఆర్కియాలజీ, ఎపిగ్రఫీ, నూమిస్మాటిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీ, జూఆలజీ, బాటనీ, రేడియాలజీ, ఫైలాలజీ మొదలైనవియు నుండవలయును.

ఆయాశాస్త్రములను గుఱించియు, వాని వాని లక్షణములను గుఱించియు, అవియెట్లు జనించి అభివృద్ధినంది పరిణామమునొందినదియు, అందలి విషయవివరణమును విపులముగా కాకపోయినను లఘువుగానైన నుండవలయును.

ఈసర్వస్వమును చరిత్రతో ప్రారంభించినారు. ఆదినుండి యాంధ్రులవఱకు పూర్వచరిత్రము, తర్వాత ఆంధ్రభూమివర్ణనము, ఋతువులు, ఆయనములు, జిల్లాలు తాలూకాలు మొదలైనవానింగూర్చి వ్రాసినారు. కాలానుక్రమణిక నొకదానిం గూర్చిరి. ఇందు చేర్చఁదగినవి ఇంకను చాలగలవు.

రెండవభాగమున మతమును గుఱించి వ్రాసిరి. మూఁడవది మతభాగము. నాలుగవది చరిత్ర - ఆదిమనివాసులు, ఆంధ్రులచరిత్ర - రాష్ట్రేతర ఖండాంతరాంధ్రులు - జమీందారులు, వీరివర్ణనము. ఐదవది ఆర్థికసంపద- వ్యవసాయము, పశుసంపద, నీటివనరులు, అడవులు, ఖనిజసంపద, విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు, పరఖులనిడుదల, ఆస్తిబ్యాంకులు, కంపెనీలు-వగైరాలకు. ఆఱవభాగము ఆరోగ్యము, ఆటలు, వైద్యమునకును, ఏడవది తెలుగుభాష ఆంధ్రవాఙ్మయచరిత్రము, నవ్యసాహిత్యము, శతకవాఙ్మయము, ప్రజావాఙ్మయము స్త్రీ వాఙ్మయము, బాలవాఙ్మయము, లిపి భాషాపరిణామములకును ఏర్పఱుపఁబడినవి. ఇకను తెలుఁగునాట వంగసాహిత్య ప్రాభవము, హిందీ భాషా ప్రాభవము, గ్రంథాలయములు, పత్రికలు విద్యావ్యాప్తియు వర్ణింపఁబడినవి. ఎనిమిదవభాగము కళను గుఱించినది. శిల్పము, చిత్రలేఖనము, సంగీతము నాట్యము ఉపకళలు—వీనిప్రస్తావ మున్నది. తొమ్మిదవభాగమంతయు - జాతీయోద్యమములు - కాంగ్రెసు, ఆంధ్రోద్యమము, స్త్రీలు, రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువజనులు, హరిజనులు, ఖద్దరు, వ్యాయామవిద్య, హిందీప్రచారము, జస్టిస్‌పార్టీ, పీపిల్సుపార్టీ - మొదలైనవానిచే నిండిపోయినది. పదియవ భాగము ఆంధ్రజిల్లాలచరిత్ర. పదునొకండవది దేశాభివృద్ధి ఎట్లుచేయవలెను. పండ్రెండవది (మనలో) ఎవరెవరు? పదుమూఁడవది అవి-ఇవి. ఉన్నతపదవులలోని యాంధ్రులు, భావియాంధ్రరాష్ట్రము - ఊళ్ల పేర్లు ఉచ్చారణలో మార్పు -ఆంధ్రులు అప్పుడు ఇప్పుడు. పదునాల్గవది ఆధారగ్రంథపట్టిక వగైరా.

ఈ సర్వస్వములో హెచ్చుగా నాంధ్రదేశమునకును దానిచరిత్రకును (అనఁగా హెచ్చుగా రాజకీయమే) నేటిపరిస్థితులను వర్ణించుటకును తావొసంగఁబడినది. మతమును గుఱించిన భాగమునందు ఆయామతములపేర్లును వాని వ్యాప్తిని గుఱించిన కథలును గలవేగాని, వైదికమతమనఁగా నెట్టిది, ఎట్టివాఁడు వైదికమతావలంబనుఁడు, బౌద్ధమత సూత్రము లేవి, వారి ఆచరలు లేవి? బుద్ధుఁడు ఏమిబోధించినాఁడు? జైనమతసూత్రము లేవి? దీనికిని బౌద్ధమతమునకును నేమి భేదము? శంకరుల మతబోధ యేమి? రామానుజాచార్యుల మతసారమేమి? మొదలైనవిషయములకన్న, ఈమతమెప్పుడుపుట్టినది, తారీఖేమి, ఎప్పుడు నశించినది, చరిత్రయేమి అనియే వ్రాసియున్నది. మతాభిప్రాయములు ఈసర్వస్వముచే ఆంధ్రవిద్యార్థికి తెలియునవకాశము లేదు. ఈ భాగములోనే ఆలయములనుగుఱించి వ్రాసియున్నది. ఆలయములజాబితా నిచ్చినారు. వాని చరిత్రయో? హిందూమతములో బ్రహ్మసమాజమును చేర్చకపోవుటకు కారణమేమి? ఆమతస్థులు హిందువులు కారా? రాధాస్వామిమతస్థులుకూడ నంతేకాంబోలు.

సంఘసంస్కరణమును గుఱించియు సాంఘికసేవనుగుఱించియు మరణశాసనములను గుఱించియు విస్తారముగా వ్రాసినారు.

[8వ పేజీ చూడుడు]

---

* ప్రకాశకులు : విశాలాంధ్ర పబ్లిషర్స్ కందనిలయం, 5, మోబ్రీస్‌రోడ్, రాయపేట, మద్రాస్.

కథలు - గాథలు

శ్రీ దిగవల్లి వేంకట శివరావు

కొడుకులకు మరణదండన విధించిన రాజులు

1. మాధవవర్మ

పండ్రెండవశతాబ్దమునందు వేంగీదేశాధీశ్వరునకు సామంతుడుగా నుండిన మహామండలేశ్వర పల్లకేత భూపాలుడు బెజవాడ మల్లేశ్వరస్వామివారి యాలయములో నొక రాతిపలకమీద చెక్కించిన శాసనములో నుదాహరింపబడిన గాథలో శాలివాహన 117 వ సంవత్సరప్రాంతమున నొక మాధవవర్మయను రాజు కలడనియు అతని కుమారుడు చింతగింజలను నమ్ముకొని పొట్టపోసికొనెడి యొకస్త్రీబిడ్డను సంహరించినందున రాజు విచారించి తనకొడుకుమీద నేరము ఋజువైనందున న్యాయపక్షముచే పూని కొడుకునకు మరణశిక్ష విధించెననియు అందుపైని మల్లేశ్వరసామి యాతని న్యాయబుద్ధికి సంతోషించి యాతనిపై సువర్ణవర్షము కురిపించి యాతని పుత్రుని బీదరాలగు నా స్త్రీయొక్క పుత్రుని మరల సజీవుల గావించెననియు మల్లేశ్వరుడు మాధవవర్మయొక్క కీర్తిని భూమిపై స్థాపితముజేసెననియు నీ మొదలుగా గల విషయములు పేర్కొనబడినవి. ఈకథలో కొంతకల్పితముండినను మాధవవర్మ మాత్రము కల్పితపురుషుడు గాడు. అతని ఖ్యాతి యప్పటికే ప్రఖ్యాతమై యున్నది.

2. మూర్షిదుకూలీఖాను

ఇతడొక బీదబ్రాహ్మణునికొడుకు. ఇతని చిన్నతనంలో హాజీషూఫియా అనే ఒక పారశీకవర్తకుడు బానిసగాకొని తురకమతంలోకలిపి ఇస్ఫహాను తీసుకునివెళ్లి తన పిల్లలతోపాటు చదువుచెప్పించాడు. మహమ్మదు హాదీ అని పేరుపెట్టాడు. ఆవర్తకుడు చనిపోయినతరవాత అతనివారసు లితనికి స్వేచ్ఛ యిచ్చారు. అంతట ఇతడు బీరారులో మొగలాయి (రివిన్యూఅధికారి) దివాను హాజీఅబ్దుల్లాగారిదగ్గర ఒక చిన్న ఉద్యోగంలోచేరి లెక్కలలోనూ వ్యవహారనిర్వహణంలోనూ గొప్ప తెలివితేటలు చూపినందువల్ల కొన్నియేళ్లలో మొగలాయి చక్రవర్తియైన ఔరంగజేబు ఇతని హైదరాబాదు దివానుగా నియమించాడు. తరవాత 1701 లో వంగరాష్ట్రానికి దివానుగా నియమించాడు. ఇతడు ఆరాష్ట్రం ఆదాయాన్ని వృద్ధిచేశాడు. అంతట క్రీ. శ. 1708 లో వంగరాష్ట్రానికి నవాబునాజిం అనే రాజ్యపరిపాలకుడై ఇరవైరెండేళ్లు అతిసమర్థతతో పరిపాలించి 1725 లో చనిపోయాడు. ఇతడు న్యాయపరిపాలన స్వయంగా చేసేవాడు. వారానికి రెండుసార్లు స్వయంగా రాజసభలో న్యాయవిచారణచేసి నిష్పక్షపాతమైన తీర్పునిచ్చేవాడు. ఆసందర్భంలో తనకొడుకుకే మరణశిక్ష విధించాడు.

3. లూషియస్ జూనియస్ బ్రూటస్

రోము రాజ్యంలో దుష్పరిపాలన చేసిన టార్క్విన్‌ను రాజకుటుంబాన్ని పదభ్రష్టులుగాచేసి వారిని పారదోలిన తరవాత నగరప్రజాస్వామికం క్రీస్తుకు పూర్వం 509 వ సంవత్సరంలో బ్రూటస్‌ను కాన్సలు అనే ప్రజాపరిపాలకునిగా యెన్నుకున్నారు. తరవాత ఆరాజకుటుంబాన్ని మళ్లీ ఎలాగనైనా తఖ్తుమీదికి యెక్కించాలని కుట్రజరిగింది. ఆకుట్రలో ఈబ్రూటస్ కొడుకులు ఇద్దరూ పాల్గొన్నట్లు ఋజువు అయింది. అంతట బ్రూటస్ ఏమాత్రమూ చలించకుండా వాళ్లకు మరణదండన విధించాడు.



ఇటాలియన్ యూ-బోట్‌ను ముంచివేసిన బ్రిటిష్ డిస్ట్రాయర్ 'ఇథూరియల్'



తూర్పు ఆఫ్రికాలోని అమెరికన్ సేనలకు ఆహారపదార్థాలను అల్జీర్సులోని రేవు ఘట్టములవద్ద దిగుమతి చేయబడుచున్నవి.

అమెరికాలో మదాం చాంగ్ కైషెక్




(1) ప్రసిద్ధ సినిమాతార మేరీ పిక్‌ఫర్డ్ మదాం చాంగ్‌కైషెక్‌ను అందమైన అమెరికన్ గులాబీ పువ్వుల గుత్తులతో బహూకరించుతూవుంది. (2) శాన్‌ఫ్రాన్‌సిస్కోలో అమెరికన్ అధ్యక్షుని కడగొట్టు కుమారుడు లెఫ్టినెంట్ జాన్‌రూజ్‌వెల్ట్ సతీ సమేతంగా మదాం చాంగ్‌కైను సందర్శించారు. (3) సన్‌యట్‌సెన్ స్మారకదినోత్సవ సందర్భంలో మదాం సాన్‌ఫ్రాన్‌సిస్కోలో సన్‌యట్‌సెన్ విగ్రహంకడ పూలమాలలను ఉంచుతూ ఉన్నప్పటి దృశ్యం. (4) చైనాలో జపాన్ సేనల నెదిరించుతూవున్న అమెరికన్ బాంబర్ విమానాలు. చీనాకు ఇప్పుడు అమెరికన్ ఆయుధాలు సప్లయి అవుతున్నాయి.

నవల] [శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

ఆత్మబలి

14

నారమ్మ అగ్గయిపోగా, గోవిందమ్మ నీరయిపోయింది.

గణాచారి కళ్లల్లాగ నిప్పులు కక్కుతున్న నారమ్మకళ్లు చూడలేక కొంచెం వెనక్కి వాలి, ముగమున్నా పక్కకి తిప్పేసుకుం దామె.

ఈ అనకూల్య ప్రాతికూల్యాలు సమన్వయించుకోలేకపోయిం దామె.

గోవిందమ్మ అవస్థ గ్రహించి నారమ్మ ప్రసన్న అయింది; కాని మాస్తూ వూరుకుంది.

అప్పటికి ధైర్యం చిక్కబట్టుకుని "నాకేమీ తెలవడం లేదత్తా! అంతా విప్పి చెప్పవమ్మా" అంటూ నారమ్మ రెండు చేతులూ పట్టుకుని ప్రాధేయపడింది గోవిందమ్మ.

"చెబుతున్నాను కాదూ తల్లీ?" అని మళ్లీ సాదరంగా ప్రారంభించింది నారమ్మ.

"సినీమా చూడా లని వుబలాటపడితే రాజమహేంద్రం తీసుకువెళ్లా డంట? అంజమ్మప్పని తిమ్మన్న."

గోవిందమ్మ వూకొట్టింది.

తిరుగుబండి దొరకగా, తనదూ వాన తానూ వెళ్లిం దంట ఆ సినీమాకే కూతుర్ని వెంటబెట్టుకుని తిరపతమ్మ."

"తిమ్మన్న సంగతి తెలిసేనా?"

"తెలవదంట."

గోవిందమ్మ మళ్లీ వూకొట్టింది.

"ఆట అయిపోయాక తిమ్మన్న బండి పూనస్తూ వుంటే చూసి, ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ—"

"తక్కుతూ తారుతూ—"

"అవునంట; కాని చాటున వున్న అంజమ్మప్పని చూసి తెల్లబోయిం దంట."

"అది కని పెట్టిందా అంజమ్మవదిన"

"లేదంట. పైగా అమాయికం మనిషి కానూ? ఇంటికి వస్తావా అనడిగిం దంట."

"అడిగితే?"

"ముందు బండెక్కి తరవాతే బగులు చెప్పిం దంట."

"ఎంత జంతమ్మా? అంజమ్మవదినా తవ మానుకూ—"

"విన్నా చూసినా యెవరూ అనుమానించరుగా?"

బుగ్గలు నొక్కుకుంది గోవిందమ్మ.

"పెనిమిటి పోయాక అదే మొదలంట తిమ్మన్నతో మాట్లాడ్డం. అంజమ్మప్ప కునికిపాట్లంట. "వూరుకో" మని ఒకళ్లే గిల్లడం అంట కూతురు. అయినా, నదురూ బెదురూ లేకుండా మాట్లాడేసిం దంట, ఇంటికి వచ్చేదాకా, లోకం సంగతి."

గోవిందమ్మ గుండెలు కొట్టుకుంది.

"తిమ్మన్న పిల్లలు తనపిల్లలే అన్నంత మనుకారం చూపించిందంట."

"తను పెంచుతుం దటనా?"

"వినవమ్మా, వెర్రితల్లీ!"

"సరే సరే"

"తన ఇంటిదగ్గిర తాను దిగి, "తిరపతమ్మనింటిదగ్గిర దింపి రారా నాయనా" అందంట అంజమ్మప్ప"

"ఆపళంగా మురిసిపోతూ బండితోలాడంట తిమ్మన్న. అవునా?" అనడిగింది గోవిందమ్మ, గుసస్తూ.

"కాకేం?" అంటూ ఘుమాయించి మళ్లీ ప్రారంభించింది నారమ్మ.

"బండికదిలాక తన పొలాలమాట తెచ్చిందంట ముందు తిరపతమ్మ. నారింజతోట సిక స్తయిపోతోంది చూసిపెడుతూ వుండమందంట. ధాన్యం అమ్మెయ్యాలి, సరరాబట్టిపెట్ట మందంట"

"తనవ్యవహారాలు చూసిపెడుతూ వుంటే"

"అదీ యెత్తు, చూశావా?"

"శాబాసు"

"బండి ఆగీఆగడంతోటే "బావయ్యకి దాహం తీసుకురా" అని కూతు ర్నింటోకి పంపేసిందంట"

సిగ్గు అదిమిపెడుతున్నట్టు ముడుచుకుపోయింది గోవిందమ్మ.

"ఎడ్లని దువ్వుతూ బండిముందు నుంచుని వున్నాడంట తిమ్మన్న. మెల్లిగా దగ్గిరికి చేరి చెయ్యి పట్టుకుందంట"

ఇది వినడమే కష్టంగా వున్నట్టు మొగం పక్కకి తిప్పుకుని పలికింది గోవిందమ్మ.

"ఏంయే అందట"

గోవిందమ్మ వోరచూపులు చూసింది.

"కాని ముందు తన కూతుర్ని పెళ్లి చేసుకో మందట"

ఇలా చెప్పి, పెదిమలు బిగించుకుని తల పంకించుకుంటూ నారమ్మ వెటకారంగా చూడగా "మామ్మే, మాతల్లే, ఎంత పన్నాగమే తిరపతమ్మ?" అంటూ ఈసడించుకుంది గోవిందమ్మ. [6 వ పేజీ చూడుడు]

అభ్యుదయం అంటే -

అభ్యుదయమనీ, అభ్యుదయ రచనలనీ, నవ్యసాహిత్యమనీ, నవ్య కళలనీ, ఆధునిక విజ్ఞానమనీ అనేకనినాదాలు, విషయాలూ, వస్తువులూ ప్రచారంలోకి వస్తున్నా యీరోజుల్లో. ఈశీర్షికలతో చాలా భావాలూ, ఉద్యమాలూ, రచనలూ విరివి అయ్యాయి. మనవిజ్ఞానంలో అయితేనేం, ఆదర్శాల్లో, ఆలోచనల్లో, సంస్కృతిలో, వేష, భాషల్లో, కట్టుబాటులలో, నీతులలో అయితేనేం—కొత్తమార్గాల నవలంబిస్తున్నాం మనం - క్లుప్తంగా చెప్పాలిసొస్తే జీవితంలో ప్రతిరంగంలోనూ ఏదో ఓమూగా, ఒకలకలం కనపడుతున్నాదీనాడు.

మన పూర్వు లెరుగనిభావాలెన్నో మనలో యిప్పుడు చలామణీ అవుతున్నాయి. వారికి వింతగానూ, ఉపద్రవకరంగానూ కనిపించే ఉద్దేశాలెన్నో యిప్పుడు పరిపాటై, మనరక్తనాళాల్లో ప్రవహిస్తున్నయి. వారికి మహాహేయంగా కనిపించిన విషయాలు కొన్ని మనకి మహాసహజ మయిపోయినయ్. మహాపవిత్రంగా కనిపించిన ఆశయాలు మలిన మైపోయి సంఘవిద్రోహకరంగా అయినయి. వ్యక్తిజీవితంలో, సంఘజీవితంలో, స్త్రీ పురుషజీవితంలో—యింతవ ముందెన్నడూ కనివిని ఎరుగని తుపాను బయలుదేరింది. ఇక, యిది తగ్గే చిహ్నాలేమీ కనపట్టం లేదు సరికదా, నానాటికీ వృద్ధి చెందుతూ పాతవిలువల్ని మార్చేందుకో, కొన్నిటిని రద్దు చేయడానికో లేక పూర్తిగా తుడిచేయడానికో చెలరేగుతోంది.

చాలా అవసరం

ఈతుపానూ, యీ ఆందోళనలోంచీ వినపడుతున్నాయి అనేకనినాదాలు. 'అభ్యుదయం' 'స్వేచ్ఛ' 'విప్లవం' 'నూతన ప్రపంచం'—యింకా యింకా లెక్కలేనన్ని నినాదాలు ప్రబలుతున్నయి. ఆనినాదాల ననుసరించుకునే ఆశయాలూ, ప్రవర్తనలూ, ప్రయోగాలూ, పోకడలూ, రచనలూ సృష్టించబడుతూ వస్తున్నయి. అయితే - ఇన్నినినాదాలు యిప్పుడు ప్రబలడానికి కారణ మేమిటి? వీటిలో ఏమైనా ప్రత్యేకతా, నిర్వచనీయమైన విశేష మేమైనా ఉన్నాయా అని ఆలోచించే బాధ్యతా ప్రతీవ్యక్తికీ ఉంది. ఎవరోకొందరు యువకులూ, (బహుశా) మతి చలించినవాళ్లూ కొత్తరంగుల్ని చూసి భ్రమించి పోతున్నవారూ పెడుతున్నగోల యిది అనుకొనే రోజులు పోయినయి. ఈ దుమారం ప్రతీవ్యక్తిజీవితంలోనూ ప్రవేశించి, సంఘజీవితమంతటా అలుముకొంటున్నాదిది. కనుక దీనిని తేలిగ్గా చిన్నపిల్లల వెర్రికేకల్లా భావించకుండా అర్థంచేసుకోడానికి ప్రయత్నించడం ప్రస్తుతానికీ, భావిసభ్యత్వానికీకూడా చాలా అవసరం. [7 వ పేజీ చూడుడు]

ప్రకటన

మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహిత వగయిరా గ్రంథములు మావద్దను - మా ఏజంట్ల అందరివద్దను కూడా దొరుకును. కేట్లాగు ఉచితము. అడ్రసు:—
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి (M. S. M. Ry.)
తూర్పు గోదావరిజిల్లా.

పటుత్వము, ధాతుపుష్టి శక్తి నొసంగుటలో 68 సం॥నుండి జగద్విఖ్యాతి గాంచిన ఆతంకనిగ్రహమాత్రలు వాడుడు. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/-
ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు,
పార్కురోడ్డు, బెజవాడ
తాతా జాలయ్య శెట్టి,
జనరల్ మర్చెంటు, ఒంగోలు.

గృహవైద్యం

ఆయుర్వేద వైద్యుడు

నంజు

నంజు అనగ వడలు వుబ్బిగాని లేక యెండిపోయి స్పర్శజ్ఞానము లేక తిమ్మిరులుగా నుండుట.

ఈవ్యాధి భుజించుపదార్థములలో శరీరపోషణకు కావలసిన ద్రవ్యములు లోపించుట. ఈద్రవ్యములనే ఆంగ్లమున విటమిన్సు అందురు. (vitamines) ఒక్కొకధాతువుకు ఒకవిధమైన విటమిను అవసరము.

(1) ధాతుపోషణకు అవసరమైన విటమినులు ఉన్న ఆహారములు తినకపోవుట (2) నిలువవుంచిన కూరగాయలు వగైరాలలో విటమినులు నశించును గనుక అటువంటి పదార్థములను తినుట (3) వేపుడుచేయుట వలన కూరలలో విటమినులు నశించును గనుక తరుచు వేపుడుకూరలు వగైరాలు తినుటవల్లగూడ వ్యాధి సంభవించును. అటుల సంభవించు వ్యాధులలో నంజు ఒకటి.

బలహీనము, పిక్కలలో నొప్పులు, ఆయాసము, యేమాత్రము శ్రమచేసినా గుండెలలో దడ, కాళ్లు వుబ్బరించుట మొదలగు గుణములు సంభవించును. క్రమేణ స్పర్శజ్ఞానము తగ్గును, వడలుతిమ్మిరి చురకుగుని సూదులుపొడిచిన ట్లుండుట, వ్యాధి ముదిరినకొద్దీ బలహీనత యేర్పడి రోగినిలుచుండలేడు. కూర్చుండినను లేచుట, కష్టము, పిక్కలులాగుట, స్వరము క్షీణించుట, నాడి తొందరగ కొట్టుకొనును, జ్వరముండదు, శరీర ఉష్ణము మామూలుకంటె తగ్గికూడ వుండవచ్చును. వడలు అంత వుబ్బును, ఒకప్పుడు యెండిపోవును.

తిమ్మిరులు, బలహీనత, ఆయాసము, స్పర్శజ్ఞానము తగ్గుట వగైరాలవల్ల వ్యాధిని నిర్ణయించవచ్చును. కాని వుబ్బువున్నపుడు హృద్రోగముగాని మూత్రకోశమున వ్యాధిగాని వున్నది లేనిది [6 వ పేజీ చూడుడు]

కథలు - గాథలు ★ ★ శ్రీ దిగవల్లి వెంకటశివరావు

"అధర్మానికి వెనుదియ్యనివారు"

ఫ్రెంచివారూ ఇంగ్లీషువారూ తగాదాలు పడటంలో ఫ్రెంచివారి పుదుచేరిని ఇంగ్లీషువారు దోచుకోడమూ ఇంగ్లీషువారి చెన్నపట్నాన్ని ఫ్రెంచివారు కొల్లగొట్టడమూ జరిగింది. ఇంగ్లీషువారు 1778 లో పుదుచేరీ పట్టుకున్న తరవాత మైసూరు రాజ్యంలో చేరిన మాహీ అనే చిన్నగ్రామాన్ని కొల్లపెట్టారు. అంతట మైసూరు సుల్తాను హైదరాలీ వీరిని మందలించాడు గాని వీరు వినిపించుకోలేదు. అందువల్ల హైదరాలీ వీరికి బుద్ధి చెప్పడానికి కర్నాటకంలో ఇంగ్లీషువారి కున్న రాజ్యభాగాలపైకి దండెత్తి వచ్చాడు. అప్పు డక్కడిప్రజలు హైదరాలీ తమ్ము నాశనం చెయ్యడానికి వచ్చిన శత్రువును చూచినట్లు చూడక కేవలమూ తమ్ము రక్షించడానికి వచ్చిన మహానుభావుణ్ని చూసినట్లు చూశారని ఆంగ్లచరిత్రకారుడైన మిల్లు వ్రాశాడు! ఆసమయంలో ఇంగ్లీషు సేనలను నడిపిన సేనానికూడా "ఈ హైదరాలీ దేశప్రజల అనురాగానికి పాత్రుడుగా వున్నాడని" వ్రాశాడు. హైదరాలీ ఆర్కాటును, వేలను పట్టుకున్నప్పుడు ప్రజలను చాలాదయతో కాపాడినాడనిన్నీ తిన సైనికు లెవ్వరూ లూటీలు, దోపిళ్లూ, చేయకుండాను, విచ్చలవిడిగా సంచరించకుండాను కట్టుచేశాడనిన్నీ ప్రజలు నిర్భయంగా సుఖజీవనం చేయడానికి వీలైనదనిన్నీ ఇంగ్లీషు ఉద్యోగులకు భోజనానికి కావలసిన భత్యా లిచ్చి కాపాడినాడనిన్నీ టారన్సు అనే పార్లమెంటు మెంబరు వ్రాశాడు.

హైదరాలీ చనిపోయిన తరవాత ఇంగ్లీషువారు టిప్పూసుల్తానుమైత్రితో [illegible] శ్రీరంగపట్నంకోటను పట్టుకొన్నప్పుడు తమ మామూలుకు భిన్నం లేకుండా తెల్లసైనికులను పట్నంపైనపడి దోచుకోవడానికి ఉత్తరువిచ్చారు. అప్పుడు జరిగిన దోపిడీ ఘోరకృత్యాలు వర్ణనాతీతములు. బహిరంగంగా పంచుకున్న సొమ్ము 25 లక్షల కరుకు వరహాలకు పైబడింది. రహస్యంగా దొరికింది ఎవరికి వారు జేబులో వేసుకున్నారు. కజానాలో ఉన్న ధనరాసులలోను జవాహిరీలోనూ కొంత కుంపినీకజానాలోకి చేర్చారు. కొంత హరించారు. ఈ బీభత్సాన్ని గురించి కొందరు చరిత్రకారులు వర్ణించారు.

అయితే పై సంగతులు మనపిల్లలు చదివే హిందూదేశచరిత్రలలో వుండవు. మన రాజులు, నవాబులు దుర్మార్గులనిన్నీ, క్రూరులనిన్నీ, ఎన్ని అన్యాయాలు చేసినా, దొరలందరూ దేవత లనిన్నీ చిత్రించే చరిత్రలే మన విశ్వవిద్యాలయాలలో వుపయోగిస్తారు. ఆంగ్లప్రభుభక్తిని బోధించే చరిత్రలను రచించడంలో అగ్రగణ్యుడైన విన్సెంటు స్మిత్తుగారి గ్రంథమే అధికారులకు ప్రమాణగ్రంథం. హైదరాలీని గురించి ఈ స్మిత్తుగారు ఏమి వ్రాశారో మచ్చుకోసం కొంత చూస్తారా?

"దక్షిణదేశమున హైదరాలీయున్నూ, ఉత్తరాన (సిక్కుల రాజైన) రణజిత్‌సింగున్నూ 18 వ శతాబ్దపు కల్లోలంలో పైకివచ్చిన క్రూరులైన దళారీలు (Adventurers) ఇద్దరూ నిరక్షరకుక్షులు, అధర్మానికి వెనుదియ్యనివారు. హైదరాలీకి మతియు లేదు, నీతిలేదు, జాలిలేదు. ప్రతివిషయమూ అతిశ్రద్ధగా స్వయంగా నిర్వహించడమూ, కిరాతకపు దారుణకృత్యాలు జరిగించడమూ అతని పరిపాలనలో అవలంబించే పద్ధతులు" అని స్మిత్తుగారు వ్రాశారు. ఇది నిజమైనా కాకపోయినా ఆంగ్లేయులుకూడా ఆకల్లోలంలో పైకివచ్చిన దళారీలేననిన్నీ వారు చేసిన చర్యలలోకూడా చాలా అన్యాయాలు ఘోరాలు వున్నాయనిన్నీ స్మిత్తుగారు ఎరగకపోలేదు. తాను వ్రాస్తూవున్నది జాతీయచరిత్ర కాదనిన్నీ పాలితులకోసం పాలకజాతి నాయకు వ్రాస్తూవున్న ప్రభుభక్తిపాఠాలు బోధించే ప్రచారకగ్రంథమనిన్నీ ఎరిగివుండే బుద్ధిపూర్వకంగానే వ్రాసినవ్రాత లివి. మిల్లు వ్రాసినసంగతులూ, టారన్సువ్రాసిన అంశాలూ ఆయనకు తెలియకపోలేదు. అవి ఎవరో నలుగురు చదవవచ్చును. ఇంగ్లీషుప్రభుత్వంకింద పనిచేసే బడిపంతుళ్లూ, దొరల నాశ్రయించి తిరిగే విశ్వవిద్యాలయాధికారులు తన పుస్తకాన్నే పిల్లలచేత చదివిస్తారని స్మిత్తుగారి ధైర్యం. స్మిత్తుగారు దేశచరిత్రరచనలో అధర్మానికి వెనుదియ్యనివారు. స్మిత్తుగారి అసత్యపు వ్రాతలు చదివిచదివి పట్టలేక ఒకమాటు నామిత్రులు బౌద్ధయుగ గ్రంథకర్త యశఃకాయులు శ్రీ వేటూరి సత్యనారాయణగారు నాతో ఇలాగ అన్నారు. "ఈస్మిత్తు మనకు ఒక మహోపకారంచేశాడు. యథార్థచరిత్రరచనకు సులభమైన మార్గం చూపించాడు దీని కీలకం ఇది: ఇతను వ్రాసిన అంశాలన్నీ మనం గ్రహించవలెను, ఇతను అవునన్నది కాదనవలెను కాదన్నది అవునవలెను—ఇంతే; సత్యచరిత్ర వ్రాసినట్లవుతుంది." ఈసూత్రాన్ని అనుసరించి ముఖ్యంగా ఆంగ్లేయులను గురించీ భారతీయులను గురించీ స్మిత్తువ్రాసిన వ్రాతలను సవరిస్తే తప్పకుండా యథార్థచరిత్ర తేలునుందని నామనస్సుకు తోచింది. కావలిస్తే మీరు కూడా చూడండి.

సంస్కారం ముందు నడవకుండా సాంఘిక పరిణామం జరగలేదు

సాహిత్యానికీ, సంస్కారానికీ సరిఅయిన జాతీయత వెన్నెముకగా వుండినట్టయితే, ఆసాహిత్య సంస్కారాలవల్ల నిజమైన ప్రయోజనం వుంది

[శ్రీ కొడవటిగంటి కుటుంబరావు]

ఈనాటి ఆర్థిక - సాంఘిక వాతావరణంలో వ్యక్తులు స్వప్రయత్నంవల్ల సాధించేది బహుస్వల్పం. వ్యక్తులప్రతిభకూ ఘనతకూ పూర్వం ఉండిన విలువ ఈనాడు లేదు. నియంతృత్వాలు చలామణీ అయే దేశాల్లోనే నియంతల పటాటోపం ప్రజలకు ఒకనరి కల్పించటానికి తోడ్పడుతున్నదే గాని ఆనియంత, వెనకాల ఎన్నో వేలమంది తలలుచేర్చి పనిచేస్తేనే గాని వ్యవహారం కొండ వెళ్లిపోవటం లేదు.

మనుష్యులు అభివృద్ధికావాలంటే ఈకాలంలో ఉమ్మడిగానే అభివృద్ధికావాలి. ఏదో మిషచూసుకుని కొంతమంది మనుష్యులు చేరి తామంతా ఒకజాతి అనేది గుర్తించి, ఆజాతీయత నాధారం చేసుకుని అభివృద్ధి సాధించాలి.

అనుకోని కొత్తజాతు లేర్పడుతున్నై

అయితే, ఒక చిక్కున్నది. మనుష్యులు ఒకరినించి ఒకరు చీలిపోవటానికి ఏ ఆధారమూ అక్కర్లేదుగాని, కొందరు మనుష్యులు కలిసి తామంతా ఒకేజాతి అనుకోవటానికి ఏదో గట్టిఆధారం కావాలి. ఆ ఆధారం ఎంతబలమైనదైతే ఆ జాతీయత అంతగట్టిగా ఉంటుంది. కొందరుమనుష్యులు కలిసి ఒక జాతి అనుకోవటానికి ఉన్న ఆధారాలన్నీ చూస్తే, ఏఆధారం గట్టిదో నిర్ణయించవచ్చు.

జాతులు సృష్టిలోనే ఏర్పడి, జన్మచేత వ్యాప్తం అవుతున్నవని ఒకసిద్ధాంతం ఉంది. ఈ సిద్ధాంతంప్రకారం నల్లవాళ్లంతా ఒక జాతీ, తెల్లవాళ్లంతా ఒకజాతీనూ; ఆర్యులంటూ ఒకజాతీ, అనార్యులంటూ మరోజాతీనూ; బ్రాహ్మలంటూ ఓజాతీ, క్షత్రియులంటూ ఇంకోజాతీ, వైశ్యులంటూ మరోజాతీ, శూద్రులంటూ వేరోజాతీనూ; సవర్ణులంటూ ఓజాతీ, అవర్ణులంటూ వేరోజాతీనూ. ఆ విభజలు ఒకదానికొకటి అడ్డంరావటమే కాక, ఈజాతులకు గట్టిలేదు. ఎందుకంటే తెల్లవాడికీ నల్లవాడికీ, ఆర్యుడికీ అనార్యుడికీ, సవర్ణుడికీ అవర్ణుడికీ సంపర్కం ఏర్పడి వారిమధ్య సంతానం కలగగానే సృష్టియొక్క నిర్ణయానికే మొప్పంగలిగి మనం అనుకోని కొత్తజాతు లేర్పడుతున్నై.

మతాన్ని పురస్కరించుకుని తెచ్చిపెట్టుకునేదానికి గట్టిలేదు

మతాన్నిబట్టి జాతులు నిర్ణయించటం మరోపద్ధతి. ఈపద్ధతిప్రకారం క్రిస్టియనులంతా ఒకజాతీ, ముస్లిములంతా మరోజాతీ, హిందువులంతా వేరోజాతీ, బౌద్ధులంతా ఇంకోజాతీ — ఈవిధంగా! ఇందులోనూ గట్టిలేదని తేలిపోయింది. క్రిస్టియనులు ఇతర క్రిస్టియనులమీద యుద్ధంచేసుకుని తమతమ విజయంకోసం ఒకేదేవుణ్ణి ప్రార్థించటాన్నిబట్టే ఈజాతీయత పొసగదని తెలుసుకోవచ్చు. పైగా, ఏసూత్రంమీద జిన్నాగారు పాకిస్తాను కావాలంటున్నాడో ఆసూత్రాన్ని పట్టుకుని మిగిలిన జాతులుకూడా ప్రపంచం అంతటా ఏర్పడి జాతివైషమ్యాలు ప్రబలినట్టయితే, త్వరలో ప్రపంచంలో క్రిస్టియనులు తప్ప ఇంకెవరూ మిగలరు! అదీకాక, ఈనాటిప్రపంచంలో మనుష్యులు మతాలు మార్చుకోవటం జాస్తి; ఆపైన మతం మార్చుకోనివారిలోకూడా అనేకమతాలవారికి చెప్పుకోదగినంత మతావేశం లేదు. అందుచేత మతాన్ని పురస్కరించుకుని తెచ్చిపెట్టుకునేజాతీయత గట్టిగా ఉండదు.

వర్గవిభజన ఉండితీరుతుంది

ఒకే పరిపాలనకిందఉన్న జనమంతా ఒకే జాతి అనుకోవటం మరోపద్ధతి. ఈపద్ధతిప్రకారం అమెరికాలో యునైటెడ్‌స్టేట్సు ప్రభుత్వంకింద ఉన్నవారంతా ఒకజాతి, బ్రిటిషుప్రభుత్వంకిందఉన్న జనాభా అంతా ఇంకోజాతి; మనదేశంలో బ్రిటిషుప్రభుత్వాధీనంలో ఉన్నవారంతా మరోజాతి, నైజాములో ఉన్నవారంతా ఇంకోజాతి, మైసూరువారంతా వేరోజాతి! పైన చెప్పిన విభజనలకంటె ఇది గట్టిదనే చెప్పాలి. పరిపాలన అనేది విశిష్టమైన పుట్టుకకంటే, మతంకంటే యథార్థమైనదీ, ఆర్థిక — సాంఘికజీవితంతో అధికమైన సంబంధం [7 వ పేజీ చూడుడు]

★ ★ ఉక్తాలు ★ ★

నిర్వాణం

ఈకామము మూడుపద్ధతులుగా నుండును; ఈమూడును దోషభూయిష్ఠములే. జిహ్వాచాపల్యము, ధనాశ, ఇంద్రియలోలత్వము మొదటితరగతివి. రెండవది అహంకృతియుక్తము; వ్యక్తుల అమృతత్వాపేక్ష ఆత్మలాభము కొరకు భౌతికాధిపత్యముకొఱకు గలుగులోభము మొదలగునవి మూడవతరగతిలో చేరును. వివిధరూపముగు ఈకామమును పూర్తిగా జయించినగనే, జీవితపుబాధలును ఆశాభంగములును పోవును. అట్లు పూర్తిగా కామము జితమై అహంభావము తొలగిన మొదట ఆత్మకు సహజమగు శాంతి శేయము కలుగును; ఇదియే నిర్వాణము, బుద్ధునియుపదేశసార మిదే. హెచ్. జి. వెల్సు.

క్రోధజ్వాల

మానవుని స్వభావమున క్రోధము నైపునకువాలు కలవు. స్వార్థముపై దెబ్బపడినప్పుడు, లేక అప్రియము మాచరింపబడినప్పుడు, లేక ప్రాణమునకు ప్రియమైన వస్తువుపైగాని భావముపైగాని దౌర్జన్యము చూపబడినప్పుడు సర్వప్రాణులందును నిహితమైయున్న క్రోధవహ్ని జ్వాలయై లేచును. క్రోధముయొక్క అతిశయమువలనను దాని అంగగతివలనను ద్వేషమును, ద్వేషజాతమైన కార్యములును పొడమును.

అరవింద ఘోష్.

వయోధర్మం

వొక్క మగవాడే కాదు. మగజాతంతా యిదేవిధము. సృష్టిని పరికించి చూడు. మగనెమలి, కోడిపుంజు, మగపిచ్చుక మొదలైన జంతువులన్నింటికీ వయస్సు వచ్చేటప్పటికి అత్యంతసుందరమైన రోమపుంజమునిచ్చి సుమూపాన్ని కల్పిస్తాడు. యీ మోహనరూపాలు స్త్రీ జంతుజాలము నాకర్షిస్తవి. అయినా, స్త్రీలు సహజసుందరులు గనకనే వయస్సు వచ్చినప్పటికి ప్రత్యేకమైన బాహ్యసౌందర్య చిహ్నాలను గల్పించలేదు వయస్సు స్త్రీల సహజసౌందర్యానికి సహాయపడుతుంది. వున్నవ లక్ష్మీనారాయణ.

ప్రధానలక్షణాలు

మా దేశము శ్రేష్ఠమైనది. మా దేశము యొక్క ఆచారవిచారములు, నీతిసత్కర్మములు, బలవిక్రమములు, బుద్ధిచారిత్రములు, మతకర్మములు, ఇవన్నియు ఉత్కృష్టములు, సాటిలేనివి, ఇతరజాతులకు సాధ్యముకానివి—అను అభిమానము; నా దేశముయొక్క హితమే నాహితము, నా దేశముయొక్క గౌరవముచేతనే నాకు గౌరవము, నా దేశసోదరుల వృద్ధిచేతనే నేను వృద్ధిని బడయగలను — అనువిశ్వాసము; కేవలము స్వార్థముకొఱకే పయత్నింపక దానితోపాటు దేశముయొక్క స్వార్థమును గూడ సాధింతును, దేశముయొక్క మానము, గౌరవము, అభివృద్ధి, వీనికొఱకై యుద్ధము చేయుట దేశవాసియగు ప్రతివానికిని కర్తవ్యము, ఆవశ్యకమైనచో ప్రాణవిసర్జనము చేయుటయు వీరుని ధర్మము — అను కర్తవ్యబుద్ధి: ఇవన్నియు జాతీయభావముయొక్క ప్రధానలక్షణములు.

—అరవింద ఘోష్.

దగ్గు, పడిసెము, గొంతునొప్పి మున్నగు బాధలను నిర్మూలించి రొమ్మును, ఊపిరితిత్తులను కాపాడుటకు
జావా ఆయిల్ దివ్యౌషధము
లక్ష్మీ బ్రాండు
(రిజిష్టర్డు)
జావా ఆయిల్
అన్ని నొప్పులను శీఘ్రముగ పోగొట్టును
అమర్‌చంద్ శోభాచంద్, P. T. Madras

వెలయ్య స్వీయచరిత్ర

శ్రీ రుక్మిణీ నాథ్

ధాన్యం ధర పలుకుతూండడం, నవరసులు ధర ఎలా ఉన్నా మగాళ్లుకూడా ఉంగరాలూ అవీ పెట్టుకోడం సాగించారు. 1703 దగ్గరగా వారగోచీ పెట్టుకుని లోపల బనీను కనబడేట్లు సిల్కుచొక్కా తొడుక్కుని నడుస్తూంటే అదో విధంగా వుండేది. గాంధీగారు వచ్చి యింతిచేసి వెళ్లినా, మన వాళ్లు ఏమిరా కొటా అంటే ఎప్పటా టే అన్నట్టు తిరుసరంగా అంటూ తిరూగయ్యారు. నేను నోమ్ముప్పైరూపాయలు పెట్టి ఓ చేతిగడియారం, పోవరసున్నర పెట్టి— డి చేతి గ్లౌజు కొనుక్కున్నాను. సైకిల్ కూడా కొందామని ప్రయత్నం చేశాను. మెత్తగా రడ్జిలిక్ వస్ అయితే పోతుంది. హాండిల్ బారు నల్లగాకూడా వుంటుంది. సున్నితంగా తొక్కవచ్చు. గానీ, స్పీడ్ రాదు. మేకీ నడిగితే B. S. A. కొనుక్కోమంది. బి. ఎస్. ఏ. జోరుగా పోతుంది. కానీ, హాయిలేదు. యీ రెండూకాన్న 'రాలీ' కొందామనుకున్నాను. చొక్కలింగం షాపుకెళ్లి బేరంచేశాను. అతను సన్ బీం కొనండి. మీలాంటివాళ్లూ కొనకపోతే ఎలాగన్నాడు. తాటాకులు కట్టున్నాడా అనిపించింది. నీకు సైకిలెందుకురా అని అబుల్ గాడు అన్నాడు. ఆ సన్ బీంకు పెట్టే డబ్బు పెట్టి గుర్రబ్బండీ, గుర్రం కొను. నేను తోలిస్తాను. లాభం నీకు అని బసవయ్య అన్నాడు. 'పాతికగలమ్మకు పాతి పెట్టా పెళ్లిగించా' అన్నట్టు నీవు యిలా తగలెయ్యండే ఆగలేవు అని నాయుడు కోపంపడ్డాడు. మేకీతో సైకిల్ కొంటానని చేతిలో చెయ్యి వేశాను. కానీ, నేను అనుకున్న ఏనొక్కటీ భగవంతుడు సాగనీయడు.

చెప్పినట్లు నడుచుకోలేదని బసవయ్యకు గుర్రుగా వుండేది. గుర్రాన్నీ బండినీ కొనలేదని కోప్పడ్డాడు. మనకోసం మన మేలే అని తమ స్వార్థం చెప్పేవాళ్లు ఎంతో గొప్పవాళ్లు. గొప్పవాళ్లంటే నాకు వ్యామోహం గనుక యిన్నాళ్లూ పడి తిరిగాను గానీ, బసవయ్యతో ఆవ్యామోహంపోయింది.

నేలంకండువాలు పైన వేసుకోడం ఫాషనైపోయింది. నేనూ వొటి రెండు కొన్నాను. హోటల్లో తిండి. ఆశ్శీర్వాదంగాడియింట్లో నిద్ర. నాయుడు కొట్లో ఉమేజువారీ. నాయుడు దుకాణంలో నన్ను వుంచి ఎక్కడికో పోయాడు. వాన ముంచుకొచ్చింది. బ్రహ్మాండంగా ఎన్ని గుక్కలో కురిసింది. రోడురోడ్డంతా కికారణ్యం. నేను వేడి పట్టుకురావడానికి లల్లాయిపదాలు [గోంగూరపాట కావచ్చు] పాడుకుంటూ సిగిరెట్టు తీసి అంటించాను. వోఅబ్బాయి వానకు నాని వొచ్చాడు. చేతులు కొంకర్లుపోయినై. సరిగ్గా మాటలాడలేనిదశలో వున్నాడు. 'బీడీ'అని సౌజ్ఞ చేశాడు. నాకు ఎందుకో వితరణకలిగింది. నాయుడు ఏమంటాడో అనిగూడా చూడకుండా బీడీ ఇచ్చాను. నిప్పుపెట్టె ఇచ్చాను. అంటించుకో లేకపోయాడు. నేనే అంటించాను. తృప్తిగా దమ్ముతీసి నాకేసి పొగ వొదులుతూ చూచాడు. అతను చూచిన తృప్తిచూపు నేను జన్మంతా మరవలేను.

పిల్లలు 'గాంధీకిజయ్'అని అరుస్తూ తిరుగుతూండేవారు. మహమ్మదాలీ, గాంధీ మొదలయినవాళ్ల ఫోటోలు 2 రేకులమీద తీయించి, చొక్కాలకు తగిలించుకునేవారు. 'పీడు, కుక్కలతో పోరాడే కూసాతింటాడండీ' అంటూ పాటలు పాడేవాళ్లు. టౌను హాల్లోనూ, తిలక్ చౌకుదగ్గిరా ఎప్పుడూ సభలు చేస్తూ వుండేవాళ్లు. 'సుజలాం, సుఫలాం, మల-య-జశీ-తలాం, సస్యశ్యామలాం-మాతరం-వందే' అంటూ పాటలు పాడే వాళ్లు. చూట్టానికి అదోసరదాగా వుండేది.

నాటకాలు భలే గొప్పగొప్పగా తయారైనై. మైలవరంరాజా వత్తాసే వచ్చాక. మైలవరంవాళ్లు నాటకం ఆడితే ఏం డబ్బు వచ్చేదనీ. అందులోనూ సురజనాయుడు యముడు వేషేవాడు బాబూ. గుండెలు అదురుతూండేవి. నాకు నాటకాల్లో వేషం వెయ్యాలని వుండేది. వొక్కసారి ఆవుప్పులూరి సంకీవరావు పక్కన యాక్టు చెయ్యాలని వుండేది. నాయుణ్ణి అడిగితే, కొబ్బరిలాంటిది తవద్దనీ, రోజా సంగీతం ప్రాక్టీసు చెయ్యమనీ చెప్పాడు. యివాళ తెలుసుకుంటే చిత్రంగా వుంటుంది. కాలకౌశికుడు వేషం వేసిగానీ, చివరికి బేతాళుడు వేషైనా గానీ, డి. వి. సుబ్బారావుపక్క యాక్టు చెయ్యాలని వుండేది.

చేతిలో డబ్బు యెన్నోరోజులు వుండేట్టు లేదు. యీ మేకీమకూతిల్లీ మొదలయిన వాళ్లు జీడిపప్పు వొల్చుకు తింటున్నట్టు తింటున్నారు. యివన్నీ ఆలోచించి ఖాయిదా కొట్టులో గుమాస్తాగా చేరాను.

పొద్దున్నే మెట్టుకాడికి పోయి ఎన్ని బళ్లు వొచ్చాయో చూడ్డమూ, మధ్యాహ్నంకి వొచ్చి- పెద్దలు పాడుతూంటే గమనిస్తూనూ, వేళాకోళం మాటలు అంటూనూవుండి, బళ్లేను ఫలానాఫ్యాక్టరీలోకి అని చెప్పి బయలుదేరడం. కోతలు. లెక్కచూసుకుని, ఆలెక్క షావుకారుకు ఇచ్చి యింటికెళ్లి భోంచెయ్యాలిసుండేది. భోంచేసి చెయ్యగానే మళ్లీ కొట్టుకొచ్చి లెక్కలు చూసుకుని బాకీలకు వెళ్లాలి. రాత్రి 9 దాటాక ఇంటికి చేరాలి. అమ్మయ్యో. నాల్రోజులు చేసేప్పటికి నాఎమికెలు పెటపెట లాడిపోయినై. ఎనిమిదిరూపాయల జీతం. మా పెద్దగుమాస్తా నారాయణమూర్తి గారు ఎప్పుడూ డమ్కాబల్లదగ్గిర ముద్ద కట్టుకు కూచ్చునుండేవాడు. ఎనిమిది రూపాయిలకోసం యింత రెక్కలు విరుచుకుని సున్నంలో కమిక లేకండా పనిచెయ్యాలి అంటే నా నరంగులు తెగిపోయినై. ఎనిమిది కాదు మహాప్రభూ! ఎన్నైయిచ్చినా, నేను ఏమీ చెయ్యలేను. ఐతే నీ కిద రాదు. అది రాదని ఎన్నడూ అనేవిలేదు. షావుకారు ఏదన్నా గమ్మున వూరుకోవాలిసిందే.

షావుకారుగుమాస్తాగా వున్నప్పుడు వోటి కనిపెట్టాను. నాలుగువేళ్లూ నోట్లోకెళ్లాలంటే- పొద్దస్తమానాలు జనం రెక్కలు విరుచుకోవాలిసిందే.

యీరోజుల్లోనే మా అమ్మమ్మ చచ్చిపోయింది. నేనూ వెళ్లాను. కర్మాంతరాలు జరుగుతున్నై. మా తాతయ్య 'ఆం వెళ్లిపోయింది. ఇహ నేను దాటడమే' అంటూండే వాడు. నాలోజులూ అయిపోయినై. అదెప్పుడైతే లేదో — అంటూ గుడ్లనీరు గుడ్ల కుక్కుకునేవాడు. అదివరకులాగా శిగమూరన్నా వేసడం, వుడికిన వులవలు తవుడు కలిపి పశువులకు పెట్టించడం అవన్నీ మానుకున్నాడు. వెంకటప్పడుకూడా ఎవ్వరితోనూ మాట్లాడ్డం తగ్గించేశాడు. అమ్మమ్మపోయిన దినులతో తాతయ్యకూడా అమ్మమ్మవెంటే పడిపోయాడు. ముసిలాళ్లకు ప్రేమహెచ్చు.

ఖాయిదాకొట్టులో మనసు ఖాయిదా అవుతోంది. అనూనాన్యనాకు తప్ప మనకి తీరుబడంటూ వుండదు. ఆరోజునమాత్రం కొస్త మెసలుతుంది ఇది పిలుగాలేదని ఫ్యాక్టరీలో చేరాను. ఫ్యాక్టరీలో పని పరమ నీలు. అటూ యిటూ తిరగడం, నీడపట్టున కూచోవడం. హాల్లన దగ్గిరా, అక్కడా లేని నీ చెయ్యవలసున్నా. ఎప్పుడూ రెండు మూడు జటలుగా పనివాళ్లు దూరంగా ఏనీకీలు తాగడానికో కొట్లో చేరుతారు. పైలుక పైనా బయలుదేరుతారు. నేను ఆణకూలీలను ఏమీ అనేవాణ్ణికాను. 'సీతమ్మ' అనేది వొకతూరి. కనుమలక్కతీతా. జేబుల్లో ఇరుకూ, గుల కొట్లో జవజవా వుండేవి. అదంటే నేను ఏమీ అనేవాణ్ణికాను. అదీ వొకంట నన్ను కనిపెట్టుతూండేది. నేను యీ రెండుచుట్టాగాలూ చేస్తూంటే — వొక రహస్యం కనిపెట్టాను. స్వప్రయోజకుడైన వాడు ఎవ్వరినీ నిందించడు. వొకరిమీదపడి యేడవడం అంతా అప్రయోజకులేను. అవి నారాలు శలవు. చీసలతో బస్తాల్లో ధాన్యం తీయడమూ, పండువాకులుగా కనబడ్డానికి బియ్యానికి రంగువేయించడమూ ఎల్లాగో నాకు తెలుసు.

ఫ్యాక్టరీలో చేరాక నాటకంకంపెనీలో కూడా చేరాను. వేషాలు వేసేవాణ్ణికాను. సాయంత్రంకాగానే ముస్తాబు చేసుకుని దగ్గాగాకంపనీకొట్టుకేసి వెళ్లేవాణ్ణి. అక్కడ కాస్సేపు పిత్తనంచేసి, కబుర్లుచెప్పి, కోడిగాలాడి యింటికి మళ్లేవాణ్ణి. వెంగళ్రాయుడు వేద్దామనీ, ప్రతాపరుద్రీయంలో పిచ్చాడు వేషం వేద్దామనీ వుండేదిగానీ, పైకి అంటే సిగ్గుచేటు అని గుస్సునగా లోపల్లోపల అనుకునేవాణ్ణి.

కంపెనీకొట్టుముత్తంమీదల్లా వీరభద్రరావు నాకు నచ్చాడు. స్నేహితులదగ్గిర ప్రద్దాన్నీ ఎక్కిరించేవాడు. ఆణదానిలాగా నలుగురిలోనూ నమ్రతగా వుండేవాడు. ఆణ వేషాలు వేసేవాడు. బొబ్బిలిలో మల్లమదేవీ, అరిశ్చంద్రలో కలహకంఠీ, చింతామణిలో రాధవేసేవాడు. ఉఫ్ ఉఫ్ అంటూ సిజర్ సిగిరెట్లు ఊదేవాడు. యీయనంటే నాకు గౌరవం కుదిరింది. వొకరోజు రాత్రి కంపెనీ కొట్లోకెళ్లగానే వీరభద్రరావు పలకరించాడు.

"నీకో పనొచ్చిందే"

"ఊం, రానీ"

"చెయ్యాలిమరి. ఉమ్మాఅంటే ఉమ్మా అని లాభంలేదు"

"చెప్పు; నువ్వు చెప్పింది చెయ్యకపోతేగా"

"కొత్త విజయరామరాజు వెయ్యాలే"

"విజయరామరాజా?"

"చివరిసీను"

"నావల్ల కాదండీ!"

"అందుకే అనిందామాట.ఉమ్మా అంటే ఉమ్మా అనాదని"

"నన్ను దానికిందే జమకట్టావా?"

"పోర్షనా, మట్టా? చివరిసీనులో దర్జాగా వుండడం, పాపారాయుడు రావడం, అరవడమున్నా"

"సరే, పోర్షనివ్వండి"

"పోర్షనూలేదు, దిబ్బాలేదు"

నాటకం రేపనగా. నా కెందుకో భయం వేసేది. నాగుండెకాయ టమటమలాగానే కొట్టుకోడం ప్రారంభించింది. అక్కడికీ రాములారిగుల్లో కొబ్బరికాయకొట్టాను. ప్రద్దాన్నీ, శింగినాదం జీలకర్ర అనేవాళ్లు వొక్కసారి నలుగుర్లోకి వొస్తే తెలుస్తుంది వాళ్లపస. రారు. యింట్లో కూచ్చుని ఆడిపోసుకుంటారు. మేకీకి ఫ్రీటిక్కెట్టిచ్చాను. ఫ్యాక్టరీలో శీతమ్మనుకూడా రమ్మని డబ్బిచ్చాను. నాటకంరోజు రాత్రి భోజనం మానేశాను. వీరభద్రరావు అలా చేయడం నాకు తెలుసు. యిప్పట్నించీ దేనికని వెళ్లి పెట్టులో హార్మోనిస్టుపక్కన కూచున్నాను. నాటకం బాగానే వుంది. డబ్బావొచ్చింది. రంగేసుకున్నాక వీరభద్రరావును అడిగాను.

"నీకేం ఫర్వాలేదు. నిక్షేపం నిర్భయంగా వుండు. ఠీవిగా వుండు బస్" సుడారంలో పడుకునివున్నాను. తాండ్రపాపయ్యవొచ్చాడు. నేను నోరెత్తడానికి వీలులేకుండా ఎదుర్రొమ్ములమీద ఎక్కాడు. నేను ఆడియన్సుకేసి నిర్భయంగా నవ్వాను. గొల్లుమన్నారు. తాండ్రపాపయ్య రావణా కేకలు పెట్టి నామీద సవారీకొట్టాడు. ఇంకా తెరవెయ్యలేదు. నన్ను వొదిలాడు. నిర్భయంగా లేచి, ఠీవిగా స్టేజిమీద నడవడం మొదలెట్టాను. పాపారాయుడు, నేను చచ్చాడని పద్యాలు దంచుకున్నాట్ట మరీ. అవి యీలలు కావు. గోలకాదు. వొచెప్పు నా నుదురుమీద తగిలింది. పూసలకోటు అవీ నూరానికి బావుంటయ్ గాని, బాబో మహ గబ్బు. అది మొదలుకునీ నాటకాలుమాస్తమే మజాగానీ, అట్టంకాదని ఊరుకున్నాను.

మామూలుగా నటులందరికీ వొకటే విషయం. అల్లాగైతేగాని ఆక్టర్లనరు. నేనూ చాలా అనుభవంమీద ఇది గమనించాను. గోష్ఠిమీదా, యిళ్లల్లోనూ యాక్టు చెయ్యాలి. స్టేజిమీదమాత్రం పాడాలి ఇదీ తంతు.

ఆరోజున అల్లరి మేకీకళ్లారా చూసింది. మన తప్పులేందే దేవుడుకూడా మన్నేమీ చెయ్యలేడు. మెహర్బానీకి శీతమ్మయుండకు డబ్బిచ్చి రమ్మన్నాను. అది వొచ్చి జరిగిన అల్లరంతా ఫ్యాక్టరీ అంతా ఊదింది. నలుగురూ నవ్వడం మొదలెట్టారు. మా మేనేజరు ఆడాలో వుందిట అది. దానికి నేను డబ్బిచ్చిన సంగతి బైటకొచ్చి నామనస్సును చాలా కలతపెట్టింది. ఫ్యాక్టరీలోంచి నన్ను కొప్పడి వెళ్లకొట్టారు. ఫ్యాక్టరీవాగు పైకి అన్న కారణమా? కారణాని కేముంది? ఆలిమీద కోపం రొస్తే యీలకూరలో వుప్పెక్కువ!

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

"అవునుగదా? నీయిల్లు బంగారమయిపోను, నువ్వూ అలాగే అన్నావుకదా"!

"అనక?"

గోవిందమ్మ చురుగ్గా చూడగా, నారమ్మ గంభీరంగా చూసింది.

తరవాత గోవిందమ్మ యేదో అనబోగా అడ్డునచ్చి "తిరపతమ్మ కూతురు అందగత్తె అనుకో, రంభే అనుకో, మూడెకరాల పల్లమూ, రెండెకరాల తోటలూకూడా వున్నాయనుకో, అయితే మాత్రం, నలుగురు పిల్లలు గదా, రత్నాలు గదా, వాళ్లని పాడుచేసుకుంటూ ఉంటే నాకొడుకూ?" అని నారమ్మ సాగతీసుకోగా "కాదూ?" అంటూ గోవిందమ్మ శ్రుతి కలిపింది.

అది పాటకు డొక్కవిసురు విసరగా దానిమీద ఫిడ్లరు ఒక్క కస్సావేసినట్టుంది.

ఒక్క క్షణం యిద్దరూ వూరుకున్నారు.

ఎవరికి వారే రెండవటివారు మాట్లాడతారని యిద్దరూ వొక్క క్షణం ప్రతీక్షించుకున్నారు.

చివరికి నారమ్మ వాలకం కనిపెట్టి "ఆస్తిలేనివాడా, చక్కనివాడు కాడా, వయసు మళ్లినవాడా, పెళ్లాడాలనుకుంటే యిన్నాళ్లెందుకూ? చుక్కమ్మపోయి నాలుగేళ్లూరుగున్నవాడు, మాయ తిరపతమ్మకోసం ఆ కొంగని పెళ్లాడతాడా తిమ్మన్నా?" అనడిగింది గోవిందమ్మ.

"అదీ మాట. కష్టసుఖాలు తెలిసినదాగవు కనక నువ్వనగలిగావిది. అయితే, దానిమీద నాకొడు కేం చేశాడో యెరుగుదువా?"

"చెప్పవూ?" అంది ఆత్రంగా గోవిందమ్మ.

"తిరపతమ్మ యిలా ఆ నేటప్పటికి పెరుగు తప్పేలా పట్టుకుని గుమ్మంలోకి వచ్చిందట కూతురు; కాని, వులక లేదంట పలక లేదంట, మనిషికేసి చూడనేనా చూడలేదంట, చర్రున బండీతిప్పేసి, మేఘాల మీద యెగిరి వచ్చేశాడంట నాకొడుకు"

చకిత అయి "మా భాగు" అని మాత్రమే అనగలిగింది గోవిందమ్మ.

"అది మొదలు దానికేసి చూడ్డమే మానేశాడంట. చేతగానివాడనుకున్నావా యేమిటే నాకొడుకూ?"

నారమ్మ యిలా అడుగుతూ వుండగానే "గోవిందమ్మగారూ" అని పిలుపు వినవచ్చింది.

"అంబా" అని పక్కనే వున్న లేగ దూడ పలికింది.

"ఆ వొచ్చింది, కళ్లేసి వస్తా" నంటూ గోవిందమ్మ దొడ్డిగుమ్మంకేసి. చకచకా పోయింది.

ఊళ్లో ముచ్చట్లు

ప్రమాదో ధీమతామపి అన్నారు. ఎంతవాడికైనా పొరబాటు వస్తుంది. కాని, మొదటిసారి ప్రమాదంవస్తే పొరబాటు అంటారు. రెండోసారికూడా అయితే గ్రహపాటు అంటారు. అంతకుమించి అనేకపర్యాయములు లోపాలు వస్తూఉంటే అలవాటు అంటారు. ఈవిధంగా, పొరబాటు, గ్రహపాటు అయి, ఆఖరుకు అలవాటు అవుతుంది. ఈ మూడుమాటలను మూడువిధములైన సందర్భాలలో వాడుతూఉండాలి. మన తెలుగు భాషవలెగాక, సంస్కృతంలో ఏకవచనం, ద్వివచనం, బహువచనం అని మూడువచనాలు ఉన్నాయి. "రామః"అంటే ఒక రాముడు అని అర్థం. రామౌ అంటే ఇద్దరు రాములు అని అర్థం. రామాః అంటే అనేక రాములు అని అర్థం. ఆ దేవిధంగా పొరబాటు అనేది ఒక్కపర్యాయంజరిగే ప్రమాదం. గ్రహపాటు అనేది రెండుపర్యాయములు సంభవించిన ప్రమాదం. అలవాటు అనేది అనేకపర్యాయములుజరిగే ప్రమాదములకు ఉపయోగించాలి. కాని మా పరబ్రహ్మం యీ వ్యాకరణ సూత్ర ప్రకారంగా ప్రమాదశబ్దం ప్రయోగించడు. ఎప్పటికప్పుడు"పొరబాటయింది"అంటాడు. అదే నాకు తలనొప్పిగా ఉంటుంది.

నేనైతే యీ తలనొప్పి ఏదోవిధంగా భరిస్తాను, మా పరబ్రహ్మానికి తలనొప్పివస్తే ప్రపంచం తలక్రిందులు చేస్తాడు. తలపగిలిపోతోంది అంటాడు. పగిలి ముక్కలు కాకుండా బాగా తలపాగాలాగున తలచుట్టూ కట్టుదిట్టంగా పెద్దబట్ట ఏదైనా-సుందరమ్మగారి సిల్కుచీరైనా సరే - చించకుండా చుట్టమంటాడు తల ఊడిపోయేటట్లుగాఉంది గనుక ఊడిపోకుండా చేతులతో అదిమి నొక్కండి అంటాడు. ఆయనకు ఇదివరకు ఇంత విపరీతమైన తలనొప్పి ఎప్పుడూ లేదు. ఇటీవల నెలరోజులనుంచీ ఎక్కువైంది.

ఏదో ఆహారవిహారలోపం లేకపోతే, యీ దేహానికి యిన్నివ్యాధులు రావు. ఏదో ఆస్తిని అక్రమంగా భుక్తపరచుకుంటేనేగాని వ్యాజ్యాలు రావు. పోరంబోకులు దున్ని సాగుచేస్తేనేగాని, "బి" ఫారం కేసులు నెత్తిమీదకురావు. పరబ్రహ్మంగారి తలవ్రాత కాకపోతే, ఆయన కెందుకు యీ తలబాధలు రావాలి-అగ్ని నిప్పువంటిమనిషి — పోరంబోకులు దున్నేటటువంటి అల్లరి చిల్లరరైతు కాడు. ఎంతో నియమంగా దుష్టులకు దూరంగా తొలగి ఉండే శిష్టుడు.

అయితేమాత్రమేం? అట్లా దూరంగా తొలగిఉండడంవల్లనే యీఅవస్థ వచ్చింది. ఆసంగతి ఆయన గ్రహించడంలేదు. పదేళ్లనుంచీ కాఫీతాగుతూ ఖులాసాగా కాలక్షేపం చేస్తున్నాడుగదా. హఠాత్తుగా నెలరోజులనుంచి, కాఫీ చాలా చెడ్డవస్తువనిన్నీ అటువంటి దుష్టపదార్థానికి దూరంగా తొలగి ఉండాలనిన్నీ దానిని తాగకుండా, తాకకుండా కాఫీహోటలులలో తాను అడుగుపెట్టకుండా, కాఫీని తనయింట్లో అడుగుపెట్టనియ్యకుండా, అసాధ్యమైన ప్రతిజ్ఞచేసి అసాధ్యమైన యీతలనొప్పి నెత్తిమీదకు తెచ్చిపెట్టుకున్నాడు. కాఫీ తాగేవాళ్లందరూ. హరిజనులనే ఆయన కిప్పుడు అభిప్రాయం. వాళ్లందరూ పరబ్రహ్మంగారికి చెప్పరానివాళ్లు. కాఫీ అంటే అంటరానిదైంది. కాని, కాఫీ అంటే తలనొప్పి యితనికి ఏనాడు పుట్టిందో, ఆనాడే యీతలనొప్పి తయారైంది.

కాఫీగింజలఖరీదు రెట్టింపు అయిందన్నాడు. దానిలోకి చక్కెర వెయ్యాలంటే, దాని వెలకూడా ఎక్కువయిందన్నాడు. ఇంట్లో అందరూ తాగితే ఎట్లా భరించేదన్నాడు. ఈవ్యసనం ద్రవ్యనాశనం గనుక విడిచిపెట్టాలని ఒట్టుపెట్టుకొన్నాడు. కాని అది దుష్టవస్తువని దూరంగా తొలగినందుకే దురవస్థ పాలైనాడు.

ఇందులో పరబ్రహ్మంగారు చేసిన తప్పుపని యేమిటి? ఎందుకీ యమబాధపడాలి? ఈ విషయమే మొన్న పరబ్రహ్మంతో ప్రస్తావిస్తే, నామాట అందుకొని, సుదర్శనంగారు అన్నారు. "ఆరంభింపరు నీచమానవులు,... ఆరంభించి పరిత్యజింతురురు విఘ్నాయాన సంత్రస్తు మధ్యముల్" కాఫీ కానివ్వండి. ఇంకేదైనా కానివ్వండి ఒకసారి ఆరంభించిన తర్వాత అట్లా విడిచిపెట్టడంమంచిదికాదు. కాఫీగింజల వెలహెచ్చిందనిన్నీ, చక్కెర వెల ఎక్కువైందనిన్నీ, ఏవో ఇటువంటి ఆటంకాలు విఘ్నాలు వచ్చాయనిన్నీ, విషాదంపొంది చాలించడం, చాలాతప్పుపని. యుద్ధవ్యూహములను ధనుర్విద్యను అనేక సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా అభ్యాసం చేసిన అర్జునుడు ఆఖరుకు కురుక్షేత్రంలోకివచ్చి అన్నదమ్ములైన అరివీరులతో యుద్ధంచెయ్యడం అక్రమమని గాండీవం కిందపెట్టితే గౌరవిస్తారా ఎవరైనా? ఆరంభించి అభ్యాసంచేసిన అలవాటును విడిచిపెట్టితే ఆవేదనపడకతప్పదు. అటువంటి అలవాటును తప్పించినప్పుడే ఇటువంటి గ్రహపాటు వస్తుంది. ఈగ్రహపాటులోనే మధ్య మధ్య ఎడబాటు సహించలేక పొరబాటున చాటుమాటుగా నయినా, ఒప్పుతప్పులు తెలిసి జ్ఞానికూడా, ఒకకప్పు స్వీకరింపకతప్పదు. ఈవిధంగా పొరబాట్లు చేసి చేసి, పురుషుడు కర్మవిమోచన పొందాలి. ఇదే కాఫీ రహస్యసారం. అలాంటిదే సంసారం. నిస్సారమని ఒక్కసారి గానవ్యయించకూడదు. గార్హస్థ్యంలోనుంచి వానప్రస్థంలోకి వెళ్లి, ఆటుపిమ్మట కాషాయవేషంలోకి వెళ్లాలి. అట్లాగే కాఫీ కషాయంలోనుంచి ఇంకో కషాయంలోకి మారకుండా, సరాసరి కాఫీసన్యాసం చెయ్యడానికి వీలులేదు. కనుక ప్రస్తుతం పరబ్రహ్మానికి ఏదైనా కషాయమిస్తేనేగాని యీతలనొప్పితగ్గదు" అన్నాడు.

భావసంచారి

జనరల్ డిగోల్, జనరల్ జిరోలమధ్య ఒడంబడిక కుదరగానే లండన్లోని ఫ్రెంచి నేషనల్ కమిటీని రద్దుచేసి వేస్తారని తెలుస్తున్నది.

* * *

బోర్డియోలో వున్న పాఠశాలలన్నింటినీ మూసివేయవలసిందనీ, బాలబాలికలను అక్కడ్నుంచి ఖాళీచేయవలసిందనీ లావల్ ఉత్తరువుచేశాడు.

* * *

మిత్రసేనలు ఇటలీపై దండయాత్ర జరుపుతవనే భయం ఎక్కువ అవుతున్న కొద్దీ, జర్మనీలో వున్న తమ కార్మికులందర్నీ ఇటాలియన్ ప్రభుత్వం, దేశీయయుద్ధప్రాంగణాన్ని ఇటలీ బలపరుచుకోదలచి, త్వరత్వరగా స్వదేశానికి పంపిస్తూవుంది.

* * *

1937 వ తరగతికీ, 1938 వ తరగతికీ చెందిన సైనికదళాలను, అంతకుపూర్వంనుంచీ వున్న మరికొంతమంది పాతపటాలాలను రద్దుచేసివేసింది స్పానిష్ప్రభుత్వం.

* * *

డాక్టర్ అంబేద్కర్ గారు ఇదివరలో "పాకిస్థాన్ నుగురించిన సమాలోచనలు" అనే ఒకగ్రంథం వ్రాసివున్నారు. వారు తిరిగీ పాకిస్థానాన్నిగురించి మరొక గ్రంథం వ్రాస్తున్నట్టు తెలుస్తున్నది.

* * *

నేషనల్ డిఫెన్సు కౌన్సిల్ సమావేశాలు న్యూఢిల్లీలో జూలై 1,2,3 తేదీలలో జరుగుతాయి.

* * *

బ్రిటన్ యుద్ధవ్యయం దినానికి 140 లక్షల పౌనులవరకూ పెరిగిందని ప్రభుత్వకోశాధ్యక్షులు సర్ కింగ్స్లేవుడ్ గారు ప్రకటించుతూవున్నారు.

* * *

జావాలో జపాన్ సేనలకు సర్వసేనానిగా కుమకిచిగారు నియమింపబడిరి.

* * *

జపాన్ముఖ్యపట్టణమగు టోకియోలో నాకాదళోత్సవసందర్భమున శత్రువిమానదాడులను ఎదుర్కొనుటకు సర్వసన్నాహములు చేయబడినవి.

గృహ వైద్యం

(2-వ పేజీ తరువాయి)

నిర్ణయించవలెను. విషపదార్థములు తినిన వుబ్బు కలుగును. మందులలో కొన్ని శరీరమునకు పడకపోయినగూడ వచలు వుబ్బును (ధత్తూరకి)

ఒకప్పుడు తల్లులు తిను ఆహారములో విటమినులు లేకపోవుటవలన పాలుతాగెడి పిల్లలకు (చంటిపిల్లలకు) యీవ్యాధివచ్చును.

చికిత్సప్రారంభించుటకు ముందు రోగి తీసుకొనెడి ఆహారమును తెలుసుకుని మార్చు చేయవలెను. తవుడులో విటమినులు వుంటవి గనుక సంజువ్యాధిలో మరబియ్యము మాని తవుడువుండు దంపుడుబియ్యము తినవలెను. పాలు, నారింజరసము చిక్కుడు వగైరా పదార్థములను వాడవలెను. సంజుకూరలను చేపుడుచేయక వుడుకపెట్టి వార్చక తినవలెను. మలబద్ధము, అల్పాచమూనము తక్కువ అగుచువుండును గనుక మందుల నివ్వవలెను.

పునర్నవ (గలిజేరు) 6 తు
గోక్షురు (పల్లేరు) 6 తు
కటుకరోహిణి 60 గ్రైయిన్లు } ఆరుమోతాదులు

12 ఔన్సులు, నీరుపోసి ఆరుఔన్సులు అగువరకుల కాచి దినమునకు అవసరమునుబట్టి రెండుగాని లేక మూడుపర్యాయములుగాని తీసుకొనవలెను.

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు
మెహతా కంపెనీవారి
సుందరి ఎలిగ్జిర్
SUNDARI ELIXIR
ఋతుదోషములకు దివ్యౌషధము. శ్రేష్ఠమైన ఆయుర్వేద, అలోపతిమందు దినుసులతో తయారుచేయబడినది. సుప్రసిద్ధ వైద్యులచే వాడబడుచున్నది.
కెమిస్టు లందరివద్ద దొరుకును
K. S. Mehta & Co, Madras.
హైదరాబాదు ఏజంట్లు:
పెంట్రలు మెడికలుస్టోర్సు, సికిందరాబాదు.

కుష్టు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు
గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము,
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

= మెర్సోల (రిజిస్టర్డు) =
ఎంతకాలము నుండి నిలిచియున్నను ఒకరోజుకే బహిష్టు సక్రమముగా యగును. గర్భనిరోధమునకు గ్యారంటీ. పోస్టేజితో సహా రు. 2-8-0 జాబులు ఆంగ్లమున వ్రాయుడు
Dr. B. K. BHADURY
SIRAJGANJ, (A. W.) BENGAL.


ఆరోగ్యానికి, దారుఢ్యానికి వెన్నెముకే మూలాధారం. శుక్రసంజీవన్ వెన్నెముకలో కలియు నరాలకు, మెదడుకు మంచి గుణమిచ్చును.

ఎంత సంతోషంగా ఉన్నాడు!

యౌవనదశలో మంచి ఆరోగ్యంగా వున్నవారు ఎంత సౌఖ్యంగా వుంటారు! అశ్రద్ధ, దురలవాటులవలనే, చాలామంది ఆరోగ్యం చెడిపోతుంది. జీవశక్తి నశిస్తుంది. శుక్రసంజీవన్ ధాతుపుష్టికి అపూర్వమైన ఆయుర్వేదౌషధము. అతిచురుకుగా పనిచేయు ఔషధాహారమిది. మందుకూపకంగా యిది నరాలనుబాగుచేసి, బలం పట్టించును, ఇంద్రియనష్టమును ఆపుతుంది. గుండెకు బలం పట్టునట్లు చేస్తుంది. ఆహారంగా, యిది రక్తాన్ని, అస్థిసారాన్ని వృద్ధిచేస్తుంది. కండరాలను బలపరుస్తుంది. శరీరానికి దారుఢ్యత కలిగించి, జీవశక్తిని చేకూరుస్తుంది.

శుక్రసంజీవన్
యౌవన ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తుంది.


అధ్యక్ష—డాక్టర్ జోగేశ్ చంద్రఘోష్, ఎం. ఏ. ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) భాగల్ పూరు కళాశాల రసాయనశాస్త్రోపాధ్యాయులు.

అష్టాంగ లవణ్ జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది. జీవశక్తి తక్కువగా నున్న వారందరికీ, సాధారణంగా, జీర్ణకోశ బాధలు వుంటూనేవుంటై. అందుకని శుక్రసంజీవన్ కొనేటప్పుడు అష్టాంగలవణ్ కూడ కొనుక్కొనండి. అది త్వరలో గుణం కలిగిస్తుంది.

సాధన ఔషధాలయ—ఢక్కా.
ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధముల తయారుచేయునారు.
బ్రాంచీలు, ఏజన్సీలు: ఇండియాలోను, విదేశాలలోను కలవు.
మద్రాసుబ్రాంచి:—17-ఏ, బ్రాడ్వే: : మైసూరుబ్రాంచి:—115, సంశపేట.

ఆంధ్ర, దత్తమండలములకు, నైజాంరాష్ట్రములకు సోల్ ఏజంట్లు:
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్టు,
రేపల్లె (గుంటూరుజిల్లా). అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.
B S A-72.

సంతానము తప్పక కలుగును
మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతానబిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో యేడుమోతాదు లుండును.
వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.







(1) అమెరికన్ ఆయుధ దళాలను అధ్యక్షులు రూజ్‌వెల్ట్ తనిఖీ చేస్తూవున్నారు (2) సిసిలీలోని పాల్మీరో రేవు పట్టణంపై మిత్రవిమానాలు ప్రచండదాడిని గావించినవి. అక్షరాజ్యాల నావలకుదారుణమైన నష్టం కలిగింది. (3) బిస్మార్క్ సముద్ర యుద్ధంలో జపాన్ నావలను మిత్రవిమానాలు ధ్వంసంచేసి వేసినాయి. ఒక జపాన్‌నావ మునిగిపోతూవున్న దృశ్యంఇది.

ఆత్మబలి

[నవల]

శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

15

తాను కృష్ణుడై, తనని రాధని చేసి సుఖపెట్టదలిచి వున్న తిమ్మన్న లీలావిలాసాలు వింటూంటే మధ్య వచ్చి విఘ్నం కలిగించి నందుకు పాలికొప్పు మీద చాలా విసుక్కుంటూ వెళ్లి, అయిదు నిమిషాలయినా పూర్తి కాకుండానే మళ్లీ వచ్చేసింది గోవిందమ్మ; కాని అక్కడికే యెంతో ఆలస్యమయిపోయిన ట్టూరుగాపడుతూ "నిన్నొక్కర్తెనీ కూచోపెట్టాను పాపం" అని నారమ్మకి అపచారాలు చెప్పుకుని "మొన్న నేచేసుకున్నాను, రెండు జిలేబీలు పట్టానా, అత్తా?" అని బుజ్జగిస్తూ అడిగింది.

"వద్దమ్మా, వ" ద్దంది నారమ్మ.

"రెండే కాదూ?......పోనీ, వొక్కటి" అని కొసిరింది గోవిందమ్మ.

"సగం కూడా వద్దమ్మా! యూపరిసెలూ, వుండెదు పనసతొనలూ ముందు పెట్టి తినీదాకా దేవుళ్లాడింది తిరపతమ్మ. తిన్నాను వచ్చా, నంటే" అని తన అశక్తత కనపరిచింది నారమ్మ.

గోవిందమ్మకి తృప్తి కాలేదు.

పైగా, నారమ్మ, తిరపతమ్మ పెడితే తినడమూ,తను పెడతానంటే వద్దనడమూ-ఇది చూసి చాలా కించపడిపోయిం దామె.

దాంతో "అయితే, పంచదార వేసి కసిన్ని పాలచుక్కలు తెస్తా" నంది,పుచ్చుకుంటే గాని వల్లకాదన్నట్టు చూస్తూ.

అది గ్రహించి "సుక్కేడు తీసుకురా" అంది నారమ్మ.

గోవిందమ్మ బయలుదేరింది.

"సుక్కేడంటే సుక్కేడే సుమా" అని వెనకనించి కొసిరింది నారమ్మ.

పాలు తీసి పంచదార కలిపి,ఆచేత్తోటే తోడుకూడా పడేసి చక్కా వచ్చింది గోవిందమ్మ.

"ఎక్కడికి వెళ్లినా నీవంటి వయసుపిల్లలిలాగే అదనీ యిదనీ ఫలహారాలు పెట్టి బతిమలాడతారు తినమని. ముసిలిదంటే దయేనమ్మ మీ కందరికీని" అని మొదట మెచ్చుకుని, తరవాత, చప్పరిస్తూ; లొట్టలువేసుకుంటూ, మధ్యమధ్య మట్లాడుతూ పాలు పుచ్చుకోసాగింది నారమ్మ.

"తిమ్మన్నకోసమే చేసింది తిరపతమ్మ అరిసె" లం దామె.

"ఆ" అంటూ మళ్లీ చకిత అయింది గోవిందమ్మ.

"నాలుగు దినాల కోపిండివంట చేస్తుంది. మధ్యమధ్య పాలకావిళ్లవాళ్లచేత రాజమహేంద్రంనుంచి కూడా తెప్పించుకుంటూ వుంటుంది."

"తిమ్మన్న మాట్లాడకపోయినానా?"

"పట్టుకువెళ్లి తిమ్మన్నకి పెట్టేదాకా నా ప్రాణాలు కొరికేస్తోంది"

"పుచ్చుకుంటున్నాడా?"

ఈమాట అడిగినప్పుడు గోవిందమ్మ గుండెలు కొట్టుకున్నాయి.

"నామాట తీసెయ్యలేకా" అంది నారమ్మ.

ఇది వినగానే గోవిందమ్మ వొళ్లు మండిపోయింది; కాని వెంటనే శాంతించి, అప్పటికి "అన్నెందుకూ బలవంతపెట్టడం?" అని చులాగ్గా అడిగింది.

"తిమ్మన్న యేంచేసినా నాకేమీ అక్కర్లేదు సుమా" అన్నట్టూ "నీశ్రేయస్సు కోరే చెబుతున్నా" నన్నట్టూ నారమ్మకి స్ఫురించాలని "మధ్యని నీ కెందుకూ కష్టం?" అని కూడా అడిగిం దామె.

అయినా నారమ్మ నిజమే గ్రహించేసింది.

వెంటనే గోవిందమ్మ రెండు చేతులూ పట్టుకుని "చూశావా? చూశావా అంట. నా కొడుకూ సరిగా యిలాగే అడిగాడు. మీ యిద్దరిదీ వొకటే మాటా. వొకటే పలుకూ, వొకటే చూపూ, వొకటే తపనాను. నాకు నచ్చింది కాదూ? వెంకితనమే, గాని తిరపతమ్మ కెంత తెలీవేదీ? నాకిప్పుడు బాగా తెలిసింది. నాకొడుక్కీ తిరపతమ్మ సంగరామూ తెగదు. తెగదుగాక తెగదు" అంది నారమ్మ, రెండు చేతులూ విసురుకుంటూ.

గోవిందమ్మ ఉలిక్కిపడింది.

అది గ్రహించి "తిరపతమ్మవూ సిక నా దగ్గిర తే" వద్దన్నాడు నా కొడుకు. "తెస్తే నీతో మాట్లాడ" ననేశాడు కచ్చితంగా. బంగారుతండ్రి కాదూ తిమ్మన్న? తిరపతమ్మ కోసం నాకికి కోపం తెప్పించుకుంటానా నేను? "వద్దమ్మా వ" ద్దని తిరపతమ్మ మొహంమీద తీవ్రప్రాతికూల్యం కనబరిచినట్టే కనబరిచి, చివరికి "ఇం కెందుకూ తిరపతమ్మా గిసపతమ్మా?" అంటూ మూతి బిడాయించుకుంది నారమ్మ.

ఈమాట కూడా తనమీదికే వెళ్లివుండడం సుర్తించుకుని, గోవిందమ్మ, మళ్లీ వులిక్కిపడింది; గాని, వేడివేడి కాఫీలో చేదుకంటే స్వాకే యెక్కువయినట్టు,యీమాట అంతకంటే ప్రియమే యెక్కువయి తనకి నిర్భీతానందమే కలిగింది.

"ఇది విన్నావా మరి?" అని మళ్లీ అందుకుంది నారమ్మ. [6వ పేజీ చూడుడు]

కథలు - గాథలు ★ ★ శ్రీ దిగవల్లి వెంకటశివరావు

మహాభారతంలో ప్రక్షిప్తాలు

అల్బెరూనీ రష్యాదేశానికి ఆసియా దేశానికీ మధ్యవుండే నేడు 'ఖైవా' అని వ్యవహరింపబడే "ఖ్వారిజం" లేక "చోరాస్మియా" దేశరాజుకు అంతరంగిక మంత్రిగా వుండేవాడు. ఆఫ్ఘను రాజైన మహమ్మదు ఘజనీ ఆరాజ్యాన్ని జయించి ఆరాజకుటుంబాన్నీ అల్బెరూనీ మొదలైనవారినీ రాజకీయఖైదీలుగా పట్టుకుని తాను దండయాత్రలు చేస్తూవున్న హిందూదేశానికి ప్రవాస మంపాడు.

అల్బెరూనీ క్రీస్తుశకం 1017 మొదలు 1030 వరకూ 13 సంవత్సరాలు హిందూదేశంలో పశ్చిమోత్తరభాగంలో బహుశా కాశ్మీరప్రాంతాలలో వున్నాడు. ఘజనీ చనిపోయినతరువాత ఆయిన కుమారుడు ఆఫ్ఘనిస్థానానికి రాజైనప్పుడు అల్బెరూనీ చాలా గౌరవం పొందాడు. అల్బెరూనీ అరబ్బీ భాషలో మహావిద్వాంసుడు. జ్యోతిశ్శాస్త్రంలో అఖండుడు. హిందూ గ్రీసు జ్యోతిష సిద్ధాంతాలు ఆయనకు కరతలామలకాలు. ఆయన హిందూదేశంలో ప్రవాసం అనుభవిస్తూ వూరికే కూచోలేదు. ఈ దేశపు పండితులతో స్నేహంచేసి వారిద్వారా మన వేదశాస్త్రపురాణేతిహాసాలను వేదాంతమార్గాలను ఆచారవ్యవహారాలను బాగా తెలుసుకుని అనుమానాలు కలిగినప్పుడు మళ్లీ పరిశోధించి తిర్కించి హిందూదేశవిజ్ఞానాన్ని గురించి అరబ్బీ భాషలో ఒక ఉద్గ్రంథాన్ని రచించాడు. దానిని ఎడ్వర్డు సచావు అనే జర్మనువిద్వాంసుడు ఇంగ్లీషులోకి అనువదించాడు. హిందూదేశ పూర్వచరిత్రరచన కుపయోగించే ప్రమాణగ్రంథాలలో ఇది ఒకటి.

మహాభారతాన్ని గురించి అల్బెరూనీ తన గ్రంథంలో వ్రాసిన సంగతులనుబట్టి చూడగా ఆయనతరవాత మహాభారతంలో కొన్ని మార్పులు జరిగినట్లు స్పష్టంగా కనబడుతున్నాయి.

1 అల్బెరూనీకూడా మహాభారతంలో 18 పర్వాలున్నట్లు చెప్పి వాటిజాబితాను యిచ్చాడు గాని అందులో ఆదిపర్వం పేరు లేదు. ఆయనయిచ్చిన జాబితాలో మొదటిపర్వము సభాపర్వమే! తరవాత ఆరణ్యవిరాట ఉద్యోగ భీష్మ ద్రోణ కర్ణ శల్యపర్వాలదాకా ఇప్పటివరసలోనే వున్నాయి వాటి తరవాత "గదాపర్వమ"నే ఒక పర్వాన్ని పేర్కొన్నాడు ఇది భీమదుర్యోధనుల మధ్య జరిగినగదాయుద్ధాన్ని వర్ణించేపర్వం ఇప్పుడిది శల్యపర్వంలో ఒక ఆశ్వాసంగా వుంది ఈమార్పు ఎప్పుడు జరిగిందో తెలియదు దీని తరవాత ఇప్పటి సౌప్తికపర్వం వున్నది దాని తరవాత మళ్లీ "జలప్రదానిక పర్వం" అనే ఒకకొత్తపర్వంపేరు కనబడుతూవుంది యుద్ధంలో హతులైనవారికి తర్పణాలు ఉదకదానాలూ చెయ్యడాన్ని వర్ణించుపర్వం ఇది ఇప్పుడీభాగం స్త్రీపర్వంలో ఒక ఆశ్వాసంగా వుంది దీని తరవాత ఆయనజాబితాలో కూడా ఇప్పటిలాగనే స్త్రీ పర్వమూ శాంతిపర్వమూ వున్నాయి కాని శాంతిపర్వం తరవాత ఆయన జాబితాలో అనుశాసనికపర్వం లేదు అశ్వమేధ పర్వంవుంది దాని తరవాత ఇప్పటిలాగ ఆశ్రమవాసపర్వమూ మౌసలపర్వమూ కాక అల్బెరూనీజాబితాలో అశ్వమేధపర్వంతరవాత మౌసలపర్వము, దానితరవాత ఆశ్రమవాసపర్వము వున్నాయి మహాప్రస్థానికపర్వము స్వర్గారోహణపర్వమూ అల్బెరూనీజాబితాలో కూడా లేడాలేదు

అల్బెరూనీ శాంతిపర్వములో 24 వేల శ్లోకాలు వున్నాయని రాజధర్మ - దానధర్మ ఆపద్ధర్మ - మోక్షధర్మాలనే -నాలుగుఆశ్వాసాలున్నాయనిన్నీ కూడా పేర్కొన్నాడు ఈఆశ్వాసాలపేర్లు సరిగ్గా పర్వానుక్రమణికలో వున్న ఆశ్వాసాలకూ సరిపోతూ వున్నవి అందువల్ల ఇప్పటి అనుశాసనిక పర్వం అల్బెరూనీనాటి శాంతిపర్వంలో చేరివున్న దనడానికి వీలులేదు అప్పటి శాంతిపర్వంలో మెల్లిగా అనేకవిషయాలు చేర్చి ఈమార్పులతో పెద్దదైనదాన్ని శాంతి అనుశాసనికపర్వాలు అని రెండుగా విడదీసినట్లు ఎంచుకోవాలి గదాయుద్ధపర్వాన్నీ జలప్రదానికపర్వాన్నీ పర్వాలలోనుంచి తగ్గించి ఆశ్వాసాలుగా మార్చివుండాలి బ్రహ్మశ్రీ వేదం వేంకటాచలయ్యగారు చాలా కష్టపడి మహాభారతాన్ని పరిశోధించి ఈమార్పులను గురించి ఇంగ్లీషులో ఒక ఉద్గ్రంథం వ్రాశారు.

మహాభారతం ప్రారంభంలోను ప్రతి పర్వంచివరనూ పర్వానుక్రమణిక లనే విషయసూచికలున్నాయి.అయితే ఇప్పటిమహాభారతంలో కొన్నిపర్వాలలో ఈపర్వానుక్రమణికలకూ పర్వాలలో కనబడే విషయాలకూ సంబంధం లేకుండా వున్నది గ్రంథంలో కనబడే ఇలాంటిసందర్భాలను బట్టి వేంకటాచలయ్యగారు ఈ కిందనిర్ణయాలకు వచ్చారు.

1. వ్యాసులవారే రచించినట్లు కొన్ని పర్వాలలో వుదాహరింపబడివున్నా అంతమాత్రంచేత అది నిజమని చెప్పడానికి వీలులేదు
2. వ్యాసుని కర్తృత్వసంగతి వుదాహరించని పర్వాలుమాత్రం వ్యాసకృతం కాదని నిశ్చయించవచ్చును.
3. ఆరణ్య కర్ణ పర్వములు అనుశాసనికము మొదలు స్వర్గారోహణమువరకున్నా దరిమిలాను చేర్చబడినవని ఎంచవచ్చును.
4. అసలు గ్రంథం ఇప్పటి స్త్రీ పర్వంవరకూ గల పర్వాలలోవున్న విషయాలతో ముగిసినట్లు ఎంచుకోవడానికి.
5. విరాటపర్వం చాలాభాగం సవరించబడింది.
6. అరణ్య కర్ణ అనుశాసనికపర్వాలు దరిమిలా సృష్టించబడినవే.
7. ప్రథమంలో గ్రంథము పర్వాలుగాగాక ఆశ్వాసాలుగానే విభజించియుండినది.
8. మొదటనుంచీ 18 పర్వాలుగానే వున్న దనడానికి వీలులేదు.
9. పర్వాలుగా విభజించినప్పుడు గ్రంథం చాలావరకు సవరించబడినది.

చివరి ఏడు పర్వాలలోనూ ఈ సవరణలకు దాఖలా లున్నాయి.

10. రెండవప్రకరణంలోనూ ఇప్పుడు కనబడుతూవున్న అధ్యాయాల సంఖ్య శ్లోకాల సంఖ్య అందులో వుదాహరింపబడివున్న సంఖ్యతో సరిపోవడం లేదు. ఉత్తర హిందూస్థానంలోనూ దక్షిణాదిలోను ప్రచారంలో వున్న సంస్కృతభారతప్రతులను 10 వ శతాబ్దంలో రచింపబడిన తెనుగు భారతప్రతిని పోల్చి చూస్తే ఈ భేదా కనబడుతుంది.

[illegible]

ఉభయభ్రష్టత్వం

నశ్వరమగు శరీరమును సుశోభిత మొనరింపను, ఆయువును వృద్ధిబొందింపను మనము నేక ప్రాణులను బలి గోరుచున్నాము. కాని మన మిటు లొనరించి శరీరాత్మలను రెంటిని చంపుకొనుచున్నాము. మన యొక రోగము నిర్మూలింపఁ జేసికొనబోవుచు క్రొత్త క్రొత్త రోగములఁ దెచ్చుకొనుచున్నాము. ఇంద్రియభోగముల భుజించుట కుద్యమించుచు భుజించుశక్తినే కోలుపోవుచున్నాము. ఇది యంతయును మన కనుల యెదుటనే జరుగుచున్నను మనము దానిని చూచుటలేదు.

—మహాత్మాగాంధీ.

పిండారీ లెవరు ?

పిండారీలు ప్రుక్కటి సమ్మిశ్రపు దండు మూకలు. వీరికి నెలసరి జీతనాతములు అక్కరలేదు. కొల్లగొట్టుకొనుటకు అనుమతి యిస్తే చాలు, వీరు యేప్రభువువద్దనైనను కొలువు కొల్తురు. పూర్వము దక్షిణహిందూస్థానముం గుండిన మహమ్మదీయప్రభువుల సేనలో వీరొక భాగముగ నుండినట్లు కన్పడుచున్నది. వీరియుత్పత్తి యిచియే యని తోచుచున్నది. ఈ మహమ్మదీయ రాజ్యములు కూలిపోయిన తరువాత ఈ పిండారీ మూకలు మహారాష్ట్రసేనలలో చేరిరి. మహారాష్ట్రులకును ఔరంగజేబుకును జరిగిన యుద్ధములలో వీరు మహారాష్ట్రుల పక్షమునుండి పోరాడిరి. అటుపిమ్మట పిండారీ నాయకులు చాలవరకు మాళ్వరాజ్యములో స్థిరనివాసము లేర్పరచుకొని, కొందరు సింధియా కొలువులోను, కొందరు హోల్కారుకొలువులోను కుదిరిరి. ఈ పేర్లను బట్టియే వీరికి 'సింధియాషాహీపిండారీలు' 'హోల్కారుషాహీపిండారీలు' అను పేర్లు చేర్పడుట గలిగెను. సింధియా హోల్కారులు వీరికి ముఖ్యముగ నర్మదానదీప్రాంతమున జాగీరుల నిచ్చిరి. శాంతిసమయములలో యీ పిండారీనాయకులు తామును, తమ పరివారమును యీ జాగీరులమీద వచ్చు ఆదాయముతో జీవించుచుండిరి. యుద్ధములు వచ్చినప్పుడు వేరే డబ్బేమియు కోరక వీరు సింధియా హోల్కారులకు సహాయము చేయుచుండిరి. యీ షరతుపై జాగీరులు యీనాములు-పిండారీల కివ్వబడినవి.

—హెచ్. హెచ్. విల్సన్.

శాంతి-భద్రత

ఇరువది ముప్పదివేలజనము పాల్గొనును. ఇటువంటి ఉత్కృష్టపు సమావేశములు క్రమబద్ధముగాను శాంతియుతముగాను నుండుట నే నింకెచ్చటను చూచియుండలేదు. పాశ్చాత్యదేశములలో నీసమూహమును ఇట్లు ఈ భారతీయులవలె నెమ్మదిగా శాంతిగా వుండలేరు. ఒకవైపు స్త్రీలు, మఱియొకవైపు పురుషులు అందఱు నేలపై కూర్చుండియుందురు. కొంతప్రజ నిలుచుండియుందురు. ఆబాలగోపాలము కదలక మెదలక మౌనము వహించియుందురు. వారు కడుశ్రద్ధతో అచట పాడబడు రవీంద్రుని గీతమునో లేక సుప్రసిద్ధమగు వందేమాతరగీతమునో వినుదురు. అచట జరిగెడు ఉపన్యాసములు ఆచరణలోను ప్రభుత్వదృష్టికితప్పక ద్రోహపూరితములుగానే కనబడును. రాజధానిలో శాంతిభంగమునకు ప్రేరేపణమాత్ర ముండదు. సాధారణముగా అహింసాసిద్ధాంత శ్రేష్ఠత నిరూపణమే జరుగుచుండును. పదికోట్ల ప్రజ ఉపన్యాసకుని ఒక్కొక్కమాటలో ఏకీభవించిన అట్టి రాజద్రోహము (ప్రభుత్వవిరుద్ధము తిరుగుబాటు)ను దాదాపు స్థిరమైనదేమో, ధర్మమో అనవలయును. ఉపన్యాసకులు ఉపన్యసించునపుడు కాంగ్రెసుపై యెక్కువశ్రద్ధగల స్త్రీపురుషులు కదురుపై నూలు తీయుచుందురు. ఇటువంటి సమావేశములను లాఠీలతో చెల్లాచెదరుగా చేయుట ప్రభుత్వపరిభాషలో 'శాంతిభద్రత' యందురు.

హెచ్. ఎన్. బ్రెయిల్సుఫర్డ్.

శతకాలు

దేశమాంగ్లవిద్యాక్రమమునందు మునుగక పూర్వము విద్యాభ్యాసారంభమునం దొకటి రెండు శతకములైనను నోటరాని అక్షరాస్యులాంధ్రదేశమునం దుండెడివారు కారు. భక్తి నీతి వైరాగ్యపరములైన దాశరథి కాళహస్తీశ్వర భాస్కర వేమన సుమతి నారాయణాదిశతకములను బడులందు వల్లించుట యాచారముగ నుండెడిది. వర్తమాన విద్యాభ్యాసము కాకి, కుక్కకథలతో నారంభమై ఆంగ్ల కావ్యములతో నంతమొందుచు విద్యాప్రయోజనములకు నిరుపయోగమైనది.

—కాశీనాథుని నాగేశ్వరరావు

కొత్తప్రచురణలు

విమానదాడి:-మన కర్తవ్యం	0-6-0.
చైనా గెరిల్లా యోధులు	0-5-0.
కమ్యూనిస్టుపార్టీ పంథా	0 12 0.
స్త్రీలపాటలు	0-3-0.
టాన్యా	0-6 0

ఈ అయిదున్నూ బెజవాడలోని 'ప్రజాశక్తి' ప్రచురణలు.

జపాన్‌కు ఇంకా వెన్నుపాసు విరుగలేదు. అది కావలంతవరకూ దానిదాడిని మనం భరవడానికి సుతాయారీలు కనబడవు. చేయికాలేక ఆకులుపుచ్చుకోవడం కూడాదని ప్రజానీకానికి దారుణమారణసాధనాలూ, వాటివల్లవచ్చే చిక్కుదాన్ని దాటే ఉపాయాలూ ఈవిమానదాడి-మనకర్తవ్యం అనేపుస్తకంలో తేటతెల్లంగా వివరించబడినవి.

చైనాగెరిల్లాయోధులు అనేది బుర్రకథ-మనకళల్లో ప్రచారం కావడానిగ్గాను తేలికగా ప్రజాహృదయానికి ఎక్కడానిగ్గాను రచించిం దీగ్రంథం. పలుకష్టాలపాలయి నెగ్గిన చైనాగెరిల్లాయోధుల చర్యలను విపస్తూ మనంగూడా ఇలానే నెగ్గాలిసుమా అని హెచ్చరిక చేసేగ్రంథం ఇది. దీనికర్తలయిన లక్ష్మీకాంత మోహన్ గారు యింకా హాస్యరతి పక్వమైనభావను వాడుకునిఉంటే గ్రంథం ఇంకా రాణించేది.

రష్యాపై నాజీదండయాత్రతో ప్రస్తుతయుద్ధం ఇంపీరియలిస్టు తత్వాన్ని కోల్పోయి ప్రజాయుద్ధమైందని నిరూపించడం కమ్యూనిస్టుపంథా అనే గ్రంథం ప్రయోజనం. అనువాదకులు కొండేపూడి లక్ష్మీనారాయణగారు.

రాకండోయ్ ఫాసిస్టుల్లారా
పాకేస్తాం భడవల్లారా!

ప్రస్తుతాంధ్రదేశంలో స్త్రీలపాటలు ఉద్భవింటాయి. నేటి స్త్రీల యిది తెల్లజేసు గలుసతుందా? అని వేయగలిగితేసంతోషం. నేటి తెలుగు స్త్రీ అటు పాతమంగళహారతి పాటలకూ కుచ్చులకథలకూ, యిటు మరో దానికి కాక నడిమిన నిలిచింది. అట్టి తరి ఇట్టిపాటలు ఎంతవరకు రుచించునో చెప్పలేము. లలితగారి 'మనది భారతదేశమమ్మా! అనేపాట వున్నంతలో కొంత మేలు.

నాజీలు పెడుతూన్న దురంతాలకు చెలించకుండా తన ధ్యేయాన్ని సాధించుకో, తనతల్లిగడ్డను సేవించుకో ఆహుతి అయిన టాన్యా చరిత్ర. చదివి జలదరించకుండానూ, ఉద్రిక్తులు కాకుండానూ, బాధపడకుండానూ ఉండడం కష్టం. ఈశ్వరరావుగారి అనువాదం త్వరత్వరగా జరిగినట్లున్నదికాని, వారి మిగతారచనలవలె ఆరితేరలేకపోయింది.

గాంధీజీ రాజకీయాలనుండి విరమించాలీ?

ఈ మధ్య కొందరు రాజకీయవేత్తలు గాంధీజీ రాజకీయాలనుంచి విరమించా లంటున్నారు. కాంగ్రెసుకీ ప్రభుత్వానికి రాజీ కుదరక, ప్రతిష్టంభన పరిష్కరింపబడకుండా ఉండిందికి, పూర్వం క్రిప్సుసూచనల్ని కాంగ్రెసు నిరాకరించిందీ, కారణం గాంధీజీ యని వారినమ్మకం

అడ్డుపుల్లకాదు!

అయితే క్రిప్సు సూచనల్ని ఒక్క కాంగ్రెసే కాక, యితర సంస్థలు కూడా నిరాకరించాయి అందుచేత ఒకవేళ కాంగ్రెసు గాంధీజీసలహాపైన క్రిప్సుసూచనల్ని నిరాకరించినా, యితర సంస్థలు వాటిని నిరాకరించిందికి కారణం గాంధీజీ కాదు ఒకవేళ కాంగ్రెసు వాటిని అంగీకరించినా యితర సంస్థలు వాటిని అంగీకరించనంత కాలము, ప్రభుత్వం ఆ సంస్థలకి అనవసర ప్రాముఖ్యం యిస్తున్నంతకాలము, ప్రతిష్టంభన సజీవమైన ఉండవలసిందే అంచేత యీ ూచూసినా గాంధీజీ, ప్రతిష్టంభనాపరిష్కారానికి అడ్డు తగిలినవాడు గాడు

క్రిప్సు కక్కిన గరళం

ఇక కాంగ్రెసు క్రిప్సుసూచనల్ని నిరాకరించిందికి కారణం గాంధీజీయా కాదా అన్న విషయం గమనిద్దాం క్రిప్సు రాయబారపుకాలంనాటికి గాంధీజీకి కాంగ్రెసు రాజకీయాలకి చెట్టిసంబంధములేదు అందుకే, ఢిల్లీవచ్చి తనతో సంప్రతించవలసిందని, క్రిప్సుగారు గాంధీజీని కోరినప్పుడు, గాంధీజీ తనకూ కాంగ్రెసుకూ సంబంధంలేదని, తనకు కాంగ్రెసుతరఫున మాట్లాడిందికి అధికారం లేదనీ, అంచేత తనతో మాట్లాడ్డం నిష్ప్రయోజనమనీ జవాబిచ్చాడు. అయినప్పటికీ రమ్మని క్రిప్సు బలవంతం చేస్తే, వెళ్లి అతనితో సంప్రతించాడు క్రిప్సుసూచనలమీద "Post-dated cheque" అని తన వ్యక్తిగత అభిప్రాయాన్ని తెలియజేస్తూ, ఈ తన అభిప్రాయం కాంగ్రెసుకి సలహా కాదనీ, ఆ సూచనలని, అంగీకరించడమూ నిరాకరించడమూ అన్న విషయం కాంగ్రెసు కార్యవర్గం తేల్చుకోవాలనీ స్పష్టపరిచేదు. అయినా. తరువాత యితరసంస్థలతోబాటు కాంగ్రెసు కూడా క్రిప్సుసూచనలని, నిరాకరించాక "కాంగ్రెసు తను తీసుకువచ్చిన సూచనల్ని నిరాకరించిందికి [6 వ పేజీ చూడుడు]

చదరంగము



ఫ్రెంచి డిఫెన్సు

శ్రీ భట్లపెనుమర్తి రామకృష్ణారావు

ప్రపంచ విఖ్యాతిచెందిన ఆటగాళ్లల్లో ఒకడు పాల్ కియర్సు. ఈయన ఎస్టోనియా దేశస్థుడు. చాలా చిన్నతనంలోనే చదరంగంలో పేరు ప్రఖ్యాతులు పొందాడు. టూర్నమెంటు ఆటల్లో ఫ్రెంచి డిఫెన్సు 3 వ యెత్తులో గు. మ 2 ఆడి ఆటకు కొంత కొత్తరంగును తీసికొనివచ్చా డీయన.

ఈయెత్తు ఇతనికి చాలాకాలము వెనుకనే టెర్రాష్ అనే ఆటగాడు సూచించే ఉన్నాడు. కాని టూర్నమెంటులో ఈయెత్తును నమ్మకంగా అవలంబించినప్రథము డీయనే అందువల్ల కొన్నాళ్లీయెత్తుకు "కియర్సు ఎత్తు" అని పేరువచ్చింది. దీనకి చెప్పదగిన జవాబు, తర్వాతఆట యెట్లా సాగుతుంది, అనే విషయాలు లీవారం పరిశీలిద్దాం.

ఈయెత్తుకు నల్లకాయ రెండువిధాలుగ జవాబీయవచ్చు.

(a) 3 బ. మశ4
(b) 3 గు. రాశ3

మొదటియెత్తైన బ. మశ4. ముందు పరిశీలిద్దాం. ఈయెత్తువలన నల్లబలం జంతువులన్నిటినీ ధారాళంగా ఆడటానికి వీలుగ యేర్పడుతున్నాయి గదు. అదిన్నీగాక తెల్లకాయముందు యెత్తుల్లో బ-రా5 ఆడకుండా కూడా ప్రయత్నం చేస్తూంది యీయెత్తు.

ఫ్లోర్, బాట్వినిక్ అనేయిద్దరు ఛాంపియన్లు ఆడిన పోటీ ఆటలో బాట్వినిక్ (నల్లకాయ) యీయెత్తుతో జవాబిచ్చాడు ఆ ఆట యీప్రకారం సాగింది.

[6 వ పేజీ చూడుడు]



వ్యవసాయము

పొగాకు మల్లె

శ్రీ వేదాంతం రామమూర్తి

1936-37 సంవత్సరములలో పొగాకు ఉత్పత్తియందు మన దేశము ప్రపంచములో ప్రథమస్థానము సంపాదించినది. 14,97,(00 ఎకరములభూమి పొగాకుపైరుక్రింద సాగు చేయబడినది. 1,375,000,000 పౌనుల పొగాకు ఉత్పత్తిచేయబడినది. పొగాకుగాని, దానివలన తయారయిన ఇతరవస్తువులుయొక్క గాని మొత్తమువిలువ దాదాపు 50 కోట్ల రూపాయలు.

పైఅంకెలను పరిశీలించినచో పొగాకు పంటకు మన దేశమునఎట్టిప్రాముఖ్యముకలదో బోధపడగలదు. కావుననే పొగాకు పైరునకు ఎక్కువనష్టము గలిగించు పొగాకుమల్లె (Grabanche) ను గురించి తెలుసుకొనవలసిన అవశ్యకత గలదు. పొగాకుపైరుగాగల పొలములలో మనమందరము పొగాకుమల్లెను తరచు చూచుచునేయుందుము. అయినను దానినిగురించి తెలుసుకొనవలసిన విశేషములు చాల గలవు. మొక్కలు నాటికి కావలసిన పిండిపదార్థమును (starch) హరితము (chlorophyll) వలన తయారు చేసుకొనును. వాటికి కావలసిన నీటిని వేళ్ల ద్వారా పీల్చుకొనును. నీటితోబాటు అందు కరగియుండు లవణములను గ్రహించును. ఈ పొగాకు మల్లెయందు హరితము లేదు.కావున పిండిపదార్థమును స్వయముగా తయారుచేసుకొనలేదు. తనకు కావలసిన ఆహారపదార్థములకొరకై ఇతరమొక్కలపై ఆధారపడును. పొగాకుమల్లె పొగాకు మొక్కలను, మరియు దానిజాతికి (solanaceae) చెందిన వంగ, రాముములగ మొదలగు మొక్కల సమీపించును. పొగాకుమల్లె తనవేళ్లను పొగాకు మొక్కయొక్క వేళ్లలోనికి జొప్పించి అందుండి తనకుకావలసిన ఆహారపదార్థములను గ్రహించును. ఇది పిండిపదార్థము, నీరు, లవణములు మొదలగు అన్ని రకముల ఆహారపదార్థములకును పొగాకు మొక్కపైనే ఆధారపడును. కావున దీని 'సంపూర్ణ వేరు పరాయత్త స్వజీవి'(complete root parasite) అందురు. పొగాకు మొక్క తయారుచేసికొనిన ఆహారమునంతటిని పొగాకుమల్లె పీల్చివేయును. తత్ఫలితముగా పొగాకుమొక్క అహారములేమిచే క్షీణించిపోవును. ఆకుయొక్క పరిమాణము (size) తగ్గిపోవును. ఆకులను బారములో వేసినపుడు సరియైనరంగు రాదు. రైతుకు అపారమగు నష్టము కలుగును.

పొగాకుమల్లెయొక్క పైభాగము అనగా భూమిపైని గాలిలో పెరిగెడుభాగము తెల్లగను, న్యూనపుగ నుండును. లేత నీలిరంగు లేక తెలుపురంగుగల పూవులను కలిగియుండును. ప్రతిమొక్కయును తనజీవితములో అసంఖ్యాకములగు కాయలనుత్పత్తిచేయును. ఒక్కొక్కకాయయందు లెక్కకు మిక్కిలిగ గింజలు ఉండును. కాయ ఎండినతరువాత పగిలి విత్తనములు వాటంతటవే భూమిపై వెదజల్లబడును. దీని గింజలు పొగాకుగింజలకన్నను చాలచిన్నవిగ నుండును. అందుచే అవి మనకు సులభముగ కనుపించవు. ఈ గింజలకు మొలచు శక్తి (germinating capacity) చాలకాలమువరకు, కొన్ని సమయములందు 13 సంవత్సరములవరకుగూడ నుండును.

అందువలన పొగాకుమల్లెను ఎక్కువ శ్రద్ధతో వీలైనంతత్వరలో నిర్మూలించవలెను. పొగాకుమల్లెను గింజ పట్టకమునుపే తీసివేయవలయును. గింజ పట్టినచో దానిని నిర్మూలన మొనర్చుట చాలాకష్టమగును. వారమునకు కనీసము రెండుమూడు తడవలైనను పొలమును పరీక్షించి అందలి పొగాకుమల్లెమొక్కలను పెరికివేయవలెను. అటుపైని వాటిని తగులబెట్టుట మంచిది, లేదా పొలముచివరలందు లోతగు గోతులను త్రవ్వి, అందు ఈ మొక్కలనువేసి మట్టితో పూడ్చవలెను. పొగాకుమల్లె మొక్కలను మేకలు తినును, కాని దీనివలన చాలా చెడుగుగలదు. గింజలు జీర్ణముకాకుండుటవలన ఆ మేకల ఎరువులోనికి గింజలు వచ్చును. ఈఎరువును పొలమునకు తోలినపుడు ఈ గింజలుగూడ పొలమునందు ప్రవేశించును. కావున పొగాకుమల్లెమొక్కలను జంతువులకు మేపకూడదు. పొగాకుమల్లెను ప్రారంభదశయందు ఉపేక్ష చేసినచో, ఆపొలముమీద కొన్ని సంవత్సరములవరకు పొగాకు పైరుచేయుటకు వీలుండదు. పొగాకుమల్లెనుగురించి ప్రభుత్వము ఒక చట్టము గావించియున్నది. ఆచట్టప్రకారము రైతులు తమ తమ పొలములందు పొగాకుమల్లె కనుపించగనే దానిని నిర్మూలించవలెను. లేనిచో ప్రభుత్వమువారే కూలీలచే పొగాకుమల్లెను నిర్మూలింపజేసి రైతునకు 10 రూపాయలు జరిమానాగాని 10 రోజులు ఖైదుగాని శిక్షవిధింతురు. కనుక రైతులు తగుజాగ్రత్తతో నుండవలయును.



కన్యకాపరమేశ్వరి GOLDWORKS

ప్రేమ
కమలములు
పవరం
బంగారు
అభరణములు
సీమవెండి
సామానులు



మీ టైర్లు చాలకాలం మన్నేటట్లు చేయటానికి—

నాలుగుమాసాల కొకసారి ముందుచక్రం వెనక్కి, వెనకచక్రం ముందుకి (పైనచూపినట్లు) మార్చమని మీ మెకానిక్కుకు చెప్పండి. అట్లాచేస్తే టైర్లు హెచ్చుతగ్గుగా అరగవు. No.

MICHELIN

దిగుమతి చేయుబడిన మేలు రకము టైరు

ఇంకను దొరకును!

MICHELIN TYRE (INDIA) Ltd.,
Distributors for South India:—
Messrs. PARRY & Co., Ltd. MADRAS.

ఎంత సంతోషంగా ఉన్నాడు!

యౌవనవధికతో మంచి ఆరోగ్యంగా వున్నవారు ఎంత సౌఖ్యంగా వుంటారు! అశ్రద్ధ, దురలవాటులవలన, చాలామంది ఆరోగ్యం చెడిపోతుంది, జీవశక్తి నశిస్తుంది. శుక్రసంజీవన్ ధాతుపుష్టికి అపూర్వమైన ఆయుర్వేదౌషధము. అతిమధురముగా పనిచేయు ఔషధము. మంగు కూడా యిది నరాలను బాగుచేసి, బలం పట్టింపును. ఇంద్రియనష్టమును ఆపుతుంది. సంజీవను బలం పట్టినట్టు చేస్తుంది. అపారంగా, యిది రక్తాన్ని, ఆకలిని వృద్ధిచేస్తుంది. కండరాలను బలపరుస్తుంది. శరీరానికి దారుఢ్యత కలిగించి, జీవశక్తిని చేకూరుస్తుంది.

ఆరోగ్యానికి, బాహుబల్యానికి వెన్నెముకే మూలాధారం. శుక్రసంజీవన్ వెన్నెముకలో నరములకు బలము, పటుత్వము నిచ్చి గుణమిస్తుంది.

శుక్రసంజీవన్

యౌవన ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తుంది.



అష్టాంగ లవణ్ జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది.

సాధన ఔషధాలయం — ఢాకా.
ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధములు తయారుచేయువారు.
బ్రాంచీలు, ఏజన్సీలు: ఇండియాలోనూ, విదేశాలలోనూ కలవు.
మద్రాసుబ్రాంచి:—17-ఏ, బ్రాడ్వే: : మైసూరుబ్రాంచి:—115, సంతేపేట.

ఆంధ్ర, దత్తమండలములకు, హైదరాబాదు ఏజంట్లు:
శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ వారు,
(గుంటూరుజిల్లా). అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.

చదరంగం

(3-వ పేజీ తరువాయి)

1. బ—రా 4	బ—రా 3
2. బ—మ 4	బ—మ 4
3. గు—మ 3	బ—మ ఏ 4
4. రా—బ × బ	రా—బ × బ
5 ఏ—గు 5 ×	ఏ—మ 2
6. మ—రా 3 ×	మ—రా 2
7. మ × మ ×	ఏ—మ
8. ఏ × ఏ ×	గు × ఏ
9 బ × బ	గు × బ
10. గు—గు 3	

31. యెత్తుల్లో యీ ఆట సమానంగా తేలింది.

పాల్ కియర్సు, కేపబ్లాంకా 4, 5 సంవత్సరాల క్రిందట యీపద్ధతినే ఆడారు. కాని 5 యెత్తులో తను కోట బదులు గు. రాఏ 3 చేసి ముసలాయన్ని నల్లంతపెట్టి ఇరకాటంలో పెట్టాడు కియర్సు.

4 ఎత్తులో

రాబ × బ, రాబ × బ అయిన తర్వాత,

5. రాగు. ఏ 3. మ. గు. ఏ 3.

6. ఏ. గు 5.

ఇప్పుడైనా ఆటను మామూలు శాస్త్రీయంగా తిప్పటానికి చూచాడు కేపబ్లాంకా.

6..........మ. గు 3 + మరా 2 +

కాని కియర్సు సాగనియ్యలా!

7. ఏ. రా. 2.

తెల్లకోట తనకు సహజమైన స్థానాన్ని ఆక్రమించుకుంది. కాని నల్లమంత్రి స్థానం నీళ్లబయటవున్న చేపమాదిరిగా వుంది. కనుక వెంటనే దాన్ని మళ్లీ కదపాలి సొచ్చింది. ఇది చాలా స్వల్పమైన విషయమైనప్పటికీ, అటువంటి పరిస్థితులనుకూడా తనకు అనుకూలంగా త్రిప్పుకోగలిగాడు కియర్సు.

ఆస్ట్రేలియన్ గ్రంథకర్త సి. జే. యస్. పర్డీ యీ 7 వ యెత్తునుసరించి యీ ప్రకారం వ్రాస్తున్నాడు.

"ఈ యెత్తువల్ల నల్లకాయకు ఒకజతలేని మంత్రిబంటు యేర్పడుతుంది. ఇంతమాత్రం చేత నల్లకాయ భయపడకపోతే, తెల్లకాయకు చెప్పుకోతగినంత అనుకూలం యేమీన్నీ లేదు."

ముల్లర్ అనే గ్రంథకర్తకూడా యీ యెత్తునుసరించి వ్రాస్తూ, దీనివల్ల నల్లకాయకు యెదురుదాడి చెయ్యటానికి యెక్కువ అవకాశం వుంది, అంటున్నాడు.

ఒక్కమాటలో చెప్పాలంటే, యీ యెత్తువల్ల జతలేని మంత్రిబంటు యేర్పడుతూందన్న విషయంతోపాటు నల్లకాయలకు యెక్కువ స్వేచ్ఛతోకూడిన ఆట యేర్పడుతుంది.

(బి)3...రాగు. ఏ 3.

ఈ యెత్తు వేయగానే సహజంగా తెల్లకాయ.

4. బ. రా. 5 ఆడుతుంది. అయినప్పటికీ దీనివల్ల నల్లకాయకు స్థిరమైన ఆట యేర్పడుతుంది. ఎప్పుడు కోరుకుంటే అప్పుడు బ. మఏ 4 ఆడి, యీ బంట్ల సమూహాన్ని ఛేదించటానికి ప్రయత్నించవచ్చు. హేమాహేమీలు డాక్టరు అలిఖేన్, కేపబ్లాంకా 4, 5 సంవత్సరాల క్రిందట ఆడినటూర్నమెంటులో కేపబ్లాంకా (నల్లకాయ) యీ యెత్తే ఆడాడు, కాని ఓడిపోయాడు. అందువల్ల కొందరు ఆటగాళ్లు యీ యెత్తు లోపభూయిష్ఠమైనదేమోనని శంకను వెలిబుచ్చుతున్నారు. కాని యీ ఆట ఆ మాజీ యెత్తువల్ల పోలేదు.

ఆ అలిఖేన్ సింహాసనము తన యేకైక శత్రువైన కేపాబ్లాంకాను కొట్టి తన ఆధిపత్యం స్థాపించుకోటానికి అప్పుడే కృతనిశ్చయుడైనాడు. అటను కొత్తమార్గాల్లో నడిపించి సాహసమైన యెత్తులువేసి విజయం సంపాదించగలిగాడే కాని, యీ మొదటి యెత్తులు పర్యవసానానికి సరియైన జవాబుదారీ కాదు.

ఆట క్రిందివిధంగా సాగింది.

1. బ. రా 4	బ. రా 3
2. బ. మ 4	బ. రా 4
3. గు. మ 3	రా గు. ఏ 3
4. బ. రా. 5	రా గు. మ 2
5. ఏ. మ 3	బ. మ ఏ 4
6. బ. మ ఏ 3	గు. మ ఏ 3
7. గు. రా 3	మ. గు 3
8. గు. రా ఏ 3	బ × బ
9. బ × బ	ఏ. గు 5 +
10. రా. ఏ (1)	

(ఏ. మ 2 ఆడి అడ్డంవేస్తే కేపబ్లాంకా సమానంగా ఆటను తీసికెళ్లేవాడు. అది యీ సందర్భంలో అతిశ్రేష్ఠము. అందువల్ల రాజు కోట కట్టుకోటానికి వీలుపడక పోవచ్చును.)

10. ...	ఏ—రా 2
11. బ—మ ఏ 3	గు—ఏ 1
12. బ—మ గు 4	

(నల్లకాయ మంత్రి వైపు కోట కట్టుకో కూడదని అంచనావేసి యీ బంటుపై దాడి చేస్తున్నాడు.)

13. ...	ఏ—మ 3
13. ఏ—రా 3	గు—మ 1
14. గు—ఏ 3	బ—మ ఏ 4
16. గు—మ ఏ 4	మ—ఏ 2
18. బ—గు 5	బ—మ గు 3
17. బ—గు 3	

నల్లబలం అంతటపున్నీ యిరుకున్ని పోయింది. ఇక యెత్తులేమీ ఆడటానికి వీలులేదు.

1933లో పోల్ కియర్సు, ఫిన్ కెంట్రిచ్ (అమెరికా ఫ్రెంచి డిఫెన్సులో) ఆడినప్పుడు 4 ఎత్తులో బ—రా 5 కు బదులు 4 ఏ—గు 3 ఆడిన తర్వాత బ. రా 5 ఆడాడు.

కాని యీయన్నీకూడా చివరకు తెల్లకాయయొక్క విజయానికే దోహదమిచ్చాయి. అయినప్పటికీ ఆ ఆటలన్నీ నల్లకాయయొక్క 3 వ యెత్తు ఫలితంకాదనీ, తర్వాత జరిగిన సంఘటనల ఫలితమనీ, 3 లో నల్లకాయ రాగు ఏ 3 ఆడటం బి. బ. మఏ 4 ఆడినదానికంటె తక్కువది కాదనీ కొందరి అభిప్రాయము.

సాధారణంగా టూర్నమెంట్లలో గెలిచిన ఆటల సంఖ్యనుబట్టి యిచ్చే బహుమతులు కాకుండా మెచ్చుకోదగ్గ ఆట ఆడినవారికి— ఏవి ఎక్కువ ఆటలు గెలవకపోయినప్పటికీ— ఒక బహుమానం ఉంటుంది. అమెరికా దేశపు ఛాంపియన్ పందెముల్లో ఒక సంవత్సరము ఆడన్పు ఆటే ఆయనకి బహుమతి వచ్చింది. ఆ ఆట యీ క్రింద వ్రాయబడింది.

ఫ్రెంచి డిఫెన్సు

ఆడంకు తెలుపు	కొష్టనా నలుపు
1. బ. రా 4	బ. రా 3
2. బ. మ 4	బ. మ 4
3. గు. మ. ఏ 3	గు. రా. ఏ 3
4. ఏ. గు 5	ఏ. రా 2
5. బ. రా 5	రా. గు. మ 2
6. ఏ × ఏ	మ × ఏ
7. ఏ. మ 3	బ. మ. ఏ 3
8. మ. గు. రా 3	బ. మ. ఏ 4
9. బ. మ. ఏ 3	గు. మ. ఏ 3
10. మ. మ 2	0—0
11. బ. రా. ఏ 4	బ. ఏ 4
12. గు. ఏ 3	బ. మ. గు 4
13. 0—0	ఏ. గు. 2
14. బ. రా. ఏ 3	బ. ఏ 5
15. ఏ. ఏ 2	బ. గు. 5
16 బ. గు 4	బ. గు 3
17. గు. గు. 3	బ. మ. ఏ 4
18. గు. బ × బ	రా. గు. బ × బ
19. రా. ఏ 2	రా. ఏ 1
20. ఏ. ఏ 3	ఏ. రాగు 1
21. ఏ. రా గు 1	బ. ఏ 5
22. ఏ. (ఏ 2) గు	బ. ఏ. 6
23. గు. గు 5	మ. ఏ. రా ఏ 1
24. ఏ. బ × బ	బ. ఏ 3
25 గు. × రా. బ	మ × గు
26. ఏ. × బ	మ. రా 3
27. ఏ × గు	మ × ఏ
28. బ. గు 5	గు. మ 1
29. బ. ఏ 5	మ. ఏ 3
30. బ. రా 6	బ × బ
31. మ × గు. బ	బ. ఏ 4
32. మ. రా. 2	బ. ఏ 5
33. బ. రా 7	ఏ. రా 1
34. మ. రా. గు ×	మ. గు 3
35. ఏ. ఏ 6 !	మ. ఏ 3
36. గు. ఏ 5	రాజీనామా.

తెల్లకాయ వేసిన చివరియెత్తులు అద్భుతంగా ఉన్నాయని మెచ్చుకొన్నారు.

23 వ తేదీ సమస్యకు

తెల్లఏనుగు – రా 4 ఈ సమస్యకు కీలకమైనయెత్తు: దానితరువాత నల్లబలం ఏకాయ కదిపిన తెల్లబలపు రెండవ యెత్తులో ఆట కట్టుతుంది ఉదాహరణకు:—

నల్లబలం	తెల్లబలం రెండవయెత్తు
బ—మ 6	గు—రా 3 +
బ—రా గు 3	ఏ—రా గు 4 +
బ—రా గు 5	గు—ఏ 4 +
గుర్రంతో ఏయెత్తువేసినా	ఏ—రా 5 +

8 వ సమస్య

నల్లబలం



తెల్లబలం

ఇక ఎత్తువేయవలసినది తెల్లబలం. రెండు ఎత్తులలో నల్లబలాన్ని కట్టించాలి.

ఈజిప్టు ప్రధాని నాహాస్ పాషాగారిపైన యితరమంత్రులపైనా వ్యాకింపాషాగారి గ్రంథములో గావింపబడిన ఆరోపణలను గూర్చి జరిగిన 5 రోజుల చర్చ 24 వ తేదీన నాహాస్ పాషాగారి ప్రభుత్వంపట్ల విశ్వాసప్రకటనతో అంతమొందింది.

* * *

యుద్ధానంతరం సింహళద్వీపమునకు సంపూర్ణ స్వాతంత్ర్యాయుత ప్రభుత్వము నొసంగుటకన్నా, "విదేశాంగవ్యవహారాధికారమున్నూ, సైనికాధికారమున్నూ మాత్రం బ్రిటిషువారి వశమందె యుండుననియూ కామన్సుసభలో కాలనీల కార్యదర్శి ఆలివర్ స్టాన్లీగారు 25 వ తేదీన ప్రకటించియున్నారు.

గాంధీజీ

(2 వ పేజీ తరువాయి)

కారణం గాంధీజీ" యని క్రిప్సుగారు గరళం గ్రక్కారు. దానికి జవాబిస్తూ రాష్ట్రపతి అజాద్, క్రిప్సుసూచనల్ని నిరాకరిస్తూ కాంగ్రెసు చేసిన తీర్మానానికి, గాంధీజీకి యేసంబంధంలేదని ధృఢపర్చినా, ఈ రాజకీయవేత్తల చెవులకు క్రిప్సుగారిమాటే వినపడుతూఉంటుంది.

ముస్లింలీగు అంటే—

ఇక హిందూ ముస్లిం సమస్యవిషయం ఆలోచిద్దాం. దేశాన్ని పీడిస్తూన్న సమస్యలలో యిది ముఖ్యమైనదనీ, యిటువంటి ముఖ్యసమస్యను తొలగించిందికి గాంధీజీ కృషిచేయాలేదనే ఈ రాజకీయవేత్తల వాదం. అసలుండీ ఈ సమస్యా పరిష్కారానికి గాంధీజీ చేస్తూన్న కృషి అపారం- లోకవిదితము. ఖిలాఫత్ ఆందోళనా రోజులలో హిందూ ముస్లిం ఐకమత్యబీజం నాటినవాడు గాంధీజీయే. తరువాత సర్ మహమ్మద్ ఇక్బాల్ గారు ముస్లింలీగు అగ్రశిఖలుగా నున్నప్పుడు, గాంధీజీ శాసనోల్లంఘన ఉద్యమంలో ముస్లిం లీగు కాంగ్రెసుతో యేకీభవిస్తే, కాంగ్రెసు, ముస్లింలీగువారు కోరిన షరతుల్ని, (ఆ షరతులు యెటువంటివైనా సరే) అంగీకరిస్తుందని వాగ్దానం చేశాడు. కాని ముస్లింలీగువారు, తమకు శాసనోల్లంఘనంలో విశ్వాసం లేదని సాకు చెప్పి, గాంధీజీసూచనని నిరాకరించారు. కాని అసలు కారణ మేమిటంటే ముస్లిం లీగు ప్రముఖులంతా ప్రభుత్వాదరణపైన ఆధారపడి ఉన్నవారు. వారు ప్రభుత్వాదరణ గోల్పోవడం గాని, ప్రభుత్వానికెక్కు అయిష్టతకు గురికావడం గాని సహించలేరు. దీనితో ముస్లిం లీగంటే యెలాంటిదో అదరికీ విశదమయింది. ముస్లింలీగంటే, విద్యావంతులైన కొందరు ముసల్మానులు, స్వలాభాలకోసం, మతము పేరు జాతిపేరు చెప్పి ముస్లింప్రజానీకాన్ని దోచుకోవడంకోసం స్థాపించి నడిపిస్తూన్న సంస్థ. వీరికి కావలిసినది ప్రభుత్వాదరణగాని, ప్రజాసౌఖ్యం కాదు. హిందూమహాసభవలెనే వీరు దేశానికి, దేశప్రజలకి చేసినసేవ శూన్యం.

ముస్లింల అసౌకర్యాలు

దేశంలో హిందువులకంటే ముసల్మానులు అధమస్థితిలో నున్నారు. ముస్లింసామాన్యప్రజలు, హిందూ సామాన్యప్రజలకంటే యెక్కువకష్టాలు పడుతున్నారు. ముసల్మానుల్లోకంటె హిందువులలో ఈ వాదు మూఢనమ్మకాలు, సంఘదురాచారాలు తక్కువ. సగటునహిందువులలోకంటె ముసల్మానులలో విద్యావంతులు తక్కువ. హిందూపాటకప్రజనులలో (working class) స్త్రీలు పురుషులుకూడా పనిచేస్తారు. కాని ముసల్మానులలో "గోషా" పద్ధతిమూలంగా స్త్రీలు పనిచేసేందికి అవకాశంలేదు. అంచేత ముసల్మాను కుటుంబం, ఒకపోషకునిమీదనే ఆధారపడుతుంటుంది. ఆపోషకుని కూలిడబ్బులు, కుటుంబపోషణకు సరిపోవు. వీరికి ముస్లింలీగు యెటువంటిసహాయము చేసిఉండలేదు. సంఘదురాచారాలు తొలగించిందికి తీవ్రకృషి చేయలేదు. కాని మతముపేరుచెప్పి, ఈ అమాయకుల్ని దోచుకుందికి సిద్ధమౌతూంది. ఇటువంటి సంస్థలతో కాంగ్రెసుకి సంధి కుదరకపోతే గాంధీజీదా తప్పు? గాంధీజీ చెప్పినట్లు, మన దేశంలోనున్న 7 లక్షల గ్రామాల్లోనూ హిందూ ముస్లిం ఐక్యం కుదిరుంది. కష్టజీవుల్లో భేదాలు లేవు - ఏవిభేధాలున్నా, వారిని దోచుకునే స్వార్థాభిలాషులలో గాని, సామాన్యజనులలో లేవు. అందుచేత హిందూ ముస్లింఐకమత్యమంటే హిందూమహాసభా, ముస్లింలీగులమధ్య రాజీ కుదరడం కాదని గాంధీజీ అభిప్రాయం-సామాన్య ప్రజలలో ఐకమత్యాన్ని సోదరభావాన్ని పెంపొందించడమే అతని ఆశయం. దానికొరకే అతని కృషి.

శ్రీ అంబేడ్కర్ గారి కృషి

కాని ప్రభుత్వం రోజురోజూ, ఈ సంస్థలను ముందుకు నెట్టుతూంది. ఈ అభ్యుదయ నిరోధకశక్తులకు, అవసరమైన ప్రాముఖ్యం యిచ్చి వాటిని వృద్ధిచేస్తున్నాది. ఈ మధ్య సాముదాయికజాత్మ్యాలు వసూలు చేస్తున్నప్పుడు, హిందూ ముస్లిం భేదాలు కలుగచేసిందికి తీవ్రప్రయత్నాలు చేస్తూంది. ఒక్క హిందూ ముస్లిం భేదాలే కాకుండా, హిందువులలోనుండి నిమ్నజాతుల్ని విడదీసిందికికూడా కృషిచేస్తూన్నాది. ఈ కృషిలో శ్రీ అంబేద్కర్ గారు తమ శక్తివంచనలేకుండా పాల్గొంటున్నారు. కాని వచ్చిన చిక్కేమిటంటే, నిమ్నజాతులు ముఖ్యంగా హరిజనులు తమకు గాంధీజీ చేసినసేవ మరచిపోలేకుండావున్నారు. వారిలో ప్రభుత్వాదరణకోసం ప్రాకులాడే వారి యత్నాలు ఫలించడంలేదు.

ఇక యేవిషయంలో గాంధీజీ అసమర్థత కనబడ్డాది? ఏ రాజకీయవ్యూహంలో అతను తప్పుచేశాడు? ఏ ప్రజావాంఛితాన్ని అతను అణగద్రొక్కాడు? ఏ స్వార్థపుచింత అతను తలపెట్టేడు?

గాంధీజీకికూడా రాజకీయాలనుండి విరమించుకొని సుఖంగా తనచేతనైన ప్రజాసేవచేస్తూ జీవితం గడుపుదామనివుంది. కాని భారతీయుల గర్భదారిద్ర్యం, అస్వాతంత్ర్యం, పాలితజాతుల దౌర్జన్యం అతన్ని రాజకీయరంగంలోకి ఈడ్చుకువచ్చాయి.

ఒకవేళ నిజంగా గాంధీజీయే ప్రతిష్టంభనకు కారణమైనా గత ఆగస్టునుండి అతను బయటలేడు. ప్రజలమీద అతనిపలుకుబడి యేమాత్రమూ లేదని ప్రభుత్వమే ఘోషిస్తూంది. ఈ పరిస్థితులలో గాంధీజీ రాజకీయాలనుండి విరమించాలని కోరుతూన్న రాజకీయవేత్తలంతా ప్రతిష్టంభనను యెందుకు తొలగించలేరు? వారు కోరినట్లే ప్రభుత్వం గాంధీజీని, రాజకీయాలనుండి విరమింపజేసిందే!

కళ్లకు పొరలు కప్పకపోతే

నిజమేమిటంటే గాంధీజీ లేకుండా, భారతదేశంలో యే సమస్యాపరిష్కారం కాదు. భారతదేశభావి సౌభాగ్యానికి, తాత్కాలిక జాతీయ ప్రభుత్వస్థాపనకి అతను కీలకం. అతనిమాటమీద నడిచే జనులు భారతదేశజనాభాలో మూడువంతులకు యెక్కువ. ఈ యథార్థాన్ని చాలామంది పరదేశ రాజకీయవేత్తలు, పత్రికారచయితలుకూడా గ్రహించేరు. కాని మన దేశంలో కొందరు రాజకీయవేత్తలు గ్రహించలేకపోయారు. కారణం: ప్రభుత్వాదరణ, స్వలాభం అనేపొరలు వారికళ్లనుకప్పడమే!

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

"ఇవాళ మూడు పుంజీల పనసతొనలూ, అయిదరిసెలూ పొట్లాలు కట్టి యివ్వబోయింది; కాని నేను పట్టుకువెళ్లనన్నాను. బతిమాలింది. "నేను విననుగాక వినననేశాను."

"ఊరుకుందా మరి?"

"నెత్తీ నోరూ కొట్టుకుంది. కాళ్లావేళ్లా పడి యేడ్చేసింది."

"కావాలి" అంటూ తల తాటించుకుంది గోవిందమ్మ.

దాంతో తనదారి నిష్కంటకం అయినట్టు తోచిం దామెకి.

"కాక? నా కొడుకు ప్రాణాల కుచ్చులు పన్నుతుందా లేకపోతే?"

"పిల్ల నిచ్చిన అత్తగారు—"

"ఎంత తప్పో చూశావా? పిల్ల నిచ్చిన అత్తగారంటే తల్లి కాదంటే? మంచి చెడ్డా నా కొడుక్కి తెలవదంటే? ఆ ధర్మరాజే కాదంటే తిమ్మన్నా?"

"అవును, కనకనే కొప్పుతో లేకపోయాడు పాపం"

"సెబాస్, నువ్వు గ్రహించావు తిమ్మన్న విలువ. పడవమీద సరంగుపని చేసి కాదంటే నాలుగురాళ్లు సంపాదించానూ దాని తండ్రి? నీకు వచ్చినట్టు మంచిబుద్ధు లెక్కడ్నుంచి వస్తాయే దానికి?"

"సరే కాని—"

"వాళ్లిద్దరూ స్నేహం చేస్తే—"

ఇంతమాత్రమే అని "యెలా వుంటుందో యెరుగుదువా?" అన్నట్టు కనుబొమ్మ లెగరవేస్తూ తల పంకించుకుంది నారమ్మ.

"చేస్తే?" అని ఆవర్తించింది గోవిందమ్మ, అదేమిటో అన్నట్టు చూస్తూ.

"వాడు కాఫీ అనా అది గంజినీళ్లనా, వాడు జిలేబీ లనా, అది చేగోడీ లనా, వాడు తమలపాకు లనా, అది తులిసాకులనా—"

నారమ్మమీద విరగబడి, నవ్వలేక చుట్టుచుట్టుకుపోయింది గోవిందమ్మ.

ఒక్కక్షణానికి తేరుకుని, గంజినీళ్లూ చేగోడీలూ తులిసాకులూ మళ్లీమళ్లీ జ్ఞాపకం రాగా, తుళ్లితుళ్లి మళ్లీమళ్లీ నవ్వుకుని, చివరికి "సరే, అది యేడిస్తే నువ్వేం చేశావ్?" వని కష్టంమీద అడిగిం దామె.

"తే, వెయ్యిరూపాయలు చేతిలో పొయ్యి తీసుకువస్తానన్నాను. అంతే, దాంతో, అంకిళ్లు పడిపోయాయి దాని" కందినారమ్మ. అని చురగ్గా చూసింది.

ఇదివిని ఆనందవిహ్వల అయింది గోవిందమ్మ

తిరపతమ్మ తిరస్కరించబడ్డదంటే తాను స్వీకరించబడ్డట్టే అనిదిటవు తెచ్చుకుందామె

అయితే, "పోకవేళ తిరపతమ్మ వెయ్యిరూపాయలూ చేతిలో పోస్తేనో?" అని వెంటనే సందేహం అంకురించింది.

"అసలు, వెయ్యిరూపాయ లేమి?" టని కూడా ప్రశ్న తోచింది.

చూసిచూసి ఆ ప్రశ్నే పైకి అనేసిం దామె.

"అవును, వెయ్యి కాదు దాం దగ్గిర రెండువేలు సంజిహా తప్పు లేదు. అలా చేస్తే గాని అలాంటి పెంకిఘటానికి బుద్ధి రాదు" అని మూతి తెంచుకుంది నారమ్మ.

తరవాత "నాలుగు దినాలు మాసి, మరి లాభం లే దని గ్రహించి "నాకూతుర్ని పెళ్లాడవద్దులే, నన్నేలుకో" అని నాచేతే కబురంపించింది; కాని, దానిమీద నా కొడు కేం చెప్పాడో—"

మాట కడ్డం వచ్చి "యేం చెప్పా?" డనడిగింది గోవిందమ్మ.

అవధానంగా అందుకుని "నోల్లదాని కాళ్లు పట్టుకోమన్నా" డంది నారమ్మ, చురగ్గా చూస్తూ.

ఉలిక్కిపడిపోయింది గోవిందమ్మ.

మే 19 వ తేదీతో అంతమైనవారము వాతావరణస్థితిని గూర్చి ఈ నివేదిక ప్రకటింపబడినది. మద్రాస్ ఆగ్నేయమువ, మలబారు మైసూరులయందు ఈవారమంతా విశేషముగా వర్షించెను. మదరాసు, దక్కను, ఉత్తరమద్రాసుకోస్తాలో మే 16 నుండి 19 వ తేదీమధ్య యెక్కువగా వానకురిసెను. మే 17 వ తేదీ ఉదయమునుసరికి మద్రాస్ లో 8. 5, కడలూర్ లో 235, పదునలవాన, 18, 19 తేదీల్లో వేలూరులో 8 పదునులవాన కురిసెను.

సంతాన నిరోధం 'దంపతిమిత్ర' శాస్త్రీయమైనది. రు 4/4. వాజ్యోపికం రు 1/8.

ఋతు స్రావం, సుఖప్రసవం—యెంతకాలం నుంచైనా, ఏ కారణంవల్లనైనా నిలిచిపోయిన ఋతుస్రావాన్ని 24 గంటలలో చేకూరుస్తుంది. రు. 2/12, చికిత్సకూడా చేయబడును. వి. పి. అ. 12 అధికం.

పత్న్యవ 'మదన బీజాన రస్యక' కోల్పోయిన బలము, ధాతుశక్తిని, తిరిగి చేకూర్చి స్త్రీ రక్షాన్ని పట్టించును. రు. 2/8, వి. పి. అ. 12 అధికం.

Kaviraj. M. KAVYATIRTHA (A P.) Jalpaiguri
Branch:—70, Cornwallis St., Calcutta.

మెన్స్ గర్భధారణంవల్లగాని, రేక యేకారణంవల్లగాని దీర్ఘకాలంనుండి, నిలిచిపోయిన ఋతుస్రావాన్ని, 'ఋతుప్రవర్తిని' (గర్భమొంటు కికాస్త్రం) ఒక్కరోజులో తిరిగి చేకూరుస్తుంది. రు 2/8, సంతాన నిరోధం 'దర్పతి' శాశ్వతంగా వుండటానికి రు. 3/-, వాజ్యోపికం రు. 1/8/-, వి. పి. 0-12-0.
Kaviraj. R. CHAKRAVORTY, Ayurvedsastri
(A. M.) Bhowanipur. Calcutta.
స్టాకిస్టులు:—అప్పా కో, పైనాబజారు, మద్రాసు.

మెనోస్ గర్భమొంటు రిపార్టు. ఋతుస్రావం ఏ కారణంవల్ల నిలిచిపోయినా, 6 గం॥లలో సరిచేస్తుంది. ఖరీదు 2/8. వి. పి. 11 అ. ఇంగ్లీషులో వ్రాయుడు. విదేశములకు వి. పి. ఓ. అంగీకరించబడదు.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. 1)
126/2, Hazra Rd., Kalighat.
స్టాకిస్టులు:—అప్పా అండ్ కో, మౌంట్రోడ్, మద్రాసు.
నారి అండ్ సన్సు, 93 పైనాబజారు, మద్రాసు.

FREE
Start independent and paying business of your own with little capital, valuable literature free. 9 (2-79)
Monthly Suraj No. 8, Lahore.

జమున
మూలకామలాం

పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జి, కర్వాన్, దద్దీ, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, రక్తగడ్డలు, యివి అవి అననేల సమస్త చర్మవ్యాధులను మాన్పుటయందు దీనికిమించినది వేరే తయారులేదని హిందూదేశమందంతటను ఖ్యాతి గాంచినది. జమున అన్నిచోట్ల దొరుకును. పెద్ద డబ్బి 12 అ॥ చిన్న డబ్బి 2½ అ॥
పి కె కెమికల్ వర్క్సు, గుంతకల్.

WANTED

WANTED 350 CANDIDATES FOR training of Railway services as Guards, Station Master, Signallers, Ticket-Collectors etc. Scholarship Rs. 120, Free quarter. Rly. fare Paid. Apply with 0-1-6 to Director, All-India Railway Commercial and Telegraph School, Daryaganj, Delhi. 2804C

YOU CAN BE YOUNG
up to 100 years

VATOGEN (Sovereign Vitamin Tonic) is an excellent wonderful invention in the world. It will make you as strong as a rock and your nerves & muscles will be rejuvenated to their utmost capacity & thus make you happy & full of driving force. Price Rs. 3/- only per bottle. Challenge:-Rs. 500 reward will be given if proved otherwise. 10 (2-79)
Sole Distributors: THE MANCHANDAY & CO., (A. P.) Ferozepore City. (N. I.)

మదనకామేశ్వరలేహ్యం

A WONDER
MADAN KAMESWAR LEHYAM
P. C. A. & CO.
PERIDEPI

మేహము, నీరసము, విస్మృతువ, శుక్లనష్టము, అజీర్ణము హరించి మిక్కిలి జ్ఞాపకశక్తిని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 రూపులు డబ్బి రు. 1/8. వి. పి. రు. 0-9-0. హ్యాటలాగు ఉచితము.
పి. సి. ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (గుంటూరుజిల్లా)

ALL INDIA DIRECTORY
(IN ENGLISH)

A necessity for every ambitious dealer. Invaluable guide for trade with every Province and state of India. Contents: Addresses of 5,000 wholesale traders, manufacturers and produce of Principal towns, Markets for raw and manufactured goods, Notable trade centres. Advisory department profitable arts crafts, Papers & periodicals and valuable informations on many other useful subjects. PP 340 Rs. 2/12/-
COMMERCIAL SYNDICATE,
Chowk Mati (8) Lahore.
7 (2-79)

MALARIDOL

TRADE MARK

14 దినములలోనే దీర్ఘకాలము నుండి యున్న మలేరియా జ్వరమునుకూడ నివారణ చేయును. ఇందు క్వినైన్ లేదు.
పిల్లలు, స్త్రీలుకూడ నిరపాయముగా సేవించవచ్చును.
ఆంధ్ర, దత్తమండలములకు సోల్ ఏజంట్లు:
శివశైట్టి & కంపెనీ,
తుని

JAMBU & CO
MADRAS

దగ్గు
ఉబ్బసము
ఆయాసముమరియు
సకలమైనశ్వాసకోశవ్యాధుల
మందు

అమోఘముగా
పనిచేయును

కాశ్మీర్
అన్నిచోట్లదొరకును
డిస్ట్రిబ్యూటర్లు: ఈశ్వర ఫార్మసీ,
పో. బా. 127, మద్రాసు.

రావుసాహేబు అదుర్తి రామారావు
విద్యావర్ధక ధర్మనిధి
ఉపకారవేతనములు (Scholarships)

పాఠశాలలలోను, కళాశాలలలోను

విద్యానైపుణ్యములు (General, Technical or Professional) సర్వసంప గల్గుటకు సెకండరియజా శ్శాఖలో (ప్రథమశాఖ) అవివాహితులైన ఆంధ్ర పేద విద్యార్థులకు (స్త్రీలకు కూడా) ఈ ఏకాడమిక్ సంవత్సర ప్రారంభమునుండి, ఉపకార వేతనములు (Scholarships) ఇరువదిపైగా ఒసగబడును. విద్యార్థి క్రమమైన అర్హతను చూపుచున్నచో విద్య పూర్తియగువరకును సహాయమును పొందగలడు.

కాబట్టి నిర్ణీత ఫారములో సర్టిఫికెట్లతో సహా దరఖాస్తులు 30-6-43 లోగా దిగువ యడ్రెసుకు పంపవలెను. ఫారములకు దిగువ అడ్రెసుకు వ్రాసితెప్పించుకొనవచ్చును.

దామెర్ల వెంకట్రావు,
ఎమ్. ఎ. ఎల్. టి. మేనేజింగు ట్రష్టీ,
దామెర్లవారి యిల్లు, రాజమండ్రి.

సంతాన నిరోధం 'దంపతి-సఖ' శాశ్వతనిరోధానికి రు 4/4. తాత్కాలికం రు 1/8.

ఋతు స్రావం, సుఖప్రసవం—'చంబకి-కేసరి' మంత్రకాలం నుండియైనా, ఏ కారణంవల్లనైనా నిలిచిపోయిన ఋతుస్రావాన్ని 24 గంటలలో చేకూరుస్తుంది. రు.2/12, చికిత్సకూడా చేయబడును. వి. పి. అ. 12 అధికం.

సత్తువ 'మదన విలాస రస్యన్' కోల్పోయిన బలము, జ్ఞాపకశక్తిని, తిరిగి చేకూర్చి క్రొత్త రక్తాన్ని పట్టించును. రు. 2/8, వి. పి. అ. 12 అధికం.

Kaviraj. M. KAVYATIRTHA (A. P.)
70, Cornwallis St., Calcutta.
స్టాకిస్టులు: మిల్లన్ అండ్ మిల్లర్ 1/157 బ్రాడ్వే, మద్రాస్.

మెనోస్ గవర్నమెంటు రిజిస్టర్డు. ఋతుస్రావం ఏ కారణంవల్ల నిలిచిపోయినా, 6 గంటలలోపల సరిచేస్తుంది. ఖరీదురు 2/8. వి.పి.11అ. ఇంగ్లీషులో వ్రాయుము. విదేశములకు వి.పి.పి. అంగీకరింపబడదు.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. 1)
126/2, Hazra Rd., Kalighat.
స్టాకిస్టులు:—అప్పా అండ్ కో, యస్ప్లనేడ్, మద్రాసు.
హరి అండ్ సన్సు, 93 చైనాబజారు, మద్రాసు.

మెన్స్ గర్భధారణంవల్లగాని, లేక యేకారణంవల్లగాని దీర్ఘకాలంనుంచి, నిలిచిపోయిన ఋతుస్రావాన్ని, 'ఋతుప్రవర్తిని' (గవర్నమెంటు రిజిస్టర్డు) ఒక్క రోజులో తిరిగి చేకూరుస్తుంది. రు 2/8, సంతాన నిరోధం 'పర్వతి' శాశ్వతంగా వుండటానికి రు. 3/-, తాత్కాలికం రు. 1/8/-, వి. పి. 0-12-0.
Kaviraj. R. CHAKRAVORTY, Ayurvedsastri
(A. M.) Bhowanipur, Calcutta.
స్టాకిస్టులు:—అప్పా కో, చైనాబజారు, మద్రాసు.

ఋతుస్రావం ఏకారణంచేత నిలిచిపోయినను "రితుదేవి" (రిజిస్టర్డు) 6 గంటలలో సరిచేయును. రూ. 2/8. వి. పి. అ. 12.
సంతాననిరోధానికి "ఉదయిని" ప్రశస్తమైనది. తాత్కాలికం రూ. 2 – శాశ్వతం రూ. 3/8/-
Kaviraj S. K. Chakravorty, F.D.S.
(M. A. V.) Sirajgunj, Bengal.

నిక్సాల్
డాక్టర్లు ఎందుకు పుచ్చుకోమంటారు

స్త్రీ పురుషులకు ఆరోగ్యంగాను, బలంగాను వుంచును. ఇది బలహీనత, నపుంసకత్వములను పోగొట్టి సంసార సౌఖ్యము నొసంగును. ఎంతమాత్రము హానిచేయదు. అన్ని ఋతువులలోను సేవించవచ్చును. యితర సామాన్య బలవర్ధక ఔషధాలకు వలె జీర్ణకోశాన్ని పాడుచేయదు. సాధారణంగా మూడువారాలలో అద్భుతఫలితాల నిచ్చును. మీరేవాడండి. పెద్దసైజు రు. 8/- చిన్నసైజు రు. 3/4/- పురుషులకందు పంచదార పూత, స్త్రీలకందు బంగారుపూత పూయబడినది. సోల్ ఏజెంటు:

NASH & ELLIS,
(3) Prospect Chambers annexe
Fort, Bombay.

రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు)వారి
కుష్టు - సుఖ - చర్మ బొల్లి -
ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సకని పెట్టి, వేనకువేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు:—
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) కణూరు, తూర్పుగోదావరిజిల్లా.

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

రంట తనకోసం. తండ్రి చచ్చిపోయీదాకా తనకీ చూపే లేకపోయిందంట. తరవాతేనా, వండలమీద నేతి వ్యాపారం కనక మొగదిక్కు లేకపోవడం లోటుగా కనబడి, హఠాత్తుగా మనస్సు కలిగిపోయిందంట. కచ్చితంగా చెప్పేసిందంట తల్లికి. ఈసందుబొట్లో చూశారంట యెవరెవరో; కాని, కులదేవత కనక, శ్రీకృష్ణులవారు, తనవంటి తిమ్మన్నని జతకలిపారంట తనకి" అంది, బులిపిస్తూ.

గోవిందమ్మ యథాప్రకారంగా చూచుని "తరవాత?" అనడిగింది.

"తరవాతా, తరవాతా?" అంటూ యాదాలాభంగా నారమ్మ అటూ యిటూ చూడగా "యింటికి వెళ్లిపోతున్నా నమ్మగారూ" అంటూ వచ్చి పాలికాపుపుల్రాడు మూరాన యెదురుగా నుంచుని వున్నాడు.

"వస్తా నుండవమ్మా" అంటూనే గోవిందమ్మ వాడితో చక్కాపోయింది.

17

రెండుమూడు గడియల పొద్దుమాత్రమే వుంది.

పిల్లగాలికి వూగిసలాడుతున్న రాచవుసిరిక చెట్టు వసారాగోడమీద అడివిఫిలిం ప్రదర్శిస్తోంది.

పసువుల పాకమీద, అంతటా, బూడిదిగుమ్మడిపళ్లు స్ఫటికశివలింగాల్లాగ మెరుస్తున్నాయి.

వర్ల నూతిపక్కని, మునగచెట్టుకి కట్టివున్న లేగదూడ, పాలికాపు అప్పుడే వేసిన చెంగలిపరకలు పుటుకూపుటుకూ కొరుకుతోంది.

చలవచేసిన తెల్లబట్టల గుట్టలాగ పాకలో పడుకుని, పడమటావు నెమరువేస్తోంది.

పిడకలకూ డంతా అలుముకుని వున్న బీరపాదు మొహిరీలు విజల్లుతున్నట్టు గుత్తులు గుత్తులుగా పువ్వులు విడుస్తోంది.

బట్టలపిల్లి యెలకలకోసం గడ్డిమేటి దగ్గిర హొడుపేసు కూచునివుంది.

పెరడంతా తిరిగి, కడుపునిండా తిని. నూతిపళ్లెంలో నీళ్లు తాగి, కోడిపెట్టలూ పుంజాలూ గూటికి చేరుకుంటున్నాయి.

నేరువుగట్టున వున్న రావిచెట్టుమీదికి, కయికురు 'బొయికురు' మని రొదచేస్తూ, వందలూ వేలూ కాకులు చేరుకుంటున్నాయి.

గోవిందమ్మా నారమ్మా కూడా యెసట్లు పడేసుకునే సమయం అది.

ఆవుకి చిట్టూ తవుడూ పెట్టి, గోవిందమ్మ పాలుకూడా తీసే సమయం అది.

ఈసంగతి జ్ఞాపకం వచ్చి "మరి పోతా" నంటూ లేచినుంచుంది నారమ్మ; కాని గభీమని ఆమెని పొదివిపట్టుకుని "తరవాత యేం జరిగిందో అది కూడా చెబితే గాని వెళ్లనివ్వ" నంటూ మళ్లీ కూచోబెట్టింది గోవిందమ్మ.

"కాసూ కూడదంటే నాతోపాటిక్కడే భోంచేస్తువు గాని" అనిన్నీ చెప్పిందామె.

దానికి "మా క్కేం, మాతల్లే" అంటూ తన సంబరం కనబరిచి "సుప్పెకు గింజలు పొంకించుకోడం యెంతసేపూ? పోనీ, కొంచెం పొద్దోయినా, ముచ్చటపడుతున్నావు కనక, పడుచుపిల్లవు నువ్వు వింటే తప్పు నాలో జీర్ణం చేసుకుంటే యేమందం కనక, జరిగిందంతా నీకు చెప్పి వెళతాలే అమ్మా" అంటూ సరిగా కూచుంది నారమ్మ.

"మాయింట్లో భోంచెయ్యకూడదూ అత్తా?"

"ఏం భోంచేస్తే? అక్కడ పని కూరలూ పది పిండివంటలూ మించిపోతున్నాయనా నువ్వింత ఆదరంగా పిలుస్తూ వుంటే కాదనడానికి?"

"మరింకేం?"

"ఈపూటకి పోనియ్యమ్మా, పాడుచేసుకుంటే నాకేం లాభం, నీకేం లాభం, పొద్దున్న చేసుకున్న కూరా పులుసూ—"

"అయితే, రేపు తప్పదు మరి" అని గారాం కుడిచింది గోవిందమ్మ.

అది చూసి వొకమూటుదాసీనంగా నవ్వేసి, తరవాత "నాతల్లి, నాతల్లి" అని పూర్వవ్యాసతో గోవిందమ్మ కణతలమీద మెటికలు విరిచింది నారమ్మ.

చివర "అక్కడ నా తిమ్మన్న యెంత గౌరవిస్తున్నాడో యిక్కడ నువ్వూ అంత గౌరవిస్తున్నావు. మీరిద్దరూ యిలా కనిపెడుతూవుంటే యిక నాకేం లోటూ?" అనడుగుతూ ఆమెని వొళ్లోకి తీసుకుంది.

దీంతో, అడ్డాల్లో బిడ్డ అయిపోయింది గోవిందమ్మ.

ద్వంద్వాతీతమైన శైశవభాగ్యం వొక్క క్షణకాలం ఆమె మొగాన లాస్యం చేసింది.

తల్లిపోయిన పదేళ్లనుంచీ ఆమె యీసన్నివేశం యెరగదు.

మరిచిపోయింది.

కాని, ఆక్షణమూ పరవశ అయివుండి, వుత్తరక్షణాన యౌవనవ్యగ్ర అయిపోయింది.

ఆమె చూపుల్లో నల్లగలవలు రూపొందాయి.

"నీకు పాయసం అంటే మహాయిష్టం. చాలామాట్లు చూశాను నేను, సామ్యాలింటోనే వున్నాయి, చేస్తానేం అత్తా?" అంది గోవిందమ్మ.

"అదెందుకు తల్లీ యిప్పుడూ?" అని వైరాగ్యం నటించింది నారమ్మ.

"అలాకాదు, పెద్దదానవు నువ్వు, తగునమ్మా అంటూ నిన్ను పిలిచి వొట్టిభోజనం పెట్టనా? పచ్చకర్పూరం పలుకులూ అవీ యింట్లోనే వున్నాయి, మొన్ననే తెప్పించుకున్నాను చెంచయ్యన్నయ్యచేత పావలా యెత్తు కుంకుమపువ్వు" అంది గోవిందమ్మ, చూపుల్లో తన దర్జా కనబరుస్తూ.

"అన్ని వంటలూ చెయ్యగలవు నువ్వు. భగవంతుడు నాలుగు రాళ్లు కూడా యిచ్చాడు, నీకేం లోటూ?" అని వుబ్బేసింది నారమ్మ.

దానిమీద సరదాపడి సరదాపడి, జంకి జంకి, చూసిమూసి, చివరికి సాహసించి "తిరపతి మెప్పుడేనా చేసి పంపించిందా అత్తా తిమ్మన్నకి?" అనడిగింది గోవిందమ్మ, వుబలాటపడుతూ.

"చెయ్యనూ చేసింది, పంపనూ పంపిందమ్మా, నేనే చెప్పి చేయించాను; కాని పస్తబియ్యంతో చేసి బెల్లం పడేసింది కసింత"

"బెల్లమా? అదేనా కసింతా?" అంటూ విస్తుపోయింది గోవిందమ్మ.

"వచ్చినదా వయిపోయింది నాకు పట్టుకువెళ్లడానికీ, తిమ్మన్నికి పెట్టడానికీని"

"పుచ్చుకున్నాడా?"

"నాబలవంతాన కూచున్నాడు; కాని రుచా పచా, వొక్క మిల్లిగరిపెడే నోట వుంచుకుని, వెలపరించుకుంటూ కోళ్లముందుకి గెంటేశాడు గిన్నికిగిన్నీ"

ముందు ముక్కుమీద వేలేసుకుని "ముండాసవసం" అంది గోవిందమ్మ.

తరవాత "వంటింటో" కూచుని తనేం కతికినా చెల్లుతుంది; గాని, కోరుకున్న మొగమనిషికి పంపడం—సిగ్గూ భిడియమూ లేకపోతే సరీ" అంటూ చీదరించుకుంది.

చివరికి "పస్తబియ్యానికీ బెల్లానికీ కవకలుస్తుందా యెక్కడేనా? అసలు, పచ్చకర్పూరమూ కుంకుమపువ్వూ జీడిమామిడి పలుకులూ సారపప్పూ కిసిమిసిపళ్లూ అచ్చావునెయ్యీ పడకుండా పాయసం అంటే యేమిటి పాయసం?" అని ఘుమాయించి అడిగేసింది.

"కాదూ తల్లీ?" అని బుగ్గలు నొక్కుకుంటూ అందుకుంది నారమ్మ.

"నువ్వు చెప్పిన వస్తువులు కళ్లతో చూసేనా వుంటేనా అదీ? పల్లెటూళ్లో పుట్టి, పల్లెటూళ్లో పెరిగి, పల్లెటూళ్లో మగ్గిపోతోంది — మోటమనిషి — పోనిస్తూ దాని వూసెందుకు మన కింకా?"

"నేను చెప్పుకోడం కాదు గాని రేపు చూస్తావుగా?"

కొంచెం అహమిక కనపరుస్తూ గోవిందమ్మ యిలా అడగ్గా, "నేను చూడ్డంతో సరిపోతుందా?" అని యెదురడిగింది నారమ్మ.

"మరేమిటి?" అంది గోవిందమ్మ, చకిత అయి.

"అది ఆరగించి నేనింటికి పోతూవుంటే వీధికి వీధంతా గుమ్మ మనిపోదూ?"

"అంతేకదా?" అంటూ మందహాసం చేసింది గోవిందమ్మ.

"ఆ పరిమళానికి, దారే పోయీవాళ్లంతా నన్ను చుట్టుకోరూ?"

"వులకం;" అంటూ తల అయిమూలగా యెగరవేసుకుంది గోవిందమ్మ.

"అంతేనా?" అని మళ్లీ మొదటికి వచ్చింది నారమ్మ.

"ఇంకేమిటమ్మా! మరీ?" అంది గోవిందమ్మ బెదురుచూపులు చూస్తూ.

"నాకెందుకు తెచ్చావు కాదని తగువు పెట్టనూ తిమ్మన్నా?"

మొగంమీద మొగంపెట్టి, సాగతీసుకుంటూ నారమ్మ యిలా అడగ్గా "బాబోయ్" అంటూ ముడుచుకుపోయింది గోవిందమ్మ.

ఆమాటలో తాను బేజా రయిపోయినట్టు నటించబోయింది; గాని భయానికి బదులు ఎంతో సుఖం కలిగినట్టు గుర్తుగా శరీరం పాదాదిశిరఃపర్యంతమూ పులకలు పేటెత్తాయి

ఆర్తికి మారుగా ఎంతో ఆనందం కలిగినట్టు సూచనగా, బాలభానుని అరుణకిరణాలతో ప్రఫుల్లం అయిన తామరమొగ్గలాగ మొగం వికసించింది.

అలాంటి అదృష్టం యెప్పుడెప్పుడని ఉవ్విళ్లూరుతున్నట్టు లక్ష్యంగా, నీటిపైభాగానికి వచ్చి వొక్కమాటు చెంగుమన్న బేడిసమీలలాగ ఆర్ద్రనేత్రాలు చమక్కు మన్నాయి.

"హాయ్‌హాయ్" అనబోతున్నట్టు చిహ్నంగా, కెంపెదవులు స్ఫురించాయి.

ఇదంతా పరకాయించి, "వెరితల్లీ" అంటూ గోవిందమ్మ మొగం నిమిరి, తాపీగా ప్రారంభించింది నారమ్మ

"డబ్బుండడం కాదమ్మా ప్రధానం ఖర్చుపెట్టడం చేతకావాలి. పిండివంటలు చెయ్యడం చేతకావడం కాదమ్మా ముఖ్యం రుచి తెలవాలి. తాను తినడం కాదమ్మా గొప్ప వొకళ్లకి పెట్టాలి"

"నిజమే" అంది గోవిందమ్మ.

"పెట్టడంలోకూడా మళ్లీ తారతమ్యాలున్నాయి. కడుపు మాడి చచ్చే బీదవాళ్లకి పప్పూ పులుసూ వేసి తిన్నంతా అన్నం పెట్టాలి; గాని రారమ్మని కాస్త అరిసిముక్క చేతిలో పడేసి పొమ్మంటే యేమి సుఖమూ? అల్లుణ్ణి తీసుకువచ్చి రకరకాల పిండివంటలు చేసిపెట్టాలి; గాని పప్పూ కూరా పెట్టి మరి దయచెయ్యి అంటే—"

"సిగ్గుసిగ్గు" అంటూ నోరు మూసుకుంది గోవిందమ్మ.

"అవునుగదా? మరి నీవంటి బంగారు బొమ్మ "రాజా" పాయసం చేసి నవమన్మథుడివంటి మాతిమ్మన్నకి—అబ్బా! అబ్బా! ఆరుచి తలుచుకుంటేనే నోరూరిపోతోందే నాతల్లీ! భావించుకుంటేనే ఆపరిమళం ముక్కెక్కిపోతోందే మామ్మా"

అవ్యవధానంగా ఇలా అని గోవిందమ్మని గుచ్చికౌగిలించుకుంది నారమ్మ.

తానూ తిమ్మన్నా యేకకంచంలోనే ఆ పాయసం పుచ్చుకుంటున్నట్టు భావించుకుని, ఆకౌగిటనే నిర్భరానందం అనుభవించింది గోవిందమ్మ.

సోవియట్ ఆర్థిక నిర్మాణం

రచన: జె. జోఫీ
అనువాదం:
శ్రీ యస్. వి. ఎస్. ప్రసాదరావు

(గతసంచిక తరువాయి)

ప్లానులను ఎలా వేస్తున్నారు? అనే విషయానికి ఉదాహరణగా ప్రతిసంవత్సరం పరిశ్రమలలో వేసేప్లానులను తీసుకోవచ్చు. సంవత్సరమున కొకసారి ప్లానులను వేసేపద్ధతి అమలులో పెట్టుటయేగాక, మూడుమాసముల కొకసారికూడా ప్లానులనువేస్తున్నారు. సంవత్సరప్లానులో ఈమూడుమాసముల ప్లాను ఒకభాగంగా ఉంటుంది. కొబట్టి ఆచరణలో నిర్మాణయుక్తంగా పనిసాగుతోంది. క్రొత్తసంవత్సరానికి ప్లానులు ఆరు ఏడు నెలలు ముందుగానే ప్రారంభిస్తారు.

మొత్తంమీద దీని నొకభాగంగా అంగీకరించి భావికార్యాచరణకు పూనుకుంటుంది. ఏయేపరిశ్రమలు వెనకబడియున్నవి. ఎందువల్ల వెనుకబడియున్నది, ఏయేపరిశ్రమలు ప్లానుప్రకారం కార్యక్రమాన్ని జయప్రదంగా నడుస్తోంది, ఏయేమార్గముల ననుసరించినందువల్ల పనిచురుకుగా సాగుతోంది, మొదలైన విషయాల నన్నీ ప్రభుత్వం పరిశీలించి తగిన మార్గముల నన్వేషించుట ద్వారా దేశమందంతటా పని ఒకపద్ధతి ప్రకారం జరుగుతోంది.

ఫలితములను క్రోడీకరించుటతోను ప్రభుత్వము తృప్తిపడక తరువాత సంవత్సరాలలో ఎలా పని చేయవలసిందీకూడా ప్రభుత్వం నిర్ణయిస్తుంది. సోవియట్ రష్యాప్రభుత్వ విధానం పదకొండవ సూత్రములో ఆర్థిక నిర్మాణపద్ధతులనుగూర్చి ఈవిధంగా ఉంది.

"సోవియట్ రష్యా, ప్రజల ఆర్థికజీవితము ముందుగానే నిర్ణయించబడి, ప్రజల సంపదను అభివృద్ధిచేసి, కార్మికుల పరిస్థితులను బాగుచేసి, వైజ్ఞానికాభివృద్ధిని కల్గించే నిమిత్తం, స్వాతంత్ర్యాన్ని కాపాడి అభివృద్ధి నిరోధకులను ఎదుర్కొనే ఉద్దేశ్యం ప్రభుత్వం జాతీయఆర్థిక నిర్మాణసంఘ సలహాల నుపయోగించుతారు."

అభివృద్ధి చేయడమే

ఈ పద్ధతిలోని ప్రతి అంశం ఈపై ఆశయాలకు లోబడే ఉంటుంది.

ప్రభుత్వమువా రిచ్చే ప్రతిప్రాథమిక కార్యక్రమం అన్నిపరిశ్రమల పరస్పర ఐకమత్యానికి ఆధారంగా ఉంటుంది. ఇనుము ఉత్పత్తిని అభివృద్ధిచేసే, కార్యక్రమానికి, ముడి ఇనుము బొగ్గు ఆధారంగా ఉంటాయి. బడిపిల్లల హాజరు ఎక్కువ కావాలంటే, క్రొత్తగా బడికివచ్చే పిల్లలకు క్రొత్తభవనాలు, ఉపాధ్యాయులు, పుస్తకాలు, నిధులు, ముందుగానే ఆలోచించి, ఏర్పరచాలి. ఈ ప్లానింగు కార్యక్రమంయొక్క ముఖోద్దేశం సరియైన అంచనాలను ముందుగా వేసి ఆర్థికవైజ్ఞానిక శాఖోపశాఖలను అభివృద్ధి చేయుటయే.

ప్రాథమిక కార్యక్రమాన్ని నిర్ణయించే ముందు, ప్లానింగు కమిషన్‌వారు, ప్రభుత్వంవారుకూడా, అందుబాటులో నున్న సహజసంపదను, అప్పటికున్న ఉత్తిను శక్తిని, క్రొత్తగా నిర్మింపబడిన కర్మాగారాలు ఎంతవరకు పనిచేయగలిగిందీ, ఎంతమంది కార్మికులు అవసరమయేది మొదలుగాగల విషయాలను ముందుగా పరిశీలిస్తారు. అప్పటికున్న ఉత్పత్తికంటే ఎక్కువ అవసరమని ప్రభుత్వమువారికి తోచినట్లయితే కావలసినంతవరకు ఏర్పాట్లు చేస్తారు.

1935 నాటి రైల్వేరోడ్ల కారుల నిర్మాణమే ఇందుకు ప్రబలనిదర్శనం.

1934 లో పరిశ్రమలకు, వ్యవసాయమునకు కావలసినన్ని రైలురోడ్లపై నడిచేకార్లు లేవు. ప్రభుత్వము ఇతర ప్రయత్నముల తోపాటు రైలురోడ్లకార్లనుకూడా అభివృద్ధి చేయ తలపెట్టింది.

ఈ క్రిందిపట్టిక 1934 వరకు రైలురోడ్ల కార్ల అభివృద్ధిని వర్ణిస్తుంది.

1931 సం॥లో	14,832
1932	23,111
1933	23,614
1934	33,513

రైలురోడ్లకార్లను తయారుచేసే కర్మాగారాలు షుమారు సంవత్సరానికి 40,000 కార్లను తయారు చేస్తున్నాయి. సరఫరా సౌకర్యాలను అధికం చెయ్యటానికి ప్రభుత్వం కారుల ఉత్పత్తిని మూడురెట్లధికం చెయ్యాలని నిశ్చయించుకుంది. ఒక్కసంవత్సరంలో 1935 నాటికి 90,000 కార్లను తయారు చెయ్యాలనుకుంది.

ఇతరఫ్యాక్టరీలు ఈప్రయత్నంలో ఏకీభవించిన యీ దేశములోని పరిశ్రమలు, సంపద అంతా ప్రజలసొంతం అయిన ప్రభుత్వం చేతిలో నున్నకారణంచేత ఈకార్యక్రమం అనుకున్నదానికంటె ఎక్కువ ఫలితాన్ని మాచింది. 1935 లో కృషిసల్పి 90,758 కార్లను తయారుచేశారు.

ఈ ఉదాహరణయే, ఒకేపద్ధతిపై కార్యక్రమం జరుపబడినందున అచటి జాతీయ ఆర్థికాభ్యుదయాన్ని నిరూపించటానికి చాలు.

కొన్ని సమస్యలు

ప్రభుత్వమువారు ప్లానులకు సలహాలనొసంగే విషయములలో అప్పటి పరిస్థితులను పూర్తిగా అవగాహనచేసుకుని ఆప్లాను నిర్విఘ్నంగా కొనసాగేందుకు ఉపయోగపడేపరిశ్రమలనుకూడా సూచిస్తుంది. కార్యరంగంలో ఎదుర్కొనే సమస్యలను ముమ్మందుగానే గ్రహించి తగిన కర్తవ్యాన్ని నిర్ణయించుకొనుట అతిముఖ్యము. ప్లానుతో ఇమిడిఉన్న సమస్యలను నిర్ణయించుట అప్పటి ఆర్థిక రాజకీయ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు రెండవ పంచవర్ష ప్రణాళిక (1933-37)ను తీసుకుందాం. ఆ సమయంలో పారిశ్రామిక పునర్నిర్మాణం జరిగింది. జాతీయ ఆర్థిక సహాయంలో ఆధునిక యంత్రములను వివిధపరిశ్రమలకు సంబంధించినవాటిని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంలో పారిశ్రామిక కేంద్రములను విరివిగా నిర్మించుటకు గాను, ఈ పనినే ప్రధానసమస్యగా పరిగణించి, ఈ రెండవ పంచవర్ష ప్రణాళిక సమయంలో సర్వశక్తుల్నీ కేంద్రీకరించి పనిచేశారు. యంత్రనిర్మాణంకోసరం ఇనుముగనులను కనిపెట్టుట, గనులలోనుండి లోహములను తీయుట మొదలైన యంత్ర నిర్మాణమునకుపయోగపడే కృషిచేశారు.

రెండవ పంచవర్ష ప్రణాళిక సమయంలో (యంత్రములను తయారుచేసే పరిశ్రమల అవుట్‌పుట్ 9,400,000,000 రూబుల్సు నుండి 27,500,000,000 కు పెరిగింది.

కమీసార్ల సంఘంవారు ప్రభుత్వమువద్ద నుండి ప్లానులను గూర్చిన సలహాలనుపొందిన తర్వాత, వారి అధికారముక్రింద ఉన్న పరిశ్రమలకు సంబంధించు ప్రాథమిక కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు. ప్రతి పారిశ్రామిక కేంద్రమునకు అందజేయబడిన ప్లాను ఆ కేంద్రమునకు సంబంధించిన అన్ని శాఖలకు వర్తిస్తుంది.

అప్పుడు ప్రాథమిక కార్యక్రమాన్ని గురించి, ఆ పరిశ్రమల మానేజర్లు, ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌వారు, ఆయా కేంద్రములకు సంబంధించిన ప్రజాసంస్థలవారు చర్చిస్తారు. ఆ కార్యక్రమం జయప్రదంగా కొనసాగటానికి అవకాశ మున్నదీ లేనిదీ ఆ ప్లానువలన ఉత్పత్తి ఎక్కువచేయగలిగినదీ లేనిదీ మొదలుగాగల విషయాలనుగూర్చి తీవ్రముగా ఆలోచించి వారివారిఅభిప్రాయములను వెలిబుచ్చుతారు. ఇలాంటి చర్చల సందర్భంలో ఆరితేరిన పనివారైన స్టాకోనోవ్ ఉద్యమమునకు చెందిన సభ్యులు ప్లానులను పరిశీలించి, అవసరమైన యెడల ప్లానులకు సవరణలను చేస్తారు.

ప్రభుత్వగౌరవమూ, ప్రజలలో పలుకుబడీ

ఈ విధముగా ప్రజాభిప్రాయము సంపాదింపబడి క్రొత్త సవరణలతోను, నూతన సలహాలతోను తిరిగి వారివారికి సంబంధించిన కమీసార్ల సంఘములకు అందజేయబడుతుంది. అప్పుడు కమీసార్ల సంఘంవారు నూతన సలహాల నందుకొని, తిరిగి చర్చించి, వారి అభిప్రాయములతో సహా, అట్టిప్లానును తిరిగి ప్రభుత్వమువారికి అందజేస్తారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ముడిపదార్థములను, ధనము, వంట చెరకు, మొదలైన సాధనసామగ్రులను గూర్చిన అంచనా పట్టికను కూడా కమీసార్ల సంఘంవారు ప్రభుత్వానికి అందజేస్తారు. ఎంత నిర్మాణ యుక్తంగా ఈ నూతన ఆర్థిక వ్యవస్థ పని చేస్తోంది!

ప్రభుత్వమువారికి ఈ విధముగా చేరిన ప్లానులను ప్రభుత్వ ప్లానింగ్ కమిషన్‌వారు పరిశీలించి తమ అభిప్రాయము వెల్లడిస్తారు వేర్వేరు ప్లానులపైన.

ప్లానులను గురించి అంత్య నిర్ణయాన్ని కమీసార్ల సంఘంవారికి అందజేసేముందు, ఆయాపరిశ్రమలలో నిపుణులైనవారి అభిప్రాయాలను, ప్రభుత్వ ప్లానింగ్ కమిషన్ వారి అభిప్రాయములను ఆధారంగా జేసుకుని ఆలోచిస్తుంది. ప్రభుత్వము నిర్ణయించే విషయం ఇక చట్ట రూపంలో బయటికి వస్తుంది.

ప్రభుత్వము అంగీకరించి చట్టముగాచేసిన ప్లానుప్రకారం కమీసార్ల సంఘంవారు కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు.

సోవియట్ శ్రామికులు ఈ ప్లానులకు సంబంధించిన చర్చలలోను, సమావేశములలోను ఉత్సాహముతో పాల్గొనుటయేగాక, ప్రభుత్వమువా రిచ్చిన కార్యక్రమాన్ని జయప్రదంగా జరపటానికికూడా ఉత్సాహంతో పనిచేస్తారు. ప్రభుత్వమువా రిచ్చే ఉత్పత్తిని గురించిన సూచనలు, అంతకంటెఎక్కువ ఉత్పత్తి జరుగగూడదని మాత్రమే. ప్రభుత్వమువారువేసిన అంచనాకంటె ఎక్కువ ఉత్పత్తిని తయారుచేసి గౌరవాన్ని పొందటానికి ప్రతి పరిశ్రమలోని కార్మికులు పనిచేస్తారు. ప్రభుత్వ అంచనాకంటె ఎక్కువ ఉత్పత్తి చేసిన పారిశ్రామిక కేంద్రపు మేనేజర్లకు, కార్మికులకు ప్రభుత్వం పారితోషికాలిస్తుంది.

పరిశ్రమలోను, వ్యవసాయములోనూ, సరఫరా, విద్యావిషయములలోను, కళారంగంలోనూ, వ్యాపారము మొదలైన వివిధశాఖలలోను ముందంజవేసి అభివృద్ధికి తీసుకువచ్చిన నిపుణులు ప్రభుత్వ గౌరవాన్ని పొందుటయేగాక ప్రజలలో పలుకుబడిని హెచ్చుగా సంపాదిస్తారు.

ప్లాను శాస్త్రము.

సోవియట్ రష్యాలో ప్లానింగు సూత్రముయొక్క ముఖోద్దేశము, జాతీయ ఆర్థిక స్థితిని బాగుచేయుట, ప్రజలలో విజ్ఞాన ప్రబోధము చేయుట, ప్రజల జీవితమును అభివృద్ధిపరచుటయే.

ప్లానులలో నిర్ణయించబడిన ప్రతివిషయము, ఆధునిక యంత్రసహాయముతోను, దేశములోని సహజసంపదతోను, వీలైనంత మానవుని తక్కువశక్తితోనూ, ఎక్కువ నేర్పరితనంతోను కూడి ఉంటుంది.

ఈ బ్రహ్మాండమైన నిర్మాణము దేశములోని శాస్త్రవేత్తల, సంస్థల సహాయము లేక జయప్రదముగా కొనసాగదు.

నిర్మాణ కార్యక్రమములో శాస్త్రవేత్తలు, ఎక్కువగా తోడవుతారు. సోవియట్ రష్యాలో కొన్ని సమయములలో ఇతర శాస్త్రవేత్తలను కూడా సంప్రదించి కార్యక్రమాన్ని సాగిస్తారు.

ప్లానింగు కార్యక్రమములో ఎక్కువగా సహజ సంపదనుగురించి ఆలోచిస్తారు. అంతేగాక ఏయే ప్రదేశాలలో ఎలాంటి పరిశ్రమలను ప్రవేశపెట్టాలో గూడా దీర్ఘంగా ఆలోచించినమీదనే నిర్ణయిస్తారు.

ప్లానింగు కార్యక్రమముయొక్క ఆచరణలో అనేక ప్రముఖ సమస్యలు బయలుదేరతాయి. ఏయే పరిశ్రమకు ఎంతెంత వచ్చునో నిర్ణయించవలసిందీ, సరకుల ధరలు, క్రొత్త నిర్మాణములు మొదలైనవి, అందులో కొన్ని.

ప్రపంచప్రశంసకు పాత్రులు

సోవియట్ రష్యా ప్రభుత్వ ప్లానింగు కమిటీలో పెద్దపెద్ద ఇంజనీర్లు, టెక్నీషియనులు, భూగర్భ శాస్త్రజ్ఞులు, డాక్టర్లు, ఆర్థిక వైజ్ఞానిక శాఖలలో ఆరితేరిన నిపుణులు సభ్యులుగా ఉంటారు. కమీసార్లు, వివిధ ప్లానింగుసంస్థలు వారికి పైగా ప్రసిద్ధ శాస్త్రవేత్తలను, శాస్త్ర పరిశోధనాకారులను ప్లానులను వేసే సమయములలో సోవియట్ ప్రభుత్వం ఆహ్వానించి సలహా తీసుకుంటుంది. ఈ సమిష్టి నిర్ణయాలవల్ల అన్ని శాఖలలోను, శాస్త్రపరిశోధనము నుపయోగించి ఫలితములను పొంది ఆర్థికస్థితిని అభివృద్ధిచేయుటకు అవకాశము కలుగుచున్నది.

వందలకొలది శాస్త్రపరిశోధనాలయాలు సోవియట్ రష్యాలో స్థాపించబడినాయి. అట్టివానిలో అనేకం ప్రపంచ ప్రసిద్ధి గాంచినాయికూడాను. సోవియట్ గణిత శాస్త్రజ్ఞులు, వైద్య పరిశోధన శాఖవారు ప్రత్యేక ప్రపంచ ప్రశంసకు పాత్రులైనారు. శాస్త్ర పరిశోధనాలయాల నన్నింటిని ప్రభుత్వమే పోషిస్తోంది.

ప్లానుల పరిశీలన

ప్లానులను వేయటం నిర్మాణములోని మొదటి మెట్టు. కార్యరంగంలో ఆ ప్లానును నిర్విఘ్నంగా కొనసాగించటంకూడా ముఖ్యమైన విషయమే. ఈ బాధ్యత ఆప్లానుల ప్రకారం పనిచేయు వేలకొలది సాధారణ ప్రజలకు సరియైన పంథాను చూపి, పనిచేయించుటపై ఆధారపడియున్నది.

సకాలములో ప్లానులోని అన్ని విషయాలు నెరవేరేనిమిత్తం ప్రభుత్వం ప్లానులను గురించి ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. ఈ శ్రద్ధ కేవలం ప్రభుత్వమువారు వహించేదే గాక శ్రామికులుకూడా శ్రమ తీసుకుంటారు. కార్యాచరణం ప్లానులు ఎలా జయము పొందుతున్నదీ, ప్రతిదినము పత్రికలలో ప్రకటింపబడుటవలన ప్రజానీకం పూర్తిగా ప్లానులను గురించిన భోగట్టా తెలుసుకోగలుగుతోంది.

ప్రభుత్వము ప్రత్యేకముగా గమనించి, వివిధ సంస్థలు చేయుచున్న పనిని పరిశీలించి అవసరమైనయెడల సహాయంచేస్తుంది.

ప్రభుత్వమువా రిచ్చే ప్రోత్సాహము సలహాలు కేవలం ఆయా సంస్థలవారి కుపయోగపడుటయేగాక జాతీయ ఆర్థికస్థితికి ఎంతో సహాయపడుతోంది. కొన్ని సంవత్సరాల క్రింద బొగ్గుపరిశ్రమ కొంత వెనుకబడింది. ఆ సందర్భంలో సోవియట్ ప్రభుత్వము, కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘముకలిసి, దేశములోని నిపుణులైన గని పనివారలను మాస్కో నగరంలో సమావేశపరిచారు. అప్పుడు అచట సమావేశమైన ప్రతినిధులు చేసిన ఉపన్యాసాలవల్ల బొగ్గుపరిశ్రమ ఎందుకు వెనుకబడి యున్నదీ విస్పష్టమయ్యింది. ఈ మహాసభవారు ప్రభుత్వమువారికి అందజేసిన భోగట్టా, సలహాలను అనుసరించి కూలిరేటును మార్చి, ఇంజనీర్లను, టెక్నీషియన్లను బొగ్గు తీసేప్రదేశములలో పనిచేయించింది ప్రభుత్వం. ఈ మార్పువల్ల ఒక్క సంవత్సరంలోనే బొగ్గు ఉత్పత్తి నూటికి 23 వంతులు పెరిగింది.

సలహాలు, సూచనలు, చేయుటయేగాక అవసరమైన యంత్రాలయాలకు ధనసహాయముకూడా చేస్తుంది.

ఆర్థిక నిర్మాణ కార్యక్రమానికి రోజువారీతనిఖీ బాగా ఉపయోగపడుతోంది.

ఆర్థికనిర్మాణముయొక్క లాభాలు:

సోవియట్ రష్యా, ఏ ఇతరదేశము అవలంబించని ఈ పద్ధతి ననుసరించి పోవుటవలననే నానాటికి అభివృద్ధి చెందుతోంది. 1913 నుండి 1938 వరకు సోవియట్ రష్యాలోని పారిశ్రామికాభివృద్ధితో ఏ ఇతర పెట్టుబడిదారీ దేశంకూడా సరితూగలేదు. గోధుమ ఉత్పత్తి ప్రపంచంలో 1913 నుండి నూటికి 26 వంతులు మాత్రమే పెరిగింది. సోవియట్ రష్యాలో నూటికి 114 వంతున పెరిగింది. పత్తిపంట ప్రపంచంలో నూటికి 30 వంతున మాత్రమే పెరిగింది. కాని సోవియట్ రష్యాలో నూటికి 242 వంతులు పెరిగింది. బీటు పంచదార ఉత్పత్తి ప్రపంచంలో నూటికి 26 వంతుకే పెరిగితే, సోవియట్ రష్యాలో బీటు పంచదార ఉత్పత్తి రెట్టింపయ్యింది.

ఆర్థిక నిర్మాణముయొక్క ఫలితాలు ప్రజల వైజ్ఞానికస్థితిలోకూడా కనబడినాయి.

పరిశ్రమలలోను, వ్యవసాయశాఖలోను, సరఫరా, విద్యావిషయములలోను ప్రతి సంవత్సరం వందలకొలది మంది తయారై వివిధరంగాలలో పనిచేస్తున్నారు. 1933లో 22,000,0 మంది పారిశ్రామికులు, సోవియట్ రష్యాలో నున్నారు. 1938 నాటికి ఈసంఖ్య 28,000,000 అయ్యింది. ఆసమయంలోనే జీతభత్యములకు (Payroll) 34,953,000,000 రుబుల్సునుండి 96,245,000 కు పెరిగింది.

సామాన్యశ్రామికుని సరాసరి రాబడి 1933 లో 1,513 రుబుల్సు ఉండేది. అది 1938 నాటికి 3,447 రుబుల్సుకు పెరిగింది. జాతీయసంపద అభివృద్ధి చెందిన దనటానికి నిదర్శనం, ప్రభుత్వరాబడియే. జాతీయ ఆదాయం 1933 లో 48,500,000,000 రూబుల్సు ఉండేది. 1938 నాటికల్లా 105,000,000,000 అయ్యింది.

దోపిడీవిధానం లేనందువల్ల

మానవచరిత్రలో మొట్టమొదటి సామ్యవాద సమాజమైన సోవియట్ రష్యాలో, ప్రతివిషయము ఒక పద్ధతి ననుసరించి జరుగుటవలన సోవియట్ రష్యా ప్రజల సంపద, విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందినాయి. ఈపైన ఉదాహరించిన లేఖలే అందుకు నిదర్శనం.

ఆర్థిక నిర్మాణానికి ఎలాంటి పరిస్థితులు అవసరం?

'ఉత్పత్తి సాధనాలు (ఫ్యాక్టరీలు మొదలైనవి) వ్యక్తుల అధీనములోనుండి తొలగింపబడి సంఘపరం చేయబడినాయి సోవియట్ రష్యాలో. ఉత్పత్తి సాధనాలు ప్రజలందరిసొత్తు కొబట్టి ఒకరి లాభాలను అభివృద్ధి చేయటానికి తాను పనిచేయలేదనీ, ప్రజలందరికొరకు, తనకొరకు పాటుపడుతున్నానని ప్రతికార్మికుడు తలచి ఉత్సాహంతో పనిచేస్తాడు.

నానాటికి అభివృద్ధిచెందే శ్రామికుని ఆర్థికస్థితి జాతీయాభ్యుదయానికి ఎక్కువగా ఉపయోగపడుతుంది. ఉత్పత్తి నానాటికి అభివృద్ధిచెందుతోంది సోవియట్ రష్యాలో!

వ్యక్తుల అధీనములోనుండి ఉత్పత్తి సాధనాలను తొలగించి సంఘవశం చేసుకొనుటవలన, ప్రభుత్వమే తగిన సలహాలను పరిశ్రమలను నడుపుటవలన సోవియట్ ఉత్పత్తి విపరీతంగా ఎక్కువగా అవుతోంది. ప్రభుత్వమే అన్ని పరిశ్రమలను నడుపుటవలన ఏ శాఖలోగాని అనవసరంగా ఉత్పత్తి జరుగదు.

చివరకు అత్యంత ప్రాముఖ్యమైన ఒక విషయాన్ని గురించి ముచ్చటించి ఈ వ్యాసాన్ని ముగిస్తాను. ప్రజల నైతిక రాజకీయ ఐకమత్యము, ఒకరి రక్తాన్ని మరొకరు పీల్చుకునే దోపిడివిధానం లేకపోవడం వలన ప్రజలంతా తమకు నియోగింపబడిన పనిని తమదిగా భావించి, రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నారు. ప్రజలస్థితి నానాటికి బాగుపడుటవలననూ, రాబడి కూడా ఎక్కువైన కారణంచేతనూ, ప్రజలందరు ఆర్థిక నిర్మాణములో తమ సర్వశక్తులను వినియోగించి ఒక పద్ధతిప్రకారం కార్యక్రమాన్ని నిర్విఘ్నంగాను, నిరాఘాటంగాను సాగిస్తున్నారు.

పటుత్వము, ధాతుపుష్టి శక్తి నొసంగుటలో 60 సం॥నుండి జగద్విఖ్యాతి గాంచిన ఆతంకనిగ్రహమాత్రలు వాడుడు. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/-
ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు,
సార్కురోడ్డు, బెజవాడ
తాతా జాలయ్య శెట్టి,
జనరల్ మర్చెంటు, ఒంగోలు.

నవల]

[శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

ఆత్మబలి

1

ఒక్క క్షణం వా రిద్దరూ అలాగే వుండిపోయారు.

ఇంకో క్షణానికి విడిపోయారు.

మరో క్షణానిగ్గాని మాట్లాడలేక పోయారు.

అప్పుడేనా "వొట్టి వెలమనిషివి. మాయామర్మం యెరుగవమ్మ పాపం. ముసిలి దంతే నీకింత మమకారం యెందుకు తల్లీ?" అంటూ నారమ్మే ముందు పలకరించింది.

దాంతో ప్రకృతిలో పడి "తరవాత యేం జరిగిం దమ్మా అత్తా?" అనడిగింది గోవిందమ్మ.

దానికి "ఏం జరిగిందా;......ఏం జరిగిందంటావా?" అని జ్ఞాపకం చేసుకుంటున్నట్టొకమాటు పైకీ వొకమాటు కిందికీ చూసి, ఎంత బుర్రచించుకున్నా జ్ఞాపకమే రాకుండా వున్నట్టొకమాటు మొగం చిట్లించుకొని, చివరికి "మా కాలంలో మే మెరుగుదుమా యేమన్నా నా,వయ్యారిభామల విలాసాలు నే నేం చెప్పగలను తల్లీ? కొకపోయినా మరిచిపోయా, నిందాకొ యెందాకో చెప్పాను చిట్టీ?" అని యెదు రడిగింది నారమ్మ, నిజంగానే మరిచిపోయినట్టు.

"పదడుగులు కూడా నడిచినట్టే నడిచి, బండెక్కేసిం దంట కొసకి" అని అందించింది గోవిందమ్మ.

"మరే మరే, కొసకి బండెక్కేసిందంట. దీనిమీద "తిమ్మన్నే యెక్కమన్నాడా?" అనడిగావు నువ్వు అవునా?"

"అవును"

"బండి కాళీగా వుంది. నయమే" అనుకుందంట గొల్లది. రెండు చేతులా రెండు డబ్బాలు పట్టుకుని నడవడం ఆడపిల్లకి కష్టమే" అనుకున్నా డంట నాకొడుకు."

"ఎంత జాలిపడ్డాడో పాపం!" అంది గోవిందమ్మ కళ్లొత్తుకుంటూ.

"జాలి కాదూ? ఉంమారితుమనిషి, చక్కని పిల్ల, విందు పెట్టిన సొగసులాడి—"

నారమ్మ మాట పూర్తి కాకుండానే అందుకుని "కన్నే సిన జాణ" అంది గోవిందమ్మ.

"అలాంటి మనిషిని చూస్తే ప్రాణాలు పీకవూ? అందులోనూ నావెర్రిశంకడికి?"

మందహాసద్యుతులతో గోవిందమ్మ శోణాధరం స్ఫురించింది.

"సరే, తరవాతా?" అందామె.

"మొదట దాని కళ్లు మిసమిసలాడాయంట. తరవాత తనకళ్లు కలకల్లాడాయంట. అవయాక, మళ్లీ మొదట దాని పెదిమలు కదిలిన ట్టయిందంట. మళ్లీ తరవాత తన పెదిమలు కదిలిన ట్టయిందంట"

"జరిగిందానికంటే చక్కగా చెబుతావత్తా నువ్వు" అని నారమ్మని పట్టుకుని నుంచెసింది గోవిందమ్మ.

"సరే, నాకొడుకుమాటలుగాని నామాటలా యేమిటి?"

"అంతలజ్జుగా మాట్లాడతా డానికొడుకు?"

"ఏనాలిగాని చెప్పడం నాతరమా?"

"ఎందుకూ, లేనిపోని బెట్టుసరీ చూపించి పాడుచేసుకున్నా" నని పశ్చాత్తాపపడింది గోవిందమ్మ.

"నువ్వేం చేశావో నాకు తెలవదనుకున్నావా?" అన్నట్టు తలపంకించి మళ్లీ అందుకుంది నారమ్మ.

"ఇదంతా కనిపెట్టి ఎడ్లాగిపోయాయంట"

"శాబాసు"

"శాబా సంటే నువ్వేం చూశావు నాకొడుకు రాజాయెడ్డని?"

"సామాను వేసీవెయ్యడంతోటే వాటికచే కొమ్ములతో మెడమీదికి తీసుకుంటాయంటగా కాడి?"

"వినావుగదా? అలాంటి యెడ్లవి. అవి ఆగిపోగానే బండి వెనక్కి వచ్చిం దంట గొల్లది, ముందు డబ్బాలందుకుని తొట్టిలో పడేసి, తరవాత దానికి చెయ్యందిచ్చాడంట"

"పట్టపగలు నడిరోడ్డునా?" అంటూ వింతపడింది గోవిందమ్మ.

"ఏం, అయితే?"

"అమ్మోయ్! వింటేనే—"

ఇలా అంటూ మళ్లీ వొణికింది గోవిందమ్మ "వెర్రిపిల్లా! నాకు తెలుసు, యీపళంగా, నాకొడుకు యెదటికి వచ్చి నుంచున్నా వంటే కులం కయిపోతుంది, యీ వొణుకంతా" అంది నారమ్మ, వెటకారం నటిస్తూ.

"వద్దత్తా, వద్దలా గనకమ్మా!"

అంటూ చేతులు జోడించుకుని దణ్ణం పెట్టింది గోవిందమ్మ, మనస్సులో మాత్రం ఆ సన్నివేశం భావించుకుంటూనూ కోరుకుంటూనూ.

"కావా లంటే సమయారేదా, వద్దంటే పోయిందా యిది? పూర్వజన్మలో చేసుకోవాలి, యీ జన్మలో పెట్టిపుట్టాలి, లేకపోతే —"

"అదీ నిజమే. కోరిక లన్నీ యీడేరతాయా అందరికీ ? పుణ్యంకొద్దీ పురుషుడు."

"శాస్త్రమే తల్లీ ! శాస్త్రం పూరకే పోతుందా మరి? చూడూ, యెంత వెర్రిబాగుల కులం అయినా శ్రీకృష్ణుడు పుట్టిన కులం కనక గొల్లది యెంత రాజాపని చేసిందో ? మనసు పుట్టవంతోటే చూపు తిమ్మన్న మీద పడక సచ్చెదవలమీద పడితే."

"ఛా! యీన్నిం" అని కళ్లు మూసుకుని పళ్లు జలదరించుకుంది గోవిందమ్మ.

"కానయితే తిరపతమ్మ చూపూ—"

అర్థోక్తిలో అందుకుని "చూపు మంచిదే; కాని, కుళ్లుబుద్ధి. తిమ్మన్న విలవ తెలిసికోగలిగిందా ?" అనడిగింది గోవిందమ్మ.

"తెలిసికోగలిగిందా! తనకూతుర్ని పెళ్లాడతాడే అనుకో. అవిధంగా లోకం కళ్లు కప్పవచ్చు ననుకుంది గాని—"

"కప్పగలదా? కూతురే అల్లరిపెడితే?"

"అదేదవా, తనేడవాను. అంతేనా?"

"తిమ్మన్నకి మాత్రం యేం సుఖం ?"

"నువ్వు నూరేళ్లు వర్ధిల్లి—నాకొడుకూ యిలాగే అడిగాడు. ఇవాళ కంటికి కడివెడు నీళ్లుగా యేడ్చుకుంటోంది, మరి లాభం ?"

"దాని లాభం యెవరి క్కావాలి, తిమ్మన్నే నా సుఖపడుతున్నాడు, పోనిస్తూ అత్తా"

"ఒక విధంగా సుఖమే; గానీ—"

ఇలా అంటూ నసికింది నారమ్మ,

అనుకుని మనస్సు కలిచెయ్యగా "కానీ అంటే?" అనడిగింది గోవిందమ్మ ఆత్రంగా.

"కానీ అంటావా ? కానీ అంటేనా?" అని ఆమ్రేడితం చేసి పక్కకి చూసింది, నారమ్మ.

ఆచూపు గోవిందమ్మని వూపేసింది.

ఏమి టేమిటో అనుకుం దామె.

ఒకొక్కటే కాదనీ అనుకుంది.

ఊరుకోనూ లేకపోయింది.

వెంటనే "యిక కానీ యేమిటత్తా?" అని మళ్లీ అడిగింది, యింకా ఆత్రంగా.

"గొల్లది బంగారబ్బొమ్మే. పండుతమలపాకే. నాకొడుకూడా "అ రాధే యిలా పుట్టిం దనుకో పిన్నమ్మా" అన్నాడు; కాని కులం కాని కులం"

చేతులు తేలవేసుకుంటూ నారమ్మ యిలా అనేటప్పటికి గోవిందమ్మ గుబగుబలాడిపోయింది.

ఆమె కళ్లల్లో ఆశాలతలు పాకాయి.

అది గుర్తించి "తిరపతమ్మ కూడా తన ఆటకి తాళం వేసినందుకు మహోపొంగిపోయా డంట నాకొడుకు" అని వూరుకుంది నారమ్మ, వూగిసలాడుతూనూ గోవిందమ్మ మొగం పరీక్షగా చూస్తూను.

మాట ముగిసీముగియకుండానే "మరిప్పుడు?" అనడిగింది గోవిందమ్మ.

"ఇప్పటికీ కులంమనిషికోసమే చూస్తున్నాడు నాకొడుకు" అని మళ్లీ అలాగే చూసింది నారమ్మ.

ఇది విని, పరిసరాలు మరిచిపోయి కిందికి చూస్తూ ఆలోచనలో పడింది గోవిందమ్మ.

"నారమ్మ కాళ్లు పట్టుకో" అని మనస్సు తొందర పెట్టగా "గొల్లభామ అడ్డుంది పరకాయించుకో" అని బుద్ధి మందలించింది.

దీంతో మరీ కంగారు పడిపోయిందామె.

ఒక్క క్షణం దారీ తెన్నూ కనపడలేదు.

ఉత్తరక్షణంలో మాత్రం "కులంమనిషి దొరికితే మరి గొల్లభామ ?" అని జిజ్ఞాస కలగ్గా, అదే పైకి అనేసిం దామె.

"గొల్లభామ గొల్లభామే" అంది నారమ్మ.

"అంటే ?"

"గొల్లది నన్ను విడిచిపెట్టలేకపోవడం అలా వుండనియ్యి, నేనుమాత్రం దాన్ని విడిచిపెట్టగలనా పిన్నమ్మా ?" అనడిగాడు నాకొడుకు"

"చిక్కు. విడిపోతే దత్తా!"

"భోగంవాళ్లలో కూడా అంత రసికురాలుండదంట. కులంవాళ్లలో కూడా అంత నమ్మకస్తురా లుండదంట. బాపనోళ్లలో కూడా అంత శుచిశుభ్రత ఉన్న మనిషి వుండదంట."

తన దగ్గిర అలాంటి యోగ్యత లున్నాయా లేదా అని ఆత్మపరీక్ష చేసుకుని "అయితే ?" అంది గోవిందమ్మ.

"కలిసి వారందినాలు కాకుండానే, వొకనాడు, ఫలహారం తినిపిస్తూ "నాబతుకూ నాడబ్బూ నీ వి" అంటూ తాళాలు నాకొడుకు చేతిలో పడేసిం దంట అది"

అదృశ్యం భావించుకుంటూ తల వూపింది గోవిందమ్మ.

"దానిమీద నాకొడు కేమన్నాడో—"

"ఏమన్నా ?" డనడిగింది గోవిందమ్మ వులిక్కిపడి.

"మాట్లాడకుండా, ముందు, దాని తాళాలు దానిచేతిలో పెట్టేశా డంట"

"పెట్టేసి ?"

"నాకిదవరకే వున్న డబ్బూ యిక సంపాదించుకునీదీ కూడా నాది. అలాగే, నీకిదివరకే వున్న డబ్బూ, యిక ముందు నువ్వు సంపాదించుకునీదీ కూడా నీదే" అన్నాడంట తరవాత"

[6 వ పేజీ చూడుడు]

రీటా
తలవెంట్రుకలను పెంచును
రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగా పనిచేయును. వేనకువేలువాడి గుణమును పొందియున్నారు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు. రీటా ప్రతిచోట దొరకును వెల సీసా 14 అణాలు.
రీటా హెయిర్ టానిక్

దగ్గు, పడిసెము,
గొంతునొప్పి మున్నగు
బాధలను నిర్మూలించి
రొమ్మును, ఊపిరితిత్తులను
కాపాడుటకు
జావా ఆయిల్ దివ్యౌషధము
లక్ష్మీ బ్రాండు
(రిజిష్టర్డు)
జావా ఆయిల్
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును
అమరచంద్ శోభాచంద్, P. T. Madras

కథలు - గాథలు ★ ★ శ్రీ దిగవల్లి వెంకటశివరావు

ప్రభుభక్తిపరాయణుల "నక్కవినయాలు - ఇచ్చకాలు"

అస్తమానూ కొంపల నాశ్రయించి తిరుగుతూ ఏ రావుసాహెబుబిరుదో ఏ బెంచిమేజస్ట్రీటుద్యోగమో రావడం తోటే మోక్షం సిద్ధించినంత సంతోషం పొందే ప్రభుభక్తిపరాయణులైన దేశీయులనుగురించి ఆదొరలే ఏమనుకుంటారో తెలుస్తే ఆశ్చర్యపోతారు.

1867 వ సంవత్సరంలో ఐ. సి. యస్. వుద్యోగిగా వచ్చి చాలాకాలం మనదేశంలో జిల్లాకలెక్టరుగా వుండి వంగరాష్ట్రంలో ప్రధాన ప్రభుత్వ కార్యదర్శిగాను, కేంద్రప్రభుత్వంలో హోం సెక్రటరీగాను, అస్సాము ఛీఫ్ కమిషనరుగానూ పనిచేసి దేశీయులతో కలిసి మెలిసి తిరుగుతూ మనమంచిచెడ్డలను బాగా గ్రహించి 1904 లో కాంగ్రెసుమహాసభకు అధ్యక్షతవహించిన సర్ హెన్రీకాటన్ గారు తన అనుభవాన్ని గురించి "ఇండియన్ అండు హోం మెమొరీస్" అనే పుస్తకంలో ఇలాగ వ్రాశారు: —

"1857 సం॥ మ్యూటినీ జరిగి పది సంవత్సరాలు అయింది. నేను కొత్తగా ఈ దేశానికి వుద్యోగం చెయ్యడానికి వచ్చిన రోజులలో ఈ మ్యూటినీ అందరి మనస్సులలోనూ శల్యంలాగ మెలుగుతూ వుండేది. వృద్ధిలోకి రావలసిన యువకులైన సివిలియను (ఐ. సి. ఎస్.) ఆఫీసర్ల మనస్సులను ఈ మ్యూటినీ ఒకపీడకలలాగ ఆవహించేది.

దొరలకు మామూలుగా జరిగే బహిరంగమర్యాదలలోను చూపబడే గౌరవములోనూ ఆగంతే అయినా లోటుపాటులు లేకుండావుండేటట్లు కనిపెట్టివుండడం చాలా అవసరమని నేనీ దేశానికి రాగానే వయోవృద్ధులైన దొరలు నాకు నచ్చజెప్పారు. ఈదర్జాను చలాయించడము ఈదేశంలో చాలా సులభమే. ఎందువల్లనంటే, తరాలవెంబడిని విదేశీయపరిపాలనకు లోబడి పారతంత్ర్యమునబడియున్న తూర్పుదేశీయులు (భారతీయులు,) దొరలకు (అధికారులకు) నక్కవినయాలు చూపడానికి, వాళ్లదగ్గర చేరి ఇచ్చకాలు ఆడడానికీ బాగా అలవాటుపడ్డారు. నేను చాలా చిన్నదొరను (చోటాసాహెబు) అయినా ఒక జిల్లాకలెక్టరుచేతికింద అసిస్టెంటుగా నియమింపబడి, అధికారపరంపరానుక్రమచక్రంపైన వాలిన ఒక యీగలాంటివాడనైయున్నా—సామాన్యప్రజల దృష్టిలోమాత్రం నేను అధికబలసంపన్నమైన ఈమహాప్రభుత్వంయొక్క ప్రతినిధిగానే కనబడితీరతాననిన్నీ అందువల్ల ఆ దర్జాకు సంబంధించిన ప్రత్యేక అధికారము, గౌరవము చలాయించడానికి నాకు హక్కువున్నదనిన్నీ వాటిని చలాయించడంలో నేను ఏమాత్రం లోపం జరిగించకూడ దనిన్నీ చెప్పారు. మేము పనిచేసే వాతావరణంకూడా ఇందుకు అనుగుణమైనదే. దేశీయులకన్న అధికుల మనేభావంతో వాళ్లపైన కటాక్షవీక్షణాలు ప్రసరింపచేసేపద్ధతిని అవలంబించేటట్లు చుట్టుపట్లవాళ్లందరూ మమ్మలను ప్రోత్సహించేవాళ్లు. ప్రభుత్వనిర్వహణకార్యంలో చూపవలసినభావాలకిది చాలా విరుద్ధమైన దన్నమాట నిజమే. హిందూదేశాన్ని పరిపాలించడానికి కంపెనీవారి హయాములో పంపేపుత్రవాళ్లను తర్ఫీగు చేసే హెయిలీబరీ కాలేజీలోచదివి, నిరంకుశసంప్రదాయాలను అలవర్చుకున్న పూర్వకాలపు సివిలుసర్విసు అధికారుల మర్యాదలింకా అమలుజరుగుతూనే ఉండేవి. పోటీపరీక్షలలో ఉత్తీర్ణులై వుద్యోగం సంపాదించిన నావంటి కొత్తవాళ్లకు ఈ పాతవాళ్లపద్ధతులు ఆకర్షణీయంగానే ఉండేవి. అవతలపక్క భారతీయులలోనైనా ఈ విపరీతపు పరిస్థితులను ప్రతిఘటించే శక్తులేమైనా వున్నాయా అంటే—లేవు. పూర్వకాలపు సంప్రదాయాలకు అలవాటుపడిన భారతీయులలో ముఖ్యంగా న్యాయస్థానాలను ఆశ్రయించుకుని తిరిగే దేశీయులతోనే మనకు ఎక్కువ పరిచయం. వీళ్ల నక్కవినయాలు, అతినీచమైన వినయవిధేయతలు, ఇచ్చకాలూ, జోహుకుముపద్ధతులు వర్ణించడానికి శక్యం కాదు. ఇది మానవస్వభావాన్ని చెరచివేయగల కుళ్లిపోయిన నరకకూపం. ఈ పరిస్థితులకు నేనుకూడా లోబడిపోయినానని చెప్పుకోవడానికి నేను సిగ్గుపడడంలేదు."

"కాలికింద మట్టి"

ఇంగ్లీషువారీదేశాన్ని చేజిక్కించుకున్న తరవాత వారి అధికారం బలపడినకొద్దీ దొరలు భారతీయులను నీచంగా చూడడమూ తిట్టడమూ, హింసించడమూ ఎక్కువ అయిపోయింది. పరోపకారపారీణుడైన జాన్ బ్రైట్ గారు ఇంగ్లాండులో పార్లిమెంటు సభలో 1858 వ సంవత్సరం జూను 24 వ తేదీన జరిగిన చర్చలో ఇలాగ అన్నారు.

"హిందూదేశప్రజలు తమ దేశంలో వున్న ఇంగ్లీషువారినిబట్టి ఇంగ్లాండువారి గుణశీలాలను నిర్ణయిస్తారు. ఇంగ్లాండుదేశప్రజలయొక్క దుష్టస్వరూప స్వభావాలు మాత్రమే అక్కడవారికి కనబడతాయి. ప్రజలతో కలిసిమెలిసి సంచరించక ఆకాశపథంలో సంచరించే సివిలు అధికారుల గర్వమూ—దేశాన్ని లోబరచియుంచే కొద్దిమంది విదేశీయుల నిరంకుశత్వము మాత్రమే వాళ్లకు కనబడే ఆంగ్లజాతిలక్షణాలు...గౌరవనీయులైన ప్రెడెరిక్‌జాన్ షోర్ గారు ముప్ఫై సంవత్సరాలకిందట తమగొప్ప గ్రంథంలో వ్రాసిన సంగతులు నాకు బాగా జ్ఞాపకం వున్నాయి. ఆనాటిమనవాళ్లు దేశీయులపట్ల చూపే దయ, ఆదరణ, న్యాయబుద్ధి చాలా క్షీణించిపోయినాయి. 1853లో జరిగిన పార్లిమెంటు ఉపసంఘమువారి విచారణలో పాలకులకూ, పాలితులకూ సామరస్యం లేదనే సంగతి స్పష్టంగా బయటపడింది. ఇప్పుడీసందర్భంలో నేను వింటూవుండగా నలుపక్కలనుంచీ హిందూజాతి నంతా నిందిస్తూ చేసే దూషణలు, తిరస్కారాలు, తృణీకారాలు నేను సహించలేకుండా వున్నాను...లక్షలకొద్దీ ప్రజలకు ప్రభువుగావున్న ఒక స్వదేశరాజును "నీవు నా కాలికింది మట్టికంటే హీను డవని జ్ఞాపక ముంచుకో" మని ఒక గవర్నరుజనరలు వ్రాశాడంటే ఇంక నేను చెప్పేది యేముంది? ఇలాంటి సంగతులు పార్లిమెంటువారికి తెలియ నియ్యరు"

పసిఫిక్ యుద్ధచిత్రాలు ★



బూనా యుద్ధంలో అమెరికన్ టాంకు దళాలు ఎక్కువగా పాల్గొన్నాయి. జపాన్ సేనల ప్రతిఘటించుతూ వుండగా తీసిన ఛాయాచిత్రములు ఈ రెండున్నూ.



పసిఫిక్ సముద్రంలో అమెరికన్ జలాంతర్గాములు జపాన్ నావలను, సరఫరా ఓడలను ఎన్నింటినో ముంచి వేసినాయి. వేరొకచోట ముంచివేయబడిన జపాన్‌నావల వివరములు ప్రకటింపబడినవి.

ఊబిరాలి

బహిరంగఫలం

మైసూరు సంస్కృతి పాఠశాలలో కొన్నియేండ్ల క్రింద వేణీసంహారనాటక మభినయించుట నేను చూచితిని. చుట్టును సభ్యులు కూర్చుండి యుండఁగా నడుమ నాలుగుబెంచీలువేసి రంగస్థలమేర్పఱిచి యుండిరి. నియతకాలమునకు సరిగా నలుగురు విద్యార్థులు వచ్చి రంగస్థలమున కుర్చీలపైఁ గూర్చుండిరి. వారిలో దోవతి, పర్టు, ఉత్తరీయము, క్రొత్తగా చేసికొన్న అర్ధభద్రాకరణముచే తళతళలాడు తల, విభూతికట్ల ఫాలమును గల్గి సామాన్యశరీరము గల యొక విద్యార్థి తనవలెనే ప్రక్కన మఱియొక విద్యార్థిని చూచి 'ప్రియే!' యని సంబోధించెను. వాఁడును 'ఆర్యపుత్ర!' యని ప్రత్యుత్తరమిచ్చెను! రెండు మాటలాడు లోపల మొదటివాఁడు భీముఁ డనియు, రెండవవాఁడు ద్రౌపది యనియు మే మెఱిఁగి నవ్వఁజొచ్చితిమి. కాని మఱి రెండు నిమిషములలో మా నవ్వంతయు మాయమయ్యెను! ఒక్క పల్చని బక్కగానను భీముఁడుగా వచ్చునని యు, చీరయే కట్టకున్నను స్త్రీపాత్రము నభినయింప వచ్చుననియు నా కర్థమైనది. భీమపాత్రము వహించినవాఁడు ఇంకొంత స్థూలకాయుఁడుగా నుండియుండెనేని, ద్రౌపది నభినయించినవాఁ డొక చీరగట్టియుండెనేని, మనకు మొదలు గలిగిన ఆయింత నవ్వును రాకయుండును.

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

* * *

తప్పదు

ఇంకొక జమీన్‌దారుతో నేను అతని పొరుగూరి జమీన్‌దారు దౌర్జన్య వర్తనకు కారణ మడిగితిని. "పెద్దపులి ఆకలిగొనినప్పుడు ఏ జంతువునైనను దయజూపదు. నా పొరుగూరి జమీన్‌దారు ఊరు సాహుకార్ యొద్ద తాకట్టులో నున్నది. అతఁడు తన గౌరవము కాపాడుకోవలెను. ప్రభుత్వమునకు విశ్వాసపాత్రుఁడై యుండవలెను. ఈ దినములలో డబ్బు దొరుకుట దుర్లభము. అందుచేత దౌర్జన్యము చేయక తప్పదు" అని బదులు చెప్పెను.

—హెచ్. ఎన్. బ్రెయిల్స్‌ఫర్డు

నిస్సందేహం

పూర్వకథలు సినీమాల కెత్తబడుచున్నవి. కేవల నీతిబోధకములేగాక సినీమాలలో ప్రకృతిశాస్త్రములు సహితమూ సామాన్యజనులకు బోధిస్తున్నారు. రానురాను దుర్నీతిబోధకములగు కథలు జనులనెక్కువ ఆకర్షిస్తున్నవి. ధనాశాపరులగు సినిమాప్రదర్శకులు పచ్చి శృంగారకథలనే యెక్కువ ప్రదర్శిస్తారు. బొంబాయిలోని ఫడ్కేకంపెనీవారు ప్రదర్శనాసాధ్యములైన దృశ్యాలెన్నో చూపి సినీమాల ఆధిక్యత రుజువు చేశారు. క్రమక్రమంగా నాటకప్రదర్శనాలంకరించి సినీమాలే మిగులునేమో ? సినీమా ప్రతిమలు అభినయించడమేగాక సంభాషించడం, పాడడం మేధావంతులు కనిపెట్టారు. వృత్తను నటకులూ గాయకులూ తమ అభినయములనూ గానములనూ సినీమా పటములలోని కెత్తింతురు గనుక సర్వథా సినీమా లతిశయించునని తోస్తున్నది. వీదలకు సహా అందికలో ఉండేటట్టు రేట్లు తగ్గిస్తే జనసామాన్యంలో విద్య వ్యాపించడానికి సినీమాలు బలవత్సాధనాలుగావడం నిస్సందేహం.

వున్నవ లక్ష్మీనారాయణ

* * *

మెత్తని కత్తులు

రాజ్యాలను కలుపుకోవడములో నాజూకైన పద్ధతులు రెండున్నవి. అవేవనగా, అప్పులు పెట్టడం, రైళ్లు వేయడం. పోలీసు రక్షణకు సైన్యరక్షణకు అట్టే తేడాలేదు. ఈ రహస్యమును కనిపెట్టువా డెవడును లేడు. మొట్టమొదట యిట్టి ఉపకారాలు పొందినవాళ్లే తుదకు వీరు మేకైన సామెతకు వచ్చి రాజ్యాలను దిగ్రమింగినారు. చైనా రాజ్యము విచ్ఛిన్నమైపోయినది యిట్లే."

—జే రసెల్ స్మిత్

* * *

బానిస

చిటికి మాటికి వైద్యులకడకు బరుగిడి రసవిష గంగకములచే శరీరము నింపుకొని మానవుఁడాయువును తగ్గించుకొనుచున్నాఁడు. తనను తన యధీనమున నుంచుకొనజాలఁడు. తాను తనశరీరమునకు ఏలిక యనుటకు బదులు బంటై తుదకు మానవత్వము గూడ గోలుపోవుచున్నాఁడు.

—మహాత్మా గాంధీ

కొత్తప్రచురణలు

శ్రావణి

ఏలూరు సాహిత్యమండలి వార్షికోత్సవ సంచిక. ఖరీదు రూపాయి. ప్రసిద్ధులైన నవీన రచయితల రచనలూ, చక్కని చిత్రకారులయిన ముదంబ నరసింహాచార్య, ముక్కపాటి కృష్ణమూర్తి గార్ల చిత్రాలూ వున్నవి. ఏలూరులోని సాహిత్యమండలి సాహిత్యచైతన్యాన్ని కలిగి, కలిగిస్తోంది. సంచిక మెరమెరలాడు తూండకున్నా అంతస్సారమును కలిగివున్నది.

* * *

కాందిశీకుడు

[శ్రీ జి. జాషువాకవి : ఖరీదు రూపాయి.]

శ్రీ జాషువాకవి సరళమై సున్నితమైన మార్గాన ప్రసాదగుణం కలిగిన కవిత్వం చెప్పగలవాడు. బహుగా ప్రఖ్యాతుడున్నూ. అనోమయం, ఫులుముడు, వింతసృష్టి, దబాయింపురచనలకు పేరు మోసినవాడు కానేకాడు. అన్నివిధాలా యీయన ప్రజల కవి.

కాందిశీకుని కష్టాలు బాధలు యితివృత్తంగా గల యీరచన బహుహృదయంగమమైనది. కానీ, చాలా తొందర తొందరగా రచించబడినదా అన్న సందేహంమాత్రం గ్రంథంచదువుతూంటే కనబడుతున్నది. భాషాప్రియులు ఆదరించతగ్గ గ్రంథం.

* * *

శ్రీ శివభారతం

[శ్రీ విద్వాన్ జి. వెంకటశేష శాస్త్రిగారు.]

మహావీరుడని ప్రసిద్ధికెక్కిన శ్రీ శివాజీ చరిత్రను ప్రబంధధోరణిని రచించబడిన గ్రంథం ఇది. పద్యాలకన్న గద్య, ప్రబంధం కంటె ఖండిక, పద్యంకంటే పాట విశేషవ్యాప్తిలోకి వస్తున్న యీరోజుల్లో నెనకటి ధోరణిని రచించిన యిది ప్రజాచిత్తవృత్తిని ఎలా ఆకర్షించుకుంటుందో చూడవలసి వున్నది.

చరిత్రాప్రసిద్ధము, రచనాధోరణి అందామా పంచకాకలూ తీరి పటుత్వం కలిగినది. గ్రంథప్రాశస్త్యాని కేమి లోటు ?

కౌముదీశరదాగమము

[కర్త: వ్యాకరణాచార్య, వ్యాకరణాలంకారవిద్యాప్రవీణ అప్పల్ల జోగన్నశాస్త్రిగారు. పి. ఓ. ఎల్. ఉపాధ్యాయులు శ్రీ విజయనగరం మహారాజ సంస్కృతకళాశాల, విజయనగరం. ఒక్కొక్క భాగం రెండు రూపాయలు. ప్రతులకు గ్రంథకర్తగారికి వ్రాయాలి.]

పాణినీయం బాలావబోధకే భట్టోజీవారి చేతులలో సిద్ధాంతకౌముదిగా అవతరించింది. శబ్దకౌస్తుభంలో వారి వైదగ్ధ్యం జెయ్యివిధాలా రాణించినా, యీ సిద్ధాంతకౌముది గూహా వొపట్టాన కొరుకుడుపడే గ్రంథం మాత్రం కాదు. పాఠప్రవచనాల్లో ఆరితేరినవారుగూడా ఛట్టున తెమలక ఆలోచించవలసిన చోట్లు కోకొల్లలు.

విద్యార్థులు చింతనలతో నూరుకోవాలిసుంటుంది.

బాలమనోరమ మొదలయిన వ్యాఖ్యానాలు ఎంతైనా తేలికగా బోధకు పూనుకున్నవి. తేటతెల్లంగా మన తెలుగుల్లోకి యింతవరకు గ్రంథం చేపడలేదు.

కైలాసవాసులు శ్రీ అక్కిరాజు ఉమాకాన్తవ్యాణులు తెలిగించ ప్రారంభించారని ప్రతీతి. కొన్ని సంచికలుగా ప్రచురించా రటగూడాను.

ప్రకృతి గ్రంథకర్త అయిన శ్రీ జోగన్నశాస్త్రిగారు తమ పెక్కేండ్ల స్వానుభవాన్ని యిల్లా తేటతెల్లంగా మన తెలుగులో వివరించారు. యత్కించిత్ ప్రవేశమున్నవారు సైతము సులభముగా గ్రహించు పద్ధతిని గ్రంథకర్త వ్యాఖ్యానించినారు. గ్రంథప్రయోజనము అమూల్యమైనది. సంస్కృతభాషాప్రియులు, తద్భాషార్థులు సొంతము చేసుకోవలసిన గ్రంథము.

స్త్రీప్రత్యయాంతం ఒక భాగంగానూ, సమాసాధికరణాంతం ఒక భాగంగానూ రెండు భాగాలుగా యిప్పటికి ప్రచురణ అయిది.

స్వీకారం

త్రిదోషసిద్ధాంతం

[శ్రీరంగం సంగమేశ్వర శాస్త్రిగారు. ఖరీదు పావలా. ఆరోగ్యసాధనాశ్రమము, లాలాగుడి, సికింద్రాబాద్, దక్కన్]

కుక్కుటేశ్వర శతకము

[శ్రీ వక్కలంక శ్రీనివాసరావుగారు. బి. ఏ. ఆనర్సు. రామచంద్రపురంలోని రచయితకు రాయాలి.]

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

తిరపతమ్మని వెయ్యి రూపాయలడగడం మాట జ్ఞాపకం వచ్చింది; కాని బతుకుమాట యేమన్నాడో వింటా మన్న అదుర్దాతో "అని?" అనడిగింది గోవిందమ్మ.

"అంటే నాకు రెండుకోరిక లున్నాయి"

"అవేమిటో" అనడిగింది గోవిందమ్మ ఆత్రంగా.

"నాకొడుకూ నీలాగే అడిగాడంట. అడిగితే, తీరుస్తా నని ముందు చేతిలో చెయ్యి —"

"వేశాడా ?"

"ఏం చెయ్యక ? అంత నమ్మిన మనిషి కొంపలు కూలిపోయే కోరికలు కోరుతుందంటే వెర్రితల్లి ?"

"పోనీ, అవేమిటో ?"

"ఒకటి 'నాబతుకు నీచేతిలో కడతేరిపోవాలి' అనంట"

"అంటే...?" నసికింది గోవిందమ్మ.

"ఒప్పుకున్నా డంట నా కొడుకు."

గోవిందమ్మ కొయ్యయిపోయింది.

అది గుర్తించి, అయినా వొక్క క్షణం వూరుకుని, ఒక్కమాటు గంభీరంగానున్నా చూసి "యిక రెండోది" అంది మెల్లిగా నారమ్మ.

నిద్రపోతూ వులిక్కిపడి లేచి అప్రస్తుతంగా మాట్లాడినట్టు "యేమిటత్తా ?" అని మళ్లీ అడిగింది గోవిందమ్మ.

"మంచిపిల్లని చూసుకుని పెళ్లాడమనంట."

"పెళ్లాడమనా ?" అంటూ విభ్రాంతురాలయిపోయింది గోవిందమ్మ.

"ఏం, ఆశ్చర్యపడతా వేం, తల్లీ ? నిజమైన సంసారి అది, అలా అనక మరెలా అంటుంది? తన మొగుడే బతికుంటే పరాయి మొగాణ్ణి కన్నెత్తి చూసునా అది? దాని రాజాగుణం కనిపెట్టావా? తిమ్మన్నే తన పెనిమిటె అని నిరుకు చేసుకుంది కనక, లోకం యేమేడిచినా, తన బతుకు బాగానే వెళ్లిపోతుంది."

"నిజమే."

"తనకి సుఖమే కావాలి; గాని తిమ్మన్న పాడయిపోవాని కొప్పుకో దన్నమాటేనా?"

"అలాగే కనపడుతోంది."

"కనక తిమ్మన్న పెళ్లాడాలి"

"మిడుతూ మిడుతూ చూచి "ఆడతా నన్నాడా?" అనడిగింది గోవిందమ్మ.

"మళ్లీ పెళ్లి చేసుకోగూడ దని చుక్కపోయినప్పుడే—"

"అవునంట."

"ఇక పెళ్లెక్కడిదీ ?"

"మరి చేతిలో చెయ్యి వేశాడు?"

"నిజమే; కాని కోరిక మార్చేశాడు"

"ఎలాగా?"

నారమ్మ గంభీరంగా చూసింది.

గోవిందమ్మా గంభీరంగా చూసింది.

ఆ మాపులు కొంత గ్రంథం నడిపాక "కష్టసుఖా లన్నీ చెప్పి పెళ్లిమాట రద్దు చేయించా డంట ముందు"

"రద్దుచేయించి?"

"పెళ్లాడ తగ్గ పిల్లే అనుకో, మాకులం మనిషే వొకామె వుంది, దానిమీదకూడా భ్రమ—"

మాట కడ్డం వచ్చి "అలా అంటే గొల్ల భామ కొప్పడలేమా?" అనడగబోయి, కాని, ఆలస్యం సహించలేక "తిరపతమ్మే నా ఆమనిషి?" అనడిగింది గోవిందమ్మ, ఆత్రంగా.

దానిమీద "సడే" అంటూ గోవిందమ్మ బుజంమీద కొట్టి అందుకుంది నారమ్మ.

"దానిమీద నిరాశ చేసుకునే కాదంటే—"

"అవునవును, జ్ఞాపకం వచ్చింది. మరి ఆమని షెవరో?"

పెదిమలు బిగించుకుని, తల అడ్డంగా వూపుకుని, తన తొడమీద చరుచుకుంటూ "అదే చెప్పాడు కాదు నాకొడుకు" అంది నారమ్మ.

నడుస్తూ నడుస్తూ వుండిన ఫిలిం పుటుక్కున తెగిపోయిన ట్టయి "ఆ" అంటూ నిర్విణ్ణ అయిపోయింది గోవిందమ్మ.

"అనేకవిధాల అడిగాను. నేను పరాయిదాన్నా" అని మొగమాట పెట్టాను. "చెప్పకపోతే నన్ను చంపుకు తిన్నట్టే" అని వొట్టుకూడా పెట్టుకున్నాను. అయినా 'గిజా' అన్నాడు కాని చెప్పలేదు"

"పోనీ, ఆమనిషి వొప్పుకుందటనా?"

"లేదంట"

"ఏవూరో?"

"ఈ వూరేనంట"

"గుర్తు లేమయినా చెప్పాడా?" అనడిగింది గోవిందమ్మ, ఆరా తీద్దాం అన్నట్టు చూస్తూ.

"చెప్పాడు"

"ఏవిటి?"

"అది చెప్పనన్నాడు"

"అయితే.........ఏవేపు ?"

"అదీ చెప్ప నన్నాడు"

"మరేం చెప్పాడూ ?...పోనీ, పొట్టా పొడుగా ?"

"అదడగలేదు నేను"

"లావా సన్నమా ?"

"అదీ అడగలేదు"

"రంగు—"

"పచ్చని దబ్బపండంట"

ఉలిక్కిపడింది గోవిందమ్మ. దాన్నిబట్టి ఆమనిషి తానే అని నారమ్మ కనిపెట్టేస్తుందేమో అని మొగం పక్కకి తిప్పేసుకుంది.

"నువ్వే గడుసుదానవు కాదు" అన్నట్టు కొంటెచూపులు చూస్తూ తలపంకించుకుంది నారమ్మ.

అప్పటికి దిటవు తెచ్చుకుని, ముందు గాంభీర్యం వహించే మొగం యిలా తిప్పుకుని "యీడు ?" అనడిగింది గోవిందమ్మ.

"చెప్పనన్నా" డంది నారమ్మ.

"పోనీ—"

"మొగుడు లేని మనిషంట"

గతుక్కుమంది గోవిందమ్మ. గభీ మని మొగం తిప్పేసుకుంది.

సిగ్గుపడిపోయింది.

అది చూసి "పాపం" అని జాలిపడి, బెదురు తీర్చా లని భావించి "గుట్టుగా కాలం గడుపుకుంటోం దంట. మర్మం యెరగని మన సంట. లేడిచూపులంట. హంస నడకలంట. మొగం కలకల్లాడుతూ వుంటుందంట; కాని చూడా లంటే దొరకడం కష్టం అంట. ఎప్పుడో గాని వీధిమొగం చూడదంట" అంది నారమ్మ, యేమీ యెరగనట్టు చూస్తూ.

దీంతో గోవిందమ్మ తేరుకుంది. దిటవు తెచ్చుకుంది. నారమ్మకి తెలవలే దని కూడా దృఢపరుచుకుంది. "అయినా వొక తస్సా జేసి చూద్దాం" అనుకుని "ఎవ రంటావమ్మా ?" అనడిగింది, తల అడించుకుంటూ.

"దేవుడికి తెలవాలి" అంటూ ప్రారంభించింది నారమ్మ, అంజలిబంధంతో ఆకాశం చూపిస్తూ.

"అలాంటి వగలాడి వొక్కరై నాయేమిటి చాలామంది వున్నా రీవూళ్లో, నారాయణమ్మ అలాంటిది కాదూ? కల్యాణమ్మ, దుర్గమ్మ"

"అది మొగుడు లేనిది కాదుగా?"

"ఆమొగు డుండీ లేనివాడేగా?"

చూసిచూసి "అదిమాత్రం కాదమ్మా! గుట్టుగా పడివుందా యేమిటది? అని ప్రశ్నించింది గోవిందమ్మ.

"పోనీ, కృష్ణవేణమ్మ—"

"ఛా! కొల్లేటికొంగ"

ఇలా అంటూ మొగం చిట్లించుకుంది గోవిందమ్మ.

"అది కాదనే అనుకో. కాని ఫలానా అని యెలా చెప్పగలం?" అనడుగుతూ నిరాశ కనబరిచింది నారమ్మ.

నారమ్మ దృష్టి తనకేసి తిరగలే దని నిశ్చయించుకుంది గోవిందమ్మ.

ఆమె అమాయికత్వానికి జాలిపడింది.

తన గాంభీర్యానికి గర్వమూ కనబరుచుకుంది.

ఇలాగ నిశ్శంక అయి, పక్కకి చూసి తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు మధ్యమధ్య తల పంకించుకుని, అప్పుడు నారమ్మకేసి చూసి "మరేమీ చెప్పలేదూ?" అనడిగిం దామె, తెలుసుకోవచ్చు నన్నట్టూ, కాని, గుర్తులు చాల వన్నట్టూను.

"పలక తిరగేద్దాం." అనుకుని ప్రారంభించింది నారమ్మ.

"అంత చక్కని కళ్లు తా నెక్కడా మాడలే దన్నాడు నాకొడుకు. ఎప్పుడూ తాంబూలం వేసుకుంటున్నట్టే వుంటాయంట పెదిమలు—"

అవ్యవధానంగా అందుకుని "తెలిసిపోయిం"దంటూ యెగిసిపడింది గోవిందమ్మ, "నారమ్మత్తని ఆడిద్దాం" అనుకుంటూ.

"ఎవ?" రని అడిగింది నారమ్మ ఆత్రం కనపరుస్తూ.

"సుబ్బలక్ష్మి" అంది గోవిందమ్మ.

"చదువుకుందంట మరి?" అని ముదలకించింది నారమ్మ.

"అయ్యో, కా" దంటూ చేతులు వేలేసుకుంది గోవిందమ్మ.

ఒక్కక్షణం యిద్దరూ వూరుకున్నారు. తరవాత "యింకేమి చెప్పా ?" డన దిగింది గోవిందమ్మ.

"అది శరీరం కాదంట, కరిగించిన మేలిమిబంగారం అంట. అది మనిషి కాదంట, దేవకన్యక అంట"

"ఎవరమ్మా?" అంది గోవిందమ్మ సంతోషం అణుచుకుంటూనూ, అయినా మంచిదని మొగం పక్కకి తిప్పుకుంటూనూ.

చూసిచూసి "యిలా వుందా నీపని?" అనుకుంది నారమ్మ, ముందు.

తరవాత "నాశక్తి చూసుకో" అన్నట్టు చురుగ్గా చూస్తూ "నామీద దయలేకపోతే పోయింది, వొక్కమాటు ముద్దుపెట్టుకుంటారు, అపాజా లివ్వకూడదా పిన్నమ్మా అంటూ మహా దేవుళ్లాడాడు నాకొడుకు, చూడలేకపోయాను నే" నంది.

సంతోషం పట్టలేకపోయింది గోవిందమ్మ; కాని అతికష్టంమీద ఆపుకుని, దగ్గనటిస్తూ గభీ మని పమిటికొంగుతో మొగం కప్పుకుంది ముందు.

తరవాత మొగం పక్కకి తిప్పుకుంది.

ఒక్క క్షణం అలా వుండి, చివరికి వుబలాటం పట్టలేక అలాగా యిలాగా చూస్తున్నట్టు నటిస్తూ తన చక్కదనం అంతా చూసుకుంది.

కిందికి చూస్తున్నట్టు నటిస్తూ పాదాలు కూడా చూసుకుంది.

ముద్దుమాట జ్ఞాపకం రాగా గుటకలు మింగింది.

ఆమె యీ స్థితిలోనే వుండగా "పెదవి దాటితే పృథివి దాటుతుం" దన్నాడు. "నామీద దయ వుంచకపోతే మాత్రం ఆ మనిషి బతుకు నవ్వులపాలు చేస్తే నాకు పుట్టగతు లుంటాయా?" అన్నాడు నా కొడుకు" అంది నారమ్మ.

అని పరీక్షగా చూసింది.

చూస్తుండగా గోవిందమ్మ కళ్లు గిర్రున నిండిపోయాయి.

అది నారమ్మ చూసిపోతుం దేమో అని మళ్లీ మొగం తిప్పేసుకుంది.

తిమ్మన్న యెడల గాఢ మైన ప్రేమాభక్తి కలిగి, అతని పాదాలకు మొక్కుతున్నట్టు శిరస్సు వంచుకుంది.

అలాంటి తిమ్మన్నని చేపట్టబడితే కలిగే సుఖాతిరేకం వూహించుకుంటూ కళ్లు మూసుకుంది.

దానివల్ల కలిగే ఆనందాతిశయం అనుభవానికే వచ్చినట్టు కాగా "నాతిమ్మన్న, నారాజా" అనుకుంటూ పరవశ అయిపోయింది.

సంపాదకలేఖలు

హిందూస్తానీ సంగీతం అరికట్టవలసిన వెల్లువా?
ఆంధ్రమహాసభను ప్రజాసంస్థగా చేయాలి -
ఆంధ్రకాందిశీకుల అగచాట్లు -
రాఘవాచారిగారి నాట్యకళాభివృద్ధికి నిధి

కొత్తగా చెప్పవలసిన దొక్కమాటా లేదు

గత ఆదివారపు ఆంధ్రపత్రికలో "హిందుస్థానీ సంగీతం అరికట్టవలసిన వెల్లువ" అని శ్రీ వెంకటేశ్వరరావుగారు వ్రాసినవ్యాసం చూసాను. తిరిగి 13 వ తేదీన ఆంధ్రపత్రికకోసం ఎదురుచూసా ఎంతవేగం వస్తుందా అని. పత్రికవచ్చింది. ఆశాభంగ మైంది. శ్రీ సుందరరావుగారి జవాబు లేదు. ఏకారణముచేతనో వ్రాయ లేదు వారు అనుకున్నా:

అసలువిషయానికి వస్తూ: ఏవిషయాన్నైనా అపార్థంచేసుకోడానికి అనేకకారణాలుంటాయి-ఒకటి: విషయం బోధపడక; రెండు: బోధపరుచుకోడానికి యిష్టంలేక; మూడు: బోధపరుచుకున్నా, పైకి చెపితే ప్రమాదం సంభవించేటప్పుడు అర్థంచేసుకుని యథార్థం గ్రహించేకంటే అర్థంచేసుకోనట్టు అసత్యమే మనస్సులోకి తీసుకోవటం పరిపాటైపోవడంవల్ల. విమర్శనల్లో ముఖ్యంగా యీదివరకు చెప్పినకారణం గాఢంగా పనిచేస్తుంది. శ్రీ వెంకటేశ్వరరావుగారు, సుందరరావుగారు, యింకా పైవిమర్శనల్లో పాల్గొన్నవారు, వీటిలో దేనికి గురి అయ్యారో అని మళ్లీ మొదటినుంచీ శ్రీ పాదవారినుంచీ వ్యాసాలన్నీ తిరగేసినా. దాంట్లో తేలిం దేమిటంటే: శ్రీ వెంకటేశ్వరరావుగారు పైమూడింట్లో ఏకారణంవల్లో గాని శ్రీ సుందరరావుగారిని "అవగాహనచేసుకోలేదని."

అసలు విమర్శనవస్తువు: "హిందుస్థానీ సంగీతం అరికట్టవలసిన వెల్లువ" అన్నది. దాన్నిగూర్చి మొదట శ్రీయుతులు కుమారస్వామిగారు, తరువాత కుటుంబరావుగారు, ఆతరువాత, చరిత్రాత్మకంగాను, గతతార్కికంగానూ, ఆధునిక పోకడల బలంతోను, శ్రీ సుందరరావుగారూ, ("శాస్త్రిగారికి అవగాహన కాలేదు" "త్యాగరాజులో పాశ్చాత్యకళలు," అన్నవ్యాసాల్లో) శ్రీమతి రాజామణిగారు వ్రాసినవాట్లోకంటే క్రొత్తగా చెప్పవలసిన దొక్కమాటాకూడా లేదు. దానికి ప్రతిగా ఎంతవ్రాసామనుకున్నా శ్రీ వెంకటేశ్వరరావుగారు వ్రాసినదాంట్లో ఏదీకూడా తార్కికంగా చూసినవారికి కనపడదు.

దానికి కారణం: శ్రీ సుందరరావుగారు మొదటివ్యాసంలోనే మొదటిపేరాలోనే యిచ్చిఉన్నారు. దాంట్లో సంగీతానికే కాదు "జీవంతో ఉన్న ఏకళకైనా" అభివృద్ధియొక్క గతతార్కికత్వాన్ని (Dialctic of progress) స్పష్టంగా విపులీకరించారు. అది ఏవిషయానికైనా సరిపోయే తాత్వికస్వరూపం కనుక ఏయే వ్యక్తుల స్వాభిప్రాయాలెట్లున్నా అది నిలిచే ఉంటుంది. శ్రీ వేంకటేశ్వరరావుగారు వారి వ్యాసంలో పేర్కొన్నవ్యక్తులు మహానుభావులు కనుక వారు చెప్పిన విషయాలు కూడా చాలా బరువైనవైయుంటాయి. కాని వారిపై (ముఖ్యంగా 'విప్లవకారి' ఐన శ్రీ నాయుడుగారిపైన) నాకు గల పూజ్యభావం అంతటితో. చెప్పవలసిన ఓవిషయము:— సందర్భంలేకుండా ఏదైనా ఓవిషయాన్ని చూస్తే దాన్ని అపార్థము చేసుకోగలం. ముఖ్యంగా ఆయాసంబంధాన్ని వదలిపెట్టి, ఓవ్యక్తి తనెపుడు ఏసంబంధంలో ఏమాటలో చెప్పితే ఆసంబంధంలోంచి విడదీసిఆమాటనే మనం ప్రచురించినప్పుడు దాన్ని ఘోరంగా అపార్థం చేసుకొనేఆపద చాలాఉంది. పైగా శ్రీ సుందరరావుగారు నిరూపించినది గతతార్కికమైన అభివృద్ధిమార్గం. దానికీ వ్యక్తిగతాభిప్రాయాలకీ సంబంధంలేదు. అది నిలిచి ఉంటుంది. ఎంచేతంటే అది అభ్యుదయం. అనే సాధారణవిషయానికి తార్కికరూపం ఇంతకీ శ్రీ రావుగారే ఒప్పుకుంటున్నారుగా శ్రీ నాయుడుగారిలో హిందూస్థానీ, పాశ్చాత్యం, అన్నీ కనపడతాయనీ !!?

ఇక శ్రీ నాయుడుగారినిగూర్చి:— ఆయన విప్లవకారి అనడంలో శ్రీ సుందరరావుగా రేకారణం చెప్పారో అది శ్రీవెంకటేశ్వరరావుగారు ఎంచేత పూర్తిగా చూడలేకపోయారో, చూసినా అర్థంచేసుకోలేదో, అర్థంచేసుకున్నా అట్లు చేసుకున్నట్టు కనిపించకండా ఉండిపోయారో తెలియదు. "సంగీతం - నాదోపాసన"అని శ్రీ నాయుడుగారు సంగీతాన్ని నిర్వచించడమే అదే ఆయనలో ఉన్న సహజ విప్లవకారితత్వం" అని సుందరరావుగారు పదేసారులు సూటిగానూ, యితరవిధాలా చెప్పేరు. శ్రీ వెంకటేశ్వరరావుగారు యిది గుర్తించేరా? శ్రీ సుందరరావుగారు అలాఅంటంలో వారి సరియైనఉద్దేశం ధప్పీమని ఆవ్యాసంలో సూటిగా తెలియపర్చకపోయినా వారిఅర్థాన్ని మరోతీరుగా పూర్తిగా వెల్లడించారనే నాఉద్దేశం, అదే ఆయన అన్న "విశ్వసంగీతం" అన్న మాటలో ఉందనుకుంటా. శ్రీ వెంకటేశ్వరరావుగారిది అర్థంచేసుకోడానికి ప్రయత్నించేరా? ఏదేమైనప్పటికీ "సంగీతం - నాదోపాసన" అన్న నిర్వచనలో మాత్రం చాలా దూర విషయాలూ, అనేక ఎరుపుకాంతులూ కనపడుతున్నాయి. ఆ నిర్వచనకే ఆయన విప్లవకారి— అయినా శ్రీసుందరరావుగా రీవిషయాన్నింతకన్నా విపులంచేసి చెప్పే బాధ్యత ఆయనమీద ఉన్నాది—అది ఆయన నెరవేర్చుకుంటా రనుకుంటా—

ఘోరమైన పొరపాటు

శ్రీ వేంకటేశ్వరరావుగారు చేస్తున్న మరో ఘోరమైన పొరపాటు. కర్ణాటక సంగీతంలో ఉన్న లోపా లేమిటో చెప్పమని సుందరరావుగారిని అడుగుతున్నారు. శ్రీ రావుగారు ఈవిషయంలో మళ్లీమళ్లీ సుందరరావుగారి మొదటి విమర్శకవ్యాసను "అవగాహన"చేసుకోవాలి"కర్ణాటమైతేనేం, పాశ్చాత్యమైతేనేం, హిందుస్థాని ఐతేనేం యివన్నీ ప్రత్యేకవిధానాలు—అన్నింటిలోను ఏవో కొన్ని ప్రత్యేకవిశిష్టతలూ, ప్రత్యేకశోభలూ ఉన్నాయి — కనుకనే ఒకదాంట్లోంచి ఒకటి అనేకం చేర్చుకోవచ్చును" అన్నారు.కర్ణాటకంలో లోపా లున్నాయని ఆయన ఏమూలైనా చెప్పారేమో అని సెర్చిలైట్లు వేసి చూద్దామన్నా కనపడలేదు. అట్టాంటిది శ్రీ రావుగారికి కనపడడం వారి దృష్టిలో ప్రత్యేకతై ఉండాలి!! ఇక లోపం లేనంతమాత్రాన మరి గ్రహించవలసినవిషయాలే ఉండవంటారా? ఆ"శుద్ధవాదా"నికి ఒప్పుకోదగినంత "మమత", complacency లు సుందరరావుగారికి లేవని తేలుతోంది ఆయన వ్యాసంలోనే. "నాలాటివాడుకూడా" అని సంగీతం రాదని తనే వప్పుకుంటూన్న శ్రీ రావుగారు ఆమంచిచెడ్డలుగూర్చి అంతగా చర్చించడమే భావ్యం అవునో కాదో అలా ఉంచి లేనిది ఉన్నట్టు వ్రాయకూడదుకదా!! యింతకూ మనం ఏమేమి యితరులనుంచి చేర్చుకోవాలో, యితరులు మనవద్దనుంచి ఏమి నేర్చుకోవాలో కూడా విస్తరంగా మనవిచేసారే శ్రీ సుందరరావుగారు! శ్రీ రావుగారు ఆయనరెండోవ్యాసం "త్యాగరాజు"ని చదవాలి మళ్లీ.

అసలు విషయం అయిపోయింది. కొన్ని 'టుమ్రీలు' చెప్పాలిసొచ్చింది—"శ్రీ శాస్త్రిగారి కవగాహన కాలేదు" అన్న 'బాంబు' దేనిమీదవేసారా శ్రీ సుందరరావుగారు అని చూసాను — ఆయన వ్యాసాన్ని మళ్లీమళ్లీ. మధ్యలో కనపడింది వారి 'గురి'. శ్రీ శాస్త్రిగారు ఎపుడో ఎవరినో ఓహిందుస్థానీగాయకుణ్ణి, వాడిపక్క తబలావాడు 'నాదిందిన్నా' అంటో (తబలామీద జేసి తాళంవేస్తూంటే) ఆయనకు నచ్చలేదట. దాన్నిగురించి వ్రాస్తూ చెప్పారు సుందరరావుగారు "శ్రీ శాస్త్రిగారు విన్నవా డెవడో మూడోరకపు టుక్కుగాయకుడైనా అయిఉండాలి" లేక ఆతడే పెద్దగాయకుడైతే సంగీతశాస్త్రంతో పరిచయంలేని "శ్రీశాస్త్రిగారికి అవగాహనైనా కాకపోవాలి" అని. ఇదీ దానిసందర్భం. దీన్నిగూడా శ్రీ శాస్త్రిగారిమీద కరుణకొద్దీనో, ఆయన్ని సుందరరావుగారి 'బాంబు'లనుంచి తప్పించాలనే ఆరాటంకొద్దీనో సందర్భం తప్పించి తీసుకువచ్చారు.

యిక "ఓభాషలోంచి మరోభాషలోకి మాటలువస్తే వప్పుకుంటారా?" అని ఇంకా యింకా ఏమేమో వ్రాసారు శ్రీ రావుగారు. యిక్కడ శ్రీ రావుగారు చాలా ప్రమాదకరమైన పరిస్థితుల్లో దురభిప్రాయాలకి, సత్యదూరానికి గురి అయ్యారు. ఉదాహరణంగా యిపుడు ప్రపంచమంతటా ముఖ్యభాషల్లో ఒకటైన ఆంగ్లంలోంచి 'పరదేశీయాలు' తీసేస్తే, ఆంగ్లభాషని నాగరికతలోంచి తీసెయ్యాలి— ఇంతెందుకు, తెలుగో? మనం వ్రాస్తూ మాట్లాడుతూన్న తెలుగులో సుమారు 50% సంస్కృతంలోంచో, మరోభాషలోంచో వచ్చినమాటలేగా? యింత 'మడికట్టుకు'ని 'శుద్ధవాదం' చేయడం సత్యాన్నెదిరించడం అన్నమాట. అందుకు శ్రీ రావుగారు పూనుకోకూడదు.

విమర్శన మంచిదే. సత్యాసత్యాలు అందువల్లే బయలుపడతయి. విమర్శనలో ఒకరు యథార్థం చెపితే ప్రతివాదులు 'మరోటి' చెప్పాలి. లేకపోతే విమర్శన జరిగేదెట్లా? అంచేత 'మరో'మార్గం అవలంబించడంలో దోషమేమీ లేదు—పైగా అదే సత్యస్వరూపం బయలుపడ్డాన్ని వేగిరపరుస్తుందేమో!!!

శ్రీమతి మీనాక్షి బి. ఏ.

ఆంధ్ర మహాసభను ప్రజాసంస్థగా చేయాలి

శ్రీ భావరాజు వెంకటకృష్ణరావుగారు చెప్పినట్లు ఆంధ్రమహాసభ పేరు 'ఆంధ్రమహాజనసభ'గా మార్చటంతో చాలదు. ఆంధ్రమహాసభను నిజమైన ప్రజాసంస్థగా చేయాలి. సామాన్యప్రజానీకానికి ఆ సంస్థలో ప్రవేశం కల్పించాలి.

ఇప్పటివరకూ ఆంధ్రమహాసభ ప్రజాసంస్థ కాలేదు. సామాన్య ప్రజలకి అందులో స్థానం లేదు. అసలు ఆంధ్రమహాసభ ఆశయమేమిటో స్పష్టంగా వ్యక్తపరచలేదు. పరిస్థితులతోనూ, పరిపాలనావిధానంతోనూ సంబంధం లేకుండా, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం సంపాదనే ఆంధ్ర మహాసభ ఆశయమైతే, అది ప్రజాసంస్థ కానేరదు. ప్రస్తుతమున్న రాష్ట్రాలమాదిరిగే, ఆంధ్రరాష్ట్రాన్నికూడా స్థాపించటంవలన, యింకొక ఆంగ్లప్రభునికి పదివేలు జీతం యివ్వటం అవుతుంది కాని, ఆంధ్రప్రజానీకానికి సహాయం చేయటం కాదు. వారి ప్రస్తుత స్థితికి, అప్పటి స్థితికి యెటువంటి భేదము ఉండదు. ఈనాడు అరవజిల్లాలమీద ఖర్చవుతూన్న ఆంధ్ర జిల్లాల ఆదాయం అనాడు కొత్తగా వచ్చే ఆంగ్ల అధికారుల జీతాలకు వ్యయమౌతుంది. యిటువంటి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం మూలంగా, మధ్యతరగతిప్రజలు కొంతమంది, ధనికవర్గంవారు యెక్కువమంది బాగుపడవొచ్చు. ప్రస్తుతం అరవలు పొందుతూన్న ఉద్యోగలాభాలు, వర్తకసౌకర్యాలు, ఆంధ్ర ధనికవర్గం అందుబాటులోనికి రావొచ్చు. అంతే గాని సామాన్యప్రజలస్థితి బాగుపడదు.

అటువంటి ఆంధ్రరాష్ట్రస్థాపనే ఆంధ్ర మహాసభ ఉద్దేశమైతే, దానికి ఆంధ్రమహాసభ అనవసరం. కొంతకాలానికి, జనాభా వృద్ధి, పరిపాలన కష్టమైతే, బెంగాల్ విభజన వలెనే. మదరాస్ విభజనకూడా జరుగుతుంది. దానికి ప్రభుత్వం యిష్టం తప్ప, యితరు లెవ్వరి కృషి అవసరం లేదు.

ఆంధ్రులంతా సుఖపడడానికి అవసరమైనది. ఆంధ్రరాష్ట్రం, ఒక్కటే కాదు. ప్రస్తుతపరిపాలనా విధానంలో తీవ్రమైన మార్పు- అటువంటి మార్పు లేకుండా ఆంధ్ర రాష్ట్రం సిద్ధించినా లాభంలేదు. కాని ఆ మార్పు ఆంధ్రు లొక్కరూ తీసుకురాలేరు. దానికి యావత్ భారత జాతియొక్క కృషి అవసరం. అది భారతదేశాని కంతటికీ రావాలి అంటే, నిజమైన ఆంధ్ర రాష్ట్రం కోసం ఆంధ్రులు తక్కిన భారతీయులతో యేకీభవించాలి.

భారత స్వాతంత్ర్యోద్యమంలో పూర్తిగా పాల్గొనాలి. భారత దాస్య విమోచనకు తమశక్తివంచనలేకుండా పాటుపడాలి. తక్కిన భారతీయులయొక్క సానుభూతిని సంపాదించాలి. ఆనాడు నిజమైన ప్రజాప్రభుత్వంకూడిన ఆంధ్రరాష్ట్రం సిద్ధిస్తుంది.

ఇదే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రానికి, 'పాకిస్థాన్'కి గల భేదం. పాకిస్థాన్ అంటే యేమిటో యెవరూ నిర్వచించలేదు. అది స్వయంనిర్ణయ హక్కుమాత్రమే కాదని, దానిమీద ఆధారపడియున్న ఒక విధానమని అస్పష్టంగా తెలియచేశారు. స్వాతంత్ర్యముయొక్క జీవమే స్వయం నిర్ణయ విధానం. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడుతూన్న కాంగ్రెసుగాని, గాంధీజీగాని యేజాతికీ, ఈ స్వయం నిర్ణయ హక్కును నిరాకరించరు. అయితే, అటువంటి వాంఛగాని, దానిపైన ఆధారపడియున్న విధానంగాని భారతస్వాతంత్ర్యానికి అడ్డుపుల్ల కాకూడదు. భారత స్వాతంత్ర్య దినాన్ని దూరం చెయ్యకూడదు.

అయితే, భారతస్వాతంత్ర్యం సిద్ధించే వరకూ ఆంధ్రమహాసభ నిర్వ్యాపారంగా నుండనవసరంలేదు. ఆంధ్రమహాసభ చెయ్యవలసే ప్రజాసేవ చాలాఉంది. ముఖ్యంగా తుంగభద్రా ఆనకట్ట విషయం ఆందోళన చెయ్యాలి. ఈ విషయం ఆంధ్రమహాసభ విస్మరించిన ట్లుంది. రాయలసీమ ఆంధ్రుల బాధలు కొంతవరకేనా నివారించి, వారి అభిమానాన్ని పొందేందుకు ప్రయత్నించలేదు. తాత్కాలికంగా చేసే సహాయం కంటె, స్థిరంగా ఉండే తుంగభద్రా ఆనకట్ట విషయం యెక్కువగా ఆందోళన చెయ్యాలి. అంచేత ప్రస్తుతం ఆంధ్రమహాసభ యిటువంటి ప్రజోపయోగకార్యాలు, సంఘసంస్కరణాకార్యక్రమాలు అనుసరిస్తూ సాధ్యమైనంత యెక్కువగా భారతస్వాతంత్ర్యోద్యమానికి తోడ్పడుతూ వుండాలి.

'భార్గవ'

నాట్యకళాభివృద్ధికి నిధి

బళ్లారినుంచి శ్రీ టి. వి. కృష్ణారావుగారు వ్రాసి, ది 2-6-43 నాటి ఆంధ్రపత్రికలో ప్రకటించిన "నాట్యకళాప్రపూర్ణని ఆశయం" అనే వ్యాసంమీద నేను కొన్ని అభిప్రాయాలు ప్రకటించదలిచాను.

1. శ్రీ రాఘవాచార్యులుగారు తమతరంలో అద్వితీయంగా నాట్యకళకు సేవచేసినవారే. కాని నాట్యకళకు యౌవనం వెళ్లి నడివయస్సు ప్రాప్తించింది. ఈకళ ఇక ముందు ఆర్థికదృష్టి తెచ్చిపెట్టుకోవాలి. కళాదృష్టిని ఆర్థికదృష్టితో సమన్వయించాలి

2. శ్రీ ఆచార్యులుగారు అదివరలోనే తమ సంప్రదాయంకింద కొందరు నటకులను ఆంధ్రదేశాని కిచ్చిఉండవలసింది. అది జరగలేదు. ఇప్పుడు ప్రఖ్యాతులుగా ఉన్న శ్రీ స్థానం, శ్రీ మాధవపెద్ది, శ్రీ అద్దంకి, శ్రీ డి. వి. సుబ్బారావుప్రభృతులు శ్రీ ఆచార్యులుగారి సంప్రదాయానికి సంబంధం లేకుండా పైకి వచ్చినవారు. వీరిలో కొందరు కొత్తపురవాళ్లను పైకి తెచ్చి వారికి రంగస్థలాన కొంత పలుకుబడికూడా కల్పించినవారు.

3. "నేటిరంగస్థలమూ, నటసమ్మేళనమూ, ప్రదర్శనావిధానమూ కలగూరగంపగానుండి కళకు ప్రాధాన్యము లేక తదితరములకు ప్రాధాన్య" మిస్తున్న దంటే, అది ఒకవిధమైన historical necessity అనుకోవాలి. "తదితరం" అంటే మరేమీ లేదు—డబ్బు. దాన్ని తృణీకరించి లాభం లేదు. కాకపోతే దానితోపాటు కళకూడా సాధించటానికి ఎవరైనా ప్రయత్నిస్తే ప్రయత్నించవచ్చు.

4. వాస్తవికదృష్టితో చూసినట్టయితే, 2 కోట్ల ఆంధ్రులకని కట్టే నాటకశాలకు పూజారి ఎవడనీ, దాన్ని ఎక్కడ కట్టాలనీ సమస్యలు రాకపోవు. అటువంటి నాటకశాలలో దేశంలో ఉన్న ఉత్తమనటకుల కందరికీ సమానమైన స్థానం ఉంటుం దనుకోవటం గొంతెమ్మకోరిక. సాటినటుడి యాజమాన్యంకింద మిగిలిన నటకు లంతా వచ్చి కళాసేవ చేస్తా రనేది పొసగదు.

5. అయితే శ్రీ రాఘవాచార్యులుగారొక పని చెయ్యాలి. ఆయన నటుడుగా ఉండటం మానేసి ప్రాచ్యాసరుగా మారితే అప్పుడు వారు కేవలమూ పారిశ్రామికదృష్టి వహించి, తమ యిష్టం వచ్చిన నటులను తీసుకొని, తమ యిష్టం వచ్చిన నాటకాలాడించి తమ కళాప్రతిభను చాటవచ్చును. దానికోసం తెచ్చేడబ్బు, జాతీయాభిమానం పేరు పెట్టికాక, శ్రీ ఆచార్యులుగారియందు విశ్వాసం ఉన్నవారివద్దనుంచే తెచ్చుకోవచ్చును. ప్రత్యేకవ్యక్తులే లక్షలేసి నిలవగల సినిమాహాల్సు కడుతున్న ఈరోజుల్లో శ్రీ ఆచార్యులుగారు తమ పేరుప్రతిష్ఠలు వినియోగించి మంచిహాలు కట్టటానికి తగిన డబ్బు తేగలగటం అసాధ్యం కాదు. ఆ హాలు బందరులో కట్టవచ్చు, బళ్లారిలోనే కట్టవచ్చు.

6. నిజంగా శ్రీ ఆచార్యులుగారు హాలుకు కావలిసినడబ్బే తెచ్చుకోలేకపోతే ఆయన కళాప్రతిభకు పరపతి లేదనుకోవాలి, లేదా నాటకాల విషయంలో కళాదృష్టి ఆర్థికదృష్టితో సమన్వయం కాదనైనా అనుకోవాలి. ఇందులో ఏది నిజమైనప్పటికీ ప్రచారం చేసి డబ్బుపోగుచేసి దాన్ని శ్రీ ఆచార్యులుగారి కివ్వటం అనుచితం. ఆర్థికవిజయం లేని కళాదృష్టి అంతులేనిడబ్బు తింటుంది. అది సాగినకొద్దీ దండగే.

7. ఒక ఆదర్శప్రాయమైన నాటకహాలు కట్టటానికి తగినడబ్బు తీసుకురావటానికి శ్రీ ఆచార్యులుగారికి సాధ్యం కాకపోయినప్పటికీ వా రింకోపని చెయ్యవచ్చును— ఇది చాలా ఉత్తమమైనపని అని నాఅభిప్రాయం. వారు లిమిటెడ్‌లయబిలిటీ కంపెనీఒకటి పెట్టి, దానికి ప్రొమోటరుగానూ, మేనేజింగు డైరక్టరుగానూ ఉండి, తమ అంచనాప్రకారం ఎంతడబ్బు కావాలనుకుంటున్నారో అంతడబ్బుకూ రిజిస్టరుచేసి, కంపెనీప్రణాలిక అన్ని పేపర్లలోనూ ప్రచురించినట్టయితే, శ్రీ ఆచార్యులుగారిమీద తెలుగువాళ్లకున్న ప్రేమకొద్దీ షేర్లన్నీ వెంటనే అమ్ముడుపోతవని నాగట్టి నమ్మకం. అదికూడా విఫలమయేపక్షంలో శ్రీ ఆచార్యులుగారు స్టేజిసన్న్యాసం పుచ్చుకున్నా ఎవరూ తప్పుపట్టవలసిన పని ఉండదు.

శ్రీ ఆచార్యులుగారు ఆదర్శప్రాయమైన నాటకహాలు కట్టి కళావంతమైన నాటకాలాడాలనే అభిప్రాయం ఇప్పటికి చాలా కాలంగా ప్రకటిస్తున్నారు. కాని వారు తమ ఆశయం సాధించటానికి సరి అయిన ఆర్థికవిధానాలెందుకవలంబించలేదో తెలీదు. పెట్టుబడి లేక కళారాధన సాగ దని వారు గ్రహించనివిషయం కాదు; డివిడెండులేని కళారాధనలో వారికెందుకు విశ్వాసం ఉండాలి ?

షష్టిపూర్తిసందర్భంలో శ్రీ ఆచార్యులుగారికి ఆదరాభిమానులైనవారు కానుక ఇవ్వటంతో నేను రాసినదాని కేమీ సంబంధం లేదు. శ్రీ ఆచార్యులుగారికి మనం ప్రేమకొద్దీ ఎంతైనా ఇవ్వవచ్చును. కాని అది వినియోగించి వారు నాట్యకళాసేవ చేసి ఆంధ్రులకు ప్రత్యుపకారం చెయ్యాలనే బాధ్యత వారి కంటగట్ట నక్కర్లేను.

కొడవటిగంటి కుటుంబరావు

తెలుగు కాందిశీకులు

మే 30 వ తేదీ వారపత్రికయందు ప్రకటింపబడిన ఒకకాందిశీకుని లేఖను చూచినాను. అందు తెలుపబడిన విషయములన్నియు యథార్థములే. నాకు ఈసమస్యతో చాలాకాలముగ సంబంధమున్నది. స్వానుభవముపై తెల్పుచున్నాను.

ఇతరరాష్ట్రాలలోని పెద్దలు, ప్రజానాయకులు కాందిశీకుల విషయమై ఎంతో శ్రద్ధవహించి పనిచేయుచుండ ఒక్క ఆంధ్రనాయకులుమాత్రమే మిట్టి నిర్లక్ష్యమును, ప్రకటించుటకుగల కారణము లేమియో తెలియకున్నవి. ఆంధ్రులు తమ సోదర ఆంధ్రుల నింతటి నిర్దాక్షిణ్యముగా చూచుటకు వారిలోని సరళభావాలు, మానవత్వం, దయాంతఃకరణలు నశించినవా ? యను సందేహము కలుగుచున్నది.

ఆంధ్రదేశం మొత్తంమీద ఒక్కప్రజాసేవకసంఘము లేదా ? మొదట్లో సామర్లకోటలోని ప్రేమసమాజమువారు ఎక్కువ శ్రద్ధతీసుకొని కాందిశీకులకు హెచ్చుసహాయము చేయుచుండిరి. ఇతర ఆంధ్రసంస్థలు ఈ సమాజమున కెంతవరకు తోడ్పడెనో తెలియకున్నది. గత సంవత్సరము నేను రామచంద్రపురంనుండి వెలువడుచున్న 'నేటివ్' అనే పత్రికద్వారా ఆంధ్ర మహాసభవారి కొక విజ్ఞప్తి చేసియుంటిని. మహాసభాధ్యక్షునికి కనీసం ఒకడజన్ ఉత్తరాలనైనా వ్రాసినాను. ఈ కాందిశీకులకు ఆర్థికసహాయం చేయించవలసిందని ప్రార్థేయపడినాను. బర్మానుంచి కాందిశీకులు కలకత్తా రాగానే వారిస్థితిగతులను విచారించి ఎప్పటికప్పుడు ఆంధ్ర మహాసభాధ్యక్షునికి తెలియపరచినాను. ఈ వుత్తరాలకు సమాధానం లేదు. కలకత్తామీదుగా వారు వెళుతూ వుండిన్నీ అచట దిగి, అక్కడికాందిశీకుల శిబిరాలను చూడడానికైనా వారు ప్రయత్నించలేదు. ఏమైనప్పటికిన్నీ కాందిశీకుల దుస్థితి తనకు తెలియదని మహరాజ్ కుమార్ గారు అనలేరు.

ఆంధ్రమహాసభ ఆశవదులుకొని, ఆంధ్రదేశంలోని మహానాయకు లనేకమందికి జాబులు వ్రాసినాను. ఎవ్వరివద్దనుంచిన్నీ సమాధానము లేదు. విసుకెత్తి కలకత్తాలోని ఆంధ్రసంఘంద్వారా చేతనైన సహాయం చేస్తూవచ్చాము. తరువాత దక్షిణాది కాందిశీకుల సహాయకసంఘాన్ని శ్రీరంగస్వామిగారి అధ్యక్షతను స్థాపించి తద్వారా మన ఆంధ్ర కాందిశీకులకు కొంతసహాయమును చేయించుతూవున్నాము. కాని ఇప్పుడు ఈసమస్య చాలా పెద్దదయింది. అందరూ పూనుకొని యథోచితంగా సహాయం చేయకపోతే ఈ సమస్యకు పరిష్కారమార్గం లేదనే చెప్పవచ్చును. ఇప్పటికైనా ఆంధ్రమహాసభవారీ విషయమై శ్రద్ధతీసుకొని పనిచేస్తారా ?

వి. యల్. యన్. మూర్తి,
(కలకత్తా)

మేగస్ట్రోలా ఎంతకాలంనుంచైనా ఏకారణంచేత నిలిచిపోయిన దానికి ప్రశస్తమైన మందు. రూ. 3/-

సిఫిలినో యెటువంటి సవామేహవ్యాధినైనా త్వరలో శాశ్వతంగా కుదుర్చును. రక్త శుద్ధిచేయును. రూ. 2/10/- వి. పి. రు 0-12-0.

విగరాల్ కోల్పోయిన జీవశక్తిని, చేకూర్చి, నపుంసకశక్తిని మతిమరుపును హృదయదౌర్బల్యాన్ని పోగొట్టును. ఇంద్రియస్ఖలనాన్ని పోగొట్టి, కొత్తరక్తాన్ని పట్టించి సంసారసౌఖ్యాన్ని అనుభవించుట కావశ్యమైన బలాన్ని చేకూర్చును. రూ. 2-12-0.

కక్‌స్ట్రిలో ప్రశస్తమైన సంతానినిరోధిని. శాశ్వతముగా నిలుపుటకు రూ. 4-0-0. తాత్కాలికం. రూ. 2-0-0, వి. పి. అణాలు 12.

HIMALAYAN RESEARCH
LABORATORY,
SIRAJGANJE, :: BENGAL.

మెనో గవర్నమెంటు రిజస్టర్డు. ఋతుస్రావం ఏ కారణంవల్ల నిలిచిపోయినా, 6 గం॥ లలో సరిచేస్తుంది. ఖరీదురు 2/8.వి.పి.11అ. ఇంగ్లీషులో వ్రాయుడు. విదేశములకు వి.పి.ఓ. అంగీకరింపబడును.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. 1)
126/2, Hazra Rd., Kalighat.
స్టాకిస్టులు:—అప్పా అండ్ కో, యెస్ప్లనేడ్, మద్రాసు. ఈరీ అండ్ సన్సు, 93 చైనాబజారు, మద్రాసు.

దగ్గు
ఉబ్బసము
ఆయాసముమరియు
సకలమైనశ్వాసకోశవ్యాధుల
మీదను



అమోఘముగా
పనిచేయును

కాశ్మీర్
అన్నిచోట్లదొరకును
డిస్ట్రిబ్యూటర్లు: ఈశ్వర ఫార్మసీ, పో. బా. 127, మద్రాసు.

"లివరైట్స్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి

నవల]

ఆత్మబలి

[శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

19

తాను వచ్చినపనికి యిక అడ్డులే దని తృప్తి పడింది నారమ్మ.

మొత్తానికి, గోవిందమ్మ అమాయికురాలని నిశ్చయించుకుని చకిత కూడా అయిందామె.

అయి "గొల్లదాన్ని మించింది గోవిందమ్మ, గోవిందమ్మని మించింది గొల్లదీని" అనుకుని, గొల్లదానితోపాటు గోవిందమ్మ కూడా స్వాధీనపడితే తిమ్మన్నకి కలిగే ఆనందమూ, అందువల్ల తిమ్మన్నకి తన యెడల గలిగే గౌరవాదరాలూ వూహించుకుని పొంగిపోయింది.

అప్పటికే ప్రకృతిలో పడి, నారమ్మ తన గుట్టు కనిపెట్టేసిం దేమో అని బెదిరి బెదిరి చూసింది గోవిందమ్మ.

అది గ్రహించి, తిమ్మన్నని తీసుకురమ్మని గోవిందమ్మచేతనే అనిపించుకోడాని కింకెంతో ఆలస్యం కాదని వూహించి, తానింకా తిమ్మన్న మాటలే జ్ఞాపకం చేసుకుంటున్నట్టూ, అవే చెబుతున్నట్టూ, గోవిందమ్మకూడా అవి వింటూ మాత్రమే వున్నట్టూ, మరే వికృతీ యెరగనట్టూ నటిస్తూ "నా కొడుకు కింకేమన్నాడో విన్నావా?" అనడిగింది నారమ్మ.

"మాసిల్దానికి తన ధోరణే తనదీ" అనుకుని చెమరుతీసి "యేమన్నా?" డని అడిగింది గోవిందమ్మ.

"నేనేం పాపం చేశానో నాకేసి చూడ్డమే మానుకుం దా బంగారుబొమ్మ, వెనక జన్మలో యెవర్ని విసిగించానో యీ జన్మలో, మనసిచ్చిన పెళ్లాం చచ్చిపోయింది. ఎంత బతుకు బతికేం లాభమూ? నా జన్మకీ రెండూ తీరని దుఃఖాలని గోల పెట్టేశాడు"

అంతట్రికి తమే తనతో మాట్లాడి వెళ్లడం జ్ఞాపకం చేసుకుని "యెప్పు" డనడిగింది గోవిందమ్మ.

"నిన్న మధ్యాహ్నం తిరపతమ్మ పంపిన పాయసం కోళ్లకి పడేశ"

"మాయ తిరపతమ్మ సహసం చూశాటప్పటికి చుక్కమ్మ జ్ఞాపకం వచ్చింది కామోసు. పాపం ఆమనిషికూడా అప్పుడే జ్ఞాపకం వచ్చిం దేమో"

ఆమనిషెవరో దాని వుద్దేశ మేమిటో గాని, చుక్కమ్మని నెత్తిమీద పెట్టుకున్నట్టే దాన్నికూడా నెత్తిమీద పెట్టుకోక పోయాడా నా కొడుకు?"

చుక్కమ్మని నేనెరగనూ? ఒకమాట చెన్నపట్నం వెళ్లాడంట తిమ్మన్న నాలుగు దినాల్లో వస్తా నని చెప్పి, పద్దినాల దాకా రాలేక పోయాడంట. చుక్కమ్మ అప్పుడెంత తపించి పోయిం దనీ?"

"అది బతికున్నంతకాలమూ మరో ఆడదాన్ని కన్నెత్తి చూసెరుగడా నాకొడుకు"

"దేవుడు చూడలేక పోయాడు"

"అది బతికున్న రోజుల్లో నాకొడుకు కొక్కసం యెలాంటి ఆదార్లు దొరికా రనుకో? ఎలాంటి [illegible] కొడుకు [illegible]?"

"ఆ" అంది చకిత గోవిందమ్మ.

మొగంచుకు మొగం పెట్టి కంఠం తగ్గించి "యిది విన్నావా మరి?" అని అడిగింది గోవిందమ్మ.

"ఏమి టది?" అని గోవిందమ్మ కూడా అలాగే అడిగింది.

"మొగుడు చచ్చి యేడాది వెళ్లిందో లేదో సెంచులయ్యగారి కోడలు—"

"కోదండమ్మ కామా?"

"అవును"

"ఏంచేసింది?"

ఇలా అడుగుతూ నారమ్మని సంజేసింది గోవిందమ్మ.

"పూశ మాటుమణి గాక—ఒక్కమాట కచ్చి—మాట్లాడి వెళ్లమని—అయిదు వచ్చ కాగితాలు—"

"అయిదు వందల రూపాయలే?" అంటూ గుండెలు కొట్టుకుంది గోవిందమ్మ.

"సన్నాయిగువందలు దాని కొక లెక్కంటే? నూరెకరాల మాగాణీ, పాతికెకరాల కొబ్బరితోటా, యిరవై యెకరాల అంటుమామిడితోటా, పదెకరాల బత్తాయితోటా, చేతిలో రెండులక్షల కరుసులూ-వున్న మనిషి—ఇంటికి తానే పెద్ద—పిల్లా పీచా—మనిషి వచ్చాక యిక వెనకా ముందూ—"

"వెళ్లాడా తిమ్మన్న?"

"వణ్ణం దణ్ణం అన్నాడంట"

గోవిందమ్మ నిశ్చేష్ట అయింది.

"నా పెళ్లాన్ని మోసం చెయ్యలే నన్నాడం"

గోవిందమ్మ కళ్లు చెమ్మగిల్లాయి.

"తరవాత సంవత్సరం తిరక్కుండానే పోయింది చుక్క. ఆసంవత్సరం అంతా నిరాహారాలు మానేసి మంచం పట్టాడు తిమ్మన్న"

"పా—పం"

"కొడుకూ్కడా యేమయి పోతాడో" అని అంజమ్మప్ప గోల పెట్టేసింది.

"ఒక్కగా నొక్క కొడుకు రాచకొమారుడు కంటే యెక్కువ"

"నూరుగుం పాడయిపోతున్నా యనీ, కుర్రాళ్లు బెంగ పెట్టుకున్నా రనీ తల్లి మొత్తుకోగా మొత్తుకోగా మరో సంవత్సరానికి ప్రపంచకంలో పడ్డాడు"

"ఎంత చిక్కిపోయాడో?"

"కంప అయిపోలేదూ? అయితేమాత్రం? ఆ ఎక్కదనం—"

"పోలేదేం?"

"పాలం వెతుతున్నా డని తెలవగానే మళ్లీ వెంటపడలేదూ కోదండమ్మ?"

"మరిచిపోలేదు, చూశావా?"

"పోనీ, మరో మొగాణ్ణి చూసుకుంటా?"

"ఎవరూ చెప్పకోలే దత్తా"

"నూసుకుంటేనా చెప్పకోడానికి?"

మళ్లీ నోట్లు పంపిందా?"

"తానే బయలుదేరింది, మరి పంపడమెందుకూ?"

"అయ్యో, నలుగురికీ తెలిస్తే—?"

"తెలుస్తుందేం?... తెలిసిందా పోనీ?"

"లేదత్తా"

"మహాగుట్టయిన మనిషి ఏం చేసినా యెవ్వరికీ కనా తెలవనిచ్చేది కాదు."

"నిజమే. కోరిక వుండగానే సరి కాదు, నేర్పు వుండాలి"

"మరి నేర్పు లేనివాళ్లు?"

మిసుకూ మిసుకూ చూసింది గోవిందమ్మ.

"కోరిక వుండి నేర్పు లేనివాళ్లు?...... నమ్మ వొకళ్ల నాశ్రయించాలి. అవునా?"

"అవు" నంది గోవిందమ్మ.

"కోదండమ్మ కున్నంత నేర్పు యీ వూరందరికీ కలిపినా లేదు"

"అలాగేం?"

"ఆవేళ జట్కాబళ్లకి పదేసు రూపాయలు ఖర్చుపెట్టిం దంట, మరి చూసుకో"

"వూళ్లో కామూ?"

"తిమ్మన్నతో మాట్లాడ్డం వూళ్లోకే కాని రాజమహేంద్రంనుంచి వచ్చిం దంట"

"రాజమహేంద్రంనుంచా?" అంటూ నిర్విణ్ణ అయింది గోవిందమ్మ.

"అవు" నంది నారమ్మ.

"వివరంగా చెప్పవమ్మా"

"పుణ్యక్షేత్రాల పేరు చెప్పి ఆ పన్నెండు దినాలూ రాజమహేంద్రంలో మకాం వేసిందట"

"అలా చెప్పూ మరి?" అని తల పంకించుకుంటూ వూపిరి తీసుకుంది గోవిందమ్మ.

"ఒకు పేసి వుంచ మని, వొక జట్కా అప్పగించి, వూళ్లో వుంచిం దంట, చాకలి మల్లిని"

"మల్లినా?"

చకితి అయి ముక్కుమీద వేలేసుకుని యినా అంది గోవిందమ్మ.

"పైకెంత వెర్రిదో లోపల అంత మైపని, నీకేం తెలుసూ?"

"పా—కి"

"కాపలా వుండవలెవచ్చినప్పుడు ఉంటానికి, తోటలో మున్నొచ్చే బంగాళాలోనే యుంటున్నాడు కొన్నాళ్లా కొడుకూ?"

"అవునంట"

"ఆయేడు విరకాపేసిం దంట తోట. పంట తయారయ్యేటప్పటికి పుచ్చకాయలు వచ్చి మంచి ధర పలికిం దంట. రాత్రీ పగలూ తోటలోనే మకాం తిమ్మన్న."

"ఇదంతా చూసి, వెళ్లి తీసుకువచ్చిం దన్నమాట మల్లి."

"నిశిరాత్రంట. అమాస చీకటికి సాయము కరంట."

"మాశావా, చూశావా? మొగాడేనా యిల్లు కదలగలడా ఆ సమయాన?"

"నిద్రపట్టక యేదో ఆలోచించుకుంటూ పడుకుని ఉన్నా డంట తిమ్మన్న. తిమ్మన్న దొరగారూ అని పిలుస్తూ ముందు మల్లి వచ్చిందంట."

"మళ్లీ పచ్చకాగితాలు మీద పడేయ్యడమేగా దాని పనీ."

"అంతే, అంతే; గాని ఆవేళ మాత్రం అలా చెయ్యలే దంట."

"మరే చేసిందీ?" అనడిగింది, గోవిందమ్మ ఆలస్యం చెయ్యకన్నట్టు చూస్తూ.

"తలిక్కిపడి లేచి తలుపు తీసి, "యెందుకే?" అంటూ నాకొడుకు దీపం పెద్దది చేశాటప్పటికి, మేలిముసుగు వేసుకుని కోదండమ్మ లోపలికి రావడమూ, మల్లి బయటికి పోవడమూ—"

ఇంతమాత్రమే చెప్పి, పెదిమలు బిగించుకు "తెలిసిందా?" అన్నట్టు తల యెగవేసుకుంటూ సగర్వంగా చూసింది నారమ్మ.

"చూశావా?" అంటూ ముందు వింతపడింది గోవిందమ్మ

తరవాత— "దేవకన్యకలు చేసేటట్టు చేసిం దత్తా! దాని అందమూ అలాంటిదే నమ్మా! వెనవరికం వచ్చినా దాని సొగసు—"

మాటలో మాటకలిపి "మరి నీ సొగసు?" అంది నారమ్మ నిలవతీసినట్టు.

"మరి నీ సొగసుమాత్రం తక్కువదా తల్లీ? ఇప్పటి సొగసే సొగసు కాని పెనిమిటి వుండినప్పటి సొగ సేం సొగసు తల్లి నీదీ? అప్పుడు నువ్వు లేతతామర మొగ్గవి. ఇప్పుడు అరవిచ్చిన తామరపుష్పానివి."

ఇలా అని బుగ్గలు నిమురుతూ నారమ్మ మెప్పుగా చూడగా "ఏం లాభం అత్తా? ఎందుకూ పైవు పోయి వున్నా నిప్పుడు" అంది గోవిందమ్మ మొగం వేలాడవేసుకుని.

[6 వ పేజీ చూడుడు]

DALDA
VANASP

"వానివలె నీవును పుష్టిగా యుండవలెనని నీవుకోరవా!"

ఆ పిల్లవాడు ఎప్పుడు చూచిన వుషారుగా వుంటాడు. వాని తల్లి యెప్పుడును పుష్టికరమైన అహారమును యిచ్చుచు వాడు బలముగా వుండునట్లు చూచు చుండును. వ్యయమైన శక్తి వెంటనే పొందునట్లు చేయని యెడల బాలునియొక్క బలము తగ్గిపోవునని ఆమెకు తెలియును — అట్టి వ్యర్థమైన శక్తిని విటమిన్లతో కూడిన ఆహారము మాత్రమే తిర్గియివ్వగలదు. ఈ విషయంలో విటమిన్లతో నిండిన డాల్డా చాల వుపయోగ పడును. ఆహారమునకు అధిక శక్తిన్ని, విటమిన్లను డాల్డా చేకూర్చును — తద్వారా బలము తప్పక ఎక్కువగును.

డాల్డా — దానిలోయున్న విటమిన్లతో శరీరములను దృఢపరచి వ్యర్థపర్చబడిన శక్తిని తిరిగి యిచ్చుచున్నది . . . విటమిన్లతో నిండిన డాల్డామంచి పోషణ నిచ్చుగల ఆహార పదార్థమై యున్నది. అహారము దీనితో తయారు చేసినయెడల, యిది ఆహారమునకు అధిక బలము నిచ్చుచున్నది. అనేకమైన వస్తువులలో వైటమినా లేనందునను, బలమునిచ్చు శక్తి లేక పోవుటచేతను, డాల్డాతో అహారము వండుట పిన్నలకు పెద్దలకు కూడా శ్రేయస్కరమైనది.

విటమిన్లతో నిండిన డాల్డా
శుద్ధవనస్పతి సంబంధమైనదని గ్యారంటీ చేయబడినది
సీలువేసిన డబ్బాలలో మాత్రమే అమ్మబడు చున్నది

HVM. 19-392 TL.
THE HINDUSTAN VANSPATI MANUFACTURING CO., LTD., BOMBAY

ఊహామాల

ఆస్తికై పట్టుదల

కొండలు, అడవులు ..., అందరివి కాక తప్పదు అందుచే నని ప్రత్యేకవ్యక్తికి చెందవాయెను. ఎవడికి వాడే తనకే కావలెనని కోరును కాని అది అసాధ్యము. ఈ నాగరిక జనులకంటే మృగజాలములును, ప్రాచీన మృగతుల్యులంగూను, స్వత్వము విషయమై పట్టుదల అధికముగా కలదెను.

—హెచ్. జి. వెల్సు.

* * *

విప్లవకారి

ఒకవర్గం తతిమ్మావర్గాల అభివృద్ధికి అడ్డుతగిలేటప్పుడు నాశనం చేయబడుతుంది. కిన్నే మరో విధంగా చెప్పాలంటే, ఒకవర్గం బీదదైనంతమాత్రాన గానీ, దోపుకో బడుతున్నంత మాత్రాన గానీ విప్లవకారం కాదు. ఆవర్గంయొక్క శ్రేయస్సు తతిమ్మా వర్గంయొక్క శ్రేయస్సుతో యేకమైనప్పుడే ఆవర్గం విప్లవకరంగా వుంటుంది; ముందుండి విప్లవాన్ని కొనసాగిస్తుంది. అంటే ఒక వర్గం తతిమ్మా సమాజాని కంతకూ దాస్యవిముక్తి కలిగించి, తనుగూడా స్వాతంత్ర్యం సంపాదించుకుంటుంది.

—ఎం. ఎన్. రాయి.

* * *

సాహసం

ఇప్పుడు ప్రచారములో నున్న బ్రహ్మవైవర్తపురాణము ప్రాచీనకాలమునందలి బ్రహ్మవైవర్తపురాణము కాకపోయినను పదునొకండవ శతాబ్దికి పూర్వగ్రంథమై యుండవలయును. ఏల యన, గీతగోవింద కారుడైన జయదేవుడు గౌడాధిపతియైన లక్ష్మణసేనుని యాస్థానపండితుడు. లక్ష్మణసేనుడు 12-వ శతాబ్దిలో మొదటిభాగమున నున్నవాడు. ఈవిషయము రాజకృష్ణముఖోపాధ్యాయునిచే సప్రమాణముగ నిరూపింపబడినది. పాశ్చాత్యపండితులుగూడ దీని నంగీకరించియున్నారు. అప్పటికే యీ బ్రహ్మవైవర్తపురాణము ప్రచారములో నుండి చాల గౌరవింపబడకున్నచో గీతగోవింద కావ్యము వ్రాయబడియుండదని మున్ముందు సప్రమాణముగ జూపించెదము. వర్తమాన బ్రహ్మవైవర్తపురాణమునందలి శ్రీకృష్ణజన్మఖండములోని 15-వ యధ్యాయ మప్పటికే ప్రచారములో లేనియెడల గీతగోవిందములోని ప్రథమశ్లోకమున "మేఘైర్మేదురమంబరమ్"అని రచింపబడియుండదు. కాబట్టి విశేషముగ మార్పునొందిన యీబ్రహ్మవైవర్తపురాణముగూడ 11-వ శతాబ్దికి పూర్వమున్నదియే యని బోధపడుచున్నది. ప్రాచీన బ్రహ్మవైవర్త మింక యెంతకాలమునకు పూర్వము వ్రాయబడినదో తెలిసికొనుటకు కరకారము లేదు. అట్లయ్యును విల్సనుదొరగారు దీనిని రెండువందల సంవత్సరముల క్రిందటిగ్రంథమే యని నిర్ణయింప సాహసించిరి.

—బంకిం చంద్రచట్టోపాధ్యాయులు

* * *

కుంభీరమూర్తి కథ

భరతపురంకోటను దేవతలు కట్టిరనియు, కొన్నాళ్లకు ఎప్పుడో సముద్రము మీదనుండి మొసలి వచ్చి దానిని పట్టుకొను ననియు, అప్పు డది స్వాధీన మగుననియు, యీలోగా యీకోట మానవమాత్రుల కెవరికిని స్వాధీనము కాదనియు భరతపురంరాజ్యములో ఒక పురాణగాథ యుండెను. ఇప్పు డీ (1816) కోటను ముట్టడించినవాడు ఇంగ్లీషు సేనల కధిపతియగు "కంబర్ మీర్" అనువాడు. ఈకంబర్ మీర్ అను పేరు 'కంభీర్' అను పేరుకు సమీపముగ నున్నది. 'కుంభీర్' అనగా హిందీభాషలో మొసలి యని అర్థము. కాబట్టి పైగాథలో చెప్పబడిన 'మొసలి' వీడే యని కోటలోనివారికి జ్ఞాపకము వచ్చెను. కాబట్టి ఆపురాణగాథప్రకారము తమ భరతపురంకోట నాశన మగు కాలము వచ్చిన దని వారు తలచిరి. అందుచే "దైవనిర్ణయిట్లున్నప్పుడు మన మిక పోరాడినమాత్ర మేమి ప్రయోజన" మని వారికి నిరుత్సాహము కలిగి గట్టిగా ప్రయత్నించక ఊరుకొనిరి. ఈకోట ఇంగ్లీషువారికి స్వాధీన మగుటకు యిదికూడ ఒక కారణమయ్యెను.

—మేజర్ బి. డి. బాసు

* * *

బలవత్తరం

వాజ్వాసీతంబ్రి యిక్కడ ఇండియాలో సర్వసేనాపతిగా నున్నప్పుడు, అతడొక నాడు తన భార్యతోకూడ అయోధ్యనవాబును చూడబోయెను. ఇంగ్లీషు ఆచారప్రకారము అతడు తనభార్యను నవాబుకు చూపించి యెరుకపరచెను. ఇది నవాబుకు అగపడు కాలేదు. ఈదొర భార్యను అమ్మడానికి తీసుకొనివచ్చి తనకు చూపించుచున్నాడని నవాబనుకొనెను! అంతట నవాబు అటు చూచి ఇటుచూచి "సరే బాగానేవుంది—ఆపలకు తీసుకుపొండి" అని తనదగ్గర నున్న నౌకర్లకు చెప్పెను—తరువాత యింగ్లీషువారు అయోధ్యరాజ్యమును కలుపుకొనుటకు యీయుదంతము తప్పక ఒక కారణమైయుండ వలెను. ఈ రాజ్యాపహరణమునకు వారుచెప్పిన మిగతా కారణములకంటె యీకారణమే యెక్కువ బలవత్తరమైయుండును.

సర్ చార్లెస్ నేపియర్,

చతురంగపుటాట-(వాల్యూం I)

[కర్త: శ్రీ దేవులపల్లి వెంకటకృష్ణయ్యగారు. పవర్ పేట, ఏలూరు. వెల రు. 1-4-0.]

చతురంగము అనెడు ఆట మనుష్యసభ్యతకు సంబంధించిన పురాతనపు ఆట. రామాయణమహాభారతకాలములందు వివిధనామములతో ఇది యొప్పెడిదని శాస్త్రజ్ఞులు బుజువుపరచిరి. మొహెంజొదారోలో లభించిన పాచికలుపూర్వకాలపుచతురంగపుటాటకు సంబంధించినవని పరిశోధకులు నిర్ణయించిరి. సర్ విలియమ్ జోన్సు వోలు పరిశోధకులు భారతదేశమున నీయాట ప్రాచీనకాలమున సృజింపబడినదని తెలిపిరి. భారతీయ నాగరకత ప్రాచీనప్రతీచీసీమలందెట్లు వివిధ చారిత్రిక హేతువులవలన వ్యాపించెనో చతురంగఖేలనము నట్లే వ్యాపించినది. మానవసంస్కృతికిని, దీనికిని సన్నిహితసంబంధముకలదు, చైనా, జపాన్, కొరియా, సయామ్, బర్మా, అన్నామ్, సుమిత్రా, జావా, బోర్నియో మున్నగు సీమలలో కొలదిమార్పులతో నీయాట యాడబడుచున్నది. ఈయాటయొక్క ప్రశస్తిని రూఢిచేయుటకై ప్రస్తుత గ్రంథకర్తగారు పౌరాణిక చారిత్రికాంశములను సంక్షేపముగా తెలిపిరి. ఈ యాటయందు సేనుబుద్ధిబలమును ప్రయోగించి ప్రపంచకీర్తిని పడసినవారు కలరు. తెలుగుసీమలో నీయాట నాడువారు,కొందరు కలరు. కాని దీనికి సంబంధించిన పరిజ్ఞానము నెందరో యెరుగరు. ఏదైనా శాఖయందైనను ముందుజవేయవలెననిన మనుజుడు తగినంత భావశక్తిని పడయవలెను. ఈ యంశమును గుర్తించియే అన్యభాషలందలి గ్రంథములను పరికించి, విశేషమైన పరిశోధనము గావించి, శ్రీ వెంకటకృష్ణయ్యగారు ప్రస్తుతగ్రంథమును రచించిరి. చతురంగపు బల్ల- కాయలు, సాంకేతిక మైనగురుతులు, పారిభాషిక పదములు,కోటకట్టుట క్యాసిలింగు, కాయలవిలువ, చతురంగసూత్రములు, ఆటయొక్క అంతస్తులు, తెలుగుఆట, ఇంగ్లీషు ఆట, ఆయా ఆటలలోని యెత్తులు, అలెఖైన్ అను ప్రపంచకవీరుని బిరుదపు ఆటలు; అశ్వసంచారక్రమము మున్నగు శీర్షికలతో అనేకాధ్యాయములను చిత్రపటములతో గ్రంథకర్తగారు రచించిరి. గ్రంథప్రాముఖ్యము అనల్పమైనదని అతిశయోక్తికాజాలదు. రెండవవాల్యూము కూడ నందుబచే పాఠకులకు విపులోదంతము లభించగలదు.

జొన్నలగడ్డసత్యనారాయణమూర్తి.

కొత్త ప్రచురణలు

దైవమాల

[కర్త: విద్వాన్ చిట్టా రామకృష్ణరావుగారు. బి. ఏ. బి. ఇడి. గుత్తి ఎల్. ఎం. హైస్కూలులో ఉపాధ్యాయులు. వెల పావలా]

"వేదాంతబోధకేగాక సర్వమక్తులకును ప్రతిదినము దైవస్తోత్రమున కుపయుక్తమగునట్లు వ్రాయ యత్నించితిని. ఇంకు నేను "రాజరాజార్పితా!" "రాజరాజనుత" "రాజుతి" మున్నగు మకుటముల నవలంబించితిని." అని కర్తలు తెలుపుతున్నారు. గర్భకవిత్వంకూడావున్నది ఈగ్రంథములో. పద్యాలకు తాత్పర్యాదులుకూడా ముద్రింపబడినవి. వెలస్వల్పం. ఫలమధికం. గ్రంథకర్తగారి యుద్యమము మెచ్చతగినది.

* * *

ద్రవ్యము - శక్తి

[శ్రీ వసంతరావు వేంకటరావుగారు. ఎం. ఎస్ సి. మహారాజావారి కళాశాల, విజయనగరం. ఖరీదు ఎనిమిది అణాలు]

మనలో 'భౌతికవిజ్ఞానం' మీద గ్రంథాల అవసరం ఎంతైనా వుంది. మహామహులు నిరంతరం సలుపుతూన్న పరిశోధనలు ఏ కొద్దిగానైనా చదువ నేర్చినవారి గ్రాహ్యానా తెలియవలసిన అవసరం చాలాఎక్కువ. వేంకటరావుగారు అట్టిపనిని నిర్వహిస్తున్నారు. వెంకటరావుగారిరచనల్లో యింకో సుగుణముంది. పాశ్చాత్యుల ప్రయోగాలవ, శాస్త్రరచనలనుగురించి రాస్తున్నా మనప్రాచీనవిజ్ఞానంతో సమ్మేళనంచేసి మన దృష్టితో కూడా చూచి సమన్వయం చేసి వ్రాస్తారు. స్తవనీయమైన దీక్షత. ఈచిన్నపుస్తకంలో ప్రపంచావలోకనం, ద్రవ్యనిర్మాణం, పరమాణుసిద్ధాంతం, ఎలక్ట్రాను, శక్తి అనే విభాగాలున్నవి. విషయం గహనము. ఎంతైనా వివరించవలసినది. మరియింకొంచెము నేటగా నున్నచో మంచి విద్యావంతులు కానివారుగూడ చదువుకొనుటకు వీలుగా నుండును.

ఇండియాలో విప్లవం

[కె. రాధాకృష్ణమూర్తి. ఖరీదు అర్థరూపాయి. ప్రతులకు తెనాలిదగ్గర కూచిపూడిలోని గ్రంథకర్తకు రాయాలి.]

వర్గపోరాటాన్ని నిరరించి, మతం అనే మత్తుమందును (?) గురించి, దానివల్ల కలిగే అపాయాన్నీ సూచించడమూ, యుద్ధంవల్ల భారతదేశానికి కలిగిన లాభాలను వివరించడమూ, గాంధీ విప్లవప్రతికూలు డనీ, గాంధీతత్వం ఫాసిస్టుతత్వం అనీ, సరియైన విప్లవం రావాలంటే, యం. యన్. రాయి నాయకత్వమే గొప్పదని బోధించడమూ, రాడికల్ డెమోక్రటిక్ పార్టీ చాలా గొప్పదని ప్రచారం చెయ్యడమూ కోసం యీ పుస్తకం అవతరించింది.

దేశానికి ఆర్థికమర్మం విడమర్చే గ్రంథాలు చాలా అవసరాలు అన్నది ఖండితం. గానీ యిలాంటిగ్రంథాలవల్ల యెంత ప్రయోజనము కలదో ... చాలా విమర్శ చేసిన గ్రంథమూ, చాలా విమర్శకు సరికొద్దగ్రంథమూనూ ఇది.

* * *

అమరకము

[కర్త: భాషాప్రవీణ శ్రీ పెరుమళ్ళ వేంకటేశ్వరశాస్త్రి, సంస్కృతకళాశాల, తెనాలి.]

'అమరుకకవే: ఏకశ్లోక: ప్రబంధశతాయతే' అన్న మెప్పను ఒకుచుకున్న అమరుకమున కిది తెలుగునేత. విఖ్యాతులయిన తాళ్లపాకవారు మొదటి ఆంధ్రీకర్తలు నాకు తెలిసినంతలో. కాని, వారిది అచ్చుయినట్లు తోపదు. యీసంస్కృతశ్లోకములకు పలచియెందరెందరో తెలిగించిరి. నాకు జూచిన, నౌకప్పుడు దీనిం దెనిగించుటకంటె, తాత్పర్యములు వ్రాసియుంచుట మేలేమో యనిపించును. ప్రకృతానువాదము మెచ్చదగినదే, శ్రవణానందమై యొప్పుచున్నయది.

కు. స్వా.

కథలు - గాథలు ★ ★ శ్రీ దిగవల్లి వెంకటశివరావు

"నల్ల శాసనాలు"

1833-వ సంవత్సరపు రాజ్యాధికారశాసనం ప్రకారం ఐరోపావారు భారతదేశానికి స్వేచ్ఛగా వచ్చి ఇక్కడ భూములు సంపాదించి స్థిరపడడానికి పార్లిమెంటువారు అవకాశం యిచ్చారు. పత్రికాప్రకటనస్వాతంత్ర్యంకూడా వారికి యిచ్చారు. దేశీయులకు ఈ తెల్లవారివల్ల కలిగే అవమానాలనుండి దౌర్జన్యాలనుండి కాపాడడానికి ఎలాంటి జాగ్రత్త తీసుకోలేదు. మనుష్యులను హద్దులో వుంచడానికి తగిన బందోబస్తులూ చెయ్యలేదు.

ఈ తెల్లవారు రాజధానినగరాలకు ఎన్ని వందలమైళ్లి దూరంలోనైనా ఎరికైనా అవమానించినా ఏ న్యాయస్థానాన్నైనా తిరస్కరించినా ఏమిదౌర్జన్యం చేసినా రాజధానినగరాలలో నుండే సుప్రీముకోర్టులోనే వారిని విచారించాలిగాని, అప్రాంతాలలో కుంపినీవారేర్పరచినజిల్లాకోర్టులలోను మేజస్ట్రేటుకోర్టులలోనూ వీరిని విచారించడానికి వీలులేదు. అందువల్ల ఈ తెల్లవారు స్వేచ్ఛగా విచ్చలవిడిగా సంచరిస్తూ డబ్బు పుచ్చుకొని అక్రమాలుకూడా చెయ్యడం ప్రారంభించారు. సివిలువ్యాజ్యాలలో మాత్రం ఈ తెల్లవారు సివిలుకోర్టుల అధికారానికి లోబడియుండేటట్లు శాసింపబడివున్నది.

అయితే ఈ సివిలుకోర్టు లిచ్చేతీర్పులపైన తెల్లవారు సుప్రీముకోర్టులోనే అప్పీలు చేసుకోవచ్చును.

దేశీయుల విషయంలో జిల్లాకోర్టు వారిచ్చిన తీర్పులపైన, కుంపినీవారేర్పరచిన "సదరు అదాలత్తు"కోర్టులకు అప్పీలు చేసుకోవచ్చును. తెల్లవారుమాత్రం పార్లిమెంటువారు కలకత్తాలో ఏర్పరచిన సుప్రీముకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చును. ఈ తారతమ్యం బాగా లేదని తోచి 1834లో హిందూదేశానికి శాసన నిర్మాణసభ్యుడుగా వచ్చిన మెకాలే ఒకనిత్తుచట్టం ప్రవేశపెట్టాడు. దేశంలోపలవున్న ఐరోపావారు కలకత్తాలో సుప్రీముకోర్టుకుఅప్పీలు చేసుకునే హక్కు తీసేశాడు ఈశాసనాలకు ఇంగ్లీషువారు రిప్పటికి సీసాని ప్రతిఘటించారు ఈ చట్టాలను "నల్లశాసనా"లని తెల్లవారు అన్నారు. కంపెనీవారు స్థాపించిన సదరు కోర్టులలో అప్పీళ్లు విచారించే జడ్జీలుకూడా విద్యావంతులైన దొరలే. సుప్రీముకోర్టు న్యాయాధిపతులవంటి సమర్థులే, తెలివైనవారే. అసంఖ్యాకులైన దేశీయుల వ్యాజ్యాలపైన అప్పీళ్లు విచారించేటప్పుడు దొరల వ్యాజ్యాలపైన అప్పీళ్లుమాత్రం ఎందుకు విచారించకూడ దని మెకాలేగారు అన్నారు. 1833 వ సంవత్సరపు చట్టం ప్రకారము చేయబడిన విచక్షణ బాగా లేదన్నారు.

"ఐదుకోట్లమంది భారతీయుల మధ్యవారితో ఎంతమాత్రమూ సామరస్యంగాని స్నేహంగాని సానుభూతిగాని లేకుండా నివసించే అయిదువందలమంది తెల్లవారు తమయిష్టం వచ్చినట్లు ఈనల్లవారిపట్ల ప్రవర్తించడానికి అభ్యంతరం కలిగించే ప్రతిశాసనవిధికీ అయిష్టత చూపుతారు. పత్రికలలో ప్రకటించే అభిప్రాయాలన్నీ ఐదువందలమందికీ అనుకూలమైనవే. ఐదుకోట్లమందిమాట తలపెట్టేవారే లేరు!

దీనిని గురించి తెల్లవారు పత్రికలలో అసమ్మతి వుత్తరాలూ వ్యాసాలు వ్రాసి వ్రాసి తుదకొక బహిరంగసభను సమావేశపరిచారు. అసభలో జరిగిన చర్చలు చాలా హాస్యాస్పదంగావుండి సభలో కల్లోలం కలిగినదువల్ల మరుసటివారానికి వాయిదా వేశారు. అమరుసటిసభలో కూడా కొందరు తీవ్రంగా మాట్లాడారు. ఈచట్టానికి అసమ్మతిని తెలుపుతూ పార్లమెంటువారికీ ఇంగ్లాండుప్రభుత్వానికీ మహజరు పంపడానికి తీర్మానించారు. మహజరులు తయారు చేయడంలో కొన్ని వారాలు గతించాయి. ఈమహజరులు సీమకుతీసుకువెళ్లడానికి ఒక ఏజెంటును నియమించారు.

1838 వ సంవత్సరం మార్చి 22-వ తేదీన ఒక విచారణ సంఘాన్ని నియమించి ఈ చట్టం ఎలాగ అమలు జరుగుతున్నదీ తెల్పడానికి పార్లమెంటులో ఒక తీర్మానం ప్రవేశపెట్టారు గాని అది నెగ్గలేదు. హిందూదేశప్రభుత్వంవారు తాము చేసిన నిర్ణయంలో గట్టిపట్టు పట్టారు. రెండుమూడు వందలమంది తెల్లవారు చేస్తూ ఉన్న ఆందోళనను నిగ్రహించారు. 1835 కు పూర్వం పత్రికాప్రకటనవిషయములో వుండిన నిర్బంధాలను మెకాలే తొలగించాడు. కలకత్తా పత్రికలన్నీ మెకాలేగారిని నానా దుర్భాషలాడుతూ దురాగ్రహు డనీ, మోసగా డనీ తిడుతూవుండగాకూడా మెకాలే ఈ పత్రికలపైనగల నిర్బంధాన్ని తీసివేయవలసినదని కుంపినీ డైరెక్టర్లకు 1835 వ సంవత్సరం సెప్టెంబరులో వ్రాశాడు. ఆకాలంలో ఆ పత్రికలలో అతనిని గురించి వ్రాసే నోట వచింపరాని మాటలు తన సోదరి చూస్తుం దేమో నని ఒక్కొక్కప్పుడు పత్రికలను దాచివేసేవాడు.



బయో-టోన
మీబిడ్డల ఆరోగ్యమునకు

దివ్యమైన బయో కెమికల్ టానిక్. సహజసిద్ధమైన ఎముకపుష్టిని, ఆరోగ్యకరమైన దేహదార్ఢ్యమును చేకూర్చును. ఇది రుచిగానుండును. పిల్లలు దీనిని ఉల్లాసముతో సేవించెదరు. సీసా ఖరీదు రు 2-0-0. తపాలాచార్జి అదనము. కోరినవారికి పూర్తివివరములు పంపబడును. ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లమున వ్రాయుడు.

ROY & COMPANY.,
Princess Street, Bombay.2.

అమృత
రక్తశుద్ధి ద్రావకము
★ కేసరికుటీరం లిమిటెడ్, రాయపేట, మద్రాస

రీటా
తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకుడు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగా పనిచేయును. వేనకువేలువాడి గుణమును పొందియున్నారు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు. రీటా ప్రతిచోట దొరకును వెల సీసా 14 అణాలు

రీటా
హెయిర్ టానిక్

దగ్గు, పడిసెము,
గొంతునొప్పి మున్నగు
బాధలను నిర్మూలించి
రొమ్మును, ఊపిరితిత్తులను
కాపాడుటకు
జామా ఆయిల్ దివ్యౌషధము
లక్ష్మీ బ్రాండు
(రిజిష్టర్డు)
జామా ఆయిల్
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును
అమర్‌చంద్ శోభాచంద్, P. T. Madras

ప్రకటన
మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహిత వగైరా గ్రంథములు మావద్దను - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరకును. కేట్లాగు ఉచితము. అడ్రసు:—
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి
శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి (M. S. M. Ry.)
తూర్పు గోదావరిజిల్లా.

కుష్టు, బొల్లి వగైరా
మేహపుచ్చలు, సెగ, సవాయివ్యాధులకు
గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో.
(రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

వామన్ గోపాల్ గారి
ఆయొడైజ్డు
సరసపరిల్లా
రక్తమును పరిశుభ్రపరచు
దివ్యౌషధము



Dr. Gowtamarao
Kesheo & Son.,
Thakurdwar BOMBAY 2.

పటుత్వము, ధాతుపుష్టి శక్తి నొసంగుటలో 60 సం॥నుండి జగద్విఖ్యాతి గాంచిన ఆతంకనిగ్రహమాత్రలు వాడుడు. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/-
ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజంట్లు:- శ్రీనివాస మెడికల్ స్టోర్సు,
హార్కుర్గోట్లు, బెజవాడ
శాస్త్రి జాలయ్య శెట్టి,
జనరల్ మర్చెంటు, ఒంగోలు.

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు
మెహతా కంపెనీవారి
సుందరి ఎలిగ్జిర్
SUNDARI ELIXIR
బుతుదోషములకు దివ్యౌషధము. శ్రేష్ఠమైన ఆయుర్వేద, అల్లోపతి మందు దినుసులతో తయారుచేయబడినది. సుప్రసిద్ధ వైద్యులచే వాడబడుచున్నది.
అన్నిచోట్ల అంగళ్లలో దొరుకును
K. S. Mehta & Co, Madras.
హైదరాబాదు ఏజంట్లు:
వెంకటు మెడికల్ స్టోర్సు, సికిందరాబాదు.

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

లాభియూ నష్టమూ అలా వుంచు. ప్రయోజనం లేకపోతే మాత్రం వున్న సొగసేమయిపోతుంది? ప్రయోజనం కలిగించుకోకపోతే అది నీతప్పు గాని నీసొగసు తప్పేం వుంది అందులో? కాకపోయినా, మాతిమ్మన్నవంటి వాడు కనిపెట్టగలడు కాని నీసొగసూ, నీ వయ్యారమూ నీకేమి తెలుస్తాయి?" అంది నారమ్మ.

దంతక్షతం లాగ చురుకూ మరుపూ కూడా కలిగించిం దీమాట గోవిందమ్మకి.

దీంతో ఆ దైన్యం పోయి టార్చిలైటు గప్పు మన్నట్టు ఆమె మొగం మళ్లీ విప్పారింది.

అది చూసి యిం'లెందుకూ? నన్ను వెళ్లి పోనియ్యి. సిగ్గుపడిపోతున్నావు కనక, యీ రాత్రి యెలాగో గడిపెయ్యి, రేపు మధ్యాహ్నం దాకా వూరుకో. యీబర్మ్ముడి చక్కంగా పొద్దున్నే వేసుకో. కంఠస్నానం చేసుకో. చలవమడతలు ధరించుకో. మొగం దిద్దుకో. తరవాత అద్దం యెదట నుంచో. నామాట నిజమో అబద్ధమో నీకే తెలుస్తుంది."

గోవిందమ్మ చిరునవ్వు నవ్వుకుంటూ మొగం వంచుకుంది.

మళ్లీ అవ్యవధానంగా అందుకుని "వెర్రిపిల్లా! తిమ్మన్న యెదట నుంచోలేనని నువ్వు బెదురుతున్నావు గాని, యిలాగే చిరునవ్వు నవ్వుతూ నువ్వు అరగంట చూస్తూ వుంటే, అప్పుడు నీయెదట నుంచోలేక తిమ్మన్నే సిగ్గుపడిపోతాడు తెలుసా?" అంది నారమ్మ కవ్విస్తూ.

నారమ్మ వొక్కొక్కటే చెయ్యమన్నప్పుడు ఆవొక్కొక్కటీ తాను చేస్తున్నట్టే అనుకుని, తన యెదట నారమ్మ చెప్పినట్టు తిమ్మన్న నుంచునివున్నట్టే కూడా భావించుకుని, యీ భావన యింకొక మెట్టు పైకి వెళ్లగా, అప్పుడు చిరునవ్వుకుంటూ, అరగన్నులతో చూస్తూ, తిమ్మన్నకి బదులు తానే లజ్జావివశ అయిపోయింది గోవిందమ్మ.

20

ఉండుండి, పయ్యెర, వొక్క విసురు విసిరింది, ఆ విసురికి రాచ వుసిరికొమ్మ లూగాయి.

ఆవూపుతో గోవిందమ్మమీదా నారమ్మ మీదా పండుటాకులు రాలాయి.

దాంతో గోవిందమ్మ ప్రకృతిలోపడింది. అందుకోసం యెదురుచూస్తున్న నారమ్మ, గభీ మని అందుకుని "తరవాత దేవుళ్లాడ్డం తప్ప బుద్ధి పుట్టాక ఆలస్యం చేసుకుంటే యేమి లాభం తల్లీ?" అనడిగి గంభీరంగా చూస్తూ వొక్క క్షణం ఆగి, దాంతో గోవిందమ్మ కంగారు పడిపోకుండానే మళ్లీ అందుకుని పూర్వాపరాలు కలుపుకుంటూ, అంచేత వూరు విడిచిన క్షణం మొదలుకునే పతకం పన్నుకుందంట కోదండమ్మ. దాంతో, రాజమహేంద్రం ప్రవేశించిన మన్నాడే మొదలంట యిది. ఆ పదకొండు రాత్రులూ వూరుమాటుమణిగా ఎప్పటికి తోటకి రావడం అంట. మళ్లీ కోళ్లుకూస్తాయనగా రాజమహేంద్రం చేరుకోవడంఅంట.

మొదటిమాటతో అధీర అయి, వెంటనే తరువాతి మాటలతో ధీర అయి "నరమానవుడు కనిపెట్టగలడా?" అని వింత నటించింది గోవిందమ్మ.

ఆ వింత మాటున, గోవిందమ్మ చూపుల్లో, అలాంటి సుఖానికి ప్రతీక్ష కనపడింది నారమ్మకి.

"ఏమి జేమిటో ఫలహారా లంట పర్వత్తులంట పర్వత్తులూ, పళ్లేంట. పువ్వులంట. 'గంధాలంట' అత్తరులంట, అగరొత్తులంట—"

"తాంబూలా లంట" అ నందించింది గోవిందమ్మ, సిగ్గుపడుతూ.

"అన్నీ వుండి అవి లేకపోతే యేమందం తల్లీ? అవీ నంట. మళ్లీ తెల్లవారగట్ల వెళ్లిపోయేటప్పుడు వేన్నీళ్లు కాపించుకుని, సబ్బులతో తోముకుని, స్నానం చేసి, చాకింటి మడతలు కట్టుకుని—"

"గంధపూతలు కనపడకుండానూ, అత్తర్ల పరిమళం తెలవకుండానున్నూ కదూ?"

"అవునమ్మా, అవును. అయితే యెవరికీ యెలాంటి అనుమానమూ కలక్కుండా నురేం చేసేదో—"

"ఇంకేం చెసీ దమ్మా?"

"జట్కా దిగి రాజమహేంద్రంలోనొడ్డిగున్నమైన బసలో ప్రవేశించడం అంట ఒక్క క్షణం అయినా నడుం వాల్చకుండానే— అరిటిపళ్లూ కొబ్బరికాయలూ బత్తాయిపళ్లూ పసుపూ కుంకుమా హారతి కర్పూరమూ —ఇలాంటివన్నీ బుట్టలతోటీ పళ్లేలతోటీ పుచ్చుకుని వీధిగుమ్మంవ మళ్లీ జట్కా యెక్కి, గోదావరికి వెళ్లి రేవురేవుకీ స్నానాలు చేసుకుని, ప్రతీగుడికి వెళ్లి మొక్కులు చెల్లించుకుని, తూర్పు రేక జారుతున్నా యనగా మళ్లీ బసకి చేరుకోడం అంట"

"ఏం మనిషమ్మా కోదండమ్మ! ఒక్క రాత్రి నిద్రలేకపోతే—"

"ఏం నిద్ర లేకపాతే? కాకపోయినా, నిద్రలేకపోవడం యేం? బసకి చేరీ చేరడంతోటే తలకి సాంబ్రాణి పొగ వేసుకుని, వేడివేడి కాఫీ పుచ్చుకుని కమ్మగా నిద్రపోవడం అంట. ఏపొంటి గంటకో లేచి, రాజా భోజనం చేసి మళ్లీ నిద్రంట. రాత్రి తెల్లవార్లూ—"

"ఆనందంలో తేలిపోవడం అంట" అంది గోవిందమ్మ కులుకుతూ.

"కాక దానికేం తల్లీ? దీక్ష పట్టి కోరిక తీర్చుకోకపోతే యేదున్నూ కూచోడం తప్ప మరి గతేదీ?"

మొగం వంచుకుని, మనసులో "నిజమే" అనుకుని వూరుకుంది గోవిందమ్మ.

"ఇంతకీ: దాని పుణ్యం యెలాంటిదో చూశావా?"

గోవిందమ్మ మొగ మెత్తుకుని చూసింది.

"ఆపదకొండు దినాలూ పగల్లంతా యెండంట. రాత్రిళ్లంతా ముసురంట"

చమత్కృతి అయి "శాబాసు" అంది గోవిందమ్మ.

"ఇదేమంత గొప్పసంగతే మాతల్లీ?"

"ఇంకేమి చేసిం దత్తా?"

"మరో పదేను దినాలు వెళ్లాక కాశీయాత్ర పేరుచెప్పి బయలు దేరి, యిరవై దినాలు కలకత్తాలో మకాం వేసిందంట కోదండమ్మ"

"మరి తిమ్మక్కో?" అంది గోవిందమ్మ, సిగ్గుతెమల్చుకుంటూ.

"సడే, శాస్త్రం చెప్పిన ట్టుంది నీప్రశ్న"

"ఏమమ్మా?"

"పెళ్లికి వెళుతూ పెళ్లికొడుకుని మరిచిపోతారా యెవరేనా?"

"వెంటే తీసుకువెళ్లిందా?"

"వారందినాలికి ముందే పంపేసిం దటు నిమ్మకాయల వ్యాపారం పేరుచెప్పి, బసా గట్రా కుదిర్చి వుంచడానికి"

"ఎంత మెసుకునో చూశావా?"

"అయిరవై దినాలూ పార్శీ లంట యెవళ్లో పార్శీలు? వాళ్ల వేషం వేసి పుణ్యస్త్రీ పడుచుని చేసేశాడంట నాకొడుకు దాన్ని"

"పార్శీవేషం అంటే?" అనడిగింది గోవిందమ్మ, తానుకూడా అపరదా తీర్చుకోవచ్చు ననుకుంటూ.

"రంగురంగుల చీరె లంట. జాకెట్టంట. అన్నీ పట్టుపీ జరీ ముద్దలూనంట. నెత్తిమీద సగానికి వయ్యారంగా ముసుగంట. కాళ్లకి దొరసాన్ల జోళ్లంట"

"ఎంత సొగసు వచ్చిందో!"

"వేషం పూర్తయాక చూసి, అది కోదండమ్మ అని నాకొడుకే నమ్మలేక పోయాడంట"

ఓకచూపులు చూస్తూ ఆవేషం భావించుకుని, ఆవేషంతో తానూ తిమ్మన్న యెదట నుంచున్నట్టు అనుకుంది గోవిందమ్మ.

అనుకుని సిగ్గుపడింది.

అదేమీ చూడనట్టు నటిస్తూ "మూడు వందల యాభై రూపాయ లిచ్చి ఆయిరవై దినాలికీ పోకైన మోటారు కుదుర్చుకున్నారంట. రెండు వందలంట మేడకి అద్దె. పడుకునే కుర్చీలంట. వూగుడు కుర్చీలంట. తిరుగుడు కుర్చీలంట. వాలుడుకుర్చీలంట. అన్నిటికీ పరుపులంట. వింతవింత బల్లలంట. ఆబల్లలమీద కూడా పరుపులేనంట. పూల విమానం అంట. మంచం చంద్రబింబాలంట. దీపాలు వాటిలో యెన్నో రంగులంట. చక్రాల విసనకర్రలంట. ఓలమ్మ, స్నానాల గదంటూ—"

ఇలా అంటూ ఆగిపోయి, కళ్లు తేలవేసుకుని, తల తిప్పేసుకుంది నారమ్మ.

అంతమాత్రం వినే గోవిందమ్మ, దాని స్వరూపం భావించుకుని ముగ్ధరా లయి పోయింది.

"తెల్లవారాటప్పటికి ఘుమఘుమ లాడుతూ టీ అంట. రాజాటీ తరవాత నిద్రంట. పదకొండు గంటల పొద్దెక్కాక లేచి స్నానాలంట. హోటలునుంచి వచ్చేదంట భోజనం. పూటకి అయిదురూపాయలంట మనిషికి"

"అమ్మ బాబో!" అంటూ గుండెలు కొట్టుకుని "వొక్కభోజనాని కిద్దరికీ యిరవై రూపాయలే దినానికి?" అంది గోవిందమ్మ.

"కప్పు పావలా అంట టీ. పళ్లెం అర్ధ రూపాయంట ఫలహారం. రకరకాలంట. పుచ్చుకున్నది మళ్లీ ఎరగరంట."

గోవిందమ్మ నోరూరింది.

పైటకొంగుతో పెదిమలు తుడుచుమనే మళ్లీ అందుకుంది నారమ్మ.

"భోజనా లయినాక మళ్లీ నిద్రంట. మూడు గంటలికి లేచి ఫలహారాలంట. ఆ పళంగా మోటా రెక్కడం అంట. అవి బజార్లు కావంట. అవి వీధులు కావంట. అవి తోటలూ దొడ్లూ కావంట. మాజీయాలంట, నాటకాలంట. సినిమా లంట. పాట సభలంట—"

"ఎన్ని వింతలు చూశారో!"

"ఎన్ని వింతలు చేశారో!"

గోవిందమ్మ మందహాసం చేసింది.

ఏమి జేమి టో వూహించుమకుని ఉవ్విళ్లూరిం దామె.

"రాత్రి పదయాక బసకి చేరుకోడం మళ్లీ స్నానా లంట. మళ్లీ భోజనాలంట —"

ఇలా చెప్పి తలఆపించుకుంటూ గంభీరంగా చూసింది నారమ్మ.

ఇది విని అలాగే తల్లాడించుకుంటూ అంత గంభీరంగానూ చూసి ఆ చూపు లందుకుని గోవిందమ్మ.

తరవాత భావనలో పడి, గోవిందమ్మా, ఆమె యింగితం కనిపెడుతూ నారమ్మా వొక్క నిమిషం వూరుకున్నారు.

చైనా-ఇండియా

సాంప్రదాయాల్లో సామ్యం

భారతీయులు తెలుసుకోవలసిన కొన్ని విషయాలు

(శ్రీ క్రొవ్విడి కేశవరావు)

అనాదికాలమునుంచి, చైనా, యిండియాలకు మత రాజకీయ సాంఘిక విషయములలో, అవినాభావ సంబంధముంది. మన భారతచరిత్రలోని, హూణుల దండయాత్రలు, ఆర్యుల యాగమనమువలన, పై విషయము రుజువు చేయబడుతూంది.

పర్వత కనుమలవలన ఇండియా, దక్షిణ చైనారాజబాటలు కలుపబడినవి. వీనిలో ఒకబాట 'ఖోటాన్' ద్వారా టిబెట్టుపీఠభూమినుండా పోవుచున్నది. హిమాలయపు చిన్నచిన్న కనుమల ద్వారాకూడ కొన్ని మార్గములు కలవు. వాయువిమానముల ప్రాముఖ్యతలేని పూర్వకాలమున, మత రాజకీయపు రాయబారము, వర్తకము యొక్క వగా, యీ మార్గముల ద్వారానే జరిగినవి. చైనాకు గల దారులన్నిటిలో, తూర్పున ఉన్నది, బ్రహ్మపుత్రానదిపైగల 'సడియా' సికిమునకు గల ప్రఖ్యాత రాజబాట. పశ్చిమోత్తరనేపాలునుంచి, టిబెట్టులోనికి గల రాజబాట 'కాలి'నది ప్రక్కనుంచియే పోవుచున్నది.

ఇంకను పశ్చిమముగా, దార్వాల్, కేదార్నాథ్, లాడక్ కాశ్మీరములనుండియు గొప్ప బాటలు కలవు. ఇవి ముఖ్యముగా, వర్తకవ్యాపారములకుగాను ఉపయోగింపబడినవి. వీటిని మించిన తూర్పు పశ్చిమ ఆసియాల కలుపు రాజబాట యింకను పశ్చిమోత్తరమున గలదు.

క్రీ. పూ. ఒకటవ శతాబ్దములో 'ఫాంఘో, చయాన్ కాన్'లు మన దేశమునకు వచ్చిన చైనాయాత్రికులు.

చైనాపరిహద్దు 'పీమా కౌడ్విసస్'చే ఆటకాయించబడ్డది. తరువాత వర్తక వ్యాపారములు 'ఖోటాన్' దక్షిణ చైనారాజబాటపై జరిగినవి. కనిష్కుని పరిపాలనాకాలము తర్వాత, చైనాయాత్రికులు ఖుండార్గతమార్గములద్వారా యెందరో వచ్చిరి. అటుల వచ్చిన వారిలో 'ఫాహియాన్, హ్యూయాన్త్సాంగ్, ఇట్సింగ్'లు ముఖ్యులు. స్నేహపూర్వకముగా రాజకీయపుసంఘము లెన్నియో, యీరెండు దేశముల మధ్య జరిగినవి. కుషానుకాలమున 'ఖోటాన్' మార్గమునకు గొప్పప్రాముఖ్యము యుండెడిది.

సంబంధాలు

చైనా రాయబారి 'హుయాన్ వాంగ్ట్సే' హర్షుని దర్బారుకు వచ్చినాడు. తరువాత రెండుపర్యాయములు మన రాయబారి చైనాను దర్శించినాడు. ఆశతాబ్దములోనే చైనారాయబారపుసంఘ మొకటి, మనదేశమునకు ఆదిత్యసేను డను రాజుకాలములో వచ్చి మధ్య పశ్చిమ యిండియాప్రాంతముల సందర్శించి తిరిగిపోయినది. 'స్రోన్సాంగ్ గంపో'చే స్థాపింపబడిన టిబెటియన్ రాజవంశజులయాలమున, రాజకీయపుసంబంధము లెక్కువయినవి. టిబెట్టుచక్రవర్తి చైనా, నేపాలు, రాకుమార్తెల వివాహమాడినాడు.

ఇంతలో చైనాసేనలు యిండియాపై దండెత్తె సిద్ధమయినవి. కాని 'యశోవర్మ' అను మధ్యయిండియారాజు, కాశ్మీరరాజు సాయముతో వీరిని యెదిరించి వారి యత్నమును విఫలమొనర్చినాడు. అరబ్బీ దండయాత్రాసమయమున 'హిందూ రాజులు' చైనాను సహాయము కోరుచు రాయబారుల నంపినారు. అనాదికాలమునుండియు, యీ రెండు దేశములకు రాజకీయపు సంబంధము మాత్రమే గాక, వైజ్ఞానికసంబంధముకూడ కలదు. భారతదేశమునుండి బౌద్ధమతగ్రంథము లెన్నియో తీసుకువెళ్లబడినవి. ఫాహియాన్ వచ్చిన తర్వాత బ్రాహ్మణ, సంస్కృతపండితులు చైనాకు వెళ్లి మతాభివృద్ధికై పాటుబడినారు. తరువాత చైనీయులలో, వేదాంత వైజ్ఞానికాభివృద్ధికిగాను, సంస్కృత భాషాభివృద్ధి జరిగినది. దాని వలన చైనీయులు సంస్కృతములో, గొప్ప గ్రంథముల రచియించినారు. ఈ గ్రంథము లిప్పటికిని టిబెట్టులో వున్నవట. అవి సరియైన సంస్కృతభాషలో గాక, అశ్వఘోషుని బుద్ధచరిత మున్నగు గ్రంథముల కనువాదములై యున్నవి.

'ఇట్సింగ్' అను చైనా రాయబారి ఐదారు (5, 6) వత్సరములు భారతదేశమునంతయు తిరిగి, పదివత్సరములు నలంద విశ్వవిద్యాలయములో నివసించియు, సుమారు ఆరువందల బౌద్ధమత గ్రంథముల తీసికొని పోయెను. ఈ గ్రంథము లొక్కొక్కదానిలో 600 శ్లోకము లుండెడివట. ఇవి నలంద విశ్వవిద్యాలయములోని పదమూండి పండితులలో, యెవనివద్దనైన నొకపరి చదువబడిన యెడల, ఆ పండితుడు వానిని మరల గ్రంథము చూడకయే, చెప్పగల సమర్థుడై యుండెడివాడట.

చైనా రాయబారి యీ గ్రంథముల సుమత్రాలోని 'పాలెంబాంగ్'లో దాచి చైనా వెళ్లి పండితుల రావించి, యనువదింప మొదలు పెట్టినాడు. అచటి శీతోష్ణస్థితి, హిందూదేశపు శీతోష్ణస్థితికన్న చైనీయులకు సుఖకరముగ నుండుటచే 'ఇట్సింగ్' యింకను కొన్నివత్సరములు అచటనే యుండిపోయినాడు. భారతావనినుండి, సంస్కృత పండితుల తీసుకొని వెళ్లి గ్రంథానువాదములలో. సహాయము నందినాడు.

మనవలెనే చైనీయులును, బహుదేవతారాధకులు. ముఖ్యముగా వారు బౌద్ధమతస్థులైనప్పటికిని, వారికి చిల్లర దేవ దేవులు అనేకమంది యున్నారు. వీరిలో మొదటివాడు గౌతమబుద్ధుడు. ఈయనను చైనీయులు 'మిలిఫో' యని అంటారు. మూడువేల సంవత్సరములనుండీ చైనీయులు ఈయనను ప్రపంచరక్షకు డనీ - మైత్రేయవంశజు డనీ యెంచి ఆరాధిస్తూ వున్నారు.

రెండవదేవతను కరుణాదేవత అని అంటారు. చైనీయు లీమెను 'క్వాన్ యిన్' అని పిలుస్తారు. ప్రతి గృహములోను యీ దేవి విగ్రహము వుంటుంది. ప్రతి దేవాలయములోను యీమె కొక భాగము ప్రత్యేకింపబడి వుంటుంది. ఈమె క్రిస్టియన్ దేవత 'మెడోన్నా' వలె బిడ్డను యెత్తుకుని వుంటుంది. దుఃఖితప్రజానీకాన్ని రక్షించుతుంది కనుక యీమెను కరుణాదేవత అంటారు. వర్తక వ్యాపారుల కీమె యిలువేల్పు.

చైనీయుల చరిత్రానుసారము 'క్వాన్యిన్' 'జౌరా' వంశజ రాజులలో నొకని మూడవకుమార్తె. ఈమె వివాహమున కంగీకరింపక భగవద్ధ్యానపరురాలై యుండ కృతనిశ్చయురాలై, తనదీక్షను విడనాడకుండుటచే, యీమె తండ్రిచే గృహమునుండి వెడలగొట్టబడినది. నానారణ్యములు తిరిగితిరుగి మరల తండ్రిచే బంధింపబడి, అవమానకరము లయిన కొన్ని పనుల చేయ నియమించబడింది. అప్పటికిన్నీ రాజు సంతృప్తి చెందక యీమెను వధింప ఆజ్ఞాపించినాడట. నాకరు లావిధముగా చేయ, ఆమె ఆత్మ నరకములో ప్రవేశించినదట! అంత అది స్వర్గముగా మారిపోయినది. ఆ స్వర్గాధిపతి యీమెను పునర్జీవినిగా జేసి, యిప్పటి పొంగ్హైకు దక్షిణముగా నున్న 'ఫూటూ' అను దీవికి పంపెనట. ఇచ్చటనుండి యీమె దుఃఖిత జనులను, తుపానులో చిక్కుకున్న నావికులను రక్షించెడిదట. ఒకసారి యీమె తండ్రియైన చౌరావంశపురాజు వ్యాధిగ్రస్తుడు కాగా, యీమె తన బాహువునందలి కండను కోసి, ఔషధమొనర్చి, తండ్రికిచ్చి రోగము కుదిర్చింది. దానికి కృతజ్ఞతాసూచకముగ రాజు యీమె విగ్రహమును నిర్మించి పూజలొనర్పవలసినదిగా ఆజ్ఞాపించినాడు. అప్పటినుంచి యీమె నొక గొప్ప దేవతగా యెంచి చైనీయులు పూజిస్తున్నారు.

విచిత్ర గాధలు

'మాఛూ' అను మరియొక దేవతనుకూడ ముఖ్యముగా చైనానావికులు పూజిస్తూవుంటారు. ఈమెనుగురించి ఒక విచిత్రగాథ ముఖ్యముగా ప్రచారములో వుంది.

ఈమె 'ఫ్యాకిన్' అను నొక నావికుని కూతురు. ఒకనా డీమెకలలో, తనతండ్రిని, సోదరుని, ఒక చిన్ననావపై తుపానులో తగుల్కొనివున్నట్టు చూచింది. వారిని ఒడ్డుకు చేర్చుచుండగా, తనతల్లి పిలుపును విని, జవాబివ్వ నోరు తెరచినదట. కాని యింతలో ఈమెకు మెలకువ వచ్చినదట. కొన్నిరోజుల అనంతరము, ఈమెతండ్రి వున్న ఓడ సముద్రములో బద్దలై పోయినట్టు వార్త వచ్చినది. అప్పటినుండి ఈమెను ఒక గొప్పదేవతగా యెంచి పూజిస్తున్నారు. తుపానులు మొదలగు కష్టములలో, దగుల్కొన్నప్పుడు, నావికులు వారధిని వెలిగించి కష్టములనుండి విముక్తుల జేయుమని ఈమెను ప్రార్థించుతారు. వారు సుఖముగా రేవుచేరిన ఈమెకు ఉత్సవములు చేతురట.

'టాసోవాంగ్' అను వంటయింటిదేవుడు కూడ చైనీయులకు గలడు. ప్రతిదినము పూజా పునస్కారములు జరుపుతూ వుంటారు. పౌర్ణమి, పాడ్యమిలనాడు ముఖ్యముగా పూజిస్తారు. పన్నెండు పున్నములు జరిగినతరువాత, ఇరవైనాలుగో రోజున తన యభిప్రాయాలను భగవంతునితో చెప్పటానికి, యీయన స్వర్గానికి వెడతాడట. ఈయన అచట తనపాపకృత్యముల గురించి, ఎక్కువగా చెప్పకుండుటకై, ప్రజలంతా, తెల్లని బియ్యముతో నొక వంటకమును, తయారుచేసి నైవేద్యము పెట్టుదురట. ఆనైవేద్యముతో, ఆదేవుని పెదవులు, అంటుకునిపోగా ఆయన భగవంతునితో ఎక్కువగా చెప్పడట.

ఈదేవుని అనుచరుని గురించి, ఒకవిచిత్రరచన ప్రచారములోవుంది. ఈయన పేరు 'చంగ్ టాసోవాంగ్.' ఈయన అందకత్తెయైన 'ట్యాకింగ్ హిసియాంగ్'ను వివాహమాడెను. ఈమెవలన, యీదేవునికి సిరిసంపద లబ్బెనవట. ప్రథమభార్యతో విసిగి, మరల కోపిష్టురాలైన 'విహిటాంగ్' అను నామెను వివాహమాడ, ప్రథమపత్ని తన మాతృగృహమునకు వెళ్లిపోయినది. అంతయితనిని సిరిసంపదలు కూడ విడనాడినవి. 'విహిటాంగ్' భర్తను వదలివెడలిపోయినది. అంత ఈయన అంధుడై భిక్షాటనము సేయ మొదలు పెట్టాడు.

ఒకరోజున యీయన గుర్తెరుగక భిక్షాటనము చేయుచు ప్రథమభార్యయింటికే వచ్చెనట. ఆమెగుర్తించి, ఆహ్వానించి ఈయనకు ప్రియమయిన మరోక్కొని ఫలహారములను వడ్డించినదట. దీనిని గుర్తించి 'చంగ్ టాసోవాంగ్' తన ప్రథమ భార్యతోటి సుఖప్రారోజుల తలపోసుకొన, నారంభించాడు. అంత 'టింగ్ హిసియాంగ్' "పాక్ లాంగ్-చంగ్ లాంగ్!' కండ్లు తెరువు" మని చెప్ప, ఈయనకు పోయిన నేత్రములు తిరిగివచ్చాయి. ఎదుట తన భార్యను చూసి, సిగ్గుపడి దాగుకొన ప్రయత్నించి, నిప్పువున్నదని యెరుగక, పొయ్యిలోని కురికెను. భర్తను రక్షింప 'టింగ్ హిసియాంగ్' కాలుపట్టుకుని లాగగా, అది ఊడి వచ్చెనట.

ఇప్పటికిన్నీ పొయ్యిలోని బూడిదను బయటికి లాగ ఉపయోగించుకట్టెను, చైనీయులు 'చంగ్ లాంగ్ కాలు' అనిపిలుతురు. టింగ్ హిసియాంగ్ దుఃఖించి, యీయన జ్ఞాపకార్థము పొయ్యిపై నొక మాత్రను పెట్టి ప్రార్థించినదట. ఈవిధముగా యీయన వంటయింటిదేవు డైనాడు.

చైనీయులకు వీరుగాక యింకా యెనమండుగురుదేవతలు వున్నారు. వారు నిజముగా దేవులు కారుగాని, అంతటిప్రతిభావంతులే. వారి విగ్రహములన్నియు టీకప్పుల పైన, కూజాల పైన చిత్రింపబడివుంటాయి.

'లిటకూట్' దేవత చేతిదండముతోను, 'చంగ్లిచన్' ఈకలవిసనకర్రతోను, 'నంగక్వోల్' కాగితముతో చేయబడిన కంచర గాడిదతోను, 'లూటంగ్ పిన్' కత్తితోను, 'హాన్ హిసియాంగ్ టజా' పువ్వులసజ్జతోను, 'హోహిన్ యాన్ క్వా' యను స్త్రీదేవత పద్మముతోను, 'టాన్ సేహో' వాయిద్యముతోను విరాజిల్లుతూవుంటారట.

'చంగ్ క్వోల్' తన కాగితపు కంచర గాడిదపై, యొకదినములో, కొన్ని వేలమైళ్లు ప్రయాణముచేసిన, అనంతరము దానిని మడచి జేబులో పెట్టుకొనునట. మరల ప్రయాణమొనర్ప తలపెట్టి దానిపై కొలదిగ నీరు చల్లిన అది నిజరూపము నందునట.

రు 500 లు బహుమతి

సిద్ధశక్తి కవచ

దీనిని వాడటంవల్ల మీరు ప్రేమించు భార్యగాని, భర్తగాని మీకు వశ్యులగుదురు. వర్తకం, సౌఖ్యం, పరీక్షలు, ఆరోగ్యం, అభివృద్ధి, మంచి ఉద్యోగం, ప్రేమ వ్యవహారాల్లో జయం. రాజాస్థానమున మర్యాద, పేరు ప్రతిష్టలు; అనుకున్నట్లు వివాహం అయి భవిష్యత్తుకు ఒక అండగా వుండును. పిల్లలు కావా లనుకొనువారు రెండు కవచాలను ధరించాలి. ఒకటి పురుషుడు రెండవది స్త్రీ. వెల. రాగికేసు రూ 1-15-0. వెండికేసు రు 2-12-0.

అసత్యమని ఋజువు చేయుచో రూ. 500/- లు బహుమతి. అది నిరుపయోగముగుచో వెల వాపసు చేయబడును. 11 (2-124)

SHRI ANAND SWAMI,
Post Box 61 (A. P. M.) LAHORE

= మెకసోల (రిజిష్టర్డు) =
ఎంతకాలము నుండి నిరీక్షియున్నను ఒకరోజులో బహిష్టు క్రమముగా యగును. గర్భనిరోధమునకు గ్యారంటీ. పోస్టేజితో సహా రు. 2-8-0 జాబులు ఆంగ్లమున వ్రాయుము.
Dr. B. K. BHADURY
SIRAJGANJ, (A. W.) BENGAL.

Allenburys
Glycerine & Black Currant PASTILLES
అలెంబరీస్ పాస్టిలెస్



ఆదగ్గును
నివారించును.
F. 1-37





ఆరోగ్యానికి, దారుఢ్యానికి వెన్నెముకే మూలాధారం. శుక్రసంజీవన్ వెన్నెముకలో కలియు నరాలకు, మెదడుకు మంచి గుణమిచ్చును.

ఎంత సంతోషంగా ఉన్నాడు!

యౌవనదశలో మంచి ఆరోగ్యంగా వున్నవారు ఎంత సౌఖ్యంగా వుంటారు! అశ్రద్ధ, దురలవాటులవలననే, చాలామంది ఆరోగ్యం చెడిపోతుంది. జీవశక్తి నశిస్తుంది. శుక్రసంజీవన్ ధాతుపుష్టికి అపూర్వమైన ఆయుర్వేదౌషధము. అతిమధురంగా పనిచేయు ఔషధాహారమిది. మందుమూపకంగా యిది నరాలను బాగుచేసి, బలం పట్టించును. ఇంద్రియనష్టమును ఆపుకుంది. గుండెకు బలం పట్టునట్లు చేస్తుంది. ఆహారంగా, యిది రక్తాన్ని, అస్థిసారాన్ని వృద్ధిచేస్తుంది. కండరాలను బలపరుస్తుంది. శరీరానికి దారుఢ్యత కలిగించి, జీవశక్తిని చేకూరుస్తుంది.



అధ్యక్ష-డాక్టర్ జోగేశ్ చంద్రఘోష్, ఎం. ఏ. ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) భాగల్పూరు కాలేజి రసాయనశాస్త్రోపాధ్యాయులు.

శుక్రసంజీవన్
యౌవన ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తుంది.

అష్టాంగ లవణ్ జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది. జీవశక్తి తక్కువగా నున్న వారందరికీ, సాధారణంగా, జీర్ణకోశ బాధలు వుంటూనేవుంటాయి. అందుకని శుక్రసంజీవన్ కొనేటప్పుడు అష్టాంగలవణ్ కూడ కొనుక్కోవలసింది. అది త్వరలో గుణం కలిగిస్తుంది.

సాధన ఔషధాలయ - ఢక్కా.
ప్రఖ్యాతమైన, ఆయుర్వేదౌషధముల తయారు చేయువారు.
బ్రాంచీలు, ఏజన్సీలు: ఇండియాలోను, విదేశాలలోను కలవు.
మద్రాసుబ్రాంచి:—17-ఏ, బ్రాడ్వే :: మైసూరుబ్రాంచి:—115, నగరపేట.

ఆంధ్ర, దత్తమండలములకు, నైజాంరాష్ట్రములకు సోల్ ఏజంట్లు:
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్టు,
రేపల్లె (గుంటూరుజిల్లా). అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.
BSA 72.

వసుమర్తి కన్నయ్యశెట్టి అండ్ సన్
టెలిఫోన్. 4025.
తంతివిలాసం 'GOLDWORKS'
సీమ కమలములు
సవరం
బంగారు
ఆభరణములు
సీమవెండి
సామానులు
• • •



మదరాసు

నవల] [శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

ఆత్మబలి

21

ఊరుకుని వూరుకుని యిద్దరూ వొక్కమాటే చూసుకున్నారు.

చూసుకుని చూసుకునిన్నీ "తరవాతా—" అంటూ యిద్దరూ వొక్కమాటే అందుకున్నారు.

ఆ ప్రథమవేగం యిద్దరూ నిగ్రహించుకో లేకపోయారు; గాని యేం జరిగిం "దీ" అని గోవిందమ్మ ముందుకి వెళ్లగా యేం జరిగిం "దా" అంటూ నారమ్మ వెనక్కి వచ్చింది.

"తెల్లవారాక కాశీ వెళ్లిపోవడం అనగా, ఉండుండి తెరలు తెరలుగా — ముత్తానికి రాత్రంతా వొకటే యేడుపంట కోదండమ్మ" అంది నారమ్మ.

"విడిపోవలసివచ్చినందుకు. అవునా ?" అ నడిగింది గోవిందమ్మ.

"ఇక్కడే వుండిపోదాం" అని వొకమాటంట. "నాతో బాటు కాశీ వస్తేగాని వొప్పుకో" నని వొకమాటంట. "నీచేతులతో పీక పిసికి చంపెయ్యి" మని వో మాటంట. "కాశీలో గంగలో దిగుతాను గాని, మరి యింటికి రా" నని వోమాటంట. "పోనీ, మరో నెలయినా యిక్కడే వుండి పోదాం" అని వోమాటంట. "ఒక నెల దినాలు బొంబాయిలో కూడా వుంటావా మరి?" అని వోమాటంట—"

"ఇల్లారా తరవాత?"

"చివరికి వారానికోరాత్రి తన యింటికి వస్తానని చేతిలో చెయ్యి వేయించుకుని, అప్పటికి మనస్సు సరిపెట్టుకుందంట."

"ఇచ్చేమాత్రం—"

"ఆ యిరవై దినాలకీ కలకత్తాలో మూడు సంచులు గుమ్మరించిం దంట."

"రొక్కం.—"

"సరే, కలకత్తానుంచి వచ్చాకేగాదూ, పాతయిల్లు పడగొట్టించి బుల్లిబుల్లి మేడ వేయించుకున్నాడూ నా కొడుకూ?"

"చూశాను, చూశాను, ముద్దులు మూటకడుతోంది" అంది గోవిందమ్మ.

అని, మొగం పక్కకి తిప్పుకుంది.

తిప్పుకుని "ఇప్పటికి నా బతుకంతకీ మూడు సంచులే వున్నాయి. ఇరవై దినాలకే మూడు సంచులు ఖర్చుపెట్టిన కోదండమ్మతో సుఖించిన తిమ్మన్నకి మన సిచ్చెయ్యడం తప్ప నే నేం ముచ్చట్లు తీర్చగలనూ?" అనుకుంది.

దీంతో ఆమె మొగం చిన్నబోయింది.

అది గ్రహించింది నారమ్మ.

వెంటనే "నా కొడుకు గుణం కనిపెట్టావా?" అంటూ బుజం తట్టి, గోవిందమ్మ దృష్టి ఆకర్షించుకుని "అంత డబ్బున్న కోదండమ్మ నెలా చూశాడో, సామాన్యసంసారి గొల్లదాన్నీ అలాగే చూస్తున్నాడు. అప్పుడు కోదండమ్మని ఖర్చుపెట్టవద్దనా లేదు, యిప్పుడు గొల్లదాన్ని ఖర్చుపెట్టమనడమూ లేదు. వాళ్లు మన సిచ్చారు, నాకొడుకూ మన సిచ్చాడు. నిజంగా ప్రేమే వుంటే డబ్బెందుకూ? ప్రేమ కనపడకే గాదూ నాకొడుకు తిరపతమ్మని పో పొమ్మన్నాడూ? మనసు ప్రధానం కాని డబ్బు కాదమ్మ నాతండ్రికి" అంది కళ్లు తిప్పుకుంటూ.

"ఇంటికి వచ్చాక, అన్న ప్రకారం, కోదండమ్మ యింటికి—"

"దానింటికి నాకొడుకూ వెళ్లేవాడు, నా కొడుకు మేడ కదీ వచ్చేది"

"తిమ్మన్న మేడకే?" అంటూ చకిత అయింది గోవిందమ్మ.

"వో-క్క దెబ్బని" అంటూ తల తాటించుకుని ప్రారంభించింది నారమ్మ.

"ఇల్లో యెక్కడేనా హరికథ చెప్తారంటే—భాగోతం ఆడారంటే, బొమ్మలాట జరిగిం దంటే నాకొడుకు మేడకి వచ్చిం దన్నమాట అది. రాజమహేంద్రంలో నాటకం ఆడారంటే, సినీమాల్లో ఆటలు మారాయంటే నాకొడుకు బత్తాయితోటలో మకాం వేసిం దన్నమాట. నాకొడుకు మేడలో దిగినా డేంచేసిందో—"

"కాంపతీసి పీటలమీద కూచుంటా నన లేదుకదా?" అంది గోవిందమ్మ, నవ్వుతూ.

"తోచలే దేమో కాని అంత పనీ చేసీదే అది. ఏంచేసినా యెవరికీ తెలవకూడదు. అంతే చూసుకునీ దది. దాని సరదాలూ—దాని పన్నాగాలూ—దాని తెగింపూ—దాని అనుభవాలూ—వో!"

ఇలా అంటూ తల యెగరవేసుకుని చురుగ్గా చూసింది నారమ్మ.

ఆ మాటలు వినీ, అసంగతులు గ్రహించుకునీ, ఆమాపు లర్థంచేసుకునీ పూగిపోయింది గోవిందమ్మ.

ఆమె మనస్సు, యే అనంతపథాల్లోనో విహరించింది.

ఆమె ఆశలు, యే ఉన్నతోన్నతశిఖరాల నిగాదో పాకిపోయాయి.

ఆమె ఆత్మ, యే దుర్లభపదార్థంలోనో లీనమయిపోయింది.

అది గ్రహించి, చూసిచూసి "విన్నావా ?" అంది నారమ్మ.

ఉలిక్కిపడి "ఏమి" టంది గోవిందమ్మ.

"ముహూర్తం రెండు దినాలుం దనగా పానకాలరసన్నకి మొక్కుం దని మంగళగిరి వెళ్లిపోయిందంట కోదండమ్మ"

"వెళ్లి ?"

"ముహూర్తం నాటి రాత్రి పదకొండు గంటలికి రాజమహేంద్రంలో రెయిలు దిగిందంట"

"దిగి ?"

"కలకత్తావేషం వేసుకుని, పన్నెండయ్యేటప్పటికి నాకొడుకు మేడకి వచ్చిందంట"

"వచ్చి ?"

అంతకంత కుద్వేగం యెక్కువ కాగా, సకలమూ మరిచి నెమిలిపిట్ట కేకవేసిన ట్టడిగిం దిలాగ గోవిందమ్మ.

"ఇదిగో నీ మేడ. పరీక్ష చేసుకో" అన్నాడంట నాకొడుకు. "నేను నీదాన్ని కానూ?" అందంట కో—"

"నీకో—"

"అవును నాకొడలే, కాశేం ? దేవుడికింకా దయ రాలేదు కాని —"

"వచ్చివుంటే తిరుపతమ్మ మాత్రం నీ కోడలు కాకపోవునా ?"

"నెరిపిల్లా !—"అంటూ గోవిందమ్మని కౌగిలించుకుని "మాట యిట్టే తిప్పేస్తావు దానిమాటకి" అని వొకమాటు వెల్లిస్తూ చూసి "కావలిసిందే పెంకిలంజెకి" అని పళ్లుకూడా వొకమాటు పటపటలాడించి "దాని అడ్డు యెప్పుడో వొదిలిపోయిందిగా ? కోదండమ్మ యేమందో యెరుగుదువా ?" అనడిగింది నారమ్మ.

"ఏమం దత్తా?" అంది గోవిందమ్మ ఆత్రంగా.

"మనసు మారిన వెంటనే మేలుకున్నాను కనక గాని లేకపోతే—"

"అదీ నిజమే నమ్మా!" అని మాత్రం అని పక్కవాటుగా మొగం వంచుకుని, చూసి చూసి, తల పంకించుకుంది గోవిందమ్మ.

ఒక్క క్షణం వూరుకుని మళ్లీ ప్రారంభించింది నారమ్మ.

"చేసిన యేర్పాట్లన్నీ బాపన్నాయి! సంతోషించిందంట. కొత్తవియేమి లేమిటో

[6 వ పేజీ చూడుడు]



స్వదేశీ

పయనానికి సిద్ధంగాఉన్న నూతన నౌక! సముద్రుడి రొమ్ముమీద ఉయ్యాలలూగటాని కెదురుచూస్తున్న శిశువు!

తన నూతన స్వదేశీ పరిశ్రమంకు చూసుకొని భరతమాత ఎంతయినా గర్వించవచ్చు. ఒక రేవువెంట మరొకరేవున, ఒక పట్టణంవెంట మరొకపట్టణాన, మంత్రప్రభావంతోవలె, నెలనెలా కొత్త కర్మాగారాలు వెలసి, భారతీయ పరిశ్రమలవేగం విజృంభిస్తున్నది. ఈ పరిశ్రమల చరమ ఆశయం దేశంయొక్క స్వయంపూర్ణత—కాని ప్రస్తుత ఆశయం దేశరక్షణ.

ఈ పరిశ్రమలద్వారా ఉత్పన్నమయ్యే అమూల్య వస్తువులను దుర్వినియోగపరచకండి. భారతదేశం తయారుచేయగల ప్రతివస్తువూ యుద్ధానికిగాను ఉపయోగపడేదే. అన్నివస్తువులూ తగ్గించి కొనండి! చీరెలునేసే పట్టు వైమానికుల గాలిగొడుగులకుగాను అవసరం. మోటార్లుచేసే ఉక్కు టాంకులు నిర్మించటాని కవసరం. మీ ఇంటికివేసే రంగు, యుద్ధపరికరాలు మొదలైనవి శత్రువు దృష్టికి తెలియరాకుండా రంగు వేయటాని కవసరం.

ఖర్చులు తగ్గించి మీరు నిలువచేసే డబ్బుకూడా ఒక యుద్ధసాధనంచేసి, భారతరక్షణార్థమూ, భావి పారిశ్రామికాభివృద్ధినిమిత్తమూ పెట్టుబడిచేయండి.

డిఫెన్స్ సేవింగ్స్ సర్టిఫికేట్లు
..లేక డిఫెన్స్ లోన్స్

సర్టిఫికేట్లు మీ సమీపంలో ఉన్న పోస్టాఫీసులో దొరుకును. రూ. 10-ల మీద పదిసంవత్సరాలలో రూ. 3/9 లు లాభము.

తప్ప మరేమైనా కొనేముందు — కొంచెం యోచించండి

C. P. U. 28 TG.

ఉయ్యాల

శృంగభంగం

ఎల్లెంబరో పెళ్లాము డమాస్కసులో యెవడో తురకాడితో లేచిపోయిందట. అందుచేత అప్పటినుంచి తురకలంటే ఎల్లెంబరోకు మహాకోపముండెను! అదిగాక ఆఫ్ఘనిస్థానములో తురకలు తన యింగ్లీషు సైన్యమును బాగా దెబ్బకొట్టినారు. ఈకోపములన్నింటిని మనస్సులో పెట్టుకొని ఎల్లెంబరో యెట్లైనను మహమ్మదీయులను వంచించవలెనని చూచుచుండెను. ఇందుకు మంచిమార్గ మేమి? వారు వెనక హిందువుల నుండి యెత్తుకొనిపోయిన సోమనాథదేవాలయపు తలుపులను తాము తిరిగి యెత్తుకొని వచ్చి హిందువుల కిచ్చిస్తే మహమ్మదీయుల కంటితో శృంగభంగ మగునని ఎల్లెంబరో తలచెను.

మేజర్ బి. డి. బాసు

* * *

నా కింతే చాలు

ఇండియాలో లామెంబరీ ఉద్యోగం చాలా గొప్పఉద్యోగమట. ఎంతో గౌరవం అధికారం ఉంటుందట, జీతం సాలుకు పదివేలవరహాలు ఇస్తారట. ఇండియాలో సాలుకు 5 వేలపౌనులతో దివ్యంగా మహారాజులాగ జీవించవచ్చుననిన్నీ మిగతా అయిదువేలు వెనకవేసుకుని వడ్డీతో సహా మూటగట్టుకొని యింటికి వచ్చేటప్పుడు తెచ్చుకోవచ్చుననిన్నీ అక్కడికి వెళ్లివచ్చిన మనవాళ్లంతా చెబుతున్నారు. కాబట్టి నేను యిండియాలో బాగా డబ్బుసంపాదించుకుని 80 వేల నవరసులమూటతో మంచిపడుచుతనంలో 39 వ ఏటనే తిరిగి యింటికి రావచ్చునని ఆశపడుతున్నాను. నా కింతే చాలు. ఇంతకెక్కువకావాలని నేనెన్నడు కోరలేదు.

మెకాలే

* * *

బాల్యావస్థ

ఈరోజులలో మానవు నావరించినన్ని కల్లోలములు అనర్థములు ఇదివర కెన్నడును లేవు. విజ్ఞానశాస్త్రముచే నరుని కపూర్వశక్తులు కలుగుటచే ఇందుకు కారణము; ఆ శక్తులను నరు డింకను వశపరచుకొనలేదు. ఆ వైజ్ఞానికపద్ధతియే అతని కీ యద్భుతశక్తుల వశపరచుకొనుట కవకాశము నీయను. మానవు డింకను బాల్యావస్థయందే యున్నాడు. వాని చిక్కులు వార్ధకనీరసత్వపులు కాక, వృద్ధినొందుచున్న యవశము శక్తులనై యున్నవి.

హెచ్. జి. వెల్సు.

* * *

ధర్మాధర్మాలు

భూలోకమందు ధర్మము నిలబెట్టుటకై అవతరించిన శ్రీ కృష్ణునివంటివాడు కౌరవుల నోడించుటకై పారిపత్తునుండి కర్ణుని విడదీయ ప్రయత్నించెనుగదా! "పాంచాల రాజపుత్రి నంచితముగ నిన్ను బొందు నారవ వరుసన్" అనిగదా అత డాతనిని విడదీయజూచెను? కౌరవులకు సేనానాయకుడై యుద్ధముచేయుచుండిన భీష్మునివంటివాడు పాండవులు తన్ను గెలుచుటకు కావలసిన ఉపాయమును చెప్పి కౌరవపక్షమునకు ద్రోహము చేసినవాడయ్యెగదా. ధర్మస్వరూపుడగు ధర్మరాజు ద్రోణు నోడించుటకై అశ్వత్థామ చచ్చెనని అబద్ధము లాడెను గదా ? యుద్ధములందు ధర్మాధర్మములను సూక్ష్మమును నిర్ణయించుట కష్టమగును.

మామిడిపూడి వేంకటరంగయ్య

* * *

పొరుగింటి పుల్లకూర

ఆదికాలమున తెలుగుగ్రంథములు ప్రాయికముగా సంస్కృతభావములున్న పురాణాద్యార్యగ్రంథముల కనువాదములుగానే వెలయుటచే సాంధ్రసహజములయిన దేశిరచనము కొదవపు సన్నగిల్లెను. మనపూర్వులు పౌరాణికములయిన యార్యకథలమీదను, సంస్కృత ఛందస్సుమీదను, సంస్కృతప్రాయమయిన తత్సమభాషమీదను వశీమానముగలవారయి దేశీ యేతివృత్తములను, దేశీయ ఛందస్సులను, దేశభాషను జిరుకట్రొక్కిరి. నేడు మనము శ్రీ పామరాదుల గేయరచనములని యనాదరమున జూచు పదరచనముల వగునటే ద్రవిడభాషలలోని ప్రౌఢకావ్యములందలి వృత్తములుగా నెలకొన్నవి.

వేటూరి ప్రభాకరశాస్త్రి.

* * *

ఆకలి

మహర్షులవంటివాండ్లు ఆకలిబాధకు నిలవలేక, యే మాదిగపల్లెలోనో జొరబడి యెండవేసిన మురికిమాంసమును దొంగిలించి తిన్నారట. అది తినవద్దని యెవరూ బోధించ నవసరంలేదు. వాండ్లకు కడుపులోకి అన్నం వుంటే తినమన్నా తినరు. అన్నంలేకపోతే మురికిమాంసంకొదుగదా యెముకలుగూడా కొరికి తింటారు.

వున్నవ లక్ష్మీనారాయణ.

కళ్లికోట కారడవులు

విలాసయాత్రలోని వింత అనుభవాలు

శ్రీ కె. యస్. యర్. రావు

ఏదేటా విలాసార్థం చూడబోయే వేడుకదృశ్యాలు అలవాటుగా గత 16-4-42 తేదీ లక్ష్మీవారం రాత్రిపన్నెండుగంటల పూరీపాసెంజరులో నేను మరియిరువురు స్నేహితులు కలసి విజయనగరం నుండి విలాసార్థంగా కళ్లికోటకారడవులకు బయలుదేరాం. తూర్పు దెసను తెల్లవారుపుట రుణకాంతులతో సూర్యభగవానుడు సముద్రగర్భమును చించుకొని వచ్చుచున్నట్టుగ చిల్కాసరోవరంనుండి మాకు దర్శనమిచ్చేను. యినుపదారికి చాలాదూరంగా (సరస్సుమధ్యభాగమున) ఒకబంగళా అనుపించినది. అది యేమిటాని మాతోవచ్చుచున్న ఒకప్రయాణీకుని (ఆప్రాంతమువాడే) అడుగగా, అది చాలాకాలంక్రిందట యీ ప్రదేశాలలో కలెక్టరుగా వుండి ప్రభుత్వంధనం దుబారాగా ఖర్చుచేసి పదవినుండి తొలగింపబడిన ఒకకలెక్టరు బంగళాయని చెప్పినాడు. ఆకలెక్టరును గూర్చి బోలెడంతగాథ కలదటగాని అతనికి చెప్పుటకు వ్యవధిలేకపోయినది.

పొగబండి రంభస్టేషను విడిచి గమ్యస్థానం(కళ్లికోట) చేరుకొనినది. మేము ముగ్గురం స్టేషనులో దిగి వేషములు మార్చుకొని కాలినడకను కారడవులకు బయలుదేరాం. రహదారి అంతయు విశాలముగ లేకపోయినను, ఒడుదుడుకులు లేక సాఫీగా యున్నది. సుమారు మైలున్నర నడచిపోయేసరికి ఎత్తైన కొండఘాటీ తగిలినది. ఉదయం పదిగంటల వేళయినను గుంపులుగా నున్న టేకు, గుగ్గిలం – ఏగిస – నల్లమద్ది చెట్ల గొపులనుంచి సూర్యకిరణములు భూమిపై ప్రసరించుట కవకాశం లేకపోయినది. మా వెన్నంటి వచ్చుచున్న మండువేసంగి ఉష్ణజ్వాలలు ఘాటీదాటి రాగలేక మమ్ముల్ని చలికి ఒప్పగించి మాయమైనవి. సన్నని గ్లాస్కోవస్త్రాలు ధరించిన మా మేనులు చలిబాధ కోర్వలేక కొరడుగట్టినవి. మేము చూచుచుండగనే చెట్లక్రింద నున్న పుట్టల నుంచి రెండు గోధుమవర్ణము గల గొప్ప సర్పములు బయటికి వచ్చి మావలె విలాసార్థంగా సంచరించ నొడగినవి. ఆ నిర్మానుష్య ప్రదేశంలో—కేక లిడినను సహాయం రానిచోట, ఆ సర్పములను చూచి మేము భయవిహ్వల మానసులమై తల్లడిల్లిపోతిమి. చేత నొక కత్తి. కర్ర— తుపాకి యేదియును లేదు; సానివాడలలో విహరించే విలాస పురుషుల వలె ముస్తాబులై అడవులలో విలాసార్థం తిరుగవచ్చిన మాకు యిది యొక గుణపాఠం.

జువ్విచెట్టు పైనుండి ఒక గొప్ప త్రాచుపాము క్రిందికి దిగుచున్నది. భీతిచే వణకుచున్న హృదయాలు ఆగిపోయినంత భయంకలిగినది మాకు. ఏ చెట్లసందులలో నుంచి వచ్చినాడో ఒక కొండవాడు మా వెనకాలె నిలబడిన వాని ఆకృతిచూచి త్రుళ్లిపడితిమి. అయినా ధైర్యం వహించి వానిని ప్రశ్నించితిమి. వాడు వడ్డి (ఓఢ్ర) భాషలో మాట్లాడినాడు. మామిత్రులలో ఒకడు ఓఢ్రం తెలిసినవాడగుటచే వాడితో మాట్లాడి నేస్తం కట్టితిమి.

కొండవానిపేరు 'భల్లో'. వాడు గండ్రగొడ్డలి భుజంపై నిడుకొని ముందు నడుస్తూవుంటే, మేము వాని వెనుకాలె నడుచుచుంటిమి. మమ్ములను చూచి బారెడేసి తోకలతో నున్న కొండముచ్చులు (నల్లనికోతులు) కిచకిచ ధ్వనులతో ఒక చెట్టుపై నుండి మరియొక చెట్టు పైకి గంతు లిడుచున్నవి. మేకలమందను మించిన ఆ కోతులదండు చెట్లపై సంయాటలను చాలసేపు చూచి ముచ్చటపడితిమి. వాటి కడుపులకు అంటిపెట్టుకొని వున్న పిల్లలు క్రింద పడునేమో యనుకొంటిమిగాని, అవి యెంతో చిత్రంగా తల్లికోతులను సంధించి పట్టుకొనియున్నవి. మేము దట్టంగా పెరిగియున్న డొంకలు— తుప్పలు దాటి కొండవానితో అరణ్యమధ్యభాగమున జొరబడితిమి. విరివిగా పెరిగిన వృక్షపంక్తినుండి ఆకాశమెక్కడా కాన్పించలేదు. చేతినున్న వాచీ చూచుసరికి పన్నెండుగంటలైనది. ఒక చెట్టుక్రిందనున్న పిల్లల కోతి మమ్ములను చూచి కోపంతో కలియబడినది. దానిని కొండవాడు గండ్రగొడ్డలితో లేవలేని స్థితిలోనికి దెచ్చెను. అది కిచుకిచుమని గొప్ప గొంతుకతో తోడికోతులసహాయం కోరునట్లుగా అరచుచుండెను. మేము త్వరగా అచటనుండి యింకొకమార్గంను బట్టితిమి.

యిచ్చోట కొంచెం మైదానప్రదేశంగా నుండెను. ఎండవేడిమి తీక్ష్ణంగా మాపై బడుచున్నను లక్ష్యపెట్టలేదు. దట్టముగా పెరిగిన వెదురు, శీకాయి డొంకలు కాన్పించినవి. ఈలాంటి చోటనే పెద్దపులులుండునని కొండవాడు మాకు చెప్పినాడు. వెదురుడొంకలు దాటి ముందుకు పోవుసరికి మేకలమందవలె దుప్పులు మమ్ములనుచూచి చ సుదంసున గంతులిడుచు ముందుకుపరుగు లిడుచున్నవి. మంచి బలిష్ఠమైన అవయవములు దేహమంతట చూచుట కింపౌన గూర్పు పెద్దపెద్ద చుక్కలు (మచ్చలు లేక చారలు) వంకరటింకర కొమ్ములు నిడుపాటి కొమ్ములుగల యీ దుప్పులు కొన్ని మాత్రం భల్లలవలె సన్నంగా నున్నవి. అవియే వాటిని శక్తికొద్దీ పరుగిడుటకు తగు బలమొసగూర్చి ప్రాణాపదలనుండి రక్షించునట! దుప్పులు కోతులకన్న చాలా సాధు జంతువులు; అవి మనకు హానిచేయవు; దుప్పిమాంసం చాలా రుచ్యం. గొర్రెమాంసం కన్న రుచిగానుండునని మాతోనున్న కొండవాడు చెప్పినాడు. ఉత్కళరాష్ట్రంలోనే గాక అన్యరాష్ట్రాల్లోకూడా దుప్పులను వేటాడి చంపి విందులు మొదలగువివాహాది శుభకార్యాల్లో బంధుమిత్రులకు గౌరవార్థం పెట్టుదురట.

'భల్లో' కొండవాడు ఆకొండపైనున్న తన నివాసస్థలమును 'గూడెం'నకు తీసుకుపోయినాడు. అచట చెట్లపై అరపలు—క్రింద చిన్నచిన్నగుడిసెలు చూచుట కెంతో ముచ్చటవేసెనది. భల్లో బంధుమిత్రులంతా మమ్ము చూచుటకు వచ్చి చుట్టూ గుమిగూడినారు. మధ్య మేము భల్లోవేసిన దుప్పిచర్మాల మీద ఆసీనులమైతిమి. అలసిపోయిన మా దేహాలు చాలాసేపచట అలసట తీర్చుకున్నవి. భల్లోకు అతిథులమైన మాకు గౌరవచిహ్నంగా కొన్నిఫలాలు – మంచితేనె – మాదు వెదురుబొంగులతో మంచినీరు తెచ్చి మాకు సమర్పించినాడు. మేము సంతోషంతో వాటిని స్వీకరిస్తూ మాతో తెచ్చుకొనిన కొన్ని తినుబండారములు వాని కిచ్చితిమి.

ఆ 'గూడెపు' వాసులగు కొండవాళ్లు వింతమనుష్యులగు మమ్ములను రెప్పవేయక చూచుచుండిరి. ప్రకృతిఒడిలో పుట్టి–పెరిగి–పెద్దవారై యౌవనంతో మిలమిల్లాడు వారి దేహాలు గోధుమవర్ణాన్ని ధిక్కరించుచున్నవి. స్త్రీపురుషుల శరీరంపై నూలుతో నేసినబట్ట యెక్కడా కాన్పించలేదు. మొలకుమాత్రం గోనెగుడ్డలాంటిది ధరించి యుండిరి. స్త్రీలు పూరించిన స్తనాలను ఆకులపేర్లతో కప్పుకొనిరి. చేతులకు చుట్లవలెనున్న యిత్తడిపట్టెలున్నవి. మమ్ములను చూస్తూ నిలబడిన ఆకొండవాళ్లు కొంతసేపటికి యేదో గుసగుసలాడుకున్నారుగాని, మాకేమీ అర్థంకాలేదు. మానేస్తం భల్లోను ఒక దుప్పిచర్మం, ఒక జత దుప్పికొమ్ములు కావలెనని అడుగగా యిచ్చినాడు. నేను వానికి సంతోషంతో రెండు రూప్యములిచ్చితిని గాని వాడు 'స్నేహం ప్రధానంగాని ధనం ప్రధానం'గాదని డబ్బుపుచ్చుకోలేదు.

కథలు – గాథలు ★ ★ శ్రీ దిగవల్లి వెంకటశివరావు

కాశీమసీదులోని శివలింగం

క్రీ. శ. 1823-26 మధ్య కలకత్తాలో తూర్పుఇండియారక్షక సంఘంవారి పరిపాలనలో ప్రధాన క్రైస్తవమతాధికారిగా వుండి హిందూదేశమంతా తిరిగి చూసిన బిషప్ హెబరుగారు (Bishop Heber) తమ గ్రంథములో ఒకచిత్రమైన చరిత్రాంశాన్ని వుదాహరించారు:

1659-1707 మధ్య హిందూదేశాన్ని పరిపాలించిన ఔరంగజేబుచక్రవర్తి చాలా హిందూదేవాలయాలను పడగొట్టించి వాటిపైన మసీదులు కట్టించినా డని ప్రతీతి. దేవాలయ స్తంభాలతోటీ రాళ్లతోటీ నూలాలతోటే నిర్మించబడిన మసీదులు ఇప్పటికీ కాశీలో కనబడుతున్నాయి. ఒకశివాలయాన్ని పడగొట్టి మసీదుకట్టడంలో ఆదేవాలయంలో వుండిన అందమైన గొప్పశివలింగాన్ని అలా అట్టేవుండనిచ్చి మసీదుకట్టారు. ఈ శివలింగం నలభై అడుగులు ఎత్తు, ఏకాండీ శిల, దీనిమీద అందమైన చెక్కడపుపని వుండేది. ఇది పూర్వం రెండురెట్లు ఎత్తువుండేదనిన్నీ, క్రమక్రమంగా భూమిలోకి దిగబడిపోతూ వున్నదనిన్నీ, అది భూమిమట్టానికి రాగానే అన్నికులాలూ ఒక్క పైపోతాయనిన్నీ ప్రజలు అనుకుంటూ వుండేవారు. ఈ శివలింగం మసీదులో చిక్కుపడినా హిందువులు దీన్ని అతిపవిత్రంగా ఎంచి, మసీదు అధికారులను మంచిచేసుకొని, లోపలికి వెళ్లి దీన్ని పూజిస్తూవుండేవారు. భక్తులు ఇచ్చేకానుకలలో సగం తమకు చెల్లేపద్ధతిని మసీదువారు దీనికి వప్పుకున్నారు. ఈ శివలింగం చుట్టూవున్న చెక్కడపుపని మహమ్మదీయులకు అసహ్యంగా కనబడినా పైన చెప్పిన కారణంవల్ల దానిని ఏమీ చేయకుండా వుంచారు. ఇలాగ ఒక వందసంవత్సరాలు ఈ శివలింగానికి మసీదులోనే అర్చనలు జరిగాయి.

ఇలా వుండగా ఒకమాటు మొహరంపండుగ ఊరేగింపుల సందర్భంలో హిందువులకూ, మహమ్మదీయులకూ తగాదాలు వచ్చి దెబ్బలాటలు జరిగాయి. అది మతకలహంగా పరిణమించిది. ముసల్మానులు కొందరు ఆవేశపరులై హిందువులు అతి పవిత్రంగా పూజించే యీశివలింగాన్ని పగలగొట్టారు. అంతట హిందువులు ఉగ్రులై దీనికి ప్రతిక్రియగా ఒకమసీదును తగులబెట్టారు. దానిమీద తురకలు వీరావేశంతో ఒక ఆవును చంపి, దానిరక్తాన్ని విశ్వేశ్వర ఆలయందగ్గర గంగానదీజలంకన్నా అతిపవిత్రమని ఎంచి యాత్రికులందరూ స్నానపానములు చేసే "జ్ఞానకూప"మనే ఒక పురాతనమైన నూతిలో కలిపారు. అంతట కత్తిపట్టగల ప్రతి హిందువూ రోషావేశంతో కత్తులూ కటారులూ పుచ్చుకుని కనబడిన తురకవాడిపైన బడి దౌర్జన్యం చేయసాగారు. కాశీలో హిందువులే బహుసంఖ్యాకులైనందువల్ల తురకలను యీపురుపుతారేమో అన్నంత భయం కలిగింది. కుంపినీ అధికారులు శిపాయీలను బయటికి తెచ్చి నిలపకపోతే ఇటునూర్యుడటు పోయేలోపల ఊళ్లో మసీదులన్నింటినీ హిందువులు నేలమట్టం చేసేవారు. అయితే, హిందువుల దౌర్జన్యాన్ని అణచడానికి శిపాయీ లెంతవరకూ తోడ్పడతారో అనేది అనుమానాస్పదమైన విషయంగా అధికారులకు తోచింది. కారణం ఏమిటంటే, అక్కడి శిపాయీలలో చాలామంది హిందువులు. సగంమంది బ్రాహ్మణులు. నిజంగా వాళ్ల మనసులోని సంగతి చెప్పాలంటే ఒక్కొక్కడికి ఈ మహమ్మదీయుల రక్తాన్ని చూరగొనా లనే వుందని చెప్పాలి.

ఈ తురకలపైకి పోతూవున్న జనంలో ముఖ్యులు బ్రాహ్మణులూ, యోగులూ, గోసాయీలూ, బైరాగులూ మొదలైన సనాతన ధర్మపరులే. వీళ్లు తమనుదుటిమీదా విభూతి పూసికొని మొగాలపైన గోపీచందనం అద్దుకొని చావుకు తెగించినందుకు తార్కాణంగా తలవెంట్రుకలు విరబోసుకొని జండాలు చేతపట్టుకొని తమతోడి హిందువుల తోనూ దేవుళ్లతోనూ యుద్ధంచెయ్యమనిన వారిని శాపనార్థాలు పెడుతూ ముందువరసలో శివవీరంతా వున్నారు. అయినప్పటికీ శిపాయీలు చలించలేదు. తాము ఎవరి వుప్పు తింటున్నారో ఆ కుంపినీవారి వుత్తర్వులను శిరసావహించి తమ రక్తబంధువులు ఎదురైనా సరే తుపాకీ పేల్చడానికి ఒట్టుపెట్టుకొని సైన్యపు కొలువులో చేరిన ఈ శిపాయీలు అవసరమైతే బ్రాహ్మణులపైన కూడా తుపాకి పేల్చడానికి సంసిద్ధులైనారు.

పైన చెప్పిన శివలింగం వుండే మసీదు ద్వారందగ్గర కావలికాస్తూవున్న శిపాయీలలో ఒకడు అక్కడ కిందపడివున్న శివలింగాన్ని చూసి ఇలాగ అన్నాడు. 'అన్నా! మన మెన్నడూ అనుకోనిసంగతిని చూశాము. శివలింగంశిరస్సు నేలపైకి దొర్లింది. కొద్దికాలంలోనే మన మందరమూ ఒకే కులంవాళ్లమైపోతాము. అప్పుడు మనమతం ఏమవుతుందో?" అన్నాడు. "బహుశః కిరస్తానీమతం అవుతుందేమో!" అని రెండవవాడన్నాడు. ఇలాగ బందోబస్తు చేసినందువల్ల అల్లరి సద్దుఅణగింది.

ఈకల్లోలం అణిగినతరవాత ఒకచిత్రం జరిగింది. పవిత్రమైన కాశీ అపవిత్ర మైపోయింది. అతిపవిత్రమైన గంగాజలములో గోవురక్తం కలిసింది. ఈ కాశీమాహాత్మ్యంపోయింది. ఇంక ఇక్కడ మోక్షం దొరకదు. అనే ఆలోచనలతో వేలకొద్ది బ్రాహ్మణులు ఉపవాసం చేస్తూ ముఖాలపైన విభూతిరేఖలతో పైనేమీ బట్టలుకూడా లేకుండా దుఃఖముతో కంగా గంగానదీతీరాన్నివున్న ముఖ్యఘట్టాలకు నడిచి వెళ్లి అక్కడ చేతులు కట్టుకుని తలలు వంచుకొని కూచుని ఇళ్లకు పోకుండా అక్కడనే పడివుండి ఒకమెతుకైనా తినకుండా ప్రాణాలపైన ఆశవిడిచి ప్రాయోపవేశం చెయ్యడానికి నిశ్చయించారు. ఇలాగ రెండుమూడురోజులు గడిచాయి. వీళ్లను ఓదార్చి సానుభూతి చూపిస్తే వీళ్లకు కొంత మనశ్శాంతి కలుగుతుం దని కొందరు అనుకుని ఈ సంగతి కాశీలోని మేజస్ట్రేటుకు తెలియజేశారు. అంతట కుంపినీవారి ఆంగ్లేయోద్యోగులందరూ గంగానదీతీరానికి వెళ్లి అక్కడి ఘట్టాలలో ఇలాగ వుపవాసం చేస్తూవున్న బ్రాహ్మణులను చూసి వగచి తాము నివారించడానికి ఎంతో కష్టపడి ప్రయత్నించినా లాభంలేక తమవశం తప్పి జరిగినదానికోసం వారందరూ ఇలాగ నిష్కారణంగా బాధపడవద్దు బాగా వేడనిన్నీ జరిగిన అక్రమాలకు కొంత ప్రతిక్రియ జరిగించేవున్నారుకదా అంతుకోసం మళ్లీ ఇలాగ బాధ అనుభవించడం ఎందుకనిన్నీ చెప్పి వాళ్లను బుజ్జగించగా, వారందరూ చాలా దుఃఖించి కొంత ఊరటచెందారు. ఇంతటి అకృత్యం జరిగినా గంగ గంగకాకపోదనిన్నీ కాశీలోని గృహస్థులందరూ పూనుకొని సంప్రోక్షణ మొదలైన ప్రాయశ్చిత్తకర్మలు జరిగితే వైదికధర్మానికి కలిగిన కళంకాన్ని తొలగించవచ్చుననిన్నీ న్యాయాధికారులు చెప్పిన సలహా బాగానే వున్నదని ఆఖరికి వారందరూ నిశ్చయించి, ఉపవాసాలు మాని ఇళ్లకు వెళ్లారు. ఆసమయంలో ఈరాయబారం నడిపిన దొరలలో ఒకరైన 'బర్డు'గారు ఈ అదృశ్యం ఇప్పటికీ తనకు కన్నులకట్టినట్లు వున్నదని కొన్ని సంవత్సరాల తరవాత 1824 లో బిషప్ హెబరు గారికి చెప్పాడు.

సవరణ

(1) 13-6-43 తేదీ ఆదివారం కథలు–గాథలులో "నాశివటేశ్వరవహారం"లో వైటుహిల్లు (White Hill) అనడానికి బదులుగా "లైటుహిల్లు"అని పొరబాటుగా అచ్చుపడింది.

(2) 2-5-43 తేదీ ఆదివారం కథలు గాథలులో శ్రీరంగపట్నంలూటీ మొత్తం 2505804 కరుకువరహాలకు బదులు, 250504 అని తప్పుపడింది.



మీ తల చర్మము

"[illegible] పనిసించునా? ఐతే రాలిన వెంట్రుకలు [illegible] రానేదని అర్థము. ఆకొంచెము [illegible] మీకు బట్టతల యేర్పడును. కేశవర్ధని [illegible] బట్టతల, వృద్ధాప్యమునుండి తప్పించు[illegible] పెద్దనప్పుడు వానికి మీరేల లోనవ్వా[illegible]?

[illegible] కాలములో ఆకులురాలి వసంత[illegible]వులో మరల చిగుర్చును. కాని కొంత [illegible] రాలిన తలవెంట్రుకలు మరల [illegible]. మీ కేశములను కోలుపోకుడు. సకాల[illegible] కేశవర్ధనిని వాడి కేశములను వృద్ధిచేసి [illegible] యౌవనమును కాపాడు కొనుడు.

కేశవర్ధనిని వాడుట ఆలస్యముచేసిన మీ [illegible] మరల పొందుటలో చేయుము శ్రద్ధ. [illegible] వృద్ధిచేసి జుట్టంతయు రాలునట్లు [illegible]. అశ్రద్ధచేయనిచో మరల కేశసంపద [illegible]గా కల్గును. కాలమును వృధాపుచ్చ[illegible].

కేశవర్ధని

కేశవర్ధనిని వాడుడు!

కేశవర్ధని	అణాలు	0-12-0
కేశవర్ధని షాంపూ	,,	0-12-0
కేశవర్ధని క్రీం	రూ.	1- 0-0

ప్యాకింగు పోస్టేజి అధికము.

వర్తకులందరివద్దను దొరుకును లేక

సౌత్ యిండియా కెమికల్సు,
158, తిరువెంకటస్వామి రోడ్డు,
ఆర్. యస్. పురము — కోయంబత్తూరు.



వామన్ గోపాల్‌గారి
అయ్యోడైజ్డు
సరసపరిల్లా
రక్తమునుపరిశుభ్రపరచు
దివ్యౌషధము
Dr. Gowtamarao
Kesheo & Son.,
Thakurdwar BOMBAY 2.

Allenburys
Glycerine & Black Currant PASTILLES
అలెంబరీస్ పాస్టిలెస్

Allenburys' Pastilles
Glycerine and Black Currant

ఆదగ్గును
నివారించును.

P-2-37

మదనమంజరి
మాత్రలు

ధాతుపుష్టి, మలబద్ధకం, స్వప్నస్ఖలితము, వీటికి ఉత్కృష్ట [illegible]. శిశ్నమును అధికపరచి, దేహమునకు ఉత్సాహము కలిగించును. డబ్బి రు. 1/-
మదనమంజరి ఫార్మసి, 184 చైనాబజారు, మద్రాసు.
గుంటూరు ఏజంట్లు:—డి. ఆర్. [illegible].
[illegible] ఏజంట్లు:—లక్ష్మీ మెడికల్ స్టోర్సు.
[illegible]:—ఇండియన్ మెడికల్‌స్టోర్సు, మెయిన్‌రోడ్డు.
[illegible] ఏజంట్లు:—శ్రీ కోదండరామ ట్రేడింగు కో.
[illegible] ఏజంట్లు:—ఓరియంటల్ స్టోర్సు.

జండు
బాలామృతం

ZANDU
BALAMRIT
BEST TONIC
for
Rickety Children

[illegible] 1 కి రు 0-12-0
[illegible] కావలసినవారు క్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.
[illegible] ఏజంట్లు:—
[illegible] జండు కంపెనీ,
[illegible], మదరాసు.
[illegible]

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

పురమాయించిందంట. మళ్లీ గుప్పెడు పచ్చకాగితాలు చేతిలో పెట్టిందంట. కోళ్లు కూస్తా యనగా తిమ్మన్నని తీసుకుని బత్తాయితోటకి వెళ్లిపోయిం దంట."

"అక్కడి కెందుకూ?" అంది గోవిందమ్మ, వుద్వేగంతో.

"అక్కడ వేషం మార్చేసుకుని, అ జట్కాబండె యెక్కి—"

"తెల్లవారగట్ల రెయిలు దిగి రాజమహేంద్రంనుంచి వచ్చినట్టు—"

"కోడలు కూస్తుండగా యింటికి చేరుకుందంట"

"ఎంత నేర్పో చూశావా?" అంటూ గుండెలు కొట్టుకుంది గోవిందమ్మ.

"కనకనే అనుభవించింది."

మాస్తుండగా దీపం దిగతీసేసినట్లయింది గోవిందమ్మ ముఖం.

దాంతో "ఎందుకూ, అద్దమద్దిం చావయిపోయింది పాపం"అంటూదిగాలుపడిందామె.

అది చూసి "మరి మూణ్ణాళ్లకె కాదూ, "వద్దు మొర్రో" మని తల్లి యెంత మొత్తుకున్నా వినక, వుండంటి చలికాలంలో భద్రాచలం వెళ్లి, మన్యజ్వరం తెచ్చుకుని యెగిరిపోయిందీ, వువ్వులాగా!" అంటూ నారమ్మకూడా దిగాలుపడ్డట్టు నటించింది.

నటించి, వొక్క క్షణం వూరుకుని, వుత్తరక్షణంలో మెరుపుకొట్టినట్టయి "అయితే, పెత్తనం చేతికి వచ్చాక బతికింది మూణ్ణాళ్లే అయినా, ఆమూణ్ణాళ్లూ మహారాణీ అయివెలిగింది" అందామె తృప్తి కనపరుస్తూ.

"లేకపోతే దాని ప్రాణం యెంత కొట్టుకునో?" అంది గోవిందమ్మ, జాలిగా.

"కాదూ?" అంది నారమ్మ.

ఇద్దరూ వొక్కక్షణం మౌనవహించారు.

ఉన్నట్టుండి "యేమయితే యేం? కులం మనిషితో స్నేహం చెయ్యడానికి తిమ్మన్నకి సెలవిచ్చింది గొల్లపిల్ల; కాని ఆ మనిషి మాత్రం యెవరో తెలిసింది కాదు" అంది నారమ్మ, తృప్తిలో ఆశా, ఆశలో మళ్లీ నిరాశా కనపరుస్తూ.

"అదే వచ్చింది చిక్కు" అంది గోవిందమ్మ.

అని, ఆవుకోసం అన్నట్టు పాకకేసి చూస్తూ "కనిపెట్టలేకపోయింది నారమ్మత్త" అని సగర్వంగా నవ్వుకుంది.

చూసిచూసి "మరి పోతా" నంటూ లేచింది నారమ్మ.

"వెడతా నంటావా?" అంటూ తాను కూడా లేచి "భోజనానికున్నావు గాదు... రేపుమాత్రం తప్పదుసుమా" అంటూ నారమ్మని పొదువుకుంది గోవిందమ్మ.

"తప్పకుండా వస్తానమ్మా, యింతకంటేనా?" అంటూ గోవిందమ్మ మొగం నిమిరింది నారమ్మ.

ఇద్దరూ అడుగు వేశారు.

22

"రేపు తప్పదు" అనుకుంది నారమ్మ.

"నారమ్మత్త రాయబారమే తెచ్చివుంటే యెంత బాగుండునూ?" అనుకుంది గోవిందమ్మ.

ఈ వూహాలకు తగ్గ కల్పనలతో యిద్దరూ ముందుకి నడిచారు.

వసారా గుమ్మందగ్గిరికి వచ్చాటప్పటికి "దాటిపోతోంది, నారమ్మ కాళ్లు పట్టుకో" మని మనస్సు తొందర పెట్టగా "అత్తోయ్" అంటూ ముందు తాను నిలిచిపోయి, తరవాత, రెక్కపట్టుకుని నారమ్మనికూడా నిలిపేసింది గోవిందమ్మ; కాని "నిదానించుకో. ఆమనిషి" నువ్వేట అని ముందు నారమ్మచేత అనిపించుకో. ఇవాళ కాకపోతే, రేపేనా అనితీరుతుంది తొందరపడిపోకు" అని బుద్ధి మందలించగా, యిదే బాగుందనుకుని, నాలుక చివరికి వచ్చిన మాట మార్చేసి "మనం అనుకున్నమాటలు నీమనస్సులో వుంచుకోవాలి సుమా" అని బతిమాలింది.

"వెర్రితల్లీ, నువ్వు చెప్పాలా నేరే?"

"ఇందులో వొక్కమాట బయటికి వచ్చినా నేను నుయ్యో గొయ్యో—"

"తప్పమ్మా తప్పు, అలా అనుకోకు" అని గోవిందమ్మని పొదివిపట్టుకుని ప్రారంభించింది నారమ్మ.

"నాకూ తెలుసు, ఈమాట లెంత తియ్యనివో అంత చేదువి. ఎంత సుఖపెడతాయో అంత దుఃఖం కట్టిపెడుతాయి. హృదయానికెంత ఆనందం కలిగిస్తాయో బతుక్కంత అపకీర్తి కలిగిస్తాయి"

"సుఖం లేకపోయినా కాలం గడపవచ్చుగాని, మచ్చపడ్డ దంటే—"

"అదేనమ్మా తల్లీ! సుఖమేనా సంసారమేనా గుట్టుగా వున్నంతసేపే. లేకపోతే—"

"కావలసినంత సుఖమూ అనుభవించింది, కోదండమ్మ—"

"అందుకే నా తాపత్రయమూను. విన్నావా? ఒక్కొక్క నాడెంత చమత్కారంగా కలిపేదాన్ననీ దాన్నీ తిమ్మన్ననీ?"

"మరి మళ్లి—"

"మళ్లి కాదు, పిల్లి. గుట్టు బయటపెట్టకుండా వుండడాని కప్పుడో నాలుగూ అప్పుడో నాలుగూ రూపాయ లనీ, కట్టి విడిచిన బట్ట లనీ—అంతేగాని, తరవాత్తరవాత దాన్ని తప్పించెయ్యలేనూ కోదండమ్మా? మరి కలకత్తాసంగతి దానికి తెలుసా? నాకొడుకు మేడకి రావడం ఆడెరుగునా?"

"అలాగేం?"

గోవిందమ్మ వింతగా చూడగా, నారమ్మ గర్వంగా చూసింది.

ఏకకాలంలో యిద్దరూ వసారాగుమ్మం దాటారు.

వాళ్లో మెల్లిగా నడిచారు.

వీథిగుమ్మం సమీపించారు.

తలుపు గడియమీద చెయ్యి వేసింది గోవిందమ్మ; కాని తియ్యలేకపోయింది.

"తనువులు శాశ్వతాలు కావు. కోదండమ్మ సాహసించిందో అనుభవించిందో? తరవాత గింజుకుంటావు,దేవు డల్లే వచ్చింది నారమ్మ, బతిమాలుకో" అని మనస్సు మళ్లీ అడావిడి చేసింది; కాని "వద్దు—వద్దు—ఒక్కపూట తాళు, చేలపోకు" అని బుద్ధి మళ్లీ మందలించింది.

దీంతో ఆమె కళ్లు చెదిరిపోయాయి.

మనస్సు వురకలు వేసింది.

చివరికి "అత్తోయ్" అంటూ మళ్లీ నారమ్మ చెయ్యి పట్టుకుంది; కాని అంతలో మళ్లీ పసాయించుకుంది.

"రాత్రి నిద్రలో గడిచిపోతుంది. కళ్లు మూసి తెరిచేటప్పటికి తెల్లవారుతుంది. తరవాత నారమ్మత్త రానేవస్తుంది" అనుకుని దిటవు తెచ్చుకుంది.

"ఏంతల్లీ?" అంది నారమ్మ, యేమీ యెరగనట్టు.

"ఆమనిషి పేరమ్మా?" అంటూ గారాం కుడిచింది గోవిందమ్మ.

"నాకు నమ్మకం లేదే తల్లీ" అంటూ నారమ్మ లాలించింది.

"అలా కాదు. నువ్వు మళ్లీ కాదూ కూడ దంటే చెబుతా డమ్మా!"

"నాకొడుకు నాకు చెబితే, వెంటనే వచ్చి నేను నీకు చెప్పే మరో పని చేసుకుంటాను, సరా?"

మాట్లాడకుండా గోవిందమ్మ చెయ్యి చాపింది.

నారమ్మ కూడా మాట్లాడకుండానే ఆ చేతిలో చెయ్యి వేసింది.

23

ఎలా వేసిందో వీథి తలుపు గడియ వేసిందంతే, మరి నుంచోలేక, వొక్క అంగలో వెళ్లి కవాచీబల్లమీద కూలబడింది గోవిందమ్మ.

కూచోనూ లేక, వాలిపోయింది.

ఒక్కమాటుగా చెరువు నిండిపోతే గట్లు జవజవలాడిపోయేటట్టు, నారమ్మ వుండినంతసేపూ వొదిగివొదిగి వుండిన భావోద్రేకం అంతా వొక్కమాటుగా వుబికి ఆమె హృదయం దడాదడా కొట్టుకుంది.

బాహిరదృష్టి మందగించి అంతరదృష్టి నిశితం అయింది.

రుసరుసలాడి తాను తిరస్కరించడంవల్ల కుసిల్లిపోయి, అప్పటికీ తనమీది చూపు మళ్లించుకోలేక, తిమ్మన్న గొల్లభామ మొగాన తన మొగం రూపించుకునీ, ఆమె నడకల్లో తన నడకలు భావించుకునీ, ఆమె మాటల్లో తనమాటలు వింటున్నట్టూహించుకునీ తృప్తిపడుతున్నట్టు తోచి, కళ్లు మూసుకుని మరింత మగనపడిపోయింది.

మళ్లీ కళ్లు తెరిచాటప్పటికి బాగా చీకటి పడింది.

చూడగా, ఇటు కళ్లల్లోనూ అటు జగత్తంతా కూడా అంధకారం.

దీంతో హృదయం నిండా అంధకారం.

ఘనీభవిత్వంతో అంటే,అదో గాఢాంధకారం.

కొంత సేపామె దిగ్భ్రాంత అయిపోయింది.

ఈస్థితిలో "అమ్మో" అంటూ లేగదూడా "అంబే" అంటూ ఆవూ వొక్కమాటే అరిచాయి.

ఉలిక్కిపడి, మెల్లిగా లేచి, తడుముకుంటూ వెళ్లి, దీపం వెలిగించిందామె.

ఆ వెలుక్కి ఘనీభవించిన చీకట్లు చెల్లాచెదరయిపోగా, తిమ్మన్న స్తంభంచాటున నక్కి నుంచున్నట్టయి, గజగజలాడిపోయి, యెడమచేతి దీపం పైకెత్తిపట్టుకుని, కుడిచెయ్యి ఆ వెలుక్కి అడ్డుపెట్టుకుని బాగా పరకాయించి అప్పుడు స్తిమితపడింది.

నిప్పు రాజెయ్యాలని పొయ్యి దగ్గిర కూచుంది.

పిడకముక్కమీద పోసిన కిరసనాయిలు భగ్గు మనగా, చీకట్లతో యేకమయి గుమికే పొగమాటున, తిమ్మన్న, కళ్లు మియ్యడానికి వెనకవాటుగా పొంచి వస్తున్నట్టయి, బెదిరి, వెనక్కి విరగబడిచూసింది.

చిట్టు కలపడానికి పెరట్లో కూచుంది.

అది చూసి పడుకుని నెమరు వేస్తున్న ఆవు, చురచుర చూస్తూ గభీ మని లేచి నుంచోగా, తిమ్మన్న లేవగొట్టినట్టయి, చురుగ్గా చూస్తూ "అప్పుడే యెందుకూ?" అనబోయింది.

దూడని కట్టేసి, ఆవు కాళ్లకి బంధం వేసి, పొదుగు కడిగి, పాలు పితకడం ప్రారంభించింది.

దాంతో, గొల్లభామ, ఎడమచేత్తో తిమ్మన్న తల కొంచెం ముందుకి వంచి, కుడిచేత్తో సమ్మపాలగిన్ని నోటి కందిస్తున్నట్టూ, వొకమూటాగిన్నే తన నోటగూడా వుంచుతున్నట్టూ, సుఖపారవశ్యంతో ఆమె మళ్లీ మళ్లీ అలా చెయ్యగా,అనుకున్నట వృథయులకూ మొదట వుల్లాసమై,తరవాత వుత్సాహమై, చివరికి వుద్రేకం అవుతున్నట్టూ తోచి, విభ్రాంత అయి, వొక్క క్షణం అలాగే వుండిపోయింది.

ఎలా అయితేం, చివరికి పాలు పితికేసింది.

బంధం విప్పేసింది.

ముక్కాలిపీట కాలితో వొక పక్కకి తోసేసింది.

వెంటనే వొక చేత్తో పాలతప్పేలా, మరో చేత్తో లాంతరూ పుచ్చుకుని, అవతల యేదో మించిపోతున్నట్టు గబగబా బయలు దేరింది.

కాని, పడకుసులు వేశాటప్పటికి గదుముతున్నట్టతిఘోరంగా ఆవు అరిచింది. పరవళ్లు తొక్కుతూ దూడగగ్గోలు పెట్టేసింది.

అది చూసి "అయ్యో" అనుకుంటూ వెనక్కి వెళ్లి, లాంతరు కింద పెట్టి దూడని విప్పేసింది గోవిందమ్మ.

అయితే, పాలు పితకడాని కప్పుడే వచ్చివుండినట్టనుకుని, ఆవుకి బంధం వెయ్యబోయి, అంతలో నాలుక కరుచుకుంటూ యింట్లోకి చక్కాపోయింది.

నిప్పంటించి, పొయ్యిమీద యెసరుపడేసి, బియ్యం కడిగి, అప్పుడు పాలు పితకడం దినమూ ఆమె కలవాటు.

ఇవాళ అలా చెయ్యకపోడంవల్ల యింట్లోకి వచ్చాటప్పటికి కొగడాలాగ పొయ్యి మండిపోతూ వుండడం చూసి, కంగారుపడిపోయి పాలతప్పేలా దానిమీద పడేసింది.

ఇలాగ ప్రతీపనీ ఆమె అస్తవ్యస్తంగా చేసింది.

ఎప్పటి కప్పుడు "ఏమిటిదీ?" అనుకుంటూనే తరవాతి పని యిలా చేస్తూవచ్చింది.

ఈ కంగారులో వంట అయింది; కాని అన్నం చిమిడి ముద్ద అయిపోయింది.

"ఇప్పటికే పొద్దోయింది, మళ్లీ వంటయేమిటి?" టనుకుని అన్నీ వడ్డించుకుంది; గాని పెరుగుతప్పేలా దగ్గిర పెట్టుకోడం మరిచిపోయింది.

"పటం మాడ్డం సగంసగ కే అయిపోయిం" దనుకుంటూ, అడుగుం బొడుగుం భోజనం ప్రారంభించింది; గాని, ఆకలీ కనపడలేదు, సయించాలేదు.

"మీగడ పెరుగుతోనేనా నాలుగు ముద్దలు తినలేకపోతామా?" అనుకుంది; గాని, దానికోసం అలమారు దగ్గిరికి వెళ్లి, ముందు పాలతప్పేలా కనబడగా "బాలిమీద పడెయ్యలేదు" అనుకుంటూ తీసుకువచ్చి, బిళ్లకి బిళ్ల అంతా బొబ్బుకున్న పడిపోతుం దేమో అని మెల్లిగా వంచి ఆ పచ్చిపాలే వడ్డించుకుని చూసి తెల్లబోయింది.

కంచం కడగడానికి పెరట్లోకి బయలు దేరి, కడుపునిండా పాలుతాగి చెంగుచెంగున దూకుతూ లేగదూడ కాళ్లల్లో పడగా కంగారుపడి, కట్టేద్దా మని పాకలోకి తీసుకువెళ్లి, అప్పుడుంచు పచ్చిగడ్డి వడేసి చక్కా వచ్చింది.

కొంతసేపటి కీ గొడవ లన్నీ యెలాగో వొకలాగ పూర్తిచేసుకుని మళ్లీ పటందగ్గిర కూచుంది.

చూడగా, కృష్ణ డప్పటికే రాధ పమిటి కొంగు లాగుతూనే వున్నాడు.

రాధకూడా కృష్ణుడిమీద కోప్పడుతూనే వుంది.

ఈ దానిమీద "ఆమ్మోయి, మీయిల్లు బంగారంగానూ, యింకొ యెంత సేపు రా యీ బెట్టుపనీలూ యీబతిమాలడాలూ నూ?" అనుకుంది; గాని "మరి నువ్వేం చేస్తున్నావు తిమ్మన్నని?" అని యెవరో అడిగినట్టయి తెల్లబోయింది.

తరవాత కొంతసేపటికి మళ్లీ పటం చూసింది, మళ్లీ నిర్భ్రాంతురాలయింది.

కోదండమ్మనీ గొల్లభామనీ మళ్లీ మళ్లీ తలుచుకుని మళ్లీ మళ్లీ గుటకలు మింగింది.

మళ్లీమళ్లీ తిరపతమ్మని తలుచుకుని, మళ్లీ మళ్లీ యీసడించుకుంది.

మళ్లీమళ్లీ నారమ్మ ధోరణి పునర్మించుకుని మళ్లీ మళ్లీ కల్పనలు చేసుకుంది.

ఇలాగ సతమత మయిపోతుండగా కొంతసేపటికి కావులింతలమీద ఆవులింతలు వచ్చాయి.

కళ్లు మండాయి.

రెప్పలు బరువెక్కాయి.

దీపం తగ్గించుకుండానే వెళ్లి, పక్కమీదవాలుకోకుండానే పడుకుంది; కాని నిద్రా పట్టదు, కళ్లూ తెరవలేదు, తోచనూ, తోచదు, తెల్లావారదు.

ఇలా కూడా మరికొంతసేపు బాధపడగా పడగా అటు కోళ్లు కూస్తా యనగా యిటు కోడికునుకు పట్టింది.

అందులో కల.

గంధపుగిన్నీ పన్నీరుబుడ్డీ సెంటుసీసాలూ అగరువొత్తులకూజా తాంబూలసామగ్రీ వున్న పళ్లెం పట్టుకుని చాకలి మళ్లి ముందూ, ఫలహారాల ప్లేట్లూ కాఫీ ప్లాస్కూ యూ వున్న పళ్లెం పట్టుకొని తాను వెనకా బయలుదేరినట్టు—మళ్లి భూమిమీదా, భూమికి గజంయెత్తున తాను ఆకాశానా నడుస్తున్నట్టు—"కోదండమ్మగారు బయలుదేరినప్పుడు చిమ్మచీకటే ముసురూనూ. మీ పుణ్యాం మంచిది కనక పుచ్చపువ్వులా యివాళ వెన్నెల, మరి, పాది అడుగుపెయ్యం" డని మళ్లి తొందర పెడుతున్నట్టు—రెండుమైళ్లు మూరాన వుండిన తిమ్మన్న బత్తాయితోట, వూరు దాటాటప్పటికి తన కెదురువచ్చినట్టు—ఎర్ర అక్షింతలూ పచ్చ అక్షింతలూ చల్లి దిష్టితీసి కాళ్లమీద నీళ్లు పోసి, చెయ్యి పట్టుకుని తనని లోపలికి తీసుకువెళ్లడానికి, చిరునవ్వు నవ్వుకుంటూ తోట గుమ్మాన నుంచుని గొల్లభామ నిరీక్షిస్తున్నట్టు—"నేను కులంమనిషి, నే మనుకున్నావో మరి?" అని, తానూ,ఆమెని పక్కగా వుండమని చేసన్న చేసినట్టు—తీరా తోటదగ్గిరికి వెళ్లాటప్పటికి, తోటకీ రోడ్డుకీ మధ్య వుండిన వూటకాలవ, అమాంతంగా అరఫర్లాంగు వెడల్పున కొండవాగై నురగలు కక్కుకుంటూ పొర్లిపోతూ తాచుపాముంత వేగంగా ప్రవహిస్తున్నట్టు—అది చూసి తాను నిలువునా నీరయిపోయినట్టు — "అడుగు పెయ్యలేం?" అని మళ్లి తొందర పెడుతున్నట్టు—"భయం లేదు చెల్లీ! ఇది మనుషులు కల్పించినది. చూసినకొద్దీ పొంగిపోతుంది. భయపడ్డకొద్దీ కెరటాలు విరిగి మీద పడతాయి. దేవు డిచ్చిన ప్రేమ వున్నవాళ్లం మనకిదొక అడ్డా? సాహసించి వురకవమ్మా" అంటూ కోదండమ్మ పొదివిపట్టుకుని తనని ముందుకి నడిపించినట్టు—చూసిచూసి,నమ్మలేక నమ్మి, చివరికి "యేమయినా సరే" అనుకుంటూ తాను వాగులో వురికినట్టు—

దీంతో గోవిందమ్మకి మెలకువ వచ్చింది.

దీపం బంతిపువ్వులాగే వుంది; కాని వెలవెలపోతోంది.

తలుపు కొడుతూ పాలికాపు లేగ అరుస్తున్నాడు.

పెరటితలుపు తీసి చూడగా భళ్లున తెల్లవారి వుంది.

ఆక్రమిత బర్మాపై దండయాత్ర



దండయాత్ర ముగిసింది, విన్‌గేటుగారు ఇంటికి బయలుదేరారు; దండయాత్రలో ప్రయోగపడిన రబ్బర్ బోట్లు.




దండయాత్రలో పాల్గొన్న ఇద్దరు బ్రిటిష్ సైనికులు వొక గూర్ఖా సైనికుడు

ముందుగా పేపెల్‌గారు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.



నాయకుడు బ్రిగేడియర్ విన్‌గేటుగారు తన వ్యూహాన్ని తోటి ఉద్యోగులకు వివరిస్తున్నారు. —

—దండయాత్రానంతరం బ్రిగేడియర్ విన్‌గేటుగారు.

చైనాలో : : : నూతన వికాసము

రాజకీయ, సాంఘిక, వైజ్ఞానిక రంగాలలో కలిగిన అభివృద్ధి

(శ్రీ క్రొవ్విడి కేశవరావు)

ఇదివరకటికన్న చైనా సాంఘికముగాను, రాజకీయముగానుకూడ అభివృద్ధిచెందింది. కనుకనే ఆరువత్సరముల నుండి జపానుదాడిని నిరోధించగల్గుతోంది. నేడు నిజానికి చైనాకు యుద్ధపరికరాల ఆవశ్యకత యెంతో వుంది. చైనాకు రష్యా తప్ప యేయితర దేశము కూడ చెప్పుకోదగ్గంత సహాయము చేయలేదు. చైనా నిజానికి అష్టకష్టాలూ అనుభవించింది. జపానీయులు విమానదాడి జరుపుతూ వుంటే రక్షణస్థానాల్లో దాగి, ఓర్పుతో కష్టాల్ని సహించారు చైనా ప్రజానీకము.

చైనాకు 300 డివిజన్ల సైన్యబల ముంది. 50 మిలియన్ల సైనికులు ఉన్నారు. వీనిలో 10 మిలియన్లమంది ట్రయినింగు పొందుతున్నారు. 800,000 మంది గొరిల్లా సైనికులు అద్భుత సాహాయము చేస్తున్నారు. మరి 600,000 మంది చైనాసైనిక పటాలముల వెనుక నుండి పనిచేస్తారు. జపాను దాదాపు 2 మిలియన్ల సేనల నష్టపడినప్పటికి, చైనాలో 37 డివిజన్లు, మంచూరియాలో 8 లేక 9 డివిజన్ల సైనికుల కలిగివున్నది. ఇంతకంటె యెక్కువ సైన్యాన్ని, యీ రంగములో ఉపయోగించడం దుర్లభము.

ప్రజానీకానికి వైజ్ఞానిక శక్తినికలిగించి, వారిలో జాతీయభావాన్ని రగుల్కొల్పి, అదియే గొప్ప శక్తిగా తయారుచేసుకున్నది, చైనాగవర్నమెంటు. చైనాసేనానాయకులు ప్రపంచములోని, ప్రముఖసేనానులని, పేరొందినవారికన్న చిన్నవారే. 30, 40 సంవత్సరాల వయస్సు గలవారు. వీరి కిచ్చు జీతములు తక్కువేగాని, వీరి కుటుంబమంతా ప్రజా, ప్రభు సేవలజేస్తారు.

చైనాలో 8వ నెంబరు : 4వ నెంబరు పటాలాలు, గొప్పసాహసకార్యము లొనర్చాయి. మొదటిది కమ్యూనిస్టు పార్టీవారిచే ఆర్గనైజు చేయబడింది. రెండవది కమ్యూనిస్టు పార్టీవారికిన్నీ, క్యూమింటాంగ్ వారికిగల సఖ్యమువలన, కమ్యూనిస్టు పార్టీవారిచే ట్రయినింగు పొందినది. ఈ రెండు ప్రజాసైన్యములు ప్రజల సానుభూతితో పనిచేస్తాయి.

4వ నెంబరు దళము, సామర్థ్యముగల గొరిల్లా యుద్ధపు సైనికులతోను, ప్రజారక్షకదళమువారితోను కూడుకొని వున్నది. సాటిలేని బుద్ధిబలముగల యీ ప్రజాసైన్యము జపాను, నాన్‌కింగు, గవర్నమెంటులకు ప్రక్కలోని బల్లెమువంటిది.

ఈ సిపాయిల బాలురకు, మిలిటరీస్కూళ్లలో వార్తాహరుల, ప్రజాసేవకుల, వలంటీరుల శిక్షణ యివ్వబడుతుంది.

గొరిల్లా సైనికుల వీరోత్సాహగాథలను, చైనా యుద్ధచరిత్రలో సువర్ణాక్షరములతో లిఖింపవలసియుంటుంది. వీరిసహాయం, లేనిదే చైనీయులొక్కక్షణమైనను పోరాడజాలరు. వీరికృషిని యుద్ధచరిత్రలో నేగాక, పారిశ్రామికచరిత్రలలోగూడ పెద్దఅక్షరములతో వ్రాయవలసియుంటుంది. సైనికుని విజ్ఞానవంతునిగ జేసి, జాతీయాభిమానమును, రగుల్కొల్పుటయే ప్రభుత్వపుటాశయము.

వందలకొలది స్త్రీ పురుషుల ప్రత్యేక విద్యాప్రబోధముకొరకు మిలిటరీబోర్డు ఆధిపత్యముక్రింద ఏర్పాట్లు వున్నాయి. పబ్లికవర్క్సులో చైనా ముందంజవేసింది. పారిశ్రామిక, వ్యావసాయికసంస్థలు ప్రబలినవి యుద్ధమునకు పూర్వము, పరిశ్రమలవ్యాపారము, తీరపట్టణములలోనే యుండెడిది. కాని యిప్పుడు వ్యాపించి, అత్యున్నతస్థానాన్ని పొందింది. చైనాప్రజల పటుదలకు బర్మా-యూనాన్ రైలుమార్గమె తార్కాణము. ఇక్కడప్రజలు సామానులమోసియు, రైలుద్వారా సరఫరాల పంపియు కాయకష్టులా పాటుబడుతున్నారు.

ఇక చైనా వైజ్ఞానికముగాకూడా పేరు పొందింది. ప్రజానీకాన్ని నిదురనుండి మేల్కొల్పింది. వైజ్ఞానికసౌకర్యాలు పట్టణాలకు మాత్రమే యుండెడివి. కాని ప్రస్తుతం ప్రజానీకాని కంతకూ లభించినవి.

జపానుదాడివలన, చైనావిద్యాలయముల నాశనమువలన, వైజ్ఞానికసంఘాలు దెబ్బతిన్నాయి. స్కూళ్లు, లైబ్రరీలు, మ్యూజియములు నాశనములయినవి. ఈ విధముగా నశించుటచే, నూతనకార్యక్రమాన్ని ఆరంభించారు. డాక్టరు సన్‌యాట్ సేను యొక్క ముఖ్యసిద్ధాంతములద్వారా ప్రజానీకమునందు జాతీయావేశాన్ని కల్పించారు. చైనాయుద్ధగీతాలలోకూడ నవ్యత్వ మేర్పడింది.

ఈసంఘాలు, రాజకీయములకు, జపాను క్రౌర్యాన్ని మున్నగు సంఘటనల వెనువెంట నాటకరూపముగా ప్రదర్శించుతాయి. ప్రజానీకాన్ని నాటకరూపముగా, విజ్ఞానవంతులను చేయుటకు, ఈ సంఘాలు దేశము నలుమూలల తిరుగుతాయి. వీరిని యుద్ధములు ఆటంకపరుపజాలవు. పురాతన పద్ధతు లన్నిటినీ మార్చి, నవ్యత్వముతో నాటకముల ప్రదర్శించుతారు.

'జీవించియున్న పత్రికలు' అన్న పేరుతో ప్రస్తుత విషయాలకు సంబంధించిన వార్తల తెలుపుతారు. డక్కికథల విధానాన్నికూడ అవలంబించుచున్నారు. టా, హో, చాంగ్ అనే కోరస్‌పాటల పాడుతారు. ఆర్కెస్ట్రాలకు నూతనత్వము చేకూర్చారు. పెట్రోలు డబ్బాలను ఒకవిధమైన వాద్యముగ తయారు చేస్తారు.

రచయితలు ప్రజాజీవనానికి సంబంధించిన విషయములపైననే వ్యాసములువ్రాస్తారు.

ఇక విద్యార్థులసంగతి: వీరు వైజ్ఞానిక సంఘాలుగ యేర్పడి, దేశము మూలమూలకు వెళ్లి ప్రబోధము చేస్తారు. యూనాన్, షాన్సీరాష్ట్రములలో యిటువంటివి ప్రత్యేక సంఘాలున్నాయి 'లూయీ ఎకాడమీ' అను నొక సంఘము, ప్రఖ్యాత రచయిత 'లుహూసన్' అను నతని పేరుగ నిర్మింపబడింది. విమానదాడినుండి రక్షణగా కొండగుహలలో క్లాసులు పెడతారు. వివిధకళల నేర్పియు, పరిశ్రమలపై ఉపన్యాసముల నిచ్చియు వీరిని ప్రజాసేవకులుగ తయారు చేస్తారు 'చంగ్ యు కానా' అను ప్రఖ్యాత చిత్రలేఖకుడు, 'మేస్ టిన్‌టో' అను నాట్యవిశారదుడు చైనాకు రత్నముల వంటివారు.

ప్రజ లంతా సంఘాలుగ యేర్పడి ప్రజాజీవనాని కనుగుణ్యమయిన పాటలు పాడుతారు. నవ్యత్వమంతా ఒలుకునట్లుగా స్వాతంత్ర్యబోధకములగు పాటలు రచియించి, వానిని పాడి ప్రచారము చేస్తారు.

నవ్యచైనా భాగ్యవిధాతలకు జోహారు!

FREE
Start independent and paying business of your own with little capital, valuable literature free. 9 (2-79)
Monthly Suraj No. 8, Lahore.



హనుమంతు కన్నయ్యశెట్టి అండ్ సన్,
టెలిఫోన్ 4025
తంతివిలాసం GOLDWORKS
సీమ కమలములు
నవరం
బంగారు
ఆభరణములు
సీమవెండి
సామానులు

మదరాసు

నవల] [శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

ఆత్మబలి

24

బిందె పుచ్చుకుని గోవిందమ్మ చెరువుగట్టెక్కేటప్పటికి, నిండుబిందె బుజాన పెట్టుకుని చెరువుకేసి తిరిగివుండి "కాఫీకి పొద్దెక్కిపోతోంది, పోనీవే" అంటోంది గొల్లభామ వొక యువతితో.

"కా—ఫీట కాఫీ" అనుకుంటూ మొగం చిట్లించుకుంది గోవిందమ్మ.

"చీకటుండగా లేవడానికి నువ్వొప్పుకోవు. చెరువుకి వచ్చి సావకాశంగా వెడదామంటే అన్నయ్యగా రొప్పుకోరు. గట్టి చిక్కే వచ్చింది" అంది యువతి.

దీంతో తిమ్మన్న జ్ఞాపకం రాగా "చెలికత్తెతో దిసంతులు కొడుతూ యిక్కడ కూచున్నావా?" అనుకుంటూ చురుగ్గా చూసింది గోవిందమ్మ.

"నే నయితే, అయిదుగంటలకే కాఫీ యిచ్చి పంపెయ్యనూ?" అని కూడా అనుకుం దామె.

ఇంతలో "మా అన్నయ్యగారు కూడా పొద్దున్న స్నానం చేస్తారా?" అనడిగింది యువతి

"అయ్యో వదినా, స్నానం చెయ్యకుండా తెల్లవారాక సిగరెట్టయినా ముట్టుకుంటారా? దినమ్మా కనుచీకటుండగానే అయిపోతుంది వారికి స్నానం, చలవమడత లిచ్చి, అద్దమూ దువ్వెన్నా యెదట వుంచి—"

"నువ్వు కొమా తెలుసుక్వేశం?"

"నేనే అనుకో, నీకంత ఎరదాగా వున్నప్పుడు కాదనడం —"

మాట సగంలో వెనక్కి తిరిగి, గోవిందమ్మని చూసి గతుక్కు మని, అటు తిరిగి పావంచా లెక్కి, కంగారుపడుతూ వెళ్లిపోయింది గొల్లభామ. యౌవనము దానికి తడిబట్టకోడయి ఆమె నడకను మరింత మందగింపచేసింది.

తెల్లని గ్లాస్కోచీరా, లేతాకుపచ్చ పెద్దాపురం సిల్కురవికా, ఆపిలుపండుకి చుట్టిన టిస్యూకాగితంలాగ, పారచ్ఛని ఆమె శరీరాని కంటుకుపోయి వున్నాయి.

అదరాబాదరా సర్దుకుని వచ్చి వుండినట్టు, బరాగ్ముడి యింకా కొంచెంకొంచెం శిథిలశిథిలంగానే వుంది.

బుజంమీద బింది, అప్పుడే తోమి వుండడంవల్ల బంగారపు కుంభంలాగ మెరుస్తోంది.

పక్కపాటుగా ఆమె వయ్యారం చూసి, సుతారంగా తలపంకించుకుని, చిరునవ్వు నవ్వుకుంటూ పావంచాలు దిగింది గోవిందమ్మ.

"ఏం వదినా పొద్దెక్కివచ్చావ్?" అనడిగింది యువతి.

"రాత్రి తెల్లవార్లూ దోమలు చంపేశాయి. నెల కూకాక కసింత నిద్రపట్టి పొద్దుపొడిచాక మెలుకువ వచ్చింది" అని బదులు చెప్పింది గోవిందమ్మ. దోమకాట్లకోసం అన్నట్టు జబ్బా యీజబ్బా చూసుకుంటూ "చూశావా?"

"చూడా చూశాను, వినా విన్నాను"

"తిమ్మన్నన్నయ్యగారి కొట్టబట్టాక బాపనక్కే అయిపోయింది బొత్తిగా"

"పొద్దుటిపూట స్నానం చెయ్యడానికి బ్రాహ్మణే కావాలా వదినా?"

"ఇంతవరకూ మనవా ళ్లెరుగరుగా?"

"నువ్వో చూశావ్ పట్నాల్లో?"

ఇలా అడుగుతూనే చెరువులో దిగింది గోవిందమ్మ.

"నువ్వేనా?" అనడిగింది యువతి, చకిత అయి.

"లేకపోతే మీ తిమ్మన్నన్నయ్యగారికి పనికివస్తానా?" అని మనస్సులో అనుకుని, పైకి "నువ్వేనా అంటే?" అని యెదురడిగింది గోవిందమ్మ నిలవతీసి.

"నువ్వు చెరువులో దిగి స్నానం చెయ్యడం యెరగమే?" అని గట్టుమీదినుంచి ప్రశ్న వచ్చింది.

ఉలిక్కిపడి చూడగా తిరపతమ్మ.

ఆమెకట్టినచీరా, తొడిగినరవికా కనుమాసి వున్నాయి.

సగ్గుబియ్యం పాయసంలో బెల్లం పడెయ్యడమూ, కూతుర్ని పెళ్లాడ మనడమూ జ్ఞాపకంకూడా వచ్చింది.

"సిబ్బకు కిక్కిరి గదే?" అనుకుంటూ పులుకూ పులుకూ చూసింది గోవిందమ్మ.

ఆమో ఫ్రులకు "నివసన్తేశా, ఏమన్నావూ?" అన్నట్టర్థం చేసుకుని ఆలస్యం సహించలేకా ఆమాట మళ్లీ అంది తిరపతమ్మ.

దానిమీద "శివరాత్రి వెళ్లాక నువ్వూ నేనూ కలుసుకుంటేగా?" అని బదులడిగింది గోవిందమ్మ.

"అవునవును, అమాసనాడు కూడా నువ్వు చెరువులో స్నానం చేశావు. చూశా" నంది యువతి.

"ఏం?" అని ముదలకించింది గోవిందమ్మ.

"ఏమో, యీమధ్య మొదలు పెట్టావు కామోసు నువ్వు" అంటూ మూతి ముడుచుకుని, బిందె పావంచాలమీద వుంచింది తిరపతమ్మ.

"పొద్దుటిపూట నీళ్లల్లో దిగి స్నానం చేస్తే యెంతో సుఖంగా వుంటుం"దంది మా చిన్నవదిన. మాఅమ్మమ్మని వెంటపెట్టుకు వెళ్లి సప్తగోదావరిలో పొద్దుపొడవకుండానే స్నానం చేసి వస్తుంది దినమ్మా. చలి తగ్గిపోయాక నెల్లాళ్లపాటు చేసి చూడా తెలా వుంటుందో" అంది యువతి.

"ఇప్పుడు మాత్రం చలేదీ?" అంటూ వొళ్లు తోముకోడం మొదలుపెట్టింది గోవిందమ్మ.

ఇంతలో "గోవిందమ్మగారూ నా?" అనడుగుతూ చాకలి మల్లి వచ్చింది.

ఉలిక్కిపడి చూసింది గోవిందమ్మ. కల జ్ఞాపకం వచ్చిం దామెకి.

కొండవాగులో వురికిన వురకడం, యిప్పుడు, చెర్లో తేలినట్టు కూడా తోచిందామెకి.

చూపులు చెదిరి, అప్పటి ఆ దృశ్యమూ, యిప్పటి యీదృశ్యమూ కలగాపులగంగానూ మసకమసకగానూ కనపడి "మల్లి అసంగతులు చెప్పేస్తుం దేమో?" అన్నట్టు గజగజలాడిపోయిం దామె.

ఈ స్థితిలో "గోవిందమ్మగారూనా అంటే? ఇంకెవరెవర్ని చూశావే నువ్వు?" అనడిగింది, తిరపతమ్మ మల్లిని. అది వినడానికి యువతి చెవులు రిక్కించుకుంది.

"పుష్కరాలు వెళ్లాక, వెలుగు రాకుండానే కోదండమ్మగారు స్నానంచేసేవారు. వారితరవాత మళ్లీ గోవిందమ్మగారిని చూస్తున్నా" నంది మల్లి. ఇది విని నిర్విణ్ణ అయిపోయింది గోవిందమ్మ.

అంతవుల్లో కోదండమ్మా, గొల్లభామా తానూ మాత్రమే పొద్దుటిపూట చెరువులో దిగి స్నానం చెయ్యడమూ-తిమ్మన్నతో సంబంధం యేర్పడ్డాకే—తన విషయం యింకా మాటల్లోనే వున్నా— తా మిది ప్రారంభించడమూ—మల్లి మాటమీద యిదంతా జ్ఞాపకం వచ్చి, గుండెల్లు కొట్టుకోగా, మొగం పక్కకి తిప్పేసుకుంది గోవిందమ్మ.

"ఎవరం కూడా స్నానం చేస్తే?" అని ఆలోచనలో పడింది తిరపతమ్మ.

"ఇంతవుల్లోనూ, యజ్ఞం చేశారు కనక, వెంకటసోమయాజులుగారు మాత్రం చేసేవారు వెలుగురాకుండా స్నానం. తక్కిన బాపనో రందరూ భోజనాల వేళే చెయ్యడం. సోమయాజులుగారి తరవాత, మళ్లీ తిమ్మన్నకాపుగా రొక్కరే చేస్తున్నారలాగ" అంది మల్లి.

దీనిమీద యేదో అనబోయి గోవిందమ్మకేసి చూసి వూరుకుంది యువతి. దీంతో, గోవిందమ్మకి, వొక్కమాటు మెద డంతా చెదిరిపోయిన ట్టయింది. చెవుల్లో హోరు కూడా పుట్టింది.

"మీ రంతా వొక జట్టులా వుందే?" అనడుగుతుందేమో యువతి అని పితపిత లాడిపోయిం దామె. తిరపతమ్మ యిక ఆగలేకపోయింది.

"తనలాగ, పొద్దుటిపూట, మనం కూడా స్నాన మాడితే, అన్నీ మరిచిపోయి, తిమ్మన్న వొప్పుకుంటా" డనుకుంటూ గభీమని చెరువులో దిగేసిం దామె.

చకితృత అయి యువతి గోవిందమ్మకేసి చూసింది.

మల్లికూడా ఆమెకేసి చూసి మందహాసం చేసింది.

ఎవరో "జట్టు పూర్తయిం" దన్నట్టు తోచింది గోవిందమ్మకి.

తా నింకా అక్కడే వుంటే, చెదిరి చెదిరి అక్కడా అక్కడా పూసివుండిన పువ్వులన్నీ చేర్చి వొక్క దండ గుచ్చేటట్టు, మల్లి, "యీస్నానాలు చేసే ఆడవాళ్లందరూ రొకరాళ్లు" అనేస్తుం దేమో అని భయపడి "నేనూ వస్తున్నా" నుండు వదినా! అని యువతి పిలుస్తున్నా వినిపించుకోక, చరచరా గట్టెక్కి పదడుగులు వేసి, తరవాత, గొల్లభామకంటే యెక్కువగా వయ్యారినడకలు ప్రారంభించిం దామె.

25

మరో పదడుగులు వేశాటప్పటి కెదురయి "స్నాన మేమే?" అనడిగింది సుభద్రమ్మ.

"దినమ్మా చేస్తున్నాను పిన్నమ్మా" అని బదులు చెబుతూనే ముందుకి సాగింది గోవిందమ్మ.

మరుపు తిరిగా టప్పటి కెదురయి "ఏకాదశం టే?" అనడిగింది భద్రమ్మగారి చంద్రమ్మ.

"కాదత్తా, అలవా టయిపోయిం దీమధ్య" అంటూనే అడుగు వేసింది గోవిందమ్మ.

సందు మొగలో యెదురయి "మాఘం వెళ్లి చాలా దినా లయిందే" అంది కొండమ్మ.

"అది కాదు పెద్దమ్మా! రాత్రి నిద్ర చాలక కళ్లు మండిపోతున్నాయి. అందుకోసం" అంది, గోవిందమ్మ, నిలిచిపోయి.

"అదేం?"

"అవు తెగ అరిచింది"

మాట చెబుతూనే బయలుదేరింది గోవిందమ్మ; కాని రెండడుగులు వేశాక హఠాత్తుగా ఆగిపోయి పక్కగా చూస్తూ "తాడు తప్పించుకుని పెరడంతా గంతు లేసింది లేగదూడ. అసలే మృత్యురం తగ్గిపోయివుంది, ఆ వున్న కసిన్నిపాలూ యెక్కడ తాగేస్తుందో అని దాంతో పతమత మయిపోయాను. దాన్ని కట్టేసేదాకా వొకటే అరవడం ఆవు" అని సర్దిచెప్పి, వెనక్కి తిరిగి కొండమ్మ "అలాగా?" అనకుండానే చక్కాపోయినా, సగం తృప్తిపడింది గోవిందమ్మ.

సందు మధ్యకి వచ్చాటప్పటికి, వేళాకోళా లాడుకుంటూనూ వెక్కిరించుకుంటూనూ అయిదారుగురు పడుచు లెదురయినారు. అందరూ అవ్వూరి ఆడబడుచులే. అందరూ పెళ్లికాని కన్యలే. అందరూ కొంటెపిల్లలే. అందరూ పరదాగా చెరువుకి బయలుదేరినవాళ్లే. అందరూ గోవిందమ్మకి వర సయివాళ్లే. వాళ్లని చూడగానే "వోపట్టాన వదలరు"అనుకుంది గోవిందమ్మ. అందుకు తగ్గట్టంత దూరాన చూసే అందరూ ఆగిపోయారు. ఆగి గుసగుస లాడుకున్నారు. ఆడుకుని అర్ధచంద్రాకారంగా బయులుదేరారు. వ్యూహం పన్నుకునే వస్తున్నా రని గుర్తించి, మొగం వంచుకుని, కీగంట చూస్తూ, అదేమీ యెరగనట్టు మెల్లిగా అడుగులు వేసింది గోవిందమ్మ.

వాళ్లూ అలాగే అడుగువేశారు. సమీపించారు. వెంటనే ఆమెని ముట్టడించేశారు.

సిద్ధపడే వుంది; కనక, చిరునవ్వు నవ్వుతూ నిలిచిపోయింది గోవిందమ్మ.

"నీళ్లాడింది గోవిందమ్మత్త" అంది వాళ్లలో బంగారమ్మ.

"అసుంఛా, అసుంఛా" అంటూ యెత్తెత్తి కాళ్లేసుకుంది నీలమ్మ.

"ముట్టేసుకుంటా, ముట్టేసుకుంటా" నంటూ మీదిమీదికి వచ్చింది ముత్యాలమ్మ.

"అయ్యో, పెద్దదాని వయిపోయావు, మూపు తగ్గిపోయింది, చుట్టపీకి లొకొక్కవు, నీళ్లు మైలపడిపోయాయి, నాబిందెలో వొంచేసి మళ్లీ మునిగి మళ్లీ తెచ్చుకో మనమ్మా!" అంటూ తనబిందె పట్టింది రత్తమ్మ.

"ఏకో పిండివంట చేసి, యేదేవుడికో ఆరగింపు చేస్తుం దీవాళ గోవిందమ్మత్త, అదక వెళ్లి మందిమూ టాడుకోవా" లంది మాణిక్యాలమ్మ.

"ఆ, రమ్మన్నారు మిమ్మ ల్లందర్నీ తిమ్మన్న బంతికి" అని చేతులు తిప్పుకుంటూ దగ్గిరగా వచ్చి, ఆమె చెవిదగ్గిర నోరుపెట్టి "వీథితలుపు బిగించేసి దొడ్డితలుపు చేశేసి వుంచు, ఏం వదినా?" అని కిలకిల్లాడింది సుందరమ్మ.

కాని, యెవ రేం చేసినా, యేమన్నా, మారు చెప్పకుండా, వింటూనూ చూస్తూనూ, బిందె నెరువుకి వూగిసలాడుతూనూ నుంచుని వుండిపోయింది గోవిందమ్మ. ఒకొక్కమాటకో ఆమె దరస్మితఅయింది. ఒకొక్కమాటతో పులకిత అయింది. ఒకొక్కమాటతో చకిత అయింది. ఒకొక్కమాటకో ఆందోళిత అయింది. ఏకకాలంలో యిన్ని మనోవికారాలూ తట్టుకోలేక, చివరికి, నిమీలిత అయిపోయింది. వెంటనే చిరునవ్వు నవ్వుకుంటూ వచ్చి, తిమ్మన్న "ఏదీ పాయసం?" అనడిగిన ట్టయివొణికిపోయింది. దాంతో బుజంమీది బింది కదిలింది. నీళ్లు తొణికాయి. ప్రథమోదబిందువుల్లాగ వడగళ్లంతేసి నీటిచుక్కలు పీపువా వక్షస్థలం మీదా చిందగా ప్రకృతిలో పడిం దామె.

ఈ లోపాయికారీ వ్యవహారం యెరగని పడుచులు కూడా అప్పటికి వక్రిమ విడిచి "ఎందుకూ, పొద్దున్నే స్నానం చేశావేం పనీ?" అనడిగారు, ఏకగ్రీవంగా.

మొదట యేదో చెబుదా మనుకుంది; గాని, ఈయేకగ్రీవత, ఒకానొక ఐకకంఠ్య నిర్ణయం స్మృతికి తేగా, వెంటనే "పొద్దు పొడిచాటప్పటికి కంఠస్నానం చేసిగాని యేపనీ ముట్టకూడ దని చదువుకున్న మన కులం ఆడవాళ్లు సభచేసి తీర్మానించారంటగా, నెలదినాల కిందట బందరులో?"అని యెదురడిగింది గోవిందమ్మ.

ఇది విని మొదట అందరూ మొగమొగాలు చూసుకున్నారు. ఉత్తరక్షణంలో "బ్రౌనంట, మా అన్నయ్య చెప్పా" డంది బంగారమ్మ.

"మరి నీవు తినొచ్చునట నా?" అనడిగింది నీలమ్మ.

"బాపనోళ్లే చెయ్యడం లేదుగా?" అని ముదలకించింది ముత్యాలమ్మ.

"చేస్తే మాత్రం బాపనోళ్ల యెక్కువేమిటి? కాకపోయినా, యింటో నుయ్యి లేకపోతే, వొక్కటంటే వొక్క చెంబెడు నీళ్లతో చెల్లిపోతుంది స్నానం. నుయ్యుంటే వొక్క చేద. చెరువుకి వస్తే మాత్రం చాకిరేవు పెట్టేస్తారు—సీ!" అంది రత్తమ్మ.

"అదంతా బందరు బడాయి భోస్" అంటూ నీలమ్మని గెంటుకుపోయింది సుందరమ్మ.

కళ్లీ బొళ్లీ మంటూ తక్కిన పిల్లలు వాళ్లననుసరించగా, వూపిరి తీసుకుని మళ్లీ బయలుదేరింది గోవిందమ్మ. [6-వ పేజీ చూడుడు]

మదనమంజరి మాత్రలు
ధాతుపుష్టి, నరాల, మలబద్ధకం, స్వప్నస్ఖలనము, నీటికి ఉత్కృష్టమైన గుణమును యిచ్చును. వీర్యమును అభివృద్ధిపరచి, దేహమునకు ఉత్సాహము కలిగించును. డబ్బీ రు. 1/-
మదనమంజరి ఫార్మసీ, 184 చైనాబజారు, మద్రాసు.
సత్తి ఏజంట్లు:—డి. ఆర్. రాజుశెట్టి.
గుంటూరుజిల్లా ఏజంట్లు:—లక్ష్మి మెడికల్ స్టోర్సు
గుంటూరు:—ఇండియన్ మెడికల్ స్టోర్సు, మెయిన్‌రోడ్డు.
నెల్లూరు ఏజంట్లు:—శ్రీ కోదండరామ ట్రేడింగు కో.
కావలి ఏజంట్లు:—సెంట్రల్ స్టోర్సు.

ఊహామాలి

దైవరక్ష

శ్రీ కృష్ణభగవానుడు పీతాంబరధారియై, శంఖ చక్ర గదాపాణియై, వేణునాదము చేయుచు (భరతపురం) కోటబురుజులపై నిలువబడి దానిని కాపాడుచున్నట్లు తమ కండ్లకు ప్రత్యక్షముగ కనిపించుచున్న దని ఇంగ్లీషుసేనలో నున్న నేటివుసిపాయిలు మొదటి ముట్టడిరోజులలో చెప్పుచువచ్చిరి.

థారన్టన్.

* * *

కథ

నే నీ మధ్య మింటో ప్రభువు జీవితచరిత్రను చదువుచుంటిని. తనహయాములో కలకత్తాకు 20 మైళ్లలోనే జిల్లాలకు జిల్లాలు యావత్తు దోపిడిగాండ్ర దయాదాక్షిణ్యములకు యాభై యుండెనని మింటో ఆపుస్తకములో ఒకసందర్భములో చెప్పియున్నాడు. ఇది యెప్పటికథ? ఇంగ్లీషువారు బంగాళ దేశమును ఆక్రమించుకొని పరిపాలింప మొదలిడిన యాభైయేండ్లనాటి కథ!

డఫ్రిన్ ప్రభువు.

* * *

జీవనాధారం

ప్రపంచములో మనకు (ఇంగ్లీషువారికి) యెక్కడికి పోయినను వర్తకపు పోటీ తగులుచున్నది. దీనివల్ల మన వర్తకం నలిగిపోతూవున్నది. దీనిని రక్షించుకోడానికి మనకు ఇండియాను మనము నిరంతరము మనచేతులలో వుంచుకోవడమే మన పరిశ్రమలయొక్కయు, వర్తకముయొక్కయు ఆధిక్యమును నిలబెట్టుకోడానికి జీవనాధారమైనది.

సర్ జార్జిబర్డ్‌ఉడ్.

* * *

వైరాగ్యం

భారతీయులు పుట్టుకతోనే వైరాగ్యము నేర్చుకొనియుందురు. కష్టములను భరించుటకు అన్నిటికన్న గొప్పకారణము వారి వైరాగ్యమే. ఒకపూటకు తిని బ్రతికిన చాలునని వారిభావము. సైనికులుగా జేరి విదేశీయులకు ముందు సరిగా భుజించుట కూడ నేర్పవలసియుండునని నా కొక సైనికోద్యోగి చెప్పెను. కూలినాలి చేసి బ్రతుకు నిరుపేదలు తన్నినను మారు మాటాడరు. పంజాబురైతు తప్ప ఇతరప్రాంతములోని భారతీయ రైతుకు పాశ్చాత్యరైతుకు గల దేహబలములో సగమైన నుండదు. వారు మలేరియావ్యాధితో పీడింపబడుచుందురు. బల్లలచే వారి కడుపు లుబ్బియుండును అటువంటివారు విప్లవ మేమి చేయగలరు.

హెచ్. ఎన్. బ్రెయిల్స్‌ఫర్డ్.

* * *

కథ అడ్డంతిరిగింది

మాబోటివారి కప్పుడు ఇండియాలోని రాజ్యాంగవ్యవహారము లేమియు తెలియక అయోమయములో నుంటిమి. మనము [ఇంగ్లీషువారు] పీష్వాలకు సహాయము చేసినాము కొబట్టి, అతనిమిత్రులే మనమిత్రు లగుదురని మేము లోకముతోపాటు అనుకొంటిమి. కాని, తీరా చూడబోతే, కథ అడ్డము తిరిగినది. మన మిప్పుడు దండెత్తబోయేది పీష్వాను పదభ్రష్టునిజేసిన హోల్కారు మీదికి కాదట! పీష్వాకు మద్దతుచేసి, అతనికోసము అతనితోపాటు, పాపము—తానుగూడ పునహోనద్ద హోల్కారుచేత దెబ్బతిన్న సింధియామీదికట! (ఇదేమి విడ్డూర్యము.) ఈరాజ్యాంగపుచిక్కు లేమియో నాబుర్ర కెక్కలేదు.

కర్నల్ జేమ్సువెల్సు.

* * *

దెబ్బమీద దెబ్బ

ఇంగ్లీషువారు రానిచో ముసల్మానులు హిందువులను నరికి పారవేసేవారని చెప్పు మాట సరికాదు. ముసల్మాను తాకిడినుండి పూర్తిగ కోలుకొనకపూర్వమే ఇంగ్లీషువారు వచ్చి యింకొక దెబ్బకొట్టిరి. ఈ రెండవ దెబ్బవల్ల హిందువులు పూర్తిగ కూలిపోయిరి అసలు హిందువులు యెంత పరాక్రమవంతులో తెలుసుకో గోరినచో, మహమ్మదీయ తాకిడిలచే దుర్బలమొనరింపబడని హిందూరాజ్యమేమైనావుంటే, దానిని చూడవలెను. అట్టిది నేపాళరాజ్యము.

బాబూ శిశిరకుమారఘోష్.

* * *

కాకిగోల

ఏడెనిమిదేళ్ల అనడుకు నేను ఒంటరిగా కూచుని మనస్సును పట్టుకోడానికి ప్రయత్నిస్తున్నాను. ఉచ్ఛ్వాసనిశ్వాసాలు ఉండీ లేకుండా ఉండేస్థితిలో కాకికూత ఒకటి వినబడ్డది. దానితరువాత రెండుమూడుసార్లు మళ్లా వినబడ్డది దాంతో నాప్రయత్నం భగ్నమయింది. టపాకాయలు కాల్చి కాకులను పారదోలదామని వాకట్లోకి వచ్చి మాతునుగదా ఏ చెట్టుమీదా ఒక్క కాకైనా లేదు. పాలేరుమాత్రం కొకట్లే ఉన్నాడు.

వేలూరి శివరామశాస్త్రి.

"లంబాడీ తండాలు"

లంబాడీ తండా అనే మాట మనం వాడుతూవున్నా ఇది ఎలా వచ్చిందో చాలామంది ఎరగరు. పూర్వం మన దేశంలో రైళ్లూ రోడ్లూ లేనికాలంలో ఈ లంబాడీలూ ఇంకా ఇలాంటి కొన్ని జాతులవారూ సరుకులను ఎడ్లమీద వేసుకుని దేశంలో ఒకమూలనుంచి ఇంకోమూలకు తీసుకొని పోయేవారు. ఇలాగ బరువువేసుకొని పోయే వేలకొద్ది ఎడ్లు గల బిడారులను తండాలనే వారు, క్రీ. శ. 1688 - 1668 మధ్య మన దేశంలో ఐదుసార్లు తిరిగిన టెవర్నియర్ అనే ఫ్రెంచి దేశీయుడు ఆ కాలంలో సరుకులు రవాణా రాకపోకల పద్ధతులను గురించి తన గ్రంథంలో వ్రాశాడు.

కంట్లు మనే సంచులజత రెండువైపులకూ వచ్చేటట్లుగా ఎద్దు వీపుమీద వేసి అందులో 15 మణుగుల బరువు వరకూ సరుకులు వేసేవారు. బియ్యము, మొక్కజొన్న, ఉప్పు మోసుకునిపోయే ఎడ్లు ఒకొక్కసారిగా పదిపన్నెండు వేలు ఒకొక్కచోటికి వస్తూవుండడమూ అక్కడ ఆ సరుకులను మార్చుకుంటూ వుండడమూ సర్వసాధరణంగా జరిగేది. వరిపంటమాత్రం పండేచోటికి మొక్కజొన్న, మొక్కజొన్నమాత్రం పండేచోటికి ధాన్యమున్నూ ఉప్పు దొరకని ప్రదేశాలకు ఉప్పూ ఈ ఎడ్లమీద తీసుకుని వెళ్లేవారు. అప్పుడప్పుడు ఒంటెలమీదకూడా సరుకు తీసుకుని వెళ్లేవారు. గాని సాధారణంగా గొప్పవారు సామానులు వెయ్యడానికే ఒంటెల నుపయోగించేవారు. ఇలాగ సరుకులు తీసుకొని పోయే తిన్నని దారులలో సరుకులు మోసే ఎడ్లబిడారులు ఎదురుపడినప్పుడు అవి మెల్లిగా కదిలి అవతలికి పోయేవరకూ బాటసార్లు పోవడానికి వీలుండేది కాదు. ఈ బిడారులు దాటిపోయేసరికి రెండు మూడు రోజులుకూడా పట్టేది. ఈ బిడారులలో ఎడ్లు తోలేవాళ్లు బ్రతికివున్నంత కాలమూ ఆ వృత్తి తప్ప వేరేవృత్తి చేసేవారు కారు. వాళ్లు నిలకడగా కాపురాలుకూడా వుండేవారు కారు. వాళ్ల భార్యాపిల్లలను తమతోనే ఎక్కడికి బడితే అక్కడికి తీసుకొనిపోతూ వుండేవారు. ఈ వృత్తిలో బ్రతికేవాళ్లలో కొందరికి కొద్దిగానో గొప్పగానో స్వంతఎడ్లుకూడా వుండేవి. కొందరికి మూరు ఎడ్లుకూడా వుండేవి. వీళ్లకు ఒక నాయకుడు వుంటూవుండేవాడు. ఒక రాజుకున్నంత పలుకుబడీ దర్జా అతనికి వుండేవి అతని మెడలో ముత్యాలహారంకూడా వుండేది. వీళ్లలోకూడా పట్టుదలలు వుండేవి. మొక్కజొన్న తీసుకునివెళ్లే బిడారు ఉప్పుతీసుకుని వెళ్లే బిడారు ఎదురుపడినప్పుడు ఒకొరికి ఒకరు దారియివ్వక తగాదాలు పడేవారు. ఈ తగాదాలవల్ల వాణిజ్యానికి నష్టము కలుగుతుందని ఒకమాటు ఓతగాదాను మొగలు చక్రవర్తి తీర్చి పత్యతకుచిచ్చి వాణిజ్యాన్ని ప్రోత్సహించినట్లు టెవర్నియరు వ్రాశాడు.

ఈ బిడారులు తీసుకుని వెళ్లే విగ్రహారాధకులలో మానరీలనే నాల్గుజాతులు వుండేవి. ఒకొక్కజాతిలో ఒకలక్షమంది వుండేవారు. వీళ్లు గుడారాలలోనే కాపురాలు వుండేవారు. వాణిజ్యపు సరుకులను ఒక దేశాన్నుంచి ఇంకోదేశానికి తీసుకుని పోవడమే వీరి జీవనం. ఈజాతులలో ధాన్యము తీసుకువెళ్లేవాళ్లు వేరు; మొక్కజొన్న ఉప్పు మొదలైన సరుకులు తీసుకొనివెళ్లేవాళ్లు వేరు. ఒక సరకుపట్టుకొని వెళ్లేవాళ్లు ఇంకో సరుకు తీసుకొని వెళ్లరు. వీళ్ల కట్టు బొట్టు, జుట్టు ప్రత్యేకంగా వుండేవి. వీళ్లకు పురోహితులుకూడా వుండేవాళ్లు. ఇప్పటికీ మన తెలుగుదేశంలో అక్కడక్కడవుండే లంబాడీ లందరూ ఈజాతివాళ్లే. సరుకులు రవాణా చేస్తూవచ్చి దిగబడినవాళ్లే వీళ్లసమూహాలను ఇప్పటికీ లంబాడీ తండాలంటారు. సరుకులు రవాణా చేసేవృత్తి పోయినతరవాత వీళ్లు కృషిలోకి దిగారు.

ఆకాలంలో బళ్లబిడారులు కూడా వుండేవి. కాని యీ బిడారులలో ఒకవంద రెండువందల బళ్లకన్న ఎక్కువ వుండేవి కావు. ప్రతిబండినీ పదిపన్నెండు ఎడ్లు లాగేవి. వీటికి కాపలాగా నలుగురు శిపాయిలుండేవారు. వీరికయ్యేఖర్చు సరుకు కామందు భరించేవాడు. కూడా వచ్చేకాపలా శిపాయిలలో ఇద్దరుబండి ఒరగకుండాబండికి రెండుపక్కలా వున్నబండి తాళ్లను లాగిపట్టుకొని నడుస్తారు. ఆగ్రానుంచిగాని మొగలుసామ్రాజ్యంలోని ఇతరప్రాంతాలనుంచిగాని సూరత్తుకువచ్చే బళ్లు మళ్లీ ఆగ్రాజన బళ్లద్వారా తిరిగి వెళ్లేటప్పుడు బరోడానుంచివచ్చే సన్నని తెల్లసున్నం తీసుకొని రావాలనే నిబంధన ఒకటివున్నది. ఈ సున్నాన్ని పదునుచేసి వుపయోగిస్తే దాని గచ్చు పాలరాయిలాగ గట్టిగానూ నున్నగానూ వుంటుంది. ఆగ్రా మొదలైన పట్నాలలో ఈ సున్నంతోనే చక్కని భవనాలు కట్టేవారు.

హిందూదేశంలో ప్రయాణాలకు గుర్రాలకు బదులు ఎడ్లనే వుపయోగిస్తారు. వారు ప్రయాణాలకు బళ్లుకూడా వుపయోగిస్తారు కాని అవి చాలా తేలికైనవి. చిన్నవి. అందులో ఇద్దరు కూర్చోడానికి వీలుంటుంది గాని సౌఖ్యంకోసం ఒక్కరే కూచుంటారు. వాళ్లకు కావలసిన బట్టలు బిచాణా ఆహారపానీయములు ఆబండికిందనే కట్టుకుంటారు. ఈబళ్లలో కూచోడానికి ఆసనాలూ, కిటికీలను తెరగుడ్డలూ వుంటాయి.

కథలు-గాథలు ★

శ్రీ దిగవల్లి వెంకటశివరావు

అప్పుడు మంచిబండికి ఎడ్లజతకి ఆరువందల రూపాయలకు దొరికేవి. ఈ ఎడ్లు చాలా బలమైనవి. అవి రోజుకు (12 లేక 15 లీగులు) 36 లేక 45 మైళ్లచొప్పున ఆగకుండా 60 రోజులు నడవగలవు. ఒకపూట ప్రయాణం చేసినతరవాత గోధుమపిండి, పంచదార కలిపి వెన్నతో మెదాయించి చేసినరెండువుండలు ఎడ్లకు దాణాగా పెట్టేవారు. సూరత్తునుంచి ఆగ్రాకు 40 రోజుల ప్రయాణం. అందుకు 40 లేక 45 రూపాయలు ఖర్చు అయ్యేవి. సూరత్తునుంచి గోల్కొండకు కూడా అంతే ప్రయాణం. అంతేఖర్చు.

సంపన్నులు సుఖంగా ప్రయాణం చెయ్యడానికి పల్లకీలను వుపయోగించేవారు. ఆ పల్లకీలు ఇప్పటి పెళ్లిపల్లకీలలాగ వుండేవి ఈ పల్లకీబొంగు ఖరీదు (200 క్రవునులు) రూ 500-0-0 లు వుండేది. పల్లకీకి ఒకొక్క పక్క ముగ్గురు బోయీలు మోస్తారు. ఈబోయీలకు నెలకు నాలుగు రూపాయ లిచ్చేవారు. 60 రోజులు దాటిన పెద్దప్రయాణం అయితే, నెల కైదురూపాయ లిచ్చేవారు. బండిలో పోయినా పల్లకీలో ప్రయాణంచేసినా బాటసారులు విల్లమ్ములూ తుపాకులు ధరించిన శిపాయిలను ఇరవై ముప్ఫయిమందిని తీసుకపోవడం అవసరంగా వుండేది. బోయీల కిచ్చినంత జీతమే వీళ్లకూ యిస్తే చాలు. వీళ్లు వంతుల ప్రకారం కాపలాకాస్తూ అప్రమత్తులైవుంటారు. ప్రతిపట్నంలోనూ ఈశిపాయీల ముఠాలకు నాయకు లున్నందువల్ల వీళ్లు చాలా నమ్మకంగా వుంటారు.

హిందూదేశంలో వేడి చాలా ఎక్కువ అయినందువల్ల అలవాటులేనివారు రాత్రిళ్లే ప్రయాణంచేస్తూ పగలు విశ్రాంతి తీసుకుంటారు. బందోబస్తుగలపట్నానికివచ్చినప్పుడు వాళ్లు రాత్రిళ్లు ప్రయాణం చెయ్యాలంటే సూర్యాస్తమయం కాకముందే బస్తీలోనుంచి బయటికి పోవాలి. లేకపోతే "పాటక్కు" తలుపులు తియ్యరు. దొంగతనాలు జరగకుండా రక్షించవలసిన బాధ్యతగల నగరపాలకుడు రాత్రిపడినతరువాత ఎవ్వరినీ కదలనివ్వడు. అది రాజాజ్ఞ అని నిర్బంధిస్తాడు.

వసుమూర్తి కన్నయ్యశెట్టి అండ్ సన్, టెలిఫోన్. 4025. తంతివిలాసం 'GOLDWORKS.'
సీమ కమలములు సవరం బంగారు ఆభరణములు సీమవెండి సామానులు • • •

మదరాసు.




ఆరోగ్యానికి, దారుఢ్యానికి వెన్నెముకే మూలాధారం. శుక్రసంజీవన్ వెన్నెముకలో కలియు నరాలకు, మెదడుకు మంచి గుణమిచ్చును.

ఎంత సంతోషంగా ఉన్నాడు!
యౌవనదశలో మంచి ఆరోగ్యంగా వున్నవారు ఎంత సౌఖ్యంగా వుంటారు! అశ్రద్ధ, దురలవాటులవలననే, చాలామంది ఆరోగ్యం చెడిపోతుంది. జీవశక్తి నశిస్తుంది. శుక్రసంజీవన్ ధాతుపుష్టికి అపూర్వమైన ఆయుర్వేదౌషధము. అతిమదురుగా పనిచేయు ఔషధాహారమిది. మందుకూపకంగా యిది నరాలను బాగుచేసి, బలం పట్టించును. ఇంద్రియనష్టమును అపుతుంది. గుండెకు బలం పట్టునట్లు చేస్తుంది. ఆహారంగా, యిది రక్తాన్ని, అస్థిసారాన్ని వృద్ధిచేస్తుంది. కండరాలను బలపరుస్తుంది. శరీరానికి దారుఢ్యత కలిగించి, జీవశక్తిని చేకూరుస్తుంది.
శుక్రసంజీవన్
యౌవన ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తుంది.

అధ్యక్ష—డాక్టర్ జోగేశ్ చంద్రఘోష్, ఎం. ఏ. ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) లోగడ భగల్‌పూరు కళాశాల రసాయనశాస్త్రోపాధ్యాయులు.

అష్టాంగ లవణ్ జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది. జీవశక్తి తక్కువగా నున్న వారందరికీ, సాధారణంగా, జీర్ణకోశ బాధలు వుంటూనేవుంటై. అందుకని శుక్రసంజీవన్ కొనేటప్పుడు అష్టాంగలవణ్ కూడ కొనుక్కొనండి. అది త్వరలో గుణం కలిగిస్తుంది.

సాధన ఔషధాలయ—ఢక్కా.
ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధముల తయారుచేయువారు.
బ్రాంచీలు, ఏజన్సీలు: ఇండియాలోను, విదేశాలలోను కలవు.
మద్రాసుబ్రాంచి:—17-ఏ, బ్రాడ్వే :: మైసూరుబ్రాంచి:—115, నంకపేట.

ఆంధ్ర, దత్తమండలములకు, నైజాంరాష్ట్రములకు సోల్ ఏజంట్లు:
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్టు,
రేపల్లె (గుంటూరుజిల్లా). అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.
B S A-72.



A.TOSH & SONS: CALCUTTA

Allenburys

అలెనబరీస్‌వారి పేరొందిన సరకులు దొరకటం చాలా కష్టం. కొన్ని యుద్ధకాలంలో అసలు దొరకవు. ఇంతకాలం నమ్మకంగా పనిచేసిన, యీ సరకులు, సదుపాయం యేర్పడిన వెంటనే యథాప్రకారం బాగా సరఫరా యగునని భారతీయులు పూర్తిగా నమ్మవచ్చును.

Allenburys
FOODS · FEEDERS
RUSKS
HALIBORANGE
CASTOR OIL
BYNIN AMARA
Allen & Hanburys Ltd.
(Incorporated in England)
Clive Buildings,
CALCUTTA

ఉచితము
నెలకు రూ. 775/-లు గణించుకోండి
నెలకు రూ. 775/-లు గణించుకోవాలని కుతూహలం వుంటే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకోనండి 6 తులాల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫాన్సీగాజులు, ఒకజత చెవిపోగులు, కొత్తమోస్తరు ఉంగరాలు రెండు శాంపిలుగా పంపబడును ఉచితం:—ఆభరణాలు, ఏజన్సీవరతులు గల క్యాటలాగు ఉచితం. నేడే వ్రాసుకొనండి. A(2-85
THE ALLIED TRADERS,
(A. P.) P. B. 261, Lahore.

బుతుస్రావం ఏకారణంచేత నిలిచిపోయినను “శివసేని” (రిజిష్టర్డు) 6 గంటలలో సరిచేయును. రూ. 2/8. వి. పి. అ. 12
సంతాననిరోధానికి “ఉదయిని” ప్రసిద్ధమైనది. తాత్కాలికం రూ. 2/- శాశ్వతం రూ. 3/8/-
Kaviraj S. K. Chakravorty, F.D.S.
(M. A. V.) Sirajgunj, Bengal.

సంతాన నిరోధం ‘దంపతి-సఖ’ శాశ్వతనిరోధానికి రు 4/4. తాత్కాలికం రు 1/8.
బుతు స్రావం, సుఖప్రసవం—‘యంత్రీ-కేసరి’ యెంతకాలం నుంచైనా, ఏ కారణంచేతనైనా నిలిచిపోయిన బుతుస్రావాన్ని 24 గంటలలో చేకూరుస్తుంది. రు.2/12 చికిత్సకూడా చేయబడును. వి. పి. అ. 12 అధికం.
సత్తువ ‘మదన విలాస రసాయన్’ కోల్పోయిన బలము, జ్ఞాపకశక్తిని, తిరిగి చేకూర్చి క్రొత్త రక్తాన్ని పట్టించును. రు. 2/8 వి. పి. అ. 12 అధికం.
Kaviraj. M. KAVYATIRTHA (A. P.)
70, Cornwallis St., Calcutta.
స్టాకిస్టులు: మిల్లర్ అండ్ మిల్లర్ 1/157 బ్రాడ్వే,మద్రాసు

మెగాస్టోలా జబ్బు, ఎంతకాలంనుండైనా ఏకారణంచేత నిలిచిపోయిన దానికి ప్రశస్తమైన మందు. రూ. 3/-
సిఫిలినో సుఖవంటి సవామేహవ్యాధినైనా త్వరలో శాశ్వతంగా మాన్పును. రక్తశుద్ధిచేయును. రూ. 2/10/- వి. పి. రు 0-12-0
విగరాల్ కోల్పోయిన జీవశక్తిని, దేహబల్యాన్ని నపుంసకత్వాన్ని మతిమరుపును హృదయదౌర్బల్యాన్ని పోగొట్టును. ఇంద్రియదౌర్బల్యాన్ని పోగొట్టి, క్రొత్తరక్తాన్ని పట్టించి సంసారసౌఖ్యాన్ని అనుభవించుటకు కావలసిన బలాన్ని చేకూర్చును. రూ. 2-12-0.
కణస్టిలో ప్రశస్తమైన సంతాననిరోధిని. శాశ్వతము నిలుపుటకు రూ. 4-0-0 తాత్కాలికం. రూ. 2-0-0, వి. పి. అణాలు 12.
HIMALAYAN RESEARCH
LABORATORY,
SIRAJGANJE, :: BENGAL.

మెనోస్ గవర్నమెంటు రిజిష్టర్డు. బుతుస్రావం ఏ కారణంవల్ల నిలిచిపోయినా, 6 గం॥ లలోనరిచేస్తుంది.ఖరీదురు2/8.వి.పి.11అ.ఇంగ్లీషులో వ్రాయుడు. విదేశములకు వి.పి.లు. అంగీకరించబడును.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. 1)
126/2, Hazra Rd., Kalighat.
స్టాకిస్టులు:—అప్పా అండ్ కో, మిన్టుస్ట్రీట్, మద్రాసు.
హరి అండ్ సన్సు, 93 నైనాలుకారు, మద్రాసు.

ఉచితము
స్త్రీల సౌందర్యాన్ని తెలుపగలట్టి అందమైన పోజులలో తీయబడిన, ఫ్రెంచి ఆర్టుఫోటోలు, అ. 10 లు పోస్టుబిళ్లలు పంపువారికి, ఉచితముగా క్యాటలాగుతో పంపబడును. 3(2-109)
PARKASH BOOK DEPOT.
(A.P.M.) 11 Mcleod Road, Lahore.

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

26

ఎవరెవరో యెదురయినారు. ఒకరిద్దరు పలకరించారు ఒకామె అడగబోయి, మన కెందు కని వూరుకుని, అయినా, కారణాల మీద కారణా లూహించుకుంది.

కాని, గోవిందమ్మ యిదేమీ యెరగదు.

పడుచులు విడిచి పెట్టగానే మొగం వంచుకుని నడక సాగించిం దామె. మళ్లీ మొగం యెత్తుకునే టప్పటికి నారమ్మ యిల్లు తగిలింది. సున్నంలో, చివరి చీడీమీద నుంచుని వుంది నారమ్మ.

చూసి యిద్దరూ చిరునవ్వులు నవ్వుకున్నారు.

నారమ్మ చీడీ దిగగా, గోవిందమ్మ ఆమె దగ్గిరికి వెళ్లింది.

“ఇదేమిటి చిన్నీ?” అనడిగింది నారమ్మ వాత్సల్యం సుమ్మరిస్తూ.

మొదట, మళ్లీ, చిరునవ్వు నవ్వి వూరుకుంది గోవిందమ్మ.

తరవాత, వోకమాటటూ మరోమాటిటూ చూసి “గొల్లభామ కనపడింది చెరువు దగ్గిర” అంది మెల్లిగా.

“పలకరించిందా?”

“లేదు”

“నువ్వో?”

“నేనూ పలకరించలేదు; కాని సిగ్గుపడిపోయింది”

“ఎందుకో?”

“తిమ్మన్నకి తనేనంట తెలుసువ్వడం”

నారమ్మ “ఆమా టెందుకు వచ్చిందీ?” అన్నట్టు చూడగా, గోవిందమ్మ, జరిగిందంతా చెప్పింది.

“అవును మరి” అంటూ తల పంకించుకుని “అందచందాలు తెలిసిన పిల్ల, సరససల్లాపాలు చేతయిన భామ, వలచి వలపించగల జాణ, దీనికి సాయం, సుఖమూ ఆనందమూ—ఇవే చూసుకుంటాం దది, అబ్బదమూ తల్లీ?” అనడిగింది నారమ్మ.

గోవిందమ్మ కళ్లు మెరిశాయి.

“అదివరకెలా వున్నా, తనతో స్నేహం చేశాక నిమిషంలో దిద్దెయ్యమా నా కొడుకూ?”

“తిరపతమ్మనీ దిద్దెయ్యగలడా?”

పకా పకా నవ్వుకున్నా రిద్దరూ.

ఒక్క క్షణం తిరపతమ్మని ఆడిపోసుకున్నారు.

“నువ్వెందుకు చేశావూ స్నానం?”

“కోదండమ్మ చేసిందంటగా చీకటుండగానే?”

“అవును, లేకపోతే నాకొడుక్కి పనికొస్తుందా మరి?”

“అందుకే” అన్నట్టు చూసింది గోవిందమ్మ.

చూసి “నీళ్లకి వచ్చి మళ్లీ చెప్పింది. గొల్లభామని చూడగా ముచ్చటయి, అనుకోడం కాదే—మాట్టాడుతూనే—అంతకి ముందే చెరువులో దిగేశాను నేను.”

“నాహూనా, మంచిపని చేశావు. దేవుడు కూడ లేకపోయాడు; గాని అసలే రంభవు నువ్వు. ఆపైని శుచీ శుభ్రమూ నీ కెక్కువ. స్నానం కూడా యిలాగ పొద్దుటే పూచేస్తే నీచక్కదనాని కిక పరిమితి వుంటుందా? పొంగిపోడూ నాకొడుకూ?”

ఇలా అడిగి సాహూతంగా చూసింది నారమ్మ. మురిసిపోయింది, ముడుచుకుపోయింది గోవిందమ్మ.

ఈసమయాన, రొంపటింటి ముసలమ్మ, వెంటె పుచ్చుకుని చెరువుకి బయలుదేరి, ‘గోవిందమ్మ స్నానం చేసిం దెందుకే?’ అనుకుంటూనే గబగబా వెళ్లిపోయింది, బుగ్గలెల్లా దగ్గుకుంటూ.

హఠాత్తుగా జ్ఞాపకం రాగా “తిరపతమ్మ స్నానం చేసిం దన్నోయ్” అంది గోవిందమ్మ.

“తిరపతమ్మ!”

“అవలా కార్లో దిగింది. నే నిలా వచ్చేగాను, నుంచోలేదు”

“దానికీ నీకూ సాపత్యం యేమిటి, మంచిపని చేశావ్”

“మురికి వోడుతుంటూ వచ్చింది”

“దాని బతుకే మురికిబతుకు, పోనిస్తూట్టు!”

“స్నానం చేస్తే శరీరం పరిశుభ్రపడుతుంది; గాని మరి మనస్సో?”

“మహా బాగా చెప్పావు. ఇంతకీ: స్నానమాడీది, వుపవాసాలు చేసీది, నాకొడుకు వేరువిశ్వాసు దాన్ని. నాకు మొత్తపడ్డా నేను—”

“నీ కాళ్లమీద పడుతుం దనుకో”

“ఇదివరకి పడకపోతేనా?... ఏమయినా నీకాలిగోటికి పోల దది, సీత్”

ఇలా అంటూ మొగం పక్కకి తిప్పుకుని రుంజుకుంది నారమ్మ.

తానూ మొగం తిప్పుకుని, మళ్లీ వులికి మళ్లీ కులికింది గోవిందమ్మ.

ఒక్క క్షణం అలా తెరపిమనసుల్లో వుండిపోయిం దామె.

ఆమె మళ్లీ ప్రకృతిలో పడేదాకా వోరకంట చూసి, యేదో చెప్పడానికి తనకేసి తిరిగేటప్పటికి “బరువెక్కుతున్నావు పాపం” అంది నారమ్మ, జాలి నటిస్తూ.

దానికి బదులు చెప్పకుండానే “చెప్పాడా?” అనడిగింది గోవిందమ్మ, చెల్లిస్తూ.

“ఆమనిషి పేరా?”

“ఊ”

“నన్ను బలవంత పెట్టకు పిన్నమ్మా” అంటూ చేతులు పట్టుకున్నాడు నాకొడుకు. నేను మాట్టాడలేకపోయా” నంది నారమ్మ తన అశక్తత కనపరుస్తూ.

ఇది విని “అబద్ధం” అంటూ ముందు మూతిముడుచుకుంది గోవిందమ్మ.

తరవాత “నేను నమ్మ” నంటూ మొగం తిప్పేసుకుంది విసురుగా.

“నే నొప్పుకో” నంటూ మళ్లీ నారమ్మకేసి తిరిగి “నువ్వు నిజంగా పట్టుపడితే చెప్పకుండా వుండగలడా నీకొడుకు? నాకు తెలవ దనుకున్నావా నీ ప్రజ్ఞ? అసలు, నువ్వే సాచేస్తున్నావు. ఇదివరకేమయినా నువ్వు భోజనానికి వచ్చా టప్పటికి తెలుసుకు రావాలి. ఫలహారానికి వచ్చినప్పుడేనా ఆమని పేరో నాకు చెప్పితీరాలి. లేకపోతే నామీద నీకు దయలే దనుకుంటాను. నన్ను మోసం చేస్తున్నా వనుకుంటాను. నీమాట లింకెప్పుడూ నమ్మను. నీతో మాట్టాడనే మాట్టాడను” అంది, చివరికి, బుంగమూతి పెట్టుకుని.

“ముందు ఫలహారం పెడతావు గదా నాకు?”

చెల్లించి చూస్తూ నారమ్మ యిలా అడిగేటప్పటికి పకాల్ పకాల్ మనేసింది గోవిందమ్మ.

కాని, తేరుకుని, ముందుమాట అందుకోకుండానే ఆమె చెయ్యి పట్టుకుని, నారమ్మ “వెర్రితల్లీ! నువ్వింత పట్టుపట్టాలా నాకు చేతయితే! రాచకొమారుడి వంటి మా తిమ్మన్నని అంతగా ఆకర్షించిన మనిషి వుందంటే యీవూరికి గొప్ప కాదూ? ఆ దెవరో తెలుసుకోవా లని నాకు మాత్రం సరదా వుండదూ?”

“ఉంటుంది కనకనే—”

“ఉంది కనకనే నా కీ తిప్పలు. తెలిసిందా ఇంతవుళ్లో—వొక్క నాకూ నీకూ—నీకేం, గువ్వపిట్టలాగ మప్పితంగా తిని సుట్టుగా యింటో కూచున్నావు, తెలుసుకురా అని నన్ను వూళ్లోకి తరుముతున్నావు—”

“తరుముతున్నా నంటే నీకు నామీద దయ—”

“అయ్యో పిచ్చితల్లీ! నీకు మాత్రం నామీద దయ లేకపోతే యీ భారం నామీద పెడతావుటమ్మా? నామీద యెంత నమ్మకమూ లేకపోతే తీర్చమని నన్నీ కోరిక కోరతావమ్మా నువ్వూ?”

“అత్తోయ్! నిన్నే నమ్మాను. నా సుట్టు—”

గోవిందమ్మ కంఠం గద్గదిక మయింది.

అది గ్రహించి నారమ్మ కేటూలన ఆమె చెయ్యి పట్టుకుని “వద్దు, అనుమానపడకు. నీసుట్టు యెప్పటికీ చెడకుండా నాదీ పూచీ. సంసార్లం కామూ? నేను బతికున్నంత కాలమూ నీ కేలోటూ లేదు. కోదండమ్మ లాగ నన్ను నమ్మి నిశ్చింతగా వుండు”

“కోదండమ్మ లాగ—”

“కోదండమ్మ నీలాగే “అదేమి టిదేమి?” టనడిగేది. తప్పు చేసి అయినా తెలుసుకుని దానికి చెప్పేదాన్ని, నీకూ—”

“అత్రం తప్ప వా కేమీ లేదమ్మా”

“నేను మాటలమనిషిని కా, నిదిగో చెబుతున్నాను విను. “ఫలానా” అని తెలవగానే వెళ్లి అమాంతంగా ఆ బంగారుబొమ్మని గుచ్చి కౌగిలించేసుకుంటాను.”

మాస్తూ వింటూ వున్నట్టు నటిస్తూ గోవిందమ్మ యీమాటు నల్లగుండెలో దాచుకుంది.

“నాకొడుకుని దాని చేతిలో కీలుబొమ్మని చేసేస్తాను—”

“నువ్వు చెబితే అలా అయిపోయీవాడు, నువ్వడిగింది చెప్పకుండా యెలా, వుండగలడూ నీకొడుకూ?” అనడిగింది గోవిందమ్మ, తల యెగరవేసుకుంటూ.

నారమ్మ మాట్టాడలేకపోయింది.

అయితే, యెన్నో ఢక్కామొక్కీలు తీసిన మనిషి కనక “ఎంత వెర్రిబాగులదానవే తల్లీ” అంటూ జాలి వుటించి, యీ లోపున వొక తప్పా ఆలోచించుకుని “ఒక్కటాలోచించు పిల్లా” అని గోవిందమ్మ బుజం తట్టుతూ అందుకుంది నారమ్మ.

“ఆమని పేరో తిమ్మన్న నాకు చెబుతా డనుకో”

“అనుకో యేమిటి, తప్పకుండా చెబుతాడు”

“సరే, నేను నీకు చెబుతా ననుకో”

“అనుకోడం కాదు, చెప్పాలి”

“అలాగే; కాని, ఆమనిషి తిమ్మన్నని వొప్పుకో దనుకో”

“ఒప్పుకోకపోతేదానిఖర్మం మనకేం.?”

కళ్లు తిప్పుకుంటూనూ తల యెగరవేసుకుంటూనూ యిలా అడిగి చురుగ్గా చూసింది గోవిందమ్మ.

నోటిలోని మాట నోటిలో వుండగానే “అలా అన్నావుగదా?” అని మళ్లీ అందుకుంది నారమ్మ.

“నేనూ యిలాగే అన్నాను నాకొడుకుతో; కాని నావెర్రితండ్రి నీకు తెలవదు పిన్నమ్మా” అన్నాడు. “కోదండమ్మనే ఆమనిషి నీ యెవరేనా యివాళ రొదట నుంచో పెట్టి “యేందుకో” అంటే కోదండమ్మని కళ్లతో నయినా చూస్తానా?—”

“అయ్యో, డబ్బుకి డబ్బు—వయసుకి వయసు—అందానికి అందం—సరదాకి సరదా—ప్రేమకి ప్రేమ—”

“నిజమే, కాని కన్నే తల్లీ. అంతా కంటిలో వుండే జగత్తు. పోనీ, యింకేమన్నాడో—”

“ఏమన్నా డమ్మా?”

“ఇవాళ గొల్లపిల్లతో స్నేహం చేస్తున్నానంటే నిజమే. అయితే, మన స్నానమనిషిమీదా కనే మాత్రం యిక్కడానూ” అన్నాడు”

ఇది విని పొంగిపోయింది గోవిందమ్మ; కాని అలాంటి దేమీ లేనట్టు నటిస్తూ “పేరు చెప్పమంటే యివన్నీ యెందుకమ్మా?” అనడిగింది.

“అడిగాను. ఈ గొడవంతో నా కెందుకన్నాను. ఇంకోటి కూడా అన్నా నమ్మా”

“ఏమి టది?”

“పేరు చెప్పు, నేను వెళ్లి దాని కాళ్లు పట్టుకుంటాను, దాని కొచూపే లేదో, నీమీదే యిష్టం లేదో—”

“అవునవును, తేల్చేస్తావుగా?”

“ఓహూ”

పెదవులు బిగించుకుని యిలా అంటూ ముందు తల అడ్డంగా వూపుకుంది నారమ్మ. తరవాత, “లాభం లే దనేశాడు” అంది గంభీరంగా చూస్తూ.

“వింతగానే వుంది......ఇంతకీ, అదెంత అందమైన మనిషో?” అంది గోవిందమ్మ.

“ఎంత నాజూకైన మనిష్లో? ఎంత కనికరం లేని మనిషో? దానికళ్లల్లో యేలాంటి మత్తుమం దుందో?” అంది నారమ్మ.

మొగం పక్కకి తిప్పుకుని కులికింది గోవిందమ్మ.

అది కనిపెట్టి “దానికోసం యింకా యెంతమంది నలిగిపోతున్నారో? అసలు, దాని కన్నెవడిమీద వుందో?” అంది నారమ్మ, “మరి కులుకు” అన్నట్టు చురుగ్గా చూస్తూ.

అరవిచ్చివున్న తామరమొగ్గ గభీ మని ముడుచుకుపోయిన ట్టయింది గోవిందమ్మ మొగం.

“బాబోయ్! తిమ్మన్నకూడా యిలా అనుకుంటున్నాడు కాబోసు నేం దారి? ఇన్ని విధాల సూచించినా నేనే ఆమనిషినని నారమ్మత్త గుర్తించలేకపోయిం దేమి చేసునూ?” అని తహతహ లాడిపోయిం దామె.

దానిమీద “ఇప్పుడేనా మించిపోలేదు బాగా పరకాయించుకో. చెట్టుపడికి పోయే యింతవరకూ చెప్పా, వింకొనా? ఆ మనిషి నువ్వు కావనుకో. నువ్వు సాహసించేలోపున అది వొప్పేసుకుంటుం దనుకో. అప్పుడు తిమ్మన్న నీకేసి చూస్తాడా? గొల్లభామ మూడోమనిషిని చేరనిస్తుందా? పడవేం, నారమ్మ కాళ్లమీదా?” అని మనస్సు మళ్లీ తొందర పెట్టింది; కాని “వద్దూ—వద్దూ—లోకు వయిపోతావ్—నువ్వే ఆ మనిషివి కాకపోతే. నారమ్మ కాళ్లమీద పడీది గొల్లభామ కాళ్లమీద పడీది తిమ్మన్న యెలాగా వొప్పుకోడు, ఆలోచించుకో. నీమీద నిరాశ చేసుకున్నాక గొల్లభామా తిరపతమ్మా—యిద్దరయినా రింకా యెంత మందిమీద కన్నేశాడో తిమ్మన్న. కనక, నువ్వే ఆమనిషి వయినా అక్కణ్ణుంచే రానియ్యి రాయబారం. నారమ్మ, తిమ్మన్న సంగతులు నీకు చెప్పినట్టు నీసంగతులు తిమ్మన్నకి చెప్పకపోదులే” అని బుద్ధి, మళ్లీ, అంతకంటే దృఢంగా మందలించింది.

దీంతో, సాహసించలేక గోవిందమ్మ మళ్లీ గుటకలు మింగి వూరుకుంది.

ఈ తపన కూడా గ్రహించేసింది నారమ్మ కాని యేమీ యెరగనట్టు చూస్తూ “ఇంకొక్క వుపాయం వుందే కోడలా” అంది, యెంతో బుర్ర చించుకుని కనిపెట్టినట్టు.

“ఏమి టది?” అనడిగింది గోవిందమ్మ, ఆశగా.

వెంటనే “ఆమని పెవరో అదే గాని, ఆ వుపాయం యేమయితే నీకెందుకూ?” అని తిరగవేసి కొట్టింది నారమ్మ.

కొట్టి “మరిప్పుడు అడ్డుప్రశ్న వెయ్యి” అన్నట్టు యెకారిస్తూ కూడా చూసింది.

ఇది సబబుగానే కనబడింది; గాని, గోవిందమ్మకి, యెకారింపు అన్న ట్టనుమానమే కలగలేదు.

అంచేత “అవునులే” అని వూరుకుందామె.

వారాంతం

శ్రీ యం. యస్. అణేగారు సింహళములో ఇండియా ప్రభుత్వ ప్రతినిధిగా నియమింపబడినారు.

* * *

తాటిబెల్లము ఉత్పత్తి యొక్కువ చెయ్యడాన్ని గూర్చి యస్. నాగభూషణంగారు మూడు మాసాలవరకూ స్పెషలు ఆఫీసరుగా నియమింపబడినారు.

* * *

నాజీలతో సంబంధము ఉంచుకున్న ఫ్రెంచి పాప్యులర్ పార్టీ రద్దుచేయబడిం దని అధికారరీత్యా ప్రకటించబడింది.

* * *

ఒక కొత్త పద్ధతి అవలంబించడానికి జపానుప్రధాని టోజో సింగపూరు చేరాడని జపాను వార్తాసంఘము చెప్పింది.

* * *

ఫీల్డుమార్షల్ గోరింగుకు చాలాజబ్బుగా వుందని తెలుస్తున్నది.

సాహిత్యంలో శబ్దమర్యాదలు

‘సాహిత్యంలో శబ్దం’ అనే విషయాన్ని గురించి చర్చించుటకు ఆలిండియా రేడియో మద్రాసు కేంద్రంవారు గతనెల 27 వ తేదీనాడు జరిపిన సాహిత్య సమ్మేళనంలో పాల్గొన్న ఆర్గురిలో ముగ్గురి ప్రసంగాలను గతవారం పత్రికలో ప్రకటించినాము. మిగిలిన ముగ్గురి ప్రసంగాలనూ ఈదిగువ సంగ్రహంగా ప్రచురిస్తున్నాము.

౪

ఆదివంపసుల ప్రేమానుభూతిలో సహృదయులయిన సాహితీరసికులె శబ్దార్థసామరస్యమును అనుభవించ గలిగినారు. అఖండమును, అమేయమూ అయిన అధ్యాత్మ శబ్దప్రకృతి ఉపాసనవలన గాని గోచరముకాదని దార్శనికు లందరూ అంగీకరించినా సాహిత్యస్పందవారలు మాత్రమే అనన్యదీక్షతో శబ్దమును ఆరాధించారు.

సాహిత్యములోని సామరస్యము శబ్దానుమేయము. రసము లేక ఏదీ ఉండదు.

“నహి రసాదృతే కశ్చిదర్థః ప్రవర్తతే” అని భరతుడు. ఆ రసమె ఆత్మ. అదియె సాహిత్యములో అర్థము. ఆ అర్థమె నివసించి శబ్దముయినది.

* * *

పరా పశ్యంతి మధ్యమా వైఖరులు సాహిత్యములో గూడుకట్టుకొన్నవి. పరాసంవేదనకు పరమావధి. సుప్రయోగమువలనిది సాధకుడు విశ్వప్రక్రియలో మగ్నుడు కావలయును. ఈమగ్నతకు ఎన్ని యేని విశ్వమయ విలాసములు ఉన్నవి. ఈపర్వము తెలిసి శబ్దార్చనము చేసినవె రససంవేదనకు కలుగును. ఈ సాహితీశబ్దమె “కామధుక్” అనుట, అనవలయుట జగత్కృమన.

* * *

రసదృష్టి తగ్గిన కొందరకు వేరుమార్గము గోచరమయినది. శబ్దాలంకారములు ఆదృష్టితో పెంపుపొందినవి. శబ్దైకరసికులు యమకములకూర్చి శబ్దచిత్రముల నిబంధించి మురజముపై ముసలయోసేసి చిత్రముగా విచిత్రముగా చిత్రప్రపంచములో కుస్తీలు పట్టినారు. అది ఒకనాటితృప్తి.

ఆంధ్రుల రచనాశక్తి అసమానము. మొదటినుండి మృదుపద విన్యాసమున మధురిమను జతపరచిన ఆంధ్రులు సాహితీప్రియంభావుకులు. ఆ విశిష్టత కొన్ని తెలుగు పలుకులలో ఉన్నది. మధ్యకాలములో సంస్కృతప్రభావితమయిన ఆంధ్రి మృదుస్వభావ రూపరేఖలను మరచినా నేడు చూపదలచుచున్నది. పండితరాజు సాహితీ శబ్దరచనా పరిష్కారమును చూపుచున్నాడు. అవశ్యము ఉపాదేయము.

తెలుగునాటి పామరులకును వర్ణమ్ములతి సహజము. అది గేయపదములలో తరుణీకంఠములలో మెలగుచునే ఉన్నది. గేయమునకు స్థిరరూపము రాదు. రానక్కరలేదు. అది ఉదాత్తతహొందిన విజ్ఞానప్రదాయి కాగలదు. అప్పటి శబ్దమె సాహిత్యము.

ఇది తెలియని కొందరు శబ్దమర్యాదను ఏవగింతురు. శబ్దములేని అర్థము లోకధర్మి యైన అగునా? వస్తుధర్మి అనదగుకాని శబ్దధర్మి కాదు. అందు ఉదాత్తత లేదు. రాదు. అది ఉన్నప్పుడె శబ్దశోభ. కావున సాహిత్యము పేరు ఏల? తాత్కాలికముగా నెవ్వ చేయునది, రెచ్చగొట్టునది సాహిత్యము పేరిట తిట్టు. కాని శబ్దము కాదు. సాహిత్యశబ్దము అందుకొనువారిని ఆనందపెట్టును.

జమ్ములమడక మాధవరామశర్మ.

౫

ఏ సాహిత్యమయినా కొన్నియంటి దాని ధర్మాలన్నీ సమానాలే. ప్రతిసాహిత్యమూ శబ్దస్వరూపాన్నే తాల్చింది.

సంస్కృతాలంకారికు లెల్లరూ కవిత్వ నిర్వచనంలో ఎన్ని మతాలు లేవదీసినా శబ్దార్థప్రాధాన్య మంగీకరించిరనే యున్నారు.

* * *

శబ్దము వాచక లాక్షణిక వ్యంజకము లని మూడు తెగలు. వాచకం యోగమూలనూ, రూఢిమూలనూ అని రెండువిధాలు. లాక్షణికం కూడా రెండువిధాలు. సంబంధనిబంధన, సామ్యనిబంధన అని. వ్యంజకము మూడురకాలు. శబ్దశక్తిమూలము, అర్థశక్తిమూలము, ఉభయశక్తిమూలము అని. ఈ ఊబిలో దిగబడితే లేవడంకష్టం. వీని వివరణము మానివేసి యీశబ్దాలు మన సాహిత్యానికి కావించిన ప్రయోజనాలు సూచిస్తాను.

తెలుగుశబ్దాల్లో ఏ యితరశబ్దాల్లోనూ లేని సంగీతం వుంది. కోకిలాకంఠ కుహూకుహూరావంలోని మాధుర్యం, విపంచీ తంత్రీమేళనంలోని స్వరప్రస్తార విస్తరణం తెలుగుశబ్దాల్లో గిలకరిస్తే పులకరింపిస్తూ వుంటాయి. అందుకనే పెద్దన్న “గోటమీటు జల్ ప్రమోలలుమంబలెన్ హరువు మొల్లముగావలె” నన్నాడు. అన్నట్టుగానే తెలుగుపద్యాల్లో వీణాతంత్రు లెల్లా కదులుతున్నాయో తిలకించండి.

“చలువగల వెన్నెలల చెలువుకును సౌరభము గలిగినను, సౌరభము చలువయు వలిర్పం, పాలుపెసరు కప్పురపుబలుకులకు గోమలత నెలకొనిన” అని సూరన్న తెలుగుకవిత్వాన్ని వీణపై మీటి చూపించాడు. నిశ్చయంగా తెలుగుశబ్దాల్లో సంగీతం నెలకొన్నదంటాను. కావ్యాల్లో తెలుగు నుడికారానికున్న సంగీతం ఒకెత్తు; జోలపాటల్లోనూ, జానపదగీతాల్లోనూ, మువ్వగోపాల పదాల్లోనూ ఉన్న నుడికారపు సంగీతం ఒకెత్తు.

“ఏడవకు అబ్బాయి ఏడవకు తండ్రి
ఏడిస్తె నీకళ్లు నీలాలు కారు
నీలాలు కారితే నే చూడలేను
పాలైన గారవే బంగారుతండ్రి.”

ఇందులో శబ్దశబ్దము అర్థమే తానయిపోయి, సంగీతమే తానయి, రసమే తానయి, మంకుపట్టి నిద్రపోని పసిపాప చెవులకు రసాయనము, మనస్సుకు తన్మయమూ గొలిపి జోకొట్టుతోంది.

* * *

శబ్దము తరళాతి తరళమైన కోణాలు తేలిన ఒక స్ఫటికపురాయివంటిది. అందుంకే వాచక, లాక్షణిక, వ్యంజకములు బింబిస్తూ వుంటాయి. ఏపాటిద్రష్ట కాపాటి కనిపిస్తాయి. ఏమూలనుండి చూస్తే ఆయా రంగుల మూర్తులు ద్యోతమానాలవుతాయి.

* * *

ఇలా శబ్దకంకణాలు సంగీతప్రధానాలై, వర్ణనాస్పదాలై, రసపోషకాలై, ధ్వనిమూలకాలై ఘలంఘలంరావాలు చెరపుకూవుంటే విన్నాణాల పరికిణీ కుచ్చిళ్లు పారాణికాళ్ల మునివేళ్లపై పారాడుతూవుంటే, పిల్లగాలుల ఊపులో వల్లెదుంపులు పందిరివేస్తూవుంటే, తెలుగుకన్నె తత్సమకన్యలతో కూడిమాడి ఆడే “వానావల్లప్ప” యీనాడే గాని వింటే ఏంలాభం?

పువ్వాడ శేషగిరిరావు.

౬

భాషోత్పత్తినిగూర్చి ఏ సిద్ధాంతాలు ఎలా వాగించినా, భాష సామాజికజీవనంతో పుట్టింది. సామాజికజీవనం లేకపోతే శబ్దంకూడ అవసరంలేదు. కాని ఆనందకామి అయిన మానవునికి సామాజికజీవనం అవసరమైంది. దానితో శబ్దం అవతరించింది.

* * *

శబ్దాన్ని సమాజం నాదంతో నిర్మించుకొన్నది. కొబట్టి నాదానికి ఏశక్తులుంటాయో ఆశక్తులు శబ్దానికీకూడ ఉంటాయి. అయితే నాదాన్ని మనం శబ్దం అనం. అర్థవంతమైన నాదం శబ్దం. అర్థాన్ని దృష్టిలో పెట్టుకొని చూస్తే శబ్దానికి మూడుశక్తు లున్నాయి. 1. అభిధ, 2. లక్షణ, 3. వ్యంజన. ఇవన్నీ కలిసి కలిపితే శబ్దానికి నాలుగుశక్తు లేర్పడుతున్నాయి. ఈసందర్భంలో ఈశబ్దశక్తివల్ల ఏదేది స్ఫురిస్తుందో దానివల్లకలిగే వేదనలుకూడ కలుగుతాయని మనం గుర్తించుకోవాలి. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని శాస్త్రానికీ, సాహిత్యానికీ భేదం చూదాం.

శాస్త్రం కేవలం సత్యాన్ని చూపించటానికి ప్రయత్నిస్తుంది. అందువల్ల శబ్దశక్తులను ఈసత్యప్రతిపాదనకోసం శాస్త్రం వినియోగిస్తుంది. నాదశక్తివల్ల శాస్త్రానికి సహాయకారి కాదు. అందువల్ల శాస్త్రం దీనిని పూర్తిగా పరిహరిస్తుంది. అయితే సంస్కృతభాషలో శాస్త్రాలు శ్లోకాల్లో ఉన్నాయే అంటే అది వేరే ప్రశ్న. ఇక అర్థశక్తుల్నికూడ కేవలం వేదనలను ఎంతవరకు బహిష్కరించటానికి వీలుందో అంతవరకు శాస్త్రం బహిష్కరించి సత్యప్రతిపాదన చేస్తుంది. అందుకనే కామశాస్త్రం వ్యవహారంలో ఉన్న గోప్యాంశ సూచక శబ్దాలను వానక, ప్రత్యేకనామాలతో వ్యవహరిస్తుంది. ఇంగ్లీషుభాష లవిషయములో లాటిన్‌శబ్దాల్ని ఆదరించటం ఇందుకే.

* * *

సాహిత్యం అలా కాదు. హృదయగతవాసనలనుగురించి ఆనందాన్ని పొందింపచేస్తుంది. ఈపని చెయ్యలేకపోతే అది సాహిత్యం కాదు.

* *

శాస్త్రం ఇలా ఇలా నడుచుకొంటే మంచిది, ఇది ఇది శ్రేయస్కరం అని చెబుతుంది. సాహిత్యం అలా కాక హృదయనాళనాళాల్లోకి దూరి మథించి హృదయపరివర్తనం తెస్తుంది. అంటే శాస్త్రం మన స్మృతి విజ్ఞప్తి చేస్తూవుంటే, సాహిత్యం హృదయాన్ని మథించి పరివర్తన తెస్తుంది.

* * *

కవి చెప్పదలుచుకొన్న అనుభూతి ననుసరించి పద్యమో గద్యమో నవలో నాటకమో, కథో నిర్ణయించుకొంటాడు. అలాగే అనుభూతి ఏరసానికి దగ్గరలో ఉందో ఆ రసాన్నే అభివ్యక్తాన్ని చెయ్యటానికి పూనుకుంటాడు రసము కావ్యస్వరూపము తోపాటు శబ్దాలను ఏరుకొంటాడు. ఇవన్నీ విడివిడిగా తీక్ష్ణా కవి చేస్తాడా, కావ్యస్వరూపానికి పదిరోజులు రసానికి ఒక 15 రోజులు, శబ్దాలకు నెలరోజులు తీసికొని తీరిగ్గా ఆలోచించుకుంటాడా, దానివల్ల రసం సాధ్యమౌతుందా? అంటే అది వేరే ప్రశ్న.

* * *

రసాన్నిపట్టి శబ్దాలు నడుస్తూవుంటాయి. మానవుడు శృంగార హాస్యాలకు ఎప్పుడూ సుముఖుడుగా ఉంటాడు. అందువల్ల అభిరుచి, ఆసక్తి రేకెత్తించని విషయాలను చెప్పవలసివచ్చినప్పుడు, కవి ఈరసాలతో స్నిగ్ధంచేస్తాడు.

* * *

శోకించినా మానవుడు పరిహరించుకోవటానికి చూస్తాడు. అందువల్ల కరుణరసాన్ని పోషించేటప్పుడు కవి చాలా తేలిక అయిన కోమలపదాలతో చిత్రిస్తూవుంటాడు. అందువల్ల ఇలాటిఘట్టాల్ల సమాసార్భటి, పదకాఠిన్యము లేక నడుస్తాయి. పదం ఏమాత్రం బెసగరాదు. బెసిగిందా అంతా ధ్వంసమైపోతుంది.

* * *

కాబట్టికవి ఎప్పుడూ తను వాడుతున్న శబ్దాలవల్ల ఏయే వేదనలు కలుగుతున్నాయో, అది రసపోషణకు ఎంతవరకు తోడ్పడుతున్నాయో గమనిస్తూవుంటాడు.

* * *

ఇలా రసాన్నిపట్టి శబ్దం ఉంటూవున్నట్టుగానే కావ్యజాతినిపట్టికూడ శబ్దముంటుంది. కావ్యాలను పెక్కు దృష్టులతో విభజిస్తూవున్నాము. ఒకదృష్టితో దృశ్య శ్రవ్య భేదా లేర్పడుతున్నాయి. మరొకదృష్టితో గద్యకావ్యమనీ, పద్యకావ్యమనీ విభజిస్తున్నాము. ఈవిభజనలో చాలా తికమకలు, అవకతవకలు మొలక లెత్తుతున్నాయి. వీటన్నిటికీ ఇంగ్లీషులోని ‘పోయట్రీ’ అనే పారిభాషికపదం చాలావరకు కారణం.

* * *

శబ్దానికి నాదశక్తి ఒకటి ఉందని ఒప్పుకొన్నాము. పద్యం ఈనాదశక్తినికూడ వాడుతుంది. శబ్దాలకూర్పులో ఉండే లయ తూగు, శబ్దాలంకారం రసానికి కొంత దోహద మిస్తాయి. అయితే ఈఛందస్సు శబ్దాలంకారం రసాభివ్యక్తిలో ఏపాత్రను నిర్వహిస్తాయి? అర్థాన్ని సహకారం చేసి ఇవి రసాభివ్యక్తికి తోడ్పడాలి. అంటే బొటర్ కాన్‌మన్స్ అనే విఘ్నాన్ని తొలగించాలి. అంతవరకే వీటిపాత్ర.

అర్థాన్ని మింగివేసే శబ్ద నాదశక్తి లయ తూగు శయ్య ఎప్పుడూ రసాభివ్యక్తికము కాదు.

కాగా శబ్దం సమాజసిద్ధం. సమాజంతోపాటే యిది పరిణామం చెందుతూవుంటుంది. శాస్త్రగతశబ్దం ప్రకృతిని మార్చటానికి యత్నిస్తూవుంటే, సాహిత్యగతశబ్దం హృదయాన్ని మథించి మార్చటానికి యత్నిస్తుంది. వచనకావ్యం శబ్దంయొక్క అర్థశక్తుల్ని వినియోగించుకొని ఉంటుంది. పద్యం ఈ అర్థశక్తులేకాక, నాదాన్ని కూడ వాడుకొంటూవుంది. ఈవిషయంలోనే పద్యకావ్యం సంగీతంతో చుట్టరికం చేస్తూవుంది.

జి. వి. కృష్ణరావు.

[ఆలిండియా రేడియో మద్రాసువారి అనుమతితో.]

మదనకామేశ్వరలేహ్యం
A WONDER MADAN KAMESWAR LEHYAM P.C.A.V.CO. PERIDEPI
సేహము, నిగ్గు, క, నిస్సత్తువ, శుక్లనష్టము, అనుభోగమును హరించి మిక్కిలి వీర్యవృద్ధిని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు వాడుము. 20 దినములు డబ్బీ రు. 1/12. వి. పి. రు. 0-9-0. క్యాటలాగు ఉచితము.
పి. శి. ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి,(నెల్లూరుజిల్లా)

FREE
Start independent and paying business of your own with little capital, valuable literature free. 9 (2-79)
Monthly Suraj No. 8, Lahore.

MALARIDOL
TRADE MARK
14 దినములలోనే దీర్ఘకాలము నుండి యున్న మలేరియా జ్వరమునుకూడ నివారణ చేయును. ఇందు క్వినైను లేదు.
పిల్లలు, స్త్రీలుకూడ నిరపాయముగా సేవింపవచ్చును.
ఆంధ్ర దక్షిణమండలములకు హోల్ సేల్ ఏజంట్లు:
లివర్ సెట్స్ & కంపెనీ,
తణుకు
JAMBU & CO
MADRAS

నవల]

ఆత్మబలి

[శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

27

ఆన ప్రజ్ఞకి కలిగిన గర్వం కంటే గోవిందమ్మ అమాయికత్వాని కెక్కువ జాలి కలిగింది నారమ్మకి.

తిమ్మన్న కార్యం నిర్వహించవలసిన ఆవశ్యకత, ఆజాలికం తేనూ యెక్కువయింది. దీంతో, చూస్తుండగా, ఆమె ముఖం ప్రసన్నం అయింది.

"ఎలా వచ్చిందో చూశావా?" అంటూ వెంటనే మళ్ళీ అందుకుం దామె.

"ఎప్పుడూ లేంది నువ్వు ముచ్చటపడడం —ఇలా చెబితే అలా వినేనా కొడుకు భిక్షం ముక్కుచోడం—"

"పోనీ నూనే న్తే?" అవడిగింది గోవిందమ్మ, కొంచెం మాపులు చూస్తూ.

"అదేమున్నమాటా?" అని బదులడిగింది నారమ్మ "నిన్ను విడిచిపెడతానా?" అనుకుంటూ.

"దీనివల్ల యెవరికీ గూడా వచ్చేదీ పోయేదీ లేదు కదా, పూరికే విందాం అని సరదా—"

"నీవుద్దేశం యేమయినా కానీ, నేను మాత్రం సాధించితీరతా ని."

"నీప్రక్కమనల అల్లాంటివేం, యెరగనా?"

"లేక పోతే? నువ్వు నువ్వు బాగానే వుంటారు, మధ్య నారమ్మకా అపకీర్తి?"

"అదేమిటమ్మా?"

"అదేమిటమ్మా అంటే? ఇన్నాళ్ళు బతికి ఇంటిక్కైనకాల చచ్చినట్టు—ఇంత ప్రయత్నమూ చేసి చివరికి తెల్ల మొగం వెయ్యనా?"

"నేను చిక్కుల్లో దింపానా పాపం నిన్ను" "చిక్కుల్లో దింపలేదు, పెద్దభారాన్ని చేసి నెత్తిమీద పెట్టుకున్నావు లేకపోతే నన్ను కోరిక రెండుకు కోరుతావా నువ్వు?"

నారమ్మ ఆశ్రీనానం చూసి మాటరాక మురిసిపోయింది గోవిందమ్మ.

"కవక భోజనానికి వచ్చాటప్పటికే లాగేస్తా నా దిహాస్యం. లేస్తూ సాయంత్రం—"

"మూడుగంటలికి ఫలహారాని కెలాగా వస్తావుగా?"

"అవునవును; కనక, వోపికపట్టు. ఏదో బిత్తిరీ చేసి ఆ టక్కులాడి యెవర్తో యివాళ నీకు చెప్పకపోతే నేను నారమ్మని కాను చూసుకో"

పళ్ళు బిగించుకుని, సణుగుతూ నారమ్మ యిలా చెప్పేటప్పటికి, తృప్తి అయినట్టు పైకి "సరే" అని, మొగం పక్కకి తిప్పుకుని "గంటకో మరోగంటకో ఆమనిషి మనదే అని తెలిసిపోతుంది నారమ్మత్తకి. తెలిశాక పరుగుపరుగున వచ్చి "ఎంత నంగనాచివే నువ్వు" అంటూ బుగ్గలు పొడిచి—కావుకావు గట్టిగా కౌగిలించుకుని, దీపాల వేళాటప్పటికే తిమ్మన్నని తెచ్చి మన కాళ్ల మీద పడేస్తుంది......మహా మంచిరోజు కూడాను కాదూ?" అని మనస్సులో అనుకుంటూ మురిసిపోయింది గోవిందమ్మ.

ఆ వాలకం కనిపెట్టి "బాగానే నడిచింది గ్రంథం. ఎలాగైనా పోటీసువాడి పెళ్లాన్ని గదా?" అనుకుని, నారమ్మ "ఇక వస్తామ్మా" అని మమకారం నటిస్తూ వీపు మీద చెయ్యేసి గోవిందమ్మని బయలుదేర తీసింది.

"పెందలాడే వస్తావు కామాల్?" అంటూ ఆమెను సాగించింది గోవిందమ్మ.

ఆమెకేసి చూస్తూ అక్కడే, అలాగే నుంచుని వుంది నారమ్మ.

పదడుగులు వేశాక, తిరిగి చూసి ఆసంగతి తెలుసుకుని "అప్పుడే యేం చూశావు నాకయ్యారం?" అన్న ట్టతివిలాసంగా మళ్లీ అమను సాగించి "యేపాలెమో యేరాజమహేంద్రమో వెళ్లివుంటాడు కనక తిమ్మన్న యీపూటకి దొరక్కపోవచ్చు, ఫలహారాల వేళకి మాత్రం యిద్దరూ కలుసుకుంటారు. అప్పుడు కూడా తిమ్మన్న రాకపోతే గొల్లభామ నడుసుతుంది నారమ్మత్త దానికి తెలవకుండా వుండదు. నారమ్మత్త చెప్పనన్న వుపాయం యిదీ" అని వూహించుకుని "నేను మాటల మనిషిని గా, నిజంగా చెబుతున్నాను విను. "భలానా" అని తెలవగానే వెళ్లి అమాంతంగా అబ్బంగారి బొమ్మని గుచ్చికౌగిలించేసుకుంటూ" అన్న నారమ్మమాట జపించుకుంటూ, నారమ్మని విడిచి వెళ్లలేకుండా వున్నట్టు నడుపు తిరిగి దాకా పదడుగుల కోమారు తిరిగితిరిగి చూస్తూ వెళ్లిపోయింది గోవిందమ్మ.

ఆమె కనపడ్డంతసేపూ ఆమె కేసే చూసి "శ్రీ యిమ్మంవచ్చిన ట్రాఫు, నా అభ్యంతరం తీర్చు; కాని ఫలప్రాప్తం తేలేదాకా నెవ్వూ తిరవాత నేనూను, జ్ఞాపకం వుంచుకో" అనుకుంటూ తలపు కించుకుని యింటోకి చక్కాపోయింది నారమ్మ.

సందు దాటి తన వీధిలో ప్రవేశించాటప్పటికి, గోవిందమ్మకి, ఒక బ్రాహ్మల పిల్ల కనబడింది.

"ఎక్కడికి కమ్మాయిగారూ?" అనడిగింది గోవిందమ్మ.

"పువ్వులకోసం?"

"ఎవరింటికి?"

"మా విశాలాక్షమ్మత్తగారింటికి"

"పువ్వు! తెంపుతా?"

"మా అమ్మ పూజ చేసుకుంటుంది"

ఈ మాట వినగానే గోవిందమ్మ కొకకొత్త భావం కలిగింది.

దాంతో, యింటికి వెళ్లి వెళ్లడంతోటే దించెకించేసి, నూతికి వెళ్లి కాళ్లు కడుక్కుని, నెదిరి నెదిరి పూసివుండిన బంతిపువ్వులు నాలుగూ కోసుకువచ్చి, తిమ్మన్న వుంచి వెళ్లిన పటం దగ్గర కూచుని "తల్లీ! ప్రేమ అంటే యేమిటో నువ్వే యెరుగుదువు. ప్రేమించడం కూడా నువ్వే యెరుగుదువు. ప్రేమించి తపించడమూ, అవతలి మనిషిని కూడా తపింపచెయ్యడమూ నువ్వే యెరుగుదువు. ప్రేమకోసం సకలమూ విడిచి పెట్టెయ్యడమూ, ప్రియుడి అకలువ ప్రేమ సాధించుకోడమూ నీకే చేతవును. ప్రేమ అనుభవించడమూ అనుభవింపచెయ్యడమూ, సుఖించడమూ సుఖింపచెయ్యడమూ, ఆనందించడమూ ఆనందింపచెయ్యడమూ నీకు లీలావిలాసాలు. నీ ప్రేమా నీతృష్ణా, నీదీక్షా నీ సాధనా, నీచాతుర్యమూ నీప్రాగల్భ్యమూ, నీఅనుభవమూ నీఆనందమూ దైవోపహతురాలైన ఆడదానికి వరవళ్లు. ఇన్నాళ్లకి మళ్లీ ఈ యెండుకట్టెలో జీవప్రసారం ప్రారంభం అయింది. మాస్వార్థాసక్తి విడిచిన ప్రేమకి, ఈ జీవితంలో యిదే ప్రారంభం. ఇది దావాగ్ని అయిపోకుండా అమృతంగా మార్చి నన్ను కటాక్షించు. నాకు జీవననిర్వృతి అనుగ్రహించు" అని ప్రార్థిస్తూ ఆ పువ్వులు రాధపాదాలమీద వుంచి, భక్త్యావేశంతో మొక్కరించిందామె.

28

"అప్పుడే పదిగంటలయిందంటే కోడలా" అంటూ వచ్చింది నారమ్మ.

"ఇంకెక్కడికిపోయిందమ్మా పాపం! ఈపాటికే కప్పుడే భోజనం అయిపోయింది నీకు" అని వసుస్తూ, మహారాణికి చేసినట్టు సకలోపచారాలూ చేసింది ఆమెకి గోవిందమ్మ.

ఆదే లోకంగా వుండినట్టు కావడంగా "చెప్పారా?" అని చెల్లిస్తూ గోవిందమ్మ అనగానే "కనపడం దేం?" అని నారమ్మ చేతులు తేలవేసుకోడమూ యీలోపునే అయిపోయింది.

అయినా, యింటో నాయిదా వుండనే వుంది కనక, నారమ్మ పొట్టుకూడా పెట్టుకుంది కనక, సుఖముయకల్పనతో చేసుకుంటూ "యిదొక్కటే-యీకాసంతే" అంటూ కొసరికొసరి యేమిటేమిటో వడ్డించింది గోవిందమ్మ.

"వద్దువద్దం"టూ చేతు లడ్డుపెట్టి "తిన లేను తినలే"నంటూ కంచంమీద వాలి "పడదమ్మా వద్దు" నంటూ కొంగళితి కనపరిచి "ఏమి శాశ్వతం?" అని కళ్లు తేల వేసుకుంటూ కంచంలో పదార్థం పడేటప్పుడు మాత్రం తప్పుకుంటూ, చివరికి, వొక్కటేనా—కసింతేనా దిగబెట్టుకుండా, వడ్డించిన వన్నీ సుష్టుగా భోంచేసింది నారమ్మ.

"విందంటే యిలా వుండాలి. పెడితే యింత శ్రద్ధాభక్తులతోనూ పెట్టాలి. పనిమంది వగలా చెప్పకూడ నన్ను "రా, పో" అంటూ వుంటాను; గాని వొక్కత్తికేనా యీగౌరవమూ యీ ఆదరమూ తెలిస్తేనా? నాలుగు మాటలు కాబోలు, కోడండమ్మ కథనంపి పెట్టింది, యివాళ నువ్వు పెట్టావు నాబంగారుతల్లివి, మూడో చోట యెరగను, అరవై యేళ్లు నిండాయి; గాని యిలాంటి రాజాభోజనం! నువ్వు నాకింత

[6 వ పేజీ చూడుడు]

రీటా

రీటా కురుల్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్తవ్యాధులకు రీటా అమోఘముగా పనిచేయును.

వేనవేలువాడి గుణమును పొందియున్నారు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రతిచోట దొరకును.
వెల సీసా 14 అణాలు.

ఆంధ్ర, తమిళ, కన్నడతారల ప్రశంసలు

ఆంధ్ర తారలు

కన్నాంబ
రీటా నాకు పరిపూర్ణమైన తృప్తి కలిగించినదని తెలుపుటకు మిక్కిలి సంతోషముగానున్నది. అది నిజముగా అమోఘమైనది.

పుష్పవల్లి
నాకు సుమారు ఒక సంవత్సరము నుండి తలవెంట్రుకలు బాగుగ ఊడిపోవుచుండెను. రీటా వాడినప్పటినుండియు తలవెంట్రుకలు రాలుట తగ్గిపోయినది. రీటా నా కురుల సౌందర్యమును కాపాడుటకు బాగుగ పనిచేసినది. ఇది చాల శ్రేష్ఠమైన హెయిర్ టానిక్ అని నా అభిప్రాయము.

సూర్యకుమారి
రీటా మంచి సువాసన కలిగి, వాడినవారికి ఎంతో చల్లదనమును చేకూర్చును ఇకమీదట ఎల్లప్పుడు రీటానే వాడవలెనని నేను ఒక నిశ్చయమునకు వచ్చితిని.

కృష్ణవేణి
నేను రీటా కొంతకాలమునుండి వాడుచున్నాను. రీటా చక్కని సువాసన కలిగి, మనస్సునకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. తలవెంట్రుకలను రాలకుండజేసి, క్రొత్త వెంట్రుకలను పెంచుటకు రీటా సాటిలేని హెయిర్ టానిక్ అని నిస్సందేహముగ చెప్పగలను. విదేశములనుండి వచ్చు హెయిర్ టానిక్లకు రీటా ఏమాత్రం తీసిపోదని నా అభిప్రాయము.

తమిళ తారలు

ఆర్. పద్మ
నా ముఖసౌందర్యమును పెంపొందించే నల్లని, నిడుపాటి వెంట్రుకలకు రీటా హెయిర్ టానిక్ యే కారణము. స్వల్పకాలములోనే నా తలవెంట్రుకలకు రీటా అద్భుతముగ గుణము నిచ్చినది. రీటా నా వెంట్రుకలకు తళతళలాడు నల్లని మెరుగు నిచ్చుటయే గాక, వెంట్రుకలను బాగుగ పెరుగునట్లు చేసినది. శిరోజాభివృద్ధిని కోరు సోదరీమణులకు గట్టి నమ్మకముతో రీటా సిఫారసు చేయగలను.

ఎం. కే. మీనలోచని
రీటా ఉపయోగించుటవలన తలవెంట్రుకలు రాలుట పూర్తిగ నిలచినది. ఇప్పుడు క్రొత్త వెంట్రుకలుకూడ పెరుగుచున్నవి.

పి. లక్ష్మీకాంతం
రీటా ఉపయోగించిన తరువాత నా తలవెంట్రుకలు రాలుట తగ్గి, క్రొత్త వెంట్రుకలు ఒత్తుగ పెరుగుచున్నందులకు చాల సంతోషముగ నున్నది. రీటా అమోఘమైన హెయిర్ టానిక్ అని నా దృఢమైన నమ్మకము.

కన్నడ తారలు

జయలక్ష్మి వరదాచారి
బి. ఏ., (ఆనర్స్.)
నేను రెండు మాసములనుంచి రీటా వాడుచున్నాను. రీటా తలవెంట్రుకలను రాలకుండ చేయుటయేగాక, ఈ కొద్ది కాలములో క్రొత్త వెంట్రుకలను చక్కగ పెంచుటకు ఎంతో తోడ్పడినది. క్రొత్త వెంట్రుకలను పెంచుటలో రీటా అమోఘమైన హెయిర్ టానిక్ అని చెప్పుటకు సందేహము లేదు.

లక్ష్మీబాయి
నేను కొంతకాలము నుండి రీటా ఉపయోగించుచున్నాను. తల వెంట్రుకలను పెంచుటకు రీటా అమోఘముగ పనిచేసినది.

టి. ఎన్. చంద్రమ్మ
రీటా చక్కని సువాసన కలిగియుండుటయే గాక, తల వెంట్రుకలను పెంచుటకు సమర్థమైన దని నిస్సందేహముగ చెప్పగలను.

ఎస్. కే. పద్మావతి
నేను కొలది వారములనుండి రీటా వాడుచున్నాను. రీటా నా శిరోజాభివృద్ధికి అద్భుతముగ పనిచేసినదని తెలుపుటకు చాల సంతోషముగ నున్నది. రీటా ఉత్తమమైన హెయిర్ టానిక్ అని చెప్పగలను.

రీటా హెయిర్ టానిక్

ఉయ్యాల

కాకాసురవధ

కాకాసురవధ రామాయణ యుద్ధమునకు మూలబీజము కాకపోయినను, మిగుల గోహదనుచేసెనని వధింప గడుంగడు విస్మిత జనింపకపోదు. ఆర్యులకు గోవులెంత పూజనీయము లగునో, కోయలకు నవనేల ద్రావిడులకు వాయసములంత పూజనీయములుగా బరిగణింపబడుచుండెను. ద్రావిడలో కంబుకంగు నేటికిని సంకోష్టియందు బితరులు వాయసరూపంబునందురను మూఢవిశ్వాసముతో బిండప్రదానము నొనరించుచుందురు. శ్రీరాము డీసంగతి యెఱుఁగ కెఱింగియో, హిందువులతో బోరాటమునకు మహమ్మదీయులు గోవధఁజేయునట్లు, ద్రావిడులతో గలహింపనెంచి, కాకమును జంపి ద్రావిడక్రోధాగ్నిని రగుల్కొల్పెను—కాకిని జంపినరాముడు కాకాసురుని జంపెననియు, నది సీత స్తనచేలాంచలము దొలగించి, చంచూపుటముతో బాల్కిండ్ల బొడిచెననియు గట్టుకథ కల్పించి వాల్మీకి యీ రక్షప్రపంచమునందు గీర్తిగాంచెను.

త్రిపురనేని రామస్వామిచౌదరి.

* * *

గండం

స్థిరపరిస్థితులందు నూతనపద్ధతుల యవసరముండదు; అంతశ్శక్తులు పైకిరాక అణగియుండును; అప్పుడు సామాన్య ప్రాణులను వృద్ధినొందుచునే యుండును. కాని, నూతన పరిస్థితులు రాగానే, సామాన్య ప్రాణులు నశించిపోయి, అంతశ్శక్తిగలవిభూతిను గండముదాటి పరిసరానురూపము స్వభావము లనొందును.

హెచ్. జి. వెల్సు.

* * *

దిలాసా

మహారాష్ట్రనాయకుల అంతఃకల్లోలములు, పరస్పర యుద్ధములు, యిరుగుపొరుగు వారిపై తాము చేయు పోపిడీలు, తముకున్న దిపోనుందేమో యనుభయములు—ఈగందరగోళములలో పడికొట్టుకొనుచువుంటే మహారాష్ట్రలిక తమ మీదికి రాలేరు గదా యను దిలాసా ఇంగ్లీషువారి కుండెను.

గ్రాంటుడఫ్

* * *

అన్యోన్యాశ్రయం

రైతువకు భూమియందు స్వత్వ మున్నదనుటకు సందేహంలేదు. కాని యీస్వత్వము ఉపాధిసహితము. దొరతనము వారికి భూమియందు స్వత్వమున్నదనుటకు సందేహం లేదు. కాని, యిదియు నుపాధిసహితమే. రైతు స్వత్వమునకు దొరతనమువారి స్వత్వము ఉపాధి. దొరతనమువారి స్వత్వమునకు రైతుస్వత్వము ఉపాధి.

జేమ్సు స్టుఅర్టు మిల్.

* * *

హాస్యాస్పదం

హీవ్లరుదొరగారికి సంస్కృతము తెలియదు. ఆయన మహాభారత మెన్నడును జదివియుండలేదు. బాబు అవినాశచంద్రఘోషను వాతని నీతం దూతకోలగా జేసికొనెను. మహాభారతము ననువాదము చేసియున్నని దొరగా రాయన నడిగిరి. అవినాశబాబు కానిరహస్యప్రియము దనుటకు సందియములేదు. కాశీదాసుని మహాభారతమునుండి కొంతవర కనువాదము చేసియుండెనేమో చెప్పజాలము. కాని, హీవ్లరు దొరగారు విదురుగా చంద్రహాసుల యుపాఖ్యానము మొదలగునవి మూలభారతములోని యంశములని ప్రచారము చేసియున్నారు. మాణిక్యదుని గానమును విని రామాయణ మనుకొని యర్ధచోదన మొనర్చిన వృద్ధుడు తీపంపిచినవునికంటె నెక్కువ హాస్యాస్పదుడు కాడు.

—బంకించంద్ర ఛాటర్జీ.

శిస్తు వసూళ్లలో చిత్రహింసలు

శిస్తు లివ్వలేని రైతులను అధికారులు బాధించే పద్ధతి మన దేశంలో చిరకాలం నుంచీ మొన్న మొన్నటివరకూ బాహాటంగా జరుగుతూవచ్చిన దురాచారం. అనేకరాజాధిరాజుల పరిపాలనలో మహావైభవం అనుభవించిన శ్రీనాథకవి సార్వభౌముడు తన చివరరోజులలో అనగా క్రీస్తుశకం 1437-1440 ప్రాంతంలో పన్నెండు వై కృష్ణా జిల్లాలో బొడ్డుపల్లెను గుత్తకు పుచ్చుకుని వ్యవసాయం చేసి నష్టపడి శిస్తు చెల్లించలేకపోగా అప్పటి ప్రభువులైన ఒడ్డెరాజుల అధికారులు ఆయనను హింసలు పెట్టినట్లు ఈ కింది చాటుపద్యంవల్ల తెలుస్తూవుంది.

సీ॥ కవిరాజుకంఠంబు కౌగిలించెనుగదా
   పురవీధి నెదురెండ పొగడదండ
ఆంధ్రనైషధకర్తయంఘ్రియుగ్మంబున
   దగిలియుండెనుగదా నిగళయుగము
వీరభద్రారెడ్డివిద్వాంసుముంజేత
   వియ్యమందెనుగదా వెదురుగొడియ
సార్వభౌమునిభుజాస్తంభ మెక్కెనుగదా
   నగరివాకిట నుండు నల్లగుండు
కృష్ణవేణమ్మ గొనిపోయె నింతఫలము
బిలబిలాక్షులు దినిపోయె దిలలు పెసలు
బొడ్డుపల్లెను గొడ్డేరి మోసపోతి
సెట్టు చెల్లింతు డంకంబు లేదునాకు॥

"పొగడదండ" యనగా తప్పు చేసినవారి మెడను వేయు నొకతీగు బొండుకొయ్య. (చూడుడు : ప్రభావతీప్రద్యుమ్నం. అ 2 పద్యం 120. పురాణపండ మల్లయ్యశాస్త్రి గారి వ్యాఖ్య)

'నిగళయుగ' మనగా ఏనుకకాలి సంకెల. 'వెదురుగొడియ' యనగా అందలము యొక్క అవయవము. నల్లగుండు అనేది పెద్ద బాయి. శ్రీనాథుణ్ణి ఇలాగ బాధించారో లేదో కాని శిస్తు లివ్వలేనివారిని ఆ కాలంలో ఇలాగ చిత్రహింసలు పెట్టి బాధిస్తూవుండే మాట మాత్రం నిజం. నాగరికులైన ఇంగ్లీషువారి పరిపాలనలో మొన్న మొన్నటివరకూ ఇంతకన్న క్రూరమైన చిత్రహింసలు జరుగుతూ వున్నా యంటే యెప్పుడో ఒడ్డెరాజుల కాలంలో అలాంటివి కొన్ని జరుగుతూ వుండే వంటే ఆశ్చర్యం ఏమిటి?

క్రీ. శ. 1857 లో శిపాయీల మ్యూటినీ అని ఆంగ్లేయులు వ్యవహరించే స్వాతంత్ర్య సమరం జరిగేవరకూ ఇంగ్లీషు వర్తక కంపెనీవారు ఈదేశాన్ని పరిపాలిస్తూ వుండిన కాలంలో రివిన్యూశిస్తులు వసూలు చేయడంలో రివిన్యూ అధికారులూ, నేరాలు ఆచోకీతీయడంలో పోలీసు అధికారులూ కూడా ప్రజలను అనేక చిత్రహింసలు పెట్టి బాధిస్తూ వుండేవారు. ప్రజలు నోరులేనివారైనందువల్లనూ, రాజకీయ పరిజ్ఞానం లేనందువల్ల తమకు జరుగుతూ వున్న అన్యాయాలను గురించి ఎవరికి చెప్పకోవాలో ఎలా చెప్పకోవాలో తెలియక బాధపడుతూ వుండేవారు. గత శతాబ్దంలో ఈ అక్రమాలు మితిమీరిపోయినాయి. చెన్నపట్నంలో బుసనలు చేసే అక్రమాలను అరికట్టసంకోసం పాటుపడుతూ 1844 లో మద్రాసు నేటివు అసోసియేషనకే ప్రజాసంఘాన్ని క్రెసెంటు అనే పత్రికనూ స్థాపించి ప్రజాసేవ చేస్తూవుండిన శ్రీ గాజుల లక్ష్మీనరసు సెట్టిగారు ఈ అన్యాయాలను గురించి కూడా సభలలో తీర్మానాలు చేయించీ ఇంగ్లాండుకు మహజరులంపీ చాలా ఆందోళన చేశారు. అంతట కొంత కదలిక పుట్టింది. డేన్బీ సేమర్ అనే పార్లమెంటుసభ్యుడు 1852 లో ఈ దేశానికి వచ్చి లక్ష్మీనరసుగారికి అతిథిగావుండి దక్షిణజిల్లాలలో పర్యటనంచేసి అక్కడి అధికారులు ప్రజలను పెడుతూవున్న బాధలను చిత్రహింసలను స్వయంగా చూసి ఆశ్చర్యపడి బొండెలు, చిరతలు మొదలైన కొన్ని హింసాసాధనాలను సేకరించి తీసుకొని వెళ్లాడు. 1854 సం॥ జూలై నెలలో ఈ హింసలనిజానిజములను గురించి పార్లమెంటులో ఒక చర్చ జరిగింది. నాగరికప్రభుత్వంలో ఇలాంటి హింసలు జరుగుతున్నాయంటే అక్కడి సభ్యులు నమ్మలేదు. అంతట సేమరుగారు తాను తెచ్చిన హింసాసాధనాలు వారికి చూపించారు. అంతట బోర్డు ఆఫ్ కంట్రోలు అధ్యక్షుడు దీనినిగురించి విచారణ జరిపిస్తానని అన్నాడు. ఆప్రకారం చెన్నపట్నంలో ఒక విచారణసంఘాన్ని నియమించగా వారు సాక్ష్యాలు విచారించి హింసలు జరుగుతూవున్నమాట నిజమేనని 1855 లో ఒక నివేదికను ప్రకటించారు. అంతట ఇలాంటి హింసలు ఇకముందు జరగకూడదని ప్రభుత్వంవారు శాసించారు. మద్రాసు టార్చరు కమిషను (హింసలవిచారణసంఘము) వారి విచారణలో రివిన్యూశిస్తువసూళ్లలో ఈ కిందిహింసలు జరుగుతూవున్నట్లు రుజువు అయింది:—

శిస్తుబాకీ యివ్వలేని మనిషిని మండుతూవున్న ఎండలో నిలబెట్టి వుంచడము; భోజనానికిగాని, దేహబాధ తీర్చుకోవడానికిగాని వెళ్లనివ్వకపోవడము; ఒకచోట ఖైదు చేసి వుంచడము; అతని పశువులను పట్టుకొని ఒక ఇంట్లో పెట్టి మేతను పోనివ్వకపోవడము; ఒక బంట్రోతును కాపాతీవుంచి అతనికి బాకీదారుడుచేతనే రోజుభత్యాలు యిప్పిస్తూ వుండడము; చేతివ్రేళ్లను నిరతలలో నొక్కడము, అనగా రెండుకర్రలను కలిపి

కథలు-గాథలు ★

శ్రీ దిగవల్లి వెంకటశివరావు

ఒకపక్క తాడు కట్టి, ఆకర్రలమధ్య వేళ్లను పెట్టి కర్రలకొనలను నొక్కడము; మనిషి మెడను వంచి కాలి వేళ్లకు అంటదీసి తాడుతోగాని పైబట్టతోగాని బిగించి కట్టడము; రెండుచేతుల వ్రేళ్లను ఒకదానిలో ఒకటిదూర్చి పెంచిఇసకఘోసి చేతులలో నొక్కడము, తొడపాశము పెట్టడము, లెంపకాయలు వెయ్యడము, గుద్దడము, లేక కొరడాతో కొట్టడము; ముందుకు వెనకకు పరుగెత్తించడము; చెవులు ఎక్కతియ్యడము; మోకాళ్లసందున ఇటికలను పెట్టి గొంతుకూర్చోబెట్టడము; మాలవాడినో మాదిగవాడినో పాకీవాడినో వీపుమీద ఎక్కించి కూచోబెట్టడము; ఇద్దరు బాకీదారుల తలలను ఢీకొట్టించడము, లేదా వాళ్ల ఇద్దరిజుట్లు కలిపి వెనకకు కట్టడము; బొండను వెయ్యడము, జుట్టును దున్నపోతుతోకకో గాడిదతోకకో కట్టడము; ఎముకలనో ఇతర అసహ్యకరమైన పదార్థాలనో మెడలో వెయ్యడము; ఒకొక్కప్పుడు ఇతర విధాలైన చిత్రహింసలు పెట్టడముకూడా జరుగుతూ వుండేది.

నేరాలు ఆచోకీ తియ్యడానికీ ఒప్పించడానికీ పోలీసువాళ్లు పెట్టేబాధలు ఇంకా చిత్రంగానూ కఠినంగానూ క్రూరంగానూ వుండేవి. ఉదాహరణానికి: రక్తము ప్రవహించకుండా బాగపెట్టేట్టు జబ్బకుగాని కాలికిగాని చేంతాడును పాముపెనవేసుకున్నట్లు గట్టిగా చుట్టడము, నిసాపాలు పట్టుకొని లేవదీయడము, చేతులు వెనక్కి విరిచికట్టి కొరడాం తీయించడము; ఇనపఖడ్డీలు ఎర్రగా కాల్చి వాతలు పెట్టడం; కుమ్మరపురుగును గాని గులసలపెట్టి దొలిచే ఇంకోపురుగును గాని బొడ్డులోగాని మర్మావయవముల దగ్గరగాని పెట్టికట్టడము; ఉక్కిరిబిక్కిరి అయ్యేవరకూ నూతిలోగాని చెరువులోగాని ముంచిపెత్తడము; వృషణములను నొక్కడము; కర్రలతో కొట్టడము; నిద్రపోనియ్యక పోవడము; సవాణాలతో మాసంలోకి పొడిచి కెలకడము; కంట్లోమిరియపుపొడికాని కారంగాని కొట్టడము, ఇలాంటి చిత్రహింసలు పెడుతూ వుంటే ఒకొక్కప్పుడు అదురదృష్టవంతుడు చచ్చిపోవడంకూడా తటస్థించేదనే సంగతి కూడా రుజువు అయింది. ఆరువందల యేళ్ల కిందట శ్రీనాథుడు వర్ణించిన ఒడ్డెరాజుల పరిపాలనలో జరిగే చిత్రహింసలకీ ఒక శతాబ్దంలోపుగానే ఇంగ్లీషుపరిపాలనలోనే జరిగిన చిత్రహింసలకీ తారతమ్యం చూశారా?



ఆరోగ్యానికి, దారుఢ్యానికి వెన్నెముకే మూలాధారం. శుక్రసంజీవన్ వెన్నెముకలో కలియు నరాలకు, మెదడుకు మంచి గుణమిచ్చును.

ఎంత సంతోషంగా ఉన్నాడు!

యౌవనదశలో మంచి ఆరోగ్యంగా వున్నవారు ఎంత సౌఖ్యంగా వుంటారు! అశ్రద్ధ, దురలవాటులవలననే, చాలామంది ఆరోగ్యం చెడిపోతుంది. జీవశక్తి నశిస్తుంది. శుక్రసంజీవన్ ధాతుపుష్టికి అపూర్వమైన ఆయుర్వేదౌషధము అతిసులువుగా పనిచేయు ఔషధాహారమిది. మందు తాపకంగా యిది నరాలను బాగుచేసి, బలం పట్టించును. ఇంద్రియనష్టమును ఆపుతుంది. గుండెకు బలం పట్టునట్లు చేస్తుంది. ఆహారంగా, యిది రక్తాన్ని, అస్థిసారాన్ని వృద్ధిచేస్తుంది. కండరాలను బలపరుస్తుంది. శరీరానికి దారుఢ్యత కలిగించి, జీవశక్తిని చేకూరుస్తుంది.

శుక్రసంజీవన్
యౌవన ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తుంది.

అధ్యక్షు—డాక్టర్ జోగేశ్ చంద్రఘోష్, ఎం. ఏ. ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) భాగల్పూరు కళాశాల రసాయనశాస్త్రోపాధ్యాయులు.

అష్టాంగ లవణ్ జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది. జీవశక్తి తక్కువగా నున్న వారందరికీ, సాధారణంగా, జీర్ణకోశ బాధలు వుంటూనేవుంటై. అందుకని శుక్రసంజీవన్ వాడేటప్పుడు అష్టాంగలవణ్ కూడా కొనుక్కొనండి. అది త్వరలో గుణం కలిగిస్తుంది.

సాధన ఔషధాలయ—ఢక్కా.
ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధముల తయారుచేయువారు.
బ్రాంచీలు, ఏజన్సీలు : ఇండియాలోను, విదేశాలలోను కలవు.
మద్రాసుబ్రాంచి:—17-5, బ్రాడ్వే :: మైసూరుబ్రాంచి:—115, సంకపేట.

ఆంధ్ర, దత్తమండలములకు, నైజాంరాష్ట్రములకు సోల్ ఏజంట్లు:
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్టు,
రేపల్లె (గుంటూరుజిల్లా). అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.

BSA.72.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

"ఇండియాలో గొప్ప భారతీయ జాయింటు స్టాకు బ్యాంకు" (స్థాపితము:—1911 డిసెంబరు)

అనుమతింపబడిన మూలధనం	రు 3,50,00,000	చెల్లించిన మూలధనం	రు 1,68,13,200
చందావేసిన మూలధనం	రు 3,36,26,400	రిజర్వు తదితర ఫండులు	రు 1,48,32,000

తే 31-12-42 వరకు డిపాజిట్లు మొత్తం రూ. 59,65,34,300
హెడ్డాఫీసు: మహాత్మగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.
ఇండియాలో అంతటా 140 బ్రాంచీలు, పేఆఫీసులు కలవు. మానేజింగు డైరెక్టరు: హెచ్. సి. కాప్టెన్, బి. ఏ.
దక్షిణ యిండియాలోని బ్రాంచీలు:—ఆదోని, అల్లెప్పీ, బెంగుళూరు, బెజవాడ, కొచ్చిన్, కోయంబత్తూరు, డోన్ (ద్రోణాచలం), ఎర్నాకులం, గుంతకల్, కోయిల్‌పట్టి, కర్నూలు, మద్రాసు, మధుర, నంద్యాల, కాలికట్, పొల్లాచ్చి, సేలం, తిరుప్పూరు, త్రిచూరు, తూత్తుకుడి, [illegible], విరుధునగర్, విజయనగరం.
లండన్ ఏజంట్లు:—మెసర్సు. బార్క్లేస్ బ్యాంకు లిమిటెడ్, మెసర్సు. మిడ్లాండ్ బ్యాంకు లిమిటెడ్.
న్యూయార్కు ఏజెంట్లు:—ది గ్యారంటీ ట్రస్టు కంపెనీ ఆఫ్ న్యూయార్కు.
అన్నివిధములగు బ్యాంకింగు వ్యాపారము చేయబడును. వివరములకు వ్రాసి తెలిసికొనుడు.

Cuticura
TALCUM POWDER
FOR THE TOILET
BATH AND NURSERY

శిశువుల చర్మాన్ని
చల్లగాను, పగలకుండాను
వుంచుతుంది.

బిడ్డలకు కూటికూర టాల్కం పౌడరు Cuticura Talcum Powder వాడండి—కోమలమైన చర్మానికి అదే మంచిది.

కూటికూర టాల్కం పౌడరు
CUTICURA TALCUM POWDER

అసమానమైన
రేడియం ఎమెరి



రేడియం ఎమెరి
తగిన గ్రేడ్
గ్రెయినులలో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ సప్లయి చేయబడును. ఇది రైసుమిల్లులు, పిండిమరలు, ఎమెరీ పేపరు, ఎమెరీసుద్ద తయారు చేయుటకు, గ్రైండింగ్ మిల్లు, మోటార్ యిండస్ట్రీ, ఆప్టికల్ యిండస్ట్రీ, యెలెక్ట్రోప్లేటింగ్, వాల్వుగ్రైండింగు మొదలైనవాటికి నుపయోగించును. సోల్ ఏజంట్లు:—

ఆనంద బ్రదర్సు,
మైసూరుబ్యాంక్ బిల్డింగు అవిన్యూరోడ్డు.
బెంగుళూరుసిటీ.

దిగువచోట గూడ దొరకును.
సౌత్ ఇండియా కార్పొరేషను
(మద్రాస్) లిమిటెడ్,
బెజవాడ.

జండు
బాలామృతం

ZANDU
BALAMRIT
BEST TONIC FOR Rickety Children

బలహీనమైన బిడ్డలకు పుష్టియును, బలమును ఆరోగ్యము నిచ్చును.

ధర బుడ్డి 1 కి రు 0-13-0
కేటలాగు కావలసినవారు ఈక్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.
మదరాసు రాజధాని ఏజంట్లు:—
దామోదర్ అండు కంపెనీ,
113 నైనప్పనాయకన్ వీధి, మదరాసు.

జండు కంపెనిఔషధములన్నియు, ఎల్లచోట్లయందు జండు ఏజెంట్లవద్దనే దొరకును.

అంతశ్శుచే
ఆరోగ్యానికి
ప్రథమ సూత్రం
132
ANDREWS
LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్టు
ఆరోగ్యకర పానీయం-బలవర్ధక విరేచనకారి.

యుద్ధ పరిస్థితులవల్ల ఆండ్రూస్ లివర్ సాల్టు ప్రస్తుతం [illegible]

C A T A R A C T
కాటరాక్టు
Degon's EYE-CURE (Regd) యింతకాలము నుండి యున్న కంటి పొరకును యితర కంటిజబ్బులకు గ్యారంటీ అయిన ఔషధం. వేనవేలు దీని గుణాన్ని పొందారు. అపాయకరమైన ఆపరేషను అక్కరలేదు.
బుడ్డి 1-కి రు. 2/- పోస్టేజి అదనం 10/-
KAMALA WORKS,
Panchpota, Bengal.

"లివరెట్స్"
పిల్లల కడుపులో [illegible]

పొగాకుపైరు-సంరక్షణ

శ్రీ వేదాంతం రామమూర్తి

పొగాకు పైరునకు హాని కలిగించు చీడపురుగులు వరి, ప్రత్తిమొదలగు ఇతరపంటలకు పట్టు పురుగులకన్న చాల తక్కువ. ఎక్కైనను నారుమళ్ల దగ్గరనుంచి వర్తకుని చేతులలోనికి, అచ్చటినుండి పారిశ్రామికుని జేరునంతవరకును పొగాకునకు చాలరకములను చీడపురుగులు పట్టును. మన రాజధానియందు 257,000 ఎకరముల భూమిపై పొగాకు పైరగుచున్నది. పారిశ్రామికముగ మనదేశమున ప్రత్తి తరువాత పొగాకు ముఖ్యస్థానమును వహించుచున్నది. ఒకొక్క సంవత్సరమున కొన్ని ప్రాంతములందు చీడపురుగులవలన పొగాకుపైరునకు హాని కలిగి రైతునకు అపారనష్టము సంభవించుచున్నది. పొగాకుపైరునకు హాని కలిగించు పురుగులన్నియును సాధారణముగ ఒకేమాదిరిగ నుండును. కాని కొన్ని ప్రాంతములందు మాత్రము పొగాకుపైరునకు హాని కలిగించు ప్రత్యేకపురుగులు కొలదిగ కనుపించును. పైరునకు హానిచేయు పురుగులను, రెండు రకములుగ విభజించవచ్చును. ఆకులను కొరికి తిను 'ఆకుపురుగులు' (leaf-eating caterpillars)ను, ప్రకాండమునకును, కాయలకును రంధ్రములను పొడుచునట్టి 'తొలచు పురుగుల' మిడతలను 'కొరకు పురుగులు' (biting insects) అందురు. మొక్కలకు ఎట్టి వికారమును,కలిగింనకయే మొక్కనుండి ఆహారరసమును పీల్చునట్టి 'పేను' (plant-lice) మొదలగు పురుగులను 'పీల్చుపురుగులు' (sucking insects) అందురు. ఇవి ఆకులను గాని, ప్రకాండమును గానికొరకవు.

'కొరికు పురుగులు'

లద్దిపురుగు (Tobocco caterpillar):- సర్వసాధారణముగ ఆకును కొరికి తిను పురుగులలో ఇది విరివిగ కనుపించును. పొగాకునకు పట్టు చీడపురుగు లన్నిటిలోనికిని ఇది చాల ముఖ్యమైనది. కొన్ని ప్రాంతములందు పొగాకుపైరునకు ఈపురుగువలన చెప్పనలవిగాని నష్టము కలుగుచున్నది.

లద్దిపురుగు ఆకున కడుగుభాగమున గ్రుడ్లసమూహముల నుంచును. పురుగుయొక్క దేహమునుండి మృదువగు లేతగోధుమ రంగుగల వెంట్రుకలు కొన్నిరాలి గ్రుడ్లసమూహమును కప్పునట్లు ఒకపొరగా చేర్పడును. ఈపొరను మెల్లమెల్లగ తీసివేసినచో మెరయుచుండు పసుపు, ఆకుపచ్చ కలసిన రంగుగల గ్రుడ్లు కనబడును. ఒకొక్క గ్రుడ్లసమూహమునందు 50 మొదలు 300 వరకు గ్రుడ్లు ఉండును. నాలుగయిదు రోజులలో గ్రుడ్ల నుండి నల్లని చిన్నపురుగులు వెలువడును. ఇవి మృదువుగా నుండి ఆకుపైభాగమును తినుట ఉపక్రమించును. సాధారణముగ ఒకే ఆకుమీద ఇట్టి చిన్నచిన్న పురుగులు వందల కొలది గుంపులు గుంపులుగ నుండును. ఇవి రెక్కల పురుగులుగా మారులోపల నాలుగైదు తడవలు చర్మమును విసర్జించును. పురుగు పెద్ద దగుచున్న కొలది దేహపు రంగు లేత ఆకుపచ్చగమారును. అక్కడక్కడ ముదురు రంగుగల మచ్చలుండును. క్రమముగ రంగు ముదురుగోధుమగ మారును. దేహముమీద నల్లని లేక పచ్చని అడ్డుగీరలు, నిలువుగీరలు గూడ నుండును. కొన్నిటిమీద మచ్చలు వరుసలుగ నుండును. పురుగు ఎదుగుచున్న కొలది రంగు రకరకములుగ మారుచుండును. పురుగులు పెద్దవైనతరువాత సమూహములుగ నుండక అవి విడిపోవును. ఆహారమును తీసుకొనుపద్ధతియందు మార్పు కనుపించును. ఇప్పుడు పురుగు పగటివేళ దాగుకొని రాత్రులందుమాత్రమే మొక్కలను తినును. గ్రుడ్డు నుండి బాగుగ ఎదిగినపురుగు వచ్చుటకు షుమారు రొకపదిహేనురోజులు పట్టును. ఇది అంగుళన్నరపొడవు ఉండి, బలిష్ఠముగను, మృదువుగను ఉండును. ఈదశయందు పురుగు మొక్కలను తినుటమాని భూమిలోనికిపోయి మట్టితో చేసిన పెట్టెచే కప్పబడియుండును. ఇది చిన్నపురుగునకును రెక్కలపురుగునకు నుండు మధ్యదశ. ఇప్పు డిది పొట్టిదిగను, ఎరుపుగోధుమకలసినరంగుకలిగియుండి తలవైపు లావుగను తోకవైపు సన్నగను ఉండును. ఈమాదిరిగ భూమిలో పురుగు 12 లేక 13 రోజు లుండును. చివర కిది రెక్కలపురుగుగ మారి భూమిపైకి వచ్చును. రెక్కల పురుగునకు ముదురుగోధుమరంగు రెక్కలుండును. రెండుజతలరెక్కలుండును. పైజతమీద తెల్లనిమచ్చ లుండును. గ్రుడ్డు నుండి రెక్కలపురుగు వచ్చుటకు షుమారు ఒకనెల పట్టును. పొగాకుపైరు ప్రారంభ దశలో నున్నప్పుడు చిన్న పురుగుకలనీ, పైరు ఎదిగినతరువాత రెక్కలపురుగువలన హాని కలుగును.

ఈపురుగు పైరునకు చాలప్రమాదమైనది. తగినజాగ్రత్త తీసుకొననిచో ఒక్కరాత్రిలో కొన్నిఎకరములపొగాకును నాశన మొనరించును.

పొలమునందు ఈ పురుగున్నచో పైరు యొక్క ప్రారంభమందు నారుమళ్ళలో కూడ, ఆకులపై గ్రుడ్ల సమూహములుండును, కొన్ని ఆకులమీద చిన్నచిన్న పురుగులు మెసులుచుండును. అవి ఆకుయొక్క మృదువగుపైభాగమును తినుటవలన ఆకు వివర్ణత జెందును. కొన్ని ఆకులకు చిల్లు లుండును. క్షీణించిన మొక్కలకద్దగాని, అట్టిమొక్కల ఆకులపైగాని తెల్లగనుండు పురుగుల మల పదార్థములు ఉండును. [సశేషము]

వేదాల్లో దేవతలు

౬-ఆదిత్యులు

శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి

అనిమేషచక్షుస్సుతో నందరినీ కాపాడుతూ, జనాన్ని దగ్గరకు చేరుస్తే దేవుడు మిత్రుడు. ఆదిత్యులలో ఒక డితడు. ద్యావాపృథివుల కాధారమిస్తూ, దేవతలను, పంచజనులను పోషిస్తాడు. మిత్రుడు శాసించినట్లుగా సూర్యుడు తనక్రమం దిద్దుకొంటాడు. జాయమానుడైన అగ్ని వరుణుడనీ, సమిధ్యమానుడైన అగ్ని మిత్రుడనీ ఋగ్వేదం చెప్తున్నది. అహరభిమాని మిత్రదైవత మనీ, రాత్ర్యభిమాని వరుణదైవత మనీ సాయణులు వచించిన ఫక్కికి అథర్వవేదంలో (13 3-13, 9-3-18) ఆధారం కనబడుతుంది. మిత్రుడు శ్వేతపశువును, వరుణుడు కృష్ణపశువును తీసికోవాలని తైత్తిరీయసంహితలోను (2-1-7-4), మైత్రాయణీయ సంహితలోనూ కలదు (2-5-7). అవెస్తాలో మిత్రదైవతము సూర్యసంబంధిగానే ఉన్నది. కాంతిని చేకూర్చువా డితడు. సమస్తప్రపంచాన్నీ వీక్షించి సూర్యుడు మానవకృత్యాలను గూర్చి నివేదించటానికి మిత్రావరుణుల నివాసానికి వెళ్తూ ఉంటాడు. వరుణునిగురించి మన కేమీ విస్తారంగా కథలు తెలియకపోవడంచేత, ఇతడు రాత్ర్యభిమానిదేవత ఐనాడు. కాని శతపథబ్రాహ్మణంలో (12-9-2-12)మన ఈప్రపంచం మిత్రదైవతము దనిన్నీ, ద్యులోకం వరుణుని దనిన్నీ చెప్పబడినది.

వీరినతుడు సూర్యుడు. సూర్యుని సందేశం అందచేసేవాడు పూషదేవత. ఉషస్సునూ సూర్యునీ భార్యాభర్తలనీ, మాతాపుత్రు లనీ, సోదరీసోదరు లనీ ఇంకా ఏమేమో భావనావీధిలో కొట్టుకొనిపోతూ, వ్రాసి, వైదికకవులు అత్యుత్తమకవితను మన కందజేశారు. ద్యోదేవత, పరమపురుషుడు ఇతన్ని ఉత్పాదించినారు. వృత్రునిలోనుంచికూడా ఆవిర్భవించినట్లు అథర్వవేదం (4-10 5) చెప్తున్నది. సర్వానికీ ఆధారమైన మహాచైతన్యానికి ఉషస్సు సవితలలాగా ఇతడు కూడా ప్రతినిధే నని చెప్పవచ్చును. లేకపోతే, వైదికకవులకు సూర్యుడుకూడా శుభుడుగానే కనబడలేడు. అదీగాక మిత్రావరుణులచక్షుస్సితడు. ఇంద్రు డితన్ని ఓడించి, ఇతనిచక్రం కాజేశాడు (10.43.5,1 175.4, 4.30 4).

హిరణ్మయదేవత, ధియః ప్రచోదకుడు, జ్ఞానకారకుడు, చైతన్యప్రతినిధియైన దేవత సవిత. సవితృసూర్యులకు గంత్రుగంతవ్యభావమున్నది. సూర్యునిలాగా పూషదైవతం తన తల్లినీ, సోదరినీ—అంటే ఉషస్సును—ప్రేమించినా డని కవులు గడుసుపోకడ త్రొక్కినారు. ఇతడు మార్గదర్శి. సవితృనిచే ప్రేరేపింపబడి జగత్తును పరిశీలించి వస్తాడు. సర్వపోషకుడైన ఇతడు సూర్యుడేనని యాస్కాచార్యులవారి అభిప్రాయము. మరణించినవారి ప్రాణాలను పరలోకానికి తీసికొనివెళ్తా డితడు. పశువులను రక్షించే ఇతనికి,అవెస్తాలోనిమిత్రదైవతానికి చాలాసామ్యమున్నది.మిత్ర, వరుణ, అర్యమణ,అంశ, భగ, ధాతృ, ఇంద్ర, వివస్వతు లను ఎనిమిదిమందిని ఋగ్వేదంలో చెప్పబడ్డ (X.72 8) అదితి కొడుకులైన ఆదిత్యులని తైత్తిరీయబ్రాహ్మణ వాక్యము (1.1 9.1) ఉన్నది. ఋగ్వేదంలో (2.27.1) మిత్ర, అర్యమణ, భగ, వరుణ, దక్ష, అంశ లని ఆర్గురిపేర్లే ఉన్నవి.మార్తాండునితో వీ రెనిమిదిమంది అయినారని ఒకచోట చెప్తూ, మళ్లీ శతపథబ్రాహ్మణం పన్నెండుగురు వీ రన్నది. కాని అవెస్తాలో వరుణుని మూర్తులుగా కనబడే "అమెషాస్పెన్తా"లకు ఆదిత్యులకూ కొంత పోలిక ఉన్నది. ఈ "అమెషాస్పెన్తా"లు అవెస్తాలో ఏడుగురేనని చెప్పబడినది. ఋగ్వేదంలో 2.27.1 లో చెప్పబడిన ఆరుగురు, సూర్యుడు కలిసి ఏడుగురు సరిపోతారు. అథర్వవేదంలో ఆదిత్యులతల్లి వసువులకూతురైన మధుకశ. వీరితల్లి అదితి అని ఋగ్వేదం చెప్తున్నది. ఋగ్వేదంలో సామాన్యంగా దేవతావాచిగా ఆదిత్యశబ్దం ప్రయోగింపబడ్డది.

కేవల నిర్గుణోపాసనకు వరుణు డెలాంటివాడో, అలాంటి స్థానమే అదితికికూడా ఉన్నది. ఈమెకు భౌతికరూపమే లేదు. మిత్ర, వరుణ, అర్యమణులకు, రాజులకు, వీరులకు ఈమె తల్లి. వసువులకూతురు, ఆదిత్యులసోదరి (8.90.15) ఐన ఈమె మరుత్తులకుకూడా తల్లి. ఋతాన్ని పోషిస్తుంది. సర్వము నావరించిన చైతన్యమైన వరుణు డెలా పాశవిమోచనం చేస్తాడో, అలాగే అతని తల్లి అదితికూడాను. అదితి అనేశబ్దవ్యుత్పత్తిలోనే ఆ అర్థమున్నది. ప్రకాశ బిమ్మని ఈమెనుకూడా ఋషులు ప్రార్థించారు.

గోశబ్దానికి ఋగ్వేదంలో కొన్నిచోట్ల సూర్యరశ్మి అనే అర్థం ఉన్నది. గోవు ప్రకాశమనే జ్ఞానానికి ప్రతినిధి అర్థంలో. కొన్నిచోట్ల అదితిని ఈగోవు అనే అర్థంలో వ్రాసినారు."మా గామనాగామదితిం వధిష్ట" (8.90.15) అని ఒకచోట ఉన్నది. వరుణుడు పురుషదైవత మని వ్యవహరించబడినాడు. కాని అతడు కేవలం అద్వైతుల నిర్గుణబ్రహ్మకు వైదికయుగంలో ఉన్న ప్రతినిధి. శాక్తేయుల పరాశక్తికి ఆకాలపు ప్రతినిధి అదితి. ఈమెసంతతి ఆదిత్యులు. ఆదిత్యు లంటే చైతన్యోత్పాదకులు, జ్ఞానప్రచోదకులునైన దేవత లందరూనని చెప్పుకోవాలి. వీరే అజ్ఞానంనుంచి ముక్తినిచ్చేవారు.

"అదితి ర్ద్యౌరదితి రంతరిక్షం"

అనే ఋక్కులో అదితియొక్క రూపాతీతత్వము సువ్యక్తము.

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

మర్యాద చేశావంటే నాకొడుకు కెంత సంతోషిస్తా డనీ? చాలమ్మా చా" లంటూ బ్రహ్మానందపడ్డట్టు కూడా నటించిం దామె.

దానిమీద "నీకు దయ వుండి కనక, కాస్త చేసినా కొండంతలాగ—"అని వుపచారం మాటలు చెప్పబోయింది గోవిందమ్మ; కాని మాట కడ్డంవచ్చి నీకూ నాకూ మధ్య దయే టమ్మా, దయా గియానూ? మనసులు కలిసిపోయాయి మనకి. నన్ను పిలవకుండా వుండలేకపోయావు నువ్వు. రాకుండా వుండలేకపోయాను నేను. చెప్పవద్దూ? లోకంలో-మనవూళ్లోనే గుట్టలు గుట్టలు అందకత్తెలు; కాని నీ వంటి కోడ లెక్కడ దొరుకుతుందీ నాకూ? నేను వాకిట్లో అడుగు పెట్టాటప్పటికి, తిమ్మన్న పంపుతా డని తెలుసు కనక, అంతదూరాన వుండగానే యెదురువచ్చి "వచ్చావా అత్తయ్యా?" అంటూ రెక్క పట్టుకుని గదిలోకి తీసుకు వెళ్లేది కోదండమ్మ. తాను జమీందారురాలు వంటిదనీ నేను బీదదాన్ననీ కాస్తైనా భేదం కనపరిచిదా యెప్పుడేనా? తనపక్కని కూచోబెట్టుకుని మీద చెయ్యేసి మాట్లాడేది. అక్కడికీ వొకనాడు గారెలు చేయించింది; కాని, అవి, నువ్విప్పుడు చేసినట్టు నురగల్లా వున్నాయా, నీలాగ నన్నుప్రాసా సంతదారా చేయించగలిగిందా మరి? అయినా "తిమ్మన్న స్నేహం చేశాక చాలా మారిపోయానంది చాలామాట్లు. మీది వుద్యోగస్థుల పద్ధతి కనక మొదణ్ణుంచీ యెరుగదు వమ్మా నువ్వన్నీని" అని ఆకాశాని కెత్తేసిం దామెని నారమ్మ.

ఇది విన్నంతసేపూ కలకలాడుతూ వుండిన గోవిందమ్మ మొగం, స్విచ్ ఆఫ్ చేశాటప్పటికి మెరుపుప్రవాహం ఆగిపోయి బల్బు వెలవెలపోయేటట్టు, మాట పూర్తి అయేటప్పటికి చిన్నబోయింది.

దాంతో, అన్యవధానంగా అందుకుని "నువ్విలా చేస్తా వనుకోలే దత్తా! కోదండమ్మ గొడవలు విన్నాక, అవుని మెవరో కూడా తెలిస్తే గాని తోచడంలే దమ్మా! మాయచేరగా క్లీపూచే రావాలా బత్తాయిపళ్లకోసం?" అని అనేకవిధాల దేవుళ్లాడిం దామె.

"కబురుమీద కబురు నాలుగు కబుర్లం పాను. ఇంటో లేరంటే నమ్మలేక, యెప్పుడూ యెరగనూ—అయినా, చిట్టితల్లివి—నీకోసం—పనికట్టుకుని వెళ్లాను గొల్లదాని యింటికి. "నేనేం కుండలో పెట్టి మూతేశా ననుకున్నారా అత్తయ్యా?" అంటూ చాలాచాలా నొచ్చుకుంది పాపం అది ఎందుకూ, చివరి కాఫేగా? గంటపనీ, భోజనాని కింటికి రాద్దూ? నీకపన చూడలేకుండా వున్నా, నివాళ తేత్చేస్తా నమ్మ వ్యవహారం, తప్ప" దంటూ గోవిందమ్మ చేతులు పట్టుకుంది నారమ్మ.

అంతటితో ఆ మమకారం ఆపుకోలేనట్టు గోవిందమ్మ భుజం తట్టింది. చుబుకం పుణికింది. ముంగుర్లు ఒదిసవరించి మూర్ధాఘ్రాణం కూడా చేసిం దామె చివరికి.

అంతసేపూ నారమ్మ నానువని పరవశ అయి వుండిపోయింది గోవిందమ్మ.

తరవాత "పడమ్మాళ్లేనా వెళ్లా నీమధ్య తిరుపతమ్మ యింటికి, వొక్కమాటేనా దాన్నిలాగ దగ్గిరికి తీసుకోగలిగానా నేను? పైపై మెరుగులు చూసి భ్రమపడ్డాడు, గాని నాకొడుకు, మొదటే నాతో చెబితే గట్టిగా తూకలేసి వుండనూ వాణ్ణి?" అంది నారమ్మ.

"అవును, తిరపతమ్మ చెప్పేదాకా నీకు తెలవదాయె మరి" అంది గోవిందమ్మ.

తరవాత గొల్లభామ మాట వచ్చింది.

గోవిందమ్మ విన్నకొద్దీ నారమ్మ చమత్కరించి చెప్పింది.

నారమ్మ చెప్పినకొద్దీ గోవిందమ్మ ముచ్చటపడుతూ వింది.

మొత్తాని, కీలాగ, వొంటిగంట దాకా అదీ యిదీ చెప్పి, గోవిందమ్మని లాలించి, లాలించి, బుజ్జగించి బుజ్జగించి, బులిపించి బులిపించి, పూరించి పూరించి, కవ్వించి కవ్వించి, ఆరిచేతికి మూరెడు ఎడంగా వైకుంఠం చూపించి, చివరికి గాలిమేడలో ప్రవేశపెట్టి "మరిపోతా.........అలాగే, మూడు కాకుండానే వస్తాను నాకేం పనీ? లేదు లేదు మరిచిపోతానా యెంతమాటూ? ......నోరు విప్పి యెన్నడూ యేమీ అడిగి యెరగని నాకోడవు,వస్తా కాదూ-చెబుతానన్నాను కాదూ?...తలుపు వేసుకోమ్మ" అంటూ,బయలుదేరి, తేన్పుమీద తేన్పు—గ్రుడన తేన్చుకుంటూ వెళ్లిపోయింది నారమ్మ.

29

మరో పావుగంటకి, వంటిల్లంతా సవరించుకుని, నూద్దగ్గిర కాళ్లూ చేతులూ మొగమూ కడుక్కుని, అద్దం ఎదుట నిలిచి అలకలూ కనుబొమ్మలూ బర్తాగ్రుముడీ దిద్దుకుని మెల్లిగా వాకిట్లోకి వచ్చింది గోవిందమ్మ.

"బల్లమీద కూచుందా" మనుకుంటూనే వీధితలుపు తెరిచింది.

"ఎండలు ముదిరిపోయా" యనుకుంటూనే గడపదాటి చివరి చీడిమీదికి వెళ్లి నుంచుంది.

"ఆకాశం కావిళ్లు కమ్మేసిం దేం చెప్మా? అనుకుంటూనే వీధిపాకంతటూ అటూయిటూ చూసింది.

తూర్పువేపున, రెండు ఫర్లాంగుల దూరాన, సంతపావళ్ల దగ్గిర వొక బస్సు నిలిచి వున్నట్టూ, కొందరెక్కుతూనూ కొందరు దిగుతూనూ అడావిడిపడుతున్నట్టూ, వొక మనిషి పైకెక్కి దింపి సామాను దింపుతూనూ యెక్కించీ సామా నెక్కిస్తూనూ వున్నట్టూ, తరవాత బస్సు బయలుదేరి వెళ్లిపోతున్నట్టూ "పొలో" మంటూ కొందరు పిల్లలు దాని వెంట పడ్డట్టూ కనబడింది.

"ఏం ప్రయాణాలు మామ్మ?" అనుకుంది గోవిందమ్మ.

ఇటు చూడగా, పడమటిపేపున, అర ఫర్లాంగు దూరాన నెత్తిమీద కండువా వేసుకుని వొక పురుషుడు వస్తున్నట్టు కనబడింది.

"ఎంత దర్జాగా నడుస్తున్నా డోలమ్మ వెన్నెట్లో లాగా?" అనుకుంది గోవిందమ్మ.

మళ్లీ తూర్పువేపు చూసింది.

ఎవటి పాకదొడ్లో గంటుపిల్లలు కొట్లాడుకుంటున్న ట్టుయు వొక్కమా టటు చూసింది.

మళ్లీ పడమటివేపు చూసింది. పురుషుడు సమీపించాడు.

నెత్తిమీద నేలంకంకువా అత్తాకోడళ్ల అంచులు మిలమిలా మెరుస్తున్నాయి. చేతిలో బత్తాయిపళ్ల చిక్కం వుంది. శంకించి పరకాయించగా చెమటలు కక్కుకుంటూ తిమ్మన్న.

"బాబోయ్" అని బేజా రయిపోయింది గోవిందమ్మ. ఆమె గుండెలు కొట్టుకున్నాయి. ఎగిరివెళ్లి యింటో నడదా మనుకుంది; గాని కాళ్లల్లో వొణుకుపుట్టి కదల్లేకపోయింది. వెనక్కి తిరిగేనా నుంచుందా మనుకుంది గాని, తిమ్మన్నకికంటే తనకే యెక్కువ చెమటపట్టి కాళ్లు జారిపోతున్నట్టుయి, పక్కవాటుగా అరుగుమీదికి వాలిపోయి మొగం మాత్రం కొంచెం వంచుకోగలిగింది.

కళ్లు మూసుకుందా మనుకుంది; గాని కీ గంట మూడకుండా వుండలేకపోయింది.

తన స్థితి అతనికి తెలవకుండా జాగ్రత్తపడదా మని శరీరం కుంచించుకుంది; గాని వొళ్లు ఝల్లుమని ఆపాదమస్తకమూ పులకలు పేటెత్తాయి.

"నిన్నటిలాగ నేనే పలకరించేస్తా నేమో కొంపతీసి" అనుకుని అంసలిసంధ్యాదరంగా నోరు మూసుకుంది; గాని "అల్లుడా" అని పిలిచినట్లే అయి వులిక్కిపడిపోయింది.

అప్పటికి సరిగా యెదటికివచ్చాడు తిమ్మన్న. ఆమె గుండెలు మళ్లీ దుడుకూ దుడుకూ కొట్టుకున్నాయి.

ఆమె నుంచుని వుండిన చివరిచీడీకీ అతను నడుస్తూ వుండిన వీధిరేఖకీ రెండుమూడు గజాలే యెడం వుంది.

చుట్టుపట్ల యెక్కడా నరసంచారం లేదు సరికదా, యెదటి పాకదొడ్లో పిల్లల కొట్లాట కూడా తగ్గిపోయింది.

దాంతో, ఆ నడివీధి అంతఃపురం లాగా, ఆమిడియెండ కలకత్తాలో కోదండమ్మ అనుభవించిన మెరుపుదీపాల వెలుగులాగా తోచిం దామెకి.

కళ్లల్లో వత్తులు వేసుకుని తాను కాచుకొక్కుచుకుని వుండినట్టూ, ఉండగా వుండగా, తిమ్మన్న తక్కుతూ తారుతూ వచ్చినట్టూ కూడా తోచిం దామెకి.

మొదట ఆనందం పురకలు వేసింది; గాని మళ్లీ అంతలో సిగ్గు ముంచేసింది.

"ఒక్కమాటున దగ్గిరికి వచ్చి, మీద చెయ్యేసి, మొగంమీద మొగంపెట్టి కువకువ లాడతా డేమో?"

"ప్రియా! అని పిలిచేస్తా డేమో?"

"తెలిసిపోయిందిలే" అన్నట్టు సన్నని యీల వేస్తా డేమో?"

"ఓస్! అదంతా సిగ్గు కావోలు" అంటూ వోరచూపులు చూస్తా డేమో?"

"సగం బత్తాయిపళ్లు లోపలికి గిరవాటేస్తా డేమో?","చివరికి మొగ మయినా వొకమాటిలా తిప్పుకుంటా డేమో?"

ఇలా అనుకుంటూ, ముక్కటపడుతూ బెదిరిపోయింది, ముచ్చటపడుతూ యెదురూ చూసిం దామె.

కాని,తిమ్మన్న,అడుగు ముందుకేవేశాడు. పెదిమలు బిగించుకునే వున్నాడు. ఊపిరి బిగపట్టుకునే వున్నాడు. చూపులు దారిమీద లగ్నం చేసుకునే వున్నాడు. బత్తాయిపళ్ల మాట మరిచేపోయాడు. మొగం వంచుకునే వున్నాడు.

చివరికి, అక్కడిదాకా యెలా వచ్చాడో, అక్కణ్ణుంచీ అలాగే వెళ్లిపోయాడు.

ప్రాణా లుగ్గబట్టుకుని, బలవంతాన మెడ తిప్పుకుని, వునూరుమంటూ ఆమె కడకంట మూశాటప్పటి కా యిన్లే దాటేశాడు.



We keep good time!
AND SO DO WE!
WEST END WATCH Co.
BOMBAY CALCUTTA

నమ్మకమైన, శ్రేష్టమగు వెంకీపరు!

గడియారంవలె సరిగా టైము తెలుపవలెను. పంట్లకు పైగా నమ్మకంగా పనిచేయుటకై దానిని మంచి పరికరాలతో, ఖచ్చితంగా తయారుచేయాలి.'వెస్టెండు' వాచీలు అట్లాగే చేయబడ్డవి. అవి ఉపయోగించినంతకాలం అవే బుజువుపర్చుతాయి. వేలకొలది మనుష్యులు సమయ సరైన టైము చూపించు 'వెస్టెండు' గడియారాన్నే వాడుచున్నారు. మీరుకూడ స్వంతంగా ఒకటి వుంచుకోండి.

సెకండస్

క్రోమియం ఎవ్వర్ బ్రయిట్ ఉక్కు ...	రు. 54
రోల్డుగోల్డు ...	రు. 65
9-క్యారట్ సాలిడ్ బంగారం ...	రు. 111

సెకండస్ రెక్టాంగ్యులర్

నికెల్ సిల్వర్ ...	రు. 50
రోల్డుగోల్డు ...	రు. 66

వెస్టెండువాచ్ కంపెనీ
బొంబాయి — కలకత్తా.

అనుభవహోమియోపతివైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము,ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు తేట తెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. రు 0-1-3 మందుతో 100 మంది రోగులకు ఔషధమియ్యవచ్చును. ఇయ్యది హోమియోపతివైద్యకళాశాలలవారి పాఠ్యగ్రంథము.దీనివెల రు.3/-కొలదిప్రతులుమాత్ర మేగలవు. N. B. వచ్చేనెలనుండి పుస్తకము వెల హెచ్చింపబడును.
హోమియోపతి మెడికల్ హాల్, కింతాడకోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

సరస్వతీ పాకెట్ డిక్షనరి

బజారులో నున్న ఈ మాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది చేతనున్నవారికి సాధారణముగా పెద్ద నిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు, ప్రైవేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిగుల ఉపయోగకరము. పాకెట్టు సైజు. గ్లేజు కాగితాలు. 665 పేజీలు. గిల్టుకాలికో. వెల రు 1-8-0.
వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, అని వ్రాసేది.

కల్ప ఔషధాలు యెప్పుడు తప్పిపోవు

అతిమూత్రం, కీళ్లవాతం, ఉబ్బసం, క్షయ, రక్తపుపోటు, అగ్నిమాంద్యం, తదితర అన్నిరకాల స్త్రీలవ్యాధులకు, దీర్ఘవ్యాధులకు, తప్పక గుణమిచ్చును.
ధాతుపుష్టికి స్వయముగా చికిత్సచేయవలసి యున్నది. గుణం కనిపించకపోతే సొమ్ము వాపసుచేస్తాము. నేరుగా సంప్రతించవచ్చును. లేక వ్రాసుకొనవచ్చును.
కల్ప పండిత ఇ. శ్రీనివాసాచారి,
నాగేశ్వరరావురోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు.

సాధారణమైన
పురాతన పద్ధతి.
నూతన శాస్త్రీయ పద్ధతి...
సిరోలిన్ 'రోచ్'
దగ్గు,పడిశమునకు
మేలైన ఔషధము
SIROLIN 'ROCHE'

సూరజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
813, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

నవల]

ఆత్మబలి

[శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

30

కిడుసు పట్టుకుపోయింది గోవిందమ్మ. మొదట నుండీ మున్న కళ్లు తెరవగానే గిర్రున నిండిపోయాయి.

"ఏం, గొప్పగా వుంటా చిట్టితల్లీ? నా రాజా తిమ్మన్న ముద్దులు గులుకుతూ యీ మాటే నువ్వు నిప్పులు కక్కుతూ చూశా కళా లేదేం యిప్పుడూ?" అని పళ్లు పటపటా డిస్తూ వెనకాలే వచ్చి, కోదండమ్మ, వోళ్ళ చరుపు చరిచినట్టు కాగా తల దిమ్మెక్కి కవాచీబల్లమీద కూలబడిపోయిందామె.

ఉడుకు మొత్తనమూ యీర్ష్యా క్రోధమూ శోకమూ దుఃఖమూ వుద్వేగమూ ముప్పిరిగొని వూపేశా యామెని.

దాంతో, చెయ్యిపెట్టి దేవేస్తున్నట్టయి గుండె ఒడమేసుకుంది.

అంధకారం ఆవరిస్తున్నట్టయి కళ్లు గుచ్చేసుకుంది.

గాలిలో యెగిరిపోతున్నట్టయి శరీరం ముడిచేసుకుంది.

అయినా, రెండుమూడు నిమిషాల దాకా ఆమెకి ప్రపంచం తెలవలేదు.

అప్పు డయినా పెర్రిమాపులు చూస్తూ లేచి కూచోబోయింది; గాని నిలవరించుకో లేక మోచేతులమీదికి వాలిపోయింది.

ఈ దౌర్బల్యానికి సాయం వీధిలో జరిగిందంతా కళ్లకి కట్టినట్టు తోచి హృదయం మండుకుపోయింది.

అమనిషి తానే అనుకుంటూ మురిసిన మురిపం అంతానూ—"ఆ మనిషెవరో నాకే చెప్పాడు కాదు చూశావా?" అంటూ నారమ్మ దేవుళ్లాడినకొద్దీ తా ననుభవించిన నిర్భ తానందం అంతానూ—తనమాట తిమ్మన్న నోట అనిపించుకుందామని అమాయికత్వం నటిస్తూ తాను చేసిన టక్కులన్నీనీ—అమనిషి తానే అని తిమ్మన్న నారమ్మకి చెబితే, బుగ్గలు నొక్కుకుంటూ వచ్చి నారమ్మ నిష్ఠురా లాడితే "యేమో నేనే మెరుసునూ? నీమాట మరీ బాగుంది" అంటూ ఆమె నాడించడానికి వేసుకొన్న యెత్తంతానూ ఆమంటలో బుగ్గి అయిపోగా, కతకత లాడిపోయిందామె.

కాని, యీస్థితిలో "ఏం, అయిందా? నామాట విని పస్తాయించావు కనక సరిపోయింది; గాని లేకపోతే "సామ్మా పోయి దిమ్మా పట్టిందన్నట్టు నష్టపడి నవ్వులపాలా అయిపోయి వుందువు, చూశావా మరి?" అని బుద్ధి బోధించగా వెంటనే అందుకుని, "యేమో, యిలాంటి విస్తారం యెక్కడేనా వుందా? ఈమాయయుద్ధం వచ్చి సృష్టిధర్మాలే మారిపోయేటట్టున్నాయి. మొగాడు కదా,—యిప్పుడు కాకపోతే మానె, యిదివరకేనా సంసుపడివున్నాడు కదా—నువ్వే ఆమనిషి కాకపోయినా కులంమనిషివే కదా,—యీ వూళ్లో కల్లా చక్కని మొక్కవు కూడా కదా,—పైగా, నారమ్మ రాయబారం కదా, వినకపోతాడా అనుకున్నాను; గాని యింత కటికిగుండెలవాడని యెవ రెరుగుదురు? కాకపోయినా, యిలా కసిన్ని కాఫీనీళ్లు గొంతుకులో పోసుకొని అలా పొలం వెళ్లాడు కామోసు, తీరా వచ్చాటప్పటి కటు సెత్తి మూడా ఇటు కసాపు మూడానూ. దీనికి సాయం కొరు చెమటలతో చూపు మందగించి — ఇంతకీ, అసలు, నిన్ను చూశాడో లేదో పాపం, యీ మాత్రం దానికే అప్పుడే దేల పోతావేం పసిపిల్ల లాగా? చాల్చాలు లాబాసు" అంటూ మనస్సు సాగతీసుకుంది.

దీందో వలుసంతె ఆశాకిరణం కనపడి కసింత తేరుకుందామె.

ఈ తేరుదలతో "గడుసు పోకడలకు పోక తానే కథ రంపి మనసిచ్చి మసులుకుంది కనక తిమ్మన్న చేతిలో పూలబంతి అయిపోయింది కోదండమ్మ. లేనిపోని సేవలు చెయ్యక తానే కోరి పాదసేవకురాలయిపోయింది కనక తిమ్మన్న చేతిలో చిన్నచూపు అయివుంది గొల్లభామ. మన కలాంటి దుస్థితి యేదీ? మనకి మనం కోరకపోవడం అటుండగా — అతి నాశపడ్డప్పుడేనా సాంతం ఆలోచించగలిగామా మనం? కనక నీ మనకే యీతిన" అని గుర్తు వచ్చిందామెకి.

దీంతో అహంభావం కరిగిపోయి సరళ మయిందామె. ప్రసన్న కూడా అయిపోయింది.

వెంటనే పమిటి సర్దుకుంటూ లేచి కూచుంది; గాని వీధి, గుమ్మంన, రివ్వు మని గాలివిసురు వచ్చి ఉక్కిరిబిక్కిరి కలిగించగా మొగం పక్కకి తిప్పుకుంది.

ఆ ప్రయత్నంగా, గోడమీద సున్నానికొక పక్కగా వున్న పటంమీద పడిందామె చూపు.

అది యిదివర కెన్నోమాట్లు చూసిందే అయినా, యీ స్థితిలో యీ ఆకస్మిక సన్నివేశంవల్ల కొత్త విశిష్టత స్ఫురించి బుద్ధి చమత్కృతం కాగా చకిత అయిందామె.

మధురానగరం వెళ్లడానికప్పుడే రథం యెక్కి కూచున్నాడు కృష్ణుడు.

కెందుచేతులూ పగ్గా లెత్తిపట్టుకుని 'సెలవా' అన్నట్టు వెనక్కి విరగబడి చూస్తున్నాడు సారథి.

మోరలు పైకెత్తుకుని, చెవులు రిక్కించుకుని యెప్పు డెప్పు డన్నట్టు చురుగ్గా చూస్తున్నాయి గుర్రాలు.

కాని కృష్ణుణ్ణి విడవలేక యెందరో గోపికలు వచ్చి చుట్టుకున్నారు. ఇవతలే స్త్రీ రాలకుండా వీధంతా నిండివున్నారు గొల్లభామలు.

దీనికి సాయం, సందిట పట్టుకుని ఒక గోపిక కిందికి దింపేద్దామని ప్రయత్నిస్తోంది. చెయ్యి పట్టుకుని మరో గోపిక దిగలాగుతోంది. కాళ్లు పట్టుకుని మరోగోపిక రథ చక్రం యీడిగిలబడిపోయి వుంది.

పలుగురు గోపికలు రథాని కడ్డంగా నుంచోగా, గుర్రాలు కదలకుండా మరో పలుగురు గోపికలు పగ్గాలు పట్టుకు నుంచున్నారు.

చుట్టూ మూగి వున్న గోపికలు ప్రయాణం సాగనివ్వడానికి వల్లకాదన్నట్టు తీక్ష్ణంగా కొందరూ జాలిగా కొందరూ, బతిమాలుతూ దిగాలుపడిపోయి కొందరూ చూస్తూ నుంచున్నారు.

ఇంతమంది జవరాళ్లింతింత పనులు చేస్తున్నా కృష్ణుడు చలించడం లేదు.

అతని చూపుల్లో నిశ్చలదీక్ష కనపడుతోంది.

వేణుగానం చేసి గృహకృత్యాల్లో మునిగివుండిన గోపికలను యమున వొడ్డుకి ఆకర్షించిన కృష్ణుడేనా యితనన్నట్టున్నాడతగాడు.

అది చూసి ధర్మమే అనుకుంది గోవిందమ్మ.

"ఎంత ప్రేమ వుండినా— ఎంత రసికుడైనా— లోలుడున్నా అయినా బతుకంతా గోపికలతో విలాసక్రీడలతో గడపడమేనా కృష్ణుడికి పని?" అని ప్రశ్నించుకుందామె.

"అయితే మరి తిమ్మన్నమాట?" ఎవరో చెవిలో వూదినట్టయిందీ ప్రశ్న. ఉలిక్కిపడిందామె.

విలాసవసులకోసం తోటాదొడ్డీ డబ్బూ చిక్కనగా వదులుకుని, పిల్లలను పాడు చేసుకుని, బికారి అయిపోవలసిందేనా అతను?

పైగా, తాను తిరస్కరిస్తే నిక్కిన పేనయిపోయివుంటే, మళ్లీ తాను కావాలనుకుంటే చేతులు కట్టుకువచ్చి "దాసోహం" అనవలసిందేనా అతను?

తన యింగితం గుర్తించుకుంటూ కూడా దేమేనా, అతని పరమావధి?

గోవిందమ్మకే అసంభావ్యంగా కనపడిందది.

"తోచినప్పు డెల్లా అతను నీయింటికి వస్తే నువ్వుమాత్రం భరించగలవా? నేని కేనా వేళాపాళా వుండకర్లా?" అని యెవరో అడిగినట్టయింది.

"అమ్మో, కాదూ?" అనుకుంది గోవిందమ్మ.

దీంతో ఆమె యథాస్థితికి వచ్చేసింది.

వెంటనే ప్రణయం మళ్లీ రేకెత్తేసింది.

నారమ్మ శపథం జ్ఞాపకం వచ్చి నున్ని కౌగిలించుకోడాని కామె మీదిమీదికి వస్తున్నట్టూ తోచింది. పొంగిపోయింది గోవిందమ్మ.

"తానే కోరింది కనక తిమ్మన్నని అనుసరించి తిరిగింది కోదండమ్మ, గొల్లభామ కూడా అలాగే చేసింది కనక అలాగే మసులుకుంటోంది. కాని తానే మనసుపడి, తానే తపస్సుచేసి మన అనుగ్రహం సంపాదించుకోడం కనక తిమ్మన్నే మన కనుసన్నల్లో మసులుకుంటూ" డనుకుని గర్వించిందామె. ఆమె మొగం యింతయింది.

తా నెప్పుడేనా కొత్త బెట్టుసరీ చూపిస్తే తిమ్మన్న కాళ్లా వేళ్లా పడతాడు. నారమ్మ కూడా కాళ్లూ కడుపూ పట్టుకని ప్రార్థిస్తుంది.

ఓ! ఏమి సొగసు! ఏమి సుఖము! ఏమి దర్జా!

అయితే, నారమ్మ యిలాంటి గొడవలు చెప్పిం దనీ? అవి తన కెంత వుపయోగిస్తాయనీ?

"కనక, నారమ్మత్త చెయ్యిజారిపోకుండా మానుకోవా" లనుకుందామె. రకరకాల వుపాయాలు తోచాయి. ఎన్నో విధాల ఫలితాలూ స్ఫురించాయి.

వెంటనే వుబ్బెత్తుగా లేచి, వీధి తలుపు వేసేసి, వంటింటోకి వెళ్లిపోయిందామె.

31

"వేడి చల్లారిపోకుండా తానే వస్తుందా, మనం వెళ్లి తీసుకురావాలా?" అనుకుంటూ గోవిందమ్మ వీధి తలుపు తెరిచాటప్పటికి "తలుపు కొట్టడమా, పిలవడమా?" అనుకుంటూ గడప దగ్గరగా నుంచుని వుంది నారమ్మ.

ఇద్దరి కళ్లూ మెరిశాయి.

"నీకోసం రావా లనుకుంటున్నా" నంది గోవిందమ్మ వయ్యారంగా తప్పుకుంటూ.

"అమ్మో-మునిలిదాన్ని చేసి తిప్పి తిప్పి కొట్టావు, రావాలనుకోవు మరి!" అంటూ మురిపించింది నారమ్మ, అనూతంగా ఆమెని దువ్వి కౌగిలించుకుంటూ.

హృదయం ఆనందనిర్భరమూ, మొగం వికాసోజ్జ్వలమూ, కళ్లు దరహసితాలూ కాగా నిలువునా కరిగిపోయింది గోవిందమ్మ.

తాను తిరస్కరిస్తే తిమ్మన్న కిక్కురుమనకుండా తప్పించుకు తిరగడమూ, యాదాలాపంగా పిలిస్తే సవినయంగా వచ్చి పాదరంగా పటం చూసించి వెళ్లిపోడమూ, బత్తాయిపళ్లు పట్టుకుపెడుతూ కన్నెత్తి చూడకపోడమూ, అటు బంగారబొమ్మ వంటి గొల్లభామ సుఖపెడుతూనే వుండినా తనకోసం యిటు తపించిపోతూవుండడమూ —ఇదంతా తన కళ్లయెదట ఫిలిం నడిచినట్టు కంబడగా, పరవశ అయి నారమ్మమీద వాలిన్నీపోయిందామె.

అది చూసి నిష్ఠూరాలు ప్రారంభించింది నారమ్మ.

"ఎంత నంగనాచివే మాతల్లీ! నట్టుగా పసివున్నావు, అమాయకురాలివనుకున్నాను, యెన్ని టక్కులు నేర్చావే మామ్మా!"

గోవిందమ్మ మాట్లాడలేకపోయింది.

మొగమెత్తి చూడనూ లేకపోయింది.

"పదిమంది పకలాళ్లు నాడిస్తున్నాను నేను, నువ్వే నన్నాడించేశావుగదే చిత్రాంగీ! కోదండమ్మ జగజంత అనుకుంటే, నువ్వు దాన్ని మించిపోయావుగదే మాయలాడీ!"

అప్పటికి ప్రకృతిలో పడి "నన్నే అంటావా అత్తా?" అనడిగింది గోవిందమ్మ.

"అనక? ఆమని షెవరో నాకు చెప్పాడు కాడని నాకొడుకు నాడిపోసుకున్నాను మరి నువ్వు? చెల్లించి చెల్లించి నాచేతే వాగించావు గాని "యిలా జరిగిందత్తా" అని వొక్కమాటేనా నాకు చెప్పావా నువ్వు?"

విజయగర్వంతో ముసిముసినవ్వులు నవ్వుకుని వూరుకుంది గోవిందమ్మ.

"అదెవరో చెబుతావా పస్తుపడుకోనా?" అని హఠం చేశాటప్పటికి సుడ్ల నీళ్లు కుక్కుకున్నాడు నాచిట్టితండ్రి. దగ్గరికపట్టుకుని నవ్వని సరిగా చెప్పలేకపోయాడు పెర్రినాయన. వాడి దీనముఖం చూశాటప్పటికి నాకడుపు చెరువయిపోయింది."

గోవిందమ్మకి, హృదయంమీద, ధన్నుమని దెబ్బ పడ్డట్టయింది.

బాష్పప్లుతాలయివున్న ఆమె చూపులు చకితాలయాయి.

దాంతో "అత్తా" అని యెత్తుకుంది; గాని మాట్లాడలేకపోయిందామె.

దానిమీద "ఎంత కనికరం లేనిదానివే కటికిగుండెలదానా! నీకోసం నిద్రాహారాలు మానవలని, చిక్కి, కంప అయిపోయాడు గదే నాకొడుకు, మత్తుమందుల చూపులదానా?" అని మళ్లీ వొక్క విసురు విసిరింది నారమ్మ. [6 వ పేజీ చూడుడు]

మత్స్యన్యాయం

శాశ్వతిషైసలా అనబడు పర్మనెంట్ సెటిల్మెంటు బంగరాష్ట్రరైతులను జమీందారుల కప్పగించినది. కేంద్రప్రభుత్వము బలహీనమైనందున ఆజమీందారులీ రైతులను పీకుకొని తినచుండగా, కాపాడితే కపోయినది. అయినులకులకుంది ప్రజలను పరిపాలించి రక్షించవలసిన పోలీసు న్యాయవిచారణాధికారము ఒక్కొక్క జిల్లాలలో ఒక్కొక్క ఆంగ్లేయాధికారివశము చేయుటవలన పైనుండి క్రిందివరకు బలవంతులు బలహీనులను పీకుకొని తినుచున్నారు.

బి. డబ్ల్యు. నోయిల్.

* * *

గ్రామ బంజరు

భారతదేశపరిపాలన ఆంగ్లేయ పార్లమెంటువారు నిర్వహింపవలసిన యొక ధర్మకర్తృత్వపు బాధ్యతయని పార్లమెంటులో నన్నిపక్షములవారు నంగీకరించుచున్నారు. గాని, కుంఫిణీవారి పరిపాలనగూర్చి పార్లమెంటువా రింతవరకును సరియైన అరుపు ఆజ్ఞలలో నుంచలేదు. ఈభారతదేశము ఆంగ్లేయుల పశువులను మేపుకొనుట కేర్పడిన యొక గ్రామబంజరువలె నుపయోగించుకొనుచున్నారు. అనగా దాని వలన తమకు కావల్సిన లాభమును పొందుటకు మాత్రమే దాని నుపయోగించుచున్నారు.

జాన్ బ్రైట్.

* * *

జాతిసమస్య

అమెరికాలో నల్లరంగు వాడున్నకొలు తెల్లరంగు ఎక్కడు! ఇండియాలో భారతీయ రక్తబిందువు మానవుని తెలుపు చేయలేదు. ప్రత్యేక అనుమతిలేనిది చైనా వాసులు అమెరికన్ రేవులలో అడుగు పెట్టడానికి వీలులేదు! ఇవన్నీ జరుగుతూ ఉన్నంతకాలం 'జాతి' అన్నింటికన్నా ప్రధానమైందని అంగీకరించాలి. ఈజాతి సమస్య అటు ప్రాచ్యదేశాలను, ఇటు పాశ్చాత్య దేశాలను వేరుచేసి రెంటికీమధ్య గోడలు కట్టింది, కలియడాక గాని, సహకారానికిగాని అవకాశం లేకుండా!

పెరల్ బక్.

ఉయ్యాల

ఎప్పుడూ ఇంతే

చర్చిల్ ఎప్పుడూ కరుడుకట్టిన సామ్రాజ్యవాదియే అను విషయము అమెరికాలో గమనింపబడలేదు. భారతదేశంలో ఒకవిధముగ స్వపరిపాలనము ప్రవేశపెట్టుటకు కన్సర్వేటివ్ ప్రభుత్వము తయారుచేసిన ఇండియా బిల్లును ఎంతో పట్టుదలతో ఎదిరించెను. కాని, ఆయన ప్రాతికూల్యం పనిచేయకపోయెను. కన్సర్వేటివులందరిని మించిన కన్సర్వేటివ్ అని దీనివలన ఋజువయ్యెను. యుద్ధపరిస్థితులు ఆయనలో కొంత మార్పు కలిగించినవి గాని, అది సరిపడు నంతమార్పు కాదు. ఇంతలో ఈ యుద్ధావసరములు అట్టి మార్పును కల్గింపగల్గునా యనునది సందేహాస్పదమే. ఇలాంటి దుర్దినములలో ఆయన ప్రదర్శించిన ధైర్యమూ, ఇతరులయందు కల్గించిన విశ్వాసమూ కొనియాడతగినవే. ఈ గుణములు ఆయన భూతకాలపు జీవితము నుండియే వచ్చినవి. ఆ రోజుల్లో బ్రిటన్ ప్రధానమైన పాత్రను నిర్వహింపకల్గినందున ఇప్పుడును అట్లేచేయ కల్గుననుకొనుట పొరపాటు.

బెట్రాండ్ రసెల్.

* * *

వెండెల్ విల్కీ

బొమ్మల్లో కనబడే విల్కీకి, అసలు మనిషికీ చాలా తేడావుంది. మనిషి దిట్టంగా వుంటాడు. ఉక్కుశరీరం, ఎలుగుబంటి ఆరోగ్యం. జ్యోతుల్లాంటికళ్లు. అలసట అనేది అతను ఎరగడు. అతణ్ణి ఎవ్వరూ బుకాయించలేరు, దబాయించలేరు, లొంగదీయలేరు. అతను ఎప్పుడూ గడియారాన్ని చూడినట్లే కన్పించడు. తనతో గడియారం ఉంచుకోడం అరుదు!

రెబెక్కా వెస్టు.

గృహ వైద్యం

ఆయుర్వేద వైద్యుడు

శ్లీపదము (బోదకాలు)

శ్లీపదము అన్ని ఋతువులందు చల్లగనుండు ప్రదేశములందు పారుదలలేని నీరు త్రాగుటవలన జనించునని కొందరును, కొన్ని ప్రదేశములలో నుండిన కూరలు ముఖ్యముగ వంకాయలు తినుటవలన జనించునని సాధారణముగ అభిప్రాయపడుచుందురు కాని, యిది ఒక విశిష్టమైన దోమవల్ల సంభవించును. దోమ కుట్టుటవల్ల శ్లీపదమునకు కారణమైన క్రిమి శరీరములో ప్రవేశించి వృద్ధిపొంది వ్యాధిని జనింపజేయును.

మొదట జ్వరమువచ్చి గజ్జలయందు బిళ్లకట్టి వాపు కనబడును. ఆవాపు క్రమేణ కాళ్లకు దిగును. 3, 4 దినములైన తరువాత జ్వరమువదలి వా తగ్గిపోవును. కొంత కాలము గడచిన తరువాత తిరిగి జ్వరము వచ్చి కాలు వాచి పోటువగైరాలు కలుగును. ఇది 3, 4 దినములలో తగ్గును. ఇటుల తరుచు సంభవించును. ప్రతి పర్యాయము కాలు కొంత లావుపారును. కొంతకాలమగుసరికి కాలు మామూలుకంటె బాగా లావు పారును. జ్వరమువచ్చినపుడు కాలు విసర్పి వచ్చినపుడు ఉండునట్లుగా నె యుండును. కాలు శోథ జనించిన సూదిరిగ కనబడును. కాని నొక్కిన గుంటపడదు. చర్మము గరుకు పారును. మామూలు మృదుత్వ ముండదు. రంగు మారి నల్లగగాని, పాండురంగుగ గాని, పచ్చని రంగుగగాని కనుపడును. వ్యాధిముదిరిన తరువాత కాలిమీద చెదలపుట్టవలె కాయలు పెరుగును. ఈకాయలు పగిలి నీరుకారును గురదయెక్కువగ నుండును. కొంతమందికి కాలుకు గాక, చేతులకు గాని, అండములకుగాని కూడ ఈవ్యాధివచ్చును. ఆ అవయవములకు వచ్చినపుడు గూడ వ్యాధి ఈరీతిగనె యుండును.

ఒకపుడు స్త్రీలకు బాలింతజబ్బుచేసినపుడు కాలు వాచును. కాలువాపు ఆటులనె నిలిచియుండును. ఇదే శ్లీపదముగ పరిణమించును.

జ్వరమువచ్చుట, కాలు వాచి బాధకలుగుట, తగ్గిపోవుట, తిరిగి ఆరీతిగ వచ్చుట మొదలగువాటినిబట్టి వ్యాధి నిర్ణయించవచ్చును.

వ్యాధికి ప్రథమములో చికిత్స చేయవలెను. ముదిరినతరువాత తగ్గదు. నల్ల ఉమ్మెత్తగింజలు నిమ్మపండ్లరసములో 3 దినములు నానబెట్టి, నీడను యెండించి పొడిచేసి దినమునకు 2, 3 గింజలతో మొదలుపెట్టి 10 గింజల ప్రమాణమునకు హెచ్చించవలెను. ఆటుల కొంతకాలము సేవించవలెను. నల్ల ఉమ్మెత్త సమూలము, తెల్లగలిజేరు, తెల్ల ఆవాలు దీనిని వావిలాకురసములో నూరి లేపనముచేయవలెను. పాతబియ్యము, మునగకాయలు, ఆవుసెయ్యి, ఆవుచల్ల, కారముగనుండు వస్తువులు, కాకరకాయ, పొట్లకాయలు తినవలెను.

రాజీనామా

జనరల్ సెక్రటరీయే ఆకాలములో కాంగ్రెసుకు అధిపతి. ఈ నాలుగుసంవత్సరములలోను వీరు [న్యాపతి సుబ్బారావు పంతులుగారు] ఇండియా యావత్తు స్వంత ఖర్చులమీద సంచారంచేసి కాంగ్రెసుకు వివిధరాష్ట్రములనుండి రావలసిన ధనమును వసూలు చేయుచుండిరి. 17 వ సంవత్సరములో సి. పి. రామస్వామయ్యరుగారిని హోమురూలు లీగులో పనిచేసిన కారణమున బిసెంటమ్మగారు ప్రధాన కార్యదర్శిగ ఏర్పాటు చేసుకొను తలంపుతో యిద్దరు సెక్రటరీలన్నెల్ల ముగ్గురు సెక్రటరీలను చేయించి పంతులుగారిని నామకః వుంచుటచేత వీరు సర్వాధికారములను మరొకరికి ఎప్పుడైతే యిప్పించ నుద్దేశించెనో వెంటనే తన పదవికి రాజీనామానిచ్చి వారియొక్క, ఆంధ్రదేశముయొక్క, భారతదేశము యొక్క యీ గౌరవమును నిలిపిన ధీరుడు.

భో. పట్టాభిసీతారామయ్య.

వారాంతం

రామెల్ సేనాని హిట్లరు యుద్ధసంఘసభకు హాజరై, గ్రీసుకు వెళ్లాడని తెలుస్తున్నది.

* * *

ఆచార్య ధన్వాలీగారు, స్వర్గీయ జమ్నాలాల్ బజాజ్ గారి భార్య జానకీబాయిగారూ మరికొందరు ఈ 21 సాయంత్రం వార్ధానుంచి చునారుకు బయలుదేరారు.

* * *

కవిరాజహంసలు వేంకటపార్వతీశ్వర కవుల షష్టిపూర్తి మహోత్సవం రాజమండ్రిలో జరపడానికి కొందరు సాహిత్యాభిమానులు ప్రయత్నిస్తున్నారు.

* * *

శ్రీ వాశం రామలింగయ్యగారు ఈ 19వ రాజమండ్రిలో పరమపదించారు. వీరు దానకర్ణులు

* *

జపానుతో యుద్ధం 1949 సం|| వరకూ జరుగుతుందని అమెరికా సం|| రా|| నౌకాదళం తెలుస్తున్నట్లు అడ్మిరల్ ఫ్రెడ్రిక్ హారన్ గారు సూచించారు.

కథలు-గాథలు ★ శ్రీ దిగవల్లి వెంకటశివరావు

"దేవసేను"ని భారతవర్ష యాత్ర

పాల్ డ్యూసెన్ అనే ఆయన జర్మనీదేశపు విద్వాంసుడు. ఆయన కీల్ విశ్వవిద్యాలయంలో సంస్కృత పండితుడుగా వుండేవాడు. ఈయన గొప్ప తత్వశాస్త్రవేత్త. ఆయనకు వేదశాస్త్ర పురాణేతిహాసాలు, కావ్యాలు కరతలామలకాలు. వేదాంతము ఆయనకు కొట్టినపిండి. సంస్కృతం ధారాళంగా మాట్లాడేవాడు.

సంస్కృత వాఙ్మయంలోని ప్రకృతి సౌందర్య స్వభావవర్ణనలు చూసి ముగ్ధుడై భారతదేశాన్ని చూడాలని సంకల్పించి ఆయన తనభార్యతో కలిసి 1892 సం|| అక్టోబరులో బయలుదేరి హిందూదేశానికి వచ్చి, కాశ్మీరం మొదలు కన్యాకుమారివరకూ దేశమంతా ఆరునెలలు తిరిగిచూశాడు. ఇక్కడి పర్వతాలను నదులను చూసి సంస్కృత వాఙ్మయంలోని వర్ణనలు జ్ఞాపకం తెచ్చుకొని పరవశుడయ్యేవాడు. ఇక్కడిపండితులతో సంస్కృతంలో సంభాషించేవాడు. భారతీయుల అతిథిసత్కారమును సుశీలాలను విజ్ఞానసంపదను చూసి సంతోషించాడు. ఈయన తన మంచితనమువల్ల ప్రజల ప్రేమకు పాత్రుడైనాడు. విద్వాంసులీయన పూర్వజన్మంలో భారతీయుడే అని విశ్వసించి ఆయన పేరును "దేవసేను"డని సంస్కృతీకరించారు. డ్యూసెన్ గారికి దేశీయులపైన చాలా అభిమానం కలిగింది.

డ్యూసెను గారు వేదాంతము యొక్క ప్రాశస్త్యాన్ని గురించి కొన్ని గ్రంథాలు వ్రాయడమేగాక, భారతదేశంలో తాను చూసిన సంగతులను గురించి కూడా ఒక గ్రంథాన్ని వ్రాశారు. అది ఇంగ్లీషులోకి అనువదించబడింది. ఆయన గ్రంథంలో సంగతులు కొన్ని చూద్దాము.

గౌరీ శంకర శృంగం

ప్రపంచంలోకల్లా అత్యున్నతమైన పర్వతశిఖరము హిందూదేశంలో నేపాళరాజ్యంలో హిమాలయపర్వతాలపైన వున్న గౌరీశంకరశృంగము. ఈ పర్వతాగ్రాన్ని ఇటీవల కొంచెం ఎక్కువ చూసినవాని పేరిట ఆంగ్లేయులు దీన్ని ఇప్పుడు "ఎవరెస్టు" అంటున్నారు. "ఎవరెస్టు శిఖరం చూశావా" అని ఇంగ్లీషువాళ్లు ఒకరి నొకరు ప్రశ్నించుకోవడం విన్నప్పుడు పెద్ద అజ్ఞానానికి విచారంవేస్తుంది. వైదికముగా పరమాత్మస్వరూపుడుగా నిర్వచింపబడిన శంకరుడినిబట్టిన్నీ, ఆయన అర్ధాంగి, ఆదిశక్తిస్వరూపిణి అయిన గౌరీదేవినిబట్టిన్నీ ఈ మహోన్నతశృంగానికి గౌరీశంకరమనే పవిత్రనామము అనాదినుంచీ సుప్రసిద్ధంగా వుంది. ఈ ఆదిదంపతుల ప్రణయాన్ని మహాకవి కాళిదాసు కుమారసంభవమనే మనోహరమైన మహాకావ్యంలో రసవంతంగానూ రమణీయంగానూ చిత్రించాడు. జంటగా వున్న రెండు శిఖరాలూ కలిసి వీర్పడి, భారతీయులు భక్తితో స్మరించు పరమపావనములైన నామసంకీర్తనముతో ప్రసిద్ధిచెందిన, ఈ మహోన్నత పర్వతశృంగానికి కొప్పకు ఇంగ్లీషువారు అధికారగర్వంతో ఎవరెస్టుశిఖరమనే కనికిమాలిన క్రొత్తపేరొకటి పెట్టారు!

"ఇంకా నిగిలివున్నాయి"

డ్యూసెనుగారు బరోడాకు వెళ్లి ఆరాజధానిలో వున్న పాశ్చాత్యనాగరికతకు సంబంధించిన వస్తువాహనాలూ జవాహిరీనీ చూసి చకితుడై ఇప్పటివరకూ ఈ దేశాన్ని దోచి ఇంగ్లాండుకు ఎంతెంతో ధనకనకవస్తువాహనాలు తరలించబడినాయన్నా - ఇంకా ఇప్పటికీ ఇంగ్లీషు ప్రభుత్వ ప్రతినిధులైన రెసిడెంట్లుకూ, మాలికైనా కొంచెము సంకోచంవుంటే లక్షల దొరసానులకూ బహుమతీలు ఇవ్వడానికి ఇంకా చాలా అమూల్యవస్తువులు మిగిలివున్నాయి" అని వ్రాశాడు.

మహారాజులు

"హిందూదేశంలో రాజకీయబలమంతా ఇంగ్లీషువారి చేతులలో చిక్కినందువల్ల ఈదేశంలో మిగిలిన రాజులందరూ పేరుకు రాజులుగా నున్నారు. కాని నిజానికి ధనము గౌరవముగల సామాన్యగృహస్థులకన్న వీరికే ఆధిక్యత యేమున్నా లేదు. చాలామంది భోగలాలసులై విషయాలలోలురై పాడైనారు. కొందరు మాత్రం నూతాభివృద్ధికోసమూ విజ్ఞానాభివృద్ధికోసమూ పాటుపడుతారు."

దొరల సంభాషణ

కలకత్తాలో డ్యూసెన్ గారు బసచేసిన ఒక భోజనశాలలో చేరిన దొరలలో విజ్ఞానముగాని, సంస్కృతిగాని ఆయనకు కనబడలేదు. "ఉష్ణాధిక్యతవల్ల కలిగే ఉద్రేకంవల్ల కాబోలు-యువకులైన పాశ్చాత్యులు యెల్లప్పుడూ దేశీయులను నీచంగా తిట్టేటట్లు తీసిపేస్తే వాళ్ల సంభాషణలలో గమనించతగిన దేమీ లేదు. ఎంతసేపూ క్రికెట్టు, క్రోకెట్టు, తుపాకీ కాల్చువేట, టెన్నిసు, మాటలు తప్ప వాళ్లు మాట్లాడేటంచి విషయాలేమీ లేవు."

ప్రజల దుఃఖము

'తమలో ఏవిధంగానూ పోలని విదేశీయజాతివారైన ఈ ఇంగ్లీషువారు తమదేశాన్ని ఆక్రమించి ఏలుతూ వుండడాన్ని గురించి వివేకమూ ఆత్మగౌరవముగల భారతీయులందరూ వ్యసనపడుతూ వున్నట్లు నాకు గట్టిగా తోచింది.'

మిషనరీల మాటలు నమ్మకూడదు

'హిందూదేశాన్ని గురించి క్రైస్తవమిషనరీలు ప్రాసంగికులూ చెప్పేమాటలు మనం సులభంగా నమ్మకూడదు.'

ఓడిపోతే 'పితూరీదార్లు'— గెలిస్తే "స్వాతంత్ర్య వీరులు"

"1857 లో జరిగిన తిరుగుబాటును ఇంగ్లీషువారు సిపాయీల పితూరీ అని అంటారు. విప్లవవాదుల ఉద్దేశాలు నెరవేరివుంటే యీనాము ఇప్పటికీ స్విట్జర్లాండు స్వాతంత్ర్యం వాల్లా, బ్రూకర్ గొండలైన స్వాతంత్ర్యయోధుల వీరులను సంస్మరించి గౌరవిస్తూ వున్నట్లే వారి దేశీయులు వాళ్లనుకూడా సంస్మరిస్తూ గౌరవించేవాళ్లే. వారు ఓడిపోయినందువల్లనే వాళ్లని పితూరీదార్లు అని అంటూ వారిచర్యలను నిందిస్తున్నారు. కేవలము అదృష్టముపైన ఆధారపడే జనానికి ప్రజలు సులభంగా వశులైపోతారు."

ప్రజలకు లివర్ బ్రదర్సు
వారి సందేశము
నెం. 1 వ

అనవసరంగా ఎక్కువ ధర పెట్టవద్దు



వృధాగా పాడుచేయవద్దు

సబ్బులను మామూలు ప్రకారం అందచేయుట మాకు ప్రస్తుతం కొంచెం కష్టతరముగానే కనిపించు చున్నది. దీనికి రెండు ముఖ్యమైన కారణములున్నవి. యుద్ధము రాకపూర్వము వివిధ దేశములనుండి సబ్బు సప్లయి కాబడేది గాని యిప్పుడు యితర దేశపు సబ్బులు ఇండియా దేశమునకు చేరకుండుటచే మీరుమీకు కావలసిన సబ్బునకు ఇండియాలోని సబ్బు ఫ్యాక్టరీల మీద ఆధారపడవలసియున్నది. మరియు సబ్బు తయారు చేయుటకు కావలసిన ముడి పదార్థములుకూడా యుద్ధమునకు కావలసి యుండుటచే మా ఫ్యాక్టరీలో తయారు చేయగలిగినంతచేయుటకు వీలగుట లేదు. ఇన్ని యిబ్బంది లున్నప్పటికిన్నీ మీకు యిష్టమైన సబ్బులు ఇండియాలో యే పట్టణమందైనను కొనగలరు.



యుద్ధమువల్ల ముడి పదార్థములయొక్క ధరలు పెరుగుటచే సబ్బుల ధరలుకూడా హెచ్చించ వలసివచ్చినది. సబ్బులు తయారు చేయునపుడు యెక్కువ లాభములు పొందవలెననే వుద్దేశము లేదు. ధరలు తక్కువగా యుంచుటకు వీలుకోగలిగిన చర్యలన్నియు తీసుకోబడుచున్నవి. కొంతమంది వ్యాపారస్థులు విపరీత లాభములు పొందవలెనను కోరికతో ధరలు యిష్టము వచ్చినట్లు హెచ్చించు చున్నారు. గాని మేము తరచుగా సరసమైన ధరలను ప్రచురణ చేయుచున్నాము. మీరు యీ ధరల కంటె యెక్కువ యిచ్చుటకు సిద్ధపడకుండాపుంటే మనవుభయులకు విపరీతపు లాభములు పొందేవారిని ఎదుర్కొనుటకు వీలవుతుంది.

ఎండ పెట్టండి

సబ్బును అనవసరంగా పాడుచేయవద్దు. ఎప్పుడు నీటిలో ఉదవనియ్యవద్దు—తొందరగా కరిగిపోవును. వాడనప్పుడు ఎండపెట్టండి. సబ్బు అయిపోయేటప్పుడు మిగిలే చిన్నముక్కను కొత్త సబ్బునకు అదిమేసి అంటించి ఎండలోపెట్టండి. ఇది బహుసులభమైన మార్గము.

మేము వాగ్దానము చేయుదుము

లివర్ బ్రదర్సువారు ధరలను తక్కువగా యుంచుటకు తగువర్యలను తీసుకుంటారు. లక్సు పాపులకు కావలసినంత సబ్బులు నిస్తారు. ఇది మేము చేయగలిగినపని—దీనిని మేము ఇండియాకు సంబలై సంవత్సరముల పైనుండి చేయుచుంటిమి.

లివర్ బ్రదర్సు — మంచి సబ్బులు తయారుచేయుదురు
సన్ లైటు • లైఫ్ బాయ్ • లక్సు టాయిలెట్ • లక్సు
లైఫ్ బాయ్ టాయిలెట్ • విమ్ • మంకీ బ్రాండ్
L. SOM. 31-193 TL

రు 500 బహుమతి

సిద్ధశక్తికవచ

దీనిని ధరించటంవల్ల మీరు ప్రేమించు భార్యగాని, భర్తగాని మీకు వశ్యులగుదురు. వర్ధకం, సౌఖ్యం, పరీక్షలు, ఆరోగ్యం, అభివృద్ధి, మంచి ఉద్యోగం, క్షేమ వ్యవహారాల్లో జయం. రాజాస్థానమున మర్యాద, పేరు ప్రతిష్ఠలు; అనుకున్నట్లు వివాహం ఆయి భవిష్యత్తుకు ఒక అందగా వుండును. పిల్లలు కావా లనుకొనువారు రెండు కవచాలను ధరించాలి. ఒకటి పురుషుడు రెండవది స్త్రీ. వెల. రాగికేసు రూ 1-15-0. వెండికేసు రు 2-12-0.

అసత్యమని ఋజువు చేయుచో రూ. 500/- లు బహుమతి. అది నిరుపయోగమగుచో వెల వాపసు చేయబడును. 11 (2-124)

SHRI ANAND SWAMI,
Post Box 61 (A. P. M.LAHORE)

జమున
మూలికామలాం

పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జి, కర్బాంకిల్, వట్టి, మూలవ్యాధి, నొప్పులు, వాపులు, రక్తగడ్డలు, యివి అని అనేక సమస్తచర్మవ్యాధులను మాన్పుటయందు దీనికిమించినది వేరేయింకోటిలేదని హిందూదేశమందంతటను ఖ్యాతిగాంచినది. జమున అన్నిచోట్ల దొరుకును. పెద్ద డబ్బి 12 అ|| చిన్న డబ్బి 2½ అ||
శ్రీ కెమికల్ వర్క్సు, గుంతకల్.

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

అంటిటపు కలిగించింది; కాని మాట్లాడకుండా చూస్తూ వూరుకుంది గోవిందమ్మ.

"నిన్న నువ్వన్ని విధాల చెల్లిస్తూ వుంటే తియ్యని కబుర్లు వినడాని కుబలాటపడుతున్నా ననుకున్నాను; గాని నీ కష్టమాత్రం తెలిసినా నాకొడుకుని తీసుకువచ్చి—"

మాట సగంలో అడ్డువచ్చి "జరిగిపోయింగానికి నువ్వేమన్నా పడతాను; కాని నన్ను నీకడుపులో పెట్టుకో వ్వా అత్తా?" అంటూ మళ్లీ నారమ్మమీద వాలిపోయింది గోవిందమ్మ.

"అమ్మయ్యా" అనుకుంది నారమ్మ.

దరిలేని సముద్రంలో కొట్టుకొట్టుకుని ఒడ్డుచేరుకున్నంత ఆనందం అనుభవించిం దామె.

దాంతో "నాతల్లీ, భయపడకు" అని ముసుకొరం తనపరస్తూ ముందు గోవిందమ్మ వీపు తట్టింది.

"నేను బతికివున్నంతకాలమూ దేవుడు కూడా నీకు వ్యతిరేకం చెయ్యలేడు, బెంగపెట్టుకోకు" అంటూ తరవాత ఆమె మొగం నిమిరింది.

చివరికామె నిపాదని పట్టుకుని ప్రారంభించింది.

"ఇలాంటి పనులు నాకిష్టం లేదు; కాని నాకొడుకు అమనిషి నువ్వే అని చెప్పాటప్పటికి నాకు ప్రాణాలు లేచివచ్చాయి. నువ్వు చేసినటుక్కలన్నీ మరుపువచ్చాయి. దానికేం, నీవంటి వయసుపిల్లకి కాకపోతే నావంటి ముసలిపండుకి వస్తాయా తల్లీ బుక్కలూ? కనక, చెప్పలద్దూ? పకపక నాబిడ్డ చూపు నవమన్మథుడిమీద పడింది గదా అని పొంగిపోయాను నేను. నీవయసూ, నీరూపమూ, నీనోయలూ, నీవయ్యారమూ చూసి "దేవుడా, నీకు కళ్లు లేవూ?" అనుకున్నా నెన్నోమాట్లు. గోవిందమ్మ పోయినప్పణ్ణించీ "దేవుడా, భగవంతుడా, నాకొడుక్కి యిలాంటి కులంమనిషిని చూర్చాలని నీకు తోచలేదూ?" అనిన్ని అనుకుంటూవచ్చాను. చివరికి, నేటికి, నాతపస్సు ఫలించింది."

"తప్పో వొప్పో—"

"తప్పా? ఇది తప్పని వాడెవడు నోరు రవగలడూ?"

ఇలా అంటూ నారమ్మ కరుగ్గా మాట్లాటప్పటికి గోవిందమ్మ సిగ్గుపడింది.

"కళ్లు తెరవకుండా మొగం దించుకుపోతే "అదేమ్మా" అనలేనిపోల్లు, ఇవాళ, ఈ మొగం పెట్టుకుని నక్కిగ్గు దిద్దగలనూ?"

ఇది విని "అదీ మాట" అనకుంది గోవిందమ్మ.

"కానయితే, తిరపతమ్మ కోరింది నా కొడుకుని, అయినా నేను సంతోషించలేనా మరి?"

గోవిందమ్మ చూపుల్లో గర్వం ప్రతిఫలించింది.

"ఇంతకీ: గొల్లది ఐక్కడిమకే, నరసాలాలే. అయినా, నామనస్సు పీకుతూనే వుంది, కులంమనిషి కాదని. ఇంకెందుకూ, నిమిషంలో గొల్లదాన్ని—"

ఇలా అంటూ గోవిందమ్మని విడిచి ఒక్క అడుగు వేసింది నారమ్మ; కాని "వద్దువ" ద్దంటూ ఆమె నాపుచేసె గోవిందమ్మ.

"కులంమనిషితో స్నేహం చెయ్యడాని కొప్పుకుందని, పాపం, దాని సుఖం నేనెందుకు పడపొట్టాలి? దాని వుసురు నాకెందుకూ?" అనడిగింది.

"అలా అంటావా?" అంటూ మళ్లీ గోవిందమ్మ దగ్గిరికి వచ్చింది నారమ్మ.

"కాకపోయినా, దానింటో లాగ రాత్రీ పగలూ నాయింటో—"

"అమ్మమ్మా" అంటూ నాలిక కరుచుకుంది ముందు నారమ్మ.

"నాకొడుకు కాపాటంగా నీయింటికి రావడానికి వల్లా? ఎంత ప్రేమ వుండినా, మర్యాద పాడుచేసుకుంటాడూ? ఎప్పుడో వూరు మాయుమణిగాక—అప్పుడైనా అతి రహస్యంగా—"

"అదేనా వారానికోమాటో, రెప్పితే, రెండుమాట్లో, విన్నావా? నీకొడుకు నాయింటికి వస్తాడా కొన్ని గడిగి. తనన్నత చల్లకుంటాను. తన పేరుకే తమ్మంటూ—"

"గోవిందమ్మ అంతేగా? నీకెవ్వరేలా మా వూడిపే అప్పుడేలా చేదాం, నిన్న కనిపెట్టుకునే వుంటానుగా నేనూ?"

గోవిందమ్మకి దేవి వచ్చి అభయం యిచ్చినట్టనిపించింది.

దాంతో, ఆర్ద్రకంఠం అయి "నీరుణం తీర్చుకోగలనా అత్తా?" అంటూ నారమ్మ చేతులు పట్టుకుం దామె.

చకిత అయినట్టు "ఏమన్నా?" అంటూ నొగిసిపడింది నారమ్మ.

"కితం జన్మలో ఏం పాపం చేసుకున్నానో, యిప్పుడు నీవంటిదానికి సేవ చేసుకోనయినా—"

"అంతమాట అనకమ్మ అత్తా" అంటూ నవ్వింది గోవిందమ్మ.

"నీదయ ముందు ఇదెంతమాట తల్లీ? నిన్న లేదమ్మా, మొగమాటపడకు. కాకపోయినా, పడుచుపిల్లలు ముసిలాళ్లని కనిపెడుతూ వుండాలి, అలాగే, ముసిలాళ్లు పడుచుపిల్లలికి అనరా—"

"నీ అసరా చూసుకుని—విన్నావా అత్తా?" అరచింది గోవిందమ్మ, గద్గదికతో.

"అలాగే అలాగే, నీకు లోటు రానివ్వను నేను, సరే?"

"తిమ్మక్క చూసిన చూపులకు బదులు చెల్లించలేకపోయాను గాని అప్పణ్ణించీ అటూ యిటూ అని గుంజాటన పడుతూనే వున్నాను. సరే, చివరికి నిన్నమధ్యాహ్నం మొదలు వేగేపోతున్నాను"

"నాతో చెప్పావు కాదేం తల్లీ?"

"తెగించలేకపోయా నమ్మా"

"అదిగో, అక్కడే వుంది మనిషికీ మనిషికీ తేడా" అంటూ అన్యవధానంగా అందుకుని, గోవిందమ్మ కణతలమీద మెటికలు విరిచి ప్రారంభించింది నారమ్మ.

"తల విలక నోరు చెబుతుంది"

"అవు" నంది గోవిందమ్మ.

"బాగా జ్ఞాపకం చేసుకో. నువ్వు రుసరుసలాడాక, నువ్వే పలకరించీదాకా మళ్లీ నీకేసి చూశాడా నాకొడుకు?"

"లే దత్తా"

"నీకు నువ్వే పిలిచి, ఏకాంతంగా—పిట్టలోకి అనుకో, అయినా దేనవదూ చూడలేదుగా—దగ్గరసా నుంచుని అంతసేపు మాట్లాడినా యీవూసు చెప్పాడా వాడెప్పుడేనీ?"

"లేదమ్మా"

"నిన్న సాయంత్రమూ ఇవాళ పొద్దున్నా అన్నిపోకడలు పోయావు గాని, నువ్వేనా చెప్పావా నాకొక్కమాటయినా?"

సిగ్గుపడి మొగం వంచుకుంది గోవిందమ్మ.

"నిన్ను నెపపెట్టడాని కొక్కడమ్మా నేననేది. నువ్వెంత నాజూకు మనిషివో నా కొడుకంత పరమడు. అంచాతే తెగించలేక యింతగా నలిగిపోయారు మీ యిద్దరూను"

తేరుకుని మిరుతూ మిరుతూ చూసింది గోవిందమ్మ.

"నిన్నమధ్యాహ్నం మొదలు నాకొడుకోసం నువ్వు వేగిపోయా నన్నావే, మరి నీకోసం, రెండుమూ పాలనుంచి, నాకొడు కెంత వేగిపోతున్నాడో వూహించుకున్నావా?"

గోవిందమ్మ వొణికిపోయింది.

"ఇప్పటి కయినా నువ్వనుగ్రహించావు కనక గాని, లేకపోతే, నాకొడుకేమయిపోవునో—"

హృదయం కలుక్కు మనగా, మాట సగంలోనే అందుకుని "వద్దమ్మా, నేను వినలే, నంతమాట అనకమ్మా" అంటూ గిజగిజలాడిపోయింది గోవిందమ్మ.

గోవిందమ్మస్థితి గ్రహించేసింది నారమ్మ. కాని "అనలుమాట రానియ్యవేం?" అనుకుని మళ్లీ అందుకుంది.

"ఇంత ప్రేమ వున్న అదేది మొగాణ్ణి చూడవలసిన పద్ధతి యిదేనా? కోదండమ్మ నాకొడుకుమీద రాగవాలనిచ్చిందా? ఇవ్వదు గొల్లది—"

"ఇంకెందుకూ నన్ను దెబ్బలు పెట్టడం? రెండు మాసాలలో నీకొడుకు అనుభవించిన బాధ అంతా రెండు పూటల్లో అనుభవానికి వచ్చింది నా, కిది చాలదూ? క్షణం యుగంలా వుంది నాకిప్పు, డిక నీదగ్గిర దాపరికం మాత్రం దేనికూ? బతుకు తెరువు సద్దించుకో లేక యిన్నాళ్లా నరకంలో మగ్గిపోయా, నిప్పటికి బాగా తెలిసింది తిమ్మక్క వివరం నాకు. ఇదివరకేం చేసినా, యికముందు కోదండమ్మనీ గొల్లదాన్ని నీచేతే "అచ్ఛే" అనిపించేస్తాను సరా? కనక, నాదబ్బు నాబతుకూ నీకొడుకు చేతిలో ధారపోసేస్తాను రాత్రి తీసుకురావమ్మా"

ఆవేశంతో గోవిందమ్మ యిలా అనేటప్పటికి కొండెక్కినంత యెగిసిపడింది నారమ్మ.

"నాతల్లి, నాతల్లి" అంటూ మళ్లీ కౌగిలించుకుని మూర్ధాఘ్రాణం చేసిం దామెనుంచు.

"నీ పెరుగుదమూ, నీహృదయమూ అమృతం మద్ద. ముఖస్తుతి చెయ్యడం మంచిదీ కాదు, నాకు చేతా కాదు; కాని నిజంగా నాకొడుక్కి నువ్వే తగుదువు. అందుచేతే నీమీదే ప్రాణాలు పెట్టుకుని వున్నాడు వాడు. నువ్వయినా నాకొడుకు కంటపడితే కరిగిపోయావు, నే నెరగనూ? నువ్వూ నా కొడుకూ కలిస్తే బంగారానికి పరిమళం అబ్బినట్టుండదూ?" అంటూ తరవాత, ఆ ఆవేశంలోనే వొక్కమాటు టాకొంతాని కొరికింది.

చివరికి బుజ్జగిస్తూ "రాత్రి జాముయాక తీసుకువస్తాను, ఏం?" అనడిగింది మొగం మీద మొగంపెట్టి.

"అప్పటిదాకా నువ్వు నాదగ్గిరే వుండాలి సుమా" అంటూ నవ్వింది గోవిందమ్మ.

"నీపాలు పెట్టాటప్పటికే వచ్చి నిన్ను పతిభేదిలా గ తయారు చెయ్యనూ?" అనడిగింది నారమ్మ.

గోవిందమ్మ సిగ్గుపడి ముసిముసినవ్వులు నవ్వుకుంటూ మొగం వంచుకుంది.

"బతికివుంటే కోదండమ్మ నీయెదుట నిగకుపుడుకుమా" అని నాకొడుకు అశేట్టు చెయ్యకపోతే నాపేర్వంత దేమి కానూ?" అంది మళ్లీ నారమ్మ సగర్వంగా.

అపాదమస్తకమూ మెరుపుతీగలు పాకినట్టు కాగా గోవిందమ్మ శరీరం ఝల్లుమంది.

ఒక్క క్షణం యిద్దరూ యేమిటేమిటో ధ్యానించుకున్నారు. తరవాత మర్చితంగా పాయాసం పుచ్చుకున్నారు. ఆసందుబాట్లోనే యింకా జరగవలసిందికూడా మాటబలుక్కున్నారు. ఇద్దరికీ వుత్సాహం తిలసునక లయింది. నారమ్మ మేఘాలమీద యెగిరిపోయింది. గోవిందమ్మ గాలిలో తేలిపోయింది.

గృహపరిశ్రమల : : అవసరం గుర్తించాలి

కొమ్మరాజు సుదర్శనరావు

పారిశ్రామికాభివృద్ధికి భారీ పరిశ్రమలకు (Heavy Industries) కీపరిశ్రమల అభివృద్ధి ఎంత అవసరమో అంతకంటెకూడా గృహపరిశ్రమల అభివృద్ధి అత్యవసరము అని అంటారు పండిట్ జవహర్లాలు నెహ్రూగారు. మహాత్మాగాంధీగారుకూడా గ్రామీణ మితవ్యయంలో గృహపరిశ్రమలు రైతుకు సహాయము చేసినట్లు భారీపరిశ్రమలు చేయలేవు అని అంటారు. నిజముగా ఆలోచిస్తే ఇంగ్లండ్, ఫ్రాన్సు, స్విట్జర్లాండ్, డెన్మార్కు, జర్మనీ, జపాన్, చైనా మొదలైన దేశాలలో గృహపరిశ్రమలు బాగా అభివృద్ధిలోనికి వచ్చాయి. మనదేశంలో హిందువుల పరిపాలన లేక హిందూయుగములోనే కాక మహమ్మదీయపరిపాలనలో కూడా గ్రామము తనయొక్క అవసరములను తప్పక తీర్చుకొనేశక్తి వుండాలనే సిద్ధాంతము అమలులో వున్నది. కాని బ్రిటిష్ పరిపాలన ప్రారంభమైన కొన్ని సంవత్సరాలతర్వాత అలాంటి కట్టుబాట్లు తీసివేశారు. ఎంతమంది రాజులు మారినా, ఎన్ని దండయాత్రలు వచ్చినా ఈసిద్ధాంతము అమలులోనే వుండేది. అలాగే ఒక గ్రామమునకు సంబంధించిన వ్యవహారములు ఆగ్రామములోనే పరిష్కరింపబడవలెనని తీర్మానింపబడినది. కాని అవి అన్నీ ఇప్పుడు లేవు. కాబట్టి నేడు (ప్రత్యేకముగా ఈ యుద్ధసమయములో) ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. విప్రదేశములోనైనా రైలుపట్టాలు తొలగింపబడితే గ్రామమునకు గాని పట్టణమునకు గాని సప్లయిఆగిపోతుంది. అందువలన కరవు వచ్చుటకు ఎక్కువ అవకాశముంది. ఇలాంటి కట్టుబాట్లు లేకపోయినప్పటికిని గృహపరిశ్రమ లభివృద్ధిలోనికి వచ్చునట్లు ప్రయత్నము చెయ్యాలి. పైన చెప్పిన దేశాలన్నీ గృహపరిశ్రమల ఆవశ్యకతను గుర్తించి ఒక్కొక్కదేశము చిన్నచిన్న పరిశ్రమలకు కేంద్రస్థానము లైనవి. డెన్మార్కులో పాలు, మాంసము పరిశ్రమ, స్విట్జర్లాండ్‌లో గడియారములు తయారుచేయుట బాగా అభివృద్ధిలోనికి వచ్చినవి. జపాన్‌లో తయారపని (గృహపరిశ్రమల మూలముగా) వస్తువే లేదు. ఇంగ్లండ్‌లో పశ్చిమభాగమున కారన్‌వాలు ప్రాంతములందు కుండలు మొదలైనవి తయారుచేయబడుచున్నవి. జర్మనీలోకూడా గృహపరిశ్రమలు బాగుగా అభివృద్ధిపొందాయి. 'మా దేశాన్ని మించిన పారిశ్రామిక దేశం లేదు'అని అనుకునే హిట్లర్‌కూడా గృహపరిశ్రమల ఆవశ్యకతను గుర్తించి అవి వృద్ధిపొందేటందుకు బ్రహ్మాండమైన ప్రయత్నాలు చేస్తున్నాడు. పెద్ద పరిశ్రమ దేశంలో వున్నట్లయితే కూలీలందరు సమ్మెచేస్తే పరిశ్రమల అభివృద్ధి తగ్గుతుంది. అట్లాంటి సమ్మెలు నేడు జర్మనీలో జరిగినప్పటికిని హిట్లర్ దౌర్జన్యంగా అధికారాన్ని చలాయిస్తూ, గృహపరిశ్రమల అభివృద్ధికి ప్రయత్నంచేస్తున్నాడు. ముఖ్యంగా జపాన్‌లో అన్నీ చిన్నచిన్న గృహపరిశ్రమలే. ఇంగ్లండ్‌లోకూడా పారిశ్రామిక విప్లవం (Industrial Revolution) వచ్చినప్పుడు గృహపరిశ్రమ లన్నీ అధోగతిపాలయినప్పటికీ మళ్లీ ప్రభుత్వం వాటి ఆవశ్యకతను గుర్తించి, ధనరూపములోనూ, క్రియారూపములోను బాగా సహాయము చేస్తున్నది. అందువలనే గృహపరిశ్రమలు మళ్లీ ఇప్పుడే మెల్లగా అభివృద్ధిలోనికి వస్తున్నాయి.

దేశీయపారిశ్రామికాభివృద్ధిలో భిన్నాభిప్రాయములు

మనదేశము కొన్నికొన్ని పద్ధతులమీద పారిశ్రామికాభివృద్ధిలోనికి రావాలి. కాని కొందరు వివిధమైన పద్ధతులను అనుసరిస్తే బాగుంటుందని వాదిస్తారు. అందులో మొదటిశాఖకు చెందినవారు "దేశములో భారీపరిశ్రమలు, కీపరిశ్రమలు స్థాపిస్తే దేశము పారిశ్రామికంగా అభివృద్ధి పొందుతుంది" అని అంటారు. మరికొందరు "దేశములో పరిశ్రమలు కేవలము పెద్దపెద్ద పెట్టుబడిదారుల చేతులలో వుంటే చాలానష్టాలు వస్తాయి. కాబట్టి చిన్నపరిశ్రమలు స్థాపిస్తే బాగుంటుంది" అని అంటారు. ఇక మిగిలినవారు "మనదేశంలో నూటికి డెబ్బదియైదుగురుమంది వ్యవసాయంమీద ఆధారపడివున్నారు. కాబట్టి వ్యవసాయదారుల కుపకరించేలాగునను, పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడునట్లును గృహపరిశ్రమలే వుంటే మంచిది" అని అంటారు. కాని వీటిలో ఏదొకటి అవలంబించినా కొన్ని నష్టాలున్నాయి. గృహపరిశ్రమలే స్థాపిస్తే పారిశ్రామికంగా జర్మనీ, యునైటెడ్‌స్టేట్సు, ఇంగ్లండ్, జపాన్‌లవలె త్వరగా అభివృద్ధిలోనికి రాలేదు. చిన్నపరిశ్రమలు, భారీపరిశ్రమలు ఏవి స్థాపించినా సమ్మెలుమటుకూ తప్పవు. పైగా ధనికులు కూలీలను చాలా బాధలు పెట్టారు. అందువలన ఇవి ఏవికాకుండా via-media policy అనుసరిస్తే మంచిది. అంటే దేశంలో ఈమూడు రకములైన పరిశ్రమలు వుండాలి. అంటే వాటిసమ్మేళన అవసరము. ఇలాంటి సిద్ధాంతము ననుసరిస్తే ధనికవాదముకల్ల వచ్చేనష్టము వుండదు. అదే జవహర్లాలు గారు మూడు రకములైన పరిశ్రమలువుండి సహకారోద్యమము నిర్విఘ్నముగా దేశంలో కొనసాగితే పారిశ్రామికాభివృద్ధిలోనికి దేశం అప్పుడు రాగలుగుతుంది అని అంటారు.

వివిధగృహపరిశ్రమలు

గృహపరిశ్రమల ముఖ్యోద్దేశము రైతుకు కొంతధనము వచ్చేటట్లు ఏర్పాటుచేయటమే. వ్యవసాయము నడిపటానికి సంవత్సరమంతా పనివుండదు. అందువలన మిగిలిన విరామకాలములో ఏదైనా ఒకపని చేస్తే కొంతడబ్బు అధికంగా ఆర్జించటానికి అవకాశంగలుగుతుంది. ముఖ్యంగా ఈయుద్ధసమయంలో జీవనోపాధి సంపాదించుకొనుటయే చాలాకష్టముగా నున్నది. కాబట్టి విరామకాలంలో నూలువడుకుట, తాళ్లు పేనుట, బుట్టలు అల్లుట, చాపలు తయారుచేయుట, తోటపనిచేయుట (పండ్లుపండించుట) వ్యవసాయమునకు పనికి వచ్చు ఇనుము, ఉక్కు సామాన్లు బాగుచేయుట (Repairing) కమ్మరిపని, గాజులుచేయుట, పాలపరిశ్రమ, పంచదార తయారు చేయుట, లక్క తయారుచేయుట, పట్టుపురుగులను పెంచి పట్టు తయారుచేయుట, చేపలుపట్టుట, కుండలుచేయుట, బట్టలకు రంగువేయుట, కట్టడములు కట్టుట (Building) తోళ్లను తయారుచేయుట, వడ్రంగము, చెక్కడపుపని మొదలైనవానిలో ఏవోపనులు చేస్తే కాలంవృధాగా పోక, కొంత డబ్బు సంపాదించుటకు తోడ్పడును. వివిధరాష్ట్రాలు వివిధగృహపరిశ్రమలకు ప్రసిద్ధికెక్కియున్నవి. బంగాళము (Bengal) లో నేతపరిశ్రమకు ప్రసిద్ధికెక్కియున్నది. ఢాక్కా మస్లిన్లు ప్రపంచప్రఖ్యాతి చెందినది. హైందవకళకు పుట్టినిల్లయినటువంటి ఈకళను ఎన్నటికి మరువలేము. ఇక్కడ నేతనేయు వారిస్థితి వర్ణిస్తూ, "It is true that the world famous muslin weavers of Decca are all dead and gone and the very cotten with which they wave their fine webs is grown no more and is probubly even extinct. And yet, even to-day their descendants are carrying on against great odds, if not the weaving of nusline, atleast the manufacture of save fine hand-woven cloth." అని ఒక ఆర్థికశాస్త్రజ్ఞుడు చెప్పియున్నాడు. ఇదికాక ఇంకా బంగాళములో కస్తూలు తయారుచేయుట, చేపలుపట్టుట, పట్టు నేయుట, పట్టుపురుగులను పెంచుట, తాళ్లు చాపలు తయారుచేయుట, కుండలు తయారుచేయుట, ఆటబొమ్మలు తయారుచేయుట, గుండీలు తయారుచేయుట మొదలైన పరిశ్రమలు, బొంబాయి రాజధానిలో నూలు,పట్టు, పరిశ్రమ, దంతము, లక్క, తాబేలుడిప్పలు పానుచేయుట, తివాసీలు, కాలికో ప్రింటింగ్, బంగారు, వెండితీగలు తయారుచేయుట, రాయి, మట్టిపనులు మొదలైన పరిశ్రమలు, మద్రాసురాజధానిలో నూలు పట్టు పరిశ్రమ, (మధుర, కర్నూలు, ఆర్కాని, కాకినాడ, సేలం, కోయంబత్తూరు, ఆర్ని, కుత్తాలము మొదలైన స్థలాలలో) తివాసీలు (బందరు, ఏలూరు, అయ్యంపేటలలోనూ) ఖనిజపు పనులు (తంజావూర్, కుంభకోణంలలోనూ) చుట్టలు తయారుచేయుట (ట్రిచినాపల్లి, దిండిగల్‌లలోనూ) మొదలైన పరిశ్రమలు బాగా ప్రసిద్ధికెక్కినవి. సంయుక్త పరగణాలలో తోళ్ళపరిశ్రమ, సబ్బుపరిశ్రమ, నూలు పరిశ్రమ, గాజు, వడ్రంగపు పనులు, పంజాబ్‌లో కంబళ్లు, వున్నిరగ్గులు తయారుచేయుట, పట్టు తయారుచేయుట; మధ్య పరగణాలలో ఇనుపపనిముట్లు తయారుచేయుట ముఖ్యమైన గృహపరిశ్రమలు. ముఖ్యంగా కళాపోషణదృష్టితో చూస్తే యంత్రముకంటె మనిషి చక్కగా తయారుచేస్తాడు. అందువలననే కాశ్మీరశాలువలు, ఢాక్కా మస్లిన్లు, అజంతా కళానైపుణి, అమృతసర్ తివాసీ ప్రపంచవిఖ్యాతి చెందినవి. ఈ పరిశ్రమలు ఇంకా ప్రభుత్వసహాయమువలన అభివృద్ధిలోనికి రావాలి.

గృహపరిశ్రమలు పడిపోవుటకు కారణములు

ముఖ్యంగా ఇదివరకు గృహపరిశ్రమలు అంత ఉచ్చస్థితిలోనుండి అధోగతిలోనికి వచ్చాయి అంటే ఒక గొప్పకారణము కనపడకపోదు. బ్రిటిషువారు మనదేశానికి రాకపూర్వం యంత్రములవలన తయారయిన వస్తువులు లేవని చెప్పవచ్చును. సర్ థామస్ మన్రో, హాకిన్సు జహంగీర్ దగ్గర అనుజ్ఞ తీసుకుని వర్తకస్థానములు స్థాపించినతర్వాత విదేశీయసరుకులు మన దేశీయసరుకులకు పోటీ వచ్చాయి. అందువలననే బంగాళములో చాలా అల్లరులు జరిగి చివరకు మిగ్గా సీమ పన్నులు స్వదేశీయవస్తువులమీద తొలగించారు. తరవాత క్రమక్రమముగా ముఖ్యంగా పారిశ్రామిక విప్లవం వచ్చినతర్వాత ఇంగ్లండ్‌నుంచి సరుకులు విపరీతముగా దిగుమతి అయి స్వదేశీసరుకులకు పోటీవచ్చినవి. యంత్రములవలన తయారైన వస్తువుల ధర తక్కువగుటవలన ప్రజలు విదేశీవస్తువులనే ప్రోత్సహించుటచేత చేతిపనుల ప్రాముఖ్యము తగ్గిపోయినది. కాని ఇప్పటికీ కొన్ని స్వదేశ సంస్థానములలో చేతిపనులు ఎక్కువ ప్రీతితో ఆదరింపబడుచున్నవి. మన్యలో ప్రపంచప్రఖ్యాతికెక్కిన లాంకషైర్ మిల్లులు 'నడిమంత్రపు సిరి' వంటివే. మహాత్ముడు స్వదేశీ వుద్యమం సాగించినప్పుడు అందరు ఖద్దరు ధరించినట్లయితే లాంకషైర్ ప్రాముఖ్యము తెలిసియుండెడిది. ఒక ఇంగ్లండ్‌నుంచే కాకుండా మిగిలిన విదేశాలు యునైటెడ్ స్టేట్సు, జర్మనీ, జపాన్, స్వీడన్ మొదలైన దేశాలనుంచి కూడా సరుకుల దిగుమతిపోటీ ఎక్కువయినది. కాని ఇప్పుడు రక్షణాపద్ధతి మూలమున (Protective principle) కొంతమట్టుకు దేశీయ పరిశ్రమలు పోటీకి ఆగజాలినవి.

ముందు రావలసినమార్పు

'The Indian geogaprhical and historical environment has evdned its characteristic type of ecemonic organisation, and the future economic evdntion must produced along the line of the past' అని అంటాడొక ఆర్థిక శాస్త్రజ్ఞుడు. హిందూదేశపు సాంఘిక, చారిత్రక, భూగోళవిషయముల ననుసరించియే ఇక్కడి పరిస్థితులకు సరిపోయేటట్లు ముందు ఆర్థికంగా మార్పు రావాలి. ఈదేశములోవున్న వర్ణవిభజన (cast system), భూమిభాగము (వారసత్వము వలన) మొదలైనవి పైగా ధర్మమునకు సంబంధించిన నిబంధనలు, వీటికి అడ్డుగా వున్నవి ఇలాంటివి కొంతమటుకు సంస్కరిస్తే తప్ప ఆర్థికంగా మార్పురాజేరదు. అందువలననే జవహర్లాలు నెహ్రూగారు 'In india we must push both big industry and village industries and co-ordinate the two.' అని చెప్పారు. ఈదేశ పరిస్థితులకు సరిపోయేటట్లు, పూర్వీకులకున్న కళ నాశనమవకుండా వుండేటట్లు రెండు పరిశ్రమలను ప్రోత్సహించాలి. అందువలననే నెహ్రూగారు 'yet go abead industrially we must, or we perish' అని చెప్పియున్నారు. శ్రీ విశ్వేశ్వరయ్యగారు కూడా "I would appeal to give part of its attention to canstructive activities cannected with organised small-scale and cottage industries in the districts and help to raise the income of the common people" అని చెప్పియున్నారు. ఇక అన్నిటికంటె ముఖ్యంగా రావలసిన మార్పు సహకారోద్యమాభివృద్ధి. ఇక వేరే సహకారోద్యమముయొక్క ఆవశ్యకత సూచించ నవసరములేదు. కాని ఒక్క వాక్యములో "Industry, trade and commerce are thus democratised, transferring econamic power and control over the means of production and distribution from the hands of the capitalists and capitalist-riddsn Governments into the people's hands." అని వి. రామదాసు పంతులుగారు చెప్పుచున్నారు. ప్రజలు సుఖముగా జీవనము గడపటానికి, పారిశ్రామికాభివృద్ధికి సహకారము చాలా అవసరము. ముఖ్యంగా గృహపరిశ్రమలు సైనికదశానికి సామానులు తయారుచేయుటలో ఎక్కువగా వుపయోగపడతాయి. జవహర్లాల్ గారు కూడా పరిశ్రమలలో సహకారము వుండటము అవసరం. మనం చైనాను చూచి నేర్చుకొనవలసినపాఠ మిదే అని చెప్పియున్నారు మనదేశపు భావిరాజ్యాంగపద్ధతి యెట్లున్నను సరే జాతీయ పునర్నిర్మాణానికి, ఆర్థిక నిర్మాణానికి, పారిశ్రామిక పురోభివృద్ధికి సహకారము ముఖ్యమై సహాయము చేస్తుంది. అప్పుడే రాజకీయ స్వాతంత్ర్యము, ఆర్థిక స్వాతంత్ర్యము ప్రజలచేతులలోనికి వచ్చితీరుతుంది. కాబట్టి పారిశ్రామికాభివృద్ధికి, సహకారోద్యమాభివృద్ధికి ప్రతివాడు హృదయపూర్వకముగా తోడ్పడడం మంచిది.

MALARIDOL
TRADE MARK
14 దినములలోనే దీర్ఘకాలము నుండి యున్న మలేరియా జ్వరమునుగూడ నివారణ చేయును. ఇందు క్వినైన్ లేదు.
పిల్లలు, స్త్రీలుగూడ నిరపాయముగా సేవింపవచ్చును.
ఆంధ్ర, దత్తమండలములకు సోల్ ఏజంట్లు:
లివర్టైట్సు & కంపెనీ,
తణుకు
JAMBU & CO
MADRAS



ఆరోగ్యానికి, దారుఢ్యానికి వెన్నెముకే మూలాధారం. శుక్రసంజీవన్ వెన్నెముకలో కలియు నరాలకు, మెదడుకు మంచి గుణమిచ్చును.

ఎంత సంతోషంగా ఉన్నాడు!

యౌవనవంతుడై మంచి ఆరోగ్యంగా వున్నవారు ఎంత సౌఖ్యంగా వుంటారు! అశ్రద్ధ, దురలవాటులవలనే, చాలామంది ఆరోగ్యం చెడిపోతుంది. జీవశక్తి నశిస్తుంది. శుక్రసంజీవన్ ధాతుపుష్టికి అపూర్వమైన ఆయుర్వేదౌషధము. అతిచురుకుగా పనిచేసే ఔషధాహారమిది. ముందు జ్ఞాపకంగా యిది నరాలనుబాగుచేసి, బలం పట్టించును. ఇంద్రియనష్టమును ఆపుతుంది. గుండెకు బలం పట్టునట్లు చేస్తుంది. ఆహారంగా, యిది రక్తాన్ని, అస్థిసారాన్ని వృద్ధిచేస్తుంది. కండరాలను బలపరుస్తుంది. శరీరానికి దారుఢ్యత కలిగించి, జీవశక్తిని చేకూరుస్తుంది.

అధ్యక్ష-డాక్టర్ జోగేశ్ చంద్రఘోష్, ఎం. ఏ. ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) లోగడ భగల్పూరు కళాశాల రసాయనశాస్త్రోపాధ్యాయులు.

శుక్రసంజీవన్
యౌవన ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తుంది.

అష్టాంగ లవణ్ జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది. జీవశక్తి తక్కువగా నున్న వారందరికి, సాధారణంగా, జీర్ణకోశ బాధలు వుంటూనేవుంటై. అందుకని శుక్రసంజీవన్ వాడేటప్పుడు అష్టాంగలవణ్ కూడ వాడుకోవాలండి. అది త్వరలో గుణం కలిగిస్తుంది.

సాధన ఔషధాలయ - ఢాకా.
ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధముల తయారుచేయువారు.
బ్రాంచీలు, ఏజన్సీలు: ఇండియాలోను, విదేశాలలోను కలవు.
మద్రాసుబ్రాంచి:—17-వ, బ్రాడ్వే :: మైసూరుబ్రాంచి:—115, సంతపేట.

ఆంధ్ర, దత్తమండలములకు, నైజాంరాష్ట్రములకు సోల్ ఏజంట్లు:
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్టు,
రేపల్లె (గుంటూరుజిల్లా). అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.
B S A-72.

6000 కేసులు నయము చేయబడినవి



టాన్‌సినాల్
(రిజిష్టర్డ్)
గొంతుకలో పెరుగు మాంస కండలను ఆపరేషన్ లేకయే శాశ్వతముగా మాన్పును. అన్ని మందుల షాపుల్లో దొరకును.
టాన్‌సినాల్ లేబరేటరీ
53, గోవిందప్ప నాయకన్ వీధి,
మద్రాసు.

Exide
ఎట్టి పరిస్థితులలోనైనను ఎక్సైడ్‌నే
వాడుడు
Exide

Local Agents:— (653)
THE GENERAL ELECTRIC CO. (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras.
& at Bangalore, Coimbatore & Hyderabad.
స్టార్టు చేయుటకు & లైటుకు

బయో-టోన
మీబిడ్డల ఆరోగ్యమునకు
దివ్యమైన బయోకెమికల్ టానిక్. సహజసిద్ధమైన ఎముక పుష్టిని, ఆరోగ్యకరమైన దేహదార్ఢ్యమును చేకూర్చును. ఇది రుచిగానుండును. పిల్లలు దీనిని ఉల్లాసముతో సేవించెదరు. సీసా ఖరీదు రు 2-0-0. తపాలాచార్జి అదనము. కోరినవారికి పూర్తివివరములు పంపబడును. ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లమున వ్రాయుడు.
ROY & COMPANY.,
Princess Street, Bombay.2.

DOCTORS RECOMMEND
BLOOD-VITA
FOR ALL RUN-DOWN AND WASTING DISEASES
ADHYAKSHA MATHUR BABU'S
MEDICAL RESEARCH LABORATORY
P-22 CENTRAL AVENUE, CAL.
8 డో॥ బుడ్డి 1-కి రు. 1-12, 16 డో॥ బుడ్డి 1-కి రు. 8-12 చొ॥న అన్నిచోట్ల దొరకును.

నవల] [శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

ఆత్మబలి

32

నారమ్మ వెళ్లగానే మళ్లీ పుక్కిలిబిక్కిరయి, మళ్లీ తేరుకుని, చెదిరిపోయిన చూపులు కుదుటపరుచుకోడానికి మూసుకున్న కళ్లు మళ్లీ తెరిచేటప్పటికి, ఎటు చూసినా, పరిసరాలన్నీ సరికొత్తగా కనపడ్డాయి గోవిందమ్మకి.

యావజ్జీవశిక్ష అనుభవించే ఖైదీకి హఠాత్తుగా విముక్తి లభించినట్టు, యిరవై యేళ్లుగా నరకకూపంలో మారిగిపోతూ వుండిన తనకి పునర్జన్మే వచ్చిన ట్టనుకుం దామె.

వెంటనే, చల్లబడి స్తంభించిపోయివుండిన రక్తం పుడుకెత్తి, పొంగులువారుతూ ప్రవహించి, ఆమె మొగాన విలక్షణమైన తేజస్సంకీర్ణం చేసింది.

కొత్తవెలుగు వచ్చినట్టు, ఆమె చూపులు, ఎక్కడెక్కడివో సూక్ష్మాతిసూక్ష్మాలుకూడా గ్రహించసాగాయి.

రెక్కలు వచ్చినట్టు, మనస్సు, లోకాలోకాచలాలు కూడా దాటే పురకలు వెయ్యసాగింది.

అతిసూత్రమైన కొత్త సంస్కారం అలవడినట్టు, బుద్ధి, ఎంతెంతో గహనవిషయా లర్థం చేసుకుంటూ, ఏమేమిటో కల్పనలున్నూ చెయ్యసాగింది.

నూతనోత్తేజనం అబ్బినట్టు, హృదయం, మధురమధురంగా స్పందింపసాగింది.

దాంతో, అణిచేసుకున్న వాంఛలన్నీ వుబికి, మరిచిపోయిన సుఖప్రత్యాశలన్నీ రేకెత్తి, కరడుకట్టిపోయిన ఆనందం తరంగితం అయింది.

వెంటనే, ఆకెరటాలమీద తుళ్లింతలాడే ఫేనరాశి, చిరునవ్వయి ఆమె బింబాధరంమీద మెరిసింది.

దాంతో వుత్సుక అయి, వొక్క అంగలో అద్దం యెదటికి వెళ్లి నుంచుం దామె.

చూడగా, విలాసవతుల హొయలంతా యేకరాశి చేసి, చిత్రకారుడు, తన నేర్పంతా చూపిస్తూ రచించిన చిత్రపటంలా కనపడిం దామెకి తన ప్రతిబింబం.

అది చూసుకుని ముందు చకిత అయిం దామె.

"ఏమి చక్కదనమూ!" అనుకుంటూ తరవాత తనకి తానే ముగ్ధ అయింది.

చివరికి "కనకనే తిమ్మన్న అలా అయిపోయా" డని గర్వించింది.

తిమ్మన్న స్ఫురించాటప్పటికి వోరచూపులు వచ్చాయి.

చూస్తుండగానే అవి మదనబాణా లయిపోయాయి.

"నాదగ్గిరా నీఆటలు?" అంటూ, మించుటద్దం, ఆబాణాలను తిప్పికొట్టింది.

దీనా దానా సిగ్గుపడిపోయి, గదిలోకి పరిగెత్తి, మంచానికి చేరబడి, మొగం తలగడలో గుచ్చేసుకుం దామె.

మొదట అది మంచిరక్షణగానే కనపడింది; కాని వొక్క క్షణానికి, ఆదిండు, విశాలమైన తిమ్మన్న వక్షస్థలం లాగా, అతని చూపులతో వుత్సుక అయి, అతని మాటలతో ఉత్తేజిత అయి, అతని చేతుల్లో కరిగిపోయి తానావక్షస్థలంమీద మొగం పెట్టుకుని పరవశ అయి వుండినట్టూ స్ఫురించగా మరీ సిగ్గుపడిపోయింది.

ఇక అక్కడ కూడా వుండలేక పెరటి తలుపు తీసింది.

గుమ్మంలో అడుగు పెట్టాటప్పటికి ముందు లేగదూడ కనపడిం దామెకి.

తిందా మంటే గడ్డిపరకలు లేక, తాగుదా మంటే నీళ్లచుక్కలు లేక—తనకేసి చూసేవారే లేక, వుసూరుమనిపోయి వుండినట్టు నుంచుని వుం దది.

దాన్ని చూడగానే జాలిపడిం దామె.

"అయ్యో, నాగొడవలో నీమాటే మరిచిపోయాను పాపం" అని నొచ్చుకుంటూ, నీళ్లకిన్ని పట్టుకువెళ్లి దగ్గిర వుంచింది; గాని అది ముట్టుకోలేదు.

"ఏం చెప్మా?" అనుకుంటూ చెంగలిపరకలు ముందు పడేసింది; గాని అవీ ముట్టుకోలే దది.

ఆమెకేసయినా చూడలేదు.

దానిమీదా "వెర్రిముండా! ఆలస్యం చేశానని కోపంవచ్చిందా?" అని బెల్లిస్తూ, బుజ్జగిస్తూ నిమురుతూ దగ్గిర కూచుంది.

పట్టునారాల్లాంటి చెంగలిపరకలు పీకి తీసి నోటికందించింది; కాని అప్పటికీ అది సుముఖం కాలేదు.

దాంతో "ఏం, ఏం వచ్చిందీ?" అని కంగారుపడిం దామె.

వయస్సుకి అదింకా పాలదే గాని వొకపక్క పొలాన్ని తానుతూ వుండడంవల్ల సంవత్సరం దాటిన కిర్ర లక్షణం దది.

విడిచిపెడితే పెద్దపెద్ద అంగలు వేస్తూ లేడిలా పరిగెడుతుం దది.

నడిస్తే యేనుగుపిల్లలా వుంటుంది గంకేస్తే పులిపిల్ల బొబ్బరించిన ట్టుంటుంది.

"రెండునందల రూపాయల వెలగల గిత్త అవుతుంది నా నాయనా" అని మురుస్తూ అతిగారంగా పెంచుకుంటోంది గోవిందమ్మ దాన్ని.

అలాంటిది దూడ యిప్పుడిలా వుండడం చూశాటప్పటికి దిగులుపట్టుకుం దామెకి.

నిట్టూర్పు విడుస్తూ అప్రయత్నంగా కళ్లు మూసుకుం దామె.

కడుపు తరుక్కుపోగా, అప్రయత్నంగానే మళ్లీ కళ్లు తెరిచి చూశాటప్పటికి, నేల చూడ కాక, తన యెదట, మొగం వేలా వేసుకుని భూషయ్య నుంచునివుండినట్టు తోచిం దామెకి.

"నీ ప్రేమకు జేమిటో నువ్వేమిటో, యిక నేనెందుకూ నీకూ?" అంటూ అతను కన్నీళ్లు పెట్టుకున్నట్టున్నూ తోచింది.

హృదయం కలుక్కు మంది.

ఒళ్లంతా చీములూ జెర్రెలూ పాకుతున్నట్టయి "నాథుడా" అంటూ వెంటనే దూడమీద వాలిపోయింది.

33

"గోవిందమ్మత్తా!"

ఇది విని వులిక్కిపడింది గోవిందమ్మ.

ఒక్క క్షణం గడిచాక, మళ్లీ పిలుపూ తలుపు చప్పుడూ వినవచ్చాయి.

దూడని విడిచి పెట్టి, కూచునే వుండి వెనక్కి జరిగింది; కాని అప్పుడూ మాట్లాడలేకపోయిం దామె.

మరొక్క క్షణానికి "అత్తయ్యా" అని పిలుపూ, యీమాటు సందుతలుపు గుంజిన చప్పుడూ వినిపించాయి.

అప్పటికి గుర్తుపట్టి "ఆ, అ, మాడా!" అని బయలు పిలిచింది గోవిందమ్మ.

"నేనే నమ్మా! సందురమ్మన" అంది మాడమ్మ.

ఒక్క అంగలో వెళ్లి గోవిందమ్మ తలుపు తియ్యగా, ఒక్క దూకున లోపలికి వచ్చి "భూషయ్యబావ కులాసాగా వున్నాడంట గోవిందమ్మత్తా! వెళ్లినప్పటికంటే బాగున్నా డంట" అని కళ్లు తిప్పుకుంటూ ఆమె చేతులు పట్టుకుంది మాడమ్మ.

"మామ్మ, మాతల్లే, చల్లని కబురు తెచ్చావమ్మా—"

"అధికార్లు మహా మెచ్చుకుంటున్నా రంట బావని. యుద్ధం పూర్తి అయాలోపున పెద్దవుద్యోగం అయిపోతుం దంట బావకి. మరేం? అత్తోయ్! పెళ్లికూతుర్ని రక్షించాడంట బావ" అంటూ గోవిందమ్మని కుదిపేసింది మాడమ్మ.

"పెళ్లికూతుర్నా?" అనడిగింది గోవిందమ్మ చకిత అయి.

"అప్పుడే వచ్చారంట గుళ్లోకి, పురోహితుడు మంత్రాలు చదువుతున్నా డంట. అనాటున వచ్చిపడ్డా రంట శత్రువులు. అంగట్లో వొకడు కత్తితీసి పెళ్లికూతుర్ని ఖూనీ చెయ్యొత్తాడంట"

"అయ్యో, అయ్యో"

"ఆడాళ్లందరూ గొల్లుమన్నా రంట. అంతకి ముందే సింహప్పిల్లలా వురికి ఆచెయ్య నరికేశా డంట బావ"

"నాతండ్రి, నాతండ్రి" అంటూ వొక్క క్షణం ఆనందవిహ్వల అయి వుండిపోయింది గోవిందమ్మ.

మరో క్షణానికి "నాతండ్రిమీద దేవుడికి దయవస్తుందమ్మా! నాతండ్రికి దేవుడు మంచిపెళ్లాన్ని—"

ఇంతవరకూ అని, డగ్గుత్తిక పట్టుగోగా మళ్లీ వొక్క క్షణం ఆగిపోయి, చివరికి "ఎనుకూరుస్తా డమ్మా" అని మాట పూర్తి చేస్తూ మాడమ్మని గుండెల కదుముకుంది గోవిందమ్మ.

"మంచి పెళ్లాన్ని" అన్నప్పుడు, గోవిందమ్మకి, మాడమ్మ చూపుల్లో వైలక్షణ్యం కనపడింది.

ఆమాట విన్నప్పుడు, మాడమ్మకి, గోవిందమ్మ చూపుల్లో మమకారం కనపడింది.

చకితలై వొకరి కళ్లల్లోకి వొకరు అప్రయత్నంగా చూసుకున్నారు.

గోవిందమ్మ చూపులకు సిగ్గుపడిపోయి మాడమ్మ కళ్లు మూసేసుకుంది.

మాడమ్మ లజ్జను గ్రహించి, ఉత్సుక అయి గోవిందమ్మ, వికసనోన్ముఖా లయిన తామరమొగ్గలలాంటి ఆకళ్లు ముద్దాడి "ఇదంతా నీకెవరు చెప్పారు తల్లీ?" అనడిగింది గోవిందమ్మ.

"కొండ్రావుబాబు"

"కొండ్రావా?" అంటూ చకిత అయి చూసింది గోవిందమ్మ.

"అవును, గణపతిరాయడు తాతగారి కొండ్రావు."

"అతగా డెప్పుడు వచ్చాడూ?"

"రెండు గంట లయింది"

"ఇందాకటి బస్సులో వచ్చాడు కామోసు" ననుకుని, గోవిందమ్మ "తమ్ముడు కులాసాగా వచ్చాడా?" అనీ "ఎందుకు వచ్చాడూ?" అనీ ఆత్రంగా అడిగింది.

"యుద్ధానికి నువ్విక పనికిరావు—"

"అదేం?" అనడిగింది గోవిందమ్మ నిర్విణ్ణ అయి.

"నీలమండల దగ్గిరికి—ఎడమకాలు—"

"ఏమయింది తల్లీ?"

"తెగ్గొట్టేశారు, శత్రువులు"

"హరిహరీ! హరిహరీ!"

ఇలా అంటూ గోడకి చేరబడిపోయింది గోవిందమ్మ.

"ఇంకెక్కడా దెబ్బ తగల్లేదు ఇంచక్కన్నాడు మనిషి అదొక్కటే లోటు"

"పాపం, పాతికేళ్లవాడు, ఎలాగమ్మా?"

"మొండికాలు చూసి వొకకంట యేడ్చి, అలాగేనా బొంగుండినందుకూ, ఇంటికి వచ్చినందుకూ వొకకంట సంతోషించింది పిన్నమ్మ."

చూస్తుండగా గోవిందమ్మ కళ్లు బాష్పప్లుతా లయిపోయాయి.

"ఏ కాలోన్నో యే చెయ్యో పోయి మీ మామయ్యకూడా అలా బతికుండరామా తల్లీ?" అని విచారిస్తూ పమిటకొంగుతో మొగం కప్పేసుకుం దామె.

నివ్వెరపోయింది మాడమ్మ.

"దెబ్బతిన్నా యెదటివాణ్ణి కూలగొడితే అదో గొప్ప. మొగాడయినవాడికి అదే ఆభరణం. మరదలికదో లోటా అమ్మా, మొదటికే కూల్చేశాడు దేవుడు నన్ను"

ఇలా అని వెక్కివెక్కి యేడ్చింది గోవిందమ్మ.

మాడమ్మ కళ్లు కూడా చెమ్మగిల్లాయి.

"పోటుతిని నామహారాజు ఆస్పత్రిలో చావుబతుకుల్లో వుంటే "పదేళ్లుగా రెండు మూడు జిల్లాలు గగ్గోలు పెట్టేస్తున్న గజదొంగనాయకులను నరికేశావు. గొప్ప వీరుడివి" అంటూ టెలిగ్రాములమీద టెలిగ్రాములు గుప్పేశా రెక్కడెక్కణ్ణించో అధికార్లు. "బతుకుతావు, సబినస్పెక్టరు వవుతావు. బెంగటిల్లిపోకు" అంటూ గుంటూరిలో వున్న అధికార్లందరూ క్షణక్షణానికి వచ్చి ధైర్యం చెప్పేవారు. పట్నానికి పట్నం అంతా విరగబడింది నామహారాజుని చూడ్డానికి. అదంతా చూసుకుని, అలాంటి స్థితిలో కూడా అలాంటి వీరుణ్ణి కట్టుకున్నందుకు గర్వించుకున్నాను నేను; కాని నాపాపం—బద్దలాసిపోబట్టి—"

ఇక మాట్లాడలేక మళ్లీ మొగం కప్పుకుని సన్నసన్నంగా యేడ్చింది గోవిందమ్మ.

అది చూసి ముందు అప్రతిభ అయిపోయింది మాడమ్మ; కాని వొక్క క్షణానికి మనస్సు నిబ్బరించుకుని, పరిస్థితులు మార్చెయ్యాలని నిశ్చయించుకుంది.

ఆలోచించగా మెరుపులాగ వొక వుపాయం కనపడింది.

వెంటనే అందుకుం దామె.

"భూషయ్యబావనీ అధికార్లలాగే మెచ్చుకుంటున్నా రంట. మున్నసే జమాదారు పని—"

ఈమాట చెవిని పడేటప్పటికి, అంత దుఃఖంలోనూ గోవిందమ్మ మాతృహృదయం బ్రహ్మానందం అనుభవించింది.

దబాటువాన వెలిశాక, మారుజల్లింకా పడుతూనే వుండగా యెండ వస్తే ప్రకృతి అంతా విలక్షణకాంతితో మెరిసేటట్టు, దుఃఖం తగ్గాక, కన్నీళ్లింకా నిలిచిపోకుండానే ఆనందం కలగడంవల్ల ఆమె మొగం అపూర్వశోభావంతం అయింది.

దాంతో "జమాదా రయిపోయాడా తల్లీ నాకొడుకూ?" అంటూ గభీమని పొదివి పట్టుకుని మాడమ్మని వూపేసిం దామె.

ఆబిగికౌగిలి పుక్కిరిబిక్కిరి కలిగిస్తున్నా ఆగౌరవం అంతా తనదే అన్నట్టు మురుస్తూ "ఇంకా పెద్దవుద్యోగస్థు డయిపోతాడంట బావ" అంది మాడమ్మ, వూపిరి తీసుకుంటూ. [6 వ పేజీ చూడుడు]

గ్రంథప్రీతి

మంచిగుడ్డలంటే కొందరికి, మంచి మేజాలు కుర్చీలంటే కొందరికి, మంచిపటాలంటే కొందరికి ప్రీతియున్నట్లే మంచిపుస్తకాలంటే కొందరికి ప్రీతి. అది సహజంగా వచ్చే ఒకగుణము. యౌవ్వనములో అకాలమరణము చెందిన కీ. శే. ఏ. వెంకట్రామన్‌వంటి పుస్తకప్రీతిగలవారి నింకొకరిని ఎరుగను. ఆయన మహాదీక్షగా పుస్తకాలు చేర్చేవాడు. వాటిని చదువనీ చదువకపోనీ వాటి సాహచర్యమతనిని పులకరింపజేసేది. భార్యాబిడ్డల యెడల అందరూ ప్రత్యేకముగా చూపించే ప్రేమ అంతా ఆయన పుస్తకాలమీద ధారపోసేవాడు. ఎవరైనా ఒకపుస్తకము తీసికొనిపోయి సకాలములో మరల్చి ఇవ్వకపోయిరా ఆయనకు కలిగేదుఃఖానికి మేర లేదు. నావిశ్వాస మేమిటంటే ఆయన పుస్తకాలను పిల్లలకలె లాలించేవాడు. శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు గ్రంథప్రేములలో ఇంకొక అద్భుతవ్యక్తి. కాని, ఈయన వట్టి అట్టల సొంపు జూచి ఆనందించువాడుగాడు. ఈయన గ్రంథాలయములో పేర్చిపేర్చిన మహత్తరవర్గమున్నది. దినవ్యసనములో నిది సంపాదితము. అందులో ఈయన సంతోషింగ మెదడుకు బరువని తోచకుండా కాలము గడుపుతాడు. కొన్నిటిని జాగ్రత్తగా పఠిస్తాడు. కొన్నిటిని అలమరాలలో నలంకరింపనుస్తాడు

—ఖాసా సుబ్బారావు.

గృహవైద్యం

ఆయుర్వేద వైద్యుడు

సెగ (గనేరియా)

ఇది అంటువ్యాధి. సంభోగమువల్ల సంభవించును. స్త్రీ వలన పురుషునకుగాని, పురుషునివలన స్త్రీకిగాని అంటును. సాధారణముగ రోగము అంటుకున్న తరువాత 2 మొదలుకొని 8 దినములలో వ్యాధిలక్షణములు కనపడును. ముందుగ మూత్రద్వారము వద్ద దురద మొదలుపెట్టును. ఇటుల 2, 3 దినము లుండి మూత్రనాళమునుండి స్రవణను ప్రారంభించినతరువాత మూత్రవిసర్జన బాధగ నుండును. చీపు మంట వగైరాలుండును. మూత్రము బహుస్వల్పముగ నుండును. ఒకప్పుడు బొట్లుబొట్లుగ పడును. మూత్రము విసర్జన చేయవలయునని తరుచు అనుమానము నుండును. కాని మూత్రము వెడలదు. మూత్రద్వారము వాచును. ప్రారంభములో పలుచగనుండు స్రవణము చిక్కపడును. యెక్కువగును. పసుపుపచ్చని రంగుగనుండును. ఈస్థితికి వచ్చినపుడు, నడుములోను, కటిప్రదేశమునందును నొప్పిపుట్టును. జ్వరముగూడ వుండవచ్చును. విరేచనబద్ధము యేర్పడును. ఆకలిమందగించును. మూత్రము రాక కేవలము నెత్తురేపడును. మూత్రనాళము వాచుటవల్ల మూత్రము ఆగిపోవుటగూడ కలుగును. ఇట్టిస్థితిలో చికిత్సించనియెడల వ్యాధిపైకి వ్యాపించును. ఇటుల కొంతకాల ముండి (షుమారు 3, 4 వారములు) బాధలు తగ్గినటు లుండును. అప్పటికి దీర్ఘవ్యాధిలో చేరును. కాని పేమునమునకు చిరక పిండినసీటివంటి స్రవము వెడలును. మూత్రనాళములో పుండు అగును. వ్యాధి శుక్రకములనుకు గూడ వ్యాపించి శుక్రమును పాడుచేయును. గజ్జలలో బిళ్లలుకట్టును. అండములు వాచును. ఇది దీర్ఘవ్యాధి అయినను కనపడును లేక వ్యాధి తీవ్రముగనుండునపుడు గూడ సంభవించవచ్చును.

దీర్ఘవ్యాధిగవుండి కారణాంతరములవల్ల తీవ్రరూపము దాల్చవచ్చును. స్త్రీలకు ఈ వ్యాధి కలిగినపుడు భగోష్ఠములు వాచును, ఎర్రబారును. భగోష్ఠమునందు పుండు అగును. తెలుపలవుండినపుడు బాధగనుండును. మూత్రనాళముగూడ వ్యాధికి లోనగును. భగోష్ఠమునుండి యోనికి గర్భాశయ ఉపాంగములకు వ్యాధి వ్యాపించును.

రోగికి విశ్రాంతి అవసరము. తీవ్రముగనున్నపుడు పరుండియే యుండవలెను. మసాలావస్తువులను విసర్జించవలెను. కాఫీ, టీలుగూడ మానుట అవసరము. సంభోగము వ్యాధి నిశ్శేషముగువరకు వర్జించవలెను. ఉష్ణకరములగు పదార్థములను తినగూడదు. విరేచనబద్ధము లేకుండ చూచుకొనవలయును. అవసరమైన విరేచనౌషధములనుపయోగించవలయును.

మూత్రనాళమునుండి వెడలు ద్రవము కండ్లకు, నోటికి అంటనీయకూడదు. వ్యాధి తీవ్రదశలో నుండునపుడు పిచ్చికారీలు చేయగూడదు.

కుశాసారివాము	180 గ్ర.
కురంజివాము	180 గ్ర.
దాల్చినచెక్క	90 గ్ర.
దూసరతీగె	2 తో.
మంచిగంధపుపొట్టు	1 ,,

వేసి 12 ఔన్సుల నీరుపోసి 6 ఔన్సులకు కాచి వడపోసి పంచదారవేసి 4 గంటలకు ఒకసారి తీసుకోవలెను. తీవ్రత కొంత తగ్గినపిమ్మట దినమునకు 4 సార్లు తీసుకొనవలయును.

ఉదాహృతాలు

ప్రపంచధర్మం

వృత్తివిభజనమే సంఘములోని యెక్కువ తక్కువలకు కారణమయిందనడానికి వీలులేదు. ఈహెచ్చుతగ్గులు వృత్తివిభజనముచేతనేగాక వృత్తిభేదములవల్లగూడా వస్తున్నవి. ధనం బలం గలుగజేస్తుంది. రెంటినీ జ్ఞానం పంచుతుంది. జడమును శక్తి, శక్తిని చైతన్యమూ నడుపుతవి. యిది ప్రపంచధర్మం.

—పున్నవ లక్ష్మీనారాయణ.

* * *

లాభసాటి

యూరోపియనులతోచేరిన దేశీయులకు కల్లుసారాయిత్రాగుడు బాగా అలవాటైనది. నీతిదృష్టిలో యిది తప్పయినప్పటికీ, దీనివల్ల గవర్నమెంటుకు చాలా రివిన్యూ వస్తున్నది. కంపెనీకొలువులో నున్నవారు మంచిబట్టలను వేసుకొనుచున్నారు. ఈబట్టల మీద సుంకము లున్నవి. కాబట్టి, యిందువల్లకూడ, గవర్నమెంటుకు మంచి రాబడి వచ్చుచున్నది. కలకత్తాలోసంగతి చెబుతాను. ఇంగ్లీషుభోగములలో పడి కొట్టుకోవడం నేటివులకు నానాటికి యెక్కువగుచున్నది. వారి యిండ్లలో మంచిమంచి నాగరికమైన సామానులు చేరుచున్నవి. చాలామంది గడియారాలు వేసుకుంటున్నారు. బగ్గీలలో ఎక్కి తిరగడం వారికి మోజావారు. సారాలుకూడ బాగా తాగుతారట.

—హోల్టు మెకంజే.

తారతమ్యం

అలిపూరుజెయిలులో నుండిన డాక్టరు డాలేదొర నాతో నిట్లనిరి. 'భరతఖండమునందలి సంస్కృతి గల పెద్దమనిషిని, పామరుని, సంఘమందు గౌరవము గల వ్యక్తిని, జెయిలులోని ఖయిదీని, వీరి నెవరినిగురించిగాని విని స్వయముగా జూచి, యనుభవమును గడించినకొలదియు ప్రవర్తనలో నేమి, గుణమందేమి మాకంటె మీ రెంతో ఉత్కృష్టులను నా భావము దృఢమైనది. యీ దేశపు ఖయిదీకిని, యూరపుదేశపు ఖయిదీకిని మిన్నుకు మన్నుకు, స్వర్గమునకు పాతాళమునకు గలంత అంతరము కలదు. ఈ యువకులను జూచి నా యీ భావము మరింత దృఢపడినది. వీరి చరిత్ర, ప్రవర్తనలను, నానా సద్గుణములను జూచినయెడల వీరు హత్యాకారు లనిగాని అరాచకు లనిగాని యెవరు నూహించగలరు? వారిలో క్రౌర్యము, ఉద్రేకము, అధైర్యము, లేదా తిరుగుబాటు ఇది లవమేని లేవు'

—అరవిందఘోష్.

* * *

ఇంతే!

నూటాపాతికసంవత్సరాలక్రితం ఫ్రాన్సులో నెపోలియన్ పాలించుచూవున్నంతకాలమూ, శాంతికి స్థానం లేదని ప్రపంచం గుర్తించింది. శాంతికి భంగంకలిగేది మంచి సైన్యంవల్లగాదు, ఆసైన్యాన్ని ఉపయోగించే సామ్రాజ్యవాదులవల్ల. కనుక అలాంటి సామ్రాజ్యవిస్తరణకాంక్ష దృక్పథం ఉన్నంతవరకూ ప్రపంచస్థితి ఇంతే!

—వెండెల్ విల్కీ.

కథలు-గాథలు ★ శ్రీ దిగవల్లి వేంకటశివరావు

వజ్రాలమహిమ
సీతారాముల శాపము

"దేవాలయాలలోని విగ్రహాల నగలను ముట్టుకుంటే ఘోరమైన శాపం తగులుతుంది. ఆపాప ఫలాన్ని వంశపారంపర్యా అనుభవించవలసివస్తుంది." అని మొగలు చక్రవర్తి టెవర్నియరు అనే ఫ్రెంచి దేశీయుడితో అన్నాడు. ఈమాట టెవర్ని యనుభవంలోనే రుజువు అయింది. ఈ టెవర్నియరు 1638–68 మధ్య అయిదు సార్లు హిందూదేశానికి వచ్చి దేశమంతా తిరిగి చూశాడు. టెవర్నియరు వజ్రాలవ్యాపారంచేసి చాలా సొమ్ము ఆర్జించాడు. ఎక్కడనైనా అపూర్వమైన వజ్రం వున్నదంటే యెలాగైనా దాన్ని సంపాదించాలని ప్రయత్నించేవాడు. ఇతడు మొగలు చక్రవర్తి దయ సంపాదించి ఆయనతో వెళ్లి హిమాలయపర్వతాలలో వుండే వజ్రపుగనులు చూశాడు. అప్పుడు చక్రవర్తి టెవర్నియరు కొక మహావజ్రాన్ని బహుమానంగా యిచ్చాడు. అసమయంలోనే చక్రవర్తి టెవర్నియరుకు బర్మా వజ్రం సంగతి చెప్పాడు. ఐరావతీ నదీతీరాన్ని వున్న పగను అనే నగరంలో ఒక పురాతన దేవాలయంలో ఒక స్ఫటికంలో చెక్కిన్న సీతారాముల విగ్రహాలు వున్నాయి. ఆవిగ్రహాల మెడలోను వక్షస్థలాలమీదను భక్తులు సమర్పించిన అనేక అమూల్యరత్నాల ఆభరణాలు వున్నాయి. వాటిలో కల్లా అందమైనదీ, అపూర్వమైనదీ ఒక వజ్రం వున్నది. అది రెండువేల సంవత్సరాలనుంచి ఆవిగ్రహాలకు అలంకారంగా వున్నది. అది పూర్వం బర్మారాజు కొమరితయైన బిస్సున్ ధరించేది. ఆపిల్ల ఆతితాయిలవల్ల బలవన్మరణము నందినది. దీని పూర్వచరిత్రను గురించి యింక ఏమీ తెలియదు. అని చక్రవర్తి చెప్పాడు—

వజ్రాపహరణం:— ఎలాగైనా అవజ్రాన్ని అపహరించాలని టెవర్నియరుకు కోరిక కలిగింది. అతడు ముందుగా మండలేపట్నం వెళ్లాడు. పగను చాలా దుర్గమమైన ప్రదేశంలో వుంది. అక్కడికి వెళ్లడం చాలా కష్టం; అయితే టెవర్నియరు ఫ్రెంచి దేశాన్నుంచి వచ్చిన ఒక గొప్ప దొర అనిన్నీ, హిందూదేశాన్ని ఏలే చక్రవర్తికి స్నేహితు డనిన్నీ, అతని ప్రఖ్యాతి అతనికంటె ముందుగానే పాకినందువల్ల అతడు గమ్యస్థానానికి దగ్గిరికి వచ్చినకొద్దీ చాలా దాతృత్వం కనబరుస్తూ దానధర్మాలు చెయ్యడం ప్రారంభించాడు. తనను ఒక మహారాజు అని అందరూ అనుకోవడం మొదలు పెట్టారని టెవర్నియ రన్నాడు.

విదేశీయుడిని— అందులో తెల్లవాడిని— దేవాలయంలోనికి సులభంగా రానివ్వరు గాని టెవర్నియరుకు ఇది సాధ్యమైనది. దేవాలయంలో కాలుపెట్టగానే టెవర్నియరు ఎంతో భక్తిపరుడిలాగ సాష్టాంగపడి దేవుడికి నమస్కరించాడు. ఈ సీతారాములను చూడలేక కళ్లు మిరిమిట్లు గ్రమ్మినా యేమో అనేటట్లుగా తన అరచేతి వేళ్లను కళ్లకు అడ్డము పెట్టికొని ఆ వేళ్ల సందుల నుంచి తాను అపహరించదలచిన అపూర్వ వజ్రం ఎక్కడ వుందో కనిపెట్టాడు.

తన రాకయొక్క వింత కొంత తగ్గి పాత బడేవరకూ ఐదురోజులు పగనులో నుండి ప్రతిరోజు ఉదయమూ, మధ్యాహ్నమూ, రాత్రీకూడా దేవాలయంలోకి వెళ్లి సీతారాములను అర్చిస్తూ వుండేవాడు. వెళ్లినప్పుడల్లా ఒక రత్నాన్ని బహుమానం యిచ్చేవాడు. అవి ఎక్కువ విలువైనవి కాకపోయినా అర్చకులకుమాత్రం అతనిపైన చాలా గౌరవం కలిగింది.

ఐదోనాటిరాత్రి వెన్నెల లేదు. అందువల్ల టెవర్నియరూ, అతని అనుచరులూ ప్రయాణానికి సిద్ధపరచిన ఏనుగులను ఎవరూ గమనించలేదు. మొదట పగనుకు వచ్చేటప్పుడు వేసుకొన్న తెల్లని దుస్తులు తీసివేసి వీళ్లు నల్లటి దుస్తులు ధరించారు. అందువల్ల నక్షత్రాల వెల్తురు వీళ్లపైన పడి గుర్తు తెలుస్తుందనే భయంలేదు. హఠాత్తుగా అర్ధరాత్రి వేళ ఇంత పొద్దు పొయ్యేవరకూ ఇంకా ఆ దేవాలయంలో దిగబడిన ఏ అర్చకునివో, సేవకుడిదో ఒక్క కేక వినబడి మళ్లీ గొంతుక నొక్కినట్లు ఆగిపోయినది. ఆగుడిలో రాతిచపటామీద సాధారణంగా పడుకునే బిచ్చగాళ్లకు నిద్రాభంగమై ఒకమాటు ఇటూ అటూ కదిలారు. ఇంతలో వాళ్ల కాళ్లు చేతులు బంధింపబడి నోళ్లల్లో గుడ్డలు కుక్కినందువల్ల ఏమీ చెయ్యలేక పొయ్యారు. సీతారాముల విగ్రహాల దగ్గరికి గబగబ పోతూ వున్న పాదాలచప్పుడు బంగారు గొలుసులు కదిల్చిన చప్పుడు దాని తరవాత వీధిలో ఏనుగుల పాదాల చప్పుడు వినబడింది. ఇంతే—అంతా సద్దు అణిగింది.

అమర్నాడు పొద్దున్న దివ్యవజ్రం పోయిన సంగతి తెలియగానే లబాయిలూ దిబాయిలూ, ఎవరు యెత్తుకుపోయివుంటారు? అని అర్చకులు ఒకరినొకరు ప్రశ్నించుకున్నారు. బిచ్చగాళ్లను కట్టిన తాళ్లు విప్పుతూవుండగా కొత్తగావచ్చిన వారు అర్ధరాత్రి వెళ్లిపోయారనే కేకలు వినబడ్డాయి.

శాపంయొక్క పీడ ప్రారంభం

టెవర్నియరు కోరిక సఫలమైంది. వజ్రం పోయిన సంగతి అర్చకులకు తెలిసేటప్పటికి అతనూ అతనినుచరులూ తప్పించుకొని చాలాదూరంపోయారు. ఈవజ్రంతో టెవర్నియరు ఫ్రెంచిదేశానికి వెళ్లగానే ఫ్రెంచిరాజైన పదున్నాలుగో "లూయీ" వజ్రంమీద కన్నువేశాడు. టెవర్నియరుకు అమ్మకం యిష్టంలేదు. ఇతనికి లక్షనవరసులూ ఒక ప్రభుబిరుదూ ఇస్తానని రాజు అనడంవల్లనూ ఆసమయంలోనే టెవర్నియర్ కొడుకు ఋణబాధవల్ల ఆస్తినంతా తాకట్టుపెట్టినట్లు తెలిసినందువల్లనూ టెవర్నియరు ఒప్పుకున్నాడు. టెవర్నియరు మళ్లీ తూర్పుదేశానికి వెళుతూ దారిలో తీవ్రమైనజ్వరంతో బాధపడి చనిపోయాడు. దారిలో అడవికుక్కలు పీక్కుతిన్నాయని కొందరన్నారు. ఏమైతేనేమి టెవర్నియరు దుర్మరణం పొందాడు. ఇది సీతారాముల శాపఫలితమని కొందరన్నారు.

వజ్రంలో పిశాచం

ఫ్రెంచిరాజు ఈవజ్రాన్ని చెక్కించినందువల్ల 67 క్యారెటుల దైంది. దాన్ని రాజు ధరించేటప్పటికి దాని నీలవర్ణం చూసి అందరూ ఆశ్చర్యపడ్డారు. ఈవజ్రం ధరించినందువల్ల రాజుగారికి కేమీ కీడు రాలేదు గాని దాన్ని ధరించిన ఆయన ప్రియురాండ్రకు స్నేహితులకు మాత్రం రాజాదరణను పోవడమో, గౌరవము పోవడమో, చెరలో దుర్మరణం చెందడమో జరిగేది. అందువల్ల ఈవజ్రంలో ఏదో పిశాచమున్నదనిన్నీ పెట్టుకున్న వాళ్లను నాశనం చేస్తుం దనిన్నీ పుకారులు బైలుదేరినాయి. ఫ్రెంచిరాజు పదహారవ "లూయీ" భార్య మేరీ అంటాయినెట్టు దీనిని ధరించింది. ఫ్రెంచి ప్రజావిప్లవంలో ఆ రాణీప్రాణాలను గోల్పోయింది. విప్లవం జరిగిన తరవాత 1792 లో తక్కిన జవాహిరీతోపాటు ఈవజ్రాన్ని ఎవరో అపహరించారు.

దుర్మరణాలు-దురదృష్టాలు

తరవాత కొంతకాలానికి వజ్రాలముచ్చుల చావడి అనతగిన "ఆంస్టర్ డాం" లో "ఫాల్స్" అనే వజ్రాలవర్తకుడి దగ్గిరికి ఈ వజ్రం ఎలాగో వచ్చింది. అతని కిచ్చినవాడు దానిని కొయ్యమన్నాడు. అతను కొన్ని నెలలు కష్టపడి పని పూర్తి చేసేటప్పటికి దానిని అతని కొడుకు హరించి అమ్మివేసి ఆసొమ్ముతో వ్యభిచారాలలోనూ దుర్మార్గాలలోనూ పడి పాడై ఆత్మహత్య చేసుకొన్నాడు. ఈ పుత్రవాడిదగ్గర ఆ వజ్రాన్ని దాని నిజమైన విలువలో 10 వ వంతుకు ఫ్రాన్సిస్ బాయిలూ అనే ఫ్రెంచివాడు కొన్నాడు. ఫ్రాన్సులో అమ్మలేక, లండనుకు పోయి అమ్మదలచి అందుకు సొమ్ములేక రహస్యంగా అవజ్రంలో ఒక చిన్నముక్క కోయించి అమ్మి కొనినందుకు కొంత సొమ్మిచ్చి మిగతా సొమ్ముతో లండను వెళ్లి అవజ్రాన్ని తన జోడు మడములో దాచుకొని తిరిగేవాడు. అమ్మడానికి భయపడి పీకులు పూడ్చే పాకీ పని చేస్తూ జీవించేవాడు. తిండిలేక మాడి మాడి ఆకలిబాధ భరించలేక ఆఖరికి ఎలియాసన్ అనే యూదుజాతి వజ్రాలవర్తకుడిని పిలిచి తన వజ్రాన్ని 5 వేల నవరసుల కిచ్చివేస్తానన్నాడు. ఎలియాసన్ ఆలోచించి చెప్తానని మళ్లీ వెళ్లేటప్పటికి ఆ యువకుడు శోషిల్లి చచ్చిపడివున్నాడు. ఎలియాసన్ దగ్గర అవజ్రం 1880 వరకూ వుంది. తరవాత దానిని తామస్ హేన్రీహోపు అనే ప్రభువుకు 18 వేల నవరసులకు అమ్మాడు. అవజ్రం నిజానికి 30 వేలు చేస్తుంది. దీనికి అప్పటినుంచీ "హోపు వజ్రం" అని పేరు వచ్చింది.

హోపు ప్రభువు

ఈవజ్రం వచ్చిన ముహూర్తాన హోపు ప్రభువుకి అన్నీ నష్టాలే. చాలా ఆస్తినష్టపడి కాపురంచెడి మనోవ్యాధితో బాధపడ్డాడు. హోపుగారు 1891 లో మే యోహ్ అనే నటకురాలిని పెళ్లాడి అవజ్రాన్ని ఆమెకుయిచ్చాడు. అవజ్రంయొక్క పీడవల్లనే తాను ఇంకొకనితో పారిపోయినానని ఆవిడ తరవాత చెప్పింది. హోపు ప్రభువు ఆమెతో 1902 లో విడాకులు పొందాడు. అతనికి సొమ్ము అవసరమై అవజ్రాన్ని విక్రయించాడు.

ఇంకా కొన్ని దుర్మరణాలు

1908లో ఈవజ్రాన్ని రష్యాదేశపుకోటీశ్వరుడున్నూ ప్రభువున్నూ అయిన ప్యారిసులోని ఒక నటకురాలిని ప్రేమించి ఈవజ్రాన్ని ఒక రాత్రి ఆవిడకి ధరించడానికి ఇచ్చాడు. అవజ్రం ధరించి ఆవిడ రంగస్థలంమీదికి రాగా ఇతని కేమితోచినదో గాని తుపాకితో ఆమెను కాల్చివేశాడు. రెండు రోజులలో ఈకనిటోవిస్కీని యెవరో పొడిచి చంపివేశారు. అవజ్రాన్ని ఈప్రభువుకి అమ్మినవర్తకుడు కొలట్ అనేవాడు తన వజ్రం ఖరీదు సొమ్ము తనకు రాదనే అధైర్యంతో ఆత్మహత్య చేసుకొన్నాడు. అవజ్రం మళ్లీ ఒక గ్రీకు వర్తకుడి చేతిలో పడింది. అతడు టర్కీసుల్తాను అబ్దుల్ హమీదుకు అమ్మాడు. అమ్మినరోజు రాత్రే ఆ గ్రీకువర్తకుడు, అతని భార్యాపిల్లలూ ఒక పర్వతం ప్రక్క ప్రయాణంచేస్తూ అగాధమైన లోయలో పడి మరణించాడు?

తురుష్కసుల్తాను పదచ్యుతి

టర్కీసుల్తాను దగ్గర అవజ్రంకు కాపలా కాసే సేవకుడిపైన సుల్తానుకు ఆగ్రహం వచ్చి బందిఖానాలో పెట్టి చావగొట్టినందువల్ల వాడికి పిచ్చి యెత్తింది. తరవాత ఆ సుల్తానుకు విశ్వాసపాత్రుడుగావుండే ఖోజా వాడికి అవజ్రం వశం చేశాడు. ఆ ఖోజా వాడిని ఎవరో గొంతుక పిసికి చంపారు. తరవాత టర్కీదేశ యువజనసంఘం ఆ సుల్తానుగారిని తోసి రాజన్నారు.

అఖరికి అమెరికా

మళ్లీ కొన్నాళ్లదాకా అవజ్రంఏమైనదో తెలియదు. 1911 లో వజ్రాల కంపెనీలో మెక్లీన్ సతి అనే ఆమె దానిని కొన్నది. అప్పటినుంచీ ఆవిడ ఆ కంపెనీతో ఒక వ్యాజ్యం తగాదాతో చిక్కునుంది. ఈ వజ్రంమీదున్న అపఖ్యాతివల్ల కొనేటప్పుడు ఒక గమ్మత్తు షరతూ నిర్ణయించుకున్నారు. కొన్నవాళ్లకు ఏదైనా ఆపదవచ్చే సందర్భంలో వజ్రం వాపసు చేసే పద్ధతిని 60 వేల పౌనుల ఖరీదు అని మొదట అన్నారు గాని తుదకు 52 వేల పౌనుతే నిశ్చయించుకొన్నారు. 1919 మే నెలలో మెక్లీను సతియొక్క ఏకైకపుత్రుడు కోటీశ్వరుడి కులదీపము దాయిదగ్గరనుంచి హఠాత్తుగా అవతలికి వెళ్లి మోటారు చక్రం కింద పడి చనిపోయాడు.

పటుత్వము, ధాతుపుష్టి శక్తి నొసంగుటలో 60 సం॥ నుండి జగద్విఖ్యాతి గాంచిన ఆతంకనిగ్రహమాత్రలు వాడుడు. 32 మాత్రల పెట్టె ఖరీదు రు. 1/-

ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజంట్లు:- శ్రీనివాస మెడికల్ స్టోర్సు,
పార్కురోడ్డు, బెజవాడ
తాతా బాలయ్య శెట్టి,
జనరల్ మర్చెంటు, ఒంగోలు.

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

"కొండ్రలావు చెప్పాడా?"

"నీతో చెప్పవలసిన వింకా చాలా సంగతు లున్నాయంట, నిన్ను తీసుకురమ్మని పంపాడు నన్ను."

"అక్కయ్యమీద దయవుంది కనకా"

"కాలు లేక రాలేకపోయా నని చెప్పమన్నాడు. మరో విధంగా అనుకోవద్దని."

"ఎంతమాటా? తమ్ముడి సంగతి నే నెరగనూ? కాకపోయినా, యిన్నాళ్లకి వచ్చాడు — జబ్బతిని కూడా వచ్చాడు పాపం, మనమే వెడదాం పదమ్మా"

ఇలా అంటూ చూడమ్మని విడిచిపెట్టి సందుతలుపు వేసేసి, "వెధ్రిముండ నామీద కోపగించింది" అని ప్రేమ కనపరుస్తూ నీళ్లగిన్ని లేగదూడకి అందేబట్టుంచి, నూతి దగ్గిరికి వెళ్లి కాళ్లూ చేతులూ మొగమూ కడుక్కుని, అద్దం యెదటికి వెళ్లి అలకలూ కనుబొమ్మలూ బొట్టూ సద్దుకుని, తలుపులన్నీ బిగించి "రా తల్లీ" అంటూ చూడమ్మ చెయ్యి పట్టుకుని సందుల్లోనుంచి దారి తీసింది గోవిందమ్మ.

34

"పేపకాయల పరంధామయ్య అని మనవాడే — బి. యే. తిరగ్గా తిరగ్గా, ఆశ్రయించగా ఆశ్రయించగా, రాజహంసకి తూటికాడ దొరికినట్టు, చివరికి, సబ్ రిజిస్ట్రారు పని దొరికి, ఖాయం కూడా అయింది. నెల తిరిగేటప్పటికి జీతం యాభైయూ పాయలూ చేతిలో పడితే ఆక్షణాని కవే అయిదువందలనిపించేదంట; కాని వుత్తరక్షణంలోనే "చచ్చుబతుకు" అని దిగాలు పడిపోయేవాడంట" అన్నాడు కొండ్రలావు.

"అదేం?" అనడిగాడు నలభై యేళ్ల కుశాల్రావు, చకితుడై.

"తప్పేం?" అంటూ కుశాల్రావుని నిలవతీశాడు డెబ్భయ్యేళ్ల గణపతిరాయడు, యెదురొమ్ము విరుచుకుంటూనూ, చురుగ్గా చూస్తూనూ.

"చక్కంగా వినక మధ్య నీ అల్లరేమిటోయ్?" అన్నట్టు మొదట చురుగ్గా చూసి, తరవాత "చెప్పనియ్యవోయ్" అంటూ కుశాల్రావుని సముదాయించాడు యాభైయేళ్ల చెంచయ్య, తాపీగా.

"మా నాయన కనిపెట్టాడు సంగతి" అని తర్జనితో నిర్దేశిస్తూ మళ్లీ అందుకున్నాడు కొండ్రలావు.

"సెంటు భూమి లేదంట. ఉండడానికి పూరిల్లయినా సొగస్లేదంట. "మరి చదువెలా సాగిందీ అంటే అదోక కల" అన్నాడు పరంధామయ్య. ఈదురోగోడా అంటూ ఇటే కలా యీడ్చేస్తూవుండగా సర్కారు ప్రకటన వచ్చిందంట. ఎగిసిపడి వెంటనే మిలిటరీలో చేరాడు, సంవత్సరం తిరక్కుండానే సుబేదారయిపోయాడు, మరి మాసుకోండి."

"స్సెభాస్" అంటూ పొంగిపోయాడు గణపతిరాయడు.

"అదీ వరస" అంటూ తల తాటించుకున్నాడు చెంచయ్య.

"ఏమిటి మీరు చెప్పేది?" అన్నట్టు కళ్లు చికిలించుకుంటూ చూశాడు కుశాల్రావు.

"ఏం, బోధపడలేదూ?"

"లేదు"

"అన్నా క్లార్కింగుచేసి పని నేర్చుకున్నా ఖాయం అయ్యాకగూడా పెద్దగుమాస్తా సలహా పుచ్చుకోకుండా యేపనీ చెయ్యలేకపోయేవాణ్ణి స్వతంత్రంగా అన్నాడు పరంధామయ్య. అలాంటివాడు సేనలో చేరి చేరడంతోటే సుబేదారయిపోయా డంటే అతని దగ్గిర వున్న లోటేమిటి యోగ్యత యేమిటి?"

కొండ్రలా విలా అడగ్గా "అదీ ప్రశ్న" అంటూ అందుకున్నాడు గణపతిరాయడు.

"బాగా ఆలోచించు. పరంధామయ్య ప్రతిభావంతుడు కాదంటావా బావా నువ్వు"

"అమ్మమ్మా, యెంతమాటా? ప్రతిభావంతుడు కాకపోతే బి. యే. యెలా కాగలిగాడూ?"

కుశాల్రా విలా యెదురడగ్గా, కొడుక్కేసి చూస్తూ నిరాసకంగా చిరునవ్వు నవ్వాడు గణపతిరాయడు.

అది గుర్తించి "నువ్వేమంటావ్?" వన్నట్టు చూశాడు కొండ్రలావు, చెంచయ్యకేసి.

"ప్రతిభావంతుడు కాకపోతే అంత స్వల్పకాలంలో సుబేదా రెలా అయ్యాడూ?" అనడిగాడు చెంచయ్య, వెంటనే.

"విన్నావా?" అనడిగాడు గణపతిరాయడు.

కుశాల్రావు తలవూపాడు.

"అవకాశాలు కలిగిస్తే ప్రతీమనిషీ బి. యే. కాగలడు, అందులో విశేషం లేదు కాగా, వొక్క టాలోచించు"

"ఏమిటదీ?"

"పరంధామయ్యని తీసుకువెళ్లి వ్యవసాయంలో పెడితే?"

"అక్షరాలా బోసనవ్యవసాయం అయిపోయుం డది. తాతతండ్రులు సంపాదించి యిచ్చిన కొండ్ర యేమన్నావుంటే రెండేళ్లకే తెగనమ్మతాడు పరంధామయ్య" అన్నాడు చెంచయ్య, వూరుకోలేక.

"అదె మనదగ్గిర వున్న జబ్బు" అని నెంతుకుని యెత్తుకున్నాడు కుశాల్రావు.

"బ్రాహ్మణదుర్గం ఛేదించి, వుద్యోగాలన్నీ లాక్కుని, వాటిలో అతని కేసి నచ్చితే"

"ఆగు" అంటూ నిలేశాడు కొండ్రలావు.

"ఆగాను"

"ఇప్పుడు బ్రాహ్మలు చేస్తున్న వుద్యోగాలలో యేదిచ్చినా గుంటపువ్వులే పూస్తాడు పరంధామయ్య"

"ఏంకి?"

"నీకు తెలవదు గాని, వుద్యోగాలకోసమే చదువులు సాగించడంవల్లా, వుద్యోగాలు సంపాదించుకోడానికే బతుకంతా పాటుపడుతూ వుండడంవల్లా బ్రాహ్మలే గుంటపువ్వులు పూస్తున్నారు"

"వా శైలా పోతే మనకేం, పరంధామయ్యమాట చెప్పవోయ్ ముందు."

"అలాగే కానియ్యి. ఒక్క పరంధామయ్యమాటే చెబుతున్నాను నేను. మన కులంవాళ్ల అందరి సంగతీ కాదు"

"అవును, అయితే?"

"అయితే యేమిటంటావా?" అనడిగి, మొగం పక్కకి తిప్పుకుని కళ్లు మూసుకుని వొక్కక్షణం ఆలోచించి "విషయం యిదే కాని మార్చి చెబుతాను చూడు. పర్ వెంకటరత్నం నాయుడుగారిని మిలిటరీలో చేర్చి వుంటే యేమి జరిగివుండేదో —"

"శివా!......శివా" అంటూ చెవులు మూసుకున్నాడు చెంచయ్య.

మెరుపు కూటినట్టుయి "ఏం, ఆయన శౌర్యవంతుడు కాడంటావా?" అనడిగాడు కుశాల్రావు కరుగ్గా.

"కాకేం?"

"మరేం?"

"ఆయన శౌర్యం వేరు"

"వొక్క నాటికీ కాదు"

"ఏ—ప్పటికీ నేకే"

"ఇదెక్కడి ధోరణి దేవుడా?" అన్నట్టు యీసడించుకుంటూ చూశాడు కుశాల్రావు గణపతిరాయడికేసి.

"నీకు తృప్తి కాలేదు, కదూ?"

"ఎలా అవుతుందీ?"

"ఉన్న చిక్కల్లా అదే. తత్వం తెలవక బాధపడుతున్నావు నువ్వు."

"నువ్వు అలాగే అంటావా బావా?"

"అనక?"

చూసిచూసి "నాకు తెలవం దేమిటో చెప్పమంటున్నాను గా?" అన్నాడు కుశాల్రావు.

"ద్విపాత్రపువు తీసుకువచ్చి యెదుట నుంచోబెడితే గొప్పమనిషిగా తయారు చెయ్యగలడు గాని, సాటిమనిషిని యెదుట నుంచోబెడితే తెగనరకలేరు నాయుడుగారు."

"అంటే?"

"ఇందులో తెలవని గూఢార్థం యేమివుందీ? నాయుడుగారి శౌర్యం దయ. ఆయన విరుచుకుపడడం అజ్ఞానంమీద"

చెంచయ్య మొగాన ఆనందం లాస్యం చేసింది. అంజలిబంధం నుదుట చేర్చుకునీ, కళ్లుమూసుకునీ నమ్రుడైనా డతను.

"ఏం, తృప్తి అయిందా?" అనడిగాడు కొండ్రలావు.

జవాబు తోచక, కుశాల్రావు, మిడుకూ మిడుకూ చూడగా గణపతిరాయడు మళ్లీ ప్రారంభించాడు.

"ప్రతిభ అన్నది యీశ్వరప్రసాదం. మనిషయినవాడి కల్లా అది లభ్యం కాదు."

"సరే" అన్నాడు కుశాల్రావు.

"లభ్యమైనా అది వినియోగించుకోలేని వాళ్లున్నా చాలామం దున్నారు"

"సరే"

"చదువు ప్రతిభను రాణింపచేసే వొక సాధనమే కాని ప్రతిభకు ఫలితం కాదు".

చూసిచూసి, తలవూపి "సరే, కానియ్యి" అన్నాడు కుశాల్రావు.

"పాత్రాపాత్రభేదమే కాని ప్రతిభకు లింగ జాతి మత కులభేదాలు లేవు"

"ఎందు కుంటాయీ?" అని చురుచురుగా అడిగాడు కుశాల్రావు.

అది చూసి కొండ్రలావూ, చెంచయ్యా చిరునవ్వు నవ్వుకున్నారు.

"ప్రతిభ వంటిదే రుచిన్నీ, అయితే ప్రతీ మనిషికీ అది జన్మసిద్ధం"

"అయితే?" అన్నాడు కుశాల్రావు సంశయదృక్కులు పరుపుతూ.

"దశావిపర్యాసంవల్ల, వొకొక్కడికి, వొకొక్కప్పుడు, రుచిలేని పని చెయ్యడం తప్పనిసరి అవుతుంది"

మళ్లీ చూసిచూసి "పరంధామయ్య మాట చెప్పు బావా" అన్నాడు కుశాల్రావు, కొంచెం విసుగ్గా.

"అదే చెబుతున్నాను బావా! రుచి లేదు కనక సబ్ రిజిస్ట్రారుగా వున్నంతకాలమూ "చచ్చుబతుకు" అని యీసడించుకుంటూ బతికే, యోగ్యుకనక అవకాశం కలగ్గానే సోల్జరయి, ప్రతిభావంతుడు కనక సోల్జరు కాగానే క్రమాంతరాలు గడిచి సుబేదారయిపోయాడు పరంధామయ్య, ఇంకా పెద్దవాడున్నూ అయిపోతాడు"

బుద్ధికి నచ్చినా మనస్సును లొంగదీసుకోలేక, అయినా అడ్డుప్రశ్న వేద్దామంటే దారి దొరక్క చూసి వూరుకున్నాడు కుశాల్రావు.

"అంటే యేమున్నమాటా?" అంటూ అందుకున్నాడు కొండ్రలావు.

"మనకులంవాళ్లకి అంటని చదువు ల్లేవు"

"సందేహ మేం?"

"నిర్వహించలేని వుద్యోగా ల్లేవు"

"అభ్యంతరం యేం?"

"చేతకాని వృత్తు ల్లేవు"

"ఆహా"

"పిటిలో, యివాళ, మనం యెవరికీ తీసిపోడం లేదు"

"ఒక్కడుగు ముందే వున్నాం, తీసిపోడం రేమిటోయ్?"

"కాని మన కులానికి ముఖ్యలక్షణం శౌర్యం"

"మళ్లీ డొంకల్లోకి లాగేస్తున్నా డా?" అని అనుమానిస్తూనే "అయితే" అనడిగాడు కుశాల్రావు.

"కనక, తెలగాబిడ్డ కన్ను ముందు మిలిటరీమీద పడుతుంది"

గతుక్కుమని పోయాడు కుశాల్రావు.

అది గ్రహించి "బావా" అని పిలిచి మళ్లీ ప్రారంభించాడు గణపతిరాయడు.

"శౌర్యమే ప్రధాన మైన కులాలు మన జాతిలో యింకో చాలా వున్నాయి. ఆ కులాల యోధజీవితం కూడా చాలా ప్రసిద్ధికెక్కేవుంది; అయితే, శూరకులాలన్నిటికి చెందిన అందరూ సమష్టిగా శౌర్యం కనపరిచిన కాలం సంగతి అలావుండగా—మన తాతలనాడూ మన తండ్రులనాడూ మాత్రమే కాక మన తరంలోనే—ఇవాళ కూడా సుబేదార్లూ, సుబేదారు మేజర్లూ, సుబేదారు బహద్దర్లూ వున్న కులం యేదంటావ్?"

"మన తెలగాకులమే"

"అయినప్పు డిక అబ్బాయి చెప్పినదాల్లో తప్పేం వుందీ?"

కుశాల్రావు మాట్లాడ లేకపోయాడు.

చెంచయ్య మహోత్సుకుడైనాడు.

"జస్టిసుపక్షంలో వొకకాలూ బ్రాహ్మణమిత్రులమధ్య వొకకాలూ వేస్తావు, నాకర్థం కావడం లేదు బావా అంటూవచ్చావు చాలామాట్లు, కదూ?" అంటూ మళ్లీ ప్రారంభించాడు గణపతిరాయడు.

"అస్వాభావిక మైన వర్ణవ్యవస్థమీద జస్టిసుపక్షం కొట్టినంత దెబ్బ మరేదీ కొట్టలేదు. ఆ యిరవయ్యో శతాబ్ది పూర్తి అయ్యేటప్పటికి జస్టిసుపక్షం ప్రచారంవల్లనే వర్ణభేదం నశించి మన మంతా యేకజాతివాళ్లం అయిపోతాము"

"ఆ ఫలితం మనం కళ్లారా చూస్తాం"

"జస్టిసుపక్షమే మనకళ్లు తెరిచిందంటే సత్యమే. యుగయుగాలుగా జీర్ణించిపోయి వుండిన మన భావసరణి అది మార్చేసిం దంటే యథార్థమేల, పాతదంతా శిథిలమయి కొత్తదానికి సరి అయిన పునాది పడని ఈయుగసంధిలో మన జీవనప్రవంతిని కొంతవరకూ ఆదే సుక్షేత్రానికి మళ్లించిం దంటే కూడా నిజమే; అయితే, అది అందుబాటులో వున్న సివిలు ఉద్యోగాల పంపకానికే కాక, తెనుగువాళ్లకి సైన్యంలో ప్రవేశం లేదన్న నిషేధం తొలగించడానికూడా పూనుకుని వుంటే—"

ఉద్దిష్టుడై మాట సగంలో అందుకుని "అది సాధించింది తక్కువంటావా?" అనడిగాడు కుశాల్రావు.

దానిమీద "గుమాస్తాపనులకు యోధకులాలకు చెందిన బ్రాహ్మణేతర్లే యెగబాకే టప్పుడు, అవి మాత్రమే చేతయిన బ్రాహ్మలు మనకంటే యెక్కువగా పాకులాడ్డంలో వింత యేమిటి?" అని యెదురడిగాడు గణపతిరాయడు కొంచెం కరుగ్గా.

"అందులో వింతా లేదు, వారికా అధికారమూ లేదు"

"ఆమాటకి వస్తే మనముస్నా కొన్ని అక్రమాధికారాలు చెలాయిస్తున్నా."

"చెలాయిస్తున్నామంటే—"

మాట నాన్చేశాడు కుశాల్రావు.

"ఇలా చూడూ" అన్నాడు కొండ్రలావు.

"ఏమంటావ్?"

"దేశం యెంత విశాల మయినా, రాజ్యాంగంలో యెన్ని శాఖ లుండినా, వొకొక్క శాఖలో కూడా యెన్నేసో పదవు లుండినా—ఆ విశాల దేశానికి చెందిన అపార మైన జనసంఖ్యలో యెనోన్న వంతుంటాయినువ్వభిమానించే సివిలువుద్యోగాలు?"

"ఈధోరణి యెలా వెడుతుంది?" అనుకుంటూనే "తక్కువే వుంటా" యన్నాడు కుశాల్రావు మెల్లిగా.

"యువకుల్లో నూటికి యేభయిమందో సైన్యంలో చేరి, తక్కినవాళ్లందరూ వ్యవసాయంలోనూ, పరిశ్రమల్లోనూ, లలితకళల్లోనూ, సివిలువుద్యోగాల్లోనూ, ప్లీడరీ మొదలైన స్వేచ్ఛావృత్తుల్లోనూ పనిచేసుకుంటూ వుంటే మనకులానికి నిరుద్యోగ సమస్య యెక్కడుంటుందోయ్?"

పులుకూ పులుకూ చూస్తూ కొండ్రలావు అడగ్గా, మాట తోచక, ఆలోచనలో పడ్డట్టు మొగం పక్కకి తిప్పేసుకున్నాడు కుశాల్రావు.

గణపతిరాయడు "విన్నావా?" అనడగ్గా "అవునుసుమా" అన్నాడు చెంచయ్య.

"యుద్ధానికి వెళ్లిదాకా నాకీ సంగతి తోచలేదు చెంచయ్యన్నయ్యా" అంటూ మళ్లీ అందుకున్నాడు కొండ్రలావు.

"సైనికుడు కావడాని క్కావలసిన యోగ్యత వుండడం, నిజంగా, వొక అదృష్టం. ఏమంటే? వ్యక్త్యపేక్షయా లెక్కకి వచ్చే ధనలాభం సంగతి అలా వుండగా, ప్రతీవాడికీ, అక్కడ, శాస్త్రీయ మైన గొప్పశిక్షణ అబ్బుతుంది. చక్రవర్తి కయినా సైన్యంలో చేరితే తప్ప లభించనిదీ అది. దానివల్ల ఈ భౌతికశరీరాని కుండుకున్న శక్తు లన్నీ పూర్తిగా వుద్బుద్ధా లవుతాయి"

"మెరుపువేగం — నిశితదృష్టి — ఇంగితజ్ఞానం—సద్యస్స్ఫూర్తి — వజ్రసంకల్పం—ఘుడితినిర్ణయం— గుండెనిబ్బరం.—ప్రయోగ లాఘవం—"

గణపతిరాయ డిలా చెప్పబోగా "అవన్నీ అబ్బడాని కా శిక్షణ. అవునవు" నంటూ తల యెగరవేశాడు చెంచయ్య.

"అంతే కాదన్నయ్యా! అహంకారం నశించి స్వశక్తిపరిజ్ఞానం యేర్పడి వినయం అబ్బుతుంది. వ్యగ్రోత్సాహం పోయి నిగ్రహం అలవడి కార్యదీక్ష కలుగుతుంది. తలతలపెత్తనాలు పోయి ఒక నాయకుణ్ణనుసరించే విధేయత అలవాటయి ఏకాగ్రత సిద్ధిస్తుంది. స్వార్థచింత సన్నిగిల్లి సమష్టిప్రాప్యం విలువ గుర్తుకు వచ్చి త్యాగబుద్ధి కలుగుతుంది."

"అసలు, ఈగకాలంతేనా వ్యత్యాసం రాకుండా తక్కినవాళ్లతో సరిగా అడుగు వెయ్యడంలోనే మారిపోతాడోయ్ మనిషీ" అన్నాడు గణపతిరాయడు, తల తాటించుకుంటూ.

"ఆమార్పు ఆమనిషి బతికున్నంతకాలమూ కనబడుతూనే వుంటుంది! కాని పోతుందా? ఇలాగ సైన్యంలో చేరే యువకులు వెళ్లి చేరుతూ వుంటే—పెన్షను పుచ్చుకుని వచ్చే పెద్దలు వచ్చేస్తూవుంటే సంఘంలో యెలాంటి సమగ్రత వెలుస్తుందో ఆలోచించావా? అలాంటి పరంపర లేకపోబట్టే కామాసాఫల్యం యెరక్క మన యువకుల జీవితాలు నిరర్థకాలయిపోతున్నాయీ?"

"ఏమంటావ్?" అన్నట్టు చూశాడు చెంచయ్య, కుశాల్రావుకేసి.

"ఏం బావా?" అని అడిగేవేశాడు గణపతిరాయడు.

"నేను కాదన్నానుటయ్యా? ఏది ఏమయినా మన యువకుల్లో ప్రతీవాడికీ యేదో వుద్యోగం—"

కుశాల్రావు మాట పూర్తి కాకుండా "నేనుండిన కంపెనీ కళ్లకి కట్టినట్టుంది చెంచయ్యన్నయ్యా" అని మళ్లీ అందుకున్నాడు కొండ్రలావు.

"మొదలియార్లూ లింగాయతులూ నాయర్లూ కలిసి 50 మందీ పోగా తక్కిన యాభైమందీ మన కులంవాళ్లే. ఇంత మంది కులంవాళ్లని నువ్వే సివిలు ఆఫీసులో చూడగలవు తమ్ముడూ?" అనడిగాడు పరంధామయ్య"

"సుబేదార్, పేపకాయల పరంధామయ్య బి. ఏ." అని కూడబలుక్కున్నాడు కుశాల్రావు మనస్సులో.

"మంచిప్రశ్న" అన్నా డంతలకి ముందే చెంచయ్య.

"సంఖ్య అలా వుంచు, మరి ఆ జీవకళ? అది మాత్రం చూడగలమటయ్యా సివిలు ఆఫీసుల్లో?" అనడిగాడు గణపతిరాయడు, చెయ్యూపుతూ.

ఇక్కడ, యిది, యిలా వుండగా, అక్కడ, గడప అవతల స్త్రీమండలిలో "తమ్ముడి జేడి పిన్నమ్మా?" అనీ, "రండి వొదినయ్యగారూ" అనీ "అబ్బాయి వచ్చాడు రావే మాతురా" అనీ "నీకొడుకు వెళ్లిన వాడు వెళ్లినట్టున్నాడంట చెల్లెలా" అనీ "రావమ్మ మరదలా" అనీ "కొండన్న కాలు తెగిపోయి వచ్చాడు, ఏం చెప్పకోను మనమరాలా" అనీ సంబోధనలు కలగాపులగంగా చెలరేగాయి.

చూడగా, వొకచేత కొండ్రలావు భార్య చెయ్యీ, వొకచేత అతని తల్లి చెయ్యీ పట్టుకుని ప్రీతి నెరపుకోంది గోవిందమ్మ.

వెంటనే "చెల్లెమ్మ వచ్చిం" దన్నాడు చెంచయ్య.

కర్ర ఆసరాతో వుబ్బెత్తుగా లేచి నుంచున్నాడు కొండ్రలావు.

"తమ్ముడిక్కడున్నాడు, పైనాళ్లెవళ్లూ లే, రంతా మనవాళ్లే యిలా రావమ్మా" అంటూ కొంచెం పక్కకి జరిగాడు గణపతిరాయడు.

గ్రాంధికయుగం : : సమాప్తమైపోతుంది

శిష్ట వ్యావహారికం అన్నివిధాలా అగ్రస్థానాన్ని సంపాదించుకుంటుంది

శ్రీ క్రొవ్విడి లక్ష్మన్

ఇంగ్లీషుచదువు మనదేశంలో ప్రవేశించింది. ఉద్యోగాలకోసమయితేనేం, మరి యింకో సందర్భంగా నయితేనేం చాలామంది ఆంగ్లవిద్యని అభ్యసించేరు. పూర్వాణభాషా కవిత్వపు పోకడలన్నీ తెరిచితెరిచి చూసేరు. ఆపద్ధతులు అవలంబిస్తే వాఙ్మయాభివృద్ధికి మంచిదన్నారు. సందొమ్మికోశత్వం దాటి ఇరవయ్యోశతాబ్దానికి వచ్చేసరికి ఈమోస్తరు విజ్ఞానం బాగా అల్లుకుంది జనుల్లో. దాంతోపాటు ఆంగ్లభాషలోలాగే జీవభాషలోనే గ్రంధరచన సాగించాలనే ఆందోళన బయలుదేరింది. కీర్తిశేషులు రావుసాహెబు గిడుగు రామమూర్తిపంతులుగారు దీనికి మూలవిరాట్టు. కాని శిష్టవ్యవహారికం కొంప ముంచుతుందేమోనని, యీ ఆందోళనకి ప్రతికూలంగా శ్రీ జయంతి రామయ్య పంతులుగారు బయలుదేరి 1913 లో ఆంధ్ర సాహిత్యపరిషత్తు స్థాపించి, ఎక్కడెక్కడ పుస్తకాలూ అచ్చువేయించి తమ గ్రాంధిక భాషాపరత్వాన్ని నిరూపించేరు. కాని యీ గ్రాంధికమార్గం అప్పటికే అపమార్గాన పడిపోయింది. దానికితోడు శ్రీ॥ శ్రీ॥ రా. సా. గిడుగు రామమూర్తిపంతులుగారి వంటి మహాపండితుడు స్వయంగా గ్రాంధికభాషలో వున్న లోపాల్ని చూపించడంతోనే గ్రాంధికమంటే—అందరికీ ఆలోటుపాట్లు తెలియకపోయినా, తమఅజ్ఞానాన్ని కప్పిపుచ్చుతుందనే తలపు చేతనైనా—నానాటికీ నిరసనబుద్ధి కలిగింది. 1919 లో శ్రీ॥ శ్రీ॥ రా॥ బ॥ కందుకూరి వీరేశలింగంపంతులుగారు, శ్రీ॥ శ్రీ॥ గిడుగు రామమూర్తిపంతులుగారున్నూ కలిసి "వర్తమానాంధ్రప్రవర్తకసమాజా"న్ని స్థాపించేరు. మరుచటిసంవత్సరంలో "సాహితీసమితి" తెనాలిలో వెలిసింది. 1933 లో వ్యావహారికభాషని ఉద్ధరించడంకోసమే "అభినవాంధ్రకవిపండితసభ"లు బరంపురంలో జరిగేయి. అభినవాంధ్రం కొన్నాళ్లకు నవ్యాంధ్రం అయింది. అభినవాంధ్ర కవిపండిత సభనే నవ్యసాహిత్యపరిషత్తన్నారు. ఈగడిచిన పాతికముప్పై సంవత్సరాలబట్టీ జరుగుతూ వున్న ఆలజడిచేత కవిత్వధోరణిలో కొన్ని నూతన పద్ధతులు యేర్పడ్డాయి.

రచనా స్వాతంత్ర్యం

ఈ మోస్తరు భాషాస్వాతంత్ర్యంతోపాటు రచనాస్వాతంత్ర్యంకూడా వచ్చింది. రచనాస్వాతంత్ర్యం మూలాన్ని యిదివరకు ఒకే కట్టుబాటులోవున్న ప్రబంధంమించి దృష్టి మళ్లిపోయి, ఖండకావ్యాలమీదికి ప్రసరించింది. ఆధునిక యుగంలో మనజీవితం సర్వతోముఖ సంచలనం గలిగినటువంటిది. ఉదయంనుంచి ప్రొద్దుగూకే దాకానూ—ప్రొద్దుపోయిం తరవాతకూడానూ—కాలనియమాలకి కట్టుబడిపోతున్నాం. మన విరామం(time) మన చేతిలో, మన అదుపు ఆజ్ఞల్లో లేదు. ఇటువంటి పరిస్థితుల్లో మనం యెక్కువకాలం వ్యయంచేసి విస్తృతమైన గ్రంథాలు తిలకించడానికి వ్యవధిలేదు. ఈ సందర్భాల్ని బట్టే వచనంలో "చిన్నకథ"లు, పద్యంలో ఖండకావ్యాలు ప్రాచుర్యంలోకి వచ్చేయి. ఖండకావ్యాల్ని ఇ[illegible] వ్యక్తిగతమైన పద్యరచన అంటారు. మహాకావ్యాల్లో తైపాగునేని మాస్తే యీఖండకావ్యాల్లోనూ యీ అనుభవాలే కావ్యవస్తువుగా పరిణమిస్తున్నట్టు సుబోధకమవుతుంది. ఈ అనుభవాలు కవియొక్క ప్రత్యేకజీవితంలో దొర్లినవైనా, సుప్రసిద్ధమైనటువంటి ఖండకావ్యాల్ని పరిశోధిస్తే వాటిలోని కావ్యవస్తువు ఒక సామాన్యానుభవంలో గూడా ఉన్నట్టు తెలుస్తుంది.

నవ్యకవులు

ఇప్పటి సుప్రసిద్ధకవులలో ఏ నలుగురి రచనలైనా తీసుకుని పరిశీలిస్తే ఛందోబద్ధమైన గీతాళి యెక్కువగా వాళ్లు వాడుతున్నారని తెలుస్తుంది. అందులోనూ ఏ నూటికి ఒక చోటో అఖండ యతి దొర్లిందేమో! కాని నవ్యకవులే ప్రాసయతి, యమకం, లాటానుప్రాస మొదలైనవిషయాల్లో శ్రావ్యతకోసం ఎక్కువ శ్రద్ధ తీసికొంటున్నట్టు కనిపిస్తుంది. నవ్యకవులలో ఖండకావ్యాలకి పేరుపోసిన శ్రీ కృష్ణశాస్త్రిగారు బసవరాజు అప్పారావుగారి రచనలు చూడండి. ఎక్కడా వారి గీతాల్లో లక్షణానికి వ్యతిరేకం వుండదు. ఇంక ఖండకావ్యకవులు చాలామంది ఆవేశపూరితమైన సందర్భాల్లో వచ్చేటట్టు సంస్కృతం సమాసాలు పడేసి భావలాలిత్యాన్ని బంధీకృతంచేసేస్తున్నారని ఓ అపవాదు వస్తోంది. ఈ సంగతి క్రొత్తక్రొత్తగా వ్రాస్తున్నవాళ్లలో నిజమైతే అయి ఉండవచ్చును. మొదట్లో పాకకుండా పరుగెత్తడం ప్రకృతి సిద్ధంగాదు. కాని ఉత్కృష్టరచనల్లో మట్టుకు యీ అపవాదుకి తావులేదు. ఉత్కృష్టరచనలే సారస్వతంలో యెప్పుడైనా ఆదర్శప్రాయమై చిరస్థాయిగా వుండేవి. ఈ విషయాన్ని యింకో దృష్టితో కూడా పరిశీలించవచ్చును. తెలుగు కవిత్వం అని పేరుపెట్టి దీర్ఘ సంస్కృతసమాసాల్లో నిబిడీకృతంచేస్తేతప్ప గాని, యథావసరంగా సంస్కృతభాషని ఉపయోగించుకోవడం తప్పుగాదని నా అభిప్రాయం. అసలు అలాగ పైభాషలలోంచి మాటలు వాడుకుంటూ వుంటేనేగాని మనభాష వృద్ధిపొందడం యెలాగ? అచ్చంగా అచ్చ తెలుగు మాటలే ఉపయోగిస్తే, యెంత మందికి బోధపడుతుంది కవిత్వం? "వీరు తెనుంగుసాము లరబీ తెరిబీయతునొప్పు గొప్ప సర్కారు బలే జమీనులు" —శిష్టుకృష్ణమూర్తి కవి — ఇందులో వున్న తెరిబీయతు, సర్కారు, జమీనూ, ఇవి అసలు తెలుగుమాటలేనా? అతను వ్రాసిన ఉత్పలమాలిక పేరుపొందలేదూ? నేడున్న హూణభాష యెన్ని విదేశపదాలూ తీసుకోకుండా యింత విపులం అయిందీ? ఇంతకూ, యెంత సరళకవిత్వానికైనా కవిత్వప్రపత్తికి చెందిన "నిమ్నభావ" (Poetic diction) ఒకటి ఉండాలిగా? లేకపోతే ఆకవిత్వానికి సౌందర్యం యెలాగ చేకూరుతుందీ? భావానికి తగిన పదజాలం (శిష్టప్రపంచకానికి తెలిసే పదజాలం) వాడితేనేగాని పద్యభావం పదాలలో యెలాగ ద్యోతకమవుతుందీ?

ఛందోబద్ధంగానూ, ఛందోరహితంగానూ, వృత్తాల్లోనూ, ఉపజాతుల్లోనూ, గీతాల్లోనూ, గేయాల్లోనూ—యథేచ్ఛగా సాగుతున్న నవ్యవాఙ్మయపు సాధకానికి అవాంతరంగా యుద్ధం వచ్చిపడింది. దీనివల అన్ని వస్తువులు—ముఖ్యంగా కాగితాలు—కరువైపోవడంవల్ల సామాన్య జనజీవనం దుర్భరమైపోవడం చేత, వ్రాయసకాళ్లకయితేనేం, పత్రికాధిపతులకయితేనేం యీవిషయంలో ఉత్సాహంగా పని చెయ్యడానికి యెక్కువ అవకాశం లభించకుండా వుంది. ఈ యుద్ధంతోపాటు దేశసమస్యలు వచ్చి ప్రజాహృదయాన్ని కలవరపరుస్తున్నాయి. అన్నిటికన్నా దేశీయవిషయాల్లోనే తీవ్రదృష్టి సూక్ష్మబుద్ధి వినియోగపడిపోతోంది. రసాస్వాదనలో దృష్టిని కేంద్రీకరించడానికి తీరుబాటూ లేదు, మనశ్శాంతీ లేదు. ఇలాంటిపరిస్థితుల్లో యుద్ధానంతరం వెలువడే వాఙ్మయం యెలాగవుంటుందని ఊహచెయ్యడం చాలా సాహసమైనపని. అయినా ఊహ ఊహే గనుక నా అభిప్రాయం చెబుతున్నాను. ఇంతటితో గ్రాంధికయుగం సమాప్తమైపోతుంది. శిష్టవ్యవహారికం అన్ని విధాలా అగ్రస్థానాన్ని సంపాదించుకుంటుంది. మధ్యవయస్కులైనటువంటి రచయితల్లోనూ కూడా నవ్యత్వం అంటే మంచి అభిరుచి పుట్టింది. ప్రస్తుతం మన తెలుగుపత్రికలన్నీ యించుమించుగా చూస్తున్నాను గదా! "చక్కని ముత్యాల సరాలు" మొదలు "శాసనాలు" వరకూ అన్నీ జీవభాషలోనే అంటే శిష్టవ్యవహారికంలోనే వ్రాయబడుతున్నాయి. గ్రాంధికభాషాఛాందసం చాలా వరకు సడలిపోయింది. మాండలికపదాలుకూడా త్వరగా స్థిరత్వాన్ని పొందుతున్నాయి.

ఆరోగ్యానికి, దారుఢ్యానికి వెన్నెముకే మూలాధారం. శుక్రసంజీవన్ వెన్నెముకలో కలియు నరాలకు, మెదడుకు మంచి గుణమిచ్చును.

ఎంత సంతోషంగా ఉన్నాడు!

యౌవనదశలో మంచి ఆరోగ్యంగా వున్నవారు ఎంత సౌఖ్యంగా వుంటారు! అశ్రద్ధ, దురలవాటులవలననే, చాలామంది ఆరోగ్యం చెడిపోతుంది. జీవశక్తి నశిస్తుంది. శుక్రసంజీవన్ ధాతుపుష్టికి అపూర్వమైన ఆయుర్వేదౌషధము. అతిచురుకుగా పనిచేయు ఔషధాహారమిది. మందుకూపకంగా యిది నరాలనుబాగుచేసి, బలం పట్టించును. ఇంద్రియనష్టమును ఆపుతుంది. గుండెకు బలం పట్టునట్లు చేస్తుంది. ఆహారంగా, యిది రక్తాన్ని, అస్థిసారాన్ని వృద్ధిచేస్తుంది. కండరాలను బలపరుస్తుంది. శరీరానికి దారుఢ్యత కలిగించి, జీవశక్తిని చేకూరుస్తుంది.

శుక్రసంజీవన్

యౌవన ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తుంది.

అధ్యక్ష—డాక్టర్ ఆరోగ్యచంద్రఘోష్, ఎం. ఏ. ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) లోగడ భగల్పూరు కళాశాల రసాయనశాస్త్రోపాధ్యాయులు.

అష్టాంగ లవణ్ జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది. జీవశక్తి తక్కువగా వున్న వారందరికి, సాధారణంగా, జీర్ణకోశ బాధలు వుంటూనేవుంటాయి. అందుకని శుక్రసంజీవన్ తీసేటప్పుడు అష్టాంగలవణ్ కూడ తీసుకొనవలెను. అది త్వరలో గుణం కలిగిస్తుంది.

సాధన ఔషధాలయ—ఢాకా.

ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధముల తయారుచేయువారు.

బ్రాంచీలు, ఏజన్సీలు : ఇండియాలోను, విదేశాలలోను కలవు.

మద్రాసుబ్రాంచి:—17-ఏ, బ్రాడ్వే : : మైసూరుబ్రాంచి:—115, నంతపేట.

ఆంధ్ర, దత్తమండలములకు, నైజాంరాష్ట్రములకు సోల్ ఏజంట్లు :

శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ హాల్సు,

రేపల్లె (గుంటూరుజిల్లా). అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.

B S A-72.

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి : 18, అండార్‌వీధి, తెప్పకుళం.

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు,
ఎస్ప్లనేడ్,
మద్రాసు.

టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

నవల] [శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

ఆత్మబలి

35

కడప దాటి అడుగు లోపల పెట్టేటప్పటికి, భీభత్స్యావేశంతో, గోవిందమ్మ పాదాలు పట్టుకుని కళ్లు కద్దుకున్నాడు కొండ్రలావు.

"తెల్లవారితే యీ కొండ్రలావే ఒక్కని చూసినట్టు చూస్తాను చూసుకో నిన్ను" అని యెక్కణ్ణుంచో వినపడ్డట్టు కాగా, గుండెలు కొట్టుకున్నాయి; గాని అంతలో నిబ్బరించుకుని, భ్రాతృవాత్సల్యంతో జబ్బ పట్టుకుని అతన్ని లేవనెత్తుతూ "యిలా అయినావా తమ్ముడూ?" అంటూ కంట తడి పెట్టుకుంది గోవిందమ్మ.

"మాపినమామగారికి లాగ పిక్క తెగిపోయినా యిబ్బంది లేకపోవునే కూతురా, సీలమండల దగ్గిరికి పాదానికి పాదమే యెగిరిపోయిందే నానాయనికి" అని విచారిస్తూ కొండ్రలావు తల్లి ఆమె వెనకనే రాగా, గుమ్మం అవతలే వుండి, అతని భార్య మల్లీ గుడ్ల నీళ్లు కుక్కుకుంది.

అది చూసి, గణపతిరాయడు "అంత మంది శత్రువులను కూలగొట్టినవాడికి, బరిమీదికి వెళ్లినప్పుడు, ఆమాత్రమయినా దెబ్బ తగలకుండా వుంటుందా, తప్పతప్ప, విచారించకు. తాలూకా మొత్తంమీద అలాంటి గ్రామమున్నట్టు లేదని మీనాయన పేరుపొందగా, నువ్వు ఆయన పేరు పెట్టుకున్నందుకు, మిలిటరీలో జమాదారయి అధికార్ల మన్నన సంపాదించుకున్నాడు అబ్బాయి, నీకండలో కండ, నువ్వు గర్వం చాలా వెర్రిదానా బేలపోవాలా?" అని భార్య నోదార్చి "చెంచయ్యా, నువ్వెరగనిదేం వుంది? మాముత్తాత సుబేదారు బహద్దరు, మాతాత సుబేదారు మాపింతాత సుబేదారు, మానాయన జమాదారు,—మాంచి వుద్యోగంలో వుండగా చెయ్యి తెగిపోయింది; గాని మరొక్క నెల దాటి వుంటే ఆయనా సుబేదారయిపోయి వుండును—మళ్లీ మాపింతండ్రి జమాదారు, మా పింతండ్రి కొడుకు పోలీసు సబిన్స్పెక్టరు, యిరవైఅయిదేళ్లకే వుబ్బసం వచ్చి నేనే చేతగానివాణ్ణయిపోయాను; గాని మళ్లీ నాకొడుకొక్కడు యీడాదికే జమాదారయి, వోహో అనిపించుకుని, వొక్క కొడుకయినందుకు వంశమూ నిలిపాడు, కుటుంబగౌరవమూ నిలిపాడు లోకేమిటయ్యా?" అంటూ జడిగొన్న ఆనందబాష్పాలు తుడుచుకుని, మీసం మీద చెయ్యి వేసుకున్నాడు.

కొండ్రలావు చూపుల్లో శౌర్యం తొణుక్కు మంది.

అతనిభార్య కళ్లు మిట్టిమీదై పడ్డాయి.

"శౌర్యం గూడుకట్టిన కుటుంబం, తెలగా చెప్పటకే అసహాయశూరులే" అని రుజువు చేసిన వంశం, ఓః" అంటూ కళ్లర మూతలుపడగా, అంజలిబంధం శిరస్సున కీలించుకున్నాడు కుశాల్రావు.

పరిసరాలన్నీ మళ్లీ వేడెక్కాయి.

వెంటనే చెంచయ్య అందుకున్నాడు.

"కుటుంబగౌరవమే కాదు, వూరిమర్యాదా నిలిపాడు కొండ్రలావు. భూమయ్య కూడా—"

అర్ధోక్తిలో అందుకుని "నామాటకేం, సగంసగంలో రసాభాసయి వచ్చాను. తాను కూడా యేకసంతానం అయినందుకు వెంకటస్వామి బావ పేరు నిలిపినా, శౌర్యం రంగరించి పోసి పెంచుకున్నందుకు గోవిందమ్మక్కయ్య ఆశలు పూరించినా, పుట్టిన కుటుంబగౌరవం నిలిపినా, పెరిగిన వూరిగౌరవం నిలిపినా, జిల్లా అంతటికీ కులం పేరు నిలిపినా భూమయ్య నిలుపుతాడు చూసుకోండి" అని వొంటికాలిమీద యెగిరి యుద్ధస్థలంలోకి వెళ్లి "అక్కా! అల్లుడు మహారాజు బిడ్డలాగ కులాసాగా వున్నాడు. నీకు నూటొక్కదణ్ణాలు మనవిచెయ్యమన్నాడు. మా పెద్దఅధికారి కొడుకుని చూసుకునేటట్టు చూస్తున్నాడల్లుణ్ణి, తక్కిన సంగతులు చెబుతాను కూచోవమ్మా" అంటూ మెల్లిగా కూచున్నాడు కొండ్రలావు.

గోవిందమ్మ ఆనందవిహ్వల అయింది; కాని గంట కిందట తాను చేసిన పని జ్ఞాపకం వచ్చి హృదయం కలుక్కు మనగా స్తబ్దపడిపోయి, అయినా వెంటనే తేరుకుని, ఆనందం నటిస్తూ "చల్లని కబురు చెప్పావు తండ్రీ" అని అతని వీపు నిమురుతూ వొక పక్కగా కూచుంది.

కొండ్రలావు తల్లి ఆమె నానుకుని లో గుమ్మంమీద కూచుంది.

గుమ్మం అవతల, కొండ్రలావూ గోవిందమ్మా కనపడేచోట చూడమ్మ కూచోగా, ఆమెని వొళ్లోకి తీసుకుంటున్నట్టు కొండ్రలావు భార్య కూచుంది.

"రాయడుబాబూ" అంటూ సంభాషణ ప్రారంభించాడు చెంచయ్య.

"అయిదెకరాల పల్లభూమి వుంది కదా, యినప్పెట్టెవంటి పెంకుటిల్లు కూడా వుంది కదా, పదిరాళ్లుకూడా వున్నాయి; కాని లోటు లేదు కదా అనుకుని నేనే "వద్దు గాక వద్దన్నాను; గాని "అలా అనకయ్యా అన్నయ్యా! ఇక్కడే వుంటే నాకొడుకు మసిపాతని కట్టినమణి అయిపోతాడు పంపేస్తానయ్యా" అంటూ నామాట పడనివ్వలేదు కాదు చెల్లెమ్మ. నాకు వల్లమాలిన ఆశ్చర్యం—"

"ఎందుకూ?" అంటూ మాట కడ్డం వచ్చాడు గణపతిరాయడు.

"అసలేం జరిగిందో యెరుగుదువా మరి? ఇప్పుడిలా దేవుళ్లాడుతోంది గాని, యుద్ధానికి వెళ్లడానికి, అబ్బాయికి, ముందు సెలవిచ్చింది నేను కాదు, మీపిన్నమ్మ."

ఇది విని చెంచయ్య తనకేసి ఆశ్చర్యంగా చూడగా, కొండ్రలావుతల్లి "నిజమేనయ్యా!" అంటూ మాతృగర్వం చూపించింది కళ్లల్లో.

"ఇలా కొడుక్కి సెలవిచ్చి, నీళ్లకోసం అలా చెరువుకి వెళ్లి, అక్కడ గోవిందమ్మ కనబడగా—"

"పిన్నమ్మ మాట చెవిని పడ్డాటప్పటికి కనుంచో లేకపోయాను నేను. నీళ్లు ముంచుకున్నానో లేదో యింటికి పరిగెత్తాను. హాల్లో కూచుని వచనభారతం చదువుకుంటున్నాడు కొడుకు. బిందె యింటో దింపి వచ్చేదాకా ఆగలేక "ఏం నాయనా, కొండ్రలావు మామయ్య వెడుతున్నాడు నువ్వు కూడా యుద్ధానికి వెళ్లవా?" అన్నాను. 'ఎక్కడ వెళ్లనంటాడో' అని గుండెలు పీచుపీచుమన్నాయి కాని, అలా కాకుండా 'వెళ్లిపోతానమ్మా, దీవించి సెలవియ్యవమ్మా' అంటూ యెగిసిపడి నాపాదాలు పట్టుకున్నాడు—"

"మరి నువ్వు? రాయడుబాబూ! అసలే వుడుకురక్తం, ఆపైని కొండ్రలావు సాహసం, భూమయ్య యెగిసిపడ్డం సహజమే; కాని మరి చెల్లెమ్మ? పొలంనుంచి పాలికాపు నవనవలాడుతూన్న నీటివంకాయలు తేగా నువ్వంకాయకూర తయారుచేసి వుంచిన్నీ, కొడుకు సంబరం చూసి, ఆనందం పట్టలేక అప్పటి కప్పుడు కోణ్ణి కోసి—"

"ఓః" అంటూ వూగిసలాడిపోయాడు గణపతిరాయడు.

"భేష్" అంటూ చెయ్యి జాడించుకున్నాడు కుశాల్రావు.

కొండ్రలావుభార్య చూడమ్మని వదిపెయ్యగా, చూడమ్మ, తానే ఆపని చేసినంత ఆనందంతో పరవశ అయి కళ్లుమూసుకుని వెనగబడి ఆమెసందిట వాలింది.

"అమ్మో! కన్నతల్లి నిర్విచారంగా దీవించి పంపించింది కనక, కొండ్రలావు, గౌరవం సంపాదించుకుని కుశలంగా యింటికి వచ్చాడు. ప్రోత్సాహం కూడా నువ్వే చేసి, దీవించిన్నీ పంపించావు కనక, భూమయ్యా, అనుమాత్రం అయినా అపాయం పొందకుండా యింతకంటేనూ గౌరవం సంపాదించుకుని క్షేమంగా యింటికి వస్తాడు చూసుకో నామాట" అంటూ మళ్లీ మీసంమీద చెయ్యివేసుకున్నాడు గణపతిరాయడు.

గోవిందమ్మ శరీరం ఆపాదమస్తకమూ పులకితం అయింది. కనుదమ్ములరమూతలు పడగా ముఖపద్మం వికసించింది; కాని "అప్పుడెలా చేశావూ? పైకి మాత్రం ఇలా చెబుతూ, యిప్పుడు కొడుకు మానాభిమానాలకు గోతులు తవ్వుతున్నావూ? ఛీ, నీమొగం యీడ్చా" అన్న మాటలు చెవిలో పడ్డట్టు కాగా, కొయ్యబారిపోయి ఆపాగడకు సిగ్గుపడుతున్నట్టు నటిస్తూ మొగం వంచేసుకుంది.

ఆసందుబాట్లో "యిలాంటి తల్లులుండగా మన కులంలో శౌర్యానికేం లోటూ?" అన్నాడు కుశాల్రావు.

దానిమీద "అందులోనూ మన భూమయ్య శౌర్యం అంతా యింతానా?" అని గర్వమని అందుకున్నాడు కొండ్రలావు.

"కళ్లారా చూశాను, నేనే విస్తుపోయాను చాలామాట్లు. వయస్సుకి నాకంటే నాలుగేళ్లు చిన్నే గాని, భూమయ్య, బరిమీద మాత్రం యెప్పుడూ నాకంటే నాలుగడుగులు ముందే. అది చూసి యెన్నో మాట్లు ఖిన్నుడనయ్యాను నేను, శౌర్యం తెచ్చుకున్నాను, చివరికి "యెందుకు వచ్చిన దేభ్యాలు ఛీ" అని అసహ్యించుకున్నాను. మళ్లీ మళ్లీ ప్రయత్నించాను గాని వొక్కమాటయినా — అల్లుడితో సమంగా అయినా వురక లేకపోయాను"

"ప్రేమ వుంది కాబట్టి నీకలా అనిపించిందేమో కాని పాలబుగ్గలవాడు నాకొడుకొక్కడ—"

"పాలబుగ్గలవాడే అను, నీమాట తీసెయ్యడం యెందుకూ? కనకనే ద్వంద్వాలెరక్క యేకైకలక్ష్యంతో అంతపరాక్రమం చూపించగలుగుతున్నాడు. ఎదట పడ్డాడంటే శత్రువు ఏనుగే కానీ పీనుగయిపోవలసిందే, సింహమే కానీ తోక ముడిచెయ్యవలసిందే"

"ఆశ్చర్యమేం? ఇక యుద్ధానికి వెళతాడనగా నీటికట్టుదగ్గిర చూశాము కాదుటయ్యా?" అన్నాడు కుశాల్రావు.

"చెట్టంత మనిషి, మెలికలు తిరిగివున్నాయి కండలు, వొకచేత్తో మీసం గుచ్చుతూ మరోచేత కర్రతో నేలమీద పొడుస్తూ బింకాలుతొలుకుతున్న వాడల్లా అనూహ్యంగా వచ్చి "మరి రా" అంటూ భూమయ్య ఆకర్ర వులాక్కుంటే తెల్లమొగం వేశాడు వెంకట్రాయడు. అవునవు" అన్నాడు చెంచయ్య.

"యుద్ధరంగంలో కూడా అదే వరస భూమయ్య. నేలమీద పడుకుని పాకుతున్నా, కంటకంలో వంగున్నా, తుప్పచాటున నక్కివున్నా, పేపబెత్తంలాగ రెండు చేతులా పట్టుకుని లేడిలాగ వురుకున్నా వొళ్లు సర్దుకోడం లేదు, వొక గురిచూడ్డం లేదు, ఏకకాలంలో టపీటపీ మని యిక్కడ తుపాకీ పేలడమూ గుభీగుభీ మని అక్కడ శత్రువులు కూలడమూను. మరఫిరంగి దగ్గిర చేరాడంటే యిక్కడ సీమటపాకాయలు పెట్టి వెలిగించినట్టూ అక్కడ చింతకాయలు దుల్లిపోతున్నట్టూను"

"ఎప్పుడు నేర్చుకున్నాడయ్యా యిదంతానూ?" అంటూ కుశాల్రావూ "సహజంగా పుట్టుకరావాలి గాని నేర్చుకుంటే మాత్రం వస్తుందటయ్యా?" అంటూ చెంచయ్య సాశ్చర్యంగా చూడగా—"స్వయంభువయినా అభ్యాససిద్ధం అయినా శక్తి వుంటే మాత్రం బరిమీద అందరూ అంత ధైర్యసాహసాలు చూపించగలరా?" అంటూ మళ్లీ అందుకున్నాడు కొండ్రలావు.

"శౌర్యసాహసాలుంటే గాని యెలా యుద్ధానికి వెళ్లలేదో అదృష్టంకూడావుంటే గాని అలాగ మళ్లీ తిరిగి రాలేడు ఎవడూను. ఏమంటే? ఇప్పటి యుద్ధమే వేరు. ఫిరంగి యెక్కడుంటుందో తెలవదు. గుండుమాత్రం వచ్చి పడి భళ్లుమంటుంది. నిప్పులు కక్కుకుంటూనూ దారిలో యేం వున్నా మట్టిమట్టానూ టాంకులు బయలుదేరతాయి. ఇది గాక నెత్తిమీద విమానయుద్ధం. బాంబే పడుతుందో, మీద శత్రు విమానమే కూలుతుందో మరి. ఇలాంటి అగ్నిహోత్రం మధ్య అటూ యిటూ కొట్లాటం. పత్రికలు చదివి యిక్కడివాళ్లేమనుకుంటారో గాని, అక్కడ రక్తం పొంగిపోతూ వుంటుంది చెంచయ్యన్నయ్యా! పగలని తెలవదు, రాత్రని తెలవదు, యెండనిపించదు, వాననిపించదు—ముందుకి తోసుకు వెళ్లామా లేదా? ప్రతివాడికీ యిదొక్కటే చూపు "కంపెనీ పేరు నిలుస్తోందా లేదా?" అని వొక్కటే ఆశ"

"కుశాల్రావ్" అన్నాడు గణపతిరాయడు, గంభీరంగా.

"వింటున్నా" అన్నాడు కుశాల్రావు, తాపీగా.

"అటు మిలిటరీవాళ్ల త్యాగం చూడు, యిటు సివిలు వుద్యోగస్థుల భోగం చూడు"

"చూశాను"

"ఏమంటావ్!"

కుశాల్రావు మాట్లాడలేదు; కాని, వొక్కమాటు అతనికేసి చూసి, చిరునవ్వు నవ్వి "నువ్వు కానియ్యి తమ్ముడూ" అన్నాడు చెంచయ్య.

వెంటనే "యిక పంకులసమరమే పోసగినా చెంచయ్యన్నయ్యా?" అంటూ కొండ్రలావందుకున్నాడు.

"కత్తి దూశాడంటే మరి అగ్గయిపోతాడు భూమయ్య ఆరూపమూ ఆతేజస్సూ చూడవలసిందేగాని చెప్పడం సాధ్యంకాదు. అతన్ను సరించి వెడితే మీద యీగయినా వాలదని ప్రతీవాడికీ దిలాసే. తనమీద దెబ్బ పడకుండా కాసుకుంటూ, చేతికందిన శత్రువుల్లా నరుకుతూ, మాలో చాలా మందిని కాపాడాడు చాలామాట్లు. ఎవళ్లదాకానో యెందుకూ — మొన్న మొన్నా — కన్నుమూసి తెరిచేటప్పటికి కొగిరిపోవలసిందే నాతల, కాని, నీకొడుకే నిలిపాడమ్మా అక్కయ్యా"

"నాకొడుకా?" అంది గోవిందమ్మ చకిత అయి.

"అవును, నీకొడుకే" అన్నాడు కొండ్రలావు, కొనగోట ఆనందబాష్పాలు చిమ్ముకుంటూ.

"ఏమిటీ? ఏం జరిగిందీ కొండన్నా?" అంటూ వుద్రిక్తుడై నిటారుగా కూచున్నాడు గణపతిరాయడు.

"అట్నుంచి శత్రువు చొరుచుకు వస్తున్నాడు. ఇట్నుంచి మేము గెంటుకు వెడుతున్నాం. మా మకాముకీ వాళ్ల మకాముకీ కూడా యెటు చూసినా ముప్ఫయి నలభయి మైళ్లలో వొకమూలగా వుందొక వూరు. అసలు సేన నూటిగా ముందుకి వెడుతూ వుంటే, ఆవూరు పట్టుకోమని అయిదువేల మందిని పంపాడు మా పెద్దఅధికారి. అందులో మాకంపెనీకూడా వుంది. శత్రువులున్నూ మాలాగే భావించి బయలుదేరి వుంటారు; కాని వూళ్లో తారసపడేదాకా వొకళ్ల సంగతి వొకళ్లకి తెలవదు"

"ఊరివాళ్లు పారిపోలేదూ?" అనడిగాడు కుశాల్రావు.

"ఆ వూరు నూటిగా దారిలో లేకపోయినా యెప్పుడో లేచిపోయారు సగంమంది. ధైర్యవంతులు మాత్రం వుండిపోయారు. ఉండిపోడమే కాదు, సరిగా ఆసమయానికొక కోటీశ్వరుడు తన యేకపుత్రికకు పెళ్లి యేర్పాట్లు చేసుకుని వున్నాడు"

చకితులై అందరూ మొగమొగాలు చూసుకున్నారు.

చూడమ్మహృదయవీణ కొత్తసంగతి పలికింది.

"శెబాస్! ఏమి ధైర్యమయ్యా?" అంటూ వుత్సుకుడైనాడు గణపతిరాయడు.

"ఉభయపక్షాలవారూ అప్పుడే వుళ్లో ప్రవేశించారు. సమీపాన్నే యుద్ధం జరుగు [illegible] తుడు మంత్రాలంగుకున్నాం.

"ముప్ఫయి మైళ్లలో వున్న యుద్ధ అటో యిటో తేలిపోయేదాకా వుంటే యేమో?" అనడిగాడు కుశాల్రావు.

"పెళ్లికొడుక్కి వచ్చి సేనలో చేరవలసిందని పిలుపు వచ్చింది. మళ్లీ యెప్పటికి పిలవుతుందో—"

"ఉభయులూ సమానులేనా?"

"కన్య యెంత ఐశ్వర్యవంతురాలో వరుడంత దరిద్రుడు. పూటకి టికాణా లేదు. రెక్కలే ఆధారం, కాని పులి. అందుకే ప్రేమించింది పెళ్లికూతురు"

"అదీ పిల్లంటే" అన్నాడు గణపతిరాయడు చెయ్యి జాడించుకుంటూ.

"విన్నావా" అన్నట్టు కొండ్రలావు భార్య తన జబ్బను పట్టుకుని వూపగా, వెనక్కి విరగబడి "విన్నా" నన్నట్టోకమాటు మెకేసి సోత్సాహంగా చూసి చూడమ్మ, తరవాత ఆపిల్ల స్థానంలో తననీ ఆ పులిస్థానంలో భూమయ్యనీ వూహించుకుని కులుకుతూ కులుకుతూ అంతలో సిగ్గుపడిపోయింది.

గోవిందమ్మ చూడమ్మకేసి చూడబోయి, బాగుండదని అంతలో మానుకోగా, కొండ్రలావు తల్లిమాత్రం తన కోడలికేసి సాకూతంగా చూసింది.

"పురోహితుడు పెళ్లికి రిజిస్ట్రరు—"

"కిరస్తానీలా?" అనడిగాడు కుశాల్రావు.

"దేశీయులే; కాని యెప్పుడో మతం పుచ్చుకున్నారు"

"చక్కనివాళ్లేనా?"

"పెళ్లికూతురికంటే పెళ్లికొడుకే బాగుంటాడు. అది అందమను, ఆకర్షణ అను, అదృష్టం అను అతని చూపుల్లో వుంది"

"ఆచూపులకే కరిగిపోయి వుంటుంది పిల్ల" అనబోయి, అంతలో నిగ్రహించుకుని, కుశాల్రావు మొగం పక్కకి తిప్పుకోగా "ఎంత వింత సన్నివేశమో చూశావా?" అంటూ కొండ్రలావు మళ్ళీ అందుకున్నాడు.

"బయటి వాతావరణం యెంత అట్టహాసంగానూ భీకరంగానూ వుందో, గుడిలోపలి వాతావరణం అంత నిరాడంబరంగానూ వుంది; కాని ఆనందజనకమైన ఆసంధానకార్యంతో బీభత్సజనకమైన ఈ సంహారకార్యం తారసిల్లింది".

"శివా! శివా!" అంటూ చెంచయ్య యింకా పరితపిస్తూనే వుండగా "శత్రువులు ప్రవేశించిపోతారేమో అని మేమూ, మేము స్వాధీనపరుచుకుంటామేమో అని శత్రువులూ చెరోవేపునుంచీ గుడిలో ప్రవేశించాము" అన్నాడు కొండ్రలావు.

"మరి పెళ్లివారు?" అనడిగాడు కుశాల్రావు, చకితుడై.

"ఏలు దొరికేనంతవరకూ పిక్కాపిక లయిపోతా, రడిగేదేమిటీ?" అన్నాడు చెంచయ్య.

"అవు, నంతే జరిగింది; అయితే యీలోపునే పెళ్లికొడుకు మహోగ్రుడయినాడు; కాని ఆయుధాలు లేక అప్పటికేమీ చెయ్యలేకపోయాడు."

"పాపం."

"అప్పటి కప్పుడే శత్రువుల్లో వొకడు పెళ్లికూతురుమీద కత్తి—"

కెవ్వున కేక వేసి ఆడాళ్లందరూ నిర్విణ్ణలయిపోగా "శివశివా" అంటూ చెంచయ్య తహతహలాడిపోయాడు.

గణపతిరాయడుమాత్రం పిడికిళ్లు బిగించుకుని "చూస్తావేం?" అన్నట్టు కొండ్రలావుకేసి తీక్ష్ణంగా చూస్తూ "హర, మహాదేవ" అంటూ వూగిపోయాడు.

"చేతి కందినవాళ్లనల్లా నరుక్కుంటూ ముందు భూమయ్య తరవాత నేనూ ముందుకురికాం. నాకంటే ముందున్నాడు కనక, అల్లుడు, పెళ్లికూతురిమీద కత్తి ఎత్తినవాడి చెయ్యి నరికేశాడు."

"అమ్మయ్యా" అంటూ గుండెలు నొక్కుకుంది గోవిందమ్మ.

"విన్నావా?" అన్నట్టు విరగబడి కొండ్రలావుకేసి చూసింది చూడమ్మ, మురిసిపోతూ.

"ఈలోపున పక్కగా వున్నవాణ్ణి నేను నరకగా, నామీద మరో యిద్దరు పడ్డారు."

"నీమీదే పడ్డారూ?" అంటూ అగ్గయిపోయాడు గణపతిరాయడు.

"అవును, నామీదే పడ్డారు. అందులో ఒకడు నాడొక్కలో పొడుద్దామని చూశాడు; గాని నేనే ముందు వాణ్ణి నరికేశాను.

[6 వ పేజీ చూడుడు]

దేవునిమీద భారంవేయవద్దు

ఇప్పుడు బజారులో అమ్ముచున్న నాశిరకం అల్యూమినియం సామానులను కొని దేవునిమీద భారం వేయవద్దు. అతి త్వరగా అవి రంగుపోయి, చెడిపోవును.

జాగ్రత్తగానుండి

క్రౌన్ బ్రాండ్

శుద్ధమైన అల్యూమినియంకు ఈ గుర్తే గ్యారంటి

PURE ALUMINIUM THE CROWN

అల్యూమినియం పాత్రలనే అడగండి

అవి నాణ్యమైనవి, స్వచ్ఛమైనవి, యెక్కువకాలం మనును. అన్నిచోట్ల దొరకును: ఈ దిగువచోట ఈ మధ్య సరసమైన ధరలకు చిల్లరగా అమ్మే షాపు తెరువబడినది.

క్రౌన్ అల్యూమినియం స్టోరు,
109, మింట్ వీధి, మద్రాసు.

పాతపడి పగిలిపోయిన అసలు అల్యూమినియం పాత్రలకు విలువ లేకపోలేదు. వాటిని మేము యెప్పుడును మళ్లీ కొంటాము.

జీవన్ లాల్ (1929) లిమిటెడ్.,
కలకత్తా, బొంబాయి, మద్రాసు, రంగూన్, రాజమహేంద్రవరం, ఢిల్లీ, కాశీ, ఏడెన్.

గృహవైద్యం

ఆయుర్వేద వైద్యుడు

స్థౌల్యరోగము

(Obesrity)

స్థౌల్యరోగ మన శరీరములో క్రొవ్వు పెరిగి శరీరము యెక్కువగ లావుబారుట.

ఈ వ్యాధి కొన్ని కుటుంబములలో వంశపరంపరగ వచ్చును. ఇతరులలో జీవితకాలములో ఒకవయస్సునందు శరీరములో క్రొవ్వు పేరుకొనును. చిన్నతనమునందు, యౌవనదశలోను ఆడవారిలో బహిష్టు అగు వయస్సులోను శరీరములో క్రొవ్వు పేరుకొనును. పైజెప్పిన అంశములుకాక పరిశ్రమ లేకపోవుటవల్లను, విశేషభోగములు అనుభవించుటవల్లను, అతిగ తినుటవల్లను, అతిగ క్రొవ్వుపదార్థములను తినుటవల్లను, తీపిపదార్థములు ఎక్కువగ తినుటవల్లను సారాయిలు విస్తారముగ వాడుటవల్లను స్థౌల్యరోగము సంభవించును. తీవ్రమైన వ్యాధివల్ల బాధపడి స్వస్థతజెందుకాలములో శరీరము లావుబారును. ఒకపుడు కారణమేమియును కనపడదు. పుట్టు నెట్టులైనవారుగాని, మెదడులో కంతులు లేచినవారుగాని స్థౌల్యరోగమువలన బాధపడుదురు.

ఈ స్థౌల్యరోగము కలిగిన పరిశ్రమ చేయుటకు అశక్తత యేర్పడును. గుండెలలో దడ యేర్పడును. యెప్పుడు మత్తుగ నుండునట్లుండును. జ్ఞాపకశక్తి తగ్గిపోవును. మాట్లాడినను ఆయాసముకలుగును. నడుచుట కష్టముగ నుండును. తీరేదనబద్ధకముకూడ సంభవించును. యెండకు ఓర్వలేరు. తాపము జాస్తి అగును. నిదుర సరిగ పట్టదు.

ఈవ్యాధివలన అనేక వుపద్రవములు కూడ పుట్టును. విసర్పము, భగందరము, అతిసారము, అర్శను మొదలగు అనేక వ్యాధులు సంభవించును.

చికిత్స ప్రారంభించుటకు పూర్వము రోగియొక్క చరిత్రను, ఆహారవిహార విషయములను తెలుసుకొనవలయును. కొద్దికాలముక్రితము కలిగిన స్థౌల్యము త్వరలో తగ్గిపోవును. రోగి క్రొవ్వుపదార్థములను తగ్గించవలెను. దుంపకూరలను తినరాదు. ఆకుకూరలు తినవచ్చును. సారాయివగైరాలు అలవాటున్నవారు మానవలెను.

శరీరపరిశ్రమ చేయవలయును. శరీరపరిశ్రమ అయినను వయస్సునుబట్టి దేహదార్ఢ్యమునుబట్టి చేయవలయును. శరీరమునకు చెమటపట్టునటుల చేయవలయును. చెమటపట్టుటకు యెండవేళయందు, యెండలో మంచముమీద పరుండి శరీరమునకు గొంగళి కప్పుకొనిన చెమటపట్టును. విరేచనబద్ధము లేకుండ చేయవలెను.

గ్రంథులు (Glands) సరిగ పనిచేయక పోయినను చెడిపోయినను వాటినుండి స్రావము వెడలనియెడల స్థౌల్యము సంభవించును. నేని గొర్రెలలోని గ్రంథులుగాని వాటి సారము తీసుకొనిగాని సేవించవలెను.

పరిశ్రమ చేయలేనివారు శరీరంపట్టించుకొనుట లేక పిసికించుట చేయించుకొనవలెను.

త్రిఫలములు, త్రికటుకములు, సైంధవలవణము సమభాగములుగ చూర్ణించి 20 గ్రా. చొ॥ వుదయము సాయంత్రము తేనెతోకలిపి పుచ్చుకొనవలెను.

కథలు – గాథలు ★ శ్రీ దిగవల్లి వేంకటశివరావు

గాజుల లక్ష్మీనర్సుసెట్టిగారు

గాజుల లక్ష్మీనర్సుసెట్టిగారు చిన్నపట్నంలో పెరియమెట్ట అనే పేటలో క్రీ.శ. ౧౮౦౬ వ సంవత్సరంలో జన్మించారు. ఆయనతండ్రి సిద్దులసెట్టిగారు. నీలిమందు వ్యాపారంచేసే భాగ్యవంతుడైనాడు. ఇంగ్లీషువిద్య నేర్చుకోవడానికి సొమ్ముకు కొరతలేదుగాని ఆకాలంలో దేశీయులపిల్లలు ఇంగ్లీషునేర్చుకోవడానికి వీలైన పాఠశాలలు అతిస్వల్పంగా వుండేవి. అప్పటికి యింకా క్రైస్తవ మతప్రచారకులు (మిషనరీలు) ఎక్కువగా మనదేశానికి వచ్చి ఇంగ్లీషుపాఠశాలలు స్థాపించలేదు. ఈదేశీయులు విద్యాభివృద్ధికోసం చేసిన ప్రయత్నంకూడా ఎక్కువగా చెప్పుకోతగ్గది కాదు. వీళ్లు స్థాపించిన పాఠశాలలో చెప్పేచదువుకూడా అంతంతమాత్రంగా వుండేది. లక్ష్మీనర్సుగారు ఇలాంటి ఒకబడిలోకివెళ్లి వ్రాయడమూ చదవడమూ లెక్కలు చెయ్యడమూ నేర్చుకున్నారు. ఆబడిపేరు "నేటివు అసోసియేషనుసొసైటీ" పాఠశాల.

లక్ష్మీనర్సుగారితండ్రి తనపిల్లవాడిని కూడా తాను చేస్తూవున్న వ్యాపారంలోనే ప్రవేశపెట్ట దలచాడు. అందువల్ల లాభసాటి బేరానికి సరుకు లమ్మేనేర్పు, లెక్కలు వ్రాసే తెలివితేటలు, వుంటే చాలునని ఆయన అభిప్రాయం. అయితే లక్ష్మీనర్సుగారు తరవాత జీవితంలో కనబరిచిన ధైర్యసాహసాది గుణములు ప్రతిభ, సభలందు ప్రదర్శించిన వాక్చతురత, మొదలైన లక్షణాలు చదువుకునే రోజులలో కూడా కనబరిచాడు. ఇంకా చిన్నవాడుగా వుండగానే డిబేటింగు సొసైటీలనే భాషాభివృద్ధి సంఘాలలో చేరి రాజకీయ విషయాలయందు ఆసక్తిని కలిగివుండేవాడు.

లక్ష్మీనర్సుగారు పాఠశాల మానిన తరవాత తన తండ్రి వ్యాపారపు అంగడిలో పని నేర్చుకోవడము ప్రారంభించాడు. వ్యాపారపు తికమకలు, నేర్చుకోగానే తండ్రితో కలిసి సిద్దులసెట్టి అండ్ సన్సు అనే పేరుతో ఒకకంపెనీగా ఏర్పడి బాహాటంగా వర్తకం సాగించాడు. ఈవర్తకకంపెనీవారు చెన్నపట్నం రుమాళ్లు ఎగుమతీ వ్యాపారంచేసేవారు. సిద్దులసెట్టిగారు చనిపోగా లక్ష్మీనర్సుగారే యజమాని యైనాడు. వ్యాపారం చాలా అభివృద్ధి జెందింది, ఆసమయంలో అమెరికా సంయుక్తరాష్ట్రాలలో కొన్నిటికి పరస్పరయుద్ధం తటస్థించగా, వాళ్ల నూలు సరుకుల ఎగుమతి వ్యాపారం తాత్కాలికంగా ఆగిపోయింది. అందువల్ల ఈజిప్టుదేశంనుంచి హిందూదేశంలోనున్న నూలు సరుకుల జట్టిల వ్యాపారం విజృంభించింది. అందువల్ల లక్ష్మీనర్సుగారి వ్యాపారం అతిత్వరలో అభివృద్ధి జెంది ఆయన అమిత ధనవంతుడైనాడు.

తూర్పుఇండియా వర్తకసంఘంవారి పరిపాలనలో ప్రజలకు కలుగుతూవున్న కష్టాలను మాన్పడానికి లక్ష్మీనర్సుగారు చేసిన ఆందోళననుగురించీ, ప్రజాసేవనుగురించీ 17.2.43 తేది ఆంధ్రవారపత్రికలో వర్ణించబడింది.

1854 లో పచ్చయ్యప్పధర్మముల వార్షికోత్సవసందర్భంలో మాట్లాడుతూ జాన్ బ్రూస్ నార్టనుగారు శ్రీ గాజుల లక్ష్మీనర్సుసెట్టిగారు త్వరలోనే ఈధర్మముల నిర్వహించే ధర్మకర్తలలో నొకరుగా నియమింపబడుదురని ఆశయాన్ని వెలిబుచ్చారు. "ఇంకొక పెద్ద మనుష్యుడు త్వరలో నే మీతో కలిసి పనిచేయడానికి వస్తాడని నే నాశించుచున్నాను. ఇటీవల కొందరు అధికారులు ఆయననుగురించి అపవాదులు వేస్తూ ఆయనను దూషిస్తున్నారుగాని, ఆయన తన సోదరదేశీయులకోసం ఎంతో సొమ్ము నష్టపడి ఎంతో శ్రమపడి పాటుపడ్డారు. నేను మాట్లాడుతూవున్నది శ్రీ గాజుల లక్ష్మీనర్సుసెట్టిగార్నిగురించే" అని చెప్పారు.

అప్పటి అధికారులు లక్ష్మీనర్సుగారిని రాజద్రోహిగా పరిగణిస్తూ ఆయనను పోలీసులచేత వెంటాడించారు. ఆయనయిచ్చే ఉపన్యాసాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ వుండేవారు. ఎవరో నేరస్థుని చూసినట్లు ఆయన రాకపోకలను కనిపెట్టి చూస్తూవుండేవారు. నార్టనుగారు అన్నట్లు 1854 లోనే లక్ష్మీనర్సుగారిని పచ్చయ్యప్పధర్మాలకు ఒక ధర్మకర్తగా నియమించారు.

1857 లో శిపాయిల తిరుగుబాటు జరిగిన తరవాత ఇంగ్లీషువారు పూర్వములాగనే హిందూదేశంలోని అన్నిమతాలపట్లనూ సహనం కలిగి పరిపాలించాలని కోరుతూ మద్రాసు నేటివు అసోసియేషను అధ్యక్షుడుగా లక్ష్మీనర్సుగారు ఇంగ్లీషుప్రభుత్వంవారికొక మహజరు పంపించారు. ఈ వినతిపత్రాన్ని దొరతనంవారు చదివి దానికి తమ ప్రత్యుత్తరాన్ని పంపించారు.

ఇట్టి స్థితిలో పూర్వము ప్రభుత్వాధికారులుగా వుండిన దొరలు మారిపోయి కొత్తవాళ్లువచ్చినందువల్లను లక్ష్మీనర్సుగారు ఇంకను ఎక్కువగా ప్రజల అనురాగానికి పాత్రులైనందువల్లను దేశంకోసం ఆయన చేసిన త్యాగాన్ని గమనించి, ఆంగ్లేయులూ దేశీయులూకూడా ఆయనపట్ల గౌరవం చూపుతూ వున్నందువల్లను, చెన్నపట్నం దొరతనమువారు పూర్వం ఆయనపట్ల చూపిస్తూ వుండిన విరోధభావాన్ని క్రమంగా మరిచిపోయారు. ఆయన దేశానికి చేసిన సేవకు ప్రతిఫలంగా ప్రభుత్వమువారు ఆయనకు 1861 లో సి. ఎస్. ఐ. అనే బిరుదు నిచ్చి అంతవరకు చెన్నపట్నం శాసనసభలో దేశీయసభ్యుడుగా వుండిన శ్రీనివాసాచార్యులవారు చనిపోగా, ఆయనస్థానంలో మన లక్ష్మీనర్సుగారిని ఆ సభకు నియమించారు. 1864 లో పచ్చయ్యప్ప భవనంలో మాట్లాడుతూ జాన్ బ్రూస్ నార్టనుగారు: "ప్రజలకు ఎన్నిక హక్కేఉంటే ఎవరిని తమ ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎన్నుకునివుండేవారో ఆ పెద్దమనిషినే ప్రభుత్వంవారు శ్రీనివాసాచార్యులుగారి స్థానంలో నియమించినందుకు" తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

[6 వ పేజీ చూడుడు]

ఉబుసుపోలు

అసలు రహస్యం

వెల్సు ప్రముఖుడు లాయడ్ జార్జి మాదిరే చర్చిల్ కూడా ప్రధానపదవికి రావడానికి ఎంతో కాలం పట్టింది. యుద్ధం పూర్తికాగానే లాయడ్ జార్జి తొలగిపోయాడు. అలాగే జర్మనీ బాంబుదెబ్బల భయం తొలగిపోగానే విన్స్టన్ చర్చిల్ నుగూడా తోసివేస్తారు. అప్పుడు తిరిగి పార్టీ ప్రభుత్వవిధానం ఆచరణలోకి వస్తుంది. అసలు రహస్యం ఏమిటంటే - ఈ దేశాన్ని (బ్రిటన్) పరిపాలించేది కామన్సుసభ కాదు. కొంతవరకు స్థానిక అధికారులు, కొంతవరకు నిరంకుశప్రభుత్వం పరిపాలించుతూ ఉంది. రష్యాలో మాదిరిగానే బ్రిటన్ లోనూ బోర్డులు, సంఘాలు, కంపెనీలు చాలావరకు అధికారం చెలాయిస్తవి. కొద్దిలో వీటిని సోవియట్సనే భావించవచ్చును. వీటన్నింటినీ ప్రజలే స్వాధీనపర్చుకొని, ప్రజలే అధ్వర్యం వహించి, ప్రజాక్షేమంకోసం వినియోగించుకున్నట్లయితే రష్యాలో మాదిరే ఇవి ఇక్కడ ఉపయోగపడతవి.

జార్జి బెర్నార్డ్ షా.

మాండవముని

మన్రోగారు [సర్ తామస్ మన్రో] అనుభవశాలిన్నీ సద్గుణున్నూ అయిన పరిపాలకుడుగా వుండి కుంపినీవారి మన్ననలకు పాత్రుడు కావడమే గాకుండా, ప్రజానురంజకుడుగావుండి ప్రజల ప్రేమకుకూడా పాత్రుడైనాడు దత్తమండలాలలో ఇప్పటికీ ఈయనను "మండ్రోలు సాహేబు" గారనిన్నీ "మాండవముని" అనిన్నీ ప్రజలు తలుచుకుంటూవుంటారు. ఈయన 1780 లో తన 19 వ ఏట మనదేశానికి వచ్చి కొన్నాళ్లు అసిస్టెంటుగావుండి తరువాత కలెక్టరై బారామహాలు సరిగణాలకు పరిపాలకుడై 1800 నుండలు 1807వరకూ దత్తమండలాలకు కలెక్టరుగా వున్నాడు

దిగవల్లి వేంకటశివరావు.

ప్రమాదం

జపాను ఈ రోజున ఒక బలీయమైన దేశం కావడం ఒక్కటే కాదు మనకు ప్రమాదం. జపాను ఏషియాటిక్ రాజ్యం. దాని నిరంకుశత్వం ఎలాంటిదైనా అది కనీసం ఏషియాలోని రంగుజాతులను తెల్లజాతుల నియంతృత్వంనుంచి తొలగించటానికి పూనుకున్నది—అనేభావం కోట్లకొలది ఏషియాటిక్సులో ప్రబలివుంది. ఇది అసలు పాశ్చాత్యులు గ్రహించవలసిన ప్రమాదం.

—పెరల్ బక్.

ఆంధ్రరాష్ట్రం

బ్రిటన్ దొరతనంవారనుగ్రహించుటవలన మన కెన్నటికిని ప్రత్యేకాంధ్రరాష్ట్రము లభించదు. భారతదేశపటమును మరల చిత్రించుటకును, భారత రాజ్యాంగవిధానములను మరల సిద్ధపరచుటకును యిండియాలో నిజమైన ప్రజాప్రతినిధిసంఘ మేర్పడగలదు. ఈ సంఘమువారు దైవసాక్షిగా చేయునట్టి తీర్మానమువలనే మనకు ప్రత్యేకాంధ్రరాష్ట్రము లభించగలదు.

కోటంరాజు రామారావు.

రు 500 లు బహుమతి

సిద్ధశక్తికవచ

దీనిని వాడటంవల్ల మీరు ప్రేమించు భార్యగాని, భర్తగాని మీకు వశ్యులగుదురు. వర్తకం, సౌఖ్యం, పరీక్షలు, ఆరోగ్యం, అభివృద్ధి, మంచి ఉద్యోగం, ప్రేమ వ్యవహారాల్లో జయం. రాజాస్థానమున మర్యాద, పేరు ప్రతిష్టలు; అనుకున్నట్లు వివాహం అయి భవిష్యత్తుకు ఒక అందగా వుండును. పిల్లలు కావాలనుకొనువారు రెండు కవచాలను ధరించాలి. ఒకటి పురుషుడు రెండవది స్త్రీ. వెల, రాగికేసు రూ 1-15-0. వెండికేసు రు 2-12-0.

ఆసత్యమని ఋజువు చేయుచో రూ. 500/- లు బహుమతి. అది నిరుపయోగముగుచో వెల వాపసు చేయబడును. 11 (2-124)

SHRI ANAND SWAMI,
Post Box 61 (A. P. M.LAHORE)

జండు
బాలామృతం

ZANDU
BALAMRIT
BEST TONIC
FOR
Rickety Children

బలహీనమైన బిడ్డలకు పుష్టియును, బలమును ఆరోగ్యము నిచ్చును.

ధర బుడ్డి 1 కి రు 0-13-0

క్యాటలాగు కావలసినవారు ఈ క్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.
మదరాసు రాజధాని ఏజంట్లు:—
దామోదర్ అండు కంపెనీ,
118 మైనప్పనాయకర్ వీధి, మదరాసు.

జండు కంపెనీ ఔషధములన్నియు, ఎల్లచోట్లయందు జండు ఏజెంట్లవద్దనే దొరుకును.

దగ్గు, పడిసెము,
గొంతునొప్పి మున్నగు
బాధలను నిర్మూలించి
రొమ్మును, ఊపిరితిత్తులను
కాపాడుటకు
జామా ఆయిల్ దివ్యౌషధము
లక్ష్మీ బ్రాండు
(రిజిష్టర్డు)
జామా ఆయిల్
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును
అమర్‌చంద్ శోభాచంద్, P.T.Madras

ప్రకటన

మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహిత వగయిరా గ్రంథములు మావద్దను - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరుకును. కేట్లాగు ఉచితము. అడ్రసు:—
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి
శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి (M. S. M. Ry)
తూర్పు గోదావరిజిల్లా.

పటుత్వము, ధాతుపుష్టి శక్తి నొసంగుటలో 63 సం||నుండి జగద్విఖ్యాతి గాంచిన ఆతంకనిగ్రహమాత్రలు వాడుడు. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/-

ఆతంకనిగ్రహ ఫార్, సీ,
26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజంట్లు:- శ్రీనివాస మెడికల్ స్టోర్సు,
సార్కారోడ్డు, బెజవాడ
తాతా జాలయ్య సెట్టి,
జనరల్ మర్చెంటు, ఒంగోలు.

గర్భనిరోధము

"రహత్" మూడు దినములు వాడిన జీవితమున్నంతకాలము గర్భోత్పత్తి బాధనుండి విముక్తులను చేయును. గ్యారంటీ పత్రముతో సహా ఖరీదు 5-8-0. 10 షిల్లింగులు.

Dr. S. H. KHAN, 42, A. P. Church gate St
Fort Bombay. Phone 21343

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

రెండోవాడు నాతల కొట్టబోగా, భూషయ్య వాడి తల యెగరవేశాడు."

"నాతండ్రే, నాతండ్రే" అంటూ అంజలిబంధం నుదుట ఆనించుకుంది కొండ్రలావు తల్లి.

చూడమ్మ మొగంమీద మొగంపెట్టి "నా బతుకు నిలిపాడు మీ బావ" అంది కొండ్రలావు భార్య, చూడమ్మ చెవిలో.

"కలిసి వెళ్లినందుకు మామయ్యకి సేవలు చేసుకున్నావా తండ్రీ?" అంటూ పొంగిపోయింది గోవిందమ్మ; కాని భూషయ్య తల యెగరగొట్టడానికి తన రాజాతిమ్మన్న కండ్రగొడ్డలి యెత్తివున్నట్టూ, తలుపు చాటున నక్కి వుండి తాను "ఇంకా జాప్యం చేస్తావేమమ్మా?" అని ఆత్రపడుతున్నట్టూ "నేసేయ్" అంటూ నారమ్మ పాడిచి తిమ్మన్నని తొందర పెడుతున్నట్టూ తోచి, తల తిరిగిపోగా, వొణికిపోతూ "తమ్ముడోయ్" అంటూ కొండ్రలావుమీద వాలిపోయింది.

అది చూసి కుశాల్రావు నిర్విణ్ణుడయిపోయాడు.

చకిత అయి, భూషయ్య అంతపని చేసినందుకు కలిగిన ఆనందపారవశ్యం అనుకుని కొండ్రలావు తల్లి గోవిందమ్మ వీపు నిమిరింది.

హఠాత్తుగా మహోపాయం తటస్థించి అంతలో అది తప్పిపోతే, మొదట కలిగిన ఆ దుర్దా అలాగే వుండగా కొత్తగా మహోత్కటానందం కలగడంలో, మనసు మెత్తనిదయితే, దుర్దాంతాలైన ఆరెండింటి సంఘర్షణవల్లా అక్కడ అనుభోక్తకీ యిక్కడ ద్రష్టకీ గూడా హృదయస్పందనం నిలిచిపోయినట్టూ, చైతన్యం లోపించిపోయినట్టూ, అభావదశ యేర్పడి, దాంతో శరీరం అవశం అయి, కళ్లు మూతలు పడతాయి.

ఇప్పుడు గోవిందమ్మ ఆస్థితిలో వుందనుకుని, జాలిపడి, చెయ్యి పట్టుకుని కదుపుతూ "ఇదిగో, నేనిక్కడే ఉన్నాను చూడవమ్మ అక్కా" అంటూ కొండ్రలావామెని ప్రబోధించాడు.

"పాపం" అంటూ జాలిపడ్డాడు చెంచయ్య.

"అంత సంబరపడుతూ కొడుకుని పంపిన మనిషి యిది విని యిలా అయిందంటే ఆశ్చర్యమే. మీ పిన్నమ్మ చూడూ యేలా వుందోను? అదిగో కోడలు కూడా యెంత నిబ్బరంగా వుందో పరకాయించూ" అన్నాడు గణపతిరాయడు తర్జనితో నిర్దేశిస్తూ.

"మా అమ్మ కోడలూ నిబ్బరంగా వున్నారంటే యిది రెండోమాటు వినడం కనక. కాకపోయినా, గోవిందమ్మక్కయ్యకి భూషయ్య అంటే యెంత ప్రేమో నేనన్నా అంత ప్రేమే. పైనక, బండి బోల్తా కొట్టి నావొంటినిండా గాయా లయినప్పుడు కూడా అక్కయ్య యిలాగే కంగారుపడిపోయింది, చూశావు కాదూ?" అంటూ తల్లి కదిపాడు కొండ్రలావు ఆమెని.

గోవిందమ్మ యిదంతా వింటూనేవుంది.

తన చిత్తక్షోభ చిత్తవిభ్రమంగా భావించుకుంటూ అది సమన్వయపరుచుకోడానికి వారు పడుతున్న తికమకలున్నూ ఆమె తెలుసుకుంటూనే వుంది.

అయితే, తన ప్రణయవ్యాపారం యెప్పటికీ వారికి తెలవకుండానే వుంటుందా?

తెలిశాక, తనమీద వారి కీసానుభూతి వుంటుందా?

స్వాగతమే కాదు, గణపతిరాయడియింటో అప్పుడు తనకి ప్రవేశం అయినా వుంటుందా?

సిగ్గుభిడియాలు విడిచి తానే లోపలికి వెడితే కొండ్రలావు తల్లి తన్ని యిలా పొదువు కుంటుందా?

మెచ్చుకుంటూ గణపతిరాయ డిలా జాలి పడతాడా?

భూషయ్యకి తాను గుణపడి వున్నందుకు కత్తెరైతే కొండ్రలావు తనని సరికెయ్యకుండా వుంటాడా?

ఈ చింతకూడా ఆమెని వొణికించేసింది.

కాని, చివరి కెలాగో వొక నిమిషానికి తేరుకుని "తరవాత ఏంజరిగింది తమ్ముడూ?" అనడుగుతూ కళ్లు తుడుచుకుని సరిగా కూచుందామె.

"తరవాత అంతకంటే ఘోరయుద్ధం జరిగిం" దంటూ కొండ్రలావు మళ్ళీ అందుకున్నాడు.

"గుళ్లో "ఖంగ్ ఖంగ్" మంటున్నాయి కత్తులు. బయటి ఆవరణలో "ఢాం ఢాం" అంటున్నాయి. రకరకాల తుపాకులు. ఫిరంగుల అగాదు వూరంతా గజగజలాడించేస్తోంది. ఏన్గులు పెడబొబ్బలు మూలుగులు హాహాకారాలు సింహనాదాలు పరవళ్ళు— అంతా మహాకోలాహలంగా వుంది. పడిపోయిన ఒక శత్రుసైనికుడి చేతిలో వున్న కత్తి పుచ్చుకుని పెళ్ళికొడుకు వీరవిహారం చేసున్నాడు. మేము ప్రపంచం మరిచిపోయాము."

"ఓః, అక్కడున్నట్టుంది నాకు" అంటూ కళ్లు మూసుకుని వూగిపోయాడు గణపతిరాయడు.

స్త్రీలు కళ్లప్పగించేసి వూరుకోగా, కుశాల్రావు విస్మితాస్యుడై వుండిపోయాడు.

"మాచేతుల కంపొత్తి మళ్లీ విజృంభించింది. చూడగా, గుళ్లో, భూషయ్యా నేనూ మాత్రమే వున్నాం. నలుగురు శత్రువులున్నారు. అందులో వొకడూ పెళ్లికొడుకూ కలపటం అయినారు. గుడి యెగిరిపోయేటట్టరిచి ముందు భూషయ్యా తరవాత నేనూ ఆ మిగిలిన ముగ్గురిమీదా పడ్డాము."

పెదిమలూ పిడికిళ్లూ బిగించుకుని కళ్లున్నా మూసుకుని "అదీ వరస, అదీ వరస" అంటూ సగం లేచిపోయాడు గణపతిరాయడు.

"ఒక్క నిమిషానికి భూషయ్యా వొకణ్ణి నేనొకణ్ణీ నరికాం. ఎలాగేనా మమ్మల్ని పొడిచేద్దామని వీలు చూసుకుంటున్న యూడోవాడు చేసేది లేక నాకాలు నరగ్గా భూషయ్యా వాడితల యెగరేశాడు"

నీరవ అయి కొండ్రలావు భార్య చూడమ్మమీదకి వాలగా, చూడమ్మ కళ్లు తుడుచుకుంది.

"అది తప్పింది కాదే నాకొడుక్కి" అంటూ కళ్లు మూసుకుని కొండ్రలావు తల్లి గోడకి చేరబడగా, "ముందే ఆ చచ్చినోడి తల కొట్టెయ్యలేకపోయావా తండ్రీ?" అంటూ గోవిందమ్మ చాలా పరితపించింది.

"వద్దువద్దు, నాకొడుకు న్నా కిచ్చాడు మనమడు, అది మాత్రం తక్కువటమ్మా?" అని సద్దిచెప్పాడు గణపతిరాయడు.

"ఒకవూరివా ళ్లయినందుకూ, కావలసినవా ళ్లయినందుకూ, కలిసివెళ్లినందు—"

"సమయానికి వొకచోట వున్నందుకూ" ఆనందించాడు కుశాల్రావు.

"అవునవును. అలా వొకళ్ల కొకళ్లు సాయం అయితేనే అందం. భూషయ్యా చేసిన మేలు చాలా గొప్పదే, సందేహం లేదు" అన్నాడు చెంచయ్య.

"అల్లుడు కనక నా తల నిలిపాడు, నా కాళ్లే నేను నిలుపుకోలేకపోయాను చూశావా?" అని తన కృతజ్ఞత కనబరుస్తూనే గోవిందమ్మను నిరుత్తరను చేసి మళ్లీ ప్రారంభించాడు కొండ్రలావు.

"దెబ్బ తిన్నందు గ్గాను, యుద్ధానికి పనికిరాకుండాపోయినందుకు పరితాపం— అల్లుడు నాప్రాణాలు నిలిపినందు కానందం— నేనీ స్థితిలో వుండగా, శత్రువుల శవాలు పక్కల కెడ్చేస్తూ వచ్చి "దగ్గిరుండీ కూడా నీకు దెబ్బతగలకుండా చూడలేకపోయాను మామయ్యా" అంటూ చేతులు పట్టుకుని చాలా దేవుల్లాడాడు పాపం భూషయ్య. "నాయనా, ఆవేళంలో నీవు తెలవతేదేమో గాని నాతల నువ్వే నిలిపావోయ్" అని వోదార్చాను నేను; అయినా అతనికి తృప్తి కాలేదు; కాని యీసమయంలో, తనమీద పడ్డవాణ్ణి సునాయాసంగా కడతేర్చి, బ్రహ్మానందపడుతూ వచ్చి పెళ్లి కూతుర్ని రక్షించినందుకూ, అవిధంగా తనకి మహోపకారం చేసినందుకూ అనేకవిధాల మెచ్చుకుంటూ గాట్టిగా కౌగలించుకుని భూషయ్య నెత్తేశాడు పెళ్లికొడుకు" పురోహితుడి మేజాకింద నక్కివుండిన పెళ్లికూతురు గూడా పొంగిపోతూ వచ్చి పెళ్లికొడుకులాగే చాలాచాలా పొగడి భూషయ్య రెండుచేతులూ ముద్దుపెట్టుకుంది".

"పాపం" అని జాలి కనపరుస్తూ కొండ్రలావు తల్లి కేసి చూసి గోవిందమ్మ, పైనక్కివాలి, మొగం తిప్పుకుని కొండ్రలావు భార్య కేసి సాకూతంగా చూస్తూ చూడమ్మ గర్వస్ఫూర్తి కనబరుచుకున్నారు.

"తరవాత, యెక్కడో నక్కి ప్రాణాలు తక్కించుకున్న పెళ్లికూతురు తల్లిదండ్రులు కూడా వచ్చి చూపిన కృతజ్ఞతా, పొందిన ఆనందమూ భూషయ్యని చేసిన స్తోత్రాలూ చెప్పలేనమ్మ అక్కయ్యా"

"మరి—"

"ఆశ్చర్యం యేముందీ?" అంటూ గోవిందమ్మ మాట కడ్డం వచ్చాడు చెంచయ్య.

"ఒక్కగా నొక్క కూతురాయె. పెళ్లి ఆగిపోవడంతో కుదరకుండా సంఘమరణమే సిద్ధమయ్యె. అలాంటిది తప్పిపోయినందుకు—"

"తప్పిపోడం కాదు చెంచయ్యా, భూషయ్య తప్పించాడు తన ప్రాణా లొడ్డి" అన్నాడు గణపతిరాయడు వొత్తి.

"మరి తమ్ముడు మాత్రం?" అనడిగింది గోవిందమ్మ, కళ్లు తిప్పుకుంటూనూ, కొండ్రలావు వీపు నిమురుతూనూ.

"నేనూ కష్టపడ్డాను, నిజమేనమ్మ! నన్ను చూపించి, భూషయ్యా, నేను చేసిన సాయం చెప్పగా, వాళ్లందరూ నన్ను అలాగే గౌరవించారు. నాకు దెబ్బ తగిలినందుకు చాలా పరితాపమూ కనబరిచారు; కాని వాళ్ల కూతుర్ని రక్షించినవాడు మాత్రం—"

"భూషయ్యే" అన్నాడు గణపతిరాయడు.

"అమ్మయ్యా" అనుకుంది చూడమ్మ.

చేసిన శౌర్యం సెరవేరినందుకు గోవిందమ్మ చాలా సంతోషించింది; కాని "సిగ్గులేక యెందుకు వచ్చిన నటన యిదీ?" అని యెవరో కూకవేసిన ట్టయి మళ్లీ కుంగిపోయింది.

"ఇంతలో పురోహితుడు కూడా వచ్చి భూషయ్యని కౌగిలించుకున్నాడు; కాని యిక అక్కడ వుండలేకపోయాడు భూషయ్య. "మామయ్యా, సెలవు" అంటూ నాకు పాదాభివందనం చేశాడు. అప్పటికప్పుడే రుద్రుడయిపోయివున్నాడతను. అది గ్రహించి వాళ్లు బలవంతపెట్టగా తన చిరునామా యిచ్చి, సింహనాదం చేస్తూ కత్తిమాసి గభిమని బయటి కురికాడు"

"సింహం—"

"అవునే" అన్నాడు పురోహితుడు. "ఆశౌర్యసాహసాలు చూసి సిగ్గుపడిపోయాను నే" నన్నాడు పెళ్లికొడుకు. పెళ్లికూతురు పరవశ అయి రెప్పవెయ్యకుండా చూసింది భూషయ్యకేసి"

కొండ్రలావుభార్య చకిత కాగా, గోవిందమ్మ సాకూతంగా చూడగా, చూడమ్మ ముందు యెగిసిపడి, తరవాత బిడియపడింది.

"అమ్మా" అని పిలిచాడు గణపతిరాయడు, గోవిందమ్మని.

"మళ్లీ చెబుతున్నాను విను. నాకూ వొక్కకొడుకు నీకూ వొక్కకొడుకయినందుకు, వాళ్లు మన పేరుప్రతిష్ఠలు నిలుపుతున్నారు. దానిసిగ్గోసిరి, అదేమంత దెబ్బగానీ—నాకొడుకు మర్యాదగా యింటికి వచ్చాడు కదా? నిండింటో కూచుని చెబుతున్నాను, నీకొడుకూ డా యింకా చాలామంది శత్రువులను సంహరించి, యింకా గొప్పనీరు డనిపించుకుని, యింకా గొప్పపదవి పొంది, వర్ధమానచంద్రుడై యింటికి వస్తాడు నమ్మ"

"నీమాటకి తిరుగు లేదు, అలా దీవిస్తూ వుండు" అన్నాడు చెంచయ్య.

చూడమ్మ ఆనందవిహ్వల అయింది.

చేతులు దోయిలించుకుని "మాయామర్మమూ యెరగనివాడూ నాబిడ్డ. మీపాదాలు కొలుచుకుంటూ బతుకుతున్నాడు. అలా దీవించండి బాబుల్లారా" అంటూ నమ్రురాలయింది గోవిందమ్మ; కాని "నీకుమాత్రం అలాంటి యోగ్యత లేదు, తెలుసా?" అని యెవరో డెకారించినట్టయి కుళ్లిపోయింది.

★ కథలు-గాధలు ★

(2-వ పేజీ తరువాయి)

మైసూరు రాజ్యరక్షణ

లక్ష్మీనరసుగారు తమ దృష్టిని మైసూరు సంస్థానంవ్యవహారంవైపుకు త్రిప్పి ఆసంస్థానానికి గొప్ప ఉపకారం చేశారు. టిప్పూ సుల్తానుతో జరిగినయుద్ధంలో ఇంగ్లీషువారికి నిజాముగారు చాలా సహాయం చేశారు. మైసూరురాజ్యాన్ని మళ్లీ పూర్వరాజుల కిచ్చివేయనిసందర్భంలో ఆ రాజ్యాన్ని ఇంగ్లీషువారూ నిజామూ కలిసి పంచుకునేలాగున ఉభయులమధ్యా ఒక ఏర్పాటు జరిగింది. న్యాయానికి ఆరాజ్యాన్ని శ్రీ కృష్ణ రాజఒడెయరుగారికి ఇచ్చివేయవలసివుండినీ ఇంగ్లీషువా రింతవరకూ అలా జరిగించలేదు. జరిగించే ఉద్దేశ్యంలో వున్నట్లున్నూ కనపడలేదు. ఇట్టి స్థితిలో లక్ష్మీనరసుగారు మైసూరుకు వెళ్లి అవృద్ధరాజును తన వంశాభివృద్ధినిమిత్తం ఒక కుమారుని దత్తతచేసుకోవలసిందనిన్నీ, ఆ దత్తుడియొక్క రాజరికపుహక్కులను స్థిరపర్చవలసిన దని ప్రభుత్వంవారిని గట్టిగా కోరవలసినది నిన్నీ లక్ష్మీనరసుగారు సలహా యిచ్చారు. అంతటితో తృప్తిజెందక మైసూరురాజ్యాన్ని పూర్వపురాజు కివ్వని సందర్భంలో నిజాముగారికి పంచి యివ్వవలసిన భాగాన్ని ఇవ్వవలసిందని పట్టుపట్టవలసిందని నిజాముగారి ప్రధాన మంత్రియైన సలారుజంగుగారిని ప్రోత్సహించారు.

ఇంగ్లీషురాజ్యతంత్రజ్ఞులకు నోట్లో వెలక్కాయ పడినట్లైంది. తాము లోగడ వాగ్దానం చేసినట్లు మైసూరులో కొంతభాగాన్ని నిజాముగారి కిచ్చివేయాలి లేకపోతే ఆరాజ్యాన్ని పూర్వరాజుకైనా యిచ్చివెయ్యాలి. ఇందులో రెండవపద్ధతి ప్రకారం జరిగించడమే మర్యాదగా కనబడింది. అందువల్ల కృష్ణరాజఒడయరుగారి దత్తతకుమారుడికి యుక్తవయస్సు రాగానే మైసూరురాజ్యాన్ని ఆయన కివ్వడానికి నిశ్చయించారు.

తంజావూరురాజులలో కడపటి వాడైన శివాజీమహారాజు 1855 లో పురుషసంతతి లేకుండా చచ్చిపోయాడు. అంతట ఆయన రాజ్యాన్ని తూర్పుఇండియావర్తకకంపెనీ ప్రభుత్వంవారు తీసుకుని ఆయనవితంతువులకు మనువర్తి యివ్వడానికి నిశ్చయించారు. ఆయన పెద్దభార్య కామాక్షీబాయి భర్త ఆస్తి తనకు రావాలని కంపెనీవారిమీద వ్యాజ్యం దాఖలుచేసింది. అవ్యాజ్యాన్ని ప్రీవీకవున్సిలువారు 1859 లో కొట్టివేశారు. మనువర్తి చాలక ఈ రాజభార్యలు చాలా బాధపడుతూ ఉండడం చూసి జాన్‌బ్రూస్ నార్టనుగారి సహాయంతో లక్ష్మీనరసుగారు వాళ్లహక్కులను గురించి కృషిచేసి కొంత ఉపకారం కలిగేటట్లు చేశారు. ఇలాగే కర్నాటకనవాబు చనిపోగా ఆయనకుటుంబంవారికి కూడా లక్ష్మీనరసుగారు ఉపకారంచేశారు.

1864 నాటికి లక్ష్మీనరసుగారి భాగ్యం వశించింది. ఎంతోసొమ్ము ఖర్చుపెట్టి సంపాదకుణ్ని నియమించి నడుపుతూవుండిన "క్రెసెంటు"పత్రిక చాలాధనవ్యయానికి కారణమైంది. లక్ష్మీనరసుగారికి వ్యాపారంలో నష్టము రాసాగింది. కొన్ని సంవత్సరాల నుండి లక్ష్మీనరసుగారు తన వ్యాపారాన్ని తన కొమారుడికి వప్పగించగా అతడు అసమర్థుడైనందువల్ల వ్యాపారం పాడైంది. లక్ష్మీనరసుగారు సొమ్ములేక క్రెసెంటుపత్రికను ఆపివేయవలసి వచ్చింది. తరవాత ఆయన దారిద్ర్యం అనుభవిస్తూ చాలాకష్టాలు అనుభవించారు. అద్వితీయమైన దేశభక్తికిన్నీ స్వార్థత్యాగానికిన్నీ పేరు పొందిన లక్ష్మీనరసుగారు 1868 లో స్వర్గస్థులైనారు.

జాన్ బ్రూస్‌నార్టన్‌గారి ప్రశంస

1869 లో పచ్చయ్యప్ప భవనంలో మాట్లాడుతూ అడ్వకేటు జనరల్ జాన్‌బ్రూస్ నార్టనుగారు ఇలాగ అన్నారు. "ఆయన (లక్ష్మీనరసుగారు) చాలా సంవత్సరాల నుంచి నాకు అత్యంతప్రియమైన మిత్రులలో ఒకరు. ఆయన అంత గౌరవపాత్రులు నాకింకొకరు కనబడలేదు. నాకు మిత్రుడైనవాడు పోయినదాన్నిగురించిమాత్రమే నేనిక్కడ మాట్లాడడంలేదు. ఈసత్పురుషుడు, ఈఘనుడు చనిపోవడంవల్ల ఈదేశప్రజలకు కలిగిన తీరని కొరతనుగురించే నేనిప్పుడిక్కడ చెప్పదలచాను. ఆయన మంచి శక్తిసామర్థ్యాలు కలిగిన విద్యావంతుడు, రసికుడు, నిశితమైన బుద్ధికలవాడు, నిజమైన దేశభక్తుడు. కేవలమూ వాగాడంబరముతో ప్రజలను రెచ్చగొట్టేవాడు గాక, శాంతియుతములును ధర్మబద్ధములును అయిన సాత్విక సాధనములను ప్రయోగించడానికి ప్రయత్నించేవాడు. చాలా సంవత్సరాలకిందటనే ఆయన తన తెలివితేటలను, ధనమును సర్వస్వమును దేశసేవకోసం ధారపోశాడు. ప్రజాసేవచేయడం ఇప్పటికంటె ఆయనకాలంలో చాలా కష్టసాధ్యముగా వుండేది. అలాంటి కాలంలో ఆయన కార్యసాధనకోసం పూనుకున్నాడు. దేశీయజనసంఘం క్షేమంకోసను పాటుపడే పత్రికను స్థాపించి నడపడం ఒక దేశీయుడు సులభంగా చేయగల సామాన్య కార్యంకాదు. అందుకు ఎంతో ధైర్యసాహసాలుండాలి. అందువల్ల ఆయనకువచ్చిన పేరు ప్రతిష్ఠలకంటె అయనకు కలిగిన నష్టాలే చాలా ఎక్కువ. దేశాభిమానమును వహించి, అందుకు తోడ్పడే కార్యాలకోసం ఆయన పిత్రియపుత్రాస్తిని చాలా భాగం ఖర్చుపెట్టాడు. క్రెసెంటుపత్రిక చాలా చక్కగా నడపబడుతూవుండేదనిన్నీ, అది ప్రజలపక్షము వహించి సహేతుకముగా మంచి పటిమతో వాదిస్తువుండేదనిన్నీ దాని రచనాపద్ధతి మంచి గంభీరముగానూ నెమ్మదిగానూ వుండేదని దానిని ఎరిగినవా రందరికీ తెలుసును. దేశీయుల సాంఘికస్థితిని రాజకీయస్థితిని చక్కబరచడంకోసమూ, వారి హక్కులను సంరక్షించడానికీ ఆ పత్రిక చాలా తోడ్పడిందనడానికి సందేహములేదు. లక్ష్మీనరసుగారిని శాసనసభలో సభ్యుణ్నిగా నియమించినప్పుడు, ఈ దేశీయులలో ఎన్నిపక్షాలవా రున్నప్పటికీ అందరికీ ప్రతినిధిగా వుండతగినవాడిని నియమించినా రని అందరికీ తోచింది. ఆయన సాధారణంగా ప్రతివిషయంలోనూ ముందుకు వచ్చి గడబిడచేసే స్వభావం కలవాడు కాడు. ఆయన చనిపోయినతరవాత ఆయన లేనిలోటు బాగా కనపడింది. ఆయన స్మృతిని, శాశ్వతంగా వుండేటట్లు చేసి ఆయనను గౌరవించడం ఎలాగని ఆలోచించడానికి వెంటనే ఒకసభ జరిగింది. చెన్నపట్నంరాజధాని కళాశాలలో ఒక సంస్కృతవిద్యార్థివేతనాన్ని ఆయన పేరుమీద స్థాపించడానికిన్నీ, ఈ పచ్చయ్యప్ప హాలులో ఆయన రూపపటాన్ని నెలకొల్పడానికిన్నీ నిశ్చయించి అందుకోసంచందాలు పోగుచేయడానికి తీర్మానించారు. ఆయనను గౌరవించడం మిమ్ములను మీరుగౌరవించుకోవడమే నని నిశ్చయంగా నమ్మండి. ఈ వుద్దేశ్యాలు నెరవేర్చడానికి తగినంత సొమ్ము తప్పకుండా వసూలుఅవుతుం దనడానికి సందేహంలేదు. తిరువాన్‌కూరుమహారాజాగారు, మొదటి రాజకుమారుడు, తిరువాన్‌కూరు దివాన్ సర్ టి. మాధవరావుగారూ, తమ సానుభూతినీ, విరాళములనూ పంపినారని తెలిసింది. చాలామంది దేశీయ పెద్దమనుష్యులు చందాలు వేశారు. బొంబాయి వర్తకులంతధనవంతులూ, ఉదారులుగాక పోయినా ఇంతమంచివాడిని, ఇంతగొప్పవాడిని గౌరవించేసందర్భంలో తప్పకుండా మన మనోరథం నెరవేరుతుం దనడానికి సందేహంలేదు" అన్నారు.

1870 లో పచ్చయ్యప్ప భవనంలో లక్ష్మీనరసుగారి రూపపటాన్ని వుంచే సందర్భంలో మాట్లాడుతూ నార్టన్‌గారు మళ్లీ యిలాగ ప్రశంసించారు.

లక్ష్మీనరసుగారి ప్రజాసేవ

గౌరవనీయులైన లక్ష్మీనరసుసెట్టిగారి రూపపటాన్ని గురించి నేను ప్రత్యేకంగా మాట్లాడడం అనవసరం. అయినప్పటికీ ఆయనయందు ఆయన దేశీయుల కెంత గౌరవం వుందో చూపించడానికి ఆయనను గురించి ఒక దేశీయుడింకొక ఆయనకు వ్రాసిన వుత్తరంలో వున్న సంగతిని మీకు చెప్పాలని నాకు చాలాకుతూహలంగా వుంది. ఈదేశపరిపాలనలో ఇంతవరకూ వుండిన లోపాలను గురించీ, ప్రతి చెడుగును గురించీ జరిగిన విచారణలకు ఆయనే మూలకారణ మనేసంగతి ఆవుత్తరంలో స్పష్టంగా వుదాహరింపబడివుంది. ఆజాబును ఇక్కడ చదవడానికి కాలంచాలదు. ఆయనను గురించి ఈకిందిమాటలుమాత్రం చెప్పి విరమిస్తాను. ఆయన గొప్పసంస్కర్త, శౌర్యశాలుడు. తాను న్యాయమని నమ్మిన కార్యాన్ని సాధించడానికి ఎంత సొమ్మైనా ఖర్చుపెట్టడానికి వెనక దియ్యనిత్యాగి. ఆయన క్రెసెంటుపత్రికను స్థాపించాడు. దాని సంపాదకుడైన హార్లీ దొరగారు కొన్ని సంవత్సరాలపాటు ఈ దేశీయులక్షేమంకోసం పాటుపడుతూ పత్రికను నడిపాడు. ఈ కార్యం నిర్వహింహించడానికి లక్ష్మీనరసుగారు తన సంపదలో చాలాభాగం ఖర్చుపెట్టారు. 1852 లో పార్లిమెంటువారు తూర్పు ఇండియా వర్తక కంపెనీవారికి మళ్లీ రాజ్యాధికారపట్టా నిచ్చే సందర్భంలో 'నేటివు పిటిషను' అని ప్రసిద్ధి జెందిన గొప్ప మహజరును లక్ష్మీనరసుగారు తయారు చేయించారు. అప్పటి ప్రభుత్వపక్షపాతులు ఆ మహజరులోని సంగతులు నిజమైనవి కావని అప్పుడు అన్నప్పటికీ శిస్తులవసూళ్లలో అధికారులు రైతులను పెట్టే చిత్రహింసలను గురించీ పన్నులభారం అత్యధికంగా వుండి రైతులు బాధపడుతూ వుండడాన్ని గురించీ ఇంకా ఇతర విషయాలను గురించీ విచారణ జరగడానికి ఈమహజరే కారణమైంది. లక్ష్మీనరసుగారి జీవితశేషంలో ప్రభుత్వంవారు ఆయనను గౌరవించడాన్ని బట్టే మొదటిరోజులలో ఆయన చేసిన ఆందోళన ఎంత సత్యమైనదో ఎంత న్యాయమైనదో తెలుస్తుంది. ఆయనకు కంపానియన్-షిప్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఇండియా అనే బిరుదును విక్టోరియామహారాజ్ఞి ప్రసాదించింది. ఆయనను శాసనసభలో సభ్యుడుగా నియమించినప్పుడు తగిన ప్రతినిధిని నియమించారని దేశీయు లంతా సంతోషించారు. ఆయన యింకా ఎక్కువ ఉపయోగకరమైన ప్రజాసేవ చేయడానికి అవకాశం కలిగిన సమయంలో ఆయనను మృత్యువు తనవాతన వేసుకుంది. ఆయన డాబుదర్పాలులేని నిరాడంబరుడు, ఆయన చాలా తెలివైనవాడు, దయార్ద్రహృదయుడు, విద్యాభివృద్ధిచేయడమంటే ఆయనకు చాలాయిష్టం. ఆయన చనిపోవడంవల్ల తీరనికొరత కలిగిందని అందరూ అంగీకరిస్తున్నారు."

లక్ష్మీనరసుగారు గత శతాబ్దారంభంలో వున్నవారైనా సాంఘికవిషయాల్లో ఆయన మార్పులను అంగీకరించని సనాతనధర్మపరుడుకాడు. స్త్రీలకు విద్య గరపాలని ఆయన నిశ్చితాభిప్రాయం. [illegible] సొమ్ముతో బాలికా పాఠశాల స్థాపించి [illegible] వుండేవారు. వితంతువులైన యువతులకు పునర్వివాహం చెయ్యడం మంచిదని ఆయన అభిప్రాయం. అందు కొరకు ఆయన కొంత ప్రోత్సాహం కలిగించాడు. ఆయన రైతు పక్షపాతి. వ్యవసాయకుల క్షేమాన్ని ఆలోచిస్తూ వుండేవాడు. శిస్తుల వసూళ్లను గురించిన శాసన నిర్మాణం విషయంలో నియమించబడిన ఉపసంఘంలో ఈయన రైతులతరపున చాలాపని చేశాడు.

ఈయన తన తీరిక సమయాన్ని విద్యాగోష్ఠిలో వినియోగించేవాడు. సంస్కృతాంధ్ర తమిళ విద్వాంసులను ఇంగ్లీషు విద్యాధికులను ఈయన చాలా గౌరవించేవాడు. ఆకాలంనాటి గొప్ప పండితులతో స్నేహము చేస్తూ వారికి విశేషధన మిచ్చి గ్రంథరచనకు ప్రోత్సాహం చేశాడు. చిన్నయ సూరిగారికి ధనమిచ్చి ఆంధ్ర నిఘంటు రచనకు పురికొల్పినాడు. [illegible] ఆయన అనేక సంస్కృతాంధ్రగ్రంథములను సేకరించి తనయింట ఒక గొప్ప గ్రంథభాండాగారాన్ని స్థాపించినట్లు శబ్దరత్నాకర కర్త బహుజనపల్లి సీతారామాచార్యులు గారు [illegible] వ్రాశారు. రాజకీయంగానూ, సాంఘికంగానూ, ఆయన దేశీయులకు [illegible] తన సర్వస్వమూ ధారపోసి లక్ష్మీనరసుసెట్టిగారు యశఃకాయులైనారు.—

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి మంచి బలమును కలుగజేయును
విజయ సింధూరము
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

బోదజ్వరనివారిణి (రిజిష్టర్డు)
FILARIAL CURE (Regd.)



"ధన్వంతరీ ఔషధాలయం (కాకినాడ) వారి 'బోదజ్వరనివారిణి' రెండు సీసాలు వాడి బోదజ్వరాధినుండి విముక్తుడనై ఆరోగ్యము పొందితిని. మిత్రులు, బంధువులు యీ ఔషధము వాడి కృతార్థులగుదురని ఆశిం దము పొందెదరు గాక."
విశాఖపట్టణం 7-7-41 వి. విశ్వేశ్వరరావు,
ధన్వంతరీ ఔషధాలయం,
కాకినాడ, తూ|| గో|| జిల్లా.

గర్భాశయ బలప్రవర్ధక ఔషధము
సుందరి సతి (రిజిష్టర్డు)



స్త్రీల సమస్త వ్యాధులకు దివ్యౌషధము. ఋతుబాధలు, నడుమునొప్పి, కడుపునొప్పి, కాళ్ళనొప్పి, కణతలనొప్పి, ఋతుస్రావమందు అనారోగ్యకరమగు రంగు, మైలపిత్త వగైరా యగుట మున్నగునవన్నియు సుందరి సతి సేవించిన నివారణమగును. పెద్ద సీసా ఖరీదు రు. 1-4-0. 3 సీసాల ఖరీదు రు. 3-6-0. కెమిస్టు లందరివద్ద దొరుకును. మదరాసులో: దావా అండ్ కంపెనీ, అప్పా అండ్ కంపెనీలలో దొరుకును.
Dave Chemical Works, Kalbadevi, BOMBAY,2.



బయో-టోన
మాబిడ్డల ఆరోగ్యమునకు
దివ్యమైన బయో కెమికల్ టానిక్. సహజసిద్ధమైన ఎముక పుష్టిని, ఆరోగ్యకరమైన దేహాభివృద్ధిని కలుగజేయును. ఇది రుచిగానుండును. పిల్లలు దీనిని ఉల్లాసముతో సేవించెదరు. సీసా ఖరీదు రు. 2-0-0. తపాలాచార్జి అదనము. కొనుటకు పూర్తి వివరములకు వ్రాయుడు. [illegible]
ROY & COMPANY.,
Princess Street, Bombay.2

రూ. 1000 బహుమానము
ఋతుస్రావం జననిగ్రహం
[illegible]
KAVIRAJ L. SINGHA B. R. V. B. (A. P. M.) Gwalimandi, LAHORE



పుష్టిగల ఆహారం అమరినా లేకున్నా,
మిమ్ము బలాఢ్యులనుగాచేసే
అమృత
సర్వదా అమరుతుంది
అమృత పుష్టినిచ్చే బలవర్ధకౌషధము
★ కేసరి కుటీరం లిమిటెడ్, మదరాసు ★

నవల]

[శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

ఆత్మబలి

36

బొత్తెడు అరిటాకులు పట్టుకువచ్చి "మరి లేవండి" అంది గణపతిరాయడి చెల్లెలు.

గదిలో వున్నవా రందరూ వులిక్కిపడి చూశారు.

"అబ్బాయి వచ్చాడు కాదూ? అందుకోసం విందు చేస్తోంది వదిన, మరి లే" అంటూ గోవిందమ్మని చెక్కపట్టుకుని లేవతీసింది కొండ్రలావుతల్లి.

కాళ్లూ చేతులూ కడుక్కువచ్చి యెక్కడివా ళ్లక్కడ బంతులు తీరి కూచున్నారు.

కొండ్రలావు పెళ్లానికి చోటివ్వడంలో చూడమ్మ, దూరంగా — వొకచివర పడిపోయింది.

అది చూసి సహించలేక "నువ్విలా రావే చూడా" అని పిలిచి తన పక్కని కూచోపెట్టుకుని "ఆవేళ అబ్బాయి గుమ్మం దిగాటప్పటికి కలకల్లాడుతూ యెదురువచ్చింది చిట్టితల్లి. "మహామంచి శకున మమ్మా" అని సంబరపడుతూ అడుగువేశాడు నాయన. అంచేత యీక్షణం వరకూ క్షేమంగానూ వున్నాడు; పేరూ తెచ్చుకుంటున్నాడు" అంటూ ప్రేమావేశంతో పక్కవాటుగా ఆమెను సందిట పట్టుకుని, పూర్ణవ్యాసతో మూర్ధాఘ్రాణంగూడా చేసింది గోవిందమ్మ.

"మరదలా దయవుంచేం?" అంటూ, చెయ్యొడిసి పట్టుకుని గిల్లాడు అప్పుడు భూమయ్య. మొదట చూడమ్మ విడిపించుకోవాలనుకుంది; గాని తరవాత అదే బాగుందనుకుని అలాగే నుంచుంది.

అదంతా యిప్పుడు జ్ఞాపకం వచ్చిందామెకి.

పైగా, తానిప్పుడు భూమయ్య సందిట చేవున్నట్టనుకుని పొంగిపోసాగిందామె.

దీనికి సాయం "మేనత్త సందిట పెళ్లికూతురులాగే వులుకుతోంది మనమరాలు" అంది కొండ్రలావు తల్లి.

చెంచయ్య మందహాసం చేశాడు.

దానిమీద ఉత్సుక అయి గోవిందమ్మ మళ్లీ అడుగుకోగా చూడమ్మ సిగ్గుపడి మొగం వంచేసుకుంది.

ఇదంతా అయాక "మొగం యెదట పొగడకూడదు; గాని మనమరాలు చాలా అదృష్టవంతురాలు" అన్నాడు గణపతిరాయడు.

"సంబంధా లేమయినా—"

ఇలా అడుగుతూ కొండ్రలావు మాట తేల్చెయ్యగా "ఇంకా చూడ్డం లేదు తమ్ముడూ" అన్నాడు చెంచయ్య.

"అయితే నాతో చెప్పకుండా ఏదీ చూడకు" అన్నాడు మళ్లీ కొండ్రలావు.

"అన్నిటికీ—అందరికీ—పెద్దలు తాతగారుండగా—గారంగా చూసుకునే పింతండ్రి కూడా వుండగా మాకెందుకూ ఆ తాపత్రయమూ?" అనడిగింది గుమ్మం అవతల నుంచునివున్న చెంచయ్య భార్య.

"అవునా?" అన్నట్టు చెంచయ్య తేసి చూసి "మా నాయ స్మెరగనుకదా నేను? కొండ్రలా నొకటీ నేనొకటీ కాదుగదా నీకు? నీతో చెప్పకుండానూ, నీ సెలవు పొందకుండానూ యేపనయినా చెయ్యడం యెప్పుడూ యెరగను కదా? ఇదిమాత్రం మరోలా యెందుకు జరుగుతుంది?" అని అతి నెరువగ్గా "అయితే సరే" అన్నాడు గణపతిరాయడు, పక్కకి చూస్తూనూ యేదో ఆలోచనతో తల పంకించుకుంటూనూ. దానిమీద, గోవిందమ్మ తనకేసి ఆర్తంగా చూడగా, అప్రయత్నంగా కళ్లు మూసుకుని ఆమె మీద వాలింది చూడమ్మ.

అప్పటికప్పుడే పళ్లెంతో తెచ్చి వేడివేడిగారెలూ, పొట్లాంలో తెచ్చి పంచదార, జిలేబీలూ వడ్డించేసింది గణపతిరాయడి చెల్లెలు.

తరవాత, ఆమె, వొకొక్కరి దగ్గిర మంచినీళ్ల గళాసులు కూడా వుంచుతుండగా అందరూ ఫలహారం ప్రారంభించారు, ఆరంభశూరత్వం లేకుండా.

రెండోమాటు జిలేబీ విరుస్తూ "ఈక్షణం వరకూ నే నింటికెంత డబ్బు పంపించానో యెరుగుదువు కదూ, చెంచయ్యన్నయ్యా?" అనడిగాడు కొండ్రలావు.

"ఎరుగన్న, నెరుగుదు" నన్నాడు చెంచయ్య.

"అక్కయ్యకి భూమయ్య పంపిందో?"

"అదీ యెరుగుదును."

"ఏ దెక్కువ?"

"ఎక్కువ తక్కువల కేముంది గానీ—" అంటూ మాట నాన్చేశాడు చెంచయ్య.

"నువ్విలా సందేహించవద్దు. నే నెందుకిలా అడుగుతున్నానో తరవాత నీకే—"

"అయితే, నువ్వు పంపినదానికి రెట్టింపు" కొండ్రలావు తల్లి చకిత అయింది.

గోవిందమ్మ సగర్వంగా చూడగా, చూడమ్మ "కాకేం?" అన్నట్టు చూసింది.

ఒక్కమాటు రెప్పవెయ్యకుండా చూసి "అక్కయ్యా!" అన్నాడు కొండ్రలావు.

నోటి దగ్గిరికి తీసుకున్న జిలేబీముక్క కిందికి దింపేసుకుని "ఏం తమ్ముడూ?" అనడిగింది గోవిందమ్మ, బాష్పోద్గమం అవుతుంటూ.

"తలుచుకుంటే వొళ్లు గరిపొడుస్తోంది" అన్నాడు కొండ్రలావు.

గోవిందమ్మ వొళ్లూ గరిపొడిచింది.

"డబ్బు విలువ భూమయ్యకన్నా నాకే యెక్కువ తెలుసు; కాని యుద్ధానికి వెళ్లాక గడ్డిపరకకంటే హీనంగా కనపడింది నాకది"

"మరి నాయనకి?"

"అల్లుడి కిక్కడ వున్నంతకాలమూ డబ్బంటే గడ్డిపరక, యుద్ధానికి వెళ్లాక మాత్రం ప్రాణం"

"విడిపోలేదు తమ్ముడూ" అంది గోవిందమ్మ మిడుతూ మిడుతూ చూస్తూ."

"కనపడ్డదల్లా కొనుక్కుని తృప్తిగా అనుభవించాను నేను. అనుభవించగా మిగిలిందే యింటికి పంపుతూవచ్చాను."

"మరి భూమయ్య?" అనడిగాడు చెంచయ్య.

"కడుపు కట్టిపెట్టుకుని—"

"అయ్యో, నాకొడుకోయ్" అంటూ, కవ్వున కేకవేసి, చేతిలో వున్న జిలేబీముక్క ఆకులో విడిచిపెట్టేసి, సొమ్మసిల్లిపోయినట్టు గోడమీదికి వాలిపోయింది గోవిందమ్మ.

అంతేకాక, యెదట వున్న గారెలు కనబడి మధ్యాహ్నం తానూ అవి చేసి వుండడమూ, వాటితో తృప్తిపడక గంటకిందట సేమియాపాయసం కూడా చేసివుండడమూ, అవెందుకు చెయ్యవలసివచ్చిందో ఆటక్కరి యెత్తూ జ్ఞాపకం రాగా, గుండెలు బద్దలయి, ప్రపంచం చూడలేక కళ్లు మూసేసుకుని, తలకాయ గోడమీద దోర్లించుకుంటూ మరణవేదనే అనుభవించిందామె.

ఆమాట వినలేకా, యిది చూడలేకా చూడమ్మ కూడా దిగులుపడిపోయింది.

అప్పటికి నుండే తెల్లబోయిన కొండ్రలావు తల్లి అప్పటికి తేరుకుని "ఇదేమి

[6 వ పేజీ చూడుడు]

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్.

తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్తవ్యాధులకు రీటా అమోఘముగా పనిచేయును.

వేనకువేలువాడి గుణమును పొందియున్నారు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రతిచోట దొరకును.

వెల సీసా 14 అణాలు.



రీటా

ఆంధ్ర, తమిళ, కన్నడ తారల ప్రశంసలు

ఆంధ్ర తారలు

కన్నాంబ

రీటా నాకు పరిపూర్ణమైన తృప్తి కలిగించినదని తెలుపుటకు మిక్కిలి సంతోషముగానున్నది. అది నిజముగా అమోఘమైనది.

పుష్పవల్లి

నాకు సుమారు ఒక సంవత్సరము నుండి తలవెంట్రుకలు బాగుగ ఊడిపోవుచుండెను. రీటా వాడినప్పటినుండియు తలవెంట్రుకలు రాలుట తగ్గిపోయినది. రీటా నా కురుల సౌందర్యమును కాపాడుటకు బాగుగ పనిచేసినది. ఇది చాల శ్రేష్ఠమైన హెయిర్ టానిక్ అని నా అభిప్రాయము.

సూర్యకుమారి

రీటా మంచి సువాసన కలిగి, వాడినవారికి ఎంతో చల్లదనమును చేకూర్చును. ఇకమీదట ఎల్లప్పుడు రీటానే వాడవలయునని నేను ఒక నిశ్చయమునకు వచ్చితిని.

కృష్ణవేణి

నేను రీటా కొంతకాలమునుండి వాడుచున్నాను. రీటా చక్కని సువాసన కలిగి, మనస్సునకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. తలవెంద్రుకలను రాలకుండజేసి, కొత్త వెంట్రుకలను పెంచుటకు రీటా సాటిలేని హెయిర్ టానిక్ అని నిస్సందేహముగ చెప్పగలను. విదేశములనుండి వచ్చు హెయిర్ టానిక్లకు రీటా ఏమాత్రం తీసిపోదని నా అభిప్రాయము.

తమిళ తారలు

ఆర్. పద్మ

నా ముఖసౌందర్యమును పెంపొందించే నల్లని, నిడుపాటి వెంట్రుకలకు రీటా హెయిర్ టానిక్ యే కారణము. స్వల్పకాలములోనే నా తలవెంద్రుకలకు రీటా అద్భుతముగ గుణము నిచ్చినది. రీటా నా వెంద్రుకలకు తళతళలాడు నల్లని మెరుగును ఇచ్చుటయే గాక, వెంద్రుకలను బాగుగ పెరుగునట్లు చేసినది. శిరోజాభివృద్ధిని కోరు సోదరీమణులకు గట్టి నమ్మకముతో రీటా సిఫారసు చేయగలను.

ఎం. కే. మీనలోచని

రీటా ఉపయోగించుటవలన తల వెంద్రుకలు రాలుట పూర్తిగ నిలచినది. ఇప్పుడు కొత్త వెంద్రుకలుకూడ పెరుగుచున్నవి.

వి. లక్ష్మీకాంతం

రీటా ఉపయోగించిన తరువాత నా తల వెద్రుకలు రాలుట తగ్గి, కొత్త వెంద్రుకలు ఒత్తుగ పెరుగుచున్నందులకు చాల సంతోషముగ నున్నది. రీటా అమోఘమైన హెయిర్ టానిక్ అని నా దృఢమైన నమ్మకము.

కన్నడ తారలు

జయలక్ష్మి వరదాచారి

బి. ఏ., (ఆనర్స్.)

నేను రెండు మాసములనుంచి రీటా వాడుచున్నాను. రీటా తలవెంద్రుకలను రాలకుండ చేయుటయేగాక, ఈ కొద్ది కాలములో క్రొత్త వెంద్రుకలను చక్కగ పెంచుటకు ఎంతో తోడ్పడినది. కొత్త వెంద్రుకలను పెంచుటలో రీటా అమోఘమైన హెయిర్ టానిక్ అని చెప్పుటకు సందేహములేదు.

లక్ష్మీబాయి

నేను కొంతకాలము నుంచి రీటా ఉపయోగించుచున్నాను. తల వెంద్రుకలను పెంచుటకు రీటా అమోఘముగ పనిచేసినది.

టి. ఎన్. చంద్రమ్మ

రీటా చక్కని సువాసన కలిగియుండుటయే గాక, తల వెంద్రుకలను పెంచుటకు సమర్థమైన దని నిస్సందేహముగ చెప్పగలను.

ఎస్. కే. పద్మావతి

నేను కొలది వారములనుండి రీటా వాడుచున్నాను. రీటా నా శిరోజాభివృద్ధికి అద్భుతముగ పనిచేసినదని తెలుపుటకు చాల సంతోషముగ నున్నది. రీటా ఉత్తమమైన హెయిర్ టానిక్ అని చెప్పగలను.

రీటా హెయిర్ టానిక్

[illegible]

స్వల్పవిషయం

నాకు బలహీనముగ నుండుటచే బలమిచ్చు ఔషధముకొరకు కలకత్తాకు వ్రాయగా ఆ ఔషధము నిన్న సాయంత్రము నాకు చేరెను. పెట్టెను తెరచి మందు పుచ్చుకొనుటకయి సీసాను తీయగా ఆ సీసాయొక్క కార్కుమూత గట్టిగా మూయబడి మైనముతో బిగింపబడియుండుట కనుగొంటిని. ఆ సీసాను తెరువలేక నేను వ్రాతకొను బల్లవద్ద గిటికీలో నుంచితిని. కార్కుమూతతెరుచుటకు నావద్దసాధనము(Screw) లేదు. అట్టి సాధనము నొకదానిని గొనుటకు గాని, ఆసీసాను తెరిపించుటకుగాని నేటి సాయంత్రము బజారుకు వెళ్లవలయునని నే నాలోచించుచుంటిని. నేటి యుదయము నాపనిని చూచుకొని ఇంటికి వచ్చిన తరువాత నాబల్లవద్ద కూర్చుని నేను కొంత గ్రంథము వ్రాయుచుంటిని. అప్పుడు (ఉదయము ౧౧ గంటలకు) అకస్మికముగా నొక ధ్వని నా చెవిని బడినది. పైనుండి నాయొడిలో నేదియో పడినది. ఎవరో యొక తుంటరి యింటికప్పుమీద విసరగా ఏ విరిగిన పెంకుముక్కయినను నా బట్టలలో పడినదేమో యని నే ననుకొంటిని. పైకి చూడగా ఇంటికప్పులో విశేషమేమియు నాకు కనబడలేదు. నాబట్ట తడుముకొనిచూడగా అందులో నొక కార్కు ఉండుట జూచి నే నత్యాశ్చర్యపడితిని. కిటికీలో నున్న సీసాపై చూడగా ఆ సీసా తెరువబడి కార్కులేకయుండెను. ఈ సంఘటనను జరుగునప్పటి వాతావరణము మిక్కిలి చల్లగనే యుండెను. ఇది దైవసంఘటనమే యని నేను దృఢముగా నమ్మి ఆ సర్వేశ్వరునకు నమస్కరించితిని

—కం. వీరేశలింగము.

* * *

విధివిధానం

న్యూఢిల్లీలో పత్రికాసంపాదకుల సమావేశంలో మా కిద్దరికీ [మహదేవ్ దేశాయికీ, నాకూ] చిన్న చర్చ జరిగింది. ఆ సందర్భంలో మహదేవ్ అన్నమాటలు రెండు యిప్పటికీ జ్ఞాపకం వున్నవి. 'నిరంకుశత్వంలో గాంధీజీ తక్కువేంకాదు.' అన్నా నేను. 'అవును గాంధీజీ నిరంకుశుడే కాని అతని నిరంకుశత్వంలో సంపూర్ణమైన స్వాతంత్ర్యమూ, దయాంతఃకరణలూ వున్నవి' అన్నాడు మహదేవ్. జైలు నివాసంగూడా రాజకీయకార్యక్రమంలో భాగంగా పరిగణించడంవల్ల ప్రయోజనం ఏమిటని నే నంటిని. కపటమెరుంగని మందహాసంతోనూ, మృదూక్తులతోనూ మహదేవ్ వెంటనే ఇలా అన్నాడు: మరి జైలులోనే నేను మరణించటాన్ని గురించి నీవేమంటావో!' విధివిధానం తుద కాతడు జైలులోనే మరణించాడు.

పోతన్ జోసెఫ్.

* * *

ఏరాయి ఐతేనేం

చైనా యుద్ధాన్నే ప్రారంభించకపోతే జపానుకు కావలసినంత ఆయుధ అంగబలాలుండేవి. జపాన్ తనవిజయాలకు హెచ్చుగా సైనికబలంమీదనే ఆధారపడినట్లు లేదు. "తెల్లజాతులనుంచి రక్షించుతాం. ఆసియా ఆసియావాసులకే" అన్న నినాదంతో ఆసియావాసులను తన పక్కకు చేర్చుకోవచ్చుననుకున్నది. జపాన్ సామ్రాజ్యవాదదేశం కాకపోతే ఈ పాచి కేమన్నా పారేది. అంచేతనే తూర్పు ఆసియాలో వున్న ప్రజలు జపానుప్రచారానికి పెడచెవిని పెట్టారు. జపాన్ కు ఎక్కడా పంచమదళసహాయం వున్నట్లు కనపడదు. స్థానికప్రజలు మిత్రమండలిసేనలకు సహాయం చేయకపోవచ్చునుగాక, కాని జపానుపక్కకు తిరిగిపోలేదు హెచ్చుదేశాలలో తటస్థంగా వుంటూ వచ్చారు. చైనా, కొరియాలలో జపాన్ సరిగా ప్రవర్తించి ఉంటే పరిస్థితులు మరోలాగా వుంటానికి అవకాశం ఉండేది. ఏరాయి ఐతేనేం తలపగలగొట్టుకోటానికి అనే వేదాంతములోపడి ఉన్నారు అచటి ప్రజలు.

—నెతానియల్ పెఫర్.

* * *

రావు

ఆరోజుల్లో నేను బందరులో వున్నాను. అప్పుడు శ్రీ కాశీనాథుని బ్రహ్మయ్యలింగంగారి కుటుంబంలో భైరవప్రసాదరావు, వటుకప్రసాదరావు అనే పేర్లు ప్రారంభమైనాయి. యొవళ్లో స్కూలు పిల్లలు వచ్చి—'మీ ప్రసాదరావు' వున్నాండా? అని అడిగేటప్పటికి బ్రహ్మయ్యలింగంగారు తల కంటగించుకొని, 'ప్రసాదరావు నాయుడు' వున్నాండా? అని అడగరాదా? అంటూ వుంటే నేను వినడం తటస్థించింది. దీన్నిబట్టి యీనాగరికతాద్యోతకమైన రావుపదం పూర్వాచారపరాయణులుగా ఉండే శైవులకుంగాని స్మార్తులకుంగాని యివ్వటలేదు సరికదా! మంత్రిపదవులు వగైరాలు చేసిన నియోగులలోకూడా పూర్వాచారపరాయణులకు సహేతూ నిన్న మొన్నటిదాకా యిష్టం లేనట్లే నాబుద్ధికి తోస్తుంది.

— చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి.

కథలు - గాథలు ★ శ్రీ దిగవల్లి వేంకటశివరావు

న్యాయమూర్తి సర్ జాన్ పీటర్ గ్రాంట్ గారు

గ్రాంటుగారు క్రీ. శ. 1774 వ సంవత్సరం సెప్టెంబరు 21 వ తేదీన జన్మించారు. ఆయన చాలా త్వరగానే విద్యాబుద్ధులు నేర్చి 1802 లో బ్యారిస్టరు పరీక్షలో ఉత్తీర్ణులైనారు. ఆయన 1812 మొదలు 826 వరకు ఇంగ్లాండు పార్లిమెంటుసభలో సభ్యుడుగా వుండి తెలివైనవాడని పేరుపొందారు. అప్పుడు బొంబాయి సుప్రీముకోర్టు అనే పరమోన్నత న్యాయస్థానంలో ఒక న్యాయాధిపతిపదవి ఖాళీరాగా ఇంగ్లాండు ప్రభుత్వమంత్రి ఆవుద్యోగాన్ని గ్రాంటుగారికిచ్చి, సర్ అనే బిరుదుతో బొంబాయికి పంపించారు. గ్రాంటుగారు వచ్చేటప్పటికి సర్ ఎడ్వర్డు వెస్టుగారు బొంబాయి సుప్రీముకోర్టు ప్రధానన్యాయమూర్తి. రెండవ న్యాయాధిపతి సర్ హార్కర్టు ఛేంబర్సు గారు.

అదాలతుకోర్టులు- సుప్రీంకోర్టు

ఆకాలంలో హిందూదేశం తూర్పు ఇండియాకంపెనీవారి పరిపాలనకింద వుండేది. ఈకంపెనీవారిపైన ఇంగ్లాండు పార్లిమెంటువారికి పై తనిఖీ అధికారం వుండేది. దేశంలో న్యాయపరిపాలన జరిగించడానికి కంపెనీవారు జిల్లాకోర్టులను స్థాపించారు. వాటిపైన సివిలువ్యవహారాలలో సదర్ దివానీ అదాలతులనే ఉన్నతన్యాయస్థానాలను, క్రిమినలు వ్యవహారాలలో నైజామత్ ఫౌజుదారీ అదాలత్తులనే ఉన్నతన్యాయస్థానాలను స్థాపించారు. ఈకోర్టులలో ఇంగ్లీషు న్యాయాధిపతులు హిందూపండితులను, మహమ్మదీయ మౌల్వీలను దగ్గర వుంచుకుని దేశీయ ధర్మశాస్త్రాలప్రకారం న్యాయవిచారణ చేసేవారు. ఈ కంపెనీకోర్టులు అంతతృప్తికరంగా లేవని ఆలోచించి పార్లిమెంటువారు మొదట కలకత్తాలోను తరవాత రాజధానినగరాలైన బొంబాయి చెన్నపట్నాలలోకూడా సుప్రీముకోర్టులనే పరమోన్నత న్యాయస్థానాలను స్థాపించారు. కలకత్తాకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తీ ముగ్గురు సామాన్యన్యాయాధిపతులూ వుండేవారు. తక్కినచోట్లకూడా ఒక్కొక్క ప్రధానన్యాయమూర్తీ ఇద్దరు సహాయన్యాయాధిపతులూ వుండేవారు. ఈ సుప్రీముకోర్టులలో ఇంగ్లీషు ధర్మశాస్త్రాలప్రకారం వ్యవహారాలను తీర్మానించేవారు. రాజధానినగరాలలోనే వ్యాజ్యకారణం కలిగినఅన్నివ్యవహారాలపైననూ, దేశంలో ఏమూలను వున్నా తెల్లవారికీ దేశీయులకు వచ్చే తగాదాలపైననూ ఇంకా ముఖ్యమైకొన్ని వ్యవహారాలపైననూ ఈ సుప్రీముకోర్టులకే విచారణాధికారం యిచ్చారు.

జూరీ అనే పంచాయతీసభ్యులు

పూర్వం ఈ దేశంలో గ్రామపంచాయతీలే సివిలు క్రిమినలు వ్యవహారాలన్నీ పరిష్కరించి న్యాయపరిపాలన చేసేవి. ఈ దేశము ఇంగ్లీషు వర్తకకంపెనీవారి అధీనం అయినతరవాత 1793 లో ఈ పంచాయితీల అధికారాన్ని తీసివేసి న్యాయపరిపాలనాధికారము ఇంగ్లీషు న్యాయాధిపతులవశం చేశారు. కంపెనీవారికి మళ్లీ రాజ్యాధికారపట్టా యిచ్చేటప్పుడు ఇంగ్లీషు పార్లిమెంటువారు పరిపాలనావిధానాన్ని సంస్కరిస్తూ రాజధానినగరాలలో ఉన్నత న్యాయస్థానాలను స్థాపించి అక్కడ క్రిమినలు నేరాలు విచారించేటప్పుడు న్యాయాధిపతులు ఇంగ్లాండులో లాగనే జూరీ అనే పంచాయితీదార్ల సలహా సహాయముతో విచారించి జూరీవారు దోషనిర్ణయం చేస్తేనే శిక్షలు విధించేటట్టు శాసించారు. ఆప్రకారం సుప్రీముకోర్టులలో నేరాలు విచారించేటప్పుడు చాలాకాలం దొరలనే జూరీసభ్యులుగా నియమించేవారు. కొంతకాలమైనతరవాత ఈ గౌరవోద్యోగంలో దేశీయులను నియమిస్తే ఎలాగ నిర్వహిస్తారో చూద్దామని అప్పటి ఇంగ్లీషుప్రభుత్వంవారు ఆలోచించారు. గ్రాంటుగారు బొంబాయికి వచ్చేటప్పటికి నేరాల విచారణలో దేశీయులను కోర్టులలో పంచాయతీదార్లుగా నియమించే ఆచారం తాత్కాలికంగా అమలులో వుంచారు. అప్పటికింకా ఆ పద్ధతిని ఖాయపరచలేదు.

పంచాయితీదార్ల కర్తవ్యాన్నిగురించి న్యాయాధిపతియైన సర్ జాన్ పీటర్ గ్రాంట్ గారు దేశీయ జూరీసభ్యులకు చక్కగా ఉద్బోధిస్తూ వుండేవారు. ఇంగ్లీషు ప్రభుత్వపద్ధతులను హిందూదేశంలో స్థాపించి నందువల్ల ప్రజలకు చాలా మేలు కలుగుతుందని గ్రాంటుగారిఅభిప్రాయం. గ్రాంటుగారు ఉద్యోగం చాలించుకునే ముందు దేశీయుల శక్తిసామర్థ్యాలనుగురించి తమకు తోచిన సంగతిని ఇలాగ చెప్పారు:

'ఈనేను హిందూదేశానికి వచ్చేముందే పెటీటుజూరీ యనే పంచాయితీసభలలో హిందూదేశీయ పెద్దమనుష్యులను నియమించేపద్ధతిని ఈ బొంబాయిరాష్ట్రంలో ప్రారంభించారు. ఈ దేశీయులు తమ కర్తవ్యాన్ని ఎలా నెరవేరుస్తున్నారో గమనించే అవకాశం నాకు కలిగింది. ఆ గౌరవోద్యోగాన్ని వాళ్లు అతిసమర్థతతో నిర్వహించారనిన్నీ వారితోడ్పాటువల్ల న్యాయపరిపాలనకు చాలా మేలు కలిగిందనిన్నీ చూసినవారందరికీ తోచింది. గ్రాండ్ జూరీ లనే పెద్ద పంచాయతీసభలలోకూడా దేశీయులను త్వరలోనే నియమిస్తారని నేను ఆశిస్తున్నాను. శాసననిర్మాణసభవారు ఈ దేశీయులకు ఎలాంటి బాధ్యతలనిచ్చినా వీళ్లు ఆ బాధ్యతల నన్నింటినీ చాలాబాగా నిర్వహించి దేశానికి మంచి సేవచేసి గౌరవం తెచ్చుకోగలరని నా దృఢవిశ్వాసం. నామటుకు నేను నిర్వహించే కష్టసాధ్యమైన న్యాయపరిపాలనలో వ్యవహారాలలో దేశీయులకు కృతజ్ఞత చూపించవలసిన సందర్భాలు సదా కలుగుతూనే వచ్చాయి. ముఖ్యముగా నాకు మరపురానంట్టిటి సద్భావమూ గౌరవమూ కలిగినాయి.'

* గ్రాండ్ జూరీ అనేది ఇంగ్లాండులో అమలులోవున్న పద్ధతి. ఎవరైనా ఒక నేరం చేశారని ఫిర్యాదువచ్చినప్పుడు కోర్టువారు విచారణచేయతగిన కారణాలు వున్నాయా లేదా అని ముందుగా పంచాయతీవారు విచారించి నిర్ణయిస్తారు.

బొంబాయిపోలీసుల అప్రయోజకత్వం

ఆకాలంలో బొంబాయిలో పోలీసుశాఖ చాలా దుఃస్థితిలో వుండేది. బొంబాయి ద్వీపంలోనే పెద్దపెద్ద బందిపోట్లూ దొంగతనాలూ జరుగుతూవుండేవి. దొంగలగుంపులు చెలరేగి దోపిడ్లుచేస్తూవుండడం సర్వసామాన్యం అయిపోయింది. దేశీయ ప్రజలలో చాలాభయోత్పాతం కలిగింది. ఈ బందిపోట్లనుంచి ప్రజలను సంరక్షించవలసిందని గౌరవనీయులైన దేశీయులనేకులు గవర్నరుగారికి విన్నపం పంపించారు. గవర్నరుగారి ఆలోచనసభకూడా ఏమీ చేయడానికి తోచక తల్లడిల్లింది. దీనినిగురించి ఒక కొత్త శాసనాన్ని చేయడానికి ఆలోచించింది. సైనికశాసనం (మార్షలులా) వంటి నిర్బంధాలతో ఒక ప్రణాళికను ప్రవేశపెట్టవలసిందని కొందరన్నారు. తెల్లవారే సభ్యులుగా వున్న గ్రాండుజూరీవారు సుప్రీముకోర్టు న్యాయాధిపతులకు తమఫిర్యాదును విన్నవించారు. ఇదివరకే దేశంలో అమలులో వున్న ధర్మశాస్త్రనియమాలు సరిగా అమలు జరిపితే ఈ దౌర్జన్యాలను అణచవచ్చుననిన్నీ కొత్త నిర్బంధశాసనాలు అవసరంలేదనిన్నీ గ్రాంటుగారు సెలవిచ్చారు. ఈ విషయంలో వారు చేసిన విమర్శనలు చాలా ప్రసిద్ధికెక్కినాయి.

బొంబాయిలో న్యాయపరిపాలన

తూర్పు ఇండియాకంపెనీవారు న్యాయపరిపాలన జరపడానికి స్థాపించిన కోర్టులలో అత్యధిక ఖర్చులవల్లనూ అమితమైన ఆలస్యంవల్లనూ లంచగొండితనమువల్లనూ జనసామాన్యానికి న్యాయం సులభసాధ్యంగా లేదనే సంగతిని గ్రాంటుగారికి అవగాహన అయింది. పార్లిమెంటువారి శాసనంకింద స్థాపించబడిన బొంబాయిసుప్రీముకోర్టువారికి చెప్పుకుంటే తమకష్టాలు తీరుతాయనే భావాన్ని దేశీయులకు కలిగించాలని నిష్పక్షపాతంగా న్యాయపరిపాలన జరపడానికి ప్రయత్నించారు. కంపెనీకోర్టులలో సాధారణంగా కంపెనీడైరెక్టర్ల శిఫారసువల్ల నియమింపబడిన దొరలే న్యాయాధికారులుగా వుండేవారు. వారు అంత ఎక్కువ విద్యావంతులుగాని సమర్థులుగాని కారు. పైగా వారు తమ అభివృద్ధికి కంపెనీవారిపైననే ఆధారపడినవారు. అందువల్ల కంపెనీవారికీ ప్రజలకూ వచ్చేతగాదాలలో నిష్పక్షపాతంగా ప్రవర్తించలేకపోయేవారు. గవర్నరుగారి పరిపాలకవర్గంవారి చర్యలకు వ్యతిరేకంగా తీర్పు లివ్వడానికి వీరికి ధైర్యం వుండేది కాదు.

సుప్రీముకోర్టు న్యాయాధిపతులు పార్లిమెంటువారి శాసనంకింద నియమింపబడినవారవడంవల్ల నిర్భయంగానూ ధైర్యంగానూ తీర్పు లిచ్చేవారు. పైగా వీరు చాలా సమర్థులుగా వుండేవారు. చట్టంప్రకారం సుప్రీముకోర్టు అధికారము బొంబాయి రాజధానినగరానికిమాత్రమే నిర్ణీతమైయున్నా రాష్ట్రంలో ఇతరచోట్ల జరిగే అన్యాయాలనుగురించీ అక్రమాలనుగురించీ కూడా వీరు విచారించి ప్రజల స్వాతంత్ర్యాన్ని రక్షించడం ప్రారంభించారు.

గ్రాంటుగారి రాజీనామా

గ్రాంటుగారు బొంబాయికి వచ్చిన ఒక సంవత్సరంలోపలనే బొంబాయిగవర్నమెంటువారికీ సుప్రీముకోర్టువారికీ అభిప్రాయభేదం కలిగిన కేసులు రెండు వచ్చాయి. వాటిలో బప్పో గణేశ్ అనే వ్యవహారం ఒకటి. రెండవది మరో రఘునాధ్ వ్యవహారం. బొంబాయి గవర్నరు మాల్కలం తన అధికారాన్ని చలాయించడానికి ప్రయత్నించాడు. సుప్రీముకోర్టువారు న్యాయనిర్ణయంకోసం తంటాలుపడ్డారు. ఈ సందర్భంలో గవర్నరుజనరలైన ఎల్లెన్ బరో ప్రభువు బొంబాయి గవర్నరువర్గాన్నే సమర్థించాడు. దీనిఫలితంగా సర్ జాన్ పీటరు గ్రాంటుగారు తమ వుద్యోగానికి రాజీనామా నివ్వవలసివచ్చింది. గ్రాంటుగారు పనిమానుకుని కలకత్తాలో బారిస్టరుగా న్యాయవాదవృత్తిలో పని చెయ్యడానికి వెళతారనే సంగతి 1880 వ సంవత్సరం జూలై నెలలోనే బొంబాయిప్రజలకు తెలిసింది.

1880 వ సంవత్సరం జూలై 24 వ తేదీన గ్రాంటుగారు గ్రాండ్ జూరీకి తన కడపటి ఉద్బోధన చేస్తూ ఇచ్చిన ఉపన్యాసంలో కొన్ని వాక్యాలు పైన వుదాహరింపబడివున్నాయి. సెప్టెంబరు నెలలో గ్రాంటుగారు పని మానుకున్నారు. ఆ నెల 10 వ తేదీన బొంబాయిలో 4500 మంది దేశీయ ప్రజలతరఫున ఆయనకు ఒక వినతిపత్రం సమర్పించబడింది. ఆయన నిలువుకూపపటాన్ని చిత్రింపజేసి నెలకొల్పడానికి చందాలువేశారు. ఆ పటం ఇప్పుడు బొంబాయి సుప్రీముకోర్టుభవనంలో వున్నదని తలుస్తాము. కొద్దిరోజులలో చాలా ఘరానా పెద్దమనుష్యులు 830 మంది ఒకప్రత్యేక వినతిపత్రాన్ని ఆయనకు సమర్పించారు. అందులో గ్రాంటుగారి స్వభావాన్ని శీలాన్ని చాలా ప్రశంసిస్తూ వారికి ఫలహార ఉపకరణాల వెండి పెట్టెను బహూకరిస్తూ బొంబాయిలో ఎక్కడనో ఒక బహిరంగప్రదేశంలో ఆయన రూపపటాన్ని నెలకొల్పడానికి వారి అనుజ్ఞ వేడుకున్నారు.

బొంబాయిగవర్నరు అసహనము

ఈ సమయంలో బొంబాయిగవర్నరు గారు ఈ కిందిప్రకటనను చేసి తన అసహనాన్ని ప్రకటించారు. "సర్ జాన్ పీటర్ గ్రాంటుగారు సుప్రీముకోర్టు న్యాయాధిపతి వుద్యోగానికి రాజీనామా నిచ్చి వెళ్లే సందర్భంలో ఆయనను బహూకరించ వినతిపత్రం సమర్పించడానికి దేశీయుల బహిరంగసభ జరుగుతుందని పత్రికలలో పడిన ప్రకటనవల్ల తెలుస్తున్నది. గ్రాంటుగారు ఉద్యోగం మానుకున్న సందర్భాలు ఈరాష్ట్రంలో దేశీయులకు తెలియగలందులకు గవర్నరుగారు ఈ కిందిప్రకటనను జారీచేస్తున్నారు:—

గౌరవనీయులైన తూర్పు ఇండియా కంపెనీవారు గ్రాంటుగారిపైనచేసిన ఫిర్యాదునుబట్టి ఇంగ్లాండులో ప్రీవీకవున్సిలుసభాయుతులైన రాజాగారు గ్రాంటుగారిని బొంబాయినుంచి వెనక్కి రమ్మన్నారు."

కంపెనీవారు స్థాపించిన కోర్టులయందు దేశీయులకు విశ్వాసము లేదని గ్రాంటుగారికి సమర్పించిన వినతిపత్రంలో వ్రాయబడిన అంశానికి జవాబుగా గవర్నమెంటువారు ఒకతాకీదును జారీచేశారు. ఆ వినతిపత్రంలో యిలాగ వ్రాసినవారికి సంగతిసందర్భాలు యేమీ తెలియవని సదరు దివానీ ఫౌజుదారీ అదాలతుకోర్టుజడ్జీలు గట్టిగా వ్రాసిన అసమ్మతిని ఆ తాకీదులో వుదాహరించారు.

వీడ్కోలు

1880 వ సంవత్సరం సెప్టెంబరు 21 వ తేదీన గ్రాంటుగారు "ఎంటర్ప్రైస్" అనే స్టీమరుపైన బొంబాయినుంచి కలకత్తాకు పయనమైనారు. అప్పుడు రేవులో ఆయనను సాగనంపడానికి 7000 మందికి పైగా దేశీయులు వచ్చి ఆయనవద్ద సెలవుపుచ్చుకుని తమ అనురాగాన్నీ గౌరవాన్నీ ప్రకటించారు. చాలామంది దేశీయులు పడవలెక్కి "ఎంటర్ప్రైస్"లో ఆయన యెక్కేవరకూ ఆయనను సాగనంపారు.

1830 వ సంవత్సరం అక్టోబరు 16 వ తేదీన గ్రాంటుగారు కలకత్తా చేరారు. త్వరలోనే ఆయనను మళ్లీ అక్కడ సుప్రీముకోర్టులో న్యాయాధిపతిగా నియమించారు. అక్కడకూడా ఆయన తన వుద్యోగాన్ని అతిసమర్థతతో నిర్వహించి ప్రధానన్యాయమూర్తిపదవిని పొంది 1848లో ఉపకారవేతనం పొంది సీమకు వెళుతూ మే 11 వ తేదీన ఓడమీదనే కాలధర్మముపొందినారు.

(Annals of India for the year 1848 by George Buist L LD. FRSL & E. F. GS. Editor, Bombay Times 1839).

పటుత్వము, ధాతుపుష్టి శక్తి నొసంగుటలో 60 సంవత్సరములనుండి జగద్విఖ్యాతి గాంచిన ఆతంకనిగ్రహమాత్రలు వాడుడు. 32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/-

ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు,
సార్కురోడ్డు, బెజవాడ
తాతా జాలయ్య సెట్టి,
జనరల్ మర్చెంటు, ఒంగోలు.

బహిష్టు

"త్రినాట్" 3 దినములు సేవించిన బహిష్టు క్రమముగా యగును. దోషముల నష్టటిని నివారణచేయును. ఆర్డరుతోపాటు గ్యారంటీ ప్రతము. ఖరీదు రు. 5-8-0. 10. షిల్లింగులు.

S. H. KHAN 42, A. P. Church gate St.
Fort Bombay Phone 21343

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

టమ్మా వెర్రిపిల్లా! తమ్ముడు మంచికి చెప్పాడా చెడ్డకి చెప్పాడా? కాదాను, మంచిదానవే, వినువిను" అని ధైర్యం చెబుతూ జబ్బపట్టుకుని గోవిందమ్మని కదిపింది.

"అమ్మా" అని పిలిచాడు గణపతిరాయడు గంభీరస్వరంతో.

దాంతో కొంచెం స్థిమితపడి కళ్లుతెరిచి చూసింది గోవిందమ్మ; కాని మాట్లాడలేక పోయింది.

"ఇలా చూడూ" అన్నాడు కొండల్రావు, కొంచెం కరుగ్గా చురుగ్గా చూస్తూ. గోవిందమ్మ మాడకుండా వుండలేకపోయింది.

"చెప్పవలసిం దింకా చాలా వుంది; కాస్త చెప్పాటప్పటికే నువ్విలా అయిపోతే—"

"కడుపు చెరువయిపోతోంది తమ్ముడూ" అంది గోవిందమ్మ, డగ్గుత్తికతో.

"అదిగో అదే వెర్రి. గొప్పవాడు కావాలనుకున్న మనిషి సకలకష్టాలూ అనుభవించాలి. ఆగొప్పతనం తెలుసుకోవాలనుకునే మనిషి; నిశ్చలంగా వుండి ఆకష్టాలలో నిగూఢంగా వుండే విజయకారణబీజాలు తెన్నగా తెలుసుకోవాలి"

"లేకపోతే అది సాధ్యం కాదు, యిది బోధపడదు" అన్నాడు చెంచయ్య.

"మంచిబట్టలు కొనుక్కోమని గట్టిగా రాస్తూ నిరుడు ప్రత్యేకంగా అరవై రూపాయలు పంపాడు, కొనుక్కున్నాను. మళ్లీ యీసంవత్సరంకూడా బట్టలకని ప్రత్యేకించి డెబ్బయ్యియిరు పంపాడు, మళ్లీ కొనుక్కున్నాను; కాని నాకొడు కక్కడ కడుపు మాడ్చుకుంటూ వుంటే నే నిక్కడ సిల్కు చీరలు—"

"సిల్కుచీర" లన్నమాట వచ్చాటప్పటికి "వాటితో కుదిర్చావా మహాతల్లీ? కుంకుమపువ్వు—పచ్చకర్పూరం—సారపప్పు—బాదంపలుకులు—కిసిమిసిపళ్లు—" అంటూ వొక పెద్ద జాబితా వినపడ్డట్టయి, కంఠం నొక్కుకుపోగా, మాట్లాడలేక రెండు చేతులతోనూ మొగం మూసేసుకుం దామె.

"ఊరుకోమ్మా, వూరుకో" అని సమదాయించింది కొండల్రావు తల్లి.

"అత్తా" అని పిలుస్తూ, చూడమ్మ, ఆ చేతులు తీసేసింది.

ఇంతలో "నిన్నేడ్పించడానికే కడుపు మాడ్చుకుంటున్నాడా నీకొడుకు?" కని నిలవతీశాడు కొండల్రావు.

"బాగా అడిగా" వన్నాడు చెంచయ్య.

అప్పటికి స్థిమితపడి అది "కాదు తమ్ముడూ" అంది గోవిందమ్మ, కళ్లు తుడుచుకుంటూ.

"అది కాకపోతే యిది మా నెయ్యి. బావే చేశాడో నువ్వే చేశావో పూర్వజన్మలో అఖండతపస్సు చేశారు. కనకనే యేమహారాణీ కడుపునో పుట్టవలసిన భూమయ్య నీ కడుపున పుట్టాడు. అలాంటివాడు నీకు డబ్బు పంపడంకోసం కడుపు మాడ్చుకుంటున్నా తగినంత కారణం —"

"ఉండదూమరి?" అనడిగాడు చెంచయ్య.

"పోనీ, నీకొడుకే యేం చెప్పాడో—"

"ఏం చెప్పాడు తమ్ముడూ?" అనడిగింది గోవిందమ్మ, ఆదుర్దాగా.

"బొంబాయి బజారు చూద్దా మని బయలుదేరాం చెంచయ్యన్నయ్యా! ఆ మేడలు-ఆషాపులు-ఆమోటార్లు - ఆజనం- ఆదర్జా - ఆవైభవం - అదంతా చూశాటప్పటికి నిలువు నా మారిపోయాడు భూమయ్య. ఒకచోట పద్దెనిమిదేళ్ల యువతీ పాతికేళ్ల యువకుడూ, సవినయంగా డ్రైవరు తలుపుతీసి పక్కకి ఓసరిల్లగా, కారు దిగి దర్జాగా వొక షాపులోకి వెళ్లారు. వాళ్లని చూశాడు! "మామయ్యా" అంటూ తాను నిలిచిపోయి నన్నూ నిలిపేశాడు అతను. "ఏం?" అన్నాను నేను. "డబ్బు లేని బతుకెందుకు వచ్చిన బతుకయ్యా?" అనడిగాడు"

"శెబాస్" అంటూ చిటికె వేశాడు గణపతిరాయడు, అన్యవధానంగా.

"ఏమి" టన్నట్టు చూశాడు చెంచయ్య.

"చాలా భయపడిపోయాను; కాని మంచి దారినే పడ్డాడు మనవడు."

బోధపడక చెంచయ్య మిడుతూ మిడుతూ చూడగా "ఎంచేత అలా అన్నావు బావా?" అనడిగాడు కుశాల్రావు.

"అక్కడ మనస్సు నాకర్షించే వస్తు వేమిటి?" అనడిగాడు గణపతిరాయడు.

మొదట కళ్లు చికిలించుకుంటూ ఆలోచించి, తరవాత కనుబొమ్మ లెత్తుకుని తల పంకించుకున్నాడు కుశాల్రావు తెలిసిందన్నట్టు.

గణపతిరాయడు కూడా కనుబొమ్మ లెత్తుకుని తల పంకించుకుని వూరుకున్నాడు "చెప్పు." అన్నట్టు.

"మోటారు" అన్నాడు కుశాల్రావు.

"ఊఁ" అన్నట్టు మొగం చిట్లించుకుని "ను వ్వేమంటావ్?" అన్నట్టు చూశాడు గణపతిరాయడు, చెంచయ్యకేసి.

"ఆ పిల్ల—"

ముందు చెంచయ్య బుజం లెట్టి "అదీ మాట" అంటూ అందుకున్నాడు గణపతిరాయడు.

"యువతీ యువకులూ కారూ ప్రత్యక్షంగానే వున్నా, పరోక్షంగా వున్న వారి ఐశ్వర్యంమీద పడింది మనవడి దృష్టి."

"అవును బావోయ్" అన్నాడు కుశాల్రావు.

"అయినే, పెళ్లాం ముందా, ఐశ్వర్యం ముందా ?"

కుశాల్రావాలోచనలో పడ్డాడు.

"పెళ్లాం వస్తే కట్నం రూపంగా ఐశ్వర్యం తెస్తుందను మామయ్యా" అని కొండల్రావు సహాక చెప్పాడు, గాని, కుశాల్రావు, అదే కా దేమాటా అనలేదు.

"నువ్వేమంటావ్?" అనడిగాడు గణపతిరాయడు, చెంచయ్యని.

"లోకసామాన్యం మాట చెబుతాను."

"కానియ్యి."

"ఐశ్వర్యంవల్ల పెళ్లాం వస్తుంది. పెళ్లాంవల్ల ఐశ్వర్యం వినియోగం అవుతుంది."

"వినియోగం అవుతుందీ?"

"అంటే ఖర్చుపడుతుం దన్నమాట."

"కనక?"

"అల్లుడి దృష్టి యింకా పిల్లమీద పడలేదు. డబ్బుమీ దే పడింది."

కొండల్రావుకేసి చూశాడు గణపతిరాయడు.

"కనక నే అంతిక్రితం భూమయ్య దృష్టిలో రూపాయ అంటే వొక దమ్మిడీ, కాని అది మొదలు దమ్మిడీకాసు పెద్దకాసయిపోయింది."

పొంగిపోయి, గోవిందమ్మ, చూపులతో ఆ పెద్దకాసు లందించగా, చూపులతోనే అందుకుని హృదయంలో పదిలపరుచుకుంది చూడమ్మ.

"బంగారపు గోడలు కట్టేస్తా డిక మనమడు" అంది కొండల్రావు తల్లి.

"అలా దీవించండి అత్తయ్యా" అంది చెంచయ్యభార్య.

చెంచయ్యని సంబోధించి "ఓడలో మా ద్దరికీ వొక్కమాటే వల్లమాలిన వికారం వచ్చింది. డోక్కున్నాం. ఆరాత్రంతా గాభరాగా వుండింది. అప్పు డేమన్నా డనుకున్నావ్ భూమయ్య" అన్నాడు కొండల్రావు.

"తల్లి జ్ఞాపకం వచ్చిందా?" అనడిగాడు గణపతిరాయడు.

గోవిందమ్మ గుండెలమీద చేతులు వేసుకుంది.

"సరిగ్గా అంతే" అంటూ తండ్రికేసి తిరిగాడు కొండల్రావు.

"డాక్టరు మందిచ్చాడు. ఆజబ్బు వోడెక్కిన ప్రతీవాడికీ వస్తుంది, చింతా లేదు, భయమూ లేదు. వొకటిరెండు పూటల్లో తగ్గిపోతుంది; కాని వున్నంతసేపూ మాత్రం యేమీ తోచదు. మళ్లీ మళ్లీ డోక్కోడం —యెవడికి వాడే. నీళ్లందుకుని పుక్కిలించుకోడం—ఇంతలో తల తిరగడం—ఈస్థితిలో వుండగా "మాఅమ్మ విలవ నాకిప్పుడు తెలిసింది మామయ్యా" అన్నా డల్లుడు"

"నాతండ్రి నాతండ్రి" అంటూ ముందు మళ్లీ గుండెలమీద చేతులు వేసుకుంది గోవిందమ్మ.

"అప్పు డేలా యెందుకన్నాడో గాని నే నంటే యెప్పుడూ భక్తే నాతండ్రికి, ఎప్పుడూ నామాట యొగ్గించి యెరగడు. నన్నెప్పుడూ కష్టపెట్టినీ—"

"జబ్బు చేస్తే తనకి తానే చాకిరీ చేసుకోడం మాత్రం యెరుగునుటమ్మా నీకొడుకూ?" అనడిగాడు గణపతిరాయడు.

"అదీ మాట" అన్నాడు కుశాల్రావు, వంగి, చెంచయ్యని తప్పించుకుని, సాగి, గణపతిరాయడికేసి చూస్తూ.

"ఎప్పుడూ నాతండ్రి జబ్బే యెరగడు. ఎప్పుడేనా తలనొప్పి వస్తే నేను బెంబేలు పడిపోతా నేమో అని బాధ దాచేసుకుంటాడు. "కంగారు పడకమ్మా! ఏపడిశ మేనా పడితే తలనొప్పి రాదూ? తలనొప్పి వస్తే చిరాగ్గా వుండదూ? పొలం వెళ్లే నంటే. ఈ బాన యిలాగే వుండిపోతుందిట గానీ—చూకూ—వచనభారతం తీసుకు వచ్చి, నాదగ్గిర కూచుని, యేవుత్తర గోగ్రహణమో యే పద్మవ్యూహమో యే శల్యసారథ్యమో తీసి చదివి వినిపించూ" అంటాడు నాయన."

"అలాంటప్పుడు నువ్వేం చేస్తావ్?"

కొండల్రావిలా అడగ్గా యేదో చెప్పబోయింది గోవిందమ్మ; కాని అంతకి ముందే "నాకిప్పు డదే పనా?" అని విసుక్కుంటూ గదిలోకి వెళ్లి, తలుపులు బిడాయించుకుని, తిమ్మన్న రాసిన మోహలేఖలు మళ్లీ మళ్లీ చదువుకుంటుంది" అని వినపడ్డట్టయి, మాట రాక, రెప్పవెయ్యకుండా చూస్తూవూరుకుంది.

"పోనీ, యిప్పటిలాగ గోల పెడతావా?"

చూసిచూసి "యేడ్చేదాన్ని నవ్విస్తావు తమ్ముడూ నువ్వు" అంది గోవిందమ్మ, చిరునవ్వు తెచ్చుకుంటూ.

దానిమీద చూడమ్మ చిరునవ్వు నవ్వుకుంది.

"కనక నే నిప్పుడు చెప్పేదిన్నీ నవ్వుతూనే విను. కొడుకంటే అందరి కొడుకుల్లాంటివా డనుకుంటున్నావు నీకొడుకు. వయస్సుకి చిన్నవా డయిపోయాడు గాని అకని కొళ్లకి—"

"వద్దు తమ్ముడూ! నాబిడ్డని దీవించు తమ్ముడూ" అంది గోవిందమ్మ, చేతులు దోయిలించుకుని, కంగారుగా.

తానుగూడా చేతులు దోయిలించుకోబోయింది చూడమ్మ; కాని సిగ్గు ముంచుకురాగా మానేసి, ప్రశంసా గర్వమూ, సుఖమూ ఆనందమూ, ఆశా ఆందోళనా నిండి వుండిన చూపుల్లోనే అంజలిబంధమూ వేడికోలూ రూపం దించుకుంది.

"మే మెన్ని దీవించినా వొకటే. విన్నావా? తన కోరికప్రకారం నువ్వు సుఖపడుతూనూ ఆనందిస్తూనూ త్రికరణయా, దీవిస్తే నే తనకి జయం అబ్బుతుం దని నమ్ముకుని వున్నాడు నీకొడుకు. అలాంటి నీ ఆశీర్వచనం కోరి నీపాదాలే యెప్పుడూ స్మరించుకుంటున్నాడు."

ఆనందవిహ్వల అయింది గోవిందమ్మ.

"నా చిట్టితండ్రి, నాబంగారుతండ్రి నాకోసం బెంగ పెట్టుకున్నాడు కామోసు నాయనా" అంటూ కొండల్రావు వీపు నిమిరిం దామె; కాని తిమ్మన్న తన పాదాలు ముద్దుపెట్టుకుంటూ నవడం జ్ఞాపకంవచ్చి "ఆ పాదపూజ యేమిటో తెలుస్తుంది తొందరపడకే రాకాసీ" అని వినపడ్డట్టయి గతుక్కుమనిపోయింది.

"చెంచయ్యన్నయ్యా" అంటూ మళ్లీ అందుకున్నాడు కొండల్రావు.

"మేము వెళ్లిన దేశం అన్నివిధాలా మనకి మరో ప్రపంచం. ఆపల్లే వేరు. ఆ పిండివంటలే వేరు. ఆపానీయాలే వేరు. ఆ భోజనమే వేరు. అమనుషులే వేరు. ఆ పద్ధతులే వేరు పూర్తిగా."

"అచ్చంగా మన తెనుగుగడ్డ హైదరాబాదే మన కలా కనపడుతుంది గదా, యెక్కడో సముద్రాల అవతలి దేశం —అక్కడి పద్ధతి వేరు కావడం ఆశ్చర్యమా?" అనడిగాడు కుశాల్రావు.

"వీలయితే వొకళ్లని చంపడానికీ, వీలు తప్పితే మనమే చచ్చిపోడానికీ సిద్ధపడి వచ్చాం మన మిక్కడికి. ఇక్కడికే మనకి నాఅన్నవా ళ్లెవళ్లూ లేరు. మనచేతిలోనా పుష్కలంగా డబ్బుంది, మన బతుకా అనుమానాస్పదం. అనవసరంగా కడు పెందుకు మాడ్చుకుంటావూ? అక్కడ మీఅమ్మకి లోటుండా పోనీ! హరీ అన్నా మంటే యీ డబ్బు మనకి అనుభవానికి వస్తుందా? కనక, బతికుండి చెడితే అప్పెన్నా చాలు, ఇక్కడ తృప్తిగా అనుభవించు నాయనా" అని చేతులు పట్టుకుని బతిమాలుకున్నాను నేను; కాని వూ—హూ"

పెదిమలు బిగించుకుని తల అడ్డంగా వూపుకుంటూ కొండల్రావిలా అనేటప్పటికి గోవిందమ్మా చెంచయ్యా కూడా యేక కాలంలో "దాని కేమన్నాడూ?" అనడిగారు ఆత్రంగా.

దానిమీద, ఒకమాటు కళ్లు మూసుకుని, అప్పటి మెమురుపుమళ్లీ వొకమా టనుభవానికి తెచ్చుకుని "యిప్పుడు వింటున్నట్టుంది" అన్నాడు కొండల్రావు, ముందు.

తరవాత, వొక్క క్షణం ఆగి "పెద్దవాడవు నీమాట తోసెయ్యడం తప్పే మామయ్యా" అంటూ నాచేతులు పట్టుకున్నాడు భూమయ్య, "కాని మాఅమ్మ బతుకు మాశావా?" అనడిగాడు తరవాత. "పెళ్లి చేసుకున్న ఆరుమాసాలకే-నేను కడుపున వుండగానే మా నాయనచనిపోయాడూ? తరవాత నేను పసివాణ్ణయిపోయానూ? పెనిమిటివల్ల పొందవలసిన సుఖాలూ దొరక్క, కొడుకువల్ల పొందవలసిన సేవలూ యెరక్క, యేం చూసుకు బతగ్గలిగిందో గాని యీ యిరవై సంవత్సరాలూ అంధకారంలోనే పడి కొట్టుకుంది గదా మా అమ్మ? ఇలాంటి స్థితిలో నే నిక్కడ సుఖపడ్డం ధర్మమేనా? వెనకటి సంగతి యేమయినా, నేను ప్రయోజకుణ్ణయి దోసిళ్ల కొద్దీ సంపాదిస్తుండుకు డబ్బుతో సమకూడే సుఖమూ ఆనందమూ అయినా అనుభవించవద్దుటయ్యా మాఅమ్మ?" అనడిగాడు చివరికి" అన్నాడు కొండల్రావు.

"ఆహా, ఆహా" అన్నాడు గణపతిరాయడు, సవ్యాపసవ్యాలుగా తల తాటించుకుంటూ.

"కొడుకంటే భూమయ్యే కొడుకు" అన్నాడు చెంచయ్య.

చూడమ్మ గోవిందమ్మ కేసి చూసింది.

ఈ మాటల్లో వొకొక్కటి చెవిని పడ్డప్పుడు హృదయాని కొకొక్క మధుర స్పందనం కలిగి మోదమూ, అవెంటనే వొకొక్క బల్లెపోటు తగిలినట్టయి ఖేదమూ సమంగా కల్గగా "కొడకా కొడకా" అని అస్పష్టంగా పలుకుతూ కళ్లు మూసుకుంది గోవిందమ్మ.

"ఇప్పుడు మాత్రం మీ అమ్మకి వచ్చిన లోటేమి టనడిగాను చెంచయ్యన్నయ్యా" అంటూ మళ్లీ అందుకున్నాడు కొండల్రావు.

"నిజమే, లోటేమిటీ?" అన్నాడు చెంచయ్య, గోవిందమ్మ కేసి చూస్తూ.

"నిక్కే" అన్నట్టు గోవిందమ్మని కదిపింది చూడమ్మ.

"నాకు వచ్చిన లోటేమి టన్నయ్యా?" అనడుగుతూ సరిగ్గా కూచుంది గోవిందమ్మ.

"నేనూ అలాగే అనుకున్నాను; కాని భూమయ్య కనపరిచా డాలోటు"

"ఏమి టది" అన్నారు గోవిందమ్మా చెంచయ్యా, గణపతిరాయడూ ఏకకాలంలో.

"అది తీరడానికి తానేం చేస్తాడో అది కూడా చెప్పాడు భూమయ్య"

"ఏం చేస్తాడు తమ్ముడూ?" అనడిగింది గోవిందమ్మ, అన్యవధానంగా.

"మానాయన బతికివుంటే పెన్షను పుచ్చుకు నేటప్పటికే ఆపని చేసివుండును! కాని దేవుడు చూడలేకపోయాడు. ఇల్లుండనే వుందికదా! అయిదెకరాల పల్లబ్బూమికూడా వుండనే వుంది కదా! వాటికి సాయం మరో యేడెకరాల పల్లం సంపాదించాలి, అప్పుడూ నేను నిద్రపోవడం. స్వయంగా పండించి "నీ యిష్టంవచ్చినట్టు ఖర్చుపెట్టుకో" అని నెల కొక యకరం భూమి ఆదాయం మా అమ్మ చేతిలో పొయ్యాలి, అప్పుడూ నేను దర్జాగా అనుభవించడం"

"ఓహో! రాజావ్రతం, రాజావ్రతం" అంటూ చేతు లెగరవేసుకున్నాడు గణపతిరాయడు.

గగనమీదే దృష్టిపెట్టుకుని కైలాసంలో వున్న తండ్రికీ, పెద్ద ఆశతో పెంచుకుంటున్న తల్లికీ భూమయ్య తీర్చే ఋణం అదీ" అన్నాడు చెంచయ్య, వొత్తిపలుకుతూ.

"తన పేరులోనే కాక, తనవంశానికీ మనవూరికీ గూడా భూమయ్య అప్పుడు భూమ అవుతాడు" అన్నాడు కుశాల్రావు.

అరమూతలు పడ్డ చూడమ్మ కళ్లకి కొత్త చిత్రం కనపడింది.

ఇంతలో "నాతండ్రే, నాతండ్రే" అన్నే గాని మరోమాట రాక, అదేనా అంతకంతకు మందమందంగా పలుకుతూ చూడమ్మమీదికి వొరిగి అవశ అయిపోయింది గోవిందమ్మ.

అలాగ వొక్క క్షణం వుండిపోయింది.

కాని, ఆవొక్కక్షణంలోనూ యెక్కువ భాగం, తన కొడుకే పంపుతున్న ఆడబ్బూ, తనకొడుకు పూజించుకుంటున్న తనబతుకూ తానే తిమ్మన్న చేతిలో పెట్టెయ్య దలచి వుండడం జ్ఞాపకం వచ్చి వొక్కమాటుగా నూరు తేళ్లు కుట్టినంత యాతనే అనుభవించిం దామె.

ఈస్థితిలో గణపతిరాయడి చెల్లెలు మళ్లీ వచ్చింది.

మారు వడ్డిద్దా మని గారెలూ జిలేబీలూ పట్టుకువచ్చిం దామె; కాని వడ్డించిన వన్నీ వడ్డించినట్టే వుండడం చూసి నివ్వెరపోయి "అయ్యో, మీయిల్లు బంగారం గాను, కాస్తేనా పుచ్చుకున్నారు కారేమ్రా? నేను రెక్కలు ముక్కలు చేసుకున్నందుకిదా ఫలం?" అంటూ సాగతీసుకుంది.

కొత్త ప్రచురణలు

అమరుకం

[శ్రీ ఘట్టి లక్ష్మీనరసింహశాస్త్రి. నవ్యసాహిత్యపరిషత్తు, గుంటూరు. ఖరీదు రూపాయి]

సంస్కృతంలోని అమరుకాన్ని హుందాగా తెలిగించారు. ఈమధ్య అదే అమరుకాన్ని చాలామంది తెనిగించారు. ఒకొక్కప్పుడు ఒకొక్కటి ఫాషన్. ఒకొప్పుడు ఉమర్ ఖయం రుబాయిత్తులను తెనిగించడం ఫాషను. ఇప్పుడు అమరుకం తెనిగించడం ఫాషను. శ్రీశాస్త్రిగారి అనువాదం సాఫీగా విస్తృతంగా జరిగింది.

* * *

మహర్షి మహోపదేశాలు

[ప్రకాశకులు: శ్రీ ఆకురాతి చలమయ్య, శాంతినిలయగ్రంథమాల, కాకినాడ.]

దేవేంద్రనాథ ఠాగూరుగారు ఉపనిషత్ సూత్రములను వ్యాఖ్యానించినదానికి ఇది తెనుగు. ఇది ప్రథమ భాగము. మన ఆస్తి అయిన ఉపనిషత్తులను గూర్చి తెలుసుకుందా మనుకున్న వారల్లా చదవతగినది. ఇది ఒకసారి చదివి పారేసేదికాదు. మననంచేసినకొద్దీ మాధుర్యం ఊరేవస్తువు

నారాణి

[శ్రీ తెన్నేటి సూరి, బి. ఏ. ప్రభాత్ ప్రెస్, మచిలీపట్నం. ఖరీదురూపాయి.]

నారాణి అన్న నాటకము బహు పొంకమైనది. ఉదాత్తమైన కవితా, నిగ్గయిన ఇతివృత్తం, యోగ్యమయిన సంభాషణలూ కలిగిం దీ నాటకం. రంగంమీద రక్తి కట్టినది కూడాను.

* * *

కల్లు-కుజావ్

[శ్రీ బులుసు రామజోగరావు, మైలాపూరు, మద్రాసు.]

ప్రబోధచంద్రోదయంలాంటి నాటకాల ధోరణిని రూపకాతిశయోక్తులతో ఈనాటకాన్ని రచించినట్టు కనబడుతుంది. గ్రంథకర్త గారుగాని, మరెవరైనాగాని వ్యాఖ్యానం చెయ్యకపోతే ఇది రాయో రత్నమో తెలియదు.

* * *

గ్రంథస్వీకారం.

శ్రీ రామజననం

[శ్రీ వోలేటి భాస్కరరామమూర్తి గారు. రూపాయి. శ్రీ వెంకటపార్వతీశ్వర గ్రంథమాల. కాకినాడ.]

హిందువుల శాస్త్రౌన్నత్యం

"వెంచాశా"

(గత సంచిక తరువాయి)

రాయల్ (Royle) సిద్ధాంతంప్రకారం వడపోతపద్ధతి కని పెట్టినది హిందువులే. ఆరో శతాబ్దానికల్లా హిందువులు ఈక్రింద చెప్పబడినవాటిలో ఆరితేరినవా రయినారు.

Caleination
Sublimation
Steaming
Fixation

ఈ పైచెప్పబడిన వన్నీ నాగార్జునుడు పతంజలి తరువాత వచ్చిన పరిశోధకులు, కొన్నికొన్ని రసాయనపదార్థాలు తయారుచేయటంలోనూ, ఖనిజములను ఉత్పత్తిచేయటంలోనూ వుపయోగించారు.

రసాయనపదార్థాలు

అ. (1) పాదరసక్లోరిదము (Perchloride of Mercury)

(2) పాదరసగంధకిదము (Sulphide of Mercury)

3. సీసమునుండి వర్మిలియన్ ఖనిజములు

మైలుతుత్తమునుండి రాగి (Sulphate of copper) కాలమైన్‌నుండి తుత్తునాగము (Zinc) పైరైట్లనుండి రాగి (Nitrates) వీటికి సంబంధించిన పరిశోధనంలో అవసరమైన పరికరములు వాటి ప్రాముఖ్యత 11 వ శతాబ్దపు "రసార్ణవము" (రసాయనశాస్త్రానికి సంబంధించిన పుస్తకము) లో బాగా వివరించబడియున్నవి. 14 వ శతాబ్దపు "మదనపాల నిఘంటువు" లో తుత్తునాగము విడిగా ఒక లోహము అని స్పష్టపరచబడియున్నది. 14 వ శతాబ్దంలోనే రససిద్ధాంతం గొప్పదిగా పరిగణించబడుతూ వచ్చింది మధ్వాచార్యుడు (1331) 'రసార్ణ'వాన్ని పాదరసవిషయంలో చాం గొప్పది అని చెప్పాడు. "రసరత్న సముచ్చయము" కూడా ఆశతాబ్దంలో పాదరసముమీద చాల విపులంగా వ్రాసిన పుస్తకమే. ఆ పుస్తకమే భారతీయుల విజ్ఞానానికి నిదర్శనంకూడా క్రీ॥ త॥ ఆరవ శతాబ్దంలో వరాహమిహిరుడు వ్రాసిన "బృహత్ సంహిత" వలెనే ఇది కూడా ఒక నిఘంటువు అని చెప్పవలసి వస్తుంది.

చాలాకాలం వరకు హిందువులకు లోహద్రావకముల విషయము తెలియనేతెలియదు. ఈలోటు పతంజలి తీర్చగలిగాడు. 16 వ శతాబ్దంలో భారతదేశంలోనూ, యూరోపులోనూ ఒకేసారి ద్రావకాలను కనిపెట్టారు. చరిత్రకారులు "యూరోపియనులు ఈ శాస్త్రం విషయంలో 'సారసను' లను జ్ఞాపకం వుంచుకోవాలి వారే మూలాధారం" అని చెప్తున్నారు. దాంట్లోనే యూరోపియనులు హిందువులకు కృతజ్ఞతాబద్ధులుగా వుండవలెనన్న అర్థం ఇమిడి యున్నది ఎందువల్ల నవగా వాళ్లు నేర్పిన విద్యయే ఇదంతా. ఆ విషయానికొస్తే ఇంకోటి ఆలోచిద్దాం. సారసన్ శాస్త్రజ్ఞుడు గబేర్ (Gebir) (8 వ శతాబ్దం) హిందూరసాయనశాస్త్రంతో బాగా పరిచయంవున్నవాడు. అందువల్లనే హిందువులు కొన్ని పదార్థాలకు పెట్టుకున్న పేర్లను ఆయనకూడా వాడాడు. మచ్చుకు రెండు చూద్దాం. సోడాకర్బని తమునకు హిందువులు 'సజ్జిమట్టి' (Sajji matti) అన్నారు. దానికి ఆతడు సాజిమున్ విట్రి అన్నాడు. (Sajimen Vitri) అట్లాగే కాపర్ సల్ఫేటుకు హిందువులు పెట్టుకున్న పేరే 'తుత్థ' (tutia) అతను వాడాడు. నిజంగా మాట్లాడితే ఈశాస్త్రం భారతదేశంనించే 'సారసన్' రాజ్యానికి వ్యాపించింది అని చెప్పాలి. (సారసన్ అంటే స్పైన్) అసలు వారే ఒప్పుకుంటున్నారు. ఇదంతా హిందువులు నేర్పిన విద్యయే అని. అరబ్ భాషలో వ్రాసిన నిఘంటువు కితాబా ఆల్ ఫహ్రస్ట్ (Kitaba al fihrst) (గ్రంథకర్త నదీమ్ 950) లో కొన్ని హిందువుల పుస్తకములు ఆభాషలోకి తర్జుమా అయ్యెనని పేర్కొన్నాడు.

చైనాలోని వైద్యంకూడా హిందువుల రసాయనశాస్త్రాన్ని ఆధారపడివున్నది. (క్రీ. త. 589-618) చైనీయుల "సూయిఘూ" పుస్తకంలో నాగార్జుని పేరు వున్నది.

శాస్త్రాల్లో హిందువుల ఔన్నత్యం అంతవరకూ వున్నదన్నమాట. ఈవిషయంగానే మిగతశాస్త్రాల్లోని సంగతులు తెలుసుకొనవలె నంటే, చాలాదూరం వెనక్కు పోయి ఆలోచించవలసివస్తుంది.

మధ్యప్రాచ్యంలో అరబ్ దేశాలన్నీ ఒక సమాఖ్యగా చేరే విషయమై అలెగ్జాండ్రియాలోని యీజిప్టు ప్రధానితో ఇరాక్ ప్రధానిగారు సంభాషణలు జరిపారు.

* * *

1944 బడ్జెటునుగూర్చి ప్రసంగిస్తూ [illegible] అమెరికా యుద్ధవ్యయం [illegible] పదికోట్ల డాలర్లు ప్రత్యేకింపబడినట్లు డూక్ వెట్టుగారు తెలిపారు.

వేదాల్లో దేవతలు-౧౦

మరుత్తులు

శ్రీ త్రిపోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి

రుద్రునికి పృశ్నికి జన్మించినవారు మరుత్తులు. పృశ్నికావిర్భవించిన వీరు అగ్నిసదృశులు (6. 61. 1-8.) విద్యుత్ హాసనానికి గూడా జన్మించినట్లు కనబడుతోంది. (1. 23. 12.) స్వర్గపురుషులు, స్వర్గవీరులు వీరవీరు "గోమాతరః" అనీ, "సింధుమాతరః" అనీ పిలువబడినప్పటికీ, స్వతః తమకు తామే జన్మించినట్లుగా ఒకచోట (1. 168. 2, 5. 87. 2) ఉన్నది. ఈ సోదరులు, సమానవయస్కులు, సమానమనస్కులు. ఇంద్రాణి తాను 'మరుత్సఖా' (10. 86. 9) అని చెప్పికొన్నది. సూర్యాదేవి అశ్వినులకు వధునైనట్లుగా, రోదసీ వీరికి కనబడుతుంది, అందుకనే వీరిని 'భద్రజానయః' (5. 61. 4) అనీ వరులనీ పిలిచినారు.

స్వతఃప్రకాశత్వము (1. 37. 2) వీరికనేకపర్యాయములు చెప్పబడినది. విద్యుత్తు వీరి యధీనములోనివి. ఆభరణాద్యలంకరణాలంటే వీరి కెంతో ప్రీతి. భాగ్యవంతుల ఇళ్లలోని వరుడు అలంకరించుకొనే లాగా వీరు తయారౌతారు (5. 60. 4) స్వర్ణమయాలైన వీరి రథాలు స్వర్ణచక్రాలతో, విద్యుత్తులతో ప్రకాశిస్తూ ఉంటే, రథాన్నిలాగే అశ్వాలు హేమపాదాలతో మనోవేగాన పోతూ ఉంటవి. ద్యావాపృథివీల నతిక్రమించిన వీరి మహత్త్వము సర్వాతిశయం. అజరామరత్వములో అనేక రకాలుగా కనుపిస్తారు. సంగీతమంటే ఎంతో ప్రీతి. ధమని, [illegible] మొదలైన వాయువాద్యాలు వీరిదగ్గర ఉంటవిట! ఇంద్రని [illegible] మరుత్తులను. ఈ మరుత్తులను [illegible] "మరుత్తులు" వాయువు లని యెందరన్నారు. కాని వాటి నాధారముగా చేసికొని, [illegible] వైదికపులు బ్రహ్మాండంగా [illegible] పల్లవించారు. [illegible] జీవులు వీరని యొకవాదము కలదు. వారిలో ప్రధానుడు రుద్రుడని యందురు.

పృశ్నియొక్క ప్రకాశించుచున్న పొదుగునుంచి మరుత్తులను రుద్రుడు సృష్టించినాడు. రుద్రుని త్ర్యంబకత్వము సృష్టిస్థితిలయకారకత్వము. వాజసనేయసంహితలో అంబికాదేవి (3.5) ఇతని సోదరిగా కనుపించుతుంది. తైత్తిరీయారణ్యక, కేనోపనిషత్తులాదిగా ఉమా, పార్వతీత్యాది శబ్దాలు కనుపించునవి. ఋ. వే 2.1.6 లో రుద్రుడు అగ్నిగా వ్యవహరించబడినాడు. అథర్వవేద, (7.81.1) తైత్తిరీయసంహిత, (5.4.3.1) శతపథ బ్రాహ్మణములలో (6.1.3.10) కూడ నిది కలదు. రుద్రశబ్దమగ్ని విశేషణంగాకూడా కనబడుతుంది. వాజసనేయసంహితలో (39.8) అగ్ని, అశని, పశుపతి, భవ, శర్వ, ఈశాన, మహాదేవ, ఉగ్రదేవాదిశబ్దములు ఒకేదేవతయొక్క రూపాలని కలదు. రుద్ర, శర్వ, పశుపతి, ఉగ్ర, అశని, భవ, మహాన్, దేవ శబ్దములు అగ్నియొక్క అష్టమూర్తులని శతపథ బ్రాహ్మణములో (6.1 3 7) కలదు. శివుడష్టమూర్త్యాత్మకుడని సంప్రదాయవచనము. శర్వ, భవ, పశుపతి, రుద్రశబ్దములు అగ్నిపేర్లనికూడ కలదు (శ. బ్రా 1.7.3.8) వీటిని పరిశీలించ రుద్రుడు అగ్ని ఒకేదేవత అని తెలుతుంది. కాని రుద్రుడు అగ్నిలాగా అందరు కనబడేవారు కాడు, అందరిలో కలసి తిరిగేవారు కాడు. కేవలం Cosmic fire అని చెప్పవలసివుంటుంది. మరుత్పృత్వం వృత్తిశక్తి లేదు. సూర్యసంబంధమైన పూవ లాగా రుద్రుడుకూడా [illegible]. ఈశ్వర సంతతియైన మరుత్తులుకూడా ఒకవిధంగా Cosmci fire యొక్క పరిణామములనే అనవలసివుంది. "[illegible]" (5 87.6 అన్నారు ఋషులు.





ఆరోగ్యానికి, దారుఢ్యానికి వెన్నెముకే మూలాధారం. శుక్రసంజీవన్ వెన్నెముకలో కలియు నరాలకు, తొడలకు మంచి గుణమిచ్చును.

ఎంత సంతోషంగా ఉన్నాడు!

యౌవనదశలో మంచి ఆరోగ్యంగా వున్నవారు ఎంత సౌఖ్యంగా వుంటారు! అశ్రద్ధ, దురలవాటులవలననే, చాలామంది ఆరోగ్యం చెడిపోతుంది. జీవశక్తి నశిస్తుంది. శుక్రసంజీవన్ ధాతుపుష్టికి అపూర్వమైన ఆయుర్వేదౌషధము. అతిచురుకుగా పనిచేయు ఔషధాహారమిది. మందుమాపకంగా యిది నరాలనుబాగుచేసి, బలం పట్టించును. ఇంద్రియనష్టమును ఆపుతుంది. గుండెకు బలం పట్టునట్లు చేస్తుంది. ఆహారంగా, యిది రక్తాన్ని, అస్థిసారాన్ని వృద్ధిచేస్తుంది. కండరాలను బలపరుస్తుంది. శరీరానికి దారుఢ్యత కలిగించి, జీవశక్తిని చేకూరుస్తుంది.

శుక్రసంజీవన్

యౌవన ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తుంది.

అధ్యక్షుడు—డాక్టర్ జోగేశ్ చంద్రఘోష్, ఎం. ఏ. ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) లోగడ భగల్పూరు కళాశాల రసాయనశాస్త్రోపాధ్యాయులు.

అష్టాంగ లవణ్ జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది. జీవశక్తి తక్కువగా నున్న వారందరికీ, సాధారణంగా, జీర్ణకోశ బాధలు వుంటూనేవుంటై. అందుకని శుక్రసంజీవన్ కొనేటప్పుడు అష్టాంగలవణ్ కూడ కొనుక్కోవలెనండి. అది త్వరలో గుణం కలిగిస్తుంది.

సాధన ఔషధాలయ-ఢకా.

ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధముల తయారుచేయువారు.

బ్రాంచీలు, ఏజన్సీలు: ఇండియాలోను, విదేశాలలోనూ కలవు.

మద్రాసుబ్రాంచి:—17-ఏ, బ్రాడ్వే :: మైసూరుబ్రాంచి:—115, నంతపేట.

ఆంధ్ర, దత్తమండలములకు, నైజాంరాష్ట్రములకు సోల్ ఏజంట్లు:

శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్టు,

రేపల్లె (గుంటూరుజిల్లా). అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.

B S A-72.

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము.

తిరుచినాపల్లి బ్రాంచి: 18. అండార్ వీధి, తెప్పకుళం.

ఆత్మబలి

[శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి నవల]

37

భోజనా లయాటప్పటికి చీకటి కమ్ముకుంది, సుమ్మం దిగాటప్పటికి అగ్నిహోత్రం భగ్గుమంది.

దాంతో, శరీరం వొణికిపోయింది, కాళ్లు తేలిపోయాయి.

తల తిరిగిపోయింది, చూపులు చెదిరిపోయాయి.

మనస్సు క్షుభితం అయింది, బుద్ధి యితికర్తవ్యతామూఢం అయిపోయింది.

ఈ స్థితిలోనే నాలుగిళ్లు దాటింది గోవిందమ్మ.

ఎదర్నుంచి మోటబండి తోలుకువస్తూ "తప్పుకోండి, తప్పుకోండి" అని కేకవేసి, కొంచెం పక్కకి మళ్లించుకుపోయాడొక కర్షకుడు.

వెనకనుంచి సైకిలు తొక్కుకుంటూ వచ్చి, దగ్గిరికి వచ్చాక గంట గణగణ లాడించి, రాసుకుపోయాడొక నవనాగరికుడు.

అప్పుడే పాలు తాగివుండిన వుల్లాసంతో, యెవరిదో లేగదూడ, యెగురుతూ, దుముకుతూ వచ్చి ఆప్యాయనంగా చెయ్యి నాకింది.

గోడపక్కగా, పెంటకుప్పమీద పవ్వళించివుండిన వూరకుక్క, అలాగే వుండి మోరమాత్రం పైకెత్తుకుని "కంయ్ కంయ్" మని మొరిగింది.

అప్పటికి మరో నాలుగిళ్లు దాటిందామె.

ఏదో వెంటబడి వస్తున్నట్టయి, వులిక్కిపడి వెనక్కి తిరిగి చూడగా, తూర్పున, జ్యోత్స్నాప్లావితం అయివుంది క్షితిజం.

అది చూసి హర్షోత్ఫుల్ల అయి, పడమట మంచినీళ్ల చెరువు, కలవపువ్వుల కషాయగంధం బుగ్గలకు పులిమిపులిమి విడిచిపెట్టగా, బెదిరిపోయి తూల్తూతూల్తూ వచ్చి చుట్టుకుపోయింది గాలిపిల్ల.

దీంతో ప్రపంచం తెలిసింది గోవిందమ్మకి.

అవ్యవధానంగా "అటా యిటా" అని జిజ్ఞాస కూడా రేకెత్తింది.

వెంటనే నిలిచిపోయి "కత్తా బద్దా?" అన్నంత కచ్చితంగా ప్రశ్నించుకుని, దృష్టి యేకాగ్రం కావడానికి కళ్లు మూసుకుని ఆలోచించిందామె.

మనస్సు చంచలయూ పైపై మెరుగులకు మోసపోయీది కనక దాని నిర్ణయం అంగీకరించడానికి కిష్టపడలేకా, బుద్ధి నిశితమే అయినా ప్రమాదాని కొప్పదం కనక అది చేసే నిర్ణయం వొప్పుకోడానికిన్నీ సిద్ధపడలేకా, సూటిగా, హృదయంతో చేసిందా ఆలోచన.

ఇటు ప్రేమ...అటు ప్రణయం. ఇటు వాత్సల్యం...అటు వాల్లభ్యం. ఇటు సేవ...అటు ఆరాధన. ఏదీ తీసిపోలేదు.

ఎటూ నిర్ధారణ చేసుకోలేక మళ్లీ ఆలోచించింది.

ఇటు ముచ్చట్లు...అటు విలాసాలు. ఇటు మర్యాద...అటు మనోల్లాసం. ఇటు సంఘం...అటు స్వర్గం. ఎత్తు కెత్తు తూగాయి.

ఇటూ అటూ కూడా పరువైన యీ వయస్సున, వీటిలో, అడదానికక్కర్లేని దేమిటి?

ఈమాటు కళ్లు గుచ్చేసుకుంది.

ఇటు కన్నకడుపు...అటు......?

ఆమాట స్ఫురించాటప్పటికి, మొదట చైతన్యం లోపించినట్టయిపోయిందామె.

తరవాత, గుండెలమీద కసిక్కున కైజారు గుచ్చుకున్నట్టయి "స్స" అంటూ చాలా బాధపడిపోయింది.

అయినా అంతటితో నిరాశ చేసుకోలేక "మరి...అటు...?...మరి....అటు....?" అని మళ్లీమళ్లీ తర్కించుకుని, మళ్లీమళ్లీ సంబంధాలు వెతుక్కుని, హృదయంమీద సమ్మెటపెట్లూ శిరస్సు పిడుగుపాట్లూ మళ్లీ మళ్లీ పడ్డట్టయి, మళ్లీమళ్లీ బాధపడిపోయింది.

ఇలాగ—యెన్నిమాట్లు—యెంత అవస్థపడ్డా "రంకుమొగుడు" అనే తప్ప మరో మాటే స్ఫురించక వెలపరం పుట్టిందామెకి.

దానిమీద "ఛీ! కట్టుకున్న మొగుడు కానప్పుడదేం బతుకూ?" అని యీసడించుకుందామె.

"భూమయ్య తల్లికి రంకుమొగుడా?" అని వల్లమాలిన శౌర్యమున్నూ తెచ్చుకుందామె.

వెంటనే అంతకితమే కలిగివుండిన ఆ వెలపరింపు, ఆ యీసడింపుతో వొణుకయి ఈ శౌర్యస్ఫురణతో అగ్ని అయి ఆమెని చుట్టబెట్టుకుంది.

మంట లరికాళ్లకిందా నాలుకలు కీలుకీలునా, పొగలు కళ్లల్లోనూ, సెగలు శిరస్సునా, భుగభుగలు మనస్సునా, ఛటచ్ఛటలు హృదయంలోనూ అయి సుడిగాలి తోడయిన దావాగ్ని లాగ, నుంచున్నపాటున, నిలువునా దహించేసిందామెని.

దాని వుద్ధృతం కొంచెం తగ్గాటప్పటికి, ఆమంటల వెలుగున, మసకమసకగా నారమ్మ కనపడిందామెకి.

గోడచాటున నుంచుని, అటూ యిటూ దొంగచూపులు చూస్తూ, కంగాబుంగాగా యేవో కాగితమ్ముక్కలు బొత్తిపెట్టుకుంటోంది నారమ్మ.

"అదేమిటి నోట్లా?" అనుకుంది గోవిందమ్మ.

ఈ వూహ తోచాటప్పటికి మంటలు మళ్లీ విజృంభించాయి.

అయితే, మాంటిలుస్పర్శతో కిరసనాయిలుమంట వర్ణాంతరం పొందేటట్టు యీ వూహతో రోషంగా మారిపోయిందా అగ్ని.

దాంతో "మాయలమారి ముండ, కానలేకపోయాను, గడ్డితిని తార్చడానికి వచ్చింది నారి" అనుకుంటూ పళ్లు పిండిచేసుకుంది గోవిందమ్మ.

నారమ్మ మాటలు, అప్పుడు వింటున్నట్టూ టక్కులు, అప్పుడు కంటున్నట్టూ అనిపించిందామెకి.

నిజమే; కాని, మరి తన మాటలు? తన టక్కులు?

అవి మాత్రం సామాన్యాలా?

ఒకొక్కప్పుడు నారమ్మకి తానే పైచెయ్యి అయిపోలేదూ?

తాను, ఒకొక్కమాట అన్నప్పుడూ వొకొక్క దస్సా వేసినప్పుడూ జారిణీజారసంధానంలో జగజంత అయిన నారమ్మే కిచుకిచుమనిపోలేదూ?

పోనీ, నిజంగా, నారమ్మ తార్చడానికే వచ్చినా, యీవ్యవహారంలో తన స్వార్థమూ, తన ప్రయత్నమూ, తన తహతహా యెక్కువగా వుండలేదూ?

చూసినకొద్దీ తప్పంతా తనదే అని స్పష్టం అయింది గోవిందమ్మకి.

నారమ్మ కలగజేసుకోడంవల్ల, అధమం వారాలయినా పట్టవలసిన వ్యవహారం పూటల్లో తేలిపోయిందంతే.

కనక, నారమ్మ నని లాభం లేదనుకుంది గోవిందమ్మ.

పైపెచ్చు, బతిమాలుకోవాలి గాని, కొప్పడితే, నారమ్మ, తన శీలం చెరపలేకపోయినా, తనసంగతి వూరంతా యేకేసి, తిరపతమ్మని కూడా వుసికొల్పి అల్లరిచేయించి, ఆ విధంగా కసితీర్చుకుంటుం దనిన్నీ భయపడిందామె.

దీనికి సాయం, యిది యిలా స్థిరపరచుకునేటప్పటికి "తిమ్మన్నని తీసుకువెళ్లి నారమ్మత్తె కనిపెట్టుకుంటుం దేమో కొంపతీసి?" అని కంగారుపట్టుకుం దామెకి.

అదే నిజమయితే, తిమ్మన్న యే గోడచాటునో నక్కివుండినా, నారమ్మ మాత్రం గుమ్మంలో కణాయించుక్కూచుని వుంటుంది అప్పలవాడిలాగ.

ఈ వెన్నెట్లో, వచ్చీపోయీవాళ్ల కందరికీ కనపడుతుం దామె.

కొంద రామెని పలకరిస్తారు, ఆమే కొందర్ని పలకరిస్తుంది.

అనివార్యంగా కారణపరీక్షా, కార్యనివేదనా జరిగితీరతాయి.

కొందరు విని మరిచిపోయిన్నీ చక్కాపోయినా, కొంద రామె చెప్పిందే నమ్మినా, కొంద రయినా ఆమెని కాక, తనని అనుమానిస్తారు.

"ఎవణ్ణో కలుపుతుందోయ్" అనీ "యెవరయి వుంటాడ్రోయ్?" అనీ "యీ చుట్టుపట్లే నక్కివుంటాడు వెతకండ్రోయ్" అనీ ఆరకం కుర్రనాయకులు సందుగొందులూ పాడుదొడ్లూ గాలించేస్తారు కూడానూ.

తన కవసరం వచ్చి తానే అంతగా మేగింది గాని, వూళ్లో పరువైన యే అడది నారమ్మని చేరనిస్తుంది?

నారమ్మ తార్పుడుకత్తె అనీ, యెన్నో కొంపలు కూల్చిం దనీ వూళ్లో యెవ రెరగరూ?

తాను మాత్రం అదివరకి ఆమెతో మాట్టాడి యెరుగునా?

ఇలాంటిసందర్భంలో, ఇంత రాత్రయాక, నారమ్మ, తనకోసం తన గుమ్మంలో కనిపెట్టుకుని వుండడం మంచిదా?

ఒక్క క్షణంలో ఊరంతా గుప్పుమనిపోదూ?

ఝుంఝామారుతంలో యేలాలత లాగ మళ్లీ వొణికిపోయింది గోవిందమ్మ.

ఉత్తరక్షణంలో వూచలాగ బయలుదేరింది.

38

ఇంకో నాలుగిళ్లు దాటాటప్పటికి, యెడమవేపు సందుమొగనే నారమ్మ యిల్లు.

"నాలుగువీధుల మొగని కాసింది ముండ" అనుకుంది గోవిందమ్మ.

"సెంటు భూమి లేదు. ఇటున్న చెంబు అటు పెట్టదు; కాని చలవమడతలే కడుతుంది. సన్నబియ్యమే కాని ముట్టదు. ఎంతమంది ఆడాళ్ల మానమర్యాదలు ఏట్లో కలిపిన కూడో అది" అని యేవగించుకుందామె.

ఇంతకీ; ఇంటో వున్నట్టా లేనట్టా?

తీరా, వెళ్లిచూస్తే అక్కడ లేకపోతే?

పోనీ, అంతే యింటోనూ లేకపోతే?

ఒక్కక్షణం గజిబిజిపడిపోయింది గోవిందమ్మ.

ఏమయినా యిక్కడే తెగతెంపు లయిపోడం మంచి దని తోచిం దామెకి.

వెంటనే, గబగబా వెళ్లి దడదడా తలుపు గుంజింది.

"ఎవరువా"రంటూ వచ్చి, తలుపు తీసి గుర్తించి, ఆమె లోపల అడుగు పెట్టాటప్పటికి "నీకోసం కాలుకాలిన పిల్లిలా తిరుగుతున్నా, నెక్కడికి వెళ్లావు చిట్టితల్లీ?" అంటూ పొదువుకుంది నారమ్మ.

గోవిందమ్మ తన మాయలో పడ్డం వొక యెత్తూ యింతసేపటికి వెతుక్కుంటూ తన యింటికే రావడం వొక యెత్తూగా తోచిందామెకి.

కాని, ఆవాలకం చూడలేకా, ఆధోరణి సహించలేకా, ముఖ్యంగా "చిట్టితల్లీ" అన్న సంబోధన భరించలేకా, పేగులు తోడేసినంత బాధపడిపోయింది గోవిందమ్మ.

భల్లూకపట్టులో యిరుక్కుపోయినట్టు మళ్లీ మరింత వొణికిన్నీ పోయిందామె.

అది మాని "యేంతల్లీ, యేంతల్లీ?" అనడిగింది నారమ్మ, ఆత్రంగా.

పాయసం పుచ్చుకుని వెళ్లిపోయిందాకా గోవిందమ్మకి, తాను పొదువుకున్నప్పుడల్లా కలిగిన వొణుకులోనూ యిప్పటి యీ వొణుకులోనూ చాలా భేదం కనపడిందామెకి.

అది గోవిందమ్మకి రక్తం పొంగించిన వొణుకూ తనకి గంధపూత అనిపించిన వొణుకూను.

ఇది, గోవిందమ్మకి, గుండెలు పగిల్చేసిన వొణుకూ తనకి, కొరపుగుండ పూసినట్టనిపించిన వొణుకూను.

ఈభేదం గుర్తుకి వచ్చాటప్పటికి "ఏదో మునిగింది" అనుకుంది నారమ్మ.

ఆమె మనస్సు పరిపరివిధాల పోయింది. కాని, మళ్లీ ఆమె మాట్టాడకముందే ఆబాహుబంధం విడిపించుకుని "నువ్వు అత్తవు కావు, మా అమ్మవు" అంటూ ఆమె రెండు పాదాలూ పట్టుకుంది గోవిందమ్మ.

"ఏం తల్లీ యేం?"

"యుద్ధానికి వెళ్లిన మా గణపతిరాయుడు బాబుగారి కొండ్రలా వింటికి వచ్చేశాడు"

"ఏం యెంచేశాడ్?"

"అదంతా యేమయితేం, తమ్ముడు నా కొడుకు సంగతు లన్నీ చెప్పాడు."

"భూమయ్యకి కాళ్ళో చేతులో రాలిపోయి వుంటా" యనుకుంది నారమ్మ; కాని మనమడు కులాసాగా వున్నాడా?" అనడిగింది, అందుకోసం తానెంతో ఆదుర్దాపడుతున్నట్టు.

"నిక్షేపం లా వున్నాడు; కాని ప్రాణాలన్నీ నామీద పెట్టుకుని వున్నాడంట నాయన"

"లేకపోతే, యుద్ధం అంటే, వూళ్ళో లోకువయినవాళ్లతో గిల్లి కజ్జాలు తెచ్చుకోడమా యేమిటి?" అని పక్కకి తిరిగి మూతిముడుచుకుంది నారమ్మ; కాని అంతలో మళ్లీ యిటు తిరిగి "పోనీ, చల్లని కబురు చెప్పావు" అంది, అప్పటికి స్తిమితపడ్డట్టు, గుండెలమీద చేతులు వేసుకుని.

"కబురు చల్లందే; కాని నా ప్రాణాలు కొరికేస్తోం దది"

"ఏం తల్లీ, యేం మామ్మ?"

ఇలా అడుగుతూ, నారమ్మ, మళ్లీ పొదువుకోబోయింది; కాని, గోవిందమ్మ, ముందు ఆమె కందకుండా వెనక్కి తప్పుకుంది.

అందుకే నారమ్మ తెల్లపోతూ వుండగా, తరవాత నాకొడుకుని నేను చంపుకోలే" నంది, తల అడ్డంగా వూపుకుంటూ.

ఇది విని నారమ్మ మరీ యిదయిపోయింది. "జరిగిం దేదో జరిగింది, అలా ఎందుకు జరిగిం దని నన్నడక్కు. అనంతా "గతం నాస్తి" అనుకో. నా బతుకంతా నువ్వెరుగుదువు. హఠాత్తుగా మతిచలించి, నుంచున్నపాళంగా దుర్బుద్ధి పుట్టి కళ్లు మూసుకుపోగా, నా గొయ్యి నేనే తవ్వుకున్నాను; గాని, నా చేతులు పట్టుకుని వుండి, కళ్లనీళ్లతో నాకేసీ చూస్తూ ప్రాణాలు విడిచిన నా పెనిమిటే, సమయాని కొదుకుని నాకీ గండం తప్పించారు"

అప్రతిభ అయిపోయింది నారమ్మ.

"దానికీ దీనికీ కూడా కారణం నేనే కాని మరెవరూ కారు. నామీద అనుగ్రహం వుంది కనక, నువ్వు, ఇందాకా అందుకు పూనుకున్నావు. ఇప్పుడిందుకూ నువ్వే పూనుకోవాలి"

ఉత్సాహంతో పొంగులు వారుతున్న రక్తం అప్పటికి చప్పగా చల్లబడిపోయింది; గాని, ఉత్తరక్షణంలోనే రోషంతో మళ్లీ వేడెక్కగా "ఏమంటావేఁ?" అనడిగింది నారమ్మ, కంఠం స్వాధీనపరుచుకుని వొళ్లు మండబెట్టుకునీని.

దానిమీద "ఏమనడానికీ యేం వుందీ? తిమ్మన్న నా పెద్దకొడుకు, సరా?" అనడిగింది గోవిందమ్మ, నిర్మొగమాటంగా.

నారమ్మ కొయ్యయిపోయింది.

"అతని పరపతి గుర్తించి, మొదట తిరస్కరించిన్నీ, తరవాత, పెనిమిటిగా సేవిం

[6 వ పేజీ చూడుడు]

ఉపమాలు

వాడుకభాషలో రుచి

విభక్తులూ, సంధులూ, క్రియారూపములూ మనం మాట్లాడేభాషలోనూ, వ్రాసే భాషలోనూ ఒకేమోస్తరుగా లేవు. ఒకవిధంగా మాట్లాడడం, మరీ వొకవిధంగా వ్రాయడం అలవాటయింది. కృత్రిమరూపాలను కల్పించుకొని వ్రాయడం, చదవడం అలవాటుకావడంచేత కృత్రిమరూపాల కలవాటుపడ్డ నోటితో వాడుకభాష చదవబోతే కొందరికి కొబ్బెట్టుగా కనుపడడం నేనెరుగుదును. వ్రాతభాషను నోటి కొకవిధంగా మార్చి చదవడాని కలవాటుపడటంచేత మామూలుగా మాట్లాడే వాడుకభాష చదువబోతే కొత్తగా కొందరికి కనుపడుతుంది. మాట్లాడేమోస్తరుగానే చదువడం ప్రారంభిస్తే వాడుకభాషలో రుచి కనుపడుతుంది గాని లేకపోతే తెలియదు.

పున్నవ. లక్ష్మీనారాయణ.

* * *

రాజస్థానచరిత్ర

యిందు [రాజస్థానచరిత్ర] యీగ్రంథకర్త కర్నల్ టాడ్ రాజపుత్రులకును మహారాష్ట్రులకును విద్వేషములనుగలిగించు అనేక అంశములను కల్పనజేసి వ్రాసియుండెను. ఒకప్రక్క రాజపుత్రులను స్తోత్రముచేయుచు, మహారాష్ట్రులు వీరికి అక్రమములు చేయుండిరని యిత డాగ్రంథమందు వ్రాసెను ఇతడు లంచగొండి యనియు, రాజపుత్రసంస్థానాధీశులనుండి లంచములు పుచ్చుకొని వారిని స్తోత్రములు చేయుచుండె ననియు ఇతని సమకాలికుడగు తోడిఆఫీసరు కర్నల్ అక్‌టర్‌లోనీయే చెప్పియున్నాడు. కావున యిందు సత్య ముండకతప్పదు. ఒకమహారాష్ట్రులనే గాక, మొగల్లులనుగూడ యిత డాగ్రంథమున నిందించి యీ యిరుతెగలపై రాజపుత్రులకు విద్వేషముగలుగునట్లుచేసెను. ఇది ఆత డవలంబించిన రాజకీయతంత్రములో భాగముగ నున్నది. కావున యీగ్రంథములో యితడు రాజపుత్రుల శౌర్యపరాక్రమములను, స్తోత్రముచేయు భాగములనుగాని, మహారాష్ట్ర మొగలుల నిందించుభాగముల గాని చదువునప్పుడు అతిజాగరూకతతో చదువవలసియుండును. ఇతని వర్ణనలును భావములును పూర్తిగ అంగీకరించుటకు వీలు లేదు.

మేజర్ బి. డి. బాసు.

తేడా

ప్రజలకు ప్రభుత్వంపై పూర్తి పెత్తనం కలిగి ప్రభుత్వవిధానాలను నిర్ణయించటానికి ప్రజలకే సర్వాధికారాలు గలదేశం సాయుధమైనా ఇబ్బంది లేదు, అది ఒకవిధంగా క్షేమకరమే కాని. ఆదేశమునే నిరాయుధం చేసి, ప్రజల అభీష్టములకు, అధికారములకు, హక్కులకు సంబంధం లేనటువంటి ఒక నియంతను ఏర్పాటుచేయటం మాత్రం ఎన్నటికీ క్షేమకరం గాదు. సాయుధుడైన రక్షకభటుడు ప్రజాసేవ చేయటంలోనూ, నిరాయుధుడైన గజదొంగ ఆయుధాలకోసరం వెతకటంలోనూ ఎంత తేడా ఉందో రెండిటిలోనూ అంత తేడా వుంది.

—వెండెల్ విల్కీ.

గృహ వైద్యం

ఆయుర్వేద వైద్యుడు

గజ్జి

గజ్జియన ద్రవముతో నిండిన పొక్కులు లేచి చర్మముయొక్క పైపొరనాశనమగుట.

ఈవ్యాధి అన్ని వయస్సులలోను సంభవించును. శరీరమునం దేభాగమునందైనను వచ్చును. కొన్ని కుటుంబములలో వంశపరంపరగా సంభవించును. అజీర్తి, మలబద్ధము, అతిసారము లున్న యెడల వచ్చును. పాండురోగ మున్నవారికి వచ్చును. మిక్కిలి బలహీనులకు, మితిమీరిన మానసిక పరిశ్రమ చేయువారికి వచ్చును.

ప్రథమములో దురదపెట్టును. గోకుట వలన చర్మము ఎర్రబారును. ఎర్రబారిన ప్రదేశమున చిన్న చిన్న పొక్కులు లేచును. ఈపొక్కులు పసుపుపచ్చని రంగుగల ద్రవముతో నిండియుండును. పొక్కులు చితికి స్వల్పముగ స్రవణమగును. చితుకుట వలన అయినపుండు పెద్దదగును. ఈపుండు పెద్దదగుటవలనను, కొత్త పొక్కులు లేచి అవిగూడ వెనుకటివాటి మాదిరి అగుటవలన పుండు మరింత పెద్దదగును. పుండు స్రవణమయినతరువాత యెండిపోయి పయిన పక్కుకట్టును. పక్కుతీసివేసిన తిరిగి స్రవణమై తిరిగి పక్కుకట్టును. దురదకలుగుట, గోకుట, స్రవణమగుట పక్కుకట్టుట యిటుల జరుగుచునెయుండి యెక్కువభాగము వ్యాపించి చూచుటకు భీతిగకూడ నుండును.

సాధారణముగ యితరబాధలు కలుగవు. శరీరముమీద చాల భాగము వ్యాపించిన జ్వరము రావచ్చును. చర్మము లావుబారును. పైపొరలు పెచ్చులు, పెచ్చులుగ వూడిపోవును. దురద, పొక్కులు లేచుట, అవి చితికి స్రవణమగుట, పక్కులుకట్టుట మొదలగువాటివల్ల వ్యాధిని గుర్తించవచ్చును. వ్యాధి కనుపడినవెంటనే చికిత్సించిన నివారణయగును. ముదిరి దీర్ఘవ్యాధిక్రింద చేరిన త్వరలో కుదరదు. నయమయి తిరిగి, తిరిగి వచ్చుచుండును. రోగికి అజీర్తిలేకుండ చూడవలెను. విరేచనబద్ధము లేకుండ చూడవలెను. విరేచబద్ధముండిన మొదట విరేచనౌషధము నివ్వవలయును. అతిసార మున్న కట్టించవలయును. అతిగ తీపివస్తువులను తినగూడదు. బలహీనముగనున్న యెడల బలవర్ధకౌషధముల నీయవలయును.

గోకకుండ చూడవలయును. దురద సాధారణముగ రాత్రి యెక్కువగ నుండును గనుక ముఖ్యముగ చిన్నపిల్లలను కనిపెట్టియుండవలయును. లేదా, చేతులు కట్టివేయవలయును.

బావంచాలు, మంజిష్ట మెత్తగ నూరి వస్త్రగాళితముచేసి సమభాగము తీసికొని వేపనూనె ఔన్సుకు 10 గ్రెనులు కర్పూరము కలిపినదానితో కలుపుకొని పట్టించవలెను. వెంద్రుకలున్న ప్రదేశమైన వెంద్రుకలు తీసివేసి పట్టించవలెను. దినమునకు రెండు పర్యాయములు పట్టించవలెను రెండవ పర్యాయము పట్టించునపుడు మొదట పట్టించినది నిశ్శేషముగ తుడిచివేసి మరీ పట్టించవలెను.

ముందుగ వేపనూనెను కాగనిచ్చి, దింపి, కర్పూరము అందులో వేసి మూతపెట్టి కొంతసేపు వుంచిన కర్పూరము నూనెలో కరిగిపోవును.

వేదాల్లో దేవతలు-౧౧

అగ్ని

శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి

వైదికార్యులకు "అగ్ని" అత్యంతప్రధానదైవతము. భూ, అంతరిక్ష, ద్యులోకాలన్నింటిలోను అగ్నిప్రతినిధి ఉన్నాడు సమస్తదేవతలు అగ్నియొక్క పరిణామాలేనని ప్రాచీనవాద మున్నది. అగ్ని మూడువిధాలు (1.95.3, 4.1.7) ఇతని మూడు శిరస్సులు (1.146.1), మూడు స్థానాలు నాలుకలు దేహాలు (3.20.2), మూడునివాసాలు (8.39.8), మూడు ఇంధనములు (3 2 9) వీనిలోనుంచే గార్హపత్య, ఆవహనీయ, దక్షిణాగ్ను లుద్భవించినవేమోనని సంశయము కలుగుతున్నది. భూలోకమందలి అగ్నికి అంతరిక్షమున ఇంద్రుడో వాయువో, ద్యులోకమున సూర్యుడు ప్రతినిధులు. (8.18 9, 1. 164.44).

గృత్సమదాది వసిష్ఠాంతందాకా ఉన్న మండలాలలోను, కొంతవరకు ప్రథమదశమాలలోను మొదటి సూక్తాలు అగ్నినిర్దేశకాలు.

ఘృతపృష్ఠ, ఘృతప్రతీక, సుజిహ్వ, ఘృతకేశ, శోచిష్కేశ, హరికేశ, హరిశ్మశ్రు, తపుర్జంభ, హిరణ్యదంత, అయోదంష్ట్ర, తపుర్మూర్ధ, సప్తజిహ్వ, ఘృతచక్షు, చతురక్ష, సహస్రాక్ష, సహస్రముష్కాది శబ్దములతో నితనిని పిలిచినారు. ఈశబ్దాల నొక్కసారి సరిగా పరిశీలిస్తే బ్రహ్మాండమైన అగ్నిజ్వాల బహుజనపరివేష్టితమై, కన్నులపండువుగా ఉండి, భావనావీథి నేవిధంగా కవితాదృక్కుతో మార్చిందీ చక్కగా తెలుస్తుంది.

వృషభ, వత్స, అశ్వ, శకుంత, శ్యేన, హంస, సర్ప, సూర్య, రథ, ధనాదులతో నితనిని పోల్చినారు. తీక్ష్ణదంతాలతో వనాలను భక్షిస్తాడు. జిహ్వతో వాటికి కృష్ణవర్త్మ తెప్పిస్తాడు. దేవతల కితడే నోరు, నాలికజ్వాలలే చెంచాలలాగా పనిచేస్తవి. సోమక్షతకూడా ఇతని కున్నది. సోమగోపుడుకూడాను.

ధూమకేతు, చిత్రభాను, చిత్రశోచి, శుక్రశోచి, పావకశోచి, శుచివర్ణ, హిరణ్యరూపాద్యభిధేయుడు. సూర్యోషస్సులతోను, వర్షమేఘజనిత విద్యుత్తులతోను ఇతనిని పోల్చినారు. తమోద్వారాలను తెరచే ఈ ఉషర్బుధునిమార్గం చీకటిమయం. సముద్రంలో కల్లోలంచేసే అలలమాదిరి వీతని జ్వాలలు. గర్జనవంటి శబ్దము. ఇతనికి ఆటంకం కలిగించటం కష్టము.

ఘృతపృష్ఠాలైన అనుషాశ్వాలితని విద్యుద్రథాన్ని లాగుతవి. ఇంద్ర, మిత్ర, వరుణులను యజ్ఞమువద్దకు తీసికొని వస్తాడు. ద్యావాపృథివీలు, అసురుడు (అంటే వరుణుడు) త్వష్ట, ఉదకాలు, ఉషస్సులు, ఇంద్రావిష్ణువులు, ఇళాదులితని జన్మింపచేశారు కాని దేవతలందరకు ఇతడే తండ్రి. అరణులనుంచి పుట్టగానే తన తలిదండ్రులను మ్రింగేస్తాడు తల్లి ఇతనికి పాలివ్వలేదు. దశకన్యకలు, అంటే వ్రేళ్ళు, ఇతని తల్లులు. అందుకనే సహసఃసూనుడైనాడు. నిత్యయౌవనుడు. కాని అందరకన్నా పెద్దవాడు. ప్రథమయజ్ఞానికి నేత. ఓషధిగర్భుడు, ఓషధులు.

[6 వ పేజీ చూడుడు]

కర్ణాటక కవిత్రయము - నన్నయ భట్టుగారు

కథలు - గాథలు ★ శ్రీ దిగవల్లి వేంకటశివరావు

కన్నడ కవిత్రయ మని ప్రఖ్యాతి గాంచిన ఆదిపంపకవి, పొన్నకవి, రన్నకవి, మన నన్నయభట్టుగారికి చాలా పూర్వులు, క్రీస్తుశకం పదవశతాబ్దంలో నున్నవారు. పంపకవి వేంగీదేశంనుంచి కర్ణాటకమునకు వచ్చిన ఒక ఆంధ్ర బ్రాహ్మణుని కొడుకు. ఈకవి క్రీస్తుశకం 902 లో జన్మించినాడు. పంపనితండ్రి వైదికమతాన్ని వదిలి జైనమతం స్వీకరించినాడు. పంపకవి అరికేసరి అనే పశ్చిమచళుక్యరాజాదగ్గిర మంత్రిగానూ, ఆస్థానకవిగానూ వుండేవాడు. ఈరాజు రాష్ట్రకూటులకు సామంతుడు. లక్ష్మేశ్వర మని నామాంతరముగల పులిగెరె, అరికేసరి రాజధాని. పంపకవి ముప్పై సంవత్సరాల ప్రాయంలో క్రీ. శ. 941 లో 'ఆదిపురాణము' అనే పేరుతో ప్రథమ జైన తీర్థంకరుని చరిత్రను, విక్రమార్జునవిజయము అని నామాంతరముగల పంపభారతమును కన్నడంలో రచించినాడు.

వ్యాసకృతమైన మహాభారత కథకూ పంపకవి రచించిన భారతకథకూ కొన్ని తేడాలు వున్నాయి.

1. ఈయన భారతంలో ద్రౌపది పంచపాండవులందరికీ భార్యకాదు. అర్జునుడు ఒక్కడికే భార్య.
2. అర్జునుడే పంపభారతానికి కథానాయకుడు. తుదకు హస్తినాపురంలో అర్జునుడికీ సుభద్రకూ పట్టాభిషేకం జరుగుతుంది.
3. భారతము అర్జునుడి పట్టాభిషేకంతోనే అంతమవుతుంది. తరవాతి పర్వాలు వుండవు.
4. తన యేలికయైన అరికేసరియే అర్జునుడని పంపకవి తనకృతిలో వర్ణించాడు.

పంపకవికి సమకాలికుడైన పొన్నకవి, సంస్కృతంలోనూ కన్నడంలోనూ కవిత్వం చెప్పి, ఉభయకవిచక్రవర్తి అనే బిరుదును పొందినాడు. ఈయనతండ్రికూడా వేంగీదేశంనుంచివచ్చిన ఆంధ్రుడే. ఈ కవిని పోషించినరాజు అకాలవర్షుడు అనుపముండని పేరుపడిన రాష్ట్రకూట రాజైన కృష్ణరాజు. ఇతడు క్రీ. శ. 939-968 మధ్య మాన్యఖేటమును పరిపాలించాడు. పొన్నకవి వ్రాసిన కృతులలో పదహారవ తీర్థంకరుని జీవితము శాంతిపురాణము అనేది సుప్రసిద్ధ గ్రంథము. ఇతడు జినాక్షరమాల అనే గ్రంథాన్ని కూడా రచించాడు. కర్ణాటకకవిత్రయంలో మూడవవాడు రన్నకవి. ఇతడు మన తిక్కనసోమయాజి వంటి ప్రతిభాశాలి. క్రీ. శ. 973-997 మధ్య పరిపాలించిన పశ్చిమ చళుక్యరాజైన తైలపుని దగ్గరను, ఆయనతరవాత 997-1008 మధ్య రాజ్యముచేసిన ఆహవమల్లుడనురాజు దగ్గరను ఆస్థానకవిగావుండేవాడు. ఈయన 'అజితపురాణము' అనేపేరుతో రెండవ జైన తీర్థంకరుని జీవితకథను క్రీ. శ. 993 లో కావ్యంగా రచించాడు. భీముడు దుర్యోధనుని గదాయుద్ధములో ఓడించిన కథను "సాహసభీమవిజయము" "గదాయుద్ధము" అని నామాంతరములుగల కృతిగా రచించాడు. ఆకృతిలో తన యేలికయైన ఆహవమల్లుని భీముడుగా చిత్రించాడు.

తెనుగులో శ్రీ వీరేశలింగంపంతులుగారు కవులచరిత్ర రచించిన పద్ధతిలోనే కన్నడంలో శ్రీమాన్ నరసింహాచార్యులవారు "కర్ణాటక కవిచరితె" అనే గ్రంధాన్ని వ్రాశారు. ఈ. పీ. రైస్ అనే దొరగారు ఇంగ్లీషులో కన్నడవాఙ్మయచరిత్రను రచించారు.

కవిత్రయానికి పూర్వులు

ఇప్పటివరకూ కన్నడవాఙ్మయంలో కాలనిర్ణయం చేయడానికి వీలైన గ్రంథాలలో 'కవిరాజమార్గము' అనేదే పురాతనమైనది. క్రీస్తుశకం 814 మొదలు 877 వరకు మాన్యఖేటమును పరిపాలించిన రాష్ట్రకూటరాజైన నృపతుంగుడు దీనిని రచించినట్లు చెపుతారుగాని ఆయన ఆస్థానంలో వుండిన శ్రీవిజయకవికే దీనిగ్రంథకర్త అని ప్రతీతి. ఈ కవిరాజమార్గము, ఒక లక్షణగ్రంథము. సామంతభద్ర, కవి పరమేష్ఠి, పూజ్యపాద, శ్రీవర్ధదేవ, విమలోదయ, నాగార్జున, జయబంధు, దుర్వినీత, శ్రీవిజయ మొదలైన మహాకవుల లక్ష్యలక్షణ గ్రంథాలననుసరించి ఈకవిరాజమార్గమును రచించినట్లు ఆగ్రంథకర్త వ్రాసేవున్నాడు కాబట్టి అంతకుపూర్వము కన్నడభాషలో ఉద్గ్రంథాలున్నట్లు స్పష్టమగుతున్నది.

కన్నడము-తెలుగు

కన్నడమునకూ తెనుగునకూ మొదటినుండీ చాలా దగ్గర సంబంధము వున్నది ఈ రెండు భాషలూ మాట్లాడే దేశాలకూ రాకపోక లుంటూవుండేవి. వీటిని వేరుపరిచే నైసర్గికమైన హద్దులుగాని దుర్గమములైన

[6 వ పేజీ చూడుడు]

ZANDU
BALAMRIT
BEST TONIC
for
Rickety Child

జండు
బాలామృతం
బలహీనమైన బిడ్డలకు
పుష్టియును, బలమును ఆరోగ్యము నిచ్చును.
ధర బుడ్డి 1 కి రు 0-
క్యాటలాగుకావలసినవారు ఈ
వ్రాసి తెప్పించుకొనవ
మదరాసు రాజధాని ఏజంట్ల
దామోదర్ అండ
118 సైనప్పనాయకన్
జండు కంపెనిఔషధము
ట్లయందు జండు ఏజెంట్ల
మా సింహాము
బూట్
వాడ

వామన్
అరె
సరస
రక్తమును
దివ్యౌ
Dr. Gowtam
Kes.
Thakurdwar E

మదనమంజరి మాత్ర
ధాతుక్షీణత, మలబద్ధకం, స్వప్నస్ఖలితము, పీటికి వ్యమైన గుణమును యిచ్చును. వీర్యమును అధికపు, దేహమునకు ఉత్సాహము కలిగించును. డబ్బీ రు. 1
మదనమంజరి ఫార్మసీ, 184 చైనాబజారు, మద్రాసు
తెనాలి:—ధనలక్ష్మి అండు కో.
కాకినాడ:—లక్ష్మీనారాయణ అండ్ కో, మెయిన్‌రోడ్డు.
తణుకు:—బి. సూర్యబ్రహ్మము అండు సన్సు.
నెల్లూరు ఏజంట్లు:—శ్రీ కోదండరామ ట్రేడింగు కో.
కావలి ఏజంట్లు:—ఓరియంటల్ స్టోర్సు.

ప్రకటన
మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహిత వగయిరా గ్రంథములు మావద్దను - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరకును. కేట్లాగు ఉచితము. అడ్రసు:—
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి (M. S. M. Ry.)
తూర్పు గోదావరిజిల్లా.

కుష్టు, బొల్లి వగైరా
మేహపుమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు
గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో,
(రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

దగ్గు, పడిసెము,
గొంతునొప్పి మున్నగు
బాధలను నిర్మూలించి
రొమ్మును, ఊపిరితిత్తులను
కాపాడుటకు
శామా ఆయిల్ దివ్యౌషధము
లక్ష్మీ బ్రాండు.
(రిజిష్టర్డు)
శామా ఆయిల్
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును
అమర్‌చంద్ శోభాచంద్, Facrrs I.M.

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు
మెహతా కంపెనీవారి
సుందరి ఎలిగ్జిర్
SUNDARI ELIXIR
బుతుదోషములకు దివ్యౌషధము. శ్రేష్ఠమైన ఆయుర్వేద, అల్లోపతీమందు దినుసులతో తయారుచేయబడినది. సుప్రసిద్ధ వైద్యులచే వాడబడుచున్నది.
కిమ్మత్తు అందరివద్ద దొరుకును
K. S. Mehta & Co, Madras.
హైదరాబాదు ఏజంట్లు:
పెంట్రలు మెడికలుస్టోర్సు, సికిందరాబాదు.

అగ్ని

(2-వ పేజీ తరువాయి)

యొక్క, వృక్షములయందుకూడా భూమి యొక్క నాభిస్థానమైన అగ్ని జన్మిస్తాడు.

ఆకాశంవలె కూడా ఒకరకమైన అగ్ని. ద్యులోకం సూర్యుని గృహమైనట్లుగా, ఇదకొలన్ని గృహాలట! "పద క్షేమోర్వృమః" ఇతని జన్మదేశము. మాతరిశ్వుడు భూమికి తెచ్చినాడు. అందువలననే ఇతనిని చాలా సార్లు "మానవుల అతిథి" అన్నారు. అస్తమయమైనతర్వాత సూర్యుడు అగ్నిని ప్రవేశించి, మరల ఉత్పన్న మౌతాడని ఐతరేయ బ్రాహ్మణము చెప్పుచున్నది (8 28.9,13). సూర్యునిమీదికి దృష్టి ప్రసరించేలాగా, దేవతాత్వము కోరేవారి మనస్సులు అగ్నిమీదికి పోవు చున్నారు.

భూమ్యులోక జన్మలందుటచే ద్విజన్ముడైనాడు. నిత్యము మనకు కనబడే జ్యోతి యొక జన్మ. రెండవది కేవల మాధ్యాత్మిక విషయము. అగ్నిలో భౌతిక, తదతీత వృత్తులు మనోహరముగ మేళవించినవి. దేవతలుకూడా అగ్నింధనం చేస్తారు. స్థావర జంగమాత్మక ప్రపంచానికంతటికీ గర్భమితడు (1.70.3) మానవ హృదయంలోకూడా అగ్ని ఉన్నది. అంటే ప్రకాశకరమైన అవాచనీయమైన జ్యోతియొకటి ఉంటుంది. కానికే,

"అస్మద్ధృకో ఘూ రిజన్మావిచష్టే" (10.5 1) అని వచించినారు.

అగ్నికి ఇద్దరన్నలున్నారు. వారే ఇంద్ర (వాయు) సూర్యులు. బహుభ్రాతృత్వం కూడా కనబడుతున్నది. వరుణుడు "సహితి మతిర్భ్రాతయే" (4 1 2) మిత్రావరుణులు ఇతడు ఒకరుగానే వ్యవహరించబడ్డారు (2.1 4, 3.5 4, 7.12 3) జాయమానుడైన అగ్ని వరుణుడు, సమిద్ధమానుడైన అగ్ని మిత్రుడు (5.3.1) ఇంద్ర, సవితృ పూషాలు కూడా పొందుతాడు (అ. వే. 13 3 13) ఇంద్ర, విష్ణు, బ్రహ్మ, బ్రహ్మణస్పతి, వరుణ, మిత్ర, అర్యమ, అంశ, త్వష్ట, రుద్ర, మరుత్, వాత, పూష, సవితృ, భగాది దేవతలంతా అగ్నే అని (2.1.3-7) అన్నారు. రకరకాల రూపాలు ధరించిన ఇతనిలో సర్వదేవతలు లీనమగుచున్నారు. మానవులకు అతిథియైన అగ్ని, గృహపతి స్థానాను. గృహాల నెప్పుడూ వదలిపెట్టడు. విశ్పతి అనికూడా ఇతన్ని పిలిచినారు. అందువలననే ఇతడు మానవులందరికీ బంధువు, స్నేహితుడున్నూ. పితా, భ్రాతా, పుత్ర, మాతా, అనిన్ని వ్యవహరించారితనిని.

అంగిరసులకు అగ్నితో అతి ప్రాచీన కాలంనుంచీ పరిచయమున్నది. తర్వాత వారు భృగువులు, వసిష్ఠులు మొదలైనవారు. స్వర్గశిఖరానికి మార్గమే అగ్ని అని తైత్తిరీయ బ్రాహ్మణము (2.4 1.6) చెప్పుచున్నది. ఋషి; పురోహితుడు నైన అగ్ని అంగిరసుల వంశములో నివాడు; ప్రథమఋషి కూడాను. (1 3 1.1;3, 66,10) "అసుర్యోపశ్చితాం" (3.3 4) అన్నారు. సర్వజ్ఞుడు, విశ్వవిత్, విశ్వవేదసుడు; కవి, కవిక్రతుడు, జాతవేదుడు-బుద్ధిని నశీకిషాడు, 'పుక్రస్య వచసోమనోతా?' 'ప్రథమోమనోతా స్వధీనః.' [illegible] ప్రాచీనవాడు.

పాపమును పోగొట్టి అదితియందు పాపరహితునిగా చూపెట్టుతాడు. (4 12 4; 7.93.7) వరుణాని కోపాన్ని నివారింపస్తాడు (4 1 4) తలిదండ్రులు లాలించిన పాపమునుంచికూడా ముక్తి మాపుతాడు. (అ. వే. 5.30 4) మిత్ర, వరుణాది సమస్త దేవతలు అగ్నిని సేవిస్తారు. ఇతడు సహస్ర ముష్కుడు. ద్యావాపృథివిలను సృష్టించినాడు. [illegible] రేతస్సు అమర్త్యత్వాన్ని ఇచ్చి, దానిని రక్షించి, పోషిస్తాడు. (1.31.7; 7 7 4; 7.4 6) వైశ్వానర, తనూనపాత్, నరాశంస అని అగ్నిభేదాలు కూడా కనబడుతున్నవి నరాశంసకు ముఖ్యంశే ప్రీతి (1.13.3; 5 5.2; 1.142 3) నారాశంసకు గృహస్పతికీ కొన్నిచోట్ల (10.182.2; 1.18 9) భేదము [illegible] కనబడుతున్నది. [illegible] అగ్ని [illegible]. [illegible] ఇతనికి [illegible] ఉన్నారు. (3 4 8) [illegible] చేసికొంటాడు. (3.16 6) [illegible] ఉన్నది (3 2.11 ఋతాని [illegible], రక్షకుడు [illegible]:

"[illegible] ఋతస్యగోపా [illegible]" (10 8 5)

అని వచించినారు. [illegible] అగ్ని [illegible] అనేకులు [illegible]. [illegible] అగ్ని [illegible] నిలబడుతాడు. [illegible] అగ్ని అంటే మాయా [illegible] అని స్వీకరించనూ వచ్చును.

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

నుకుంటా. [illegible] మనసు [illegible]; [illegible] ఐహికం వదలగా, యిప్పుడున్నూ ఆసర [illegible]తే నమ్ముకుని అతను నాభూమయ్యకి అన్నగా రని నిశ్చయించుకున్నాను."

అప్పటికీ మాట్లాడలేకపోయింది నారమ్మ.

"కనక "నీకు అత్తవరస అయిన గోవిందమ్మ క్షణం కిందటే చచ్చిపోయిం"దని చెప్పు అతనితో. ఈగోవిందమ్మ నీకుపాలిచ్చి పెంచుకున్న తల్లి అని కూడా చెప్పు"

అవ్యవధానంగా "ఇలాంటి కొడుకులు నీకెంతమంది దయిచారో?" అనెయ్యాపోయింది నారమ్మ; కాని తిమ్మన్నతో ఆలోచించకుండా తొందరపడ్డం మంచిదికాదని పస్తాయించింది, మొదట.

అయినా, వృక్రోషం నిగ్రహించుకోలేక "వాళ్ళ కొడుకు ప్రాణాలు పుచ్చుకుంటావంటే? ఇంతా కష్టపెట్టి నాబతుకు కూడా నవ్వులపాలు చేస్తావంటే?" అంటూ నిలవతీసింది, చివరికి.

నారమ్మ ధోరణి గుర్తించి, ఇక అక్కడ వుండడం మంచిది కాదని గ్రహించింది గోవిందమ్మ.

ఏమీ చెయ్యనక్కర్లేదు, తనని సంబోధిస్తూ గట్టిగా మాట్లాడితే చాలు, తన బతుకు జగ్గంపాడు కావడానికి.

అంతరాత్రివేళ తా నొక తార్పుడుకత్తె యింటో వున్నట్టు వూరందరికీ తెలిస్తే, యిక వ్యభిచరిస్తే పోకట్, మడికట్టుకుంటే పోకటీనా?

ఇలా ఆలోచించుకుని, గోవిందమ్మ "నేనిక వుండలేను. తిమ్మన్న, నిన్న నొక పాపం తెచ్చి నాయింటో దాచుకున్నాడు. ఒక్క క్షణం అయినా నాయింటో వుండడానికి వీలులేదది. కాబట్టి నీ తిమ్మన్నకి తిట్టినవని నన్ను కనికరించి, నవ్వు నాకు తల్లివయి, వెంటనే వచ్చి ఆపటం తీసుకెళ్లి అతని కందచెయ్యి" అంది.

ఒక నిమిషంగా నారమ్మ కటికికుండెలు కరిగాయి.

మరో నిమిషంగా, మళ్లీ నొక్క టక్కు చేసి చూద్దామని తోచింది.

దీంతో కోపం సమాళించుకుని "వెర్రి తల్లీ" అంటూ రెక్క పట్టుకోబోయిం దామె; కాని ఆమె కందకుండా తప్పించుకుని, ఆమె పాదాలు ముట్టుకోకుండా వంగి, నేల అంటి కళ్ల కద్దుకుని, మళ్లీ లేవడమూ యిటు తిరగడమూ తెలకుండా రివ్వున వెళ్లిపోయింది గోవిందమ్మ.

అందుకు మళ్లీ నిర్విణ్ణ అయిపోయి, నొక్క క్షణానికి మళ్లీ ప్రకృతిలో పడి, సూచనలు లేకుండా అప్పటికప్పుడు దివాళా కోరయిపోయిన వర్తకుల్లాగ, పక్కగా వున్న గదిమ్మంకేసి వుసూరుమంటూ మాసింది నారమ్మ.

39

వన్నీటికుసారం కురుస్తున్నట్టు విరుస్తున్న వెన్నెలా, మందిగంధం పూస్తున్నట్టు వీస్తున్న పిల్లగాలీ అనుభవిస్తూ వీధిఅరుమ్మీన నంచుని వుంది, అల్లంతమూడాన మాసీ మూడింతో నే గుమ్మా పట్టి, నొక్కవుడాం వేసి "అత్తా" అంటూ నడివీధిలో నే గోవిందమ్మని పొదువుకుంది చూడమ్మ.

అంతకంటేనూ సంబరపడుతూ తాను కూడా ఆమెని పొదువుకుని "ఏం, ఇక్కడ వుంచున్నావేం తల్లీ!" అనడిగింది గోవిందమ్మ.

"మీయింటికి రావాలని వుందత్తా! కాని నాయన యేమంటాడో అనీ, అమ్మ నడగలేకా—"

"నావరహాల మూటే! నాబంగారు కొండే" అంటూ మాట కడ్డంవచ్చి, ముందు, ఆమె శిరస్సు ముద్దుపెట్టుకుంది గోవిందమ్మ.

"ఇటు నాయన యెడల ప్రణయం అంకురించి వృద్ధి చేస్తోంది, అటు తెరలు తెరలుగా సిగ్గు ముంచుకువచ్చి వుక్కిరిబిక్కిరి చేసేస్తోంది. ఇలాగ, యిది, మూర్ఖం కాని, మరోటి కాదు. కనక, తేలిపోయింది, మన పిల్లే" అని నిటవు తెచ్చుకుని, తరవాత "హానీ, నే నడుగుతా నేం?" అనడుగుతూ ఆమె గడ్డం పుణికిం దామె.

"అమకు" అంది చూడమ్మ, యెగిసిపడి, దీటో, గోవిందమ్మ జారుముడి చేతికి చల్లగా తగలగా చకిత అయి, బాగా తాకి చూసి "ఇదేం, స్నాన మాడావేం?" అనడిగిం దామె.

"ఇంటికి వచ్చాటప్పుడే నొక్కన టిరిపించింది. ఎప్పుడూ యెరగను నేనిది. అంచేత, వచ్చీరావడంతో నే సచేలస్నానం—"

"అయితేం, పిల్లక్కచీర గదా, పొకపక్కగా వుంచి—"

"ఎందుకూ? తెల్లవారేటప్పటికి, చాకలి తీర్చిరాదూ?"

"మరి జుట్టు ముడివేసుకున్నావేం?"

"ఇంటికి వెళ్లాక మళ్లీ బాగా తడివొత్తుకుని, సాంబ్రాణిపొగ—"

"నేను వేస్తా, నేం అత్తా?" అని వుబలాటపడింది చూడమ్మ.

"నాకూనా, నువ్వే వేస్తువుగాని" అంటూ చూడమ్మని మరోమాటు గుండెల కదుముకుని "అమ్మ యేం చేస్తోంది?" అనడిగింది గోవిందమ్మ.

"ఇప్పుడే పాలుపితికి దాలిమీద పడేసింది, యిల్లు సద్దుతోంది"

"నాయనో?"

"వెన్నెట్లో మంచం వేయించుకుని పెరట్లో—"

"పిల్లామో?"

"అమ్మకి సాయం—"

"వెళ్లి పధ్నాలుగేళ్లది కనక—బడికి వెళ్లడం మానేసింది కూడానూ కనక్క, నువ్వు మాయింటికి విచ్చేసినా అమ్మకి లోటుండదు కదూ?"

కళ్లల్లో కళ్లు పెట్టి హృదయాంతరాళంలో దాచిపెట్టుకున్న వస్తువును లాగేస్తున్నట్టు మాస్తూ గోవిందమ్మ యిలా అడగ్గా, సిగ్గుపడిపోయింది; గాని, తా నొక్క మాటు వెళ్లివద్దా మని ముచ్చటపడుతున్నట్టు తేల్చగా తీసుకువెళ్లి తన దగ్గిర అట్టే పెట్టేసుకోడానికే గోవిందమ్మ వచ్చివుండడం గ్రహించీ, అందుకు మూలమైన కారణం వూహించుకునీ మురిసిపోయింది చూడమ్మ.

తరవాత, బాహుబంధంలో దేహాల్లాగే వుబలాటంలో మనస్సులు కూడా యేకీభవించగా, నూత్నోత్సాహంతో యిద్దరూ చీడీ లెక్కారు.

వారు ద్వారంలో అడుగు పెట్టాటప్పటికి, అప్పుడే వోళ్లో అడుగు పెడుతున్న చూడమ్మ తల్లి నరసమ్మ "వదినా" అంది పరకాయించి చూస్తూ.

"అవును, నేనే వదినా" అంది గోవిందమ్మ. ఒక్క అంగలో యెదురువచ్చి "దయచెయ్యండి, దయచెయ్యండి" అంటూ చెయ్యి పట్టుకుని, వసారాగుమ్మం దాకా వచ్చాక "మీ చెల్లెమ్మ వచ్చారండీ" అంది నరసమ్మ పెరట్లోకి చూస్తూ.

"మన మే వెడుతున్నాంగదా, అన్నయ్య నెందుకూ శ్రమపెట్టడం?" అనడుగుతూ గోవిందమ్మ ముందు కడుగు వెయ్యడమూ "చెల్లెమ్మా!" అని పిలుస్తూ వుబ్బెత్తుగా లేచి చెంచయ్య యెదురు రావడమూ యేకకాలంలో జరిగిపోయాయి.

తరవాత వచ్చిన దారే పడుతూ "రా అన్నా" అంటూ చెంచయ్య "నిద్రా అన్నయ్యా!" అనడుగుతూ గోవిందమ్మ పెరట్లోకి వెళ్లారు.

చూడమ్మ తుంగచాప తెచ్చి పరిచింది.

"మంచంమీద కూచో అన్నయ్యా" అని గోవిందమ్మ అంటూనే వుండగా చెంచయ్య కూడా చాపమీద కూచున్నాడు.

గోవిందమ్మ, చూడమ్మని తన దగ్గిర కూచోపెట్టుకుంది.

వీధితలుపు వేసేసి, వంటింటి యెదుట ఆగి "గోవిందమ్మత్తయ్య వచ్చారు కసిన్ని పాల చుక్కలు పట్టుకురా చిట్టీ" అని చిన్న కూతురికి కాజ్ఞాపించి వచ్చి "యేం వదినా, యింత రాత్రియాక వచ్చారూ?" అనడుగుతూ మొగుడికి కొంచెం యెడంగా, కిందకూచుంది నరసమ్మ.

"అంతా చెబుతాను గానీ, యిప్పుడు పాలెందుకు వదినా?".

"కసిన్నే కాదూ?"

"ఇప్పుడిప్పుడే కొరుటమ్మ విందులు—"

"కనకనే?"

"అంతే?"

"మీ అన్నయ్య నడగండి"

ఇలా అని "ఇక తరవాయి వంతుమీదే" అన్నట్టు నరసమ్మ, "వదిన యేమిటి అంటుంది?" అన్నట్టు గోవిందమ్మ చెంచయ్యకేసి చూశారు.

చూడమ్మ కూడా చూసింది, వోరచూపులు.

చల్లనిరేళ, వ్యవహారం యింత చక్కగా ముఖస్థం అయినందుకు చాలా ఆనందించాడు చెంచయ్య; కాని, తమ వుద్దేశం స్పష్టపరచవలసిన కారణాలకంటే మనసులోనే వుంచుకోవలసిన పరిస్థితులే—అధికంగానే కాక, బలీయంగా, కూడా వున్నట్టు గుర్తించి సాహసించలేకపోయాడు.

అయినా వూరుకోలేక "మాతాం" అనుకుంటూ నొక్కమాటు తల పంకించుకుని "మీవదిన ముచ్చట దేమిటో, పుచ్చుకో" అన్నాడు, తాపీగా.

"పుచ్చుకుంటా నన్నయ్యా" అంది గోవిందమ్మ అవ్యవధానంగా, చూడమ్మ మీద చెయ్యి వేసి.

చూడమ్మకి శరీరం ఝల్లుమంది.

నరసమ్మ పులుకూ పులుకూ చూసింది భర్తకేసి; కాని, గణపతిరాయడి మాట జ్ఞాపకం వచ్చి మళ్లీ చల్లబడింది.

జంటనే "చిట్టి కింకా పని తెములదు, పంచదార వేసి నువ్వు పట్టుకురా చూడా" అంది నరసమ్మ.

"అమ్మకూన్యా" అనుకుంటూ చూడమ్మ లోపలికి వెళ్లింది.

తరవాత, మెల్లిగా, గోవిందమ్మని సంబోధించి "ఇందాకా చెప్పడం మరిచిపోయాడంట. అయ్యవార్లంగారి నాగులమ్మ పంపు అమ్మకానికి వచ్చింది, పోనివ్వకం డని చాలా గట్టిగా చెప్పాడు రాయుడుబాబు" అన్నాడు చెంచయ్య.

"ఎప్పు డన్నయ్యా?"

"నువ్వు వచ్చేశాక"

"తరవాత చాలా ఆలోచనలు జరిగి వుంటా" యనుకుని "అ దెక్కడిదీ?" అనడిగింది గోవిందమ్మ.

"నిరుడు పుచ్చుకున్న యాకరంసకే కాడిగట్టు".

"ఏమాత్రం?"

"అయిదెకరాల నలభైశెంట్లు. నాలుగువేలు చెబుతున్నా రంట"

"ఇంకేమిటి?" అన్నట్టు చూసింది గోవిందమ్మ.

"ముప్పయ్యయిదు వందలకి పరిష్కారం అవుతుం దన్నాడు బాబు"

ఇప్పుడు తన దగ్గిర యెంత సొమ్ముందో, యెంత బకులు చెయ్యాలో లెక్క చూసుకుని మళ్లీ అలాగే చూసింది గోవిందమ్మ.

"చెంగల్రావు బాగా మొగ్గుతున్నా డంట; కాని "భూమయ్యకి కావాలి, నువ్వడ్డు రాకు" అన్నా డంట బాబు. "సరే సరే" అంటూ తప్పుకున్నా డంట చెంగల్రావు"

"నీ వుద్దేశం?"

"పుచ్చుకోడమే నావుద్దేశం. ఏమంటావా? కాడిగట్టు కావడం అలా వుండగా, నలభై సెంట్ల దిమ్మ, దిమ్మమీద చిన్న పెంకుటిసాలా—"

"పెంకుటిసాల" అని వినపడాటప్పటికి, తిమ్మన్న బత్తాయితోట కథ ఫిలింరీలు లాగ కళ్లయెదుట స్ఫురించి, వొళ్లు ఝల్లు మని, ముచ్చెమటలు పోశాయి గోవిందమ్మకి.

కాని యిదేమీ యెరగని చెంచయ్య "నాలుగు అంటుమామిడిచెట్లూ, మూడు నారింజచెట్లూ, రెండు పనసచెట్లూ, పద్దెనిమిది కొబ్బరిచెట్లూ—మూమ్మరంగా కాస్తున్నాయి కూడా" అని పూర్తిచేశాడు, మాట.

"ఇదివరకే మనకి కొబ్బరిచెట్లే లోటు. నీకు నచ్చితే బజానా యిచ్చెయ్యి" అంది గోవిందమ్మ.

రెండు గళాసులతో, పాళ్లు చేస్తూ చూడమ్మ పాలు తెచ్చింది.

"కసిన్నంటే కసిన్నే తెచ్చావేమే?" అంటూ నరసమ్మ కూతురిచేతిలో గళా సందుకోగా, "కసిన్నంటే యిన్నెందుకు తెచ్చావు చూడా" అంటూ గోవిందమ్మ అగళాసు పుచ్చుకుంది.

"పరాగాలకే, ముందు పాలు పుచ్చుకోవమ్మా" అన్నాడు చెంచయ్య.

వేళ్లు మార్చిమార్చి గళాసు పట్టుకుంటూనూ, మధ్యమధ్య వూదుకుంటూనూ గోవిందమ్మ పాలు పుచ్చుకుంది.

తరవాత, వేళ్లమీద, చూడమ్మ నీళ్లు బొయ్యగా, ఆవేళ్లతో పెదిమలున్నూ తుడుచుకుని "అన్నయ్యా" అం దామె.

"వదినా" అనిన్నీ పిలిచింది.

పిలిచిందే కాని, "పాలు తెప్పించి యివ్వడం పిల్ల నిస్తామని తాంబూలాలివ్వడమే. వేరే అడిగే అక్కర్లేదు" అనుకుం దామె.

"ఏం, చెల్లెమ్మా?" అన్నాడు చెంచయ్య.

"చెప్పండి వదినా" అంది నరసమ్మ కూడా

అన్నారే కాని "చెప్పనే అక్కర్లేదు, తేలిపోయింది" అనుకున్నారు దంపతులు కూడా.

అయితే, యీగుటకలు మింగడం పెద్దలకు కమ్మగానే వుంది; గాని, చూడమ్మ బిటబిటలాడిపోయింది.

"ఈవృత్తి మాటలతోటే అర్ధరాత్రయిపోతే, యింకా, యీవీధివంచి ఆవీధికి వెళ్లాలి, సాంబ్రాణిపొగ వేసి అత్తయ్య జుట్టు ఆర్పాలి, భూమయ్య బావ కబుర్లు—"

ఇలా అనుకుని అదుర్దాపడుతూ అదుర్దాపడుతూనే, ముచ్చటపడుతూ ముచ్చటపడుతూనే, చివరికి, సిగ్గుపడిపోయిం దామె.

తాను కూడా, చూడమ్మకి పెళ్లిచూపు కలిగించి అది భూమయ్య మీదికి మళ్లిద్దా మని ఆత్రపడుతోంది కనక, అప్పటికి సాహసించి "నొక్కర్తినీ వుండలేకుండా వున్నాను వదినా! అందుకోసం చూడమ్మని దగ్గిర పెట్టుకుందా మని—" అంటూ మాట నాన్చేసింది గోవిందమ్మ, చెంచయ్యకేసి సంశయదృష్టి పరుపుతూ.

కాని, దీంతో, గులాబీ అత్తరు చిలికినట్టు వాతావరణం అంతా గుమ్-మని పోయింది.

మనస్సు గుబగుబలాడగా, యిటున్న మొగం అటు తిప్పేసుకుంది చూడమ్మ.

గోవిందమ్మ యింతకంటే స్పష్టంగానే అడుగుతుం దని ఆశించింది నరసమ్మ; కాని "అయినా, యిది మాత్రం యేమంత తక్కువా?" అనుకుని "మాయింటో వుంటే నొకటే మీయింటో వుంటే నొకటేనా? అలాగే అట్టే పెట్టుకోండి వదినా" అంది "యింకా చూస్తారేం" అన్నట్టు భర్తకేసి చురుగ్గా చూస్తూ.

దాంతో పోత్సాహి అయి చెంచయ్య "యీమాత్రం భాగ్యానికింత మొగమాటం యెందు కమ్మా తల్లీ?" అంటూ అవ్యవధానంగా అందుకుని "చెరువంత పెరడూ, కోటంత యిల్లూనూ, ఆపైని పాడిపశువు, ఒక్కర్తివీ యేం తంటాలుపడతావు, నాలుగు పనులూ నేర్చుకున్నట్టూ అవుతుంది, నీకు సాయపడ్డట్టూ అవుతుంది. చూడమ్మని దగ్గిర పెట్టుకో" మని అందామనే అనుకున్నాను, రెండుమూడు మాట్లు; కాని-యేమిటో-అశ్రద్ధ అయిపోయింది. ఇంతకీ, నీ కడ్డేమిటి అలాగే తీసుకువెళ్లవమ్మా" అన్నాడు, చెయ్యి చాపి, అప్పుడే కన్యాధార పోస్తున్నట్టు.

మాటమట్టుకే నా ప్రాతికూల్యం కనపడుతుం దేమో అని అనుమానిస్తున్న గోవిందమ్మ, అలా కానందుకు వింతపడి, అనుకూల్యమే కనపడ్డందుకు సంతోషించి, అప్రయత్నంగా చూడమ్మకేసి చూసింది.

తలిదండ్రుల మాటలతో తెరపిమరపుల్లో పడ్డ చూడమ్మ యీచూపులతో సిగ్గుపడిపోయి, యెక్కడి వక్కడ సద్దుబాటు చెయ్యడాని కన్నట్టు, గళాసు లందుకుంటూనే లేచి, పూచలాగ వంటింటోకి పారిపోయింది.

కథలు—గాథలు

(2వ పేజీ తరువాయి)

అడవులూ, కొండలూగాని లేవు. ఈ రెండు భాషల లిపీ ఒకటే. ఒకొక్కప్పుడు ఈ రెండు ప్రాంతాలూ ఒకే రాజుల పరిపాలన కిందగాని రాజబంధువుల కిందగాని వుండేవి. వేంగిదేశాన్ని క్రీస్తుశకములో 7వ శతాబ్దంనుండి 12వ శతాబ్దంవరకూ పాలించిన పూర్వ చాళుక్యులు పశ్చిమచాళుక్యుల వంశంవారే. పూర్వసముద్రతీరాన్ని వున్న తెనుగువారిని గెలిచి వారిచేంతనున్న కన్నడిగలతో చేర్చి తూర్పు చాళుక్యులు వేంగిమండలాన్ని పరిపాలించారు. రాజరాజనరేంద్రుడు క్రీ. శ. 1022 మొదలు 1063 వరకూ రాజ్యంచేసినాడు. ఆయన ఆస్థానకవి, నన్నయభట్టు, ఆంధ్రమహాభారతకృతికర్త.

"జైనమత ప్రాబల్యమునకు ఉనికిపట్టయిన పశ్చిమకర్ణాటమును వదలి వైదికమత సానుభూతిగల చాళుక్యరాజశాఖ వెంబడి వైదిక మతవిద్వేషులగు జైనులతో మతయుద్ధము చేయుటలోను కవిత్వరంగమున గూడ జైనపురాణములకు ప్రతిగా వైదికపురాణములను రచించుటలోను నారాయణభట్టును నన్నపార్యుడును నడుము గట్టినారు" రాజరాజనరేంద్రుడు బహుభాషలలో చాలా భారతములను వినినట్లు నన్నయగారిభారతములోనే వుంది. ఆ భారతాలలో కన్నడంలో ఆదిపంపకవి రచించిన జైనభారతం ఒకటి అని అనడానికి సందేహం లేదు.

నన్నయగారి కన్నడపోకడలు

కావ్యముల కుండవలసిన శబ్దాలంకారాది కావ్యశృంగారమును నన్నయ, రన్నని గ్రంథములనుండి చూసివ్రాసినాడని తోచుచున్నది. రన్నని అజితపురాణములోని రీతులు ఎన్నో నన్నయలో కనబడుతున్నవి అని శ్రీ కురుగంటి నరసింగరావుగారు ప్రమోద సంవత్సర భాద్రపదమాసం మొదలు భారతిలో "కన్నడిగలు తెలుగలు" అనే శీర్షికతో వ్రాసిన ఐదు వ్యాసాలలో వ్రాశారు. అందులో నన్నయభట్టు మొదలు పాలకురికి సోమనాథుని వరకూ తెలుగుకవులు కన్నడకవుల రచనలను చదివి వాటికి మెరుగు పెట్టి తెనుగులో కవిత్వం చెప్పినదానికి దాఖలా లిచ్చారు.

నన్నయభట్టుగారి వద్యాల కన్నడమాతృకలు

వ. సకలభూనరఖేచరాంచితమహా
మాణిక్యగాణిక్యహా
స్తికరత్నోన్నతి చక్రవర్తినిభవం
మున్నంబళికై క్రేంద్రమై
హికపారత్రికభోగముంకుడునినం
మాణిక్యభట్టార్కకాం
తికమంసారె వినేయరాశిగెజయుం
భద్రాం శుభం మంగళం"
పంపని ఆదిపురాణము
ఆశ్వాసం 16 పద్యం 8.

మ. మదమాతంగతురంగకాంచనలస
న్మాణిక్యగాణిక్యసం
పదలో లీనొనె తెచ్చియిచ్చుచుదమె
వ్పక్ గాంచి సేవించిర
యుద గూస్తాచలసేతుశీతనగము
ర్ధ్వోర్వీపతు ల్సంతతా
భ్యుదయుక్ ధర్మజుతెన్న భాస్థితు జగ
త్పూర్ణప్రతాపోదయుల్"
నన్నయ్య మహాభారతం సభాపర్వం.
ఆశ్వా. 1. పద్యం 18.

చ. అలర్దదియు తైపుతపాస
మల్లిగెకంపన పుంశుతిర్పతం
బెలఱువివం గెల్లా గెవతుం
బిగళధ్వనియుం కిల్వకో
గిలెనసవోటి నుణ్పె సెవమా
మరనోర్మొదలల్ల గుణ్ముపు
య్యెలపాపగావరంపుగిటా
లేనె సెదత్తో బసంతమాసదోళ్.
పంపభారతము, ద్వితీయ ఆశ్వాసం, పద్యము 12.

లయగ్రహి;
కమ్మనిలతాంతములకు మ్మెదలు వచ్చుమధు
పమ్ముల సుగీతనినదమ్ము లెసగం జా
తమ్ముల లసత్కిసలయమ్ముల సుగంధిముకు
ళమ్ములను నానుచు ముదమ్మెసగ వాచా
లమ్ములగు కోకిలకులమ్ముల రవమ్ము మధు
రమ్ముగుచు పెరె వనికమ్ము సుమశోభా
రమ్ముగ న శోకనికరమ్ములను జంపక
చయమ్ములను గింశుకవనమ్ములును
నొప్పెన్.
నన్నయభారతం, అరణ్యపర్వము.

మ॥ మొదలొళ్పంతన మూనుపత్తనివసం
బాపాగమాచార్యన
ద్దంకెనం భాస్కరనందనం దినయుగం
శల్యాంభిరం గెద్దొడా
దదినార్ధం దివదర్ధదిందినగదా
యుద్ధం పరిచ్ఛిన్నమిం
తుదినంగళ్ పదినెంటరింప మెరు
దార్పద్రాహవం భారతం"
రన్నని గదాయుద్ధము లేక
సాహసభీమవిజయము. ఆశ్వా 9 ప. 36.

తరలము: పదిదినంబులు భీష్ముడాహవభార
కుండు గురుండు పంచదివసం
బులు కర్ణుడున్ దివసద్వయంబు
దినార్ధమున్, దుచిత తేజుడు శల్యు
డత్యధికోగ్రవీరగదారణం, బదిది
నార్ధము గాగ నిట్లు భయంకరం
బగుచు వృత్తిపోల్॥
నన్నయభారతము. ఆదిపర్వము
ఆశ్వా సం. 1. పద్య. 67.

ప్రజలకు లివర్ బ్రదర్సు
వారి సందేశము
నెం. 2 రు.

ఖరీదు గల—



బట్టలను జాగ్రత్తగా వాడండి

ఈ వృద్ధ జత రోపతుల ధర రూ. 3-8 నుంచి రూ. 12-0 వరకు పెరిగిన విషయము వార్తాపత్రికలద్వారా మనము తెలిసికొంటిమి, గాని తొందరలో బట్టల ధరలు తగ్గేసూచనలు కనబడు చున్నప్పటికిన్నీ, ముఖ్యమైన బట్టల ధరలు యింకాచాల యెక్కువగానే వున్నవి. కనుక యిప్పుడు బట్టలు కొనే విషయములో చాల జాగ్రత్తగా వుండవలసిన అగత్యము కలిగినది. బట్టలు తొందరగా చిరుగుటకు కారణం యేమంటే, బట్టలను పూర్వపుపద్ధతిగా బండకు వేసి బాదే చాకలివాళ్లకు వెయ్యటం, వాళ్లు బండకువేసి బాది యే ద్రావకంలోనో ముంచటం, ఇప్పుడు ఆ పద్ధతులన్నియు వెంటనే మాని, చాకలివాళ్లు బట్టలను చెడగొట్టకుండా వుండే మార్గము, డబ్బు తక్కువయ్యే మార్గము, అవలంభించేటట్టు చూడాలి.

మొద్దుగా వుండే బట్టలకు



సన్‌లైటు సబ్బుతో బాగా రుద్దినట్లయితే మొద్దుగా వుండే బట్టలపై వుండే మురికి అంతయు పోయి బట్టలు శుభ్రపడును. బట్టలు ఎక్కువ మురికితో నిండివుంటె సబ్బుకూడా ఎక్కువగా మురికి వున్న చోటంతా బాగా రుద్దవలెను.

మీ యొక్క మొద్దు గుడ్డలను బాగా తడపండి, మురికి ఎక్కడ ఎక్కువగా వుండే అక్కడ బాగా సన్‌లైటు సబ్బుతో రుద్దండి. సబ్బు బట్టఅంతటికి అంటనివ్వండి. తరువాత బాగా పిడవండి. ఇదే ముఖ్యంగా వుతికే విధానము. మరీ మురికిగావుండే బట్టలను సబ్బుతోరుద్ది వుతకపెట్టవచ్చును. తరువాత అవసరమైతే నీలిమందు తగిలించవచ్చునుగాని బండకువేసి బాదటంగాని ద్రావకంలోవేసి కాచటంగాని చేయకూడదు.

మృదువైనటువంటిన్నీ, మృదువైన బట్టలకు

ఖరీదు కలిగి నటువంటిన్నీ బట్టలను శుభ్రపరచుటలో మిక్కిలి జాగ్రత్తగా వుండవలెను. ఒక బేసిన్‌నిండా చన్నీళ్లు వుంచి అందులో గుప్పెడు లక్సు వెయ్యండి. బాగా నురుగు వచ్చేటట్లు చేయండి. వుతకవలసిన బట్టను నురుగులో తడిపి తరువాత రెండు మూడుసార్లు పిడవండి. (లక్సు ప్యాకెట్‌మీదవున్న సంగతులు బాగా తెలిసికొనుడు.)

జాగ్రత్తగా బట్టలను వుతికిన డబ్బు ఆదా చేయవచ్చును

బట్టలను శుభ్రపరచుటకు వివరించిన యీ మంచి మార్గములను చాకలివాడు అవలంభించే రాతికివేసి బాదేపద్ధతినీ సరిపోల్చి చూడండి. మంచి సబ్బును సరియైన విధముగా వుపయోగించినయెడల తప్పక డబ్బు ఆదా కాగలదు.

లివర్ బ్రదర్సు — మంచి సబ్బులు తయారుచేయుదురు
సన్‌లైటు • లైఫ్‌బాయి • లక్సు టాయిలెట్ • లక్సు
లైఫ్‌బాయి టాయిలెట్ • విమ్ • మంకీ బ్రాండ్
L.GOM.32-189TL

ఉచితము! ఉచితము!!
ప్రశస్తమైన లివర్ రిస్టువాచీలు స్విడ్జర్లాండులో తయారైనవి.
10 సంవత్సరములు గ్యారంటీ.
రు. 1000 లు పందెము అద్భుత పరిశోధన
మ్యాజిక్ ఉంగరం

ఈ ఉంగరం మ్యాజిక్, మెస్మరిజం వల్ల తయారుచేయబడినది. దీనిని ధరించినవారు ఎటువంటి అసాధ్యకార్యము నైన సునాయాసంగా సాధించగలరు. అది యెటువంటి గండం నుంచైనా తప్పిస్తుంది. దుష్టగ్రహాల బారినుండి తప్పిస్తుంది. విరోధుల్ని సైతం మిత్రులుగా చేస్తుంది. ప్రేమ, వ్యాజ్యం, ఉద్యోగాలలో జయం. పుష్కలంగా ధనాన్ని ఆర్జిస్తారు. వేయేల యిది కేవలం అంగరక్ష.
వెల రు. 1-15-0. ప్యాకింగు, పోస్టేజీలకు రు. 0-13-0 లు అధికం.
రు. 5-0-0 లకు. 3 రు. 18-0-0 లకు. 12
ఈ ఉంగరాన్ని అందరు కొనేటందుకుగాను మా యేజంట్లకు ఒక నిజమైన చేతిగడియారాన్ని ఉచితంగా యివ్వ నిశ్చయించుకుంటిమి. ఈ గడియారం అందంగా నుండును. 10 సంIIలు గ్యారంటీ యివ్వబడును.
ఒకటి లేక రెండు ఉంగరాలు కొనువారికి పోస్టేజీ ఖర్చులు రు. 0-13-0. అధికము. మూడు ఉంగరాలు కొనువారికి పోస్టేజీ ఉచితము.
మా ఏజెంట్లను ప్రోత్సహించుటకుగాను యీ గడియారాన్ని బహుమతిగా యిస్తున్నాము. గ్యారంటీ చేయబడిన కాలంలో నిలిచిపోయినచో ఉచితంగా, మా స్వంత బాధ్యతపైన బాగుచేయించెదము. E (2-85)
EASTERN ARTS ACCADEMY,
A. NO. 233, LAHORE.

బయో-టోన
మీబిడ్డల ఆరోగ్యమునకు
దివ్యమైన బయోకెమికల్ టానిక్. సహజసిద్ధమైన ఎముక పుష్టిని, ఆరోగ్యకరమైన దేహదార్ఢ్యమును చేకూర్చును. ఇది రుచిగానుండును. పిల్లలు దీనిని ఉల్లాసముతో సేవించెదరు. సీసా ఖరీదు రు 2-0-0. తపాలాఛార్జి అదనము. కోరినవారికి పూర్తివివరములు పంపబడును. ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లమున వ్రాయుడు.
ROY & COMPANY.,
Princess Street, Bombay.2.



నవల]

ఆత్మబలి

[శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

40

“భుక్తాయాసంతో నువ్వెందుకూ అన్నయ్యా పడుకో పడుకో” అంటూనే వుంది గోవిందమ్మ; అయినా చిన్నకూతురిచేత కండువా తెప్పించుకుని “యిక్కడే కాదుటమ్మా, నాలుగడుగులు” అంటూ తాను కూడా బయలుదేరాడు చెంచయ్య.

అన్నా చెల్లెలూ వాళ్లో యిలా మాట్లాడుకుంటూ వుండగా, చూడమ్మని గదిలోకి తీసుకువెళ్లి, కుంకుమబొట్టుంచి, అయిదు సువర్ణరేఖపళ్లు చేతిలో కూడా పెట్టి “కనుసన్నల్లో మెలిగి అత్తయ్య దయ సంపాదించుకో అమ్మా” అని మంత్రోపదేశం చేసింది నరసమ్మ, ముంగుర్లు సవరిస్తూ.

ఇదంతా భవిష్యత్తూహించుకుంటూనూ సంబరపడుతూనే చేసింది; కాని అప్పటికప్పుడే హృదయం దేవేసినట్టయి, కళ్లు చెమ్మగిల్లాయామెకి.

పదహారేళ్లు పెంచిన పిల్లని “అత్తయ్య”తో పంపకం, తొలిమాటు కాపరానికి పంపుతున్నట్టే అనిపించిందామెకి; కాని, గొప్పవాడైన భూషయ్య పేరుప్రతిష్ఠలు సంపాదించుకుంటూ వుండడమూ, స్థిరపడుతున్నా అవుతూ వుండడమూ, ఇక్కడ, గోవిందమ్మ, అందచందాలూ ముద్దుముచ్చట్లూ తెలిసిన మనిషి కావడమూ, చూడమ్మ అంటే వల్లమాలిన మమకారం కూడా కనపరుస్తూ వుండడమూ గమనించి, మళ్లీ అంతలో స్థిమితపడిందామె.

తరవాత, మరో అయిదు పళ్లు తెచ్చి గోవిందమ్మ చేతిలో కూడా పెట్టి, చిన్నకూతుర్ని చిక్కం తెమ్మని యిద్దరి చేతుల్లోనూ వున్న పళ్లు పుచ్చుకుని అందులో వుంచి భర్తచేతి కందించింది.

చెంచయ్య బయలుదేరాడు.

“చిట్టిని తీసుకుని నువ్వూ అన్నయ్యా పొద్దున్నే వొకమాటు రండి వదినా” అంటూ, తరవాత గోవిందమ్మ అడుగు వేసింది.

“ఎలా దిద్దుకుంటారో మాయా మర్మమూ యెరగని పిల్ల” అంటూ నరసమ్మ ఆమె ననుసరించింది.

చూడమ్మని వంటింటి గుమ్మందగ్గిరికి లాక్కువెళ్లి “యెక్కడికే?” అనడిగింది చిట్టి.

“గోవిందమ్మత్తయ్యగారియింటికే” అంది చూడమ్మ.

“సరే......అదీ చెప్పాలి కామోసు ....ఎందుకనడుగుతున్నాను”

“అత్తయ్యకి సాయం” అంది చూడమ్మ; కాని “దొంగా, అబద్ధా లాడుతున్నావు. భూషయ్యకి మరోపిల్లని చూడకుండా వుండేటట్టు గోవిందమ్మని మంచిమాట లాడుకోడాని క్కాదూ?” అని యెవరో ముదలకించిన ట్టయి మురిసిపోయింది.

ఆ మురిపెం మొగంమీద మెరిసింది.

అది చూసి ఫలానా అని యేర్పరించుకోలేకా, వూరుకోలేకా “ఎందుకూ సాయం?” అనడిగింది చిట్టి.

“ఒక్కర్తీ వుండలేకుండా వుందంట”

“సింగినాదం కాదూ?”

చూడమ్మ మాట్లాడలేదు.

“ఇన్నాళ్లనుంచీ యెలా వుండగలిగిందమ్మా మరి?”

“ఏమో, నన్నడుగుతా వేమమ్మా మరి?”

ఒక్కమాటు చురచుర చూసి “అయితే, తెల్లవారగానే వస్తావా?” అనడిగింది చిట్టి.

తల అడ్డంగా వూపింది చూడమ్మ.

“పోనీ, భోజనా లయాకేనా—”

మళ్లీ అలాగే తల వూపింది చూడమ్మ.

“మరెప్పుడు వస్తావే? నేనూ వొక్కర్తినీ వుండలేనే.”

ఇంతలో చూడా అని పిలిచింది గోవిందమ్మ.

“బాబోయ్” అంటూ వుడాయించేసింది చూడమ్మ.

తెల్లపోయీ, చిన్నపుచ్చుకునీ, చివరికి చిరాకుపడి ధుమధుమలాడుతూనూ తల్లి దగ్గిరికి వెళ్లింది చిట్టి.

తలుపు తీసి ముందు చెంచయ్యా, మనస్సొక తొందర పెడుతున్నా విధిలేక మెల్లిగా అడుగులు వేస్తూ తరవాత చూడమ్మా, చెయ్యీ చెయ్యీ పట్టుకుని ఆమె వెనక వియ్యపురాలితనం అనుభవిస్తూ వదినా మరదళ్లూ, తల్లి పమిటకొంగు పట్టుకుని బిక్కుబిక్కు మంటూ అందరికీ వెనక చిట్టీ వరాసగా గడప దాటి మెల్లిగా చీడీలు దిగారు.

“ఇక ను వ్వుండు వదినా” అంది గోవిందమ్మ; కాని నరసమ్మ వుండలేకపోయింది.

అది గుర్తించి నాలుగిళ్లు దాటాక గోవిందమ్మే నిలిచిపోయింది.

చేసేది లేక అప్పుడు తాను కూడా నిలిచిపోయి “వదినా, మరి సెలవు...... చూడమ్మ మీపిల్ల గాని మాపిల్ల కాదు సుమండీ” అని మరి మాట్లాడలేకపోయింది నరసమ్మ.

“నువ్వింతగా చెప్పాలా వదినా? ఆ మంచి చెడ్డలు నావిమాత్రం కావూ?” అనడిగింది గోవిందమ్మ, బుజంమీద చెయ్యివేసి.

“అమ్మా!......భద్రం” అంది నరసమ్మ, చూడమ్మకేసి చూస్తూ, గద్గదికతో.

“అమ్మ పిలుస్తోందే” అంది గోవిందమ్మ.

చూడమ్మ వచ్చి తల్లి దగ్గిర నుంచుంది.

అతికష్టంమీద మాట తెచ్చుకుని “యేమరిపాటు లేకుండా అత్తయ్యని సేవించుకో” అంది నరసమ్మ.

“అలాగే” అంది చూడమ్మ, దానంతట అదే మొగం వంగిపోగా సన్న యెలుగుతో.

పదడుగులు ముందున్న చెంచయ్య “యిక నువ్వు వెనక్కి పద” అన్నాడు భార్యతో.

నరసమ్మ కదలలేకపోయింది.

బదులూ చెప్పలేకపోయింది.

కళ్లనిండా చూడలేకపోయింది.

వెన్నెలతో నిండిపోయి ఆమె కళ్లు తరంగితా లయిపోయాయి.

అది స్ఫురించి “వెళ్లమరి. నువ్వున్నంతసేపూ మా కడుపు పడదు. భూషయ్య వొకటీ చూడమ్మ వొకటీ కాదు నాకు. చూస్తావుగా? రెండు పీఘులేగా మస్సి యెవంకి?” అంటూ రెక్కపట్టుకుని నరసమ్మని వెనక్కి మళ్లించింది గోవిందమ్మ.

తరవాత, అత్తా కోడళ్లిద్దరూ తిరిగితిరిగి చూస్తూ వెళ్లి, చెంచయ్యని కలుసుకున్నారు.

నిట్టూర్పు విడుస్తూ ముడుచుకుపోతున్నట్టయిపోయింది నరసమ్మ.

చూస్తుండగా, చెంచయ్య అత్తాకోడళ్లూ సందుమళ్లారు.

అప్పుడు కదిలింది నరసమ్మ, వుసూరు, మంటూ.

“అక్కయ్యనెందుకే పంపుతున్నావూ?” అని చిన్నకూతు రెంత అడుగుతున్నా బదులు చెప్పలేక, పైపెచ్చు, దానివల్ల మరింత బెంబేలుపడిపోయి, కళ్లొత్తుకుంటూ వెనక్కి వెళ్లి, యిటే చూస్తూ చివరిచీడీమీద చతికిలబడి, అవశ అయి, కళ్లుమూసుకుని అరుక్కి చేరబడిపోయిందామె.

41

అక్కడ, చెంచయ్య, ఆకథా యీకథా చెబుతూ మామూలుగానే నడిచాడు. పళ్ల చిక్కం వొక చివరగా వుంచి కవాచీ బల్లమీద యథాపూర్వంగానే కూచున్నాడు. ఒక్క నిమిషం సంసారం గొడవలు కూడా బాగానే మాట్లాడాడు; కాని “మరి వెడతా” నంటూ లేచి నుంచున్నాక మాత్రం నరసమ్మ లాగే యిదయిపోయాడు, వొక్క క్షణం.

చదువుకి చదువు, తెలివికి తెలివి, చాకచక్యానికి చాకచక్యం, భయభక్తులకు భయభక్తులు, సాయానికి సాయం—చూడమ్మ, అందివచ్చిన కొడుకు లా వుం దతనికి.

ఒక్క పొలంలో పని వచ్చినప్పుడే అతనికి మొగసంతానం లేని లోటు కనపడుతుంది.

ఆపొలంపను లయినా, యింట్లో జరగవలసిన వన్నీ చూడమ్మ చేతిమీదుగానే జరుగుతూ వుంటాయి.

ఆయింటోకల్లా చూడమ్మ చేస్తే వచ్చే రుచి, కాఫీకి, మరెవరు చేసినా రాదు.

చూడమ్మ యివ్వనిదాడు, అతనికి, కాఫీ పుచ్చుకున్నట్టే వుండదు.

వయసు వచ్చాక, చెంచయ్యకి భోజనం వడ్డించడం కూడా, చూడమ్మ పనే అయిపోయింది.

ఒకమాటు రాజమహేంద్రవరం వెళ్లినప్పుడు “నాయనకి పెరుగు తోడుపెట్టడాని క్కావా” లని తల్లితో కోరి యించక్కని పింగాణీకప్పులు కొనుక్కువచ్చింది చూడమ్మ.

నాటిలో తోడు పెట్టని పెరుగు వడ్డించడం తటస్థపడితే, ఎంత విూగడతో కలిపి వడ్డించినా అది కొన్న పెరుగు లాగే వుంటుం దతనికి.

చూడమ్మ గజేంద్రమోక్షం పాడుతూ వుంటే వింటూ వింటూనే చల్లగా నిద్రపోతా డతను.

ఇలాగ అనేకవిధాల మమత పెరిగిపోయిన పెద్దపిల్లని విడిచి వుండడం అనేటప్పటికి, అతనికీ గుండె కలుక్కుమంది.

కూతురికి పెళ్లి అయాక గాని యేతండ్రికీ యిలాంటి ఆరాటం యేర్పడకపోవడం నిజమే.

అయితే, చూడమ్మని, యిప్పుడు సాయం పేరు పెట్టి పంపకపోతే, కొడుక్కి చేసుకోమని గోవిందమ్మని మొగమాట పెట్టడానికి వీలవుతుందా అప్పుడు?

బతికి బాగుండి వస్తే భూషయ్య తనకి దొరుకుతాడా అప్పుడు?

కొండల్రావు చెప్పిన సంగతు లలా వుండగా, యిక్కడ, తన చేతిమీదుగానే సాగవుతున్న అయిదెకరాల మాగాణీ, కొనబోయే నాగులమ్మ పంపూ, చక్కని యిల్లూ—తన స్థితికి ఇలాంటి సంబంధం తేగలడా తాను?

అల్లుడూ కొడుకూ కూడా తానే అయి, భూషయ్య, తనకి చేదోడూ వాదోడూ అయి వుండడమూ!

అప్పు డెలా వుంటుందీ తన పనీ?

ఆవొక్క క్షణంలోనూ యివంతా మననానికి రాగా, అప్పటికి ధైర్యం తెచ్చుకుని మెల్లిగా బయలుదేరాడు చెంచయ్య.

తండ్రి వాలకం చూసి చూడమ్మ కూడా బొమ్మ అయిపోయింది; కాని ఆమె గుమ్మంలోనే నిలిచిపోగా, గోవిందమ్మ నడివీధిలోకంటా వెళ్లింది.

వీధిలో కూడా వొక్క క్షణం మౌనంగా వుండిపోయి, తరవాత “అయ్యవార్ల గారి యీనామసంగతి రాయుడుబాబుతో చెప్పేసే యింటికి వెడతా” నంటూ తూర్పుకి తిరిగాడు చెంచయ్య.

“వూరు మాటుమణుగుతోంది గదా?” అనడిగింది గోవిందమ్మ.

[6 వ పేజీ చూడుడు]

హండే అనంతపురంరాజుల చరిత్ర

★ నూరేళ్లనాటి హైదరాబాదు

★ ముసలమ్మబలి

కథలు - గాథలు ★ శ్రీ దిగవల్లి వేంకటశివరావు

1808-1838 మధ్య మనదేశంలో సైనికోద్యోగిగా వుండిన హెచ్. బివాన్ గారు తాను వ్రాసినసంగతులను గురించి ఒక పుస్తకం వ్రాశారు. అందులో అప్పటి హైదరాబాదునుగురించి వర్ణించి అక్కడి స్థితిగతులను వివరించారు. హైదరాబాదు చాలా గొప్ప పట్టణము. దీని జనసంఖ్య చాలా క్రిక్కిరిసి వుంటారు. ఈమహానగరంలో తురకలూ (మహమ్మదీయులు) పఠానులూ హిందువులూ వున్నారుగాని ఇందులో తురకలసంఖ్యే చాలా ఎక్కువ. ఈ హైదరాబాదుతురకలు హిందూదేశంలో వున్నవారిలోకల్లా క్రూరులైన దుండగీండ్లు, అతతాయిలూను. ఈబస్తీలో దెబ్బలాటలూ అల్లరులూ నిత్యకృత్యంగా జరుగుతూవుంటాయి. ఆయుధపాణులు వచ్చి ఆపుచేతప్ప ఆగవు.

ఒకప్పుడీదేశాన్ని తాము పరిపాలించామనిన్నీ, ఈతెల్లవారు తమర్ని తోసిరాజన్నారనిన్నీ ఈతురకలు మరిచిపోలేదు. వాళ్లు తమ ద్వేషభావాన్ని పైకి చూపకుండా లోలోపలనే అణుచుకోవలసివచ్చినందువల్ల అది తగ్గడానికి బదులు అతితీవ్రంగా వృద్ధి అవుతూవుంది. తగినరక్షణలేకుండా తెల్లవా రెవ్వరూ ఆబస్తీలోనుంచి పోవడానికి సాహసించరు. ఒకవేళ ఎవరైనా అలా పోవడానికి ధైర్యంచేస్తే వాళ్లు అవమానం పొందకుండాను బహుళ దెబ్బలు తినకుండాను తప్పించుకోలేరు. ఇంగ్లీషు బాటసారులను వాళ్లు తిట్టేతిట్లు నోట వచించరానివి.

హైదరాబాదులో ప్రజల నీతినియమాలు ఎంతమాత్రమూ బాగాలేవు. పుంమైథునము మొదలైన అసహజ దుష్ప్రవర్తనలు చాలా ఎక్కువగా వుండి సర్వసామాన్యంగా ప్రజల సంభాషణలలో బహిరంగంగా వినవస్తూ వుంటాయి. ఇంగ్లీషుసైనికదళాలు గనక లేకపోతే హైదరాబాదులోని ధనవంతులైన గొప్పవారూ వర్తకులూ షాహుకారులూ ఒక్కరైనా క్షేమంగా బ్రతకలేరు. సగము ఆకలితో పీనుగులవెంట తిరిగే అతతాయిమూకలు ఈసైనికదళాలు లేకపోతే బస్తీని దోచుకుంటూ రనడానికి సందేహమేమీ లేదు.

హైదరాబాదులో వాణిజ్యపరిశ్రమలు చాలా తక్కువ. కిన్కాబులనే జలతారు బుటేదారీపనిచేసిన పట్టుబట్టలూ, తలపాగాలు, చిల్లరనగలు తయారుచేయడమే అక్కడి ప్రధానవృత్తులు. దేశప్రజ లుపయోగించే వుప్పినూలుబట్టలు చాలావరకూ యూరోపాదేశంనుంచిన్నీ మచిలీబందరునుంచీ నరసాపురందగ్గిర మడపాలెమునుంచి ఇంజరం మొదలైన ప్రదేశాలనుంచీ దిగుమతిచేస్తారు. ఈ కొద్దిపరిశ్రమలూ హిందువులచేతుల లోనే వున్నాయి.

హైదరాబాదులోను నిజాముగారి కొలువులో స్త్రీసైనికదళం ఒకటి వున్నది. వీళ్లు ఇంగ్లీషుసైనికులలాగనే ఆయుధాలు ధరించి సైనికదుస్తులు ధరించి కవాతు చేస్తూ వుంటారు. వీళ్లు నిజాముగారి రాజభవనంలో జనానాను కాపలా కాస్తూ వుంటారు. నిజాముగారు తన రాజ్యపరిపాలన మంతా తన దివాను ఆయిన చందూలాల్ గారికి ఆయనకింది అధికారులకూ వప్పగించారు. ఈ మంత్రులూ చాలా నిరంకుశులు. ఇంగ్లీషు ప్రభుత్వ ప్రతినిధి అయిన రెసిడెంటు వీళ్లపైన కొంత పెత్తనమును చలాయిస్తున్నాడు. “నిజాముగారు చాలా సుఖలోలుడు. ఈ అవినీతికరమైన బస్తీలోకల్లా నిజాము గారి కుమాళ్లు చాలా అవినీతివర్తనులు.”

సికిందరాబాదు బొలారము ఇంగ్లీషువారి సైన్యాలుండే దండుప్రదేశాలు. ఇక్కడి దళంలో పన్నెండువేల సైనికు లున్నారు. ఇందులో పదవవంతు తెల్లవారు. ఇక్కడి వర్తకులు, షాహుకారులూ అక్కడి దుర్మార్గులవల్ల బాధలేకుండా ఉండేటందుకు ఇంగ్లీషువారిమీదనే ఆధారపడివుంటారు.

హైదరాబాదులో వున్న షాహుకార్లూ, వడ్డీవ్యాపారస్థులూ హిందూదేశంలోని ఇతర ప్రదేశాలలో వున్నవారంత మర్యాదస్థులు కారు. వీరు ఆస్తి తాకట్టు పెట్టుకుని గాని వస్తువులు కుదువ పెట్టుకునిగాని ఋణాలు యిస్తారు. వీళ్లు చాలా ఎక్కువ వడ్డీ పుచ్చుకుంటారు. తాకట్టు ఆస్తి విలువ తగ్గించి, ఇంకా ఇతరవిధంగానూ మోసాలు చేస్తారు. ఇంగ్లాండులో వస్తువుల తాకట్టు పెట్టుకుని అప్పు లిచ్చేవారిని మించిపోయినారు వీళ్లు.

హైదరాబాదు చుట్టూవున్న ప్రదేశము ముఖ్యంగా బస్తీకి ఆనుకుని వున్న పెద్ద తటాకం దగ్గర వున్న ప్రదేశాలూ చాలా సుందరంగా వుంటాయి. షికారుకు పోవడానికి చక్కని రాజబాటలు, నిజాముగారి ఉద్యానవనాలు, రెసిడెంటుగారి తోటలు, ఇంగ్లీషు వుద్యోగుల బంగాళాలూ, తోటయిళ్లూ చాలా అందంగా వుంటాయి.

(Thirty years in India or a Soldier's Reminescences of Native and European Life in the Presidencies from 1808-1838. by Major H Bevan.)

“ముసలమ్మ” బలి

ఈగాథలోని ‘ముసలమ్మ’ నిజంగా ఒక ముసలమ్మకాదు. పన్నెండేళ్ల పిల్ల. పేరు ముసలమ్మ. ఒక మహా తటాకం గండి పడి ఆగకపోతే దానికి బలి అయింది. ఇది నిజంగా జరిగిన సంగతే అని ఇప్పటికీ రాయలసీమలో ప్రజలు చెప్పుకుంటారు. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి “ముసలమ్మ మరణం” అనే గ్రంథంలో దీనినే కథావస్తువుగా తీసుకున్నారు.

హండే అనంతపురరాజుల చరిత్ర అనే తెలుగు వచనగ్రంథాన్ని సీ. పీ. బ్రౌను దొరగారు 1853 లో అచ్చువేయించారు. ఆ పుస్తకానికి ఒక ఇంగ్లీషుతర్జుమాకూడా చేసి దానితో కలిపి “Wars of the Rajahs of Anantapur” అనే పేరుతో ప్రకటించారు. అసలు గ్రంథం క్రీ. శ. 1750-1810 మధ్య రచింపబడినదని పీఠికలో వ్రాశారు. ఇందులో అనంతపురం జిల్లాకు సంబంధించినగాథ లనేకం ఉన్నాయి. విజయనగరసామ్రాజ్యకాలంనాటి దేశచరిత్ర ప్రజల ఆచారవ్యవహారాలూ వర్ణించబడినాయి. గ్రంథం అప్పుడు వాడుకలోనుండే తెలుగులో వ్రాయబడి ముసలమ్మ బలి కథతో ప్రారంభమవుతుంది.

హండే అనంతపురం రాజులచరిత్ర

పంపాతీరమందు, విద్యానగరమును బుక్కరాయలవారు యేలుచున్నండగా, అతని ప్రధానియైన చిక్కప్ప వొడెయరు శాలివాహనశకం 1286 అగు క్రోధి సంవత్సరమందు అవిద్యానగరమునకు దక్షిణప్రాంత్యమందు నందేలతాలూకాలో దేవరకొండదగ్గిర కంబుగిరిస్వామికొండలో పుట్టి వస్తూవుండిన పాండునదిని చూచి, దాన్ని దేవరకొండకు అడ్డముకట్టి వొకతటాక నిర్మాణముచేసి, ఆతటాకపు రెండు మరవల రెండు గ్రామములు కట్టించి, తూర్పు మరవను వున్న గ్రామమునకు బుక్కరాయసముద్రమని తమ దొరవారిపేరున్ను, పడమటి మరవను వున్న గ్రామమునకు అనంతసాగరమని తమ కొరసాని పేరున్ను, పెట్టి యీబుక్కరాయసముద్రమునకు దక్షిణం 16 కోసుల మీద యలమంచినాడు తాలూకాలో వరగిరి వెంకటేశ్వరునికొండలో పుట్టి ప్రవహిస్తూవున్న చిత్రావతినదిని చూచి, అచ్చటనున్ను మునుపటివలెనే వొక తటాకమును నిర్మాణము చేయించి, దానికి వుభయపార్శ్వముల రెండు గ్రామములు కట్టించి, తూర్పు మరవను వున్న గ్రామమునకు బుక్కపట్నమనిన్ని పడమటి మరవనువున్న గ్రామమునకు అనంతసాగరమనిన్ని పేర్లు పెట్టి, ఆస్థలమందే అదృశ్యులైపోయెను. (2) మరి కొన్నాళ్లకు బుక్కరాయసముద్రపు చెరువు అనేకముగా నిండి రెండుమరవలు పట్టక, పూర్ణముగా పారుతూవుండెను. అది ఆయగాండ్లున్ను పురజనులున్ను వచ్చి చూస్తూ వుండగా, వారిలో వొకస్త్రీకి ఆవేశము వచ్చి, నేను గంగాభవానిని; నాకు ఆహారము నరబలియిస్తే యిక్కడ నిలుస్తున్నాను, లేకపోయెనా, నిలవనని చెప్పెను. అంతట అక్కడవున్న గ్రామస్థులు, పెద్దమనుష్యులు, బలినిమిత్తమై యోచనచేస్తూ వున్నంతట్లో బుక్కరాయసముద్రములో వున్న బసిరెడ్డికి కడగొట్టు యేడోకోడలు యీడేరని ముసలమ్మ అనే చిన్నదాన్ని గంగాదేవి పూని, నీవు బలిరావలెనని చెప్పెను. ఆమె ఆదేశప్రకారము బలికి సిద్ధమై, పసుపుకుంకుమ పెట్టుకొని, పుతికినచీర కట్టుకుని, నిమ్మపండు చేతపట్టుకొని, యిల్లుబయిలుదేరి, కట్టమీదికివచ్చి, మామయైన బసిరెడ్డి కాళ్లకు మ్రొక్కి పురజనులకు నమస్కారముచేసి, నాకు గంగాభవాని సెలవు అయినది; నేను బలియైపోతానని చెప్పి, రాయభారం తూముకుముప్పది అడుగుల మీద గుమ్మడ (గండి) పడి, అగుమ్మడలోనికిన్ని కట్టలోనికిన్ని నీరు విడిచివుండగా, ఆనీరుగుండా లోనికిపోయి నిలిచినందున, ఆకట్టపైన మన్ను రాయి వేసిరి. కనుక అంతట ఆకట్ట నిలిచెను.

3. ఆమరునాడు, యీబలియై పోయిన ముసలమ్మ ఆగ్రామములో స్త్రీజనంమీద ఆవేశము వచ్చి, శిలారూపముగా తన ప్రతిమను చేసి చెట్టుకింద పెట్టి కొలవండి అని చెప్పినందున, ఆప్రకారమే పెట్టి కొలుస్తూ వున్నారుగాని, దేవాలయములేదు. మరిన్ని ఆగుమ్మడ దగ్గిరవచ్చే పొయ్యే జనులు ముసలమ్మా అని పిలిస్తే ఆమె ఓ అని పలుకుతూ వుండెను. ఇట్లా వుండగా, ఒకనాడురాత్రి గడ్డికి పొయ్యేవారు, అదేప్రకారము పిలిస్తే పలికెను. అది విని, చచ్చినా నీకావరము విడువకపోతివి అని వారు చెప్పినందున, ఆ దినమునుంచి పలికేదిలేదు. ఆముసలమ్మకు అది మొదలుకొని పూజనడుస్తూవున్నది. యీ బుక్కరాయసముద్ర అనంతపురములవంటి గొప్పగ్రామములున్ను యీ చెరువులవంటి గొప్ప చెరువులున్ను యితరస్థలములలో యెక్కడా లేవు. పు (8).

* * *

తర్వాత యీతిద్దప్పనాయునివారు కాళహస్తిసీమలో పాపానాయునిపేట చేరి అక్కడ నాలుగు దినములు ఆసోదాచేసుకొని వక గుర్రాన్ని క్రయానకు తీసుకొని పదిమందిని కొలువునిలుపుకొని దొరతనానకు తగిన యేర్పాటుచేసుకొని అక్కడనుంచి కాళహస్తికిపోయి వూరిబెంపట్టదిగి అచ్చటవున్న దామర్లతిమ్మనాయునివారికి —(పుట 65).

* * *

యీహండేవారి మర్యాదలు: వీరు శివభక్తులు, లింగవంతులు. వీరికి కులదైవమున్ను యిష్టదైవమున్ను అయిన విజాపురంసీమలో వున్న సొన్నలాపురం సిద్ధరామేశ్వరుణ్ని గాని యితర దేవతలను కొలవరు. శివపూజ చేయకగాని గంగపానం చేయరు. మధురాహారముతోగాని మధుమాంసభక్షణ చేయరు. యీడేరిన చిన్నదాన్ని వివాహము చేసుకోరు. కాలప్రమాణం తీరి నష్టము అయితే వీర శైవాచారపద్ధతిగా సమాధి చేస్తున్నారు (పుట 79).

వేదాల్లో దేవతలు-౧౨

అపాంనపాత్

శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి

అపాంనపాత్తంటే ఉదకముల పుత్రుడని అర్థము. శీఘ్రగామి, బాగుగా అలంకరించుకొనేవాడునైన ఇతడు ఉదకముల ముఖ్యగా పోతాడు. స్వకీయమైన మహత్తరమైన శక్తిచేతనే సమస్తమునూ సృష్టించినాడు. వరుణుని “అసురోమహాన్”అని పిలచినారని మనము జ్ఞప్తియం దుంచుకోవాలి. ఇతనిచుట్టూ ఉదకాలు నిలబడి ఉన్నవి. యువకుడైన ఇతనిచుట్టూ యువతులైన ఆనదులు పోతూ ఉంటే ముగ్గురు దేవతాస్త్రీలు ఆహార మివ్వదలచినారు. అందులో అగ్రజారాలి పీయూషాన్ని త్రాగుతాడు. అతని శరీరంమీద మృదుమధురకరాలతో నిమురుతూ, చిరునవ్వు లొలుకుతూ ఆస్త్రీలు చుట్టూ తిరుగుతారు. “తమ స్మేరాః” (2.35.3) అని పాఠము. కాని యువతీయువక సంబంధం చెప్పుతూ, ప్రేమఘట్టం వివరిస్తూ ఉండే సందర్భంలో నవ్వుముఖము లేకుండా వెళ్లుచున్నారంటే సమంజసముగా ఉండకపోవటంచేత “తముస్మేరాః”అని చదువుతేబాగుంటు దని నా అభిప్రాయము. కాకపోతే అపాంనపాతే వరుణుడని, ఉదకాలే అతడు పోషించే “ఋత”మనీ చెప్పికొంటే “తమస్మేరాః”అని చెప్పికొంటే సరిపోతుంది.

ఉదకాల కితడు గర్భం కలుగజేసినాడు. అనభిమ్లాతవర్ణుడై వారికే జన్మించి, శిశువుగా వారి ముద్దు తీరుస్తున్నాడు. ఇచ్చటనే అశ్వం జన్మించినది. ఇదే తర్వాతి రోజుల బడబానలము. ఉదకములమధ్య వృద్ధి పొందుతూ, దేవతాసంబంధమైన తేజస్సుతో ఋతాన్ని ప్రేమిస్తూ, శాశ్వతంగా ప్రకాశిస్తాడు. విద్యుద్వసానుడై ఉదకాల వడిలో కూర్చుంటే, అతని మహత్తరమైన ప్రతిభను, శీఘ్రగాములు, హిరణ్యవర్ణులులైన ఉదకములు వహిస్తూ చుట్టూ ప్రవహించుతవి. హిరణ్యరూపము, హిరణ్యసందృక్, హిరణ్యవర్ణుడు. హిరణ్యవర్ణమైన ఘృతమితని యన్నము, ఘృతనిర్ణిక్తైన అపాంనపాత్ అనిధ్ముడైకూడా ప్రకాశిస్తాడు. అత్యున్నత స్థానంలో ఉండి, ధ్వంసరహితమైన తేజస్సుతో ఉండగా, శీఘ్రగాములైన ఉదకాలు పుత్రునికి ఘృతము నాహారంగా తీసికొని వెళ్లుతూ, తమ వేసాలతో చుట్టూ పరువు లెత్తుతవి. స్వర్ణమయమైన ఇతని ముఖాన్ని యువతులు దీపింప జేయగా, రహస్యంగా పెరుగుతాడు.

మేఘజనితమైన విద్యుత్తే అపాంనపాతని పలువు రెంచెదిని. వైద్యుతాగ్నియైన ఇతని చుట్టూ ఉదకాలు కలవు. యువకుడైన సోమముకూడా ఇలాగే వృద్ధి పొందింది. శ్రీ కృష్ణునికి గోపికలకు గల సంబంధమునకు మూలబీజ మీ ప్రాంతాల్లోనే ఉందని సంశయము కలుగకమానదు. పృశ్నిపుత్రులైన మరుత్తులకు, పర్జన్యునికి, ఈ అపాంనపాతుకు కొంత దగ్గరసంబంధ మున్నట్లు గోచరిస్తుంది.

అపాంనపాత్ సూక్త (2. 35) అంత్యఋక్కులో నితనిని అగ్నిగా సంబోధించినారు. అగ్నినికూడా అపాంనపాత్ గా ఉద్దేశించినారు కూడాను. సవితనుకూడా ఒకసారి (1. 22. 6) అపాంనపాత్తన్నారు. మళ్లీ త్రిత ఆప్త్యతోసంబంధంఉన్నది. త్రితునికి వరుణుడితోను, ఇంద్రునితోను, సూర్యునితోను, పోలిక లున్నవి. కావున అపాంనపాతంటే వైద్యుతాగ్ని అని తేలికగా తేల్చటం కష్టము. కొందరితనిని చంద్రుడన్నారు. మరికొందరు సూర్యుడన్నారు. రానురానీ దేవత మరుగువడిపోయింది. సూర్యవరుణుల సంబంధమాత్రమని కొంచెం గట్టిగా చెప్పవచ్చును.

కవిజీవితం

పండితుడి జీవితంకంటే కవిజీవితం (మొట్ట మొదటే అనండి) లోక విరోధాస్పదంగా వుంటుంది. వీడు యెవ్వడికీ యేవిధమైన అపకారమూ చేయకపోయినా యేవెట్టి ముట్టె పద్యమో వ్రాయడమే అకారణ విరోధాన్ని పుట్టిస్తుంది; క్రమక్రమంగా లోకాదరాన్ని కలిగిస్తుంది గాని ఆభాగ్యంపట్టడానికి కొన్నిదశాబ్దాలు పడుతుంది. అప్పుడేనా యెవడికో నూటికి వొక్కడికి మాత్రమే. యేదో తనలో తాను చెప్పుకుంటూ వూరుకుండామంటే, అలా వుండనివ్వరు. యెవరో మహా ఆప్తులలాగ వచ్చి, యేదీ నీవేదో కవిత్వం చెప్పావట! కాస్త వినిపించమంటారు. వినిపించకపోతే వీడికిగర్వం అంటారు. వినిపిస్తే ఆవిన్నవారిలో కొందరు వూరుకున్నా కొందరు పూర్వపక్షాలకు దిగుతారు. యిదంతా తల్చుకుంటే యిప్పుడు యేలాగో కనపడుతుంది. వయస్సు తక్కువగా వుండి కవిత్వం చెప్పేవాణ్ణి మరీ లోకువగా చూస్తుంది లోకం.

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి.

ఉయ్యాల

తెలుగుభాష వ్యాపకం

ఒకానొక సందర్భమున ఈ కస్తూరి రంగకవి ఢూప్లే మీదను, అతని భార్యమీదను కొన్ని తెలుగుపాటలు చేసెనట. వానిని [ఆనంద] రంగపిళ్లెగారు ఫ్రెంచి భాషను ఢూప్లే గారికి పరివర్తనజేసి చెప్పిరి. ఈ దేశభాష అరవముగ నుండగ ఈకవి అరవదేశమున తెలుగు కవిత్వ మేల చేసెనని ఢూప్లే ప్రశ్నింపగ తెలుగు అయిన యెడల అర్కాటు, మైసూరు, గోల్కొండ ప్రాంతములలో నంతయు అందరు తెలిసికొని ఆనందించగలరనియు, అరవమైన యెడల ఈపుదుచ్చేరి ప్రాంతములలోనే గదా తెలియగలదనియు కవి ప్రత్యుత్తరమిచ్చె. ఆకాలమునకూడ తెలుగునకెంత గొప్ప వ్యాపకము కలిగియుండినదియు ఇందువలన తెలియనగును. మరియు ఈకవి తెలుగుదేశస్థుడు గాడు.

వంగోలు వేంకటరంగయ్య పంతులు.

జాత్యభిమానం

ఈకాలపు సంఘమునందు జాత్యభిమానమనునది అస్వాభావికమును, అమానుషమును, హానికరమును నగు వస్తువై యున్నది. మానవజాతి యనుభవించుచున్న చెడుగులు చాలవర కీ జాత్యభిమానమువలననే కలుగుచున్నవి. ఈ నా యభిప్రాయము నింతకు పూర్వ మనేకసార్లు వెలిబుచ్చియుంటిని. నేడు వివిధజాతులలో ప్రబలియున్న యీ దురభిమానము నెవ్వరును అలవరచుకొనరాదనియు, బుద్ధిమంతులు తమతమ శక్తు లన్నిటిని వినియోగపరచి, దానిని రూపురేఖలు లేకుండ నిర్మూలించవలసిన దనియు, నానిశ్చితాభిప్రాయము. —టాల్‌స్టాయ్

* * *

తంతిపై వివాహం

“నేటినుంచీ నిన్ను నేను నా భార్యగా స్వీకరిస్తున్నాను” అని సార్జెంట్ స్టాన్లీ కుక్ దగ్గరనుంచి తంతి రావడంతోనే మిస్ ఎర్నా బెరూజ్ అనేఆవిడ ఎగిరి గంతేసింది. సార్జెంట్ కుక్కు అమెరికా దేశం సైన్యంతోపాటు ఇంగ్లండులో ఉండి అక్కడనుంచి ఈ తంతివార్త లాస్ ఏంజెల్స్‌కు పంపాడు. బెరూజ్ కన్య వెంటనే తిరిగి సార్జెంటుకు ఇలా తంతి పంపింది. “ఈరోజునుంచీ నిన్ను నేను నా భర్తగా స్వీకరిస్తున్నాను.”

—ఒకవార్త.

ZANDU
BALAMRIT
BEST TONIC
for
Rickety Children

జండు
బాలామృతం
బలహీనమైన బిడ్డలకు పుష్టియును, బలమును ఆరోగ్యము నిచ్చును.
ధర బుడ్డి 1 కి రు 0-12-0
క్యాటలాగుకావలసినవారు ఈక్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.
మదరాసు రాజధాని ఏజంట్లు:—
దామోదర్ అండు కంపెనీ,
113 సైనప్పనాయకన్‌వీధి, మదరాసు.
జండు కంపెనిఔషధములన్నియు, ఎల్లచోట్లయందు జండు ఏజెంట్లవద్దనే దొరుకును.

మా సింహము మార్కు
బూట్ పాలిష్
వాడుడు.

మదనమంజరి మాత్రలు
ధాతుక్షీణత, మలబద్ధకం, స్వప్నస్ఖలితము, వీటికి ఉత్కృష్టమైన గుణమును యిచ్చును. వీర్యమును అధికపరచి, దేహమునకు ఉత్సాహము కలిగించును. డబ్బి రు. 1/-
మదనమంజరి ఫార్మసీ, 184 సైనాబజారు, మద్రాసు.
[illegible]:—ధనలక్ష్మీ అండు కో.
కాకినాడ:—లక్ష్మీనారాయణ అండ్ కో, మెయిన్‌రోడ్డు.
ఏలూరు:—వి. సూర్యబ్రహ్మము అండు సన్సు.
[illegible] ఏజంట్లు:—శ్రీ కోదండరామ ట్రేడింగు కో.
[illegible] ఏజంట్లు:—ఓరియంటల్ స్టోర్సు.

ప్రకటన
మా పేటెంటు ఔషధములు-సమస్త శాస్త్రీయ ఔషధములు, చరక సంహితె వగయిరా గ్రంథములు మావద్దను - మా ఏజంట్లు అందరివద్దను కూడా దొరుకును. కేటలాగు ఉచితము. అడ్రసు:—
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి (M. S. M. Ry.)
తూర్పు గోదావరిజిల్లా.

కుష్టు, బొల్లి వగైరా
మేహపుచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము
పి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

దగ్గు, పడిసెము,
గొంతునొప్పి మున్నగు
బాధలను నిర్మూలించి
రొమ్మును, ఊపిరితిత్తులను
కాపాడుటకు
జామా ఆయిల్ దివ్యౌషధము
లక్ష్మీ బ్రాండు
(రిజిష్టర్డు)
జామా ఆయిల్
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును
అమరచంద్ శోభాచంద్, P. T. Madra

నరములపటుత్వమునకు మేహతాకంపెనీవారి
భాస్కర తైలము
(పై పూతకు)
శరీరములో ఏభాగమునందున్న నొప్పులనైనను నిర్మూలించు దివ్యౌషధము. ధాతుపుష్టికి దీనిని పైపూతకువాడి, మర్దనచేసిన క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చును.
K. S. MEHTA & CO.,
Chemists & Druggists,
234, China Bazar, MADRAS

= మెకసోల (రిజిష్టర్డు) =
ఎంతకాలము నుండి విడిచియున్నను ఒకరోజులో బహిష్టు క్రమముగా యగును. గర్భనిరోధమునకు గ్యారంటీ. పోస్టేజితో సహా రు. 2-8-0 జాబులు అంగ్లమున వ్రాయుడు.
Dr. B. K. BHADURY
SIRAJGANJ, (A. W.) BENGAL.

మెనో గవర్నమెంటురిజిష్టర్డు. ఋతుస్రావం ఏ కారణంవల్ల నిలిచిపోయినా, 6 గం॥ లలోపరిచేస్తుంది. ఖరీదు రు 2/8. వి.పి. 11అ. ఇంగ్లీషులో వ్రాయుడు. విశేషములకు వి.పి.ఓ. అంగీకరించబడును.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. 1)
126/2, Hazra Rd., Kalighat.
స్టాకిస్టులు:—అప్పా అండ్ కో, ఎస్ప్లనేడ్, మద్రాసు.
[illegible] అండ్ సన్సు, 93 సైనాబజారు, మద్రాసు.

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

"పన్నెండయితే గాని రాయడుబాబు నిద్రపోడుగా?"

"అయితే, బజానామాట మరిచిపోకేం?"

"చెబుతా, చెబుతా"

"వాయిదా అక్కర్లేదు మనకి, రేపు కావాలంటే రేపే సుమ్మరించేద్దాం సొమ్ము, దస్తావేజా రాయించెయ్యమను"

"నాకూ అలాగే తోచింది, మరి నువ్వింటోకి వెళ్లు"

ఇలా అంటూనే చెంచయ్య బయలుదేరాడు, మెల్లిగా.

"వదిన్నీ చిట్టినీ తీసుకుని పొద్దున్నే నువ్వోమాటు రావాలి సుమా"

"అలాగే, అలాగే"

"రాయడుబాబునీ, తమ్ముణ్ణీ కాఫీకి యిక్కడికే రమ్మన్నాను, జ్ఞాపకం చెయ్యేం?"

"ఆ"

చెంచయ్య వెళ్లిపోయాడు.

"దీంతో పదిన్నర యకరా లవుతుంది?" అంటూ గోవిందమ్మ లోపల అడుగుపెట్టగా, ఆసంభాషణ వినడంవల్లా, యీమొత్తం తేలడంవల్లా ప్రకృతిలో పడి, భూమయ్య వ్రతం మనస్సులో వుంచుకుని

"ఇక యకరం నరేగా లోటూ?" అనడుసుతూ తలుపు గడియ వేసింది చూడమ్మ.

ఆక్షణంలోనే గడియారం టింగున గంట కొట్టింది.

ఉలిక్కిపడి చూసి "గంటకూడా పదిన్నరే అయిందేవ్?" అంది గోవిందమ్మ.

"అయితే, దానికీ వొకటిన్నరే లోటన్నమాట" అంది చూడమ్మ.

ఇద్దరూ నవ్వుకున్నారు.

అంతలో మళ్లీ గాంభీర్యం వహించి "నెలకి యకరం భూమి రాబడి వాడుకోవాలని అంచనా వేసుకున్నాడు వాయన, ఏం లోటూ?" అనడిగింది గోవిందమ్మ, తల అయిమూలగా పంకించుకుంటూ.

"ఏం వాడుకోకా? చెమట వోడ్చి—"

"రక్తం ధారవోసి—"

"అవునవును. ప్రాణాలకు తెగించి సంపాదించుకున్నది అనుభవించకపోతే యింకెందుకూ?"

"నాకు వచ్చే పెన్షనూ, నాయనకి వచ్చే పెన్షనూ—"

"కొల్లలు కొల్లలు, ఇంకేం? ఇంతవూరుండిగాని వొక్క రామిరెడ్డి—వొక్క జనపరెడ్డి—వొక్క రాయపరెడ్డి — ఈమూడు కుటుంబాలవారేగా వున్నందుకు లక్షణంగా అనుభవిస్తున్నారూ? ఇన్నాళ్లకి, యిప్పుడు, మరో కుటుంబం—"

"మన కుటుంబం—"

"అప్పుడు నేను జ్ఞాపకం వుంటానా అత్తా?" అనడిగింది చూడమ్మ, కళ్లు చికిలించుకుంటూ.

ఇది విని చకిత అయిపోయింది గోవిందమ్మ.

తనకంటే యెంతో చిన్నపిల్ల తన మెట్టుకి పైయెత్తు వెయ్యడం చాలా ఆశ్చర్యం కలిగించింది; కాని ఆ సద్యస్ఫూర్తి గుర్తించి "నాయనకి తగిన పిల్ల" అని సంబరపడిందామె.

అయినా, వెంటనే "నువ్వే అనేకావూ ముందు? ఏం నంగనాచివే మాతల్లీ!" అంటూ బుగ్గలు చిదిమి చేతిలో పెట్టింది.

చూడమ్మ సిగ్గు నటించింది, లోపల కులుక్కుంటూ.

దానిమీద యేమి రాకడ వస్తుందో అని నొక్కక్షణం చూసి "మోతాదు తప్పదు ఒట్టితల్లీ" అని మెచ్చుకుని, ఏమీ జరిగి వుండనట్టు నటిస్తూ "రా, నూతికి వెళ్లి కాళ్లూ చేతులూ కడుక్కుందాం" అంటూ బయలుదేరింది గోవిందమ్మ.

"పద" అంటూ తలుపు తీసి "యెంత బాగుందో వెన్నెల" అని అప్యాయనం కనబరుస్తూ గుమ్మంలో అడుగు పెట్టో పెట్టి "ఓయ్, ఓయ్" అంటూ లేగదూడ మీదికి రాగా కొంచెం బెదిరింది చూడమ్మ.

అది చూసి "తలుపు తీసి పెరట్లో అడుగు పెట్టావో లేదో, అప్పుడే తల్లిని విడిచిపెట్టేసి పుల్లకళ్లు వేసుకుంటూ వచ్చి నీకాళ్లదగ్గర వ్రాలింది, నిన్నుఇతలో పసికట్టేసిందో చూశావా! నాకొడుకుని చూసి నట్లు చూసుకుంటున్నాను. ఇక, దీనిభారం అంతా నీకే" అంటూ వచ్చి—రాసుకుంటూ—కరిచిపట్టి పమిటకొంగు లాగుతూ—బోడితలతో కుమ్ముతూ—చేతికి అందకుండా చూడమ్మ చుట్టూ గంతులు వేస్తున్న దూడని వొడిసిపట్టుకుంది గోవిందమ్మ.

"ఆ, విడిచిపెట్టకు, విడిచిపెట్టకు" అంటూ మెడ పట్టుకుని "ఇలా పాలు పితికేసి, కట్టెయ్యకుండా, అలా మాయింటికి వన్నావు కామోసు నువ్వు, తల్లీ తన్ని తగిలేసి వుంటుందిదీని—"

మాట సగంలో వులిక్కిపడిపోయింది గోవిందమ్మ, యీరెండు దినాల కథా నెమరుకి వచ్చి.

"వెర్రిపిల్ల—వనుకున్నాను, నసాళం అంటబొడిచావు గదే వగలాడీ" అనిన్నీ అనుకుంది.

ఇంతలో "కాకపోయినా, పసికట్టడమే నిజమయితే, నన్నిలా అల్లరిపెడుతుందా యిది?" అనుకుంటూ మాట పూర్తిచేసింది చూడమ్మ, కళ్లు తిప్పుకుంటూ.

"పసమ్మాయి లాడ్డం గాని అల్లరిపెట్టడమూ యేమిటమ్మా అదీ?" అని యెదురడిగింది గోవిందమ్మ, అంతకంటే కళ్లు తిప్పుకుంటూ.

దానిమీద "అవునా? నాతో సయ్యాటలా నీకు? తెన్నెల్లయింది నీతో అడుగునీ, నన్ను మరిచిపోలేదూ నువ్వు?" అంటూ బుంగమూతి పెట్టుకుని దానిమొగంమీద మొగంపెట్టి గునిసింది చూడమ్మ.

"తెన్నెల్లయితే మాత్రం, మనసూ మనసూ కలిశాక—తొమ్మిదేళ్లయింది భూమయ్య బావ వెళ్లి—మొన్నటి ఆషాడానికి. అయితే మాత్రం మరిచిపోతాడా నాతండ్రి? అసలు, మరిచిపోగలడా?"

చూడమ్మ కళ్లు మెరిశాయి.

[illegible] చెమటతో భూమయ్య తనని వొడిసిపట్టుకోడమూ, చెయ్యి గిల్లడమూ, మొగంమీద మొగంపెట్టి "మరదలా, మరిచిపోకేం?" అని కన్నుగీటడమూ జ్ఞాపకం వచ్చి ఆమెకి వొళ్లు గరిపొడిచింది.

అప్పుడే తాను నిలువునా కరిగిపోయి వుండింది కనక "యిప్పుడైతేనా?" అనుకుంది.

దాంతో, యెంతో ముచ్చటయింది.

ఎన్నో విలాసాలు తోచాయి.

ఆస్మృతి యిలా భావన అయేటప్పటికి, అరమూతలుపడ్డ కళ్లకి, తాను భూమయ్య మెడ పెనవేసుకుని వున్నట్టు కనబడిందామెకి.

దీంతో స్పర్శసుఖం అనుభవానికి వచ్చినట్టనిపించింది.

వెంటనే పరిసరాలన్నీ మరిచి, పావురంలాగు బాలిస్తూ అప్రయత్నంగా—పూర్ణశ్వాసతో భూమయ్యే అనే భావనతో లేగని ముద్దుకూడా పెట్టుకుందామె.

అది చూసి మొదట చమత్కృత అయి, తరవాత ఉత్సుక అయి, దాంతో కామోద్రిక్త అయిపోయి, కాని వెలపరించుకునీ యేవగించుకునీ మథనపడిపోయీ అతికష్టంమీద దృష్టి మార్చుకునీ ప్రేమభరాలస అయి, వెంటనే వత్సల అయి, చూడమ్మతో బాటు తానూ తన్మయురాలయిపోయింది, చివరికి గోవిందమ్మ.

42

గోవిందమ్మ చూడమ్మ నడుములు వాల్చాటప్పటికి ఖరాగా పన్నెండయింది.

వసారాకీ రాచవుసిరి చెట్టుకీ మధ్యగా వున్న తెరపిలో వేసుకున్నారు వారు పక్కలు.

గట్లొరుసుకుంటూనూ, కెరటాలు వేసుకుంటూను, వెండి, కరిగి నదిగా ప్రవహిస్తున్నట్టుందా తెరపిలో పండువెన్నెల.

కెరటాలమీది నురగల్లా వున్నాయా పక్కలు.

తెల్లని టిస్యూ కాగితాల్లో వుంచిన బంగరు సలాకల్లా వున్నారు వారా పక్కల మీద.

చూడమ్మ బేసరి, పుష్యమీనక్షత్రం లా మిలమిల్లాడుతోంది.

గోవిందమ్మ గాజులు, ఇంజను ముందు చీలిపోతున్న రెయిలుపట్టాల్లా జిలజిల్లాడుతున్నాయి.

తెరలుతెరలుగా చల్లని గాలి వీస్తూనే వుండినా, గాజుకప్పెల్లా వేడెక్కిపోయి వున్నాయి వారి శిరస్సులు.

"నిద్ర పట్టడం లేదు" అంది గోవిందమ్మ, తల దోర్చుకుంటూ.

"పాడికళ్లు పడిపోయాయి" అంది చూడమ్మ, వొళ్లు విరుచుకుంటూ.

"ఏమిటీ చెయ్యడం?" అని వుపాయం అడిగింది గోవిందమ్మ.

"కళ్లు మూసుకుంటే?" అని సలహా చేసింది చూడమ్మ.

ఇద్దరూ వొక్కమాటే అపని చేశారు; కాని పొటమరించి వుండిన యెర్రకలువ మొగ్గల్లాగ యిద్దరి కళ్లూ మళ్లీ వొక్కమాటే విచ్చాయి.

దీనికి సాయం, యెదురొమ్ముమీది కుంపటిలాగ, నభోమధ్యగతుడై వున్న పూర్ణచంద్రుడు వారి స్నిగ్ధహృదయాలమీద నిప్పులు కక్కాడు.

వెంటనే ఆరెండు హృదయాల్లోనూ ఆరాటం రేగింది.

ఒకరిహృదయం వొకరికి విప్పి చెప్పకుంటే యీబాధ వుండకపోవు నని యిద్దరికీ తెలుసు; కాని సాహసించలేకుండా వున్నారు.

"గోవిందమ్మత్త యేమనుకుంటుందో" అని చూడమ్మకి సందేహమూ "చూడమ్మ యేమనేస్తుందో?" అని గోవిందమ్మ కొందోళనాను.

చెంచయ్య వెళ్లింది మొదలు, గోవిందమ్మ యిప్పటికి పదిమార్లైనా ఆమాట నాలుక చివరికి తెచ్చుకుంది; గాని జంకి పూరుకుంటూ వచ్చింది.

"యీదాలాభంగా అయినా గోవిందమ్మత్త నోట ఆమాట జారగూడదూ?" అని యిరవై మార్లైనా ఆశించింది చూడమ్మ; కాని యెప్పటి కప్పుడే ఆశాభంగం పొందుతూ వచ్చింది.

ఇలాగ, పూర్తిగా వొక్క గడియ గడిచింది.

అయోమయస్థితి అంటే యేమిటో అప్పుడే మొదటిమాటు అనుభవానికి వచ్చింది చూడమ్మకి.

విసుగంటే యేమిటో అప్పుడే పూర్తిగా గుర్తుకి వచ్చింది గోవిందమ్మకి.

దాంతో "పోనీ, మనమే సాహసించేద్దాం" అన్న స్థితికి వచ్చింది చూడమ్మ.

"ఏమయినా సరే" అన్న నిశ్చయానికి వచ్చేసింది గోవిందమ్మ, కూడా.

వెంటనే, వొక్కమాటుగానే యిద్దరూ వొకరికేసి వొకరు తిరుక్కున్నారు; గాని తీరా అభిముఖ్యం యేర్పడాటప్పటికి, అడుగుల్లో అడుగులు వేస్తుంటూ వైముఖ్యం కూడా సిద్ధపడింది.

"లోకువయిపోతానేమో" అని జంకిపోయింది గోవిందమ్మ.

"చులకన అయిపోమూ?" అని భయపడిపోయింది చూడమ్మ.

అయినా, ఆ వేగం నిగ్రహించుకోలేక, కాని "యిలా అని చూతాం" అని ధోరణి మార్చుకుని "ఆక్లాడుతూనే వుండినా యిప్పుడే యిలా వుంది, జ్యేష్ఠమాసంలో యేమయిపోతామో?", అంది మెల్లిగా గోవిందమ్మ" చెవు లొరచేసుకుని.

"ఇలా వచ్చావా? ఊఁహూఁ" అనుకుని "మరి జ్యేష్ఠమాసం దాకా మాట?" అంది చూడమ్మ, నిలవతీసి అడుగుతున్నట్టు చూస్తూ.

ఉలిక్కిపడిపోయింది గోవిందమ్మ.

"నిజమే ఈరాత్రి గడవడం అంటూ వస్తే, తరవాత, జ్యేష్ఠమాసమే కాదు ఆషాఢమాసమూ వెళ్లిపోతుంది" అని గుర్తించుకుందామె.

దీంతో, తన తపన వేరూ, చూడమ్మ మథన వేరూ అని గ్రహించుకుందామె.

"ఆజ్వాల పుట్టకే పోవాలి; గాని పుట్టాక—నిన్న రాత్రి నీపని యేమయిందమ్మా?" అని యెవరో మొదలకించినట్టయింది.

ఏమయిందేమిటి, యేమయినా అయింది.

అదంతా తలుచుకునేటప్పటికి తిమ్మన్న జ్ఞాపకం వచ్చాడు.

అప్పుడే స్నానం చేసి, క్రాపింగు చక్కగా దువ్వుకుని, బట్టలనిండా సెంటు పులుముకుని, నిమ్మకాయలు నిలిచేటట్టు మీసాలు మెలిపెట్టుకుని, బెల్లింపు చూపు చూస్తూనూ ముసిముసినవ్వులు నవ్వుతూనూ వచ్చి తిమ్మన్న యెదట నుంచున్నట్టుకూడా అయిందామెకి, వెంటనే.

దాంతో, దద్దరిల్లిపోయింది గోవిందమ్మ

అలాగే పడుకుని వుంటే తిమ్మన్నమీద చెయ్యి వేస్తానని వొణికిపోయిందామె.

వెంటనే గభీమని లేచి వెళ్లి చూడమ్మ పక్కలో కూచుంది.

అది చూసి చూడమ్మ కూడా లేచి కూచుంది.

"చూడా"

"ఆ"

"ఇంకా నిద్ర రాలేదూ తల్లీ?"

"లేదమ్మా"

మాట్లాడకుండా చూడమ్మని పొదువుకుంది గోవిందమ్మ.

"ఏం, వొణికిపోతున్నా వేమమ్మా?" అనడిగింది చూడమ్మ, కంగారుపడి తాను కూడా పొదువుకుంటూ.

"తల తిరుగుతోందే"

"ఏం?"

"పిండివంటలతో భోంచేశాం. ఇందాకా మాయింటో పాలు పుచ్చుకోకుండా వుండవలసింది"

"పంచదార కలిపే తెచ్చానమ్మా"

"చాలింది కాదేమో?"

"మరిప్పుడు—"

"ఏమీ అక్కర్లేదు, కళ్లుమూసుకు పడుకుంటే అదే పోతుంది కాస్సేపటికి"

చూడమ్మ చోటివ్వగా, గోవిందమ్మ ఆమంచంమీదే పడుకుంది.

గోవిందమ్మ మొగంమీద నీళ్లు చిలకరించి, కొంతసేపు తడిచేత్తో నిమిరి, పమిటకొంగు తడుపుకుని కొంతసేపు దాంతో వొత్తి "ఏం, యిప్పుడెలా వుంది?" అనడిగింది చూడమ్మ, మొగంమీద మొగంపెట్టి.

"తగ్గింది, యిక పడుకో"

"మళ్లీ మొగం తిరిగితే చెప్పేం"

"ఇక భయంలేదు, నామీద చెయ్యివేసి పడుకో తల్లీ!"

అనుకున్నట్టే చూడమ్మ చెయ్యి తామరతూడులా కాక, వేడినీళ్లు నింపిన రబ్బరు గొట్టంలా వుండడం చూసి ఆశ్చర్యమూ పొందింది. ధైర్యమూ పొందింది గోవిందమ్మ.

చూడమ్మ చేతివేళ్లలో తన వేళ్లు గుచ్చుకుని కళ్లుకూడా మూసుకుందామె.

పారిశ్రామిక కేంద్రీకరణే నేటి విషమస్థితికి కారణం

చేనేత పారిశ్రామికుల కడగండ్లు తొలగించుటకు ఒక్కటే మార్గం

నేడు భారత వస్త్రకారులు ఆర్థికంగాను, సాంఘికంగాను చాల హీనస్థితియందున్న విషయము నిర్వివాదాంశము, సర్వజనవిదితము. గత 12 సంవత్సరాల్లో భారత వస్త్రకారులు అనుభవించిన దైన్యస్థితి, ముఖ్యంగా ప్రజానాయకుల దృష్టిని, కొంతవరకు భారత ప్రభుత్వదృష్టిని ఆకర్షించగలిగింది. వీరి ఆర్థికస్థితిని బాగుచేయుటకై ఎవరికి నచ్చినవిధంగా వారు, వారి శక్తికొద్దీ కృషిచేశారు, చేస్తున్నారు. కాని యెన్నదగిన మార్పేమీ కనబడలేదు. ఇంతలో నేటి మహాసంగ్రామం ప్రపంచాన్నంతా చుట్టివేసింది. తత్ఫలితంగా భారతవస్త్ర పారిశ్రామికునిస్థితి మరీ హీనమయింది. గత 12 సంవత్సరాల్లో భారత వస్త్రోత్పత్తివ్యాపారచరిత్రను సింహావలోకనం చేస్తే భారత వస్త్రకారుల దుస్థితికి కేవలం ఆర్థిక పరిస్థితులే గాక, వస్త్రకారుల సాంఘికవ్యవస్థలో గల లోపములుకూడ కారణములని తప్పక తోచును. కనుక కొంతవరకు భారతవస్త్రకారుల ఆర్థికాభివృద్ధి వారి సాంఘికనిర్మాణంలో జరుగవలసిన మార్పులమీద ఆధారపడియుండక తప్పదు. భారతవస్త్రపరిశ్రమను, భారతవస్త్రకారుల సమస్యలను కేవలం ఆర్థికదృష్టితోనే విద్యావేత్తలు, ఆర్థికవేత్తలు పరిశీలించినందున వీరికృషి ఫలవంతం కాలేదు. భారత- వస్త్రకారులస్థితి ఎప్పటివలెనే ఉండిపోయింది. కనుక భారతదేశంలో ఆంధ్ర, తమిళ, కన్నడ, మరాటా ప్రాంతాలలోని వస్త్రకారులసంఘ నిర్మాణాన్ని, చైతన్యాన్ని పరిశోధించినట్లయితే, ఈ సంఘనిర్మాణంలో ఉన్న పారిశ్రామిక కేంద్రీకరణమే వీరి హీనస్థితికి ముఖ్యకారణమనిన్నీ, వీరి ఆర్థికాభివృద్ధికి పారిశ్రామిక కేంద్రీకరణ నిర్మూలనమే ఏకమార్గమనిన్నీ తెలియగలదు.

గత పుష్కరం చరిత్ర

1930 సంవత్సరం తర్వాత ప్రపంచావృతమైన ఆర్థికమాంద్యంలో నూలుధరలు విపరీతంగా పడిపోవుటచేత, బట్టలధరలు కేవలం తగ్గిపోయి వ్యాపారమాంద్యం ఏర్పడ్డది. అప్పుడు ఆహారపదార్థాలు అతిచౌకగా ఉన్నా, వస్త్రపారిశ్రామికుడు సంపాదించిన కూలి భుక్తికి చాలలేదు. ఈ విధంగా ఐదారు సంవత్సరాలు గడచినవి. తర్వాత క్రమక్రమంగా వ్యాపారమాంద్యం సన్నగిల్లి బట్టలగిరాకీ ఏర్పడ్డది. అప్పుడు వస్త్రవ్యాపారులు పారిశ్రామికులను దగ్గరకు చేర్చారు. కొంచెం కూలీలు పెంచారు. కాని ఇతర ఆహారపదార్థాల ధరలున్నూ క్రమంగా పెరిగినవి. కనక వీరికి లభించిన కొద్దిపాటి హెచ్చుకూలి ఆహారపదార్థాల హెచ్చుధరలకు సరిపోయింది. అందువల్ల వీరిస్థితి యథారీతిగానే ఉంది. ఇంతలో నేటి ప్రపంచయుద్ధం పరిస్థితుల నన్నింటిని తారుమారుచేసింది. నూలుధరలు విపరీతంగా పెరిగిపోయినవి. అయినను మొదటి మూడు సంవత్సరాల్లో ఆహారపదార్థాలధరలు విపరీతంగా పెరుగలేదు. ఈనాల్గో సంవత్సరంలో ఆహారపదార్థాలకు ఏర్పడ్డ సంకటం, గిరాకీ, ప్రజాసామాన్యాన్ని, ప్రభుత్వాన్ని కలవరపెట్టుచుంటే, సామాన్యప్రజంతా వస్త్రాలను పూర్వంవలె విరివిగా వాడుకచెయ్యలేకున్నది. కనుక బట్టలకు ధరల గిరాకీయున్నా, ప్రస్తుతంఖర్చు తగ్గిపోయింది. రాకపోకల అసౌకర్యాలవల్లను, మిల్లునూలు యుద్ధావసరములకు బట్టలకేతప్ప, దేశంలో వాడుకకు విడుదల కానందునను, వస్త్రవ్యాపారులకు నూలుసప్లయి లేదు. అందువల్ల పారిశ్రామికుల్లో నిర్వ్యాపారతకూడ ఏర్పడి వారు ఈ కటువురోజుల్లో ఆకటి చిచ్చుకు ఆహుతియగుచున్నారు.

ఇది గత 12 సంవత్సరాలల్లోని వస్త్రకారుల చరిత్ర. ఇక భారతవస్త్రకారుల సాంఘికవ్యవస్థను పరిశీలించి, పూర్వోక్తాభిప్రాయ మెంతవరకు సరియైనదో, ప్రత్యక్ష నిదర్శనములతోకూడియున్నదో గమనింతము.

పెట్టుబడిదారుల చేతుల్లో కీలుబొమ్మలు

భారతవస్త్రకారుల్లో సుమారు 36 కులములవారున్నారు. వీరందరు, కుల, మత, ఆచారాది వ్యవహారములయందు ఒకటిగా లేరు. అయినను, వీరి సంఘనిర్మాణంలో ఒక విచిత్రమైన సాదృశ్యమున్నది. ప్రతిదీర్ఘ ప్రాంతాల్లోగాని, మధ్య పరగణాలలోగాని, ఈవస్త్రకారులంతా కాలనీలుగా గుంపులు గుంపులుగా, పెద్దగ్రామాలను, లేక పట్టణాలను ఆక్రమించుకున్నారు. వీరు ఈ విధంగా నివాసానికి ఏర్పరచుకొన్నచోట్లు పారిశ్రామికానికి కావలసిన వాతావరణాది విషయాలలో చాలా అనుకూలమైనవిగా కనబడుచున్నవి. కాని ఈ పారిశ్రామిక కేంద్రీకరణంవల్ల కలిగే మహోపద్రవాలే, శీతోష్ణస్థితి పరిస్థితులయందు పరిశ్రమకున్న సౌకర్యాలకంటె చాల యెక్కువైనందున, క్రమేణా వస్త్రపారిశ్రామికులు క్షీణించిపోతున్నారు. ఆంధ్రదేశంలో, చీరాల, పేరాల, భట్టిప్రోలు, రేపల్లె, మంగళగిరి, గుంటూరు, పెడన మొదలైన సముద్రప్రాంతాల్లో వీరు స్థిరనివాసమేర్పరచుకొన్నారు. ఇచ్చట శీతోష్ణస్థితి పారిశ్రామికులకు చాల అనుకూలంగానే ఉంది. అయినా వీరు వేలకొలది మగ్గాల సంఖ్య ఒకేచోట కేంద్రీకరించుటవలన, వీరి ఉత్పత్తి స్థానికంగా వినిమయం కాదు. కోస్తావ్యాపారముపై ఆధారపడక తప్పదు. కోస్తావ్యాపారానికి పెట్టుబడిదారు లవసరము. ఇట్లా పారిశ్రామికులు, పెట్టుబడిదారులచేతుల్లో కీలుబొమ్మ లగుచున్నారు. ఈపెట్టుబడిదారులే, పారిశ్రామికుల్లో ఉండే సాంఘికమర్యాదలకు అయ్యే ఖర్చులకు కూడా యెక్కువ డబ్బు పెట్టుబడి పెట్టి, క్రమంగా అప్పు పెంచి, వారికి ఉన్న ఇల్లు వాకిలి లాగేస్తున్నారు. అప్పుడు పారిశ్రామికులు పకీరు లగుచున్నారు. ఈవస్త్రకారుల్లో, సాంఘికమర్యాదలకు శక్తికి మించిన ఖర్చులుచేయుట ఒక గొప్ప దురభ్యాసము. దీనికి కూడ పారిశ్రామిక కేంద్రీకరణమే కారణము. కొన్ని వేలకుటుంబాలవాళ్లు ఒక్కచోటే చేరుట వలన సంబంధబాంధవ్యములు బీరకాయపీచువలె నుండును. ఇంట్లో ప్రతిచిన్నశుభాశుభకార్యానికి, జనసమ్మర్దంవలన మించినఖర్చు లగును. ఇట్లా క్రమేణా పారిశ్రామికులు అప్పులపాలై పెట్టుబడిదారుల దయాదాక్షిణ్యములపై నాధారపడియుందురు. ఇంతే గాక కోస్తావ్యాపారానికై, ఒకేప్రదేశంలోని పారిశ్రామికులంతా, ఒకే రకంబట్టలనుత్పత్తిచేయుదురు. ఇట్లు ఒక్కమాసంలో ఒకేరకంబట్టలు కుప్పలు తెప్పలుగ ఉత్పత్తియై బజారుధర పడిపోవును వెంటనే వేరొకరకము మార్చుకొనవలయును. పాతసరకు విడుదల కానిదే, క్రొత్తరకము ప్రారంభించుటకు పెట్టుబడిదారునకు ధైర్యముండదు. అతడెప్పుడును తన లాభమును లెక్కించిగాని పనిచేయించడు. పరాధీనమైనపారిశ్రామికుడు, పెట్టుబడిదారుడు పని చూపువరకు నిర్వ్యాపారుడై యుండునేగాని, స్వతంత్రించి భుక్తికై ఏపనీ చేయజాలడు. ఇట్టి పరాధీనతను పోగొట్టుటకు, పారిశ్రామిక కేంద్రీకరణమును నిరుత్సాహపరచుటయే ఉత్తమమైన మార్గము. ఇట్లు ఒక్కచోట పారిశ్రామికులందరు కేంద్రీకరించుటకంటె, ఒక్కొక్క గ్రామానికి, కనీసం, 5 కుటుంబాలవంతున పారిశ్రామికులు విడిపోయినచో, వీరి ఆర్థికస్థితి బాగుపడును. వీరు కోస్తావ్యాపారము, పెట్టుబడిదారులపై నాధారపడ నవసరములేదు. నమ్మకముగ బట్ట తయారుచేసి యిచ్చినచో, గ్రామానికి కావలసిన బట్టలన్నియు, గ్రామస్థులు వారిచేతనే తయారుచేయించుకొందురు. సాంఘిక మర్యాదలకగు అమిత వ్యయము తగ్గిపోవును. బస్తీజీవితము పోయి గ్రామజీవితి మలవాటైనందున కుటుంబఖర్చు తగ్గును. ఇట్లు గ్రామాలనాశ్రయించిన కొన్ని సంవత్సరాలలోనే భారతవస్త్ర పారిశ్రామికుల ఆర్థికస్థితి తప్పక మార్పు చెందగలదు. గ్రామాలలో వడుకు నూలు ఉత్పత్తి దినదినము ఎక్కువగుచున్న ఈరోజుల్లో, నూలుసప్లయికొరకై, పారిశ్రామికుడు మిల్లులదయాదాక్షిణ్యాలపై నాధారపడనక్కరలేదు. ఆయాగ్రామాలలోని వడుకపనులు నేసే యిచ్చి హాయిగ గౌరవమైన జీవితము గడపవచ్చును. ఉదాహరణకు ఆంధ్రదేశంలో మచ్చుకు గ్రామాలస్థితి వివరించితిని. భారతదేశంలో ఇతర ప్రాంతాల్లోని స్థితి [illegible] తమిళదేశంలో, మహారాష్ట్రంలోను, మధ్య రాష్ట్రాలలోను, ఈ పారిశ్రామికులు, నూలుమిల్లులు, బట్టల మిల్లులు గలచోట్లలోనే, [illegible] ఆపాదించి, మిల్లు పారిశ్రామికుల సమస్యలన్నీ వీరినికూడ పీడించుచున్నవి. ఈవిషయంలో ఆంధ్రదేశంలోని నేతపారిశ్రామికులస్థితి ఎంతో మెరుగుగా ఉన్నది. తమిళదేశంలో సేలం, కోయంబత్తూరు, మధుర, రామనాడ్, తిరునల్వేలివంటి చోట్ల (ఇచ్చటనే మిల్లులుకూడ ఉన్నవి) నేత పారిశ్రామికులు చాల విరివిగా వున్నారు. వీరిలో చాలమందికి స్వంత మగ్గాలు లేనందున షాహుకారి ఖార్ఖానాలలో పనిచేయుదురు. మిల్లులలోవలె ఖార్ఖానాలలో కర్మవిభాగపద్ధతిపై ఎవరిపని వారు చేసి, కూలితీసుకొందురు. సమిష్టిలాభ మంతయూ యజమానిదే! అతడు చాల హీనమైన కూలీలను నిర్ణయించును.

బొంబాయి రాష్ట్రంలో, షోలాపూర్, పూనా, అహమద్‌నగర్ వంటిచోట్ల వస్త్రపారిశ్రామికులస్థితి మరీ హేయంగా ఉన్నది. పైనగరాలు మిల్లుపరిశ్రమకుకూడా కేంద్రాలే! అట్టి మిల్లు కేంద్రాలలోనే, చేనేత పారిశ్రామికులుకూడ వేలకొలది చేరుట మిక్కిలి విషాదకరము. ఉదాహరణకు—షోలాపూర్ స్థితి గమనింతము. ఇచ్చట 49 వేలమంది చేనేతకార్మికు లున్నారు. వీరందరున్నూ, షాహుకారు (మహాజన్) ఖార్ఖానాలలో పనిచేసేవారే! ఒక్కొక్క షాహుకారుకు కొన్నివందల మగ్గాలు పెద్ద పెద్దహాల్సులో ఉంటాయి. కార్మికుడు భార్యాసమేతంగా ఆఖార్ఖానాలలో మగ్గంపైన పనిచేయును. అతడు నేత నేయునప్పుడు, భార్య చెంతనే యుండి, కండెలుచుట్టుట మొదలయిన పనులు చేయును. ఈ కార్మికులకు వండుకొనుటకు పండుకొనుటకు ప్రత్యేకము ఇండ్లుగాని గదులుగాని లేవు. షాహుకారు ఇంటి ఆవరణలోనే వీళ్లందరు అన్నము వండుకొని, ఆపాత్రలు తీసుక వెళ్లి మగ్గము చెంతనున్న కొద్దిపాటి ఖాళీలో స్థాళి పెట్టుకొని భోజనముచేయుదురు. మగ్గముపైనున్న పడుగును చుట్టివేసి రాత్రిళ్లు ఎవరి మగ్గము చెంత వారు పండుకొందురు. మధ్య తడకలుగాని, పట్టలుగాని లేక ఒకేహాలుగానున్న ఆ ఖార్ఖానాలలో ఈ విధంగా కార్మికసంసారాలు కాపురముచేయుచుండుట యెంత హేయమో యూహించండి! ఇట్టిచోట్ల మానవత్వానికి కూడ తలవంపులే! షాహుకార్లు యిట్లా కార్మికులచేత 30 రోజులు పనిచేయించుటవలన ప్రభుత్వం, ఫ్యాక్టరీచట్టము వమలుపరచి, ప్రతి ఆదివారం ఖార్ఖానాలు మూయించుచున్నారేగాని, ఇతర అనర్థముల నంతగ సవరింపలేకున్నారు. ఇట్టి సాంఘిక దుస్థితిని రూపుమాపవలయునన్న వీరినందరిని గ్రామాలకు తరిమివేయుటయే మార్గము. షోలాపూరువంటి నగరంలో, ఈ పారిశ్రామికులుండే పేటలు పరిశుభ్రతలో చాలహీనంగా ఉన్నవి. ఈపారిశ్రామికులందరు సాయంకాలం, బహిరంగ స్థలాల్లో కూర్చొని కల్లు త్రాగుతారు. షోలాపూరులోని అధిక ఉష్ణప్రదేశంలో దినమంతా శ్రమించే కార్మికులకు ఈ సురాపానము [illegible] దృశ్యములు సామాన్యమే! [illegible] భారతదేశంలో వస్త్రపారిశ్రామికుల సాంఘికవ్యవస్థ మారి [illegible] గ్రామాలలోను కనీసం గ్రామానికి 4 మొదలు 10 మగ్గాలవరకు [illegible] భారతవస్త్రకారుని స్థితి బాగుపడును. ప్రజానాయకులు ప్రభుత్వమూ, పారిశ్రామిక కేంద్రీకరణ [illegible] ప్రయత్నం కావలెను.

శ్రీ తాడిపర్తి శ్రీకంఠం.

"వానితండ్రివలెనే వాడును బలము కలిగియున్నాడు!
— వారియొక్క బలమునకు అంతము లేదు"

వాడు ఎప్పుడును పూర్ణబలము కలిగి యున్నాడు. వాడు తిరుగుట వలన, ఆటలాడుట వలన ఖర్చగు బలమును తిరిగి యిచ్చునటువంటి ఆహారము వాని తల్లి యిచ్చుచున్నది. విటమిన్లతోనిండి పోషణశక్తి కలుగజేయు డాల్డాతోచేసిన రుచికరమైన ఆహారము నిచ్చుచున్నది. అందుచేత వాడు బలముతగ్గి అలసట చెందుట వలన ఆరోగ్యము చెడునటువంటి ఆపదనుండి రక్షింపబడు చున్నాడు. డాల్డా యే ఆహారమునకు విశేషణ శక్తియు బలమును గలుగుటకు కారణమగుచున్నది. మీయొక్క కుటుంబ ఆహారములను డాల్డాతో వండుడు. అది రుచిగా యుండును.

డాల్డా — దానిలోయున్న విటమిన్లతో శరీరములను దృఢపరచి వ్యర్థపర్చబడిన శక్తిని తిరిగి యిచ్చుచున్నది . . . విటమిన్లతోనిండిన డాల్డా మంచి పోషణనిచ్చుగల ఆహారపదార్థమై యున్నది. ఆహారము దీనితో తయారు చేసినయెడల, ఇది ఆహారమునకు అధిక బలము నిచ్చుచున్నది. అనేకమైన వస్తువులలో వైటమిన్ లేనందునను, బలమునిచ్చు శక్తిలేక పోవుటచేతను, డాల్డాతో ఆహారము వండుట చిన్నలకు పెద్దలకు కూడా శ్రేయస్కరమైనది.

విటమిన్లతోనిండిన డాల్డా శుద్ధ వనస్పతి సంబంధమైనదని గ్యారంటీ చేయబడినది — సీలువేసిన డబ్బాలలో మాత్రమే అమ్మబడుచున్నది

HVM. 22-392 TL
THE HINDUSTAN VANASPATI MANUFACTURING CO., LTD., BOMBAY

వైద్యరత్న.
పండిత. డి. గోపాలాచార్యులవారి.
జీవామృతము
కండపుష్టికి,
వీర్యవృద్ధికి,
జవసత్వములకు
ప్రసిద్ధిగాంచిన
వాజీకరరసాయనము.
ఆయుర్వేదాశ్రమము., మద్రాసు.

నవల] [శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

ఆత్మబలి

43

వెలుగు రాకుండానే మాచమ్మకి తలంటి పోసి, పొద్దు పొడవకుండానే చెరువుకి వెళ్లి తాను కూడా కంఠస్నానం చేసేసి చక్కావచ్చింది గోవిందమ్మ.

పాలికాపాడికి అపనీ యీపనీ పురమాయిస్తూ గబగబా వాకిలీ స్వయంగా తుడిచేసి, మాచమ్మ, నీళ్లు కాచి కాఫీ ఫిల్టరులో పోశాటప్పటికీ, తాను పాలు పితికేసి, కాఫీకోసం గిన్నెలో కొన్ని కుంపటిమీదా, తక్కినవి కుండతో దాలిమీదా పడేసి బట్టల పెట్టె తెరిచిం దామె.

మాచమ్మ, యీలోపునే తెగబారెడు జుట్టూ చిక్కుతీసుకోడమూ, సొంతనగలు కనిన్నీ ధరించేసుకోడమూ అయిపోయింది.

తరవాత, సరికొత్త ముడతలు తీసి, సన్నంగా పసుపుబొట్టుంచి లేతాకుపచ్చ గళ్ల పట్టుచీరా అందుకు తగ్గ రవికా మాచమ్మకిచ్చి, బంగారపుచాయ పట్టుచీరా అందుకు తగ్గ రవికా తాను ధరించింది గోవిందమ్మ.

"మాఅమ్మ పంపిస్తుంది, యివెందుకూ? వద్దమ్మా" అని మాచమ్మ కొంచెం బెట్టు సరి చేసింది; గాని, గోవిందమ్మ అంతటితో చాలించక తన మువ్వల వడ్డాణమూ, కట్టుకాసులపేరూ, పలకసర్లూ కూడా యిచ్చి ధరించేదాకా బలవంతపెట్టింది.

వాటితో పాటు సన్నంగా కాటుకా, కొనగోట గిరిగిరి తిరుగు కుంకుమబొట్టూ వుంచుకుని, పొంగిపోతున్న ఆనందం అణచుకుంటూ అద్దం యెదుట నుంచుని "ఇంకేమిటీ తరవాయీ?" అనడిగింది మాచమ్మ, యేమీ యెరగనట్టు.

"చెప్పనా" అంది గోవిందమ్మ, బెల్లించి చూస్తూ యెడమబుగ్గ యిట్టే పొడిచి.

"బుగ్గని చుక్క" అనుకుంది మాచమ్మ; కాని "నలుగురూ నవ్వడం" అంది కనుబొమ్మ లెగరవేసుకుంటూ.

"సిగ్గూ బిడియమూ లేకపోతే సరి, యెందుకూ నవ్వడం? ఎవళ్లో సామాన్యులా కొల్లగొట్టుకు వచ్చామూ మనమూ?" అనడిగింది గోవిందమ్మ, తల పంకించుకుంటూ.

"పిరికిలోకి వెళ్లి నలుగురి కంటా—"

"పాలకి యెక్కి నాలుగువీధులూ వూరేగుతావు, నీకేం తక్కువా? కోకపోయినా, నా అన్నకూతుర్ని నేనేం చేసినా చేసుకుంటాను, ఎవళ్లో మనల్ని అనగలిగేవాళ్లూ?"

గోవిందమ్మ యిలా అనేసరికి "అనగలిగితే మాత్రం, భూమయ్యబావ వూరుకుంటాడా?" అనుకుంది మాచమ్మ.

కాని, వృత్తగతులలో, దానా దీనా, ఆకాశం అంతా కప్పుతున్న మెరుపు వెలుగు పాకిపోయి అమాంతం కటిక చీకటి అలుముకుపోయేటట్టు, ఆమె కళ్లనిండా ఆనందం వెల్లివిరిసి ఆ వెంటనే నీళ్లకొంకెళ్లు కమ్మేశాయి.

ఆస్థితిలో గోవిందమ్మకేసి చూడలేక మొగం పక్కకి తిప్పేసుకుం దామె.

అది గ్రహించి గోవిందమ్మ ధోరణి మార్చేస్తా మనుకుంటూ వుండగా "అమ్మగారూ" అంటూ పెరట్లోనుంచీ "అమ్మో" అంటూ వీథిలోనుంచీ పిలుపులు వచ్చాయి.

దాంతో, ఈయొకసక్కెలూ యీనిర్భతా వందాలూ, యీసిగ్గు తెరలూ యెగిరిపోయాయి.

"రాయుడు తాతయ్య" అంది మాచమ్మ.

"అవును, పాలికా పెంకుతో పిలుస్తున్నాడు నువ్విది మానిరా, నేను తాతయ్య సంగతి చూస్తా" నంది గోవిందమ్మ.

ఇద్దరూ బయలుదేరారు.

మాచమ్మ వసారాగుమ్మం దాటాటప్పటికే "నేను వచ్చా నని చెప్పడం అది" అంటూ యెదురువచ్చి, ఆవేషమూ ఆసొగసూ చూసి విభ్రాంతురా లయిపోయింది నరసమ్మ.

"నర్తువ వంటూ వుంటే అత్తయ్య బలవంతం చేసింది."

"నే నవునంటూనే వున్నాను, నాతల్లీ, నా [illegible]"

"ఆఁ" అంటూ తల్లి పొదువుకోగా, మాచమ్మ పరవశ అయింది.

"అత్తయ్య ఏం చేస్తున్నారూ?"

"తాతయ్య—"

"అవును, నేనూ చూశాను. మీనాయనా వచ్చారు. మున్నబుగారున్నా—"

"మున్నబుగారా?" అంటూ చకిత అయింది మాచమ్మ.

"ఏం తెలుసుకొని వచ్చారో మరి తాతయ్యని వెంటపెట్టుకొని—

"ఇప్పుడే వచ్చారా?"

"అవును"

మాచమ్మ వులుకూ పలుకూ చూసింది, పక్కగా.

"మున్నబుకూతురు పద్దెనిమిదేళ్లది. ఆరోతరగతి చదివింది. కాని చామనచాయ అయినా కాదు. పైగా దళసరి అద్దాల కళ్లజోడు పెట్టుకుంటుంది."

ఆమె వచ్చి యెదుట నుంచున్న ట్టనిపించింది మాచమ్మకి.

మాసిమాసి, వొక్కమాటు తల పంకించి "పద పద" అంటూ మాచమ్మతో యింట్లోకి బయలుదేరింది నరసమ్మ.

అక్కడ, గోవిందమ్మ, వీథితలుపు తీసి చూడగా, గడప దగ్గిరగా గణపతిరాయడూ నక్షత్రంలో మున్నబూ, చెంచయ్యా నుంచుని వున్నారు.

చకిత అయి, తలుపుచాటుకి తప్పుకుని "రండి బాబూ!" అని స్వాగతం నివేదించి, గదిలోకి చక్కాపోయింది గోవిందమ్మ.

"మున్నబుగారు—" అంటూ యెదురు వచ్చింది నరసమ్మ.

"మాశాను. నువ్వెప్పుడు వచ్చావు వదినా?"

"ఇప్పుడే వచ్చాను దొడ్డిదారిని. ముందు అదేమిటో చూడండి"

ఇద్దరూ తొంగిచూడగా, మున్నబూ గణపతిరాయడూ కవాచీబల్లమీద కూచుని వున్నారు.

"చెల్లెమ్మా!" అంటూ గదిగుమ్మంలోకి వచ్చాడు చెంచయ్య.

"మాశాను" అని అతనికి సన్న చేసి "ఎప్పుడూ రానివారు దయచేశారు మున్నబన్నయ్య" అంది గోవిందమ్మ, గుమ్మంకేసి చెవు లొరచేసుకుని.

"ఇదివరకి రాలేదు, నిజమే; కాని అల్లుడు పెద్ద ఆఫీస రయిపోతాడు, ఇక వస్తూ వుండకతప్పదు."

నరసమ్మ ఆత్రంగా చూసింది భర్తకేసి.

"ఎంతమాటా? మీకళ్ల యెదుట పుట్టి మీ కాళ్లదగ్గిర పెరిగాడు నాయనా! దీవించండి అన్నయ్యా!" అంది గోవిందమ్మ, ప్రాధేయపడుతూ.

"మే మంతా దీవిస్తూనేవున్నాం, దానికేమి లోటూ? అయితే, గొప్పసంగతి చెప్పడానికి వచ్చాడు మున్నబు" అన్నాడు గణపతిరాయడు.

ఉలిక్కిపడి "అదే" అనుకుని మాచమ్మకేసి చూసింది నరసమ్మ, ఆత్రంగా. మాచమ్మ కూడా చెవు లోరచేసుకుంది.

"మంచిది బాబూ!" అంది గోవిందమ్మ.

"స్నానమూ పెరుగూళ్లని సేవించుకోడమూ అప్పుడే అయి వాకట్లోకి వచ్చానో లేదో అటు అయ్యవార్లంగారు వచ్చి భూమయ్యకి నూరు వేల అయిదువందలు ఖర్చు చూపించారు, ఇటు మున్నబు వచ్చి రెండు వేలు జమ చూపించి పైగా లాంఛనాల మాట కూడా తెచ్చాడు"

నరసమ్మ గుండెలు కొట్టుకున్నాయి.

చెంచయ్య మందహాసం చేశాడు. మాచమ్మ మెరుపుకొట్టిన ట్టయింది.

కాని, గోవిందమ్మ "మనవి చేసుకున్నాను కాదూ? ఎప్పుడూ రానివా రూరికే దయచేస్తారా మరీ?" అనడిగింది నిశ్చలంగా మందహాసం కూడా చేస్తూ.

అది చూసి మరింత మధనపడింది నరసమ్మ.

ఐశ్వర్యాని కైశ్వర్యం— వుద్యోగానికుద్యోగం—పలుకుబడికి పలుకుబడి—ఇన్ని వుండిన మున్నబుని కాదని, యివేమీ లేని తమతో వియ్యం అందుకుంటా గోవిందమ్మ?

గణపతిరాయడే మున్నబుని తీసుకువచ్చినప్పుడిక చెప్పడాని కేం వుందీ?

బిక్కుబిక్కు మంటూ మొదట చెంచయ్యకేసి చూసింది నరసమ్మ; కాని అతను అలా మాన్తూ వుండగా తరవాత మాచమ్మకేసి చూసింది.

మాచమ్మయినా తనలాగే ఆందోళనపడుతున్నట్టే వుంది; గాని ఆమె చూపులు గోవిందమ్మ మొగంమీద వున్నాయి.

ఇలాగ వొంటరితనం కూడా తటస్థించగా మనీ తహతహలాడిపోయింది నరసమ్మ.

ఇక్కడ యిలా జరుగుతూ వుండగా, అక్కడ "కవిత్వం కడుతున్నావు బాబూ!" అన్నాడు మున్నబు.

"నిజమే. నీమాట యెందు క్కాదనాలీ? నువ్వు తెచ్చిన శుభవార్త అలాంటివుత్సాహం కలిగించింది నాకు"

నరసమ్మ మళ్లీ వులిక్కిపడింది.

"ఎంత చప్పనిమాట అయినా చిలవలూ పలవలూ పెంచి రసవంతంగా చెప్పగలవు నువ్వు; కాని అవతల చాలా పనుంది నాకు, కనక—"

"సరేసరే, యిక తాత్పర్యం చెప్పి నిన్ను పంపిస్తున్నాను" అని మున్నబుతో చెప్పి, గోవిందమ్మని సంబోధించి "తమ్ముడు చెప్పే వున్నాడు కాదూ, భూమయ్య పెళ్లికూతుర్ని రక్షించా డనీ? అందుకు సంతోషించి, ఆపిల్ల తండ్రి, భూమయ్యకి రెండువేల రూపాయలూ, పెళ్లికాలంలో భార్యకుంచడానికి రవ్వలవుంగరమూ బహూమతీ చేసి అవి ఆఫీసర్ల ద్వారా నీకు పంపాడు" అన్నాడు రాయుడు.

అది విని గోవిందమ్మ నిలువునా పొంగిపోయింది; కాని అది నిగ్రహించుకుని పైగా ఆత్రం కనపరుస్తూ "మరి తమ్ముడికో, బాబూ?" అనడిగింది.

ఈలోపునసే చెంచయ్య "విన్నావా?" అన్నట్టు తనకేసి చూడగా నరసమ్మ యెగిసిపడింది.

"అమ్మయ్యా" అనుకుంటూ గుండెల మీద చేతులు వేసుకుని "నీఅదృష్టం" అన్నట్టు మాచమ్మకేసి సంబరపడుతూ చూసింది.

మాచమ్మ తన అనామిక చూసుకుంది, ఆనందావధుంతితా లైన వాలుచూపులతో.

"తమ్ముడికీ పంపాడు, వెయ్యి రూపాయలు" అన్నాడు రాయుడు.

"వెయ్యా?" అనడిగింది గోవిందమ్మ, నిర్లిప్తత ప్రకటిస్తూ.

"అవును"

"అదేమీ? ఇద్దరికీ భేదం—"

"అదే ధర్మ మన్నాడు కొండ్రులావు కూడా, ఇక మనకి చర్చ యెందుకూ?"

"ఏమో, నామనస్సుకి బాగాలేదు బాబూ"

"తమ్ముడంటే అభిమానం కనక నీకలా అనిపిస్తోంది, సరే కాని, త్వరగా భోజనం కానియ్యి, మనం తహసీలుదారిగారి దగ్గిరికి రాజమహేంద్రం వెళ్లాలి. వారు దయచేస్తా రాబహుశుతులు. ఈమాట చెప్పడానికే వచ్చాడు మున్నబు.

"నిముషంలో వంట చేసేస్తాను, అక్కడికీ రండి వదినా!" అంది నరసమ్మ, మెల్లిగా, మనస్సు బాగా కుదుటపడుతుని.

"మన మూ వడిశే?" అనుకుంది మాచమ్మ.

"చెబుతా" అన్నట్టు నరసమ్మకి కన్నుగీటి "నౌకరుచేత వస్తువులనం చేస్తే చాలమా, మున్నబన్నయ్య స్వయంగా దయచెయ్యాల బాబూ?" అనడిగింది గోవిందమ్మ, వినయం స్ఫురింపచేస్తూ.

"నా ఆనందం కొద్దీ నేను వచ్చాను, చెల్లెమ్మా, నౌకరుచేత పంపతగ్గదా యీ వస్తువులనం? చిన్నతన మయినా పెద్దపెద్దవాళ్లకూడా సాక్ష్యం కాని బలపరాక్రమాలు చూపిస్తున్నాడు భూమయ్య, యేమిచేసి మేమతన్ని సరిగా గౌరవించగలమూ?"

"తనుగు సమ్మా అని వెళ్లి అలా కష్టపడకపోతే, మళ్లీవచ్చి మీఅందరి ఎదటా తల యెత్తుకు తిరగ్గలడా అన్నయ్యా, నాబిడ్డా?"

"ఏమయితే యేం, అల్లుడి సంగతి విని వూరంతా మెచ్చుకుంటోంది, కులం అంతా గర్విస్తోంది"

"ఇలాంటిమాటలు విని ఆనందించడానికి పెట్టిపుట్టా" ననుకుంది గోవిందమ్మ.

"చెల్లెమ్మా, నేనూ వస్తున్నాను పదకొండు టప్పటికి బయలుదేరండి. మరి, వెడుతున్నాను చాలా పనుంది యింకా"

"కాస్త కాఫీ పుచ్చుకుని—"

"ఇంకా పూజ కాలేదు చెల్లీ, స్నానం కూడా తరవాయే వుంది."

"తొడబుట్టిన దాని మీద దయవచ్చి యిన్నాళ్లకి దయచేసి వూరికే వెడతారా అన్నయ్యా?"

"అల్లుడ్ని రానియ్యి, కాఫీ లెక్కేమిటి భోజనానికే వస్తాను"

[6 వ పేజీ చూడుడు]

కథలు – గాథలు ★ శ్రీ దిగవల్లి వేంకటశివరావు

షియాలు – సున్నీలు

★ ఆగాఖాను ☆ ఖోజాలు

మహమ్మదీయులలో షియాలు, సున్నీలు, అనే రెండు తెగలున్నాయి. మహమ్మదుప్రవక్తను గౌరవిస్తూ ఖోరానును పవిత్రంగా ఎంచే రెండువిషయాలలో తప్ప మరే విషయాలలోనూ సున్నీలకూ షియాలకూ సామరస్యం లేదు. ఒకరిని చూస్తే ఒకరికి పరమద్వేషం. మహమ్మదుగారికొమార్తె అయిన ఫాతిమాకు, ఆయనచిన్న భార్యా అయిన అయేషాకుగల క్రోధజ్వాలలు ప్రజ్వలించి మహమ్మదీయ ప్రపంచాన్ని షియా సున్నీలనే రెండు కులాలుగా చీల్చినాయి.

ఈ రెండు తెగలమధ్యా వచ్చే తగాదాలలో రక్తపాతంకూడా కలుగుతూవుంటుంది. చిన్న చిన్న మహమ్మదీయతెగలవారు వీరి మధ్య నలిగిపోతూవుంటారు. మన దేశంలో సున్నీలే అధికసంఖ్యాకులు గనుక వారిమధ్య జీవించే స్వల్పసంఖ్యాకులుగా వుండే మహమ్మదీయతెగలవారు తమ కేమి కీడుమూడుతుందోఅనేభయంతో వుంటారు.

భగవంతుని దూతయైన మహమ్మదు ప్రవక్త తన తరవాత ఎవరు మతగురువుగా వుండవలసినదీ నిర్ణయించకుండా క్రీ. శ. 632 లో చనిపోయాడు. ఆయన కొమార్తె ఫాతిమాయొక్క భర్తయున్నూ, ఆయన ప్రథమశిష్యుడున్నూ అయిన అలీ ఆయన తరవాత కాలీఫు అవుతాడని అందరూ అనుకున్నారు గాని మహమ్మదుగారి చిన్న భార్యా అయేషా ఫాతిమాపట్ల విరోధం వహించి ఒకకక్ష లేవదీసి తనతండ్రి అబుబేకరును కాలీఫుగా ఎన్నుకొనేటట్లుచేసింది. ఆయనతరవాత ఓమరు, ఓస్మాను కాలీఫులయ్యారు. క్రీ. శ. 655 లో ఓస్మాను చనిపోయినతరువాత ఆఖరికి అలీ కాలీఫు అయినాడు గాని 661 లో అతనిని ఒకమహమ్మదీయుడు వధించాడు. అతనికి హస్సను, హుస్సేను లను ఇద్దరు కొమాళ్లు. హస్సనుకు విషంపెట్టించి చంపారు. ఇరాకు అరబ్బీ దేశముల (మెసపొటేమియా) రాజు ఆహ్వానంమీద హుస్సేనుగారు మెదినానుంచి క్యూఫాకు వెడుతూ వుండగా దారిలో కెర్బాలాదగ్గర ఆయనను ఆయనకుమారుని ఆరాజు సైనికులే అన్యాయంగా చంపారు. ఇంకొక కొడుకును భార్యను సోదరిని ఎత్తుకునిపోయారు. హుస్సేనుతలను క్యూఫాలో ఊరేగించారు. అబుబేకరు ఓమరు ఓస్మానులను అంగీకరించక అలీని ఈశ్వరుని అవతార మని నమ్మి ఆయనవంశీయులను ఇమాములుగా గౌరవించేవారే షియాలు. ఆయనను ఒక కాలీఫు గామాత్రమే పరిగణించేవారే, సున్నీలు. క్రమక్రమంగా ఈ రెండు తెగల ఆచారవ్యవహారాలు భేదించి విరోధాలు ఏర్పడ్డాయి. అవి కులకక్షలుగా పరిణమించాయి.

సున్నీలు రోజుకు అయిదుసార్లు ప్రార్థన చేస్తారు. షియాలు రోజుకు మూడుసార్లే ప్రార్థన చేస్తారు. సున్నీలు ప్రార్థించేటప్పుడు చేతులు ముడుచుకొని రొమ్ముమీద వుంచుతారు. షియాలు చేతులు పక్కకు వేలాడేసేవుంటారు. షియాలు మహమ్మదుగారల్లుడైన అలీగారినీ, కొమార్తె అయిన ఫాతిమానూ ఈశ్వరాంశ సంభూతులుగా పరిగణిస్తారు. మహమ్మదుగారి చిన్నభార్య అయేషా బంధువులైన అబుబేకరు, ఓమరు ఓస్మానులు అక్రమంగా కాలీఫులైనారని అసహ్యించుకుంటారు. ఈముగ్గురు కాలీఫులను సున్నీలు శుక్రవారపు ప్రార్థనలలో భక్తితో స్మరిస్తారు. వారిపేర్లు పవిత్రంగా యెంచి మసీదుగోడలమీద చెక్కిస్తారు. అలీగారి కొమారుడైన హుస్సేనుగారు మెదినానుంచి క్యూఫాకు పోతూవుండగా హుస్సేనుగారిని కెర్బాలాపట్నంలో వధించిన ఘోరకృత్యాన్ని స్మరిస్తూ షియాలందరూ మొహరంనెలలో దుఃఖపడుతూ ప్రార్థనలు చేస్తూవుంటే సున్నీలు దీనిని వెక్కిరిస్తూ అతితాయోలు పులులు మొదలైన మృగాల వేషాలు వేసి మొహరంలో అల్లరిచేస్తూ ఒక పండుగలాగ చేస్తారు. ఇదే మనదేశాలలో పులివేషాలచరిత్ర. కెర్బాలా పవిత్రప్రదేశంగా ఎంచి అక్కడి మట్టిఉండలతో జపమాలలతో షియాలు జపంచేస్తారు. ఆమట్టిని నీళ్లలో కలిపి తాగుతారు. సున్నీలు యిదిచూసి అసహ్యించుకుంటారు.

ఆగాఖాను

అలీగారినుంచి ఏడవతరము వాడైన ఇస్మేల్ అనే మతగురువు భగవదవతారమని షియా ఇస్మేలీ తెగవారి విశ్వాసం. హస్సన్ బిన్ సబా అనే అతడు అరబ్బీ దేశీయుడు, షియామతంవాడు. ఈజిప్టుదేశం ముఖ్యపట్టణమైన కైరోలో ఇస్మేలీ మత సిద్ధాంతాలను బాగా అభ్యసించాడు. అప్పుడు పారశీకదేశంలో సున్నీ మతం ప్రబలంగా వుండేది. ఇతడు ఒక కొండమీద స్థావరం యేర్పరచుకొని క్రీ. శ. 1090 ఆ ప్రాంతంలో సింహాపద్ధతులతో బలవంతంగా మత ప్రచారం చెయ్యడం ప్రారంభించాడు. మతవిరోధులను చంపే విధానాలను ప్రారంభించాడు. అతని తరవాత నాలుగవ మతగురువు "హాకేనలాం" అనే ఆయనకూడా ఆయుధములతోనే మతప్రచారం చేశాడు. తాను ఇస్మేలీ మతగురువుయొక్క వంశంలో 7 వ తరంవాడనని దైవాంశసంభూతుడ నని ప్రచురించుకుని ఇతడు ప్రఖ్యాతిజెందాడు.

ఒక సందర్భంలో ఇతని చర్యలు లెక్కన మహమ్మదీయులకు చాలా హేయకరంగా తోచాయి. ఇతడు రంజాను 17 వ రోజున అలముట్కోటలో ఒకవేదికమీద కెక్కి, తాను భగవంతుని ప్రతినిధి నని ప్రచురించి సామాన్యమహమ్మదీయ మతసిద్ధాంతాలను రద్దుచేసి ఆ పవిత్రదినాన్ని ఇమాంగారికి దివ్యత్వం సిద్ధించినదినంగా పరిగణించాలన్నాడు. యథేచ్ఛగా పందిమాంసం కూడా తినవచ్చుననిన్నీ తప్పతాగవచ్చుననిన్నీ ప్రకటించాడు. నాలుగేళ్లలో ఇతనిని ఎవరో వధించారు.

1866వసంవత్సరంలో బొంబాయి సుప్రీంకోర్టులో వచ్చిన వాజ్యంలో 1 వ ప్రతివాది అయిన మహమ్మదు హుస్సేన్ హుస్సేనీ అనే పేరు గల ఆగాఖాను ఆ యిమాముల వంశీయుడు లేనని ఆ కేసులో బుజువుచేశారు. ఈ ఆగాఖాను ఇస్మేలీ షియా మహమ్మదీయుల అనువంశిక మతగురువు. క్రీ. శ. 16 వ శతాబ్దంలో పారశీకదేశం షియామతాన్ని స్వీకరించినది మొదలు ఇస్మేలీల బాధలు తగ్గినాయి. ఈమహమ్మదు హుస్సేన్ హుస్సేనీగారి తాత, పారశీకదేశంలో కెర్మాననగర పరిపాలకుడుగా ఉండేవాడు. ఆ వుద్యోగం అయిపోయిన తరవాత మెహ్లాతీ జిల్లాలో ఉండేవాడు. ఆయన కొమారుడు హుస్సేనీగారి తండ్రి, యెజ్డు నగరంలో వుండగా ఆయనను 1817 లో హత్య చేశారు. 1838లో ఆగాఖాను తిరుగుబాటుచేసి కెర్మాననగరం పట్టుకున్నాడు. ఆ సమయంలో ఆగాఖానుదగ్గర నౌకరుగా వుండినవాడు పారశీకరాజుదగ్గర పలుకుబడి సంపాదించి ఆగాఖాను కొమార్తెను తనకు పెళ్లి చెయ్యమని అడిగాడు. ఇది సహించలేక 1840 లో ఆగాఖాను హిందూదేశానికి వచ్చాడు. సింధులోవుండే మూడువేల కుటుంబాలవారు ఆగాఖానుకు సాలియానా కప్పం చెల్లించడంవల్ల సొమ్ముకు ఇబ్బంది లేదు. ఆగాఖాను 1841-42 మధ్య అఫ్ఘనుయుద్ధంలో ఇంగ్లీషువారికి సహాయంచేశాడు. ఇంగ్లీషువారు 1843-44 లో సింధు అమీరుల రాజ్యాన్ని ఆక్రమించినప్పుడుకూడా ఆగాఖాను వారికి సహాయం చేసినందువల్ల ఆయనకు ఇంగ్లీషువారు పింఛను యిచ్చారు. 1845 లో ఆగాఖాను బొంబాయిలో స్థావరంగా వుండడం ప్రారంభించాడు.

ఆయన బొంబాయిలో జమాల్‌ఖానాలో అధ్యక్షత వహించేవాడు. మొహరంలోనూ పండుగరోజులలోనూ బహిరంగంగా నమాజులో పాల్గొంటాడు. అప్పుడు అలీకుమారుడు హుస్సేను చచ్చిపోయిన కెర్బాలాపట్నంమట్టిని కలిపిననీటిని అందరికీ తాగడానికి యిస్తాడు. ఖోజా తెగవారు ఆయనకు పాదపూజలు సమర్పించి భక్తితో చేతిని ముద్దు పెట్టుకుంటారు. కతియవారు కచ్ఛ బొంబాయి జాంజిబారు మొదలైన ప్రాంతాలలో వుండే శిష్యులిచ్చే పాదపూజ సొమ్మువల్ల ఆయనకు సాలియానా ఒక లక్షయేబదివేలరూపాయిల ఆదాయం వస్తుంది. ఆసొమ్ములో చాలా భాగం గుర్రపుపందెములకింద ఆయన ఖర్చు పెడుతాడు అని 1866 లో బొంబాయి సుప్రీముకోర్టు న్యాయమూర్తి ఆర్నాల్డుగారు తమ తీర్పులో అప్పటి ఆగాఖాను చరిత్రను వ్రాశారు. ఇప్పటి ఆగాఖానుగారుకూడా చాలా ధనవంతు డనిన్నీ, గుర్రపుపందాలలో అందెవేసిన చెయ్యి అనేసంగతిన్నీ చాలా భోగి అనిన్నీ ఎప్పుడూ యూరోపులోనే వుంటాడనిన్నీ అందరికీ తెలిసిన విషయమే.

ఖోజాలు

ఖోజా లనే తెగవారు వేషభాషలలో ఆచారవ్యవహారాలలో హిందువులు, మతంలో మహమ్మదీయులు. వీరినిసరించి వచ్చిన వ్యాజ్యాలను పరిష్కరిస్తూ బొంబాయి

[6 వ పేజీ చూడుడు]

వేదాంగము



మధ్యదశ

శ్రీ భట్లపెనుమర్తి రామకృష్ణారావు

చదరంగం ఆటలోని అందం బయటపడేది ఆట మధ్య; ఆటలో నేర్పరితనం ప్రదర్శించటానికి ఉన్న అవకాశం మధ్యదశలో; ఆటయొక్క వైశాల్యాన్నీ, గాంభీర్యాన్నీ సూచించేది మధ్యదశ. తక్కిన రెండుదశలూ కొంతవరకు ఫార్ములా (formula) మాదిరివి. క్వీన్ గాంబిట్ ప్రణాళికతో ఆట ప్రారంభించినా, ఫ్రెంచిడిఫెన్సు మొదలుపెట్టినా లేక గియుకోపియానో ఆడదలచుకొన్నా, కొన్ని యెత్తులవరకు ఆలోచనకుకాని, లేక ఆశ్చర్యాన్ని కలిగించే యెత్తులకు కాని తావులేదు. ఇవన్నీ ఆటగాళ్లచేత సాధనచేయబడి, ఒక్కొక్క ప్రణాళికలో అనేకమార్గా లున్నప్పటికీ, ఆమార్గాలన్నీ కొట్టినపిండవటంచేత యీ మొదటి యెత్తులలో విశేషమేమీ కన్పించదు. అంతిమదశను గురించి యింతి భాగాలంగా చెప్పటానికి వీలులేకపోయినప్పటికీ, చాలాపరిస్థితులు కంటికే వెంటనే తెలిసిపోతవి. ఇటువంటి కంటిచూపుకు అతీతమై మెదడుకు వత్తిడి యెక్కువకలిగించేది మధ్యదశ.

ఇరుపక్షాలవారు సమానమైన సమర్థతకలిగినవారై ఆట సమానంగా సాగుతున్నప్పుడు ఆట నెట్లా సాగించాలి అనేది చాలా గడ్డుప్రశ్న. యెదుటనున్న పరిస్థితిని పరిశీలించడం, దానికి విలువకట్టడం, యెదుటిపక్షంలోని బలహీనతలను గుర్తించడం, తనబలాన్ని కాయల అందమైన కలయికలతో దాడిస్నడపడం యివి బహుస్వల్పంగానైనా పైచేయి సంపాదించడంలో పనిచేస్తాయి. పరిస్థితిని విలువకట్టడంలో మధ్యగళ్లమీద అధికారము, కుడి, ఎడమపార్శ్వముల బలాబలములు రెండు శకట్లు లేక రెండు గుర్రాల విలువ, రాజుయొక్క పరిస్థితి యివన్నీ పరిశీలించవలసియుంటుంది. దీనితర్వాత నేపన్నుగడ వేయవలెను. ఈపరిస్థితిలో ఒక్కొక్కప్పుడు కాయలు సమానంగా తీసివేయటంవల్ల యెదుటిబలంలో జంటబంట్లు లేక ఒంటరిబంట్లు లేక యిరుకుపరిస్థితి యేర్పడి ఇవతలపక్షానికి కొంతవీలు చిక్కుతుంది. ఒక్కొక్కప్పుడు ఒక జంతువును బలియిచ్చి ఆట సాగిస్తే యిచ్చినదానికంటె పెద్దచేప దొరికే అవకాశముంటుంది. కాని జంతువును బలియిచ్చి ఆ అవకాశము వినియోగించుకొనేటప్పుడు అన్నివిధాలా కనీసం 4,5 యెత్తులవరకు ముందాలోచనచేసి ప్రయోజనం స్ఫుటంగా కన్పిస్తేనే చెయ్యాలి. లేకపోతే అది యెదురు తిరగవచ్చు. అట్లే అవతలిపక్షం ఆటగాడు చేసిన బలినికూడా అంగీకరించటంలో జాగ్రత్తపడి అంగీకరించాలి. ఒక్కొక్కప్పుడు వెంటనే అంగీకరించేకంటె ఒకటి రెండెత్తులు సర్దుబాటుచేసికొని బలి అంగీకరించటం యెక్కువప్రయోజనకారిగా ఉంటుంది. ఒకయెత్తు సర్దుబాటుచేసికొని ప్రారంభించినదాడిలోనూ వెంటనే దొరికిన కాయను చంపినదానిలోనూగల భేదాన్ని

[6 వ పేజీ చూడుడు]

ఏకరాశి

వివిధజాతుల అసూయ, అనుమానము, అహంకారభావము, సంఘలాభమును నిరోధించుచున్నవి; ఆయావ్యక్తుల స్వలాభపరాయణత్వము వివిధజాతుల అసూయాహంభావాదుల వృద్ధిజేసి, అవియు వృద్ధి యగుచున్నవి. వ్యక్తుల కత్యాశ కల్గినట్లే, జాతులకును చక్రవర్తులకును చాల ఆస్తి కావలెనని అత్యాశ కలుగుచున్నది. ఈ రెండు నొకటే నై, ఒకే మనోభావముచేతను అజ్ఞానసంప్రదాయము వల్లను కల్గును. అంతర్జాతీయత అనగా జాతుల సంఘస్వామ్యము. అందుకు వలయునంత గంభీరము, పటిష్ఠము అగు మన తత్త్వ విజ్ఞానముగాని, మానవులలో అన్యోన్యతో పరస్పర సహకారము కల్గింపదగిన నిశ్చిత విద్యావిధానము గాని, మరి యే పద్ధతికాని, ఇంతవర కేర్పడలేదు.

—హెచ్. జి. వెల్సు.

[illegible]

జాతీయదురహంకారం

చాలమంది ఫ్రెంచివారు హిందూదేశీయుల గుణములను గ్రహించుచుండిరి. వారి యాచారముల నవలంబించుచుండిరి. ఇంగ్లీషువారివలె పరుల యెడ అసహనము ఒంటరితనము లేదు. ఇంగ్లీషువారు యెక్కడికి వెళ్లినను అక్కడిప్రజలతో కలసిమెలసి యుండక వెలిగ నుందురు. ఇతరులతో కలియడమంటే వారికి అసహ్యము, చిన్నతనముగ చూచుకొందురు. తాము ప్రత్యేక మొక అగ్రకులముల మను అహంభావముతో తక్కినవారిని చిన్నచూపు చూతురు. అసహ్యించుకొందురు. అందువల్ల వారు వెళ్లినచోట్లనెల్ల ప్రజలును వీరిని అసహ్యించుకొనచుండిరి. ఈఅవివేకపు జాతీయదురహంకారమునకు నేను నిత్యము అనేక నిదర్శనములను జూచుచున్నాను. ఇది మనకు చాల నష్టమని గట్టిగ నాకు తోచుచున్నది.

—బిషప్ హెబ్బర్.

* * *

మధురభాష

అన్యదేశమువాడును కవి మన భాష నభ్యసించి యందు మాతృభాషగా గల మనకంటె మనోహరముగ వ్రాయగలశక్తి సార్జించుట సామాన్య విషయముకాదు. తెలుగు భాష తేనెతేటలవంటి మధురభాష యనుటచేతనే ద్రావిడులు, కర్ణాటకులు, మహారాష్ట్రులు కూడ మన భాషలో గావ్యములు వ్రాసినట్లును మనకావ్యముల భాషాంతరీకరించుకొనుచున్నట్లును తెలిసికొనగలము. మన భాష యన్యులకు సులభముగ బట్టుబడును. మహారాష్ట్రుడగు చిదంబరకవికూడ తన యంగదరాయబారము కావ్యమునందు మన భాషామాధుర్యమే తానీ భాషలో గావ్యము వ్రాయుటకు గారణ మని వ్రాసె నని వింటిను. ఇందువలన మనభాష యభ్యసించుట పరులకు సులభసాధ్య మని తేటబడుచున్నది. అనేక భాషల నభ్యసించిన మన వారు చెన్నపురిలో చిరకాల ముండియు గూడ నరవము వ్రాయలేకయున్నారు.

—వంగూరి సుబ్బారావు.

* * *

కళకు నైచ్యం, రుచికిహాని

ఆంధ్రమండలమున మంచినాటకముల కన్న మంచినటు లెక్కువగా నన్నటులున్నారు. వారు త్వరపడి యేడవమాసముననే ప్రపంచములోనికి వచ్చిరి. వారు నాటకకళను అమ్ముకున్నారుగాన మంచి సెబ్బర లను మాటలేక చాలనాటకములను ప్రదర్శించి తీరవలెను. దానిచే వారికళకు నైచ్యము సంఘమునకు రుచిలో హానియు కలుగుచున్నవి. భాషలలో నవీన సృష్టి తక్కువయగుటవల్ల ఈజబ్బు పుట్టును. కొన్ని నాటకములలో తమశక్తి కనపరచుటకు లేక నటులు నాటకముల నంతయు ఒక ఆంగికాభినయముగా మార్చిరి. అది జీవజంతువుల సినీమాకలె పొసగట్టినది.

వేలూరి శివరామశాస్త్రి.

బయో-టోన
పిల్లబిడ్డల ఆరోగ్యమునకు
దివ్యమైన బయోకెమికల్ టానిక్. సహజసిద్ధమైన ఎముకపుష్టిని, ఆరోగ్యకరమైన దేహదార్ఢ్యమును చేకూర్చును. ఇది రుచిగానుండును. పిల్లలు దీనిని ఉల్లాసముతో సేవించెదరు. సీసా ఖరీదు రు 2-0-0. తపాలాచార్జి అదనము. కోరినవారికి పూర్తివివరములు పంపబడును. ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లమున వ్రాయుడు.
ROY & COMPANY.,
Princess Street, Bombay,2

గర్భాశయ బలప్రవర్ధ ఔషధము
సుందరి సతి (రిజిస్టర్డు)

SUNDARI SATHI
सुंदरीसती
DAVE CHEMICAL WORKS

స్త్రీల సమస్త వ్యాధులకు దివ్యౌషధము. ఋతుదోషములు, ఋతుసమయమున బాధ, నడుమునొప్పి, పొత్తికడుపు నొప్పి, కణతలనొప్పి, ఋతుస్రావమున అనారోగ్యకరముగ రంగు, మైలఎక్కువగా యగుట మున్నగునవన్నియు సుందరి సతి సేవించిన నిర్మూలమగును. సీసా ఖరీదు రు. 1-4-0. 3 సీసాల ఖరీదు రు. 3-6-0. కెమిస్టు లందరివద్ద దొరుకును.
మదరాసులో దాదా అండ్ కంపెనీ,
అప్పా అండ్ కంపెనీలలో దొరుకును.
Dave Chemical Works, Kalbadevi, BOMBAY,2.


KARNIK'S
AGUE
MIXTURE
TRADE MARK
It is a most efficacious and powerful remedy for AGUE, Influenza, Intermittent and all sorts of Malarial or Jungle Fevers, &c.
Prepared by
Karnik Bros
GIRGAON
BOMBAY.

జ్వరమునుంచి కాపాడుకోండి!
కార్నిక్
ఏగ్యూ మిక్సర్
మన్యజ్వరము, మలేరియా, వంతుజ్వరము మొదలైనవాటిని పోగొట్టుటకు ప్రసిద్ధమైన ఔషధము. కేవలం 2, 3 డోసులు తీసుకొన్నంతమాత్రముననే జ్వరమువదలి, రోగికి విశ్రాంతికలుగుతుంది.
కార్నిక్ బ్రదర్సు, పి. పి. రోడ్, బొంబాయి. 4.
అమర్‌చెండ్, శోభాచెండ్ డి. టి. మద్రాసు

ఆత్మబలి

(2వ పేజీ తరువాయి)

“మరిచిపోకండి అన్నయ్యా!”

“అట్లే!”

రాయుడూ చెంచయ్యా మున్సబుని సాగనంపడానికి బయలుదేరారు.

44

“ఇవాళ గొప్ప సుదినం అక్కయ్యా! భూమయ్య కూడా—”

“సుదినమే; కాని నీకు తక్కువ చెయ్యడం కేమీ గౌరవం తమ్ముడూ?”

ఇలా అభినందిస్తూ కొండ్రాలావు వాళ్లో ఆదురు పెట్టగా, మాట పూర్తి కాకుండానే యిలా ఏదో అసంతృప్తి ప్రకటిస్తూ యెదురు వెళ్లి, తెక్కపట్టును తీసుకువచ్చి కనాచీ బల్లమీద, రాయుడిదగ్గిర కూచోపెట్టింది గోవిందమ్మ.

“నాకూ రెండువే లివ్వాలంటావా?”

“ఎందు కివ్వకపోవాలి?”

“నాకు రెండు వేలిస్తే భూమయ్యకి నాలుగు వే లివ్వాలి, తెలుసా?”

“అదేమిటి తమ్ముడూ?”

“అంతే అక్కయ్యా! ప్రజ్ఞకి విలవ కట్టడం కాని, పంక్తిభేదం చెయ్యకూడ దనడాని కిదేం సంతర్పణటమ్మా?”

“నీకాలు తెగిపోడం మాసికూడా—”

“భూమయ్యకంటే నేను వెనకవుండడమూ చూశారు మరి”

చకిత అయి మాట్లాడలేకపోయింది గోవిందమ్మ.

“తమ్ముడే యీ భేదం వుండవలసిందే అంటున్నప్పుడు నీకెందుకు చెల్లెమ్మా యీ కించ?” అనడిగాడు చెంచయ్య.

“వినికి విని నెరవేర్చుకున్నారు, బహుమతీలకు బహుమతీలూ గడించుకున్నారు వీరిద్దరూ, తక్కువేమిటి చెంచయ్యా” అనడిగి, గణపతిరాయడు “పదయాటప్పటికి బళ్లు బయలుదేరా లన్నాడు మున్సబు. ఇంకా కాఫీలే కాలేదు. అప్పుడే యెనిమిది కావస్తోంది” అని తొందరపెట్టాడు గోవిందమ్మని.

“క్షణం” అంటూ గోవిందమ్మ వంటింట్లోకి వెళ్లిపోయింది.

“పాలు పొంగిపోతున్నా”యంది నరసమ్మ.

“నీకూ రుచు లాగేకమూ?”

“మిమ్మల్ని చూసుకునీ, అవునా?”

“అలాగే అను, నువ్వామాత్రం దయవుంచితే—”

“దయ వుంచినా, అభిమానం వుంచినా మీరాకే వుంచాలి”

“పడినా, అదంతా తరవాత చూసుకుందాం గాని—పది కొట్టగానే బయలుదేరా లంటు—”

“నేను వెళ్లి నిమిషంలో వంట—”

“కాఫీ పుచ్చుకోకుండానే? మంచిదానవే, కూచో కూచో నేర్చుకుపోయావ్! చూస్తూ, చల్లగా వుంటుంది తొంగచాపలు వెయ్యి జెయ్యి చూడా!”

చూడమ్మ చాపలు పరిచింది.

పురుషులు వెళ్లి కూచోగా, నరసమ్మ విస్తళ్లు వేసేసి చక్కావచ్చింది.

“నువ్విక్కడ కాఫీ పుచ్చుకోవాలి, నడిచి వెళ్లాలి,అక్కడ నిప్పు రాజెయ్యాలి”

“ఈపాటికి చిట్టి రాజేసి వుంద దనా?”

“అవునొన్నా, యీఅదావిడిలో దానిమాట అడగడమే మరిచిపోయాను. పాపం వెర్రిపిల్ల, దాన్ని తీసుకువచ్చావు కాదేం?”

“ఇల్లో?...పాలికాపాడికి చద్దన్న మెవరు?”

“మురిగిపోయింది యీ వొక్కపూటా కాస్త ఆలస్యం అయితే”

“గోవిందమ్మగారూ” అని వీథిలో నెవరో పిలిచారు.

గోవిందమ్మ చెప్పగా వెళ్లి, చూడమ్మ తలుపు తీసింది.

చూడగా, వడిశిలలో జట్కాబండీ, పళ్లాలూ నూటుకేసూ చేతులతో పట్టుకుని చివరి చీడీమీద బండివాడూ, గడప దగ్గిరగా పుజ్జ్వలవేషంతో భూమయ్యాను.

సర్దుపట్టి చూడమ్మ బొమ్మ అయింది, సర్దుపట్టలేక భూమయ్య చకితు డైనాడు.

ఇద్దరి కళ్లూ మెరిశాయి.

ఇద్దరి చూపులూ కలిశాయి.

అప్పటికి స్మృతి తెచ్చుకుని “చూడా” అన్నాడు భూమయ్య.

అప్పటికి ప్రకృతిలో పడి వంటింట్లోకి పరిగెత్తింది చూడమ్మ.

“ఎవరే?” అని తల్లి అడగ్గా, “భూమయ్యబావే” అని కూడా చెప్పింది చూడమ్మ.

ఇది విని, యెలా వున్న పని అలా విడిచిపెట్టి “నాతండ్రీ! నానాయనే!” అంటూ యెగిరిపోయింది గోవిందమ్మ.

నరసమ్మ చెప్పగా, పురుషులుకూడా వాళ్లో వాలారు.

అప్పటి కప్పుడే భూమయ్య తల్లిపాదాలకు మొక్కడమూ, గోవిందమ్మ “ఎన్నాళ్లకెన్నాళ్లకీ,నాకళ్లు కాయలుకాసిపోయాయి తండ్రీ” అంటూ పొదువుకుని, ఆనంద బాష్పాలు చిలుకుతూ శిరస్సు ముద్దుపెట్టుకోడమూ అయిపోయింది.

తరవాత, భూమయ్య, తక్కిన పెద్దలకు కూడా పాదాభివందనం చెయ్యగా పురుషులు కౌగిలించుకుని దీవించారు.

నరసమ్మ, శిరస్సున చెయ్యుంచి దీవించింది.

గడపమ్మందగ్గిర పుత్తడిబొమ్మ అయి వుంది చూడమ్మ.

మెల్లిగా అడుగులు వేసుకుంటూ వెళ్లి “ఆవేళ గుమ్మం దిగాటప్పటికీ యివాళ గుమ్మం యెక్కటప్పటికీ నువ్వే యెదురయినావు, మరదలా! యిదంతా నీచలవ” అని ప్రీతి చూపించి మళ్లీ అలాగే వెనక్కి మళ్లాడు భూమయ్య.

నరసమ్మ వెళ్లి చూడమ్మ అలకలు సవరిస్తూ వుండగా, గోవిందమ్మ వెళ్లి “యేమిచేసినా చిట్టితల్లి ఋణం తీర్చుకోలేము” అంటూ చుబుకం పుణికింది.

అప్పు డందరి యింగితమూ గుర్తించి “ఏం, భూమాయ్, సెలవుమీద వచ్చావా?” అనడిగాడు కొండ్రాలావు, కాళ్లకేసిచూస్తూ.

ఆచూపు గుర్తించి, లోపల్లోపల నవ్వుకుని “లేదు మామయ్యా! నన్నుకూడా“పనికి రావు పో” మ్మన్నా” రన్నాడు భూమయ్య.

అందరూ నివ్వెరపోయారు, ముందు.

తరవాత “ఏమీ, యేమీ!” అంటూ పాదాది శిరఃపర్యంతమూ యెగాదిగా చూశారు, ఆత్రంగా.

కరువున పోసిన బంగారు ప్రతిమ లా వున్నాడు భూమయ్య.

ఇటు నిండు యౌవనమూ, అటు అసాధారణ వ్యాయామమూ కలిసి పౌరుషం రూపొందినట్టున్నాడు భూమయ్య.

ఎవరికీ యేమీ బోధపడలేదు.

“కారణం—” అని మాత్రం అని కొండ్రాలావు నిశితంగా చూడగా, భూమయ్య, కుడిచెయ్యెత్తి, వేళ్లు ఎడంయెడంగా చాచి అరిచెయ్యి చూపించాడు, ముంచేపో సంచేస్తూ.

“అరే, అరే, కణుపు దగ్గిరికి బొటనవేలు—”

“ఏది నాయనా, ఏది తండ్రీ?” అంటూ ఆచెయ్యి పట్టుకుంది గోవిందమ్మ, గుడ్ల నీళ్లు కుక్కుకుంటూ.

అందరూ మూగారు.

తల్లి చాటున వుండి చూసింది చూడమ్మకూడా, ఆర్ద్రనేత్ర అయి.

“ఏం జరిగింది భూమాయ్?” అనడిగాడు కొండ్రాలావు.

“ఎక్కడో బాంబు పేలింది, ఇక్కడ నావేలు నరికేసినట్టయిపోయింది” అని చెప్పాడు, భూమయ్య.

అందు కందరూ ఆశ్చర్యపడుతుండగా “నాకొడుకోయ్” అంటూ అవశ అయి భూమయ్య మీద వాలిపోయింది గోవిందమ్మ.

దానిమీద “కనపడ్డ వల్లా తినడం లేదని చెబితే కడుపు మాడ్చుకుంటున్నా డని నిన్ను గోలపెట్టావూ? చీమకుట్టినట్టైనా కాస్త దెబ్బ—”

“కాస్త దెబ్బా తమ్ముడూ యిదీ? ఈ తగలడం తగలడం యేకుండేలమీదేనా—”

“ప్రాణాపాయకరంగా తగల్లేదు కనక సంతోషించాలా యిలాగ—”

“అది సంతోషమేనోయ్” అన్నాడు చెంచయ్య.

“ఏదమ్మో, నన్ను చూడనియ్యి” అంటూ ఆచెయ్యి పట్టుకుని చూసి, గణపతిరాయడు “గుర్రం లాగి తుపాకీ పేల్చడానికి వీలులే దంటే. కనక యుద్ధానికి పనికి రాకపోయాడు; కాని రాత కేమీ యిబ్బంది వుండదు, అలవా టయిపోతుంది. మొత్తానికి వెళ్లినవాడు వెళ్లినట్టు వచ్చాడు నీకొడుకు, సంతోషించు. నాయనా, భూమాయ్! నువ్వనుకున్న కాడికి భూమి సంపాదించుకున్నావు. గంట కిందటే అయ్యవార్లంగారి నాసులమ్మ పంపుకి బజానా యిచ్చాను. గొప్ప వీరుడ వనిపించుకున్నావు. పైగా, రెండువేలరూపాయలూ, రవ్వలవుంగరమూ బహుమతీ—”

“అదేమి?” టన్నాడు భూమయ్య చకితుడై.

“ఏమిటూ?” అని యెదురడిగాడు గణపతిరాయడు కూడా, చకితుడై.

అందరూ వింతపడ్డారు.

“నువ్వేమీ యెరగవూ భూమాయ్”

“నాకేమీ తెలవదే”

గణపతిరాయడు సంగతంతా చెప్పాడు.

“చాలా సంతోషం; కాని నాకన్నా నీకు తక్కువా—”

“అదే నేనూ అన్నాను తండ్రీ! పోనీ, నీకింకా పెళ్లి కాలేదు కనక, అదనంగా రవ్వల వుంగరం యివ్వడం బాగానే—”

అదనంగా డబ్బివ్వడమూ బాగానే వుంది. ఆరెండో వెయ్యి పెళ్లి ఖర్చులకి”

అందరూ బాగుందంటే బాగుందన్నారు.

గోవిందమ్మ భూమయ్య కూడా తృప్తి పడ్డారు.

“అతికింది తమ్ముడూ, నీసద్యస్ఫూర్తి కనబరిచావ్” అన్నాడు చెంచయ్య.

“ఇంటికి వెళ్లిపో, నువ్వు సంతోష వార్త వింటా వన్నాడు పెద్దదొర. ఇదే అదన్నమాట”

“నువ్వన్నా నేనన్నా ప్రాణం కదా, యీ మాత్రం దెబ్బ తగిలినందుకే—”

[illegible] యెప్పుడూ నియమమే అన్నాడు యుద్ధరంగంలో యింకా నా సరదా తీరలేదు. పోనీ, ప్రయివేటుగా వుంటాను. నన్ను పంపెయ్యకం డని బతిమాలుకున్నాను; కాని వెళ్లు, వెళ్లు అనేశప్ప—”

“వింతగానే వుంది.”

“చివరికి వింతే జరిగింది.”

“ఏమిటదీ?”

“ఇంకొక్క నెల గడిస్తే నువ్వు సుబేదారు వయిపోయి వుందువు; కాని—”

“శివశివా!” అన్నాడు చెంచయ్య.

“హరిహరీ” అన్నాడు గణపతిరాయడు.

“నలుసంతలో తప్పిపోయింది అదృష్టం” అని పరితపించాడు కొండ్రాలావు.

“ఈ దురదృష్టం నాదీ” అంటూ దేవుళ్లాడింది గోవిందమ్మ.

చూడమ్మ నిర్విణ్ణ కాగా, నరసమ్మ నీరవ అయింది.

“ఇంతకంటే యెక్కువే విచారించాడు దొర. అయితే, మద్రాసు వెళ్లకుండా యింటికి వెళ్లవద్దన్నాడు. అక్కడ చూడవలసినవారి జాపితా—”

“చూసి వచ్చావా?”

“ఆఁ.”

“మరి వింత యేమిటీ?”

జేబులోనుంచి వొక కవరూ, కవరులోనుంచి ఒక కాగితమూ తీసి “యిదిగో యిదీ” అనందించాడు భూమయ్య.

అందరూ అటు చూశారు, ఆదుర్దాతో.

కొండ్రాలావు “సెబాస్” అంటూ యెగిరిపడ్డాడు.

“నాయనా! జమాదారు భూమయ్య నాయకుగారు డిప్యూటీసూపరెంటు—”

“ఆ, ఆ. యేమన్నావూ? చెంచయ్యా! డిప్యూటీసూపరెంటు దొరగారు దయ చేసి యెదట నుంచుని వుండడమూ, రెడ్డికం చేసుకుని మనం బల్లమీద—”

“బాబూ, బాబూ, ధర్మమేనా?” అని గోలపెడుతూ, వెళ్లి గణపతిరాయణ్ణి లేవకుండా అదిమిపట్టుకుంది గోవిందమ్మ.

“డిప్యూటీసూపరెం టయేది, డిప్రిక్టుసూపరింటయేది, మీపాదాలు కొలుచుకుంటూ బతకవలసినవాణ్ణే కాదూ తాతయ్యా నేనూ?” అంటూవెళ్లి భూమయ్య,తన శిరస్సు, గణపతిరాయడి పాదాలకు కిందుగా వుంచాడు.

వాలంతా భక్తిప్రపత్తులతో నిండిపోయింది.

తరవాత, ప్రేమావేశంతో భూమయ్యని కౌగిలించుకుని, పుబ్బెత్తుగా లేచి నుంచుని “కొండ్రాలావ్! నేను ఆనందం పట్టలేకుండా వున్నాను. కనక, యేమయినా సరే, ఒక మాట అనేస్తాను” అన్నాడు గణపతిరాయడు, ఆనందావేశంతో.

“నీ కడ్డేమిటి గానీ—అయినా—” అని మాట తేల్చేసి, కొండ్రాలావు, ప్రశ్నార్థకంగా చూశాడు వరాసగా, వొక్కొక్కరికేసే.

చేతులు మోడ్చుకుని భూమయ్య నమ్రుడయినాడు.

“బా బేమన్నా నాకది వరప్రదానమే” అంది గోవిందమ్మ.

“బాబయ్య మాట నాకు వేదవాక్యమే” అన్నాడు చెంచయ్య.

“ఇక నేనేనా పరాయిదాన్ని?” అంది నరసమ్మ.

ఆనందంలో ఔత్సుక్యమూ, ఔత్సుక్యంలో లజ్జా, లజ్జలో అవధానతా స్పష్టంగా కనబరిచిందిచూడమ్మ, తాను మాత్రం అరగంట చూస్తూ.

ఒక్క అర్ధచక్రభ్రమణంతో యిదంతా విని చూసి “కులపతుల ఆజ్ఞచొప్పున, నా కూతురు గోవిందమ్మ కొడుకు భూమయ్యకి నా కొడుకు చెంచయ్య కూతురు చూడమ్మ నిచ్చి వివాహం చెయ్యడానికి నిశ్చయపరుస్తున్నాను నేను” అన్నాడు వెంటనే గణపతిరాయడు, గంభీరంగా.

“నాయనా, నీమాటకి తిరుగు లేదు. నిజంగా యిది కులపెద్దల ఆజ్ఞే. ఆనందం, ఆనందం” అన్నాడు కొండ్రాలావు.

“మరదలుపిల్ల దాటిపోయిం దేమో అని కంగారుపడుతూ వచ్చాను తాతయ్యా” అన్నాడు భూమయ్య, పొంగిపోతూ.

“ఈమాట యెప్పుడు వినపడుతుం దని ఆదుర్దాపడిపోతున్నా” నంది గోవిందమ్మ, వూపిరితీసుకుంటూ.

“మనకీ అదృష్టం వుందా లేదా అని బెంగటిల్లిపోయి వుంది కోడలు” అన్నాడు చెంచయ్య, నరసమ్మకేసి చూస్తూ.

“అవు” నన్నట్టు చేతులు మోడ్చుకుంది నరసమ్మ, రుద్ధకంఠ అయిపోయి.

అంకో పాంకాల మీద వచ్చి, చూడమ్మని అప్పటి కప్పుడు పెళ్లికూతుర్ని చేసేసింది సిగ్గు.

గోవిందమ్మ భూమయ్య చెయ్యీ, నరసమ్మ చూడమ్మ చెయ్యీ గణపతిరాయడి కందించారు.

ఆరెండు చేతులూ కలిపి, గణపతిరాయడు, దాంతో వాటంతట అవే కలిసిన మెరుపుచూపుల్లో వారి హృదయైక్యం గుర్తించి, తానానందించి వారిని దీవించగా—ఒక చేత్తో భూమయ్య నడుమూ, ఒక చేత్తో చూడమ్మ నడుమూ పొదువుకుని, సముజ్జ్వలమైన భవిష్యత్తు గుర్తించుకుని నూత్న జీవితమాధుర్యం చవిచూసి, ఆనందపరవశ అయిపోయింది గోవిందమ్మ.

సంపూర్ణము



సంతానము తప్పక కలుగును

మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరనగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా “వెగ్నాల్” వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతాన భిక్ష పెట్టింది.

ఒక “వెగ్నాల్” సీసాలో యేడుమోతాదు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

ఆర్డరును యీ క్రింది అడ్రసుకు పంపుఁడి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

కథలు — గాథలు

(2 వ పేజీ తరువాయి)

సుప్రీముకోర్టు న్యాయాధిపతియైన సర్ ఎర్స్కిన్ పెర్రీగారు 1847 లో యిచ్చిన తీర్పులోను బొంబాయిహైకోర్టులో అడ్వకేటుజనరలుగారికీ ఆగాఖానుగారికీ జరిగిన వ్యాజ్యాన్ని పరిష్కరిస్తూ 1866 లో ఆర్నాల్డు అనే న్యాయాధిపతి యిచ్చిన తీర్పులోనూ 1875 లో వచ్చిన వ్యాజ్యంలో సర్ చార్లెస్ సార్జెంటుగారనే న్యాయాధిపతి యిచ్చిన తీర్పులోనూ వీరిచరిత్ర చాలా విపులంగా చర్చించబడింది. వీరికి వారసత్వ విషయములో హిందూధర్మశాస్త్రమున్నూ తక్కిన విషయాలలో మహమ్మదీయధర్మశాస్త్రమున్నూ వర్తిస్తాయని నిర్ణయించబడింది*

“ఖోజాలు హిందూదేశంలో పడమటి భాగంలో నివసించే ఒక చిన్న తెగవారు. వీరు మొదట సింధూ, కచ్చి రాష్ట్రముల నుండి వచ్చినట్లు కనపడుతూవుంది. సుమారు అయిదువందలసంవత్సరాలకిందట సదర్ దీన్ అనే మహమ్మదీయపీరు (మతప్రచారకుడు) వీరిని హిందూమతంలోనుంచి తురకలలో కలిపినట్లు చెప్పకుంటారు. వీరు మాట్లాడేది కచ్చిభాష. వీరిమతం తురకమతం. వీరు ధరించే దుస్తులు, అవలంబించే ఆచారవ్యవహారాలు, చాలామటుకు హిందువులవి. వీరు మొదట నిజంగా హిందువు లనేసంగతి జనప్రసిద్ధంగా వుండడాన్నిబట్టి ఆసంగతిని నేను అంగీకరిస్తున్నాను గాని కేవలము వీరి వేషభాషలు ఆచారవ్యవహారాలు హిందువులవిగా వున్నందువల్లమాత్రం నేను అలాగ నిర్ణయించేవాడిని కాను. దీనికి కారణం ఈహిందూప్రజలప్రభావం ఎంత చిత్రమైనదంటే ఏజాతివాడైనా ఏవర్ణమువాడైనా వారిమధ్య కొంతకాలం వున్నారంటే వారికి హిందువుల మర్యాదలూ భావాలు అలవడిపోతాయి. ఈదేశంలో స్థిరనివాసం ఏర్పరచుకొన్న పారశీకులు మొగలులు ఆఫ్ఘనులు ఇస్రైలైట్లనే యూదులు క్రైస్తవులు తమపూర్వాచారాలను వదిలి హిందువుల సభ్యతనే అవలంబించారు. దక్షిణాపథంలో నల్లరేగటినేలలో ఏవస్తువు పడినా దానిని తనలో లీనంచేసుకునేశక్తి ఆమట్టికి వున్నదని భూగర్భశాస్త్రజ్ఞులు చెప్పేమాట ఈ సందర్భంలో నాకు స్ఫురిస్తూవుంది” అని సర్ ఎర్స్కిన్ పెర్రీగారు వ్రాశారు. “ఏది ఎలా వుంటేనేమి ఈఖోజాలలో చాలామంది యిప్పుడు కచ్చి, కతియవాడు, బొంబాయిప్రాంతాలలో హిందూప్రజలమధ్యనే స్థిరనివాసం ఏర్పరచుకొని జీవిస్తున్నారు. 1847 నాటికే బొంబాయిలో రెండు వేల ఖోజాజనం వున్నారు.”

1866 నాటికి సింధురాష్ట్రంలో 2800 ఖోజాకుటుంబా లుండేవి. కతియవాడులో 5000 కుటుంబాలు, ఆఫ్రికాతీరాన్ని జాంజిబారులో 450 కుటుంబాలు, మస్కటులో 400 కుటుంబాలు, వుండేవి. కచ్చిగుజరాతు రాష్ట్రాలు ఖోజాల అసలు నివాసస్థానాలే. ఆప్రాంతాలలో ఎన్నికుటుంబా లుండేవీ లెక్క తేలలేదుగాని చాలాకుటుంబాలుండేవి. “వీరిలో చాలమందికి చదువు రాదు. తమ మతంసంగతి తెలియదు. వీరు తురకలలో కలిసినప్పటికీ ఇప్పటికీ వీరిస్థితిలో ఎక్కువ మార్పులు కలగలేదని చెప్పవచ్చు.

తాము మహమ్మదీయులమని వీరు చెప్పకున్నా, మహమ్మదువారిని గురించిగాని ఖురానుగ్రంథాన్ని గురించిగాని వీరి కేమీ తెలియదు. వీరికి తెలిసినదల్లా ఆగాఖాన్ అనే ఒకపారశీకప్రభువు తమమతగురువుగా గౌరవించడంమాత్రమే” నని పెర్రీగారు వ్రాశారు.

ఈ ఆగాఖాను పారశీకదేశంలో ఇస్మేలీలనే మహమ్మదీయతెగకు మతగురువు. తురకలలో వీరు షియామతస్థులు. మహమ్మదుప్రవక్త అల్లుడైన ఆలీగారిని భగవంతుడి అవతారంగా నమ్ముతారు. ఆ ఆలీగారిదగ్గరనుంచి ఇస్మేయిల్ అనే ఇమాముగారివరకూ ఈశ్వరాంశ వున్నదనీన్నీ అది ఆగాఖానుగారి వంశంలోని పురుషులతో పారంపర్యంగా వస్తూవున్న దనిన్ని నమ్మి ఇస్మేలీమతమువా రందరూ ఆగాఖానుగారిని భగవంతునిగానే ఆరాధిస్తారు. ఈ ఆగాఖానుగారికి తమ శక్త్యనుసారంగా ప్రతియేటా కొంతముడుపు చెల్లిస్తారు. ఆబాపతు ఆయనకు సాలుకు 2 లక్షల యేబదివేల రూపాయల శిష్యార్జనవుంది.

అందువల్ల ఈ ఖోజాలుకూడా షియా ఇస్మేలీమతశాఖలో చేరినవా రని యేర్పడుతూ వున్నది. అసలు షియా ఇస్మేలీ మతంలోనే ఇతరుల మనస్సులకు నొప్పి కలిగించకుండా తన మతవిశ్వాసాన్ని కోల్పోకుండా వుండాలనే సిద్ధాంతం ఒకటి వుంది. ఇతరమతాలవారిని తురకలలో కలుపుకునే సందర్భంలో ఇతరమతాలవారి ఆచారవ్యవహారాలను నిరాకరించక క్రూరమైన పద్ధతులతో గాక వారి మతాచారాలలో చాలావరకూ అంగీకరించి వాటికి మహమ్మదీయుల మతానికి అనుగుణ్యముగా అర్థం చెప్పి మతప్రచారం చెయ్యాలనే నియమం కూడా ఒకటి వున్నది. పై రెండుకారణాలవల్లనూ హిందూమతంలోనుంచి తురకలలో కలిసిన ఖోజాలు చాలావరకు హిందూ ఆచార వ్యవహారాలనే అవలంబించి వుండడానికి వీలైనది.

హిందూదేశంలో షియామతస్థులకన్న సున్నీ మతస్థులే అధిక సంఖ్యాకులుగా వున్నారు. సున్నీమతస్థులకూ షియామతస్థుల ఆచారాలకూ వీరి ఆచారాలకూ చాలా తేడా లున్నాయి. తమదే శిష్టాచారమని సున్నీల ఊహ. ఈ దేశాన్ని ఏలిన మహమ్మదీయరాజులలో చాలమంది సున్నీ మతంవారే. అందువల్ల ఈ సున్నీల మధ్య జీవించే షియాలకు చాలా బాధలు కలుగుతూవచ్చాయి. అందువల్ల ఖోజాలు ఏయెండకు ఆగొడుగు పట్టడం నేర్చుకున్నారు.

దశావతార్ అనే మతగ్రంథం

ఈ ఖోజాలు షియామతస్థులతో తాము షియాల మంటారు. సున్నీ మతస్థులతో తాము సున్నీల మంటారు. అయితే వారికి ఈ షియామత మంటేనూ తెలియదు. సున్నీ మత మంటేనూ తెలియదు. వారికి స్వభాష అయిన కచ్చిలోగాని వ్యాపారంకోసం నేర్చుకునే గుజరాతీభాషలోగాని ఖోరాను తర్జుమా లేదు. ఈ ఖోజాలుండే గుజరాతుదేశాన్ని చాలాకాలం తురకరాజులు పరిపాలించినా ఖోరాను దేశభాషలోకి పరివర్తనం కాకపోవడం ఆశ్చర్యమే. ఈ ఖోజాలలో అరబ్బీ పారశీభాషలు వచ్చినవారెవ్వరూ లేరు. మహమ్మదీయమతాన్ని గురించి చెప్పగల విద్వాంసులూ లేరు. వారికి తెలిసిన మతగ్రంథం ఒకటే. అది కచ్చిభాషలో సింధీలిపిలో వ్రాయబడిన “దశావతార” మనే పుస్తకం. ఇదే వారి మతగ్రంథం.

ఖోజా లందరూ దీనిని పూజిస్తారు. అవసానకాలంలో చదివి వినిపించుకుంటారు. హిందూదేశంలోనూ ఖోజాలు వ్యాపారం చేసుకొని జీవించే ఆఫ్రికాతీరమున జాంజిబారులోను మస్కటు మొదలైన ప్రాంతాలలోనూబొంబాయిలోనూ జమాల్ ఖానా అనే ఖోజా మతసభలలో ఈ దశావతారమనే గ్రంథాన్ని పురాణంలాగ చదివిస్తారని 1850 లోనే ఒక వ్యాజ్యంలో స్థాపించబడింది.

ఈదశావతారం అనే గ్రంథంలో ఏముందో తెలుసునా?

దాని పేరునుబట్టి అందులోని విషయం స్ఫురిస్తూవుంది. అది పదిప్రకరణాలగ్రంథం. ప్రతిప్రకరణంలోనూ ఒక అవతారాన్ని గురించి వుంటుంది. మొదటి తొమ్మిదిప్రకరణాలలోనూ హిందువులత్రిమూర్తులలో ఒకడైన విష్ణుమూర్తియొక్క తొమ్మిది అవతారాలనుగురించీ వర్ణించబడింది. పదియవప్రకరణములో పరమపూజ్యుడైన ఆలీయొక్క అవతారాన్నిగురించి వ్రాయబడింది.

ఖోజాజమాతూఖానాలలో ఈగ్రంథాన్ని చదివేటప్పుడు ఖోజా లందరూ ఈపదియవ ప్రకరణాన్ని అతిభక్తితో వింటారు. ఈ ప్రకరణం మొదలుపెట్టగానే సభవారంతా లేచి అది పూర్తిఅయ్యేవరకూ అలాగే నుంచుంటారు. పరమపూజ్యుడైన మౌలాఆలీనామం ఉచ్చరించినప్పుడల్లా అతిభక్తితో ప్రణమిల్లుతూవుంటారు.

ఇలాగ మౌలా ఆలీ దశావతారాలలో ఒక అవతారమైనాడు.

---

* (1) Cases illustrations of Oriental Life decided in the supreme Court of Bombay (1853)

Sir Erskine perry P P. 110-129

(2) The Advocate general and others Vs Muhammed Hussan Husseni (Aga Khan) and others.

12 Bombay High Court Reports P. P. 294 and 323.

మధ్యదశ

(2-వ పేజీ తరువాయి)

వివరించటానికీ క్రిందిఆటలోని ఒక భాగం బాగా ఉపయోగపడుతుంది.

ఇది ప్రపంచ చాంపియన్ షిప్పుపోటీ పందానికై ఆడిన ఒక ఆటలోది. తెలుపు ప్రపంచవీరుడు అలీఖేన్,నలుపు సుప్రసిద్ధుడు యూ. 25 ఎత్తులు గడిచినతర్వాతపరిస్థితి.



పరిస్థితిని పరీక్షించగా, తెల్ల కాయల కంటె నల్లకాయలు చాలా మెంపోలు ముందున్నట్లుగా తెలుస్తుంది. స్థలాక్రమణలో కూడా నల్లబలాన్దే పైచేయిగా ఉంది. వీటికి తోడు బల్లమధ్య గుర్రం ప్రవేశించింది. దానిని వెనక్కి తరుమగలిగే బంటేదీ లేదు తెల్లబలానికి. కాని నల్లకాయలు ఒకదానికొకటి సంబంధంలేక కొంతవరకు చెల్లాచెదరుగా ఉన్నాయి. దీనివల్ల తక్కిన హంశాలవల్ల ఉండదగిన బలమైన పరిస్థితి నల్లకాయకు లేక పోతూంది.

నల్లబలానికున్న యీ ప్రయోజనాలను యెదుర్కోటానికి తెల్ల బలం కొన్ని కాయల్ని యెక్కువ సంపాదించటం వల్ల తగ్గించాలి. దీనికి యెదురుగానే కన్పిస్తూంది నల్ల [illegible] బంటును చంపగానే, శకటు, ఏను, రెండూ పగలో ఉండిపోతున్నాయి. కాని ఆబంటును తీసికోటానికి తెల్లకాయ ఆదుర్దాపడితే, రొంపిలో దిగిం దన్నమాటే!

26. మ × గ బ	శ. శ3
27. ఏ: గ1	ఏ × శ (కోట బద్దలు కొట్టడానికి మొదటి మెట్టు)
28. బ × ఏ	గ (ఏ5) శ6
29. మ శ2	గ రా7 ×!
30. మ × గ.	
30.	గ: శ6
31. మ. మ2	మ గ5
32. రా ఏ. గ	

(32 బ × మ ఆడితే, గ ఏ6 + ఆటకట్టు)

32.	శ × బ
33. రా శ1	మ. ఏ6 +
34. రా రా1	గ గ7 +
35. రా శ1	గ రా6 +
36. రా రా1	మ శ8 +
37. గ × మ	గ గ7 † ఆటకట్టు.

సరియైన సర్దుబాటు లేక బంట్లకొంచే వారికి మంచి గుణపాఠం. కాని అలిఖేన్ ఈవలలో పడలేదు. శకటుతో బల్లమధ్యనున్న గుర్రాన్ని ముందు చంపి తర్వాత బంటును తీసికొన్నాడు.

ఫ్రెంచి డిఫెన్సు.

తెలుపు.	నలుపు
జాక్సన్	యంగ్
(ఇంగ్లీషు)	(అమెరికన్)
1. బ. రా4.	బ. రా3.
2. బ. మ4	బ.మగ3
3. శ. మ3	శ. గ2
4. గ. రాశ3	బ. మ4

ఈ ఫియాన్ కెట్టో మార్పులో మంత్రి బంటును యింత త్వరగా జరపటం ఎక్కువ శ్రేయస్కరం కాదు 4...బ. మశ4 యింకా యెక్కువ బాగుండేది.

5. బ × బ	శ × బ
6. 0—0	గ. రాశ3
7. శ. రాగ5	బ. రాఏ3
8. శ. ఏ4	బ. రాగ4

(చాలా తొందరపడి-దాడి ప్రారంభించాడు. నల్లబలంయొక్క పరిస్థితి యింత తొందరదాడిని సమర్థించేస్థితిలో లేదు. 8...,శరా2 అడితే బాగుండేది. ఇక్కడినుంచీ అమెరికన్ ఆటగాడి ఆట యేటికుదురికే.)

9. శ. గ3	శ. మ3
10. బ. శ4	శ. గ2
11. ఏ. రా1	రా. శ1
12. గ. శ3	శ × శ
13. ఏబ × శ	గ. ఏ3
14. మ. రా2!	రా. గ2
15. మఏ. మ1	

(ఇప్పుడు 15...శ × గ ఆడితే, 16 మ × శ, మ × బ.17 శ.రా4 వగైరా. నల్లబలం నష్టపడుతుంది. ఇంతటినుంచీ జాక్సన్ మంచి ఆట ఆడాడు)

15.	ఏ. రా1
16. శ. గ1!	బ. శ3
17. గ. గ5	మ. రా2
18. బ. శ4	బ. శ4
19. శబ × బ	ఏబ × బ
20. ఏ. రాశ1	ఏ. ఏ1
21. మ. మ2	ఏ. ఏ4

ఆటకు సరియైన కాపులమార్గం కన్పించదు. ఒకవేళ 21...రాఏ3 ఆడితే, 22 ఏ × గ† మ × ఏ 23 గ. గ4† వగైరా తెల్లబలానికి హెచ్చుబలాధిక్యత చేకూరుతోంది.

22. బ. గ4.	గ × బ
23. ఏ × బ†	మ × ఏ
24. గ × మ	రా × గ
25. ఏ. శ1†	గ. శ3
26. శ. రా4!	మఏ. ఏ1
27. శ × శ	బ. గ5
28. గ. రా4	ఏ. ఏ8†
29. రా. శ2	గ × గ†
30. శ × గ	రాఏ. ఏ5
31. రాగ3†(తెరచి)	రా. రా1
32. శ. గ6†	రా. మ2
33. బ × బ†(తెరచి)	రా. శ1
34. మ. మ6†	

బహిస్టు

“త్రినాట్” 3 దినములు సేవించిన బహిస్టు సక్రమముగా యగును. దోషముల నన్నిటిని నివారణచేయును.ఆర్డరుతోపాటు గ్యారంటీ పత్రము. ఖరీదు రు. 5-8-0. 10. షిల్లింగులు.

Dr. S. H. KHAN, 42, A. P. Church gate St
Fort Bombay. Phone 21343

A Quick remedy for FILARIA

ARSENO-TYPHOID has been successfully used since 1928 in FILARIAL FEVER, ELEPHANTOID LEG, HAND and every form of FILARIA

ARSENO-TYPHOID
Particulars Free From
CALCUTTA CLINICAL RESEARCH
4, CHOWRINGHEE ROAD, CALCUTTA.

“లివరైట్స్”
పిల్లల కడుపులో బల్లవ్యాదికి